శ్రీ ర స్తు.

శ్రీకామేశ్వర్యై నమః.

# అప్పకవీయము.

బ్రహ్మశ్రీ

శతావధాని,

పురాణం, సూర్యనారాయణశాస్త్రులవారిచేఁ

పరిష్కృతము.

HYDERABAD
LIB

వావిళ్ల, రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచేఁ

ప్రకటితము.

చెన్నపురి.

1910.

University of Hyderabad
LIBRARY
Acc No. 29469
18.9.82
Hyderabad - 500 134.

UNIVERSITY OF HYDERABAD LIBRARY

శ్రీరస్తు.

# అప్పకవీయము.

## ప్రథమాశ్వాసము.

### విషయము.


| విషయసంఖ్య. | | పుటసంఖ్య. |
|---|---|---|
| 1 | పీఠిక. | 1 |
| 2 | బ్రహ్మాదిస్తుతి. | 2 |
| 3 | కవిస్తుతి. | 3 |
| 4 | గురుస్తుతి. | 4 |
| 5 | స్వప్నప్రకారము. | ,, |
| 6 | భగవద్వాక్యము. | 5 |
| 7 | గ్రంథప్రభావము. | ,, |
| 8 | కర్తృవంశావతారము. | 7 |
| 9 | కవివిచారము. | 10 |
| 10 | షష్ఠ్యంతములు. | 11 |
| 11 | భాషాపరిచ్ఛేద మూల సూత్రంబులు. | ,, |
| 12 | పూర్వగ్రంథ నామ సంగ్రహము. | 12 |
| 13 | ప్రబంధమహిమ. | 13 |
| 14 | కావ్యభేదంబులు. | 14 |
| 15 | శబ్దార్థ లక్షణాలంకార సీసమాలిక. | 15 |
| 16 | శబ్దార్థదోష సీసమాలిక. | 17 |
| 17 | రసవివేకము. | 18 |
| 18 | పంచవిధభావ సీసమాలిక. | ,, |
| 19 | శృంగారరస సీసమాలిక. | 19 |
| 20 | అష్టరస సీసమాలిక. | 20 |
| 21 | నాయకనిర్ణయ సీసమాలిక. | 21 |
| 22 | సుకవిమాహాత్మ్యము. | 23 |
| 23 | సత్కవిలక్షణము. | ,, |
| 24 | సప్తవిధకవులు. | ,, |
| 25 | కుకవినిరాసము. | ,, |
| 26 | కవితాప్రశంస | 24 |
| 27 | దేశభాషావిశేషంబులు. | ,, |
| 28 | భాషాష్టకోత్పత్తి వివరణము. | 26 |
| 29 | ప్రకృతివికృతి భేదంబులు. | 27 |
| 30 | తద్భవస్వరూపము. | ,, |
| 31 | త్రిలింగదేశ తద్భవము. | 34 |
| 32 | ఆంధ్రభాషా భేదచతుష్టయము | 35 |
| 33 | తజ్జలక్షణము. | ,, |
| 34 | దేశ్యలక్షణములు. | ,, |
| 35 | ఆంధ్ర దేశ్య భేదంబులు. | ,, |
| 36 | గ్రామ్యపదలక్షణము. | 37 |
| 37 | అగ్రామ్య పదలక్షణము. | ,, |


## ద్వితీయాశ్వాసము.


| విషయసంఖ్య. | | పుటసంఖ్య. |
|---|---|---|
| 38 | వర్ణపరిచ్ఛేద మూల సూత్రంబులు. | 40 |
| 39 | వర్ణసంజ్ఞలు. | 42 |
| 40 | వర్ణోత్పత్తిస్థానంబులు. | 43 |
| 41 | శుద్ధాంధ్రలిపులు. | 44 |
| 42 | అనుస్వారనిర్ణయము. | ,, |
| 43 | స్వరగుణితము. | 47 |
| 44 | పంచాశద్వర్ణనిర్ణయము. | 48 |
| 45 | పాణినీయసూత్రములు. | 48 |
| 46 | ప్రాకృతోనాక్షర పరిగణనము. | 50 |
| 47 | ఆంధ్రభాషావర్ణసంఖ్య. | 51 |

| విషయసంఖ్య. | పుటసంఖ్య. |
|---|---|
| 48 కొమ్ముక్రారలు. | 52 |
| 49 ఋత్వాక్షరంబులు. | 53 |
| 50 వక్రభేదంబులు. | ,, |
| 51 వ్యంజనలోపము. | ,, |
| 52 ఓదాదేశహ్రస్వంబులు. | 55 |
| 53 వక్రభేదంబులు. | 57 |
| 54 కవర్గాక్షరభేదంబులు. | ,, |
| 55 చవర్గాక్షరభేదంబులు. | 58 |
| 56 టవర్గాక్షరభేదంబులు. | 61 |
| 57 తవర్గాక్షరభేదంబులు. | 64 |
| 58 రేఫభేదంబులు. | 69 |
| 59 రేఫాక్షరసీసమాలిక. | ,, |
| 60 హ్రస్వాక్షరములమీఁది రేఫములకు రూపములు. | 72 |
| 61 ఱకారసీసమాలిక | 76 |
| 62 కుఱుచలమీఁది ఱకారములకు రూపములు. | 79 |
| 63 నిడుదలమీఁది ఱకారములకు రూపములు. | 82 |
| 64 లకారభేదంబులు. | 86 |
| 65 లఘ్వలఘుభేదంబులు | 87 |
| 66 రేఫలోపము. | 89 |
| 67 క్రారపదులకు లకారవకారములకు గలభేదము. | ,, |
| 68 నూఫ్రూలోనగువాసి భేదంబులు. | 90 |
| 69 సకారభేదంబులు. | 91 |
| 70 హకారవివేకము. | ,, |
| 71 వర్ణాధిదైవతంబులు. | 92 |
| 72 వర్ణలింగంబులు. | ,, |
| 73 వర్ణములకు నల్పప్రాణ మహాప్రాణంబులు. | ,, |
| 74 వర్ణములకు దేవమనుష్య తిర్యగ్గౌరవగతులు. | ,, |

| విషయసంఖ్య. | పుటసంఖ్య. |
|---|---|
| 75 వర్ణములకుఁ బ్రత్యేకఫలములు. బీజచక్రము. | 93 |
| 76 బీజాక్షరచక్రము. | ,, |
| 77 వర్ణనక్షత్రాదులు. | 94 |
| 78 నక్షత్రాధిపతులు. | 95 |
| 79 నాయకాక్షరకూటంబులు. | 97 |
| 80 అక్షరచక్రకూటము. | 98 |
| 81 అరివర్ణచక్రోద్ధారణము. | ,, |
| 82 యోనినిర్ణయము. | 99 |
| 83 లింగరాశ్యాది నిర్ణయము. | 100 |
| 84 గ్రహమైత్రీనిర్ణయము. | 101 |
| 85 కృత్యాదివర్ణద్వయయోగఫలము. | 102 |
| 86 గ్రహకాంత్యాదులు. | ,, |
| 87 బీజమైత్రీ నిర్ణయము. | 103 |
| 88 శ్రీకారప్రభావము. | ,, |
| 89 కృతిముఖప్రశస్తంబులు. | 104 |
| 90 తత్తత్స్థానప్రయోగనిషిద్ధాక్షరంబులు. | 105 |
| 91 దోషప్రభావము. | 108 |
| 92 గుణావగుణబాహుళ్యవిశేషంబులు. | ,, |
| 93 మాతృకార్చనా విధానము. | ,, |
| 94 మాతృకానిర్ణయము. | .109 |
| 95 న్యాసప్రకారము. | 110 |
| 96 వాగ్దేవీధ్యానము. | 112 |
| 97 ప్రబంధోపక్రమ శుభకాలంబులు | ,, |
| 98 సారస్వతౌషధంబులు. | 115 |

## తృతీయాశ్వాసము.

| విషయసంఖ్య. | పుటసంఖ్య. |
|---|---|
| 99 యతిభేదములు. | 118 |
| 100 స్వరయతులు. | ,, |
| 101 లుప్తవిసర్గస్వరయతులు. | ,, |
| 102 ఋయతి. | 119 |
| 103 ఋత్వసంబంధయతులు. | ,, |
| 104 ఋత్వసామ్యయతులు. | 120 |

| విషయసంఖ్య. | పుటసంఖ్య. |
|---|---|
| 105 వృద్ధివళులు. | 121 |
| 106 వ్యంజనాక్షరవిరతులు. | 122 |
| 107 వర్గయతులు. | ,, |
| 108 బిందుయతులు. | 123 |
| 109 తద్భవవ్యాజ విశ్రమములు. | ,, |
| 110 విశేషవళులు | ,, |
| 111 అనుస్వారసంబంధయతులు. | ,, |
| 112 అనునాసికాక్షరయతులు. | 124 |
| 113 మువిభక్తియతులు. | 125 |
| 114 ముకారమవర్ణవిరామములు. | ,, |
| 115 ఋజుప్రత్యేక భిన్నయతులు. | 126 |
| 116 ఏకతరయత్యభేదవిరతులు. | 127 |
| 117 అభేదవర్గయతులు. | 129 |
| 118 సరసవళులు, | ,, |
| 119 అంత్యోష్మవిరతి. | 130 |
| 120 వికల్పసంధివిరతి. | 131 |
| 121 ఉభయవళులు. | ,, |
| 122 పరరూపవిరతి. | 132 |
| 123 ప్రాదియతులు, ఉపసర్గలు. | 134 |
| 124 నిత్యసమాసాఖండయతులు. | ,, |
| 125 దేశ్యనిత్యసమాస విశ్రాంతులు. | 141 |
| 126 నిత్యయతులు. | 144 |
| 127 రాగమవిభాగనామాఖండవిశ్రమములు. | 145 |
| 128 పంచమీవిభక్తి విరామము. | 147 |
| 129 కాకుస్వరవళులు. | ,, |
| 130 ప్లుతయుగవిశ్రామములు | 149 |
| 131 అగ్రాహ్యవిరామాదులు. | 150 |
| 132 ప్రాసపూర్వాక్షర నిర్ణయము. | 152 |
| ,, ప్రాసాక్షరస్వరమైత్రి. | 153 |
| 133 ప్రాసభేదంబులు. | ,, |
| 134 సుకరదుష్కరప్రాసాదులు. | 164 |


## చతుర్థాశ్వాసము.


| విషయసంఖ్య. | పుటసంఖ్య. |
|---|---|
| 135 ఛందఃప్రభావాదులు | 170 |
| 136 ఛందోవ్యాపకసంప్రదాయము. | ,, |
| 137 ఇతిహాసాదిస్వరూపము | 171 |
| 138 ప్రథమప్రత్యయోద్ధారణక్రమము | 173 |
| 139 నైసర్గికగణములు | 174 |
| 140 ఉపగణోత్పత్తివిధము | ,, |
| 141 గురులఘువర్ణనిర్ణయము | 175 |
| 142 సర్వగణలక్ష్యంబులు | 176 |
| 143 గణాధిదేవతాఫలంబులు | ,, |
| 144 అష్టగణలక్ష్యంబులు | 179 |
| 145 దేవతాంకితనియమాదులు | 181 |
| 146 గణయోగఫలములు | 182 |
| 147 వృత్తసంఖ్యాప్రత్యయము | 189 |
| 148 తత్తచ్ఛందోవృత్తసీసమాలిక | 190 |
| 149 ఉక్తాదిజవృత్తసంఖ్య | 191 |
| 150 ప్రస్తారాదిప్రత్యయములు | 192 |
| 151 అధ్వభాగప్రత్యయము | 195 |
| 152 సమవృత్తసంఖ్యాజ్ఞానము | ,, |
| 153 ప్రతిచ్ఛందోవృత్తములు | 196 |
| 154 ఉక్తాదిప్రతిచ్ఛందోజాతవృత్తసంఖ్యా వివేకము. | 197 |
| 155 సర్వవృత్తసంఖ్య | 197 |
| 156 వృత్తప్రస్తారవిధము | ,, |
| 157 ద్విగుణప్రస్తారలేఖనక్రమము | 198 |
| 158 నష్టవృత్తప్రస్తారము | ,, |
| 159 ఉద్దిష్టవృత్తనిర్ణయము. | 199 |
| 160 సప్తమచ్ఛందఃప్రస్తారము. | 200 |
| 161 మేరుచక్రోద్ధారణము. | ,, |
| 162 శకటచక్రోద్ధారణము. | 201 |
| 163 పద్యలక్ష్యప్రయోగిసంజ్ఞలు. | 202 |
| 164 పద్యవిధములు. | 205 |
| 165 తృతీయచతుర్థచ్ఛందోజాతవృత్తలక్షణములు. | 206 |

విషయసంఖ్య. పుటసంఖ్య.

166 పంచమషష్ఠచ్ఛందోజాతవృత్తలక్షణములు. 206-207
167 సప్తమచ్ఛందోజాతవృత్తలక్ష. 208
168 అష్టమచ్ఛందోజాతవృత్తలక్ష. 209
169 నవమచ్ఛందోజాతవృత్తలక్ష. 210
170 దశమచ్ఛందోజాతవృత్తలక్ష. 211
171 ఏకాదశచ్ఛందోజాతవృత్తలక్ష. 213
172 ద్వాదశచ్ఛందోజాతవృత్తలక్ష. 216
173 త్రయోదశచ్ఛందోజాతవృత్తలక్ష. 219
174 చతుర్దశచ్ఛందోజాతవృత్తలక్ష. 220
175 పంచదశచ్ఛందోజాతవృత్తలక్ష. 222
176 షోడశచ్ఛందోజాతవృత్తలక్ష. 224
177 సప్తదశచ్ఛందోజాతవృత్తలక్ష. 225
178 అష్టాదశచ్ఛందోజాతవృత్తలక్ష. 227
179 ఏకోనవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు 228
180 వింశతిచ్ఛందోజాతవృత్తలక్ష. 230
181 ఏకవింశతిచ్ఛందోజాతవృత్తలక్ష. 231
182 ద్వావింశతిచ్ఛందోజాతవృత్తలక్ష. 233
183 త్రయోవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు. 234
184 చతుర్వింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు. 235
185 పంచవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు. 236
186 షడ్వింశతిచ్ఛందోజాతవృత్తలక్ష. 237
187 ముఖ్యగౌణవృత్తాదిలక్షణములు. 238
188 స్వస్థానవిషమవృత్తవివేకము. 240
189 పరస్థానవిషమవృత్తవివేకము. 242
190 సర్వపరస్థానవిషమవృత్తవివేకము. ,,
191 మాలికావృత్తవివేకము. 244
192 దండకాదులు. 245
193 జాత్యుపజాతినిరూపణము. 247
194 పంచవిధాక్కరంబులు. 248
195 మంజరీప్రభృతులు. 249
196 నానావిధరగడలు. 250
197 ముక్తగానలక్షణము. 252
198 ఉదాహరణలక్షణము. ,,
199 సీసలక్షణము. 257
200 గీతులు. 259
201 బిరుదులు. 260
202 చిత్రకవిత్వము. 261
203 బంధకవిత్వము. 263
204 కల్పితకల్పవల్లీప్రహరణకలిత. 265
205 కందగర్భమణిగణనికరాదులు. 269

## పంచమాశ్వాసము.

206 సంధిపరిచ్ఛేదమూలసూత్రంబులు. 272
207 కళాప్రదేశములు. 276
208 సంధివివేకము. 277
209 స్వరసంధి. ,,
ద్రుతప్రకృతికస్వరసంధిలక్షణములు.
210 వ్యంజనసంధి. 278

### అకారాదిసంధులు

211 భూతార్థక్రియాసంధి. 280
212 వర్తమానభావిక్రియాసంధి. 281
213 తద్ధర్మార్థకక్రియాదిసంధులు. ,,
214 ఔపవిభక్తము. 287
215 మువిభక్తిలోపాదులు. 288
216 కల్పితకల్పవల్లీసమాసలక్షణసీసమాలిక.
217 కరుహోత్యాదిపద్యవ్యాఖ్యానము. 297
218 గర్భవృత్తాదులు. 299

శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

# అప్పకవీయము.

## పీఠిక.

శ్రీయు న్నాభియు నాఁగఁ బ్రాచిని బ్రతీచిన్ రుక్మిణీదేవి స
త్యాయోషామణియు న్మహోత్సుకత సేయు న్మంగల న్మోద్పుఁగే
ల్గోయిం దార్క్ష్యమరుత్సుతు ల్గొలువ శ్రీదుం డేలునాప్రోలిమో
న్నై యాకా మెపలి న్వసించు హరి నిత్యంబు న్మముం బ్రోవుతన్. 1

తే. కమలయందును దనరూపు గాంచి యలిగి
యాత్మ తరళాంతరమున నిజాధినాథు
తను వతఁడు చూపఁ గని చిత్తమునఁ జెలంగు
నట్టికౌస్తుభమణి హృదయమునఁ దలఁతు. 2

క. వననిధినందన కుయ్యల, యనువునఁ దనరారి వారిజాక్షునివక్షం
బున నొప్పువైజయంతీ, వనమాలిక నా కొసంగు వాగ్విభవంబున్. 3

తే. కౌస్తుభంబును వనమాలికయును దనకు, దిగువగా లచ్చి నొసలిపై దిద్దినట్టి
తిలకమునకు సమంబుగా వెలయునట్టి, చక్రిశ్రీవత్సచిహ్నంబు సంస్మరింతు. 4

మ. ధరఁ గాళిందితటంబునం గలుగుబృందాకాననాంతంబునం
బరితోషాతిశయాళు మోహమున గోపస్త్రీమణుల్ గుంపులై
హరిఁ జేరం జనుదెంతు రెందుఁ జను నం చానాద మాలించి స
త్వరయానంబులతోడ నట్టిమురళిన్ వర్ణింతు నిష్టాప్తికిన్. 5

సీ. పాంచజన్యం బనఁ బరగి దైత్యారాతియెడమను బయి కేల నెసఁగు నెద్ది
మొగి సుదర్శననామమునను మాధవుదక్షిణాగ్రహస్తంబున నమరు నెద్ది
కౌమోదకీసంజ్ఞ గని కృష్ణుడాపలి రెండవకరమున నుండు నెద్ది
నందకం బనుపేర నారాయణునికుడిక్రిందటిచే వెలుఁ గొందు నెద్ది

తే. శార్ఙ్గ మనఁ బనరారి కేశవుని వామ, బాహుయుగమూలమునఁ గనుపట్టు నెద్ది
యట్టిహరియైదుకైదువు లబ్జచక్ర, ఘనగదాఖడ్గచాపముల్ మనుచు మమ్ము. 6
తే. కాలమేఘమునందుఁ బ్రకాశ మొందు, కాఱుమెఱుఁగుతెఱంగునఁ గైటభారి
యంసములపై వెలుంగుపీతాంబరంబు, బంగరుచెఱంగు మాకు శుభంబు లొసఁగు. 7
క. బాలతమాలాగ్రమునం, గ్రాలుశచీనాథకార్ముకం బో యనఁ గా
నీలఘనదేహుఁ డగుగో, పాలుతలన్ మెఱయుబర్హిబర్హము నెంతున్. 8
క. భువనగకచ్ఛపకిటిమా, నవసింహాదిత్యభృగుజనవరాఘవయా
దవబుద్ధకల్కు లను గే, శవుపదిరూపములు మది నజస్రముఁ దలఁతున్. 9
శా. శ్రీమన్మందకటాక్షవీక్షణము పైఁ జిల్కం బయోజేక్షణుం
డామోదంబున నర్థగర్భసరసేష్టాలాపముల్ పల్కఁగా
వేమాఱుం దరహాసమాననమునం బెం పొందఁగాఁ గొల్చుశ్రీ
భూముల్ నిచ్చలు మా కొసంగుదురు సంపూర్ణంబుగా నిష్టముల్. 10
క. దాంతు హరిచరణభక్తి, స్వాంతు రసాతలనిశాంతు నత్యంతదయా
వంతు సమతీతవిధిక, ల్పాంతుఁ బరమశాంతు నయ్యనంతుఁ దలంతున్. 11
తే. నామదిఁ దలంచెద సుపర్ణనామధేయు, మురహరవిధేయు సమరసమూహగేయుఁ
గనకనిభకాయు భక్షితకాద్రవేయు, వక్త్రకాంతిజితాత్రేయు వైనతేయు. 12
క. తిన్ననివేత్రము కలుముల, కన్నియ పన్నియను హస్తకమలదళమునం
జె న్నొందు జగము మనిపెడు, వెన్నునిదళవాయిఁ దలఁతు విష్వక్సేనున్. 13
ఉ. పాయక కొల్తు రామజనపాలుఁడు జానకిఁ జూడ నంపుచోఁ
దోయధి గోష్పదంబుక్రియఁ దోఁపఁ జివాలున దాఁటి లంక క
త్యాయతలీలఁ బోయి దివిజారుల దోమలఁబోలెఁ బట్టి బా
హాయతశక్తిఁ గొట్టి సతి నారసి తద్విభుఁ గన్న మారుతిన్. 14
క. శుక భీష్మ విభీషణ శౌ, నక రుక్మాంగద వసిష్ఠ నారద బలి దా
ల్భ్య కిరీటి పుండరీకులఁ, బ్రకటితహరిపాదపద్మభక్తులఁ దలఁతున్. 15
వ. అని యివ్విధంబున. 16
క. ఆతతహేతిపరిజన, వ్రాతంబుగ శేషశయను వనరుహనయనున్
ఖ్యాతిగ "నహారేస్తుపర, స్ప్రీత" యనుట దెలిసి కృతిమొదలఁ దలఁచి వెసన్. 17

## బ్రహ్మాదిస్తుతి.

చ. తనజనికారణం బయినతామరసున్ హితుఁ డౌటచే విక
ర్తనునకు వేయిఘృష్టు లిడి దానికి శత్రుఁడు గాన నేఁచి

హ్నానకుఁ బదేను జేసి యవియున్ శిఖిభానుముఖామరాళిచే
దిన మొక టప్పు గైకొనను ద్దను జేయువిధాతఁ గొల్చెదన్. 18

క. శారద విద్యాజాలవి, శారద ననుఁ బ్రోచుకొఱకు సారె భజింతున్
శారదనీరదనారద, పారదహారదంహీరపాండుశరీరన్. 19

చ. కడుకఠినంబు లద్రులు జగంబున నందున సంభవించి పెం
పడరునినుం గరంప వశమా యని నన్నిపు డంటివే కదా
వడిఁ గనకాద్రి చాపముగ వంచిననీకు హిమాద్రిజాత నా
పడఁతిఁ గరంచు టెంత యనుపార్వతి మెచ్చుశివుం దలంచెదన్. 20

చ. పరిణయవేళయందుఁ దనపాదముఁ బట్టియు సన్నికంటిపైఁ
దిరముగ మోపి కంతునకుఁ దీరెఁ గదా పగ యంచు నీలకం
ధరుఁడు దరస్మితుం డగుటఁ దద్వలయాహిఫణాగ్రరత్నసుం
దరముకురంబునం గని యెద న్మప మందుభవానిఁ గొల్చెదన్. 21

చ. తనుఁ గని యొక్కరొత్తునని దక్షజయు న్నిటలాక్షుఁడు న్నుదం
బున నిరుచెక్కులుం గదిసి ముద్దు గొనంగ నొకింత నెమ్మొగం
బనువుగ వెన్కకుం దిగిచి యత్నవిహీనపరస్పరాస్యచుం
బనములు దల్లిదండ్రులకుఁ బన్నుగఁ గూర్చుగజాస్య నెన్నెదన్. 22

చ. జనకునిఁ గొల్వ వచ్చునలచామరకర్ణుని తేజి నందివా
హనముకుటాహిఁ గాంచి భయ మంది పిఱిందికిఁ బోవఁజూచినం
దనశిఖిమావు దీకొలిపి దానిభయంబు హరించి పూర్వజా
తునకు ముదం బొనర్చుగుహు దుర్ధరశక్తివహు న్భజించెదన్. 23

క. హరిశిఖియమదైత్యాంబుప, మరుద్ధనపశివు లిభాజమహిషనరాంభ
శ్చరహరిణపుష్పకవృష, ప్రవరవాహనులు మమ్ము రక్షింతు రొగిన్. 24

క. రవిశశికుజబుధసురగురు, కవిభానుజరాహుకేతుగణములు నాకుం
దవిలి ఘటంబున నుండుచు, సవ నిత్తురు గాత సకలసంపద లెపుడున్. 25

## కవిస్తుతి.

సీ. వల్మీకభవుపాదవనరుహంబులు గొల్చి సాత్యవతేయుపూజనము సల్పి
భట్టబాణునివచఃప్రాభవంబు గణించి కాళిదాసుని కిరుగేలు మోడ్చి
పండితాగ్రేసరు దండి వక్కాణించి భవభూతివాక్యజృంభణము మెచ్చి
జయదేవునకు నమస్కారంబు గావించి మల్హణు హృదయసద్మమున నుంచి
తే. చోరుఁ గడుఁ బ్రస్తుతించి మయూరు నెంచి, మాఘు భూషించి భారవి మదిఁ దలంచి

హీరునకు మ్రొక్కి కవితావిహారమతుల, నితరవిద్వత్ప్రకాండుల నతులు చేసి. 26

సీ. శబ్దశాసనుపాదజలజంబులు భజించి యుభయసత్కవిమిత్రు నభినుతించి
శంభుదాసునకు నంజలి వేడ్క నొనరించి సహజపాండిత్యుని సంస్మరించి
సకలవిద్యాసనాథకవీంద్రుఁ గొనియాడి సౌజన్యజేయువాక్సరణిఁ బొగడి
తగ నాంధ్రకవితాపితామహు వర్ణించి సుజనవిధేయు హెచ్చుగ నుతించి

తే. రామరాజవిభూషణరత్నఖచిత, చారుమస్తకలాపాదిహారివాక్య
గౌరవము పెక్కుభంగుల గణన చేసి, పిదప నితరాంధ్రకవులకుఁ బ్రియము పలికి. 27

తే. కాళిదాసమయూరాదికవుల కైనఁ, గలవు తప్పు లనంగ నన్యులకు లేవె
దిద్దఁ దగుపట్ల దిద్దుఁడు దిద్ద రాని, యెడల నా నేరములు క్షమియించు టొప్పు. 28

వ. అని వర్తమానకవులం బ్రార్థించి. 29

క. వినఁ దగు వెండియుఁ బొత్తముఁ, గనఁ దగు బుధజనుల నడుగఁ గాఁ దగుఁ గాకెం
దును దెలియనిపట్టునఁ ద, ప్పన వల దని భావిజనుల కంజలి మోడ్తున్. 30

## గురుస్తుతి.

సీ. ఆదిని రెండవవేదంబు చెప్పినమూర్తిసర్వన్నఁ గ్రమస్వరాదిఁ
దరువాత శబ్దశాస్త్రముఁ జదివించిన కాండూరిగిరిదేశికప్రకాండు
నామీఁద సకలసిద్ధాంతము ల్దెలిపినధీరవర్యుఁ బ్రధానిసూరభట్టు
వెస నన్ను లక్షణవేత్తఁ గావించినఘను మంచికంటియోబనకవీంద్రు

తే. స్మార్తకర్మంబు లెఱుఁగించి సభలభూజ్యుఁ, జేయునలకొలచలమల్లసింగనార్యు
నాగమము లుపదేశించినట్టిరాజ, యోగివర్యునిఁ దలఁతు విద్యాగురులను. 31

క. అని యిష్టదేవతాస్తుతి, యును సకలకవీంద్రులనుతియును గురునుతియున్
వినయమున సలిపి తెలుఁగున, ఘనకావ్యం బొకటి సేయఁ గాఁ దలఁచుతఱిన్. 32

## స్వప్నప్రకారము.

సీ. ధాత రెండవపరార్థమున నాదిదినంబుపగటి వరాహకల్పంబునందు
మహితవైవస్వతమనువేళ వేళంబు లర్థింప నైనమహాయుగమునఁ
గలిసమయంబునఁ దొలిచరణంబున మానితం బగుచాంద్రమానమునను
శాలివాహననామశకమున గజశైలశరసుధాకిరణులసంఖ్య నడవ

తే. నంగజాబ్దంబునను దక్షిణాయనమున, జలధరర్తువు మొదటిమాసంబునందు
బహుళమున దేవకికిఁ జక్రపాణి పుట్టి, నట్టియష్టమి సనుదేర నధికభక్తి. 33

సీ. చక్రవాళాంతరక్ష్మామధ్యసంస్థితదైవతగోత్రంబు దక్షిణమున
లవణాబ్ధివేష్టితలక్షయోజనసువిస్తారజంబూద్వీపతలమునందు

భరతవర్షంబున భరతఖండంబున మంగళోర్విని గర్మమహితభూమి
మలయవింధ్యాచలమధ్యంబునను గృష్ణయామ్యతీరమున బ్రహ్మాశ్రమమున
తే. దండకాటవి నాంధ్రాభిధానపుణ్య, దేశమున శ్రీగిరీశాన్యదిశను గొండ
వీటిపడమటఁ దంగెడవిషయమునను, గామెపల్లిని గోపాలధామమునను. 34
క. కల్పోక్తమార్గమున సం, కల్పము గావించి గోపికావిభుపూజల్
సల్పి మది నతనిపదములు, నిల్పి పురాణార్థగోష్ఠి నిశ గడపునెడన్. 35
సీ. మిగులఁ జేతులరెంట మేటిశంఖంబును జుట్టుఁగైదువయును బట్టువాఁడు
ముద్దులగుమ్మ లౌముద్దియ లిద్దఱు కైదండ లిడ నీటు గలుగువాఁడు
బంగారుచెఱఁగులపచ్చనిపాంబట్టుదుప్పటి వల్లెవాటొప్పువాఁడు
హారకేయూరమంజీరకోటీరాదిభూషణంబులు చాలఁ బూనువాఁడు
తే. నుదుటఁ గస్తూరితిలకంబు వొదలువాఁడు, తలఁచి చూచిన నాకులదైవ మగుచుఁ
బొలుచు నాకులదైవంబుఁ బోలువాఁడు, నిలిచె నొకరుఁడు నాదుముంగలను గలను.
వ. ఇట్లు నిలిచిన. 37
క. కరములురెంటను దాల్చిన, పరికరములు చూచి యతనిఁ బరమేశునిఁ గాఁ
బరికించి లేచి వలగొని, మురియుచు సాష్టాంగదండము లొనర్చి వెసన్. 38

## భగవద్వాక్యము.

ఆ. మోడ్పుకేలు ఫాలమునఁ జేర్చుకొని యున్నఁ, గరుణ నతఁడు నన్నుఁ గాంచి పలికె
నన్నలింగి వందనం బొనర్చితి వత్స, మెప్పు పుట్టె నీదుమలఁపువడును. 39
ఉ. ఈయువతుల్ రమాధరణు లేను పయోరుహపత్రనేత్రుఁడన్
నీయెడఁ గూర్మిగల్గి ధరణీదివిజోత్తమ వచ్చినాఁడ స్వ
శ్రేయస మబ్బు నీకు నిఁక సిద్ధము నన్నయఫక్కి యాంధ్రమున్
జేయుము మాయనుగ్రహముచేఁ గవు లచ్చెరు వంది మెచ్చఁగన్. 40
క. వినియును గనియును నెఱుఁగని, ఘనపక్కిం దెనుఁగుఁ జేయఁ గా నెట్లగు నా
కన వలదు దానిలక్షణ, మును నీ కిది గలుగుచందమును విను మింకన్. 41

## గ్రంథప్రభావము.

తే. ఆంధ్రశబ్దచింతామణివ్యాకరణము, ముందు రచియించి తత్సూత్రములఁ దెనుంగు
బాసచేఁ జెప్పె నన్నయభట్టు దొల్లి, పర్వములు మూఁడు శ్రీమహాభారతమున. 42
వ. ఆసమయంబున. 43
తే. భారతముఁ దెనుఁగించుచుఁ దా రచించి, నట్టిరాఘవపాండవీయము నడంచె
ఛందము నడంచ నీఫక్కి సంగ్రహించె, ననుచు భీమన యెంతయు నడఁచె దాని. 44

వ. తదనంతరంబ. 45

ఉ. ఆదిని శబ్దశాసనమహాకవి చెప్పినభారతంబులో
నేది వచింపఁ గాఁ బడియె నెందును దానినె కాని సూత్రసం
పాదనలేమిచేఁ దెనుఁగుపల్కు ప ట్లొక్కటిఁ గూర్చి చెప్పఁ గా
రా దని ద్రాక్షవాటికవిరాక్షసుఁ డీనియమంబుఁ జేసినన్. 46

క. ఆమూఁడుపర్వములలో, నామాన్యుఁడు నడువుతెనుఁగు లరసికొని కృతుల్
దాను రచించిరి తిక్కసు, ధీమణి మొద లైనతొంటితెనుఁగుకవీంద్రుల్. 47

తే. రాజరాజనరేంద్రతనూజుఁ డార్య, సఖుఁడు సారంగధరుఁడు శైశవమునందు
నన్నయ రచించునెడఁ బఠనం బొనర్చె, నన్య లెవ్వ రెఱుంగ రీయాంధ్రఫక్కి. 48

క. అతఁడు దనకాళ్లు చేతులు, మతి చెడి జనకుండు దఱుగ మత్స్యేంద్రునిసం
గతి నవి గ్రమ్మఱ మొలచిన, క్షితి సిద్ధులఁ గలసి యొక్కసిద్ధుం డయ్యెన్ 49

క. ఆలోకనుతుఁడు మున్నటె, కీలకసమ నామతంగగిరికడ నొసఁగెన్
బాలసరస్వతులకు నతఁ, డోలిఁ దెనుఁగుటీక దాని గొప్పగఁ జేసెన్. 50

క. ఆదిని భీమకవీంద్రుఁడు, గోదావరిలోనఁ గలిపెఁ గుత్సితమున నా
మీఁదట రాజనరేంద్ర, క్ష్మాదయితుఁ బట్టి దాని మహిఁ వెలయించెన్. 51

క. ఇల నెనుబదిరెం డార్యలు, గలిగ పరిచ్ఛేదపంచకంబునఁ దగునీ
విలసితఫక్కి మతంగా, చలవిప్రునివలన నీదుసదనముఁ జేరున్. 52

క. మును నారాయణధీరుఁడు, దనకు సహాయుఁడుగ సంస్కృతము వాగనుశా
సనుఁడు రచియించె దానిం, దెనుగింపఁగ నీకుఁ దోఁచు నే నపు డగుదున్. 53

క. సురభాషయందు నల్పా, క్షరముల బహుసూచితార్థసారము లిమిడిం
తురు సూత్రంబుల నవి వి, స్తరముగఁ దెనుఁగింప కున్నఁ దర మే తెలియన్. 54

తే. నారికేళపాకంబుగా నన్నయకవి, ప్రక్రియాకౌముదిని ముట్టఁ బలికెఁ గానఁ
గేవలాంధ్రులు గాన రాత్రోవ నీవు, గో స్తనీపాక మై యుండఁ గూర్పవలయు 55

ఆ. శబ్దశాసనుండు సంస్కృతగ్రంథంబు, గానఁ దెలుఁగుమాట గలయ రామి
లక్షణంబె కాని లక్ష్య మొక్కటియును, బలుక కునికిఁ దెలియఁ బడవు కొన్ని. 56

తే. ఒక్కసూత్రంబువలన సముద్భవించు, శబ్దములు లెక్క వెట్టంగ శక్య మగునె
నలువ కైనను బలుకులచెలువ కైన, నైన నెఱుఁగింపు మొకకొన్ని యైన నీవు. 57

చ. రమణను సత్కవీంద్రులు పురాణచయం బితిహాసపం క్తికా
వ్యములును దొల్లి యైన నిపు డైనను మంగళ మైన దీని సూ

త్రములను దక్క వేఱొకవిధంబున నాంధ్రముఁ జేయఁ జాలమిన్
క్షమఁ దెనుఁగింపు దీన నవి సర్వముఁ జేయుఫలంబు నీకగున్. 58

క. తాతనయు నూత్నదండియు, నీతెనుఁగులలక్షణం బొకించుక యైనన్
జేతఃప్రౌఢిమఁ జెప్పిరి, ఖ్యాతలమున దీని తెలుఁగు గా వపి యెల్లన్. 59

తే. ఆంధ్రభాషామహాకాననాంతరమున, సంతతంబును శబ్దాపశబ్దసరణు
లెఱుఁగ నేరక మది సంశయించు తెలుఁగు, కవులు సుపథంబు లిందును గాంతు రిలను.

తే. కవుల కుపకార మగుటచేఁ గలుగు సుకృత, లాభ మందున నగు సద్యశోభివృద్ధి
దాన సమకూఱు నాకపదంబు దీనిఁ, దెనుఁగుఁ గావించుకంటె శోభనము గలదె.

ఆ. ధరణి నీకు నిష్టదైవ మెప్పుడుఁ గామె, పల్లె నున్న చక్రపాణి యగుట
నంకితంబు దీని నతనికిఁ జేయుము, విప్రవర్య మాకు వేఱు గలదె. 62

చ. అని యతఁ డానతిచ్చి చన నంతట మేల్కని నాల్గుదిక్కులుం
గనుఁగొని యద్భుతంబుఁ గుతుకంబును డెందమునం బెనంగ వేఁ
గినఁ గల కేది బద్ధ మని కేరుచు నుండెడువేళ నామతం
గనగసివాసి పుస్తకనికాయధరుం డొకరుండు వచ్చినన్. 63

క. ఆవిప్రు నతిథిఁ గా సం, భావించి భుజింపఁ బెట్టి భాషించు నెడన్
దా విశ్వశ్రేయ యనుచు, నీవచనము సదువ నెచటి దిది యన నతఁడున్. 64

క. నన్నయభట్టీయములో, నెన్నఁగఁ బ్రథమార్య గాదె యీపాత్రములో
నున్నవి యవి యెనుబదిరెం, డన్న మహాద్భుతముఁ బొంది యపు డెల్లరకున్. 65

వ. మదీయస్వప్నవిధం బంతయుఁ దేట పడ నెఱుంగించిన నాకర్ణించి సకలజనంబులు నానందంబుఁ బొంది రందుఁ గొందఱు మాతృసంబంధు లగుమదీయబంధువులు గూడఁ గులసింధుసౌగంధికబంధులును గృతప్రబంధులును నీతియుగంధరులును గావున నాకి ట్లనిరి. 66

క. హరిఁ గాంచుటచే మోక్షము, సిరిచే నర్థంబు ధాత్రిచే భూమియు శం
ఖరథాంగమ్ముల విజయము, విరచింపు మ టన్నకృతిని విద్యయుఁ గలుగున్. 67

ఆ. శ్రేయ మబ్బు నంచుఁ జెప్పె విష్ణుఁ డనంగ, మంచికల యటంచు నెంచ నేల
అతఁడు సెప్పు మన్న దితనిచే నిప్పుడు, గలిగె నిదియె సాక్షి గాదె మనకు. 68

వ. అదియునుం గాక. 69

## కర్తృవంశావతారము.

సీ. శ్రీవిష్ణునాభిరాజీవసంభూతుఁ డేవసుమతీసురునకు వంశకర్త
రామాయణామరభూమీరుహాబ్ధి యేవితతాగమాంతసంవేద్యగురుఁడు

కశ్యపాత్రివశిష్ఠగౌతమభృగువు లేనూన్నతభాషణుజోడువారు
పృథులశస్త్రకళాధురీణుండు ద్రోణుఁ డేగురుతపోరాశికిఁ గూర్మిపట్టి
తే. యతఁడు దనవారు సర్వలోకైకయోగ్య, తారకాపథవర్తి విస్తారకీర్తి
దురితకర్మపరిత్యాగి పరమయోగి, ధర గుణస్థాని శ్రీభరద్వాజమౌని. 70
తే. అమ్మహామౌనిగోత్రాబ్ధి నవతరించి, తమ్ములును దాను నన్యోన్యతను దనర్చి
తమ్ములను పేరునను సోముఁ ప్రస్తరించు, నార సోమాహ్వయుఁడు కాకునూరిఘనుఁడు.
తే. అతఁడు మధురను బుధసమూహములఁ గొడరి, వేదశాస్త్రపురాణాదివాదములను
గాకు నూరిఁటిఁ జేసినకారణమునఁ, గాకునూరింటివాఁ డన ఘనతఁ గాంచె. 72
సీ. బాలుఁడై కాశికాపట్టణంబున కేగి బ్రహ్మేంద్రునొద్ద శాస్త్రములు చదివె
బ్రహ్మరాక్షసుతోడఁ గ్రమము చెప్పంబడి కట్టినగండభాగంబు నొందె
సరికొండసీమలో సంతరించెను గాకునూ రనుసర్వాగ్రహార మొకటె ×
నిడుదవెల్లిని బొద్దినేపల్లి నివరళిపురిని మాన్యక్షేత్రములు గడించె
తే. నవని సర్వజ్ఞుఁ డగుట గంగాంబికాభి, రాముఁ డనఁగను నిక్కంబు సోముఁ డనఁగ
మనియె నిలఁ గాకునూరితమ్మనసుతుండు, సోముఁ డభినవవాంతసద్గ్రామమునను. 73
చ. అతఁడు భవత్పితామహున కయ్యెఁ బితామహుఁ డాఘనుండు భా
రతిని దపంబునం గని వరం బడిగెం దనయింట విద్య ప్ర
స్తుత మగుచుండ నందులను సుమ్ము జగంబునఁ గాకునూరిసం
తతి యగువారు శోభనదినంబుల మున్నుగ వాణిఁ గొల్చుటల్. 74
తే. గంగయందుఁ గుమారుని గాంచె నొకని, సోముఁ డని చెప్ప టెల్లను జోద్యమగునె
కాంచెఁ బెక్కుకుమారుల గంగయందు, సోముఁ డలగాకునూరివంశోత్తముండు 75
వ. వా రెవ్వ రనిన. 76
సీ. అమరేశ్వరుండు భోగాతిశయంబున నమరేశ్వరుం డన నతిశయిల్లుఁ
గొండలయ్య నదల్ప గురుధైర్యమహిమచేఁ గొండలయ్య యనంగఁ గొమరు మీఱు
రంగప్పఁ డాశ్రితరక్షణప్రౌఢిమ రంగప్పఁ డన ధాత్రి రంగు గాంచు
లక్ష్మణుం డగ్రజాలాపానువర్తి యై లక్ష్మణుం డన భూతలమున వెలయు
తే. నందులోఁ గాకునూరిరంగాహ్వయుండు, గనియె నలువురుతనయులఁ గన్నమాంబ
యందుఁ దిరుమలభట్టు గంగార్యసర్య, నెలమిఁ బెదసోముఁ జినసోము నిందులోన.
సీ. ఒకనివాకిలిఁ గాచి యుండఁ డెన్నటి కైన నుగ్రుఁడు గాఁడు దా నొక్కనాఁడు
కంట మంటలు రాలఁ గనుఁగొనఁ డెవ్వరి, నేరఁ డెన్నటికిని నీరు మోపఁ

గుత్తుకందు విషంబు గూరిచి వర్తింపఁ డనిశంబు నొక్కని నడిగికొనఁడు
సంతతంబును బౌరుషము వెత్తి గాంచఁడు క్రతువులు దాఁ జేయుఁ గాని చెఱుపఁ
తే. డిన్ని సద్గుణములు గల్గెనేని పూని, జోడు సేయఁగ వచ్చు నాసోముఁ గాకు
నూరికులవారిజాతచకోరమదవి, రామునకు రంగఘను పెదసోమునకును. 78

సీ. కొట్టించె నెవ్వఁడు గురువాపి వప్రదక్షిణభాగమున రొంపిచెర్లలోనఁ
గట్టించె నెవ్వఁడు ఘనశిలాసాలంబు రంగుగా శంకరలింగమునకుఁ
బెట్టించె నెవ్వఁడు పృథుతరారామంబు గుడిపాటికడ నినకొండ్రలోవఁ
బుట్టించె నెవ్వఁ డప్పురియామ్యదిశ గుంటఁ ద్రవ్వించి పశువులు ద్రావ జలము
తే. క్షితిఁ దలంపఁగ సర్వజ్ఞశేఖరుండు, సత్పథవిహారి ద్విజరాజచారులక్ష
ణాన్వితుం డెవ్వఁ డతఁడు సోమాభిధుండు, కాకునూరికులాఖ్యసాగరభవుండు. 79
ఉ. వట్టెముపోతనార్యసుతవర్యుఁ డనం దగుపెద్దిభట్టుతోఁ
బుట్టినకృష్ణుఁ గైకొని సుపుత్రుల వెంగనఁ గన్నుభట్టు బ
ల్దిట్టను గంగయన్సుతలఁ దిమ్మను రంగను లింగ గోపమ
రట్టిడిఁ గాకునూరి పెదరంగయసోముఁడు గాంచె వేడుకన్. 80
క. వినుతమతిఁ గాకునూరిజ, ననమణి యగుసోమునగ్రనందనుఁ డగువెం
గన బుధుఁ డన నెగడె జగం, బున సోమునినందనుండు బుధుఁ డగు టరుదే. 81
తే పల్లెనాటను నూటతొంబదియు నాల్గు, గ్రామముల నీడు గానక కాకునూరి
వెంగనార్యుఁడు వేదవేదాంగములను, బ్రస్తుతికి నెక్కె మాఱుటబ్రహ్మ యనఁగ. 82
ఆ. కాకునూరివెంగఘనుఁడు సేసమయందుఁ, గాంచె మొదల నప్పకవిని నిన్న
వెనుక సోమనార్యు వేంకటపతిఁ గృష్ణు, భట్టు లక్ష్మణాఖ్యబాలుఁ గాంచె. 83
క. శ్రీగిరిని నిలిచి నీవును, భోగివిభూషణునిపట్టపుకవీంద్రుఁడ వై
వాగీశవినుతకామెప, లీగరుడాసనకృపాకలితవాక్ప్రౌఢిన్. 84
సీ. జగతి నాపస్తంబశాఖోక్తషట్కర్మపద్ధతిఖండనిబంధనంబు
కాలబాలార్ణవాఖ్యజ్యోతిషగ్రంథసంహితాసుశ్లోకసంగ్రహంబు
శ్రీమదనంతప్రసిద్ధమహావ్రతకల్పకథాంధ్రోక్తి కావ్యరచన
శ్రీనగాధీశసుశ్లేషనిందాస్తుతిభావగర్భితసీసపద్యశతము
తే. లలితకవికల్పకాఖ్యానలక్షణంబు, మహితసాధ్వీజనౌఘధర్మద్విపదము
నంబికావాదనామకయక్షగాన, కృతియుఁ జేసితి కాకునూరికులయప్ప. 85
క. ఇట్టిమహాగోత్రంబునఁ, బుట్టిననీ కిట్టిశుభముఁ బొందుట యరుదే
గట్టిగ నాదేవుఁడు సమ, కట్టినయది తెనుఁగుఁ జేయుఁగాఁ దగు ననినన్. 86

క. పరమోత్సుకతను నన్నయ, విరచించినఫక్కి వ్రాసి విప్రుని గాశీ
పురి కనిచి వృద్ధబాంధవ, గురువిబుధులచే ననుజ్ఞ గొని చిత్తమునన్. 87

కవివిచారము.

క. లోకంబునఁ గలవిబుధా, నీకములో నెవరిఁ బోల నేరుతు నైనన్
నా కిచ్చె నాంధ్రశబ్ద, వ్యాకరణముఁ దెనుఁగుఁ జేయు మని వారి కరుణన్. 88

తే. మహిని వాగనుశాసనమయుఁ డొనర్చు, నిమ్మహాగ్రంథ మను నావ యెక్కి యాంధ్ర
శబ్దజలరాశి తరియించుజనుల కేను, గర్ణధారుఁడ వారియనుగ్రహము పేర్మి. 89

ఉ. ఎన్నఁగ నన్నయాఖ్యకవి యీకలి కాదిని జెప్ప దాని భీ
మన్న హరించెఁ గ్రమ్మఱ మహాత్ముఁడు రాజనరేంద్రుపట్టి దా
మొన్న నొసంగె విప్రునకు మూల మతం డొనరించెఁ డీక నా
కన్నది మున్ను విన్నదియుఁ గాదు మహాద్భుత మబ్బె నా కిటన్. 90

క. మూలను చెప్పిననన్నయ, భూలోకబ్రహ్మ యతనిబుద్ధి దెలిసి వ్యా
ఖ్యాలక్ష్యంబు లొనర్చిన, బాలసరస్వతులఁ బోలుప్రాజ్ఞులు గలరే. 91

క. ఎక్కడిమతంగపర్వత, మెక్కడికామెపలి సుకవు లీలో తరే
గ్రక్కున నిది దెనుఁగింపక, దక్కట నను ధన్యుఁ జేయుతలఁపున నేమో. 92

క. ఆతిక్కనముఖ్యకవి, వ్రాతముచే నీతెలుంగువ్యాకరణము ధా
త్రీతలమునఁ గడు నంత, ర్భూతం బై తెనుఁగు గాకపోవుట లెల్లన్. 93

వ. మత్పురాతనజననఘనతరతపోవిశేషంబువలనన కదా యని చింతించి నితాంతసంతు
ష్టాంతరంగుండ నై. 94

తే. తనయనుగ్రహమునఁ జెప్పుమనుచు నన్నుఁ, గలను వచ్చినవారి తానె కలఁడు నాకుఁ
దెలియనిపదంబు లెల్లను దెలుప నింక, శంక సేయంగ వల దని సమ్మతించి. 95

వ. ముందు బృందారకభాష నశేషవిద్యాజలజాసనుం డగుశబ్దానుశాసనుండు సంక్షేపంబుగాఁ గూర్చినయాంధ్రవ్యాకరణంబునందలి, సంజ్ఞా, సంధి, తత్సమ, దేశ్య, క్రియాపరిచ్ఛేదంబు లయిదునుం దెనుఁగుఁబలుకుల నేను విస్తరించి భాషాపరిచ్ఛేదంబును, వర్ణపరిచ్ఛేదంబును, వళిప్రాసపరిచ్ఛేదంబును, పద్యపరిచ్ఛేదంబును, సంధిపరిచ్ఛేదంబును, తత్సమపరిచ్ఛేదంబును, దేశ్యపరిచ్ఛేదంబును, క్రియాపరిచ్ఛేదంబును ననునామంబుల నభిరామంబు లగునాశ్వాసంబు లెనిమిదిగా నెలకూచిబాలసరస్వతి సకలభాషాకవిమహోపాధ్యాయప్రణీతాంధ్రవ్యాఖ్యానగ్రంథం బాధారంబుగా రచియింపం బూని.

క. దశమీసురగురువాసర, శశితారావజ్రయోగషష్ఠకరణయు
క్తశరాననలగ్నంబున, శిశిరకరాంశమున మొదలు సేసితిఁ గృతికిన్, 97

వ. ఇట్లు కృతప్రారంభుండనై మదీయేష్టదేవతం గాంచి నమస్కరించి వినుతించి యతనిం గురించి షష్ఠ్యంతములు విన్నవించెద. 98

## షష్ఠ్యంతములు.

క. సాయపవెంకటపతిభూ, నాయకదత్తాగ్రహారనగరప్రాగ్దే
శాయతదేవాలయమునఁ, బాయక వసియించుగోపభామాపతికిన్. 99

క. శ్రుతశాస్త్రాగమజితగీ, ష్పతి వట్టెము పెద్దనార్యసంపాదితపు
ణ్యతరాగ్రహారపూర్వ, క్షితిజశమీయామ్యమున వసించినవారికిన్. 100

క. తంగెడసీమను నిర్జర, గంగాసమనాగనిమ్నగాపూర్వమునం
బింగళిపురదక్షిణమున, రంగుగ నెలకొన్నగోపరత్నంబునకున్. 101

క. కేతవరనామపట్టణ, దైతేయాశాసమన్వితనికేతునకున్
వాతాత్మజతార్క్ష్యసమ, న్వితునకు సమస్తలోకవిఖ్యాతునకున్. 102

క. అలఘుతరశీలునకు మం, గళగుణజాలునకు దనుజకాలున క్రిందో
పలనీలునకును గామే, పలిగోపాలునకు ఘోషపతిబాలునకున్. 103

తే. అంకితము గాఁగ నేఁ జేయునట్టియాంధ్ర, శబ్దచింతామణిగ్రంథసారపాద
పంబునకు నాలవాలంబుపగిది నొప్పు, నట్టిభాషాపరిచ్ఛేద మెట్టి దనిన. 104

## ప్రథమాశ్వాసము.

క. శ్రీభోజతనూజాన, త్యాభామాసహిత తార్క్ష్యవాహనుమద్యుత భ
ద్రేభాధిపపోషణ తుల, సీభూషణ కామెపల్లిశ్రీగోపాలా. 105

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుగమున కాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయాం, ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 106

క. భాషానిరూపణం బా, ర్యాషట్కమునందుఁ గొలుత నాంధ్రకవిశిరో
భూషణ మగునన్నయ సవి, శేషంబుగఁ జెప్పె సంకుచితవాక్యములన్. 107

## భాషాపరిచ్ఛేదమూలసూత్రంబులు.

### ఆర్యావృత్తశ్లోకంబులు.

విశ్వశ్రేయః కావ్యం తదదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ
సా నాగ్యా రసవృత్తి స్స్వాధ్యో హి రసో యథాతథం కవిభిః.
స్వస్థానవేషభాషాభిమతా స్సన్తో రసప్రలుబ్ధధియః
లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చాన్య దపహాయ.

ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయో ర్వికృతిః
కేవలత యానుసర్పత్యభే చ యేయం యథాతథా భాషా.
తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి
ప్రకృతిద్వయజా తజ్జా తుల్యా తు సమా ప్రవాహినీ దేశ్యా.
సిద్ధి ర్లోకా ద్దృశ్యా లోకో నన్యాదృశ శ్చ నిత్యశ్చ
సంస్కారార్థో నియమో నియమా ద్గ్రామ్యం హి య త్త్వపభ్రంశః.
విరళాన్ వేచోషాదికశబ్దాన్ ప్రవ్యాహరంతు శబ్దజ్ఞాః
ఇహా తు ప్రవ్యాహార్యం సఙ్కేతితసుప్రసిద్ధ మేవ పదమ్.

ఇతి శ్రీసకలభాషావాగనుశాసనన్నయభట్టవిరచితాంధ్రశబ్ద
చిన్తామణౌ భాషాపరిచ్ఛేదః ప్రథమః.

వ. **ఈశ్లోకంబు** లాఱునుం బంద్రెండు సూత్రంబు లయ్యె నవి యెల్ల నిందు వివరించెద.

## పూర్వగ్రంథనామసంగ్రహము.

తే. సంస్కృతమునకు నాంధ్రభాషకును దొల్లి, లక్షణములు శాకల్లమల్లసుధీంద్ర
పిన్నకోటపెద్దనసుకవిప్రముఖులు, క్షితి నొనర్చిరి లోకోపకృతికిఁ బెక్కు. 109

వ. అవి యెయ్యవి యనినం బ్రతాపరుద్రీయంబును, గువలయానందంబును, రసమంజరియును, సాహిత్యచంద్రోదయంబును, సాహిత్యరత్నాకరంబును, వృత్తరత్నాకరంబును, జమత్కారచంద్రికయును, షడ్భాషాచంద్రికయును, షడ్భాషావివరణంబును, త్రివిక్రమవృత్తియు, హేమచంద్రఫక్కికయును, గవిభల్లటఫక్కికయును, నధోక్షజఫక్కికయును, శబ్దానుశాసనీయంబును, గవిరాక్షసీయంబును, గవికంఠపాశంబును, గవిమూషికమార్జాలంబును, గవిగజాంకుశంబును, గవిసర్పగారుడంబును, గవిజనాశ్రయంబును, గవిలోకసంజీవనియును, గవికంఠాభరణంబును, గావ్యాలంకారచూడామణియును, గావ్యచింతామణియు, నథర్వణచ్ఛందంబును, గోకర్ణచ్ఛందంబును, శ్రీధరచ్ఛందంబును, ననంతామాత్యచ్ఛందంబును, ఛందోదర్పణంబును, నలంకారసంగ్రహంబును, నలంకారరత్నావళియు, నాంధ్రభాషాభూషణంబును, రేఫఱకారనిర్ణయంబును, లక్షణవిలాసంబును, సులక్షణసారంబును, సర్వలక్షణసారసంగ్రహంబును, లక్షణదీపికయును, శారదాదీపికయును, శారదాముకుటంబును, శారదాతిలకంబును, వాగింద్రచూడామణియును, సరసభూపాలీయంబును మొదలుగా నీక్షింప లక్షణగ్రంథంబులు లక్షోపలక్షలు గల వందు. 110

క. ఒకదానికంటె మఱి వే, ఱొకటి విశేషంబుఁ జెప్పుచుండుకతమునన్
సకలగ్రంథములును జదు, వక దెలియును లక్షణప్రపంచం బెల్లన్. 111

## ప్రబంధమహిమ.

క. ఇది చదివినపిమ్మట మఱి, యెదియేనియుఁ జదువుబుద్ధి యేలా వొడమున్
బడఁపడి గ్రంథము లన్నియు, వెదకి వెదకి సార మెల్ల వివరింపంగన్. 112
తే. పర్వతము లెల్ల నొక్కదర్పణమునందుఁ, జూపడు తెఱంగునను గవిలోకప్రయోగ
లక్షణము లన్నియును సరళంబు గాఁగ, నెఱుఁగఁబడు నిందుఁ దెలియనూహించిరేని.
తే. సారభావకు శబ్దశాస్త్రంబుపగిది, దెనుఁగున*కావశ్యకం బిది దీనిఁ జదివి
చెప్పినప్రబంధము జగత్ప్రసిద్ధి నొందు, నరక రచియించినది యప్రయోజక మగు.
క. రత్నములకు నిల సత్కృతి, రత్నములకు మఱి తురంగరత్నములకు స్త్రీ
రత్నములకు లక్షణములె, యత్నంబునఁ జూడవలయు నంద్రు మనీషుల్. 115
క. ఈక్షితిని రాజరాజును, భిక్షునిగాఁ దిట్టఁ గూటిపేదను యక్షా
ధ్యక్షునిగాఁ దీవింపను, లాక్షణికుఁడె యెన్నిభంగుల సమర్థుఁ డగున్. 116
తే. ఉత్తముఁడు లక్ష్యలక్షణవృత్తవేది, పరఁగు మధ్యముఁ డన లక్ష్యపద్యవేది
సొరిది నధముఁడు లక్షణశ్లోకవేది, లక్షణజ్ఞాల కివి యపో లక్షణములు. 117
క. తొలుతను లక్షణసూత్రం,బు లెఱిఁగి పిఱుంద లక్ష్యములు దెలియంగా
వలయును గావున లక్షణ, ములు లక్ష్యంబులును బాఠముగఁ జేయఁదగున్. 118

## మూలసూత్రము—విశ్వశ్రేయః కావ్యమ్. 1.

క. ధర్మములలోన నుత్తమ, ధర్మము కావ్యము నిజంబు ధర నెవ్వని కా
ధర్మము చేకుఱు నతఁడు సు, ధర్మను వసియించుఁ బెక్కుదైవతయుగముల్. 119
క. తనయుఁడు చెఱువును గావ్యం,బు నిధానము గుడి వనంబు భూదేవస్థా
పనమును ననునియ్యేడును, జను శాస్త్రములందు సప్తసంతతు లనఁగన్. 120
తే. దుష్కృతము లెన్ని చేసినఁ దుదిని సప్త
సంతతులలోన నొక్కటి సలుపునతఁడు
కుతుకమునఁ దననూటొక్కకులమువారి
నరకములఁ బాపి ముక్తికి నడపు నిజము
నెగడుఁ గావునఁ గావ్య మన్నిటికిఁ దొడవు. 121
క. పురివఱదనీరు గోదా, వరిని గలసి యోగ్య మైనవడువునఁ గడు దు
శ్చరితుం డైనను గావ్యాం, తరమునఁ జెప్పఁబడి పావనచరిత్రుఁ డగున్. 122

క. క్షితి నెవ్వనినామము స, త్కృతి నెన్నిదినంబు లుండు దివి నాపుణ్య
ప్రతుఁ డంతకాల ముండును, ధృతి నింద్రద్యుమ్నునునికి దృష్టాంతముఁగాన్. 123
క. తనకు హితార్థము లెఱుఁగిం, చు నఘంబు లడంచు ధనము శోభనము యశం
బును గూర్చు నఖిలసురలన్, గనఁబడఁ గాఁ జేయు నెపుడుఁ గావ్యము కవికిన్.
తే. మేటిబ్రహ్మర్షి యయ్యె వల్మీకభవుఁడు, గాంచె రవిని మయూరుండు గడియలోన
హారిణరోగము వాసె శ్రీహర్షణుండు, కావ్యమునఁ జెందరానిసద్గతులు గలవె. 125
చ. అలరఁ బురాణకావ్యముల నాద్యులు చెప్పినవారు దక్కఁగాఁ
దెలియఁ జతుర్యుగంబులను దీవుల నేడిఁట నెంద ఱెందఱో
యిల జననంబు నొంది మఱి యేగిరి పుణ్యచరిత్రు లందులో
పల నిపు డొక్కఁడేనియును బ్రస్తుతి కెక్కు టెఱుంగ మెక్కడన్. 126
తే. రామకథలోనఁ గపులు వారాశిఁ గట్టి, రనుచు వాల్మీకి చెప్పంగ నఖిలజనులు
సేతు వనుచు నెఱింగిరి చెప్ప కున్న, నదియు నొకసోగదీవి యటంద్రు గాదె. 127
క. వివరింప యజుర్వేదము, కవి యగువిప్రుండు శుచి జగంబుల నేత
త్పవిమలకావ్యము మిక్కిలి, పవిత్ర మగుఁ గపిలగోవుపాల తెఱఁగునన్. 128
తే. ఉపమ గలిగిన శయ్యల నొప్పియున్న, నంస్త్రుభిభవునికావ్యంబు గ్రాహ్యంబు గాదు
పాయసం బైన సంస్కారపక్వ మైనఁ, గాకమృష్టంబు హవ్యంబు గానియట్లు. 129

## కావ్యభేదంబులు.

సీ. ఉచ్చారణక్రియ నొప్పారు వర్ణంబు వర్ణసంచయమున వఱలుఁ బదము
పదవితానంబున భాసిల్లు వాక్యంబు వాక్యభేదమున నివ్వటిలు నర్థ
మర్థవశంబున నమరును భావంబు భావసంగతిఁ గనుపట్టు రసము
రససంప్రసక్తిచేఁ బొసఁగును బద్యంబు పద్యరాశిని గూర్పఁబడును గావ్య
తే. మట్టికావ్యంబు ద్వివిధ మై యతిశయిల్లుఁ, బరువడిఁ బ్రబంధచాటుప్రబంధము లన
సర్గముల సంస్కృతమున నాశ్వాసములను, దెనుఁగునఁ బ్రబంధ మనునది తనరుఁ గృష్ణ.
సీ. పురమును బుతుషట్కమును బ్రయాణంబును శైలంబు వేఁటయు సాగరంబు
మానీంద్రపుణ్యాశ్రమంబును మంత్రంబు ద్యూతంబు పిదప నద్భుతరణంబు
విజయంబు మద్యపానజవికారంబును వనవిహారంబును వారికేళి
కన్యాంగసౌందర్యకథనంబు హిమకరాభ్యుదయంబు విప్రలంభోచితంబు
తే. పద్మమిత్రోదయంబును బరిణయంబు, సురతమును దౌహృదంబును సుతజననము
ననఁగ నిరువదిరెండు వర్ణనలు గూర్చి, చెప్పవలయుఁ బ్రబంధంబు శ్రీనివాస. 131

క. కనుఁగొన సంఖ్యాబద్ధం, బు నసంఖ్యాకంబు నాఁగ భువి నిరుదెఱఁగై
తనరారుఁ బూర్వకవిమత, మున నాచాటుప్రబంధములు జలజాక్షా. 132

తే. వాల్గుదెగలయుదాహరణములు ముక్త, కాదిపంచా*పశమును సంఖ్యాన్వితములు
గద్యరగడద్విపదదండకములు మంజ, రులును సంఖ్యారహితచాటువులు నృసింహ. 133

ముక్తకాదిపంచాశత్తెట్టి దనిన.

సీ. ఒనరు ముక్తక మన నొక్కపద్యము ద్వికం బగు రెండు త్రికము మూఁడైనఁ బంచ
రత్నంబు లైదు వారణమాల యెనిమిది నవరత్నములు పద్యనవక మైన
భాస్కరమాలిక పండ్రెండు శశికళ పదియాఱు నక్షత్రపంక్తి యిరువ
దియు నేడు త్రింశదావ్యాయము ముప్పది రాగసంఖ్య వెండియు రెండు సాగెనేని

తే. వరుసఁ బంచా*దశాఖ్య మవ్వల శతకము. నష్టసమధికశతకంబు ననఁగ వెలయు
నేఁబదియు నూఱు నూటిపై నెనిమిదియును, సప్తశతి సప్తశత మైన శార్ఙ్గపాణి. 134

మూ. సూ—త దదోషౌ సరిక్కృతౌ చ వాగర్థౌ. 2.

తే. కృతికి నెప్డు శబ్దార్థముల్ రెండు వలయు, నవి యలంకారయుతములు నఖిలదోష
రహితములు గాఁగఁ జూచి కూర్పంగ వలయుఁ, గామెపలి బాలగోపాల గానలోల.

శబ్దార్థలక్షణాలంకారసీసమాలిక.

సీ. సర్వలక్షణసారశబ్దార్థయుగళంబు మహితశుద్ధసువర్ణమణులభంగిఁ
బదపద్యభూషణప్రచయరూపంబు లై లలిఁ గావ్యలక్ష్మి నలంకరించు
కారణంబున నలంకారాఖ్యలను జెంది బహుభేదములను జూపట్టుఁ గృతుల
నఖిలకావ్యములకు నాత్మలు రీతులు ప్రాణముల్ వానికిఁ బ్రాణదశక
మోలి వైదర్భికాగౌళికాపాంచాలికాలాటికాఖ్యానకలిత లైన
నాలుగురీతు లెన్నంగ నర్థవ్యక్తి సౌకుమార్యౌజఃప్రసాదకాంతి
మధురసౌకర్యసమాధిసామ్యశ్లేషములు పదియును బ్రాణములు దలంప
శయ్యాచమత్కారశబ్దస్ఫురణపదావృత్తిరీతిప్రాణవితతు లెల్ల
శబ్దలక్షణము లై జగతిపైఁ బొగ డొందు నుభయవిస్ఫురణంబు నొప్పునట్లు
వదలక మును గొన్న వర్ణంబు కృతులను బలుమాఱు నుడివినఁ బ్రాస మయ్యె
నదియు సుకరదుష్కరావాసనద్విత్రిచతు రనుసంజ్ఞల సప్తవిధము
లయ్యె ననుప్రాస మందులోపల ఛేకవృత్తిలాటము లన ముత్తెఱంగు
లేకార్థశబ్దంబు లేక పద్యంబులోఁ బునరుక్తిదోషంబు పొందకుండ
నుడుగక వేమాఱు నుడువఁగ లాటాఖ్య జను ననుప్రాస మై జరుగుచుండు

లాటంబులో శృంఖళన్యాయబంధంబు ప్రతిషేధశృంఖళబంధనంబు
మాలికాదీపసమాఖ్యయు సారంబు నేకావళియు నన నెసఁగు నైదు
పలుమాఱు నొకభంగిపలుకులు వలుకుచో నర్థంబు వేఱైన యమక మదియు
నాదిగతంబు మధ్యగతంబు నంతగతాఖ్యంబు నాదిమధ్యమగతంబు
నాద్యంతగతము మధ్యాంతగతంబును జరణత్రయగతంబు సర్వగతము
నుపమానపదగోపనోక్తియు నన నవవిధము లై యమకముల్ విస్తరిల్లు
సరిగమపధను లోష్ఠ్యనిరోష్ఠ్యములు తలకట్లును గుడులు శృంగములు నేక
వర్ణంబులు నభీష్టవచనసంఘట్టనంబులు నాదిగా నిట్లు వొదలు వెల్లఁ
జిత్రకవిత్వప్రసిద్ధనామంబు లై పెం పొంది వీనుల కిం పొనర్చు
నరవి గూఢచతుర్థచరణవర్ణముఁ జతుర్విధకందమును బంచవిధసువృత్త
పద్యంబు సీసరూపద్విపదాఖ్యయుఁ గందగర్భితమణిగణనికరము
మొదలు గా నొకపద్యమునఁ జెక్కు పద్యంబు లిమిడి ఛందోర్థదోషములు లేక
కనుపట్టునవి యెల్ల గర్భకవిత్వవిఖ్యాతిచే శ్రవణసుఖం బొనర్చు
గోమూత్రికాఛత్రగుచ్ఛకుండలినాగకంకణమర్దలఖడ్గచక్ర
పంకజసర్వతోభద్రమాలాక్షురిప్రభృతిబంధంబు లేర్పడఁగఁ జెప్ప
వృత్తము ల్బంధకవిత్వవిశ్రుతము లై కవులకుఁ జెవులపండువులు సేయు
ప్రాసాదిగాఁ జెప్పఁ బడిన వన్నియు శబ్దవితతి కలంకారవితతు లయ్యె
ధరనలంకారప్రధానతాసురసప్రధానతావస్తుప్రధానతలును
భాసిల్లు నారభటీసాత్వతీభారతీకైశికీనామధేయవృత్తు
లర్థస్ఫురణసమాఖ్యయు లాంగలీఫలపాకమృద్వీఫలపాకములును
గడు ముఖ్యగౌణలక్ష్యధ్వనివ్యంగ్యముల్ గణుతింప నర్థలక్షణము లయ్యెఁ
జర్చింపఁ గృతులకు జాతిగుణంబులు ద్రవ్యక్రియలు జీవితంబు లగుట
నవి యే తెఱంగున నమరు నట్లన చెప్ప వలయు జాతిస్వభావంబు ననఁగ
నది మొదలొక్కని మూఁడుపదులపై నెనిమిది యెసఁగుతద్భేదంబు లెఱుఁగ వలయు
జాతియు నుపమయు సద్రూపకంబును భ్రాంతిమంతంబు నపహ్నుతియును
దీపకత్రయము నాక్షేపంబు శ్లిష్టంబు నుత్ప్రేక్షయును దుల్యయోగితయును
వ్యతిరేకమును నుదారతయుఁ బ్రేయ*స్కంబు నెసఁగ విరోధ మావృత్తివిధము
భావికాఖ్యానంబుఁ బరివృత్తియును సమాహితము నప్రస్తుతస్తుతిపరంబు
వ్యాజస్తుతియును బర్యాయోక్తియును విశేషోక్తి వక్రోక్తి సహోక్తిసంజ్ఞ
లూర్జస్వియును సమాసోక్తి సమాఖ్యయు జగతి విభావనాసంకరములు

రసవంతమును నిదర్శనమును సూక్ష్మంబు లవనామకంబు హేతువుఁ గ్రమంబు
నాశీర్వచనము నర్థాంతరన్యాసంబు నతిశయోక్తియు నుదాత్తాభిధంబు
నన నొప్పు నివ్వియు నర్థంబులకు నలంకారభేదంబు లై కానఁబడును
దొలుతటిరూపకాదులు తమలోఁ దాము కలసి సంసృష్టిసంకరము లనఁగ
ద్వివిధంబు లగు నందుఁ దిలతండులన్యాయసంసృష్టిఁ గృతులఁ బ్రశస్త మయ్యె
సంకరంబులు రెండు జరుగు దుగ్ధోదకన్యాయ, నృకేసరిన్యాయములను

తే. క్షితిని శబ్దార్థసంసృష్టిఁ జెందునట్టి, సంకరంబులు మఱియును జాలఁ గలవు
వరుస నవి యెల్లఁ దెలియంగ వలయుఁ బూర్వ, శాస్త్రిలక్షణలక్ష్యోక్తసరణివలన. 136

## శబ్దార్థదోషసీసమాలిక.

సీ. కనుఁగొన దుష్ప్రయోగము వైరివర్గంబు ధరఁ దత్సమాసశబ్దక్రమంబు
నపసంస్కృతాఖ్యంబు నప్రయుక్తంబు విసంధి దుస్సంధి కుసంధిపదము
లవల నకారశూన్యంబు హీనోక్తియుఁ గొఱలుదీర్ఘపుకాకుఁ గుఱుచకాకు
సమసనభంగంబు ఛందోయతిప్రాసభంగంబులు ననంగఁ బదియు నాలు
శబ్దగతప్రదోషంబు లై యొప్పారుఁ గృతులు సాగవు వీని నెఱుఁగకున్న
న్యూనపదోపమయును నధికపదోపమయు నప్రసిద్ధోపమావిధంబు
నసదృశోపమయు మహాధికోపమయును నీచోపమయు వ్యర్థవాచకంబు
దేశసమయలోకదిక్కాలమైత్రీవిరోధాగమకళావిరోధములును
వ్యాకీర్ణకము నసమర్థ మపార్థంబు విరసంబు నతిమాత్రవిశ్రుతంబు
నశుభలజ్జాజుగుప్సాశ్లీలములు సంశయంబు సందిగ్ధ నేయార్థములును
బ్రక్రమభంగం బపక్రమంబును గ్రమభంగంబు శ్రుతికటుపరుషములును
క్లిష్టగూఢార్థం బపుష్టార్థకము నసంగతదోషము పదప్రకర్షణంబు
నధికపదంబు సమాప్తపు*నరాత్తంబు హీనపదంబు నిర్హేతుకంబు
నవిమృష్టవిధేయాంశ మన్యార్థంబు నప్రతీతికము ననర్థకంబు
భిన్నసంబంధంబు భిన్నలింగము భిన్నవచన మలంకారవర్జితంబు
క్షితి నప్రయోజకక్లిష్టంబు నేకార్థకంబును బునరుక్తకంబు ననఁగఁ
దొడరు నేఁబది యర్థదోషంబు లివి ముందు దెలియక కృతి సేయ నలవి గాదు
పదపడి మును బల్కుప్రాణాదులను గూర్చి చెవులకు నింపుఁగాఁ జెప్పిరేని
ధీరులు సద్గుణాధికతచే నవియు చేపట్టుదు రొక్కొక్కపట్టునందు
శ్రుతిసంస్కృతియు మధురతయు నస్పష్టార్థమునకు నర్థవ్యక్తియును బదప్ర

కర్షంబునకు ధాత్రి హర్షవాక్యము సూక్తితంత్ర మశ్లిష్టాభిధానమునకు
గ్రామ్యంబునకు నెల్లఁ గాంతియు ననుచితార్థంబుల కెల్ల నుదాత్తతయును
సంధిదోషముల కూర్జస్వియు శ్రుతిపరుషంబుల కెల్లను సౌకుమార్య
మప్రతీతికమున కాప్రసాదంబుఁ బ్రేయస్కంబు పరుషసమాఖ్యమునకుఁ
గ్రమభంగమునకు సంక్రమతయు న్యూనాధికపదంబులకు సామ్యకల్పనంబు
వెండియు నిబ్భంగి వెదకి గుణాధిక్యములు గూర్చి దోషముల్ దొలఁగఁ జేసి

తే. రచన గావించుకృతి బుధరచనలందుఁ, దనరు నాచంద్రభాస్కరతార మగుచుఁ
గావున నలంక్రియాశాస్త్రికథితఫణితి, నరయఁ దగు నీని నెల్ల భూసురపురీశ. 137

మూ. సూః—సా వాగ్యా రసవృత్తిః. 3

క. రసమునకు నాశ్రయం బై, యసదృశ మగు నెద్ది యది గదా శబ్దము రా
క్షసదమన రసికు లనఁగా, వసుమతిఁ దద్విధము నెఱుఁగువారలు సుమ్మీ. 138

### రసవివేకము.

మూ. సూః—సాధ్యో హి రసో యథాతథం కవిభిః. 4

తే. తగ రసాశ్రయవాక్యసంతతులు గూర్చి, కావ్యము లొనర్చువార పో కవు లనంగ
నట్లు గావున నేభాష నైనఁ గవిత, పలుకువారికి సాధింపవలయు రసము. 139

### పంచవిధభావసీసమాలిక.

సీ. రమణ మనోవికారము బహిర్వ్యక్త మై భాసిల్లు నది సుమీ భావ మనఁగ
నది య విజ్ఞానసమాఖ్యచేఁ జెన్నొందు యాత్మకు మనసుచే నబ్బుచుండు
నామనంబున కింద్రియములచే నగువాని కైదింటికిని విషయములవలనఁ
గలుగును నాజ్ఞానకలిత మాభావంబు తరుణులయందును బురుషులందు
నాత్మసముద్భూత మై నవరసముల నమరఁ జేయుచు విభావానుభావ
సాత్త్వికవ్యభిచారసంజ్ఞలచే నాల్గుచందంబు లగు నందుఁ జను విభావ
మాలంబనోద్దీపనాహ్వయంబులు రెండుతెఱఁగుల ధాత్రి నుద్దీపనాఖ్య
మాలంబనోక్తగుణాలంబనవిచేష్టితాలంక్రియాత్మవిహారలీల
లనఁ జతుర్విధములఁ దనరారు ననుభావ మంగచేష్టోద్భూత మగుచు వెలయు
ధర మనోవృత్తి సత్త్వం బనఁబడు నందు సంభవించినయది సాత్త్వికంబు
గణుతింప నాసాత్త్వికము కంపఘర్మనం స్తంభ వైవర్ణ్య వైస్వర్యబాష్ప
విలయరోమాంచసంజ్ఞల నష్టవిధముల జరుగు నవ్వల వ్యభిచారికంబు

స్థాయిభావమున నిత్యత్వంబు నొందక వ్యభిచరించుచు సాగరాంతరమునఁ
బొదలుభంగముభంగిఁ బొడముచు నడఁగుచు సంచారిభావసంజ్ఞయును దాల్చి
వ్యాధ్యసూయావేగహర్షలజ్జామర్షదైన్యావహిత్థనిద్రావిషాద
శంకామదగ్లానిచపలతాపస్మారసుప్తిచింతాశ్రమౌత్సుక్యమరణ
గర్వమోహాలస్యనిర్వేదసంత్రాసధృతిజడతోగ్రతాస్మృతివితర్క-
మతిసుసంబోధనోన్మాద నామంబులఁ జేర్చు ముప్పదిమూఁడుభేదములను
బ్రకటంబులై స్థాయి భావంబు లన రోషశమజుగుప్సాభయోత్సాహశోక
హాసవిస్మయరతు లనఁగ దొమ్మిది యొప్పు నవరసోదయకారణంబు లగుచుఁ
బంచవిధంబులై పరఁగు భావంబులు స్థాయిభావసమన్వితమ్ము లగుచు
తే. వీని నన్నింటి నెఱిఁగిన వెనుకఁ గాని, నవరసంబులు పుట్టుచందము లు వాని
భేదములు లక్షణంబులు నాది గాఁగఁ, దెలియఁ బోలదు తంగెడదేశవాస. 140

## శృంగారరససీసమాలిక.

సీ. వెన్నముద్దకుఁ బాకవిధిచే ఘృతత్వంబు దనరుభంగిని నవస్థాయిభావ
ములకు విభావప్రముఖ్యభావంబులవలన రసత్వంబు గలుగుచుండుఁ
దద్రసం బంతయుఁ దనరుఁ గావ్యములందుఁ నాట్యంబులందు ననారతంబు
వినునార్యులకుఁ గావ్యవృత్తంబులును గనుఁగొనురసజ్ఞులకు నర్తనములందుఁ
గలుగుఁ గాని రసంబు గలుగ దారోప్యంబు గావున నటియించుకాంతలందు
గరిమ నారసము శృంగారంబు హాస్యంబు రౌద్రంబు కరుణ* వీరంబు నద్భు
తంబు భీభత్సంబు దారుణంబును శాంతమును నాఁగ నవవిధంబుల నెలంగు
వరనవస్థాయిభావములలో నాగిఁ జెప్పినరతియు భావాదిరంజనముల
నమ్యెను శృంగార మది నీలవర్ణంబు వెన్నునిమొన సామవేదవంశ
వర్యంబు గడు సౌకుమార్యంబు కైశికీవృత్తిని మధురతావిధమునందు
సుప్రసాదాభిధానప్రాణఘటితిని విరచింప నొప్పుకవిత్వమునను
బెనుదాయ భీభత్సమున కది సంభోగభవమును విప్రలంభజము ననఁగ
ద్వివిధ మయ్యెను బంచవిధ బాణకేతుప్రపంచకపోష్య మై పరఁగునట్టి
సందర్శనాలాపసంస్పర్శనాశ్లేషనఖరదక్షతిచుంబనక్రియాద్య
మవని పై సంభోగభవము తద్విప్రలంభజ మనునది మూఁడుభంగు లయ్యె
నంగప్రభూతం బయుత్న సంభవమును నైసర్గికంబు ననంగ నందు
వింశతిగీతముల్ వెలఁదుల కొప్పారు యౌవనగుణచేష్ట లందులోన

దనరారు నంగజాతము మూఁడుభేదంబు లై హావభావహేలాహ్వయములు
నప్రయత్నజ మనునది సుశోభాకాంతిదీప్తిప్రగల్భతాధీరతలును
మధురతోదారతాభిధములు నన నేడుచందంబు లయ్యె నైసర్గికమ్ము
కిలికించితవిలాసలలితలీలాఖ్యలు విచ్ఛిత్తిబిబ్బోకవిభ్రమములు
కుట్టమితంబును మోట్టాయితంబును విహృతంబు నన దశవిధము లయ్యె
భావంబు మొదలుగా భావోదయక్రియావింశతి యన నవి వినుతి కెక్క
కుంభినిపై విప్రలంభశృంగారోపకరణంబు లై రసాకరము లగుచు
శ్రవణసందర్శనప్రణయవిరోధప్రవాసాభికలనలవలనఁ బొడమి
వెలఁదులకును బురుషులకును వరుసతో నొదవునవస్థలు పదియు రెండు
నయనసంప్రీతిమనస్సంగసతతసంకల్పప్రతాపజాగరకృశత్వ
విషయానుభవపరిద్వేషలజ్జాత్యాగసంజ్వరోన్మాదమూర్ఛామృతాహ్వ
యంబుల రతిరహస్యకళాప్రవీణులు జగతిఁ బ్రతాపంబు సంజ్వరంబు
నను రెండుదశలును గొనక యవస్థలు పదియ కా నెంతు రేపట్టునందుఁ
బ్రకృతికథాసమాప్తికరంబు సహితంబు నశుభప్రసంగంబు నగుటఁ జేసి
ద్వాదశదశ పురాతనకథాక్రమమునఁ గాని వర్ణింపరు కావ్యములను.

తే. కవులు దీని నెఱింగి శృంగారరసము, గులుకునట్లుగఁ గావ్యముల్ గూర్పుకున్న
ఖ్యాతి కెక్కెను రసికసభాంతరముల, సర్వతటినీపురందరాశానివేశ. 141

## అష్టరససీసమాలిక.

సీ. రసపోషణము లన నెసఁగువిభావముఖ్యంబులవలన సువ్యక్తభంగిఁ
బడయు నవస్థాయిభావముల్ నిజగుణసత్త్వంబులగుచు రసత్వమొందు
నందు శృంగారరసాంతరభేదసంతతు లెల్ల మున్ను భాషితము లయ్యె
నింక హాస్యాదుల నెనిమిదింటను గల్గుభేదముల్ చెప్పెద వేఱువేఱఁ
బూర్వోక్తహాసంబు భువిని హాస్యం బయ్యె నది యల్పమృదువు సామాన్యవాయ
మర్జునచ్ఛవి కుంజరాననుచేరువఁ గరుణాభియాతి శృంగారభవము
సొం పొందు మధురతాసుప్రసాదములను భారతీవృత్తిని బద్యములను
మూఁడుభేదంబులు మొలచె నుత్తమమధ్యమాధమంబు లనంగ నందులోన
హాసితస్మితము లుత్తమాఖ్యలు విహసితప్రహసితంబులు మధ్యభావితములు
క్షితి నపహసితంబు నతిహాసితంబును జనుఁ గావ్యములఁ గనినం బ్రశస్తిఁ
బంచమభావసంభవమహాక్రోధంబు రౌద్రరూపము దాల్చె రక్తనిభము

హారునియాడిగ మధురావ్వయప్రభవంబు భ్రుకుటిప్రయుక్త మద్భుతవిపంథి
యుద్ధృతార్థము ప్రసాదౌజంబులను గూర్చి యారభటీవృత్తి నమరఁ జెప్ప
వెనుకఁ జెప్పినశ్లోకమున నయ్యెఁ గరుణఁ దా మహి నధర్వామ్నాయవిహితజలజ
సమవర్తిదాసి కాషాయసన్నిభకాంతి హాస్యాదికార్ద్రిరసాత్మజాత
సౌకుమార్యమునఁ బ్రసాదమాధుర్యంబులను గైశికీవృత్తిఁ జను రచింప
స్థాయిభావోదితోత్సాహంబు దా వీరరస మయ్యె నెపుడు సాధ్వసవిరోధి
కించిత్ప్రిగల్భితోదంచిత మోజఃప్రసాదసాత్వతులను జరుగుఁ గవిత
ప్రథమవేది సుపర్వభర్తరౌణువ మూఁడువిధము లై యది ధాత్రి వెలయు సమర
వీరంబు వితరణవీరంబు గారుణ్యవీరంబు నన భావవేద్య మగుచు
విస్మయాస్వాయమున వెలయుభావము విభావాదులచే నద్భుతాభిధాన
మున నొప్పు నాశ్వలాయనసూత్రజము కమలాసనుబడివారి యరుణకాంతి
రౌద్రరసాదివీరరసప్రసూతంబు స్వల్పమృదుత్వ మోజఃప్రసాద
విధముల భారతీవృత్తిఁ గావ్యంబులయందుఁ జెప్పఁగ నొప్పఁ బొందుగాను
నవభావభేదమధ్యవిభాషితజుగుప్సభీభత్స మనఁగ నొప్పిదముఁ గాంచు
నారభటీప్రసాదౌజనవిధముల నొప్పుపద్యముల నత్యద్భుతంబు
సన్నుతాపస్తంబసంతతి శృంగారశత్రుపు నందికేశ్వరునిబంటు
కాలవర్ణము ద్విప్రకార మై యది చెప్పఁబడు జుగుప్సాఖ్యభీభత్సరసము
పెను పొంద వైరాగ్యభీభత్సరసమును ననఁగ నీభేదంబు లరయవలయు
మునుపు తొమ్మిదిభేదములలోన నెన్నినభయము భయానకావ్వాయము చేతఁ
బరఁగు యాజుషము బీభత్సంబుపట్టి ధూమ్రాభంబు వీరరసాహితంబు
ధర మహాకాళునిదళవాయి సాత్వతి నోజఃప్రసాదసంయుక్తి నమరుఁ
గవితల నీషత్ప్రిగల్భంబు సర్వాంగకంపనవైస్వర్యకారణంబు
శమము శాంతం బయ్యెఁ జంద్రసన్నిభము నిర్వైర మొందును బరబ్రహ్మలెంకఁ
గ్రమమున ధర్మార్థకామమోక్షము లనుపురుషార్థములను దాఁ బొందఁ జేయు
నల్పమార్దవము కావ్యములఁ బ్రసాదమాధుర్యభావాఖ్యవృత్తులఁ బొసంగు.

తే. నీరసాంతరభేదంబు లెల్ల నరుస, నెఱిఁగి సమయోచితములుగా హృదయములకు
నింపు పుట్టంగఁ గృతుల వర్ణింపవలయు, శ్రీగిరీశాన్యభాగధాత్రీనివేశ. 142

## నాయకనిర్ణయసీసమాలిక.

సీ. నవరసంబులకు జన్మస్థానములు నలుగురు ముఖ్యు లగునాయకులు దనర్తు
రౌగి ధీరలలితధీరోద్ధతధీరప్రశాంతధీరోదాత్తసంజ్ఞకు లనఁ

గలరు వెండియు నొకనలుగురు శృంగారరససంభవాస్పదప్రథితగుణులు
ధారుణి ననుకూలదక్షిణశఠధృష్టు లనఁగ వీరలకు సహాయపరులు
మహిని నలువురు పీఠమర్దవిదూషకవిటచేటకు లనంగ వెలయువారు
మదనకళాశాస్త్రవిదులచేఁ బూరుషజాతులు నాలు గెంచంగఁ బడియెఁ
బాంచాలదత్తకభద్రకకూచిమారాభిధానంబుల నవియుఁ గాక
నుపజాతు లన వెండియును మూఁడు శశవృషహయనామకములఁ జెన్నారుచుండు
వసుధ నాయకుఁ డెంత రసికుఁ డైనను గాంత వెలి గాఁగ రసము సంధిలదు గాన
నాయికాభేద మంతయు విస్తరంబుగాఁ దెలిపెద నవరసాధీన లైన
యంగనలకు స్వకీయయుఁ బరకీయయు సాధారణయు ననఁ జనుఁ ద్రివిధము
లందులోన స్వకీయ యనుభామినికి గుణభేదములను మూఁడు భేదము లగు
నుర్వి ముగ్ధయు మధ్యయును బ్రగల్భయు నన నొక్కచందంబున నుండు ముగ్ధ
మధ్యాఖ్యఁ జనుతనుమధ్య ధీరయును ధీరాధీరయును నధీరాభిధయును
ననుమూఁడు దెఱఁగుల వినుతి గాంచుఁ బ్రగల్భ యనునదియును నట్ల నతిశయిల్లు
ధృతివిశేషములచే ధీరాదికామినీమణులు జ్యేష్ఠామధ్యమాకనిష్ఠ
లగుదురు వసుసతో నవని నాపరకీయ ద్విప్రకారంబుచేఁ దేజరిల్లుఁ
గరపరిణతయును గన్యకయును ననఁ బరిణత వర్ణింపఁబడదు కృతులఁ
గన్యక పురుషాభికాంక్షిత గాన సంగరసంబులను బరికల్పిత యగు
శృంగారరసనిధానాంగన లెనమండ్రు చర్చింప వాసకసజ్జికయును
నభిసారికయు ఖండితాఖ్యయు స్వాధీనపతికయుఁ బ్రోషితభర్తృకయును
విగ్రహాంతరితయు విగ్రహోత్కలితయు విప్రలబ్ధయు నన వీరలకును
దూతిక లాఱ్గురు ప్రాతివేశినియు శిల్పినియుఁ గారువును లింగినియు సఖియు
ధాత్రీతనుప్రజాతయు వీరు లేకున్నతఱి నేర్పుమైఁ బ్రియతంత్రములకుఁ
దమకుఁ దామైనను దగ దూతిభావంబు గైకొని నడపుట కార్యసరణి
గామశాస్త్రమునందుఁ గామినీమణులకు వెలయు జాతులు నాల్గువిధము లగుచుఁ
జింతింపఁ బద్మిని చిత్రిణి శంఖినీహస్తిను లన వీరి కందఱకును
నలు వొంద ముత్తెఱంగుల నుపజాతులు హారిణియుఁ దురగియుఁ గరిణియు నన
లలి భావరసనాయకులయందుఁ గలిగినభేదంబు లెల్లఁ దెల్పితి వసుసను
గ్రంథవిస్తారశంకను వానిలక్షణంబులు లక్ష్యములు నిందుఁ బలుకనైతి

తే. న ట్లగుట భావరసనాయకాదిభేద, సంచయమున కలంకారశాస్త్రవితతి
వలన లక్షణలక్ష్యముల్ దెలిసి పిదప, రసము వర్ణింపఁ దగుఁ గవిరాజులకును. 143

## సుకవిమాహాత్మ్యము.

తే. మణివలనఁ గంకణమును గంకణమువలన
మణియును బ్రకాశ మగునట్లు మదిఁ దలంప
సుకవివలన నాయకుఁడు నాయకునివలన
సుకవియుఁ బ్రసిద్ధిఁ గాంతురు సకలదిశల. 144

తే. నాకుజాతునిచే రఘునాయకుండు, వ్యాసుచేఁ బాండవులు కాళిదాసుచేత
భోజుఁడు ప్రసిద్ధినొందిరి భువిని దమదు, నడక లెల్లను గథలుగా నుడువుకతన. 145

క. ఇమ్మహిని మునులచే వెల, సెమ్మును గావ్యములు "నానృషిః కురుతే కా
వ్య" మ్మనువచనార్థంబున్, సమ్మతిఁ గలివేళ సుకవిజనులే మానల్. 146

## సత్కవిలక్షణము.

క. ధరణీసురుఁడు ప్రశాంతుఁడు, గురుభక్తుఁడు శుచియుఁ గల్పకుఁడు పూర్వకవీ
శ్వరవాక్ప్రయోగదక్షుఁడు గుణామతి యెవ్వఁ డతఁడు కవియనఁ బరఁగున్ 147

క. శ్రుతిశాస్త్రాంగపురాణ, ప్రతతియు నితిహాసకావ్యభరతాగమముల్
స్మృతిసంగీతరతికళా, గతుల నలంకృతుల నెఱుఁగఁగాఁ దగుఁ గవికిన్. 148

## సప్తవిధకవులు.

ఆ. వినుతిఁ గాంతు రిల వివేకివాచకరౌచి, కార్థశిల్పభూషణార్థు లనఁగ
మార్దవానుగతసమాహ్వయుఁడును నాఁగఁ, గవులు సప్తనామకములతోడ. 149

సీ. గణవర్ణశబ్దార్థగుణదోషనికరంబుఁ బరికించి కూర్చుఁ గబ్బము వివేకి
బహుతరానుప్రాసపదబంధనియమంబు వదలక కృతి సేయు వాచకుండు
మృదుమధురోక్తులు వెదకి కావ్యం బెల్ల రచియించుఁ బదపడి రౌచికుండు
మితశబ్దములలోన నతివిపులార్థంబు నిమిడించు నర్థాఖ్య నెసఁగునతఁడు
తే. చెప్పు యమకంబు లెప్పట్ల శిల్పకుండు, పొందుపఱుచు నలంకృతుల్ భూషణార్థి
సరళపదవిరళార్థవిస్ఫురణముగను, జూపు రస మెందు మార్దవస్ఫుటకరుండు. 150

## కుకవినిరాసము.

తే. జల్లిపదములు నాలుగు సంతరించి,గురువు లిడుచోట లఘువులు గొన్ని గూర్చి
విరతి గూడక మీఁదులు వెతకికొనుచు, నచ్చు పొల్లలపై నుంచునతఁడు కవియె.151

తే. వ్రణము గని నిర్మలాంగంబు వదలునీఁగ,యనఁ గుకవితప్పుఁ గని యొప్పు నడఁచిపుచ్చు
జల ముడిగి పాలు ద్రావుహంసంబుకరణిఁ, దప్పు విడనాడి యొప్పు సత్కవి గ్రహించు.

తే. తనకుఁ దెలియని వన్నియుఁ దప్పు లనుచుఁ
కుకవి హాస్యంబు గావించు సుకవివరుఁడు
దఱవు చర్చించి తెలియు నంతటను దెలియ
కున్నఁ దద్దయుఁ బెద్దల యొద్దఁ దెలియు. 153

క. ధరఁ దమరు సత్కవుల మని, పరులు కుకవు లనుచుఁ గృతులఁ బరిహాస మొన
ర్తురు గర్వమునఁ "లయోగ్యః, పురుషో నాస్తి" యనుమాట బుద్ధిఁ దెలిసియున్. 154

క. భ్రష్టులు తామె సర్వో, త్కృష్టకవుల మనుచు సభఁ జరింతురు "వ్యాసో
చ్ఛిష్టం జగత్త్రయ" మ్మను, నష్టాక్షరమునను గాదె యడఁకువ మదికిన్. 155

కవితాప్రశంస.

తే. విబుధలోకంబు "కవితైవవిద్య" యనుచుఁ, జదువుపదనార్థమునను సంశయము గలదె
విద్యలకు నెల్ల నుత్తమవిద్య కవిత, దానిఁ దెలియుట విశ్వ మంతయును గనుట. 156

క. ధారుణి నాఱుజమారుతి, పారాశర్యులు చరించుభావుకశిష్టా
చార మవశ్య మ్మని కవి, తారతమతు లైరి కాళిదాసప్రముఖుల్. 157

మ. జననాథాగ్రణి యాత్మరాజ్యమున నిచ్చల్ పూజ్యుఁ డౌనీమఁ బా
సినఁ దా గవ్వయుఁ జేయఁ డన్నికడలన్ శ్రేష్ఠుండు విద్వాంసుఁ డా
యనకన్నం గవి మేటి యౌ "సుకవితా యద్యస్తి రాజ్యేన కిం"
మ్మనువాక్యంబు నిజంబు దీనిఁ గని కావ్యంబుల్ రచింపం దగున్. 158

క. వనితయుఁ గవితయుఁ దా నై, చను దెంచుట గలుగు నేని సరసం బగు ధా
త్రిని బల్మికోలు గావిం, చిన విరసం బగు నటంచుఁ జెప్పిరి విబుధుల్. 159

క. ఛందోలంకారాదుల, యందలిపా టెల్లఁ దుదిని వ్యర్థము గాదే
సుందర మగువాక్యంబుల, పొం దెఱిఁగి రచించుబుద్ధి పుట్టక యున్నన్. 160

క. విరచించుశక్తి పుట్టని, పురుషునిచదువులు ప్రకాశములు గావు వసుం
ధర దీపరహితసదనాం, తరమున రేయిఁ బడియున్నద్రవ్యములక్రియన్. 161

తే. ఆశుధారాకవిత్వంబులందు శయ్య, లుపమ లుత్ప్రేక్షలును లేక యుండుఁ గాన
నెంత చర్చించినను బద్య మంత సార, వంత మగుఁ గాన నిలుకడ వలయుఁ గృతికి.

దేశభాషావిశేషంబులు.

మూ. సూ.—స్వస్థానవేషభాషాభిమతాః సన్తో రసప్రలుబ్ధధియః,
లోకే బహుమన్యంతే వైకృతకావ్యాని చాన్య దపహాయ. 5

మ. నిజదేశంబులవేషభాషలపయి న్నిత్యాభిమానస్థు లై
ప్రజ మెచ్చ న్రసలుబ్ధబుద్ధు లగుచుం బ్రాజ్ఞుల్ స్వదేశ్యంబులే

నిజ మంచుం గొని యన్యదేశములవాని న్మెచ్చ రేపట్టునన్
గజరాజావన ప్రస్ఫుటార్థరసముల్ గా వంచు నెల్లప్పుడున్. 163

క. తమతమ బాసల కవితలు, దమతమ దేశముల కొప్పిదము లగుఁ బరదే
శములకుఁ గూడ నొకింతయు, నమరోక్తులు సకలభూములందును వెలయున్. 164

క. తలఁపఁగ సంస్కృత కావ్యంబులు దమయర్థములు సకలభూజనములకున్
దెలిసినను దెలియకున్నను, బొలు పొందఁగ నిచ్చు నాల్గుపురుషార్థములన్. 165

క. హరికథ యైనను దమక, ర్థరసానుభవంబు లేనిరసవద్దేశాం
తరభాషాకావ్యంబులు, దొరకొని పఠియింప ఫలము దొరకునె దానన్. 166

క. ఆయాదేశమువారికి, నాయాదేశంబుభాష నమరినకావ్యం
బాయతపురుషార్థంబులఁ, బాయక సమకూర్చు దేవభాషయ పోలెన్. 167

క. సురభాషార్థము దెలియని, తరుణులకును శూద్రులకును దమతమసీమం
బరఁగినమాటలఁ జెప్పిన, పరకావ్యము పఠనమున కవశ్యం బయ్యెన్. 168

క. క్షితి మ్లేచ్ఛభాష శ్రుతిగ, ర్హిత మగు నట్టైన నాధరిత్రిని దానిన్
మతి రోసి విడువఁ గూడదు, సతతము వ్యవహారహాని సంధిలుకతనన్. 169

క. నీతం బని దేశీయము, జాతీయంబును వచించుసమయమున నిజ
ఖ్యాతలభాషాకృతులను, ఖ్యాతిగ మ్లేచ్ఛోక్తు లాదిగాఁ గూర్తు రజా. 170

ఆంధ్రకవితాపితామహునిచాటుధార:—

మ. సమరక్షోణిని కృష్ణరాయలభుజాశాతాసిచేఁ బడ్డదు
ర్దమదోర్దండపుళిందకోటి యనద్రాతంబు సప్తాశ్వమా
ర్గమునం గాంచి "శబా సహో హరిహరంగా ఖూబు ఖోడాకితే
తుముకీబాయిలబాయిదేమలికి" యందు ర్త్రింటికిం బోవుచున్. 171

నందితిమ్మనచాటుధార:—

శా. రాయగ్రామణి కృష్ణరాయ భవదుగ్రక్రూరఖడ్గాహిచేఁ
గాయం బూడ్చి కళింగదేశనృపతుల్ "కాస్త్రిఝరీసోషణీ
మాయాభీకమటూసలోటుకుహుటూమాయాసటాజాహరే
మాయాగ్గేయమదే" యటంద్రదు దివి రంభాజాయునిన్ యక్షునిన్. 172

కాళహస్తిమహాత్మ్యమునందు:—

సీ. బిజ మాడుదేవర నిజకృపామహిమఁ జె న్నాగునాయిల్లు బిడారు నీకు
నాకు నీపాదార్చనము సేయ నడలింగమూర్తి సేకు కొ వచ్చి మూర్త మాడి
యొడయచిత్తేశ నాయునికి నీమజ్జన మాడుశివార్చన మాడు బేకు
విచ్చేయు డిది బూది వీడియం బందుకో జంగమస్వామి నాసదనమునకు

తే. నోగిరంబులు మంచి మేలోగిరమున, నావటించెదఁ బసుఁడు మీ యారగింపఁ
బ్రతిదినంబును జంగమార్చనము లేక, తనువు వడ నొల్ల రూపకందర్ప యనఁగ. 173

## భాషాష్టకోత్పత్తివివరణము.

తే. భాష రెండు దెఱంగులఁ బరఁగుచుండు
సంస్కృతము ప్రాకృతము నన సంస్కృతంబు
ప్రకృతి యన నొప్పు దానికిఁ బ్రాకృతంబు
వికృతి యగుఁ దంగెడాహ్వాయవిషయవాస. 174

తే. భారతీదేవి శైశవభాషితంబు, ప్రాకృతము పంచవిధ మయ్యెఁ బ్రాకృతంబు
శౌరసేనియు మాగధీసంజ్ఞికయును, గ్రమతఁ బైశాచికయు నపభ్రంశ మనఁగ. 175

క. నామ మపభ్రంశం బని, సామాన్యముగాఁ దలంపఁ జన దది భాషా
భామాశిశుత్వభాషిత, మై మెలఁగుటచే సుశబ్ద మగు నెల్లెడలన్. 176

ఆ. పద్మపత్రనేత్ర పైశాచికీభాష, యందు భేద మించుకంత గలిగి
సొంపు మీఱుచుండు చూళిక పైశాచి, లెక్కలోనఁ దాను నొక్క టగుచు. 177

తే. ప్రాకృతాదులు చెడి తజ్జపదము లగుచుఁ, బలు తెఱంగులఁ దనలోనఁ గలసియుండు
కతన నీయాంధ్రభాషయుఁ గవిమతంబు, నందుఁ బ్రాకృతభేదంబె యనఁగ నొప్పు.

క. క్షితి భాష సంస్కృతప్రా, కృతసంజ్ఞల ద్వివిధ మయ్యె నెంచఁగఁ దత్ప్రా
కృతము వెస నేడు తెఱఁగుల, వితత మగుట నెల్ల నష్టవిధభాష లగున్. 179

తే. సంస్కృతము ప్రాకృతంబును శౌరసేని, జగతిపై మాగధియును బైశాచికయును
చూళికయు నపభ్రంశంబు సొరిది నాంధ్ర, భాషయును నివి చను నష్టభాష లనఁగ.

ఆ. వరరుచిప్రణీతవాక్యంబులను బతం, జలికృతోరుభాష్యములను వెలయు
పాణినీయసూత్రఫక్కిని బయించు, శబ్దజాల మెల్ల సంస్కృతంబు. 181

తే. ఇలఁ ద్రివిక్రమరచితవృత్తులను సోమ, చంద్రసూరిప్రణీతభాష్యంబుచేతఁ
దనరువాల్మీకిమూలసూత్రములవలనఁ, బ్రాకృతాదిషడ్భాష లుద్భవముఁ జెందె. 182

క. తెలుఁగునకుఁ బొడమె లక్షణ, ములు బాలసరస్వతిప్రముఖబుధకృతటీ
కలవలనను దెల్లం బై, చెలు వగు నీయాంధ్రశబ్దచింతామణిచేన్. 183

సీ. స్వర్గలోకప్రశస్తము సంస్కృతము మహారాష్ట్రదేశీయంబు ప్రాకృతంబు
శూరసేనాఖ్యఁ బ్రస్తుతి కెక్కు నాటను జను లాడునదియె పో శౌరసేని
మగధదేశోక్తులు మాగధీభాష పిశాచసంజ్ఞికము లై జగతిఁ బొదలుఁ
బాండ్యకేకయసాల్వబాహ్లికానూపగాంధారనేపాళకుంతలసుదేష్ణ

తే. భోజకన్నోజకంబులఁ బొసఁగుమాట, లరయఁ బైశాచికాచూళికాహ్వయములు
వెస నపభ్రంశ మాభీరవిషయజాత, మాంధ్రభూమిభవం బాంధ్ర మయ్యె శౌరి. 184

తే. దేవభూసురమునిధరిత్రీతలేంద్ర, సచివకంచుకివిటవిదూషకవిరక్త
వారయోషిన్మహామాత్యవనితలకును, జెప్పఁదగు సంస్కృతము సుధాసింధుశయన.

సీ. క్షపణజైనాదికకర్మహీనులకును భామాజనులకును బ్రాకృతంబు
క్షితి వైశ్యశూద్రప్రభృతిమధ్యమాధమజాతుల కెల్లను శౌరసేని
ధీవరలుబ్ధకాదిహీనజాతులమానవులకు నెల్ల మగధభాష
మొగిఁ బిశాచాసురముఖ్యుల కెల్లఁ బైశాచికానామభాషాద్వయంబు

తే. పతితచండాలయవనాదిపరమనీచ, జాతినరుల కపభ్రంశ మీతెలుంగు
సీమవారికి నాంధ్రంబుఁ జెప్పవలయుఁ, గావ్యనాటకముల గోపికాభుజంగ. 186

## ప్రకృతివికృతిభేదంబులు.

మూ. సూ:—ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయో ర్వికృతిః. 6.

తే. క్రమమునను సంస్కృతప్రాకృతములు రెండుఁ
బరఁగు నాద్యప్రకృతియును బ్రకృతి యనఁగ
వెలయు నీరెంటికిని దెల్గు వికృతి యనఁగ
నందగోపాంగనాపుత్ర నలిననేత్ర. 187

## తద్భవస్వరూపము.

మూ. సూ:- కేవలతయానుసృత్యాభేద యేయం యథాతథా భాషా.

తే. ప్రకృతులను రెంట రెండురూపముల నమరు
తద్భవములు ప్రత్యేక మాంధ్రంబు లగుచుఁ
జంద్రుఁడనఁ జందురుం డని సంస్కృతమునఁ
జందుఁ డని ప్రాకృతమున నీచందమునను. 188

## దీనికి శబ్దసూత్రము.

ప్రయోగమూలం వ్యాకరణమ్.

వృత్తి. వ్యాకరణము లోకవ్యవహారమూలకము. అది యెట్టు లనినఁ దెలుఁగునకుం బ్రాకృతభాష ప్రకృతి యనిపించుకొనును. ఆప్రాకృతమునకు సంస్కృతభాష ప్రకృతి యనిపించుకొనును. అదిగానఁ బ్రకృతు లనఁగా సంస్కృతప్రాకృతములు. ఆరెంటి యందుఁ గొన్ని తద్భవములు, ప్రత్యేకముగా నొక్కొక్కదాన నొక్కొక్కవిధమునఁ

బుట్టి రెండురూపములఁ దెలుఁగులలోను గలసి యున్నవి. గనుక వాని కన్నిటికిఁ దెలి యునట్టుగా నందులోపల నొకచంద్రశబ్దమునకుఁ జెప్పుచున్నాము. సంస్కృతమునందుఁ గలద్విత్వాక్షరమునందుఁ గ్రిందను జడ్డయై యుండెడు రేఫము ప్రాకృతభాషగాఁ బలుకు నప్పుడు లోపించును గాన నా రేఫము లోపము గాక ప్రత్యేకముగా ముం దొకయక్షర మై నిలుచుటచేత దకారమునకుఁ బ్రాకృతమునకు రానికొమ్ము వచ్చుటచేతను జందురుశబ్ద ము శుద్ధసంస్కృతశబ్దమున నే యయినతద్భవము గాని సంస్కృతము చెడి యయిన ప్రాకృ తమువలన నయినది గాదు.

చజౌ తజ్జే ప్రాకృతే చ దంత్యా వేవ న సంశయః.

టీ. తజ్జే=తద్భవమునందును, ప్రాకృతే చ=ప్రాకృతమునందును, చజౌ=చకార జకారములు, దంత్యావేవ=దంత్యవర్ణములే యవును తాలవ్యములు గా వనుట. సంశయః= సందేహము, న=లేదు. అనుసధోక్షజఫక్కికావచనము చేత సంస్కృతజాత మైనతద్భవము గనుక మొదల నున్నచకారము దంత్య మయి తెలుఁగువర్ణకము చేరఁగా చెందురుండు అని యయినది ప్రాకృతమున నయ్యే నేని నాదకారము క్రిందిరేఫము లోప మౌనుగాని, ప్రత్యేకాక్షర మై యుండదు దకారమునకుఁ బొల్లును రాదు. అది యెట్లం టేని.

## ప్రాకృతవ్యాకరణసూత్రంబులు.

కగచజటడతదపబమఁకఁపశో రుపర్యద్రే.

వృ. ఉపరి స్థితానాం స్పర్శవర్గాద్యతృతీయానాం మవర్ణజిహ్వామూలీయోపధ్మా నీయానాం శషసానాంచ లోపః స్యాత్ నతు ద్రశబ్దే.

టీ. ఉపరిస్థితానాం=మీఁదనున్న, స్పర్శవర్గాద్యతృతీయానాం=కచటతపగజడ దబలకు, మవర్ణజిహ్వామూలీయోపధ్మానీయానాం-ఁక-ఁప-అని-కపలకు ముం దర్ధవిసర్గసదృ శము లయినవర్ణములు జిహ్వామూలీయోపధ్మానీయంబు లనంబడు. మకారఁకఁపవర్ణములకు, శషసానాంచ=శషసలకును, లోపః=అదర్శనము, స్యాత్=అగును. ఇందుచేతఁ జంద్రశబ్ద మునందు రేఫమునకు మీఁద నుండెడిదవర్ణమునకు లోపము రాఁగా నతు ద్రశబ్దే ద్రకార ము గలశబ్దమునందు లోపము లేదు గావున దవర్ణలోపము లే దయ్యెను.

సూ:—రవలా నుధశ్చ.

వృ. అధస్థితానాం రవలానాం లోప స్స్యాత్.

టీ. అధస్థితానాం=జడ్డలు గలయక్షరములయందుఁ గ్రింద నున్న, రవలానాం= రేఫవకారలకారములకు, లోపః స్యాత్ = లోప మౌను, ఈసూత్రముచేతను దకారము క్రిందనున్న రేఫము లోపింపఁ జందు అనియుండెను.

సూ. శేషాదేశస్యాహ్రోశ్చోఖోః.

వృ. హకారరేఫవర్జితస్యానాదేః శేష స్యాదేశస్య చాచః పరస్య ద్విత్వంస్యాత్.

టీ. హకారరేఫవర్జితస్య=హకారమును రేఫమును దక్కఁ దక్కిన, అనాదేః=ముందుది గానట్టి, శేషస్య=లోపింపఁగాఁ జిక్కినదానికిని, ఆదేశస్యచ=ఆదేశమైనదానికిని, అచః పరస్య=అచ్చునకంటెఁ బరమైనదానికిని, ద్విత్వం=జడ్డ, స్యాత్=అవును. ఇందువలన హావర్ణము రవర్ణముగాదు. గావునను దకారమును రేఫమును సంయుక్తమైనద్రవర్ణమునం దథస్థితమైనరేఫము లోపింపఁగాఁ జిక్కినవి గాఁగాను జకారముమీఁద నున్నయకారమచ్చు గనుక దానిమీఁద నున్నందున దకారమునకు జడ్డ యిచ్చుటంజేసి చంద ఆయెను. ఇట్లుప్రాకృతభాష గనుక మును చెప్పినయథోక్తవచనమువలన నాది నున్న చకారము దంత్యమాయెను. అది తత్సమము చేయఁగాఁ జందుఁడని నిలిచెను. కాఁబట్టి యీమాట సంస్కృతమునఁ బుట్టినప్రాకృతమున నే అయినతద్భవము గానిశుద్ధసంస్కృతమున నైనది గాదు. ఈరెండుశబ్దములకు నాదిమకవిప్రయోగప్రసిద్ధి గలదు గావున నిట్టివన్నియుఁ బ్రకృతులు రెంటను రెండువిధములఁ బుట్టిన వని తెలిసికొనునది. ఇందుకుఁ బ్రయోగము.

నృసింహపురాణమునందు:—

చ. సురుచిరపానపాత్రమున సుందరి యొక్కతె కేల నిండుచం
దురుఁడు ప్రకంపితాంగములతోఁ దిలకించెఁ దదాననాంబుజ
స్ఫురితవికాసవైభవము సొంపు లడంకువ ప్రచ్చలింపఁ జె
చ్చెరఁ జనుదెంచి కట్టునడి చేడ్పడి భీతి నడంకుచాడ్పునన్. 189

నైషధమునందు:—

చ. కెరలి మహాసివేమసహకృత్వరి తద్భటకోటిచాతురి
తురి సమరాంగణంబులఁ జతుర్ద్వారిదావరణంబులన్ యశోం
బరముల నేయుచుండు బహుభంగులఁ బున్నమనాటినిండుచం
దురునునుసోగవెన్నెలలతోఁ దులఁ దూగెడుతద్గుణంబులన్. 190

ఆ. తెలుఁగు లొక్కకొన్ని దేవతాభాషనె, తద్భవంబు లగుచుఁ దనరుచుండు
ధరణిఁ గొన్ని ప్రాకృతముననె యగుచుండుఁ, దెలియవలయు వానితెలుఁగు లెల్ల.

తే. ప్రాకృతము నంటక నిలింపభాష నయ్యెఁ, దజ్జము సముద్రమునను సంద్రం బటంచు
నాకసద్భాష నంటక ప్రాకృతమున, నైనచో దానిని సముద్ద మనఁగ వలదె. 192

వ. ఇందులకుఁ దార్కాణముగాఁ గొన్ని తద్భవములు లోకమునం దాద్యప్రకృతివలన నే

యయినవి గాని ద్వితీయప్రకృతి నయినవి గా వందులోపల సముద్రశబ్దమున కొక్క టికిఁ జెప్పుచున్నాము. మొదలిప్రకృతియందు లోప మయ్యెడుదకారముక్రిందటి రేఫము లోపము గాక నిలిచినందు చేతను సంద్రశబ్దము ప్రథమప్రకృతి నైనతద్భవము గాని ద్వితీయప్రకృతి నైనది గాదు. అది తత్సమము చేయ సంద్ర మయినది రెండవ ప్రకృతి నైన, ''కగచజటడతదపబమశషసాం లోపశ్చ పర్యంద్రే'' అన్నందునఁ జంద్రశబ్దము నకు వలెనే సముద్రశబ్దమునం పలిదకారమునకు లోపము రాఁగా ''నతు ద్రశబ్దే'' అనుటవలన లోపము రాదాయెను ''రవంగా మధశ్చ'' అని మునుపు చెప్పినసూత్ర ముచేత దకారముక్రింది రేఫము లోపింప సముద్ద అని నిలువ ''శేషాదేశస్యాగ్రహోచో ఖోః'' అనుదానివలనను మునుపటివలెనే దకారమునకు జడ్డ వచ్చెఁ గనుక సముద్ద యాయెను. అది తత్సమము చేసిన సముద్దము అని యుండవలెను. ఈమాట నాదిమ కవులు ప్రబంధములను వాడినవారు కారు సంద్ర మనియే చెప్పిరి. అటుగాన నిట్టి వె ల్లను శుద్ధసంస్కృతమున నైనతద్భవము లని తెలిసికొనుఁడు

లక్ష్మీశబ్దమునకు.

క. నాకులభాషను ముట్టక, ప్రాకృతమున లచ్చి దాఁ బరఁగు లచ్చి యనన్
నాకోక్తి యైన లక్ష్మికిఁ, బ్రాకటముగ లక్కిమి యని పలుకఁగ వలదే. 193

దీనికిం దెలివిడి లోకమునందుఁ దద్భవములు కొన్ని ప్రాకృతభాషవలన నైనవే కాని దేవతాభాష నైనవి గావు. అది యెట్లన, లక్ష్మీశబ్దమునకుం జెప్పుచున్నాము.

సూ. మనయానాం.

వృ. అధస్థితానాం మనయానాం లోప స్స్యాత్.

టీ. అధస్థితానాం=ద్విత్వాక్షరములయందుఁ గ్రిందనున్న, మనయానాం=మకార నకార యకారములకు, లోపః=లోపము, స్యాత్=అగును. ఇందువలన క్ష కారముక్రింద నున్న మకారమునకు లోపము రాఁగా లక్షి యని యుండెను.

సూ. క్షః.

వృ. క్షస్య ఛ స్స్యాత్.

టీ. క్షస్య=క్ష కారమునకు, ఛః=ఛకారము, స్యాత్=అగును. దీనిచేత క్ష కారమున కు ఛకారము వచ్చెను. రాఁగా లఛి యనురూపము సిద్ధించెను. తెలుఁగున స్పర్శవర్గద్వితీ యవర్ణములు లేవు గాన లచ్చి యని నిలిచె నిది ప్రాకృతంబున నైనతద్భవము గాని, దేవ భాష నైనతద్భవము గాదు. సంస్కృతమున నయ్యేని క్రింద నున్నమకారము ప్రత్యేక ము స్పర్శవర్గద్వితీయము. ముంగల నొకయక్షర మై నిలిచెనేని లక్షిమి యవును. ఆంధ్ర మునందు షకారము లేదు గాన, అది లోప మై కకారమునకు ద్విత్వమురాఁగా లక్కి

మి, వికల్పమున జడ్డలోప మైన లకిమి యాయెను. ఈరెండువిధములతద్భవములలోను బూర్వకవులు ప్రబంధములయందు లచ్చి యని ప్రయోగించిరి గాని లకిమి యని ప్రయోగింపలేదు గావున నిట్టిశబ్దము లెల్లను ద్వితీయప్రకృతి నైన వని యెఱుంగునది. దీనికి బ్రయోగము:—

విరాటపర్వమునందు:—

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు రా
లచ్చికి నైన పెనంగినబలంబులు రెండును గెల్వ నేర్చునే
హెచ్చుగుఁ గుందఁగున్ దొడరు నెల్లవిధంబుల నోర్చునట్లు గా
కిచ్చఁ దలంచి యొక్కమెయి నిత్తఱి బొం దగు సంతయుం బగున్. 194

రామాభ్యుదయమునందు:—

తే. రాచపాఱునిజన్నంబు గాచినాఁడు, లచ్చిపుట్టిల్లు నోలకుఁ దెచ్చినాఁడు
చాలుపేరింటితోయ్యాలి నేలినాఁడు, పుడమి నునుసుంచు ప్రొద్దువంగడమునందు. 195

తే. శౌరసేన్యాదిపంచభాషలును బ్రాకృ, తంబులో భేదములు గానఁ దద్భవములు
వానియందును బుట్టును వర్ణభేద, ములును బంచవిధంబు లై తెలుఁగునందు. 196

తే. శౌరసేని జూపంబు పైశాచియందు, సాన చూళిక యనియెడుదాన రాచ
కోల మపభ్రంశభాషోక్తివలన మూఁగ, దనకు మాగధి జక్కులు తద్భవములు. 197

ఇందునకుం దెలిపెడి. సూత్రశబ్దమునకు:—

సూ. ద్యర్యోర్జః.

వృ. ద్యకారస్య, ర్యకారస్య, చానయోః, ర్జకారాదేశ స్స్యాత్.

టీ. ద్యకారస్య=ద్య యనునక్షరమునకు, ర్యకారస్య చ=ర్య యనునక్షరమునకును, అనయోః=యీరెంటికిని, జకారాదేశ స్స్యాత్=జవర్ణ మాదేశ మవును. ఇందున ద్యకారమునకు జకారము రాఁగా జూత మని యుండెను.

సూ. ద స్తస్య శౌరసేన్యా మఖావచో స్తాః.

వృ. అనాదేరచః పర స్యాసంయుక్తతకారస్య దః స్యా చ్ఛౌరసేన్యాం.

టీ. అనాదేః=ముందటియక్షరముగా నున్న, అచః పరస్య = అచ్చుకంటెం బర మైయున్న, అసంయుక్తస్య=సంయుక్తముగాని, తకారస్య=తవర్ణమునకు, ద స్స్యాత్ = దవర్ణ మౌను, శౌరసేన్యాం=శౌరసేనియందు, దీనిచేత దకారమునకుఁ దవర్ణము రాఁగా జూద మాయెను ఇది శౌరసేనిభాష నైనతద్భవము.

ఇందుకుఁ బ్రయోగము సభాపర్వమునందు:—

క. జూదమిది యేల యుడుగుము, భేదము దమలోనఁ బుట్టుఁ బెలుచన యుష్మ
ద్భేదమునఁ జేసి యెగ్గు, ల్పాదిల్లు ధరిత్రిఁ బ్రజకు భయజననం బై. 198

నైషధమునందు:—

క. కాదంబరి ద్రావింతును, జూదం బాడింతుఁ గతల జొక్కులఁ బెట్టన్
బైదలుల నియోగింతును, వైదర్భతనూజమీఁదివల పుడిగింతున్. 199

శాణశబ్దమునకు

సూ. శషసాః శుః.

వృ. శషసాః శుసంజ్ఞాః స్యుః.

టీ. శషసాః=శకారషకారసకారములు, శుసంజ్ఞాః=శు అనుసంజ్ఞ గలవి, స్యుః = అగును.

సూ. శో స్సత్.

వృ. శషసానాం సకార స్స్యాన్నిత్యమ్.

టీ. శషసానాం=శకారషకారసకారములకు, సకార స్స్యాత్=సవర్ణ మవును, నిత్యం = నిత్యముగా, ఈసూత్రమున, శకారమునకు సకారము రాఁగా సాణ యని యుండెను.

సూ. నో ణనోః పైశాచ్యామ్.

వృ. ణకారనకారయోః నకార స్స్యాత్ పైశాచ్యామ్.

టీ. ణకారనకారయోః=ణవర్ణ నవర్ణములకు, నకారః స్యాత్ =నవర్ణ మవును, పైశాచ్యామ్=పైశాచియందు. ఇప్పుడు చెప్పినదానను ణకారమునకు నవర్ణము రాఁగా సాన ఆయెను. ఇది పైశాచకభాష నైనతద్భవము.

రాజకులశబ్దమునకు

సూ. గజడదబఘఝఢధభాం కచటతపాః ఖఛఠథఫాః.

వృ. స్పర్శవర్గతృతీయచతుర్థానాం తత్తత్ప్రథమద్వితీయాః క్రమేణ స్యుః.

టీ. స్పర్శవర్గతృతీయచతుర్థానామ్=స్పర్శవర్గములయందు మూఁడవ యక్షరములకును, నాలవవానికిని, తత్తత్ప్రథమద్వితీయాః క్రమేణ స్యుః=ఆయావర్గములయొక్క మొదలివర్ణమును, రెండవయక్షరములును, క్రమేణ=వరుసగా, స్యుః=అవును. ఈసూత్రమున జకారమునకుఁ జకారము రాఁగా రాచ యాయెను. కులమునకుఁ గోలము ఆయెను అది సమము చేసిన రాచకోలము. ఇది చూళికాపైశాచికాభాష నైనతద్భవము.

### ముకారశబ్దమునకు.

**సూ. అచో స్తోఖోః,**

వృ. కఖతథపఫాం గఘదధబభాః-అచః పరేషా మసంయుక్తానా మనాదీనాం-కతపవర్గప్రథమద్వితీయానాం తృతీయచతుర్థాః క్రమేణ స్యుః.

టీ. అచః పరేషాం=అచ్చుకంటెఁ బరము లైన, అసంయుక్తానాం=సంయుక్తాక్షరములుగాని, అనాదీనాం=మొదలివిగాని, కతపవర్గప్రథమద్వితీయానాం=కతపవర్గములయొక్క మొదలియక్షరములకును, రెండవ వానికిని, తృతీయచతుర్థాః=తమవర్గములయందలి మూఁడవనాలవయవి, క్రమేణ=వరుసగా, స్యుః=అవును, ఇది అపభ్రంశభాష నైనతద్భవము.

ఇందుకుఁ బ్రయోగము.

సారంగధరచరిత్రమునందు:—

చ. తలవరు లేగ వేగఁ బులితండము నెత్తుటిజొత్తుకై వాలా
వాలిమెయి రాగ రాఁగలయునంటి వృకంబులు కొంబొదల్ రొదల్
చిలుకుచు నీఁగ నీఁగలును జీమలు కొంతర లై పయిం బయిం
బిలబిల మూఁగ మూఁగవలె బెగ్గిలి పల్కఁగ లేక వేదనన్. 200

### యకారశబ్దమునకు.

**సూ. ఆదే ర్యో జః.**

వృ. ఆదే ర్యస్య జ స్స్యాత్.

టీ. ఆదేః=శబ్దాది నుండెడు, యః=యకారమునకు, జః=జకారము, స్యాత్. అవును. దీనను మొదలియకారమునకు జకారము రాఁగా. జక్షః అని యుండెను.

**సూ. క్షః.**

వృ. క్ష ఇత్యస్య జిహ్వామూలీయః స్యాత్.

టీ. క్ష ఇత్యస్య= క్ష యనునక్షరమునకు, జిహ్వామూలీయః=జిహ్వామూలీయము, స్యాత్=అగును, పాణినీయవ్యాకరణమునందు ఁక ఇతి జిహ్వామూలీయః, అన్నందుచేత జిహ్వామూలీయ మనఁగా దాపలివిసర్గము గలకకారమునకుఁ బేరుగాన ఁక అనునది రాఁగా జః క యని నిలిచెను, మునుపు చెప్పిన అధోక్షజఫక్కికావచనమువలన జాక్షరము దంత్యమాయెను ఆంధ్రమునందు విసర్గనీయము లేదు గాన నది లోపింపఁగా జక్క అని యుండె అది తత్సమము చేయఁగా జక్కులు ఆయెను ఇది మాగధీభాష నైనతద్భవము

సీ. కుక్క గోరెము బవి కూళ గుండము కంతి గుజ్జు కరాటంబు గజ్జి కట్టె

సిక చేఁత చిక్కంబు చిన్నె సింగము సెజ్జ లక్క లచన సుద్ది లయ్య లాగు
ప్రోడ పొత్తము పోఁక పుడమి బన్నము బూది బీరంబు బికిరము పిట్టు పుటము
వదినె వెన్నుఁడు వంక వడుగు పీఁడెము వన్నె రక్కసి రవణంబు రిక్క పగ్గ
తే. పీట దయ్యము తోరంబు పెట్టె మట్టి, బత్తి జతనము జాతర ముత్తియంబు
దాది కుప్పస మిటిక నిద్దంబు పెరిమె, యిగము దెస డిగ్గి యనఁగఁ దద్భవము లయ్యె.

## దీనికివివరము.

కుర్కురశబ్దమునకు కుక్క గోళశబ్దమునకు గోలెము అవిశబ్దమునకు బవి క్రూరశబ్దమునకు కూళ కుండశబ్దమునకు గుండము గ్రంథిశబ్దమునకు కంతి కుబ్జశబ్దమునకు గుజ్జు కరండశబ్దమునకు కరాటము ఖర్జూశబ్దమునకు గజ్జి కాష్ఠశబ్దమునకు కట్టె శిఖాశబ్దమునకు సిక చేష్టాశబ్దమునకు చేఁత చిక్యశబ్దమునకు చిక్కము చిహ్నశబ్దమునకు చిన్నె సింహశబ్దమునకు సింగము శయ్యకు సెజ్జ లాక్షకు లక్క లాంఛనకు లచన సూక్తికి సుద్ది అంబకు లయ్య లంఘకు లాగు ప్రౌఢకు ప్రోడ పుస్తకమునకు పొత్తము పూగకు పోఁక పృథివికి పుడమి భగ్నమునకు బన్నము భూతికి బూది వీరశబ్దమునకు బీరము భిక్షకు బికిరము పిష్టమునకు పిట్టు స్ఫుటకు పుటము నఘూనికి వదినె విష్ణునకు వెన్నుఁడు వక్రమునకు వంక వటునకు వడుగు పీఠికి పీఁడెము వర్ణమునకు వన్నె రక్షశ్శబ్దమునకు రక్కసి రమ్యకు రవణము ఋక్షమునకు రిక్క ప్రజ్ఞకు పగ్గ విష్టరమునకు పీట దైవమునకు దయ్యము స్థూలమునకు తోరము పేటికి పెట్టె మృత్తికకు మట్టి భక్తికి బత్తి యత్నశబ్దమునకు జతనము యాత్రకు జాతర మౌక్తికమునకు ముత్తియము ధాత్రికి దాది కూర్పాసమునకు కుప్పసము ఇష్టికకు ఇటిక స్నిగ్ధకు నిద్దము ప్రేమకు పెరిమె హిమమునకు ఇగము.

సూ. వాస్యా త్కృచి ద్వకారో నాదిగత స్యాద్యవర్గసరళస్య.

అనియెడు నీయాంధ్రశబ్దచింతామణిసూత్రమువలనఁ గకారమునకు వకారము రాఁగా ఇవమని యన వచ్చు దిశకు దెస దీర్ఘికకు డిగ్గి. ఇట్టివి లోకంబున ననేకములు గలిగి యుండు నవి యెల్లఁ బ్రాకృతవ్యాకరణమువలనను సంస్కృతాదిభాషాసప్తకంబున నుద్భవించి తద్భవముల వెలయుతెలుఁగుపలుకు లని తెలియవలయు.

## త్రిలింగదేశతద్భవము.

క. శ్రీశైలధరకాళేశ, ద్రాక్షారామంబు లనఁగ దనరారెడునీ
త్రిక్షేత్రంబులలింగము, లీక్షితిని త్రిలింగసంజ్ఞ నెన్నిక కెక్కెన్. 202
తే. తత్త్రిలింగనివాసమై తనరుకతన
నాంధ్రదేశంబు దాఁ ద్రిలింగాఖ్య మయ్యెఁ

దెలుఁగగుచుఁ దద్భవము దానివలనఁ బొడమె
వెనుకఁ గొందఱు దానినే తెనుఁగు నంద్రు. 203

## ఆంధ్రభాషాభేదచతుష్టయము.

మూ. సూ. తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి.

తే. దైత్యదమన తత్సమ మనఁ దద్భవ మన,
దేశ్య మన గ్రామ్యభాష నాఁ దెనుఁగు నాల్గు
విధము లగు నందుఁ దత్సమ విడిచి మూఁడు
నాంధ్రములె యొందు నందు గ్రామ్యంబు దిగుగు. 204

## తజ్జలక్షణము.

మూ. సూ.— ప్రకృతిద్వయజా తజ్జా. 9

తే. పలుకు సిద్ధాక్షరములలో వర్ణసమితి, మూలఁ బోఁ బల్కు నర్థంబు పోడకు కొమచు
సంస్కృతప్రాకృతాఖ్యభాషాద్వయమున, నుద్భవించిన తెలుఁగులు తద్భవములు. 205

## దేశ్యలక్షణములు.

మూ. సూ.— ప్రవాహినీ దేశ్యా. 10

క ఏదేశమునుమానవులను, నాదేశముభాష దేశ్య మయ్యె గరుత్మ
త్సాది జనవ్యవహారము, చే దాని నెఱింగి కృతులఁ జెప్పఁగ నొప్పున్. 206

## ఆంధ్రదేశ్యభేదంబులు.

క. జలశయన యాంధ్రదేశ్యం, బులు రెండు తెఱంగు లయ్యె భువి శుద్ధాంధ్రం
బులు నన్యదేశజాంధ్రం, బులు నాఁ గామెపలినామపురవరధామా. 207

తే. ఆంధ్రదేశపురస్థాయు లైనసకల, జనములకును మఱుంగుదేశంబు లేక
తేటతెల్లమిగాఁ బల్కుమాట లెల్ల, నను శుద్ధాంధ్రదేశ్యంబు లనఁగఁబడును. 208

క. పాలును బెరుగును నేయిని, వాలాయం బుట్టిఁ బట్టి నంచుక త్రాగెన్
జో లెక్కకు నీబిడ్డఁడు, జోఁ జెడి దే మమ్మ యనఁగ శుద్ధాంధ్రంబుల్. 209

క. కేశవ యాంధ్రులు నానా, దేశంబులయందు నిలిచి తెలుఁగులై తత్త
ద్దేశోక్తు లంటఁ బలికిన, నాశబ్దము లన్యదేశజాంధ్రము లయ్యెన్. 210

సీ ఆలంబు చివ్వ కయ్యము పోరు పవరంబు దుర మని యొంటరి వొమ్మి కలను
వెలఁది యింతి పడంతి యెలనాగ చెలి బోటి పొలఁతి తొయ్యలి నాతి మెలఁత నెలఁత
మేను వేసవి మోవి గౌను డెందం బల్కు నెను ఉల్లము కేలు వెన్ను నొసలు
వావిరి యేత్తెఱ పఱలుట కొఱలుట నలి నొగి మొగిఁ బర్వి నలువు పొలుపు

తే. నెల తునుక వాఁక వలవంత నెమ్మి నెఱకు, లారజము సోయగము గొనయంబు చిలువ
పొల్ల చెచ్చెర మక్కువ తెల్లమి యనఁ, దనరు నిటు లన్యదేశజాంధ్రములు పెక్కు.

క. నెలకొనుసంస్కృతతత్సమ, ములు దొరలక తద్దేశ్యములమాటను సం
ధిలి కేవలాంధ్రములు నా, నలరుఁ గృతుల నచ్చతెనుఁగు లంద్రు తెలుఁగునన్. 212

క. తెలుఁగుమఱుంగులు ప్రాఁదెనుఁ, గులు తద్భవదేశ్యములును గూర్చి మృదుపదం
బులు గాఁగ నచ్చతెనుఁగులు, మెలఁకువతోఁ జెప్పఁ దగు శమీప్రాంతగృహా. 213

తే. అబ్ధిమేఖల కుదయించినట్టిసీతఁ,
జేకొనియె రాఘవుం డని చెప్పుచోటఁ
గడలిమొలనూలిచేడియ గనినపడుచుఁ
దెచ్చుకొనె రాముఁ డనఁగను దెనుఁగుమఱుఁగు. 214

క. తొల్లింటికవులవాక్యము, లెల్లను బ్రాఁదెనుఁగు లయ్యె నిప్పటివారల్
చెల్లుబడి వాడునవియే, దెల్లమిగా నింకఁ బ్రాఁత తెలుఁగులు వృహరీ. 215

క. పుడమియు సిరియును బడఁతులు, వెడవిలుతుఁడు పసిఁడికడుపువేల్పును గొడుకుల్
గడలి విడిమట్టు పాముల, నడుమగుఱ్ఱముసాఁపు కనఁగ నచ్చతెనుంగుల్. 216

క. కవులకు దేశ్యము లోక, వ్యవహారమువలనఁ దెలియ నగు నాలోక
వ్యవహారము నిత్యంబును, భువి నిజదేశమున యోగ్యమును నగుఁ గృష్ణా. 217

తే. అవనియందు లోకవ్యవహార మనఁగ, నాత్మదేశంబులను బెద్ద లైనవార
లాడుభాషావిశేషవాక్యములలోన, వాడుకకు వచ్చునవి దుగ్ధవార్ధిశయన. 218

వ. అవి యెయ్యవి యనిన. 219

సీ. మదిరాక్షి చెవులు తొమ్మిదిలెక్క లన రాదు ముద్దియకనులు తమ్ము లన రాదు
శుకవాణిబుగ్గలు ముకురంబు లన రాదు చెలిపండ్లు మల్లెమొగ్గ లన రాదు
గజయానచండ్లు బంగరుకుండ లన రాదు నతిబొడ్డు సుడిని మెచ్చ దన రాదు
వరసిజాననముడ్డి సైకతం బన రాదు హరిమధ్యకాల్లిగు ళ్లనఁగ రాదు.

తే. క్రమత పిసికి పీనులు కన్నుదోయి
చెక్కులును బలుపసలు నిక్కుఁజన్ను
గవయుఁ జొక్కులి పిఱుఁదు చొక్కంపుటడుగు
లనుచు మును వాడి రవియ చేకొనఁగ వలయు. 220

తే. రణమువర్ణించుచో వీరరసమునందు, యుద్ధపంచకమునఁ దిక్కయజ్వ సారెఁ
గా ళ్లటంచు రచించుట గాంచి కవులు, చెప్పుకొనిరి మీఁగా ళ్లని చెలఁగి కృతుల.

సారంగధరచరిత్రమునందుసీసపాదము:—

సీ. ఉమ్మెత్తపువ్వు నా నొరపైనకుచ్చిళ్లు చెలఁగి మీఁగాళ్లపైఁ జిందులాడ.

## గ్రామ్యపదలక్షణము.

మూ. సూ. సంస్కారార్థో నియమో నియమా ద్గ్రామ్యం
హీయ త్వపభ్రంశః. 11

తే. ఉక్తలక్షణవంత మై యుండునట్టి, కావ్యముల నెఱుఁగ వలయుసంస్కార మనుచు
హీనలక్షణకావ్యంబు నెఱుఁగ వలయు, గ్రామ్య మనుచు నపభ్రంశకంబు ననుచు.

క. లక్షణవిరహితకావ్యము, పక్షిగమనఁ గ్రామ్య మనఁగఁబడు నది పెద్దల్
వీక్షింపరు లక్షణయుత, మీక్షితి నగ్రామ్య మని గ్రహింతురు ప్రీతిన్. 223

తే. క్షితి నపభ్రంశపదములు కృతులయందుఁ, గమలలోచన చెప్ప నర్హములు గావు
గాన నాంధ్రకవీంద్రులు వానిఁ దెలియ, వలయు నీశాస్త్రమునఁ దమతలఁపు నిలిపి.

తే. చులుకఁగా గ్రామ్యజనములు వలుకునట్టి, తెనుఁగుమాటలు గ్రామ్యంబు లనఁగఁ బడియె
వర్ణలోపంబు నొంది కావ్యములఁ జొరవు, పరులఁ దెగడెడుచో నొప్పుఁ బాలదొంగ.

తే. అక్షరవిలోప మై యుండునట్టిపలుకు, గ్రామ్య మన నొప్పు నదె యపభ్రంశకంబు
ననఁగఁ బడును నాకడ నాడ యనుచు మఱియు,నడుమ నున్నకకారంబునుడువకున్న.

క. వస్తాఁడా నారి సొమ్ములు, దెస్తాఁడా గొల్ల డంట దిట్టక కరుణన్
జూస్తాఁడా కౌఁగిలి నేఁ, డిస్తాఁడా చెప్పు మన్న నివి గ్రామ్యోక్తుల్. 227

## అగ్రామ్యపదలక్షణము.

మూ. సూ. విరళాః పేచోషాదికశబ్దాః ప్రవ్యాహారస్తు శబ్దజ్ఞాః.
ఇహ తు ప్రవ్యాహార్యం సఙ్కేతితసుప్రసిద్ధ మేవ పదమ్. 12

సీ. ధరణిపైఁ బుట్టి మధ్యమపురుషంబున బహువచనంబునఁ బరఁగుచుండు
నట్టి పేచోవశబ్దాములు కడు నప్రసిద్ధంబు లగు నైన శేషశయన
వేపంబునందు వానిఁ బ్రయోగంబులు గలవు నవార్తికంబులును "నోధ
నాస్త్యప్రయుక్త" యటంచు మహాభాష్యమునఁ బతంజలి యుక్తము లె యటంచుఁ

తే. బలుకుటను సంస్కృతమున శబ్దజ్ఞులప్ప, సిద్ధశబ్దంబులను గూర్చి చెప్పుచుండు
రాంధ్రమున సుప్రసిద్ధంబు లైనపూర్వ, కవిసమయసిద్ధపదములు గాని చొరవు. 228

వ. పేన యనుటకు ధాతువు డుపచి ష్పాకే యనునది ఊష యనుటకు ధాతువు వస నివాసే యనునది. 229

ఆ. గ్రామ్య మైన నాంధ్ర కవులు సంకేతిత, సుప్రసిద్ధ మనుచు సూత్రమునను
గలిమి బూర్వసుకవికావ్యోక్తములు ప్రసి, ద్ధంబు లైనఁ గూర్పఁ దలఁతు రెపుడు.

వ. అది యె ట్లనినఁ గనియె నన వలసినభూతార్థక్రియాపదైకవచనంబునందు వర్ణలోప ము చేసి కనె నఁటయని గ్రామ్యపదముగా వాగనుశాసనులు ప్రయోగించిరి గాన నది సాధకము చేసికొని యాంధ్రకవితాపితామహుఁడు కొనియె ననుటకుఁ గొనె నని చెప్పె నవి యెవ్వి యనిన. 231

ఆదిపర్వమునందు:—

క. వనకన్యక యఁట, నే నఁట వనమున గాంధర్వమున వివాహం బఁట నం
దనుఁ గనె నఁట మఱచితి నఁట, వినఁ గూడునె యిట్టిభంగి విపరీతోక్తుల్. 232

విష్ణుచిత్తీయమునందు:—

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి యజాండభాండముల్
వానను మీఁదఁ బోవ నడువం గొనెఁ ద న్నన నగ్రనిశ్చల
త్వానపలత్వనిష్ఠలె సమస్తజగంబులజాడ్యచేతనల్
గా నుతి కెక్కు సైన్యపతి కాంచనవేత్రము నాశ్రయించెదన్. 233

కందగీతిగర్భచంపకమాల.

చ. నరహరి కేశవా వనజనాభ రమాధవ వంశహస్త బం
ధురసుగుణాకరా దురితదూర జనార్దన దోర్బలాఢ్య గీ
ర్వరగిరిశస్తుతా మురహరా సురపూజితముఖ్యపాద సుం
దర పురుషాగ్రణీ భుజగతల్ప శచీపతిపుత్రరక్షణా. 234

గర్భకందము.

క. హరి కేశవా వనజనా, భ రమాధవ వంశహస్త బంధురసుగుణా
గిరిశస్తుతా మురహరా, సురపూజితముఖ్యపాద సుందరపురుషా. 235

గర్భగీతము.

తే. వనజనాభ రమాధవ వంశహస్త, దురితదూర జనార్దన దోర్బలాఢ్య
మురహరా సురపూజితముఖ్యపాద, భుజగతల్ప శచీపతిపుత్రరక్ష. 236

ఆశ్వాసాంత గద్యము.

వ. శ్రీమదాపస్తంబసూత్ర, భారద్వాజసగోత్ర, కామేపల్లిపురమందిర, నందనందనచర ణారవిందవందనాభిలాషమనీషాప్రభావ, వెంగనార్యతనూభవ, విద్యావిశేషసురా చార్య, కాకునూర్యప్పకవివర్యవిరచితంబైనయాంధ్రశబ్దచింతామణి యనువ్యా కరణశాస్త్రంబునందు గోవింద, కౌస్తుభ, వైజయంతీ, శ్రీవత్స, మురళీ, పంచాయుధ, పీతాంబర, బర్హిబర్హ, లక్ష్మీ, క్షమా, నంత, గరుడ, విష్వక్సేన, మారుతి, పరమభా

గవత, విధాతృ, శారదా, శివ, భవానీ, గణేశ, గుహ, లోకపాల, గ్రహ, పురాతనవర్తమానభావికవిగురుజనమస్కారంబును, స్వప్నప్రకారంబును, భగవద్వాక్యంబును, గ్రంథప్రభావంబును, కర్తృసంశాపకారంబును, కవివిచారంబును, ప్రబంధమహిమయుఁ, గావ్యభేదంబులును, శబ్దార్థలక్షణాలంకారదోషంబులును, గవితాప్రశంసయు, దేశభాషావిశేషంబులును, భాషాష్టోత్పత్తివివరణంబులును, ప్రకృతివికృతిభేదంబులును, దత్ఫలంబులును, ఆంధ్రభాషాభేదచతుష్టయంబును, బూర్వకవిసమయసిద్ధపదంబులును, గ్రామ్యాగ్రామ్యంబులును గలభాషాపరిచ్ఛేదం బను ప్రథమాశ్వాసము. 237

శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

# అప్పకవీయము.

## ద్వితీయాశ్వాసము.

శ్రీ మహితకొండవీటి
నామకరమ్యగిరిదుర్గనగరాభిమత
ల్లీమకరవాహనహరి
ద్భూమిస్థితకామెపల్లిపురవరశరణా. 1

క. అవధారు శబ్దశాసను, డవనిఁ గలియుగమున నాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయాం, ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

క. శిష్టార్యావింశతి వి, స్పష్టముగా నక్షరప్రపంచము లోకో
త్కృష్టుఁడు నన్నయ సుకవుల, కిష్టాపత్తిగ వచించె నెంతయుఁ బ్రీతిన్. 3

### వర్ణపరిచ్ఛేదమూలసూత్రంబులు ఆర్యావృత్తశ్లోకంబులు.

ప్రాణా స్సమానతో చో బిందు రనుస్వార ఏ జతో వక్రః
వక్రతమ ఐజ్ఝల స్స్యు స్సమానతః ప్రాణినో ద్రుతాఖ్యో నః. 1
కచటతపాః పరుషాఖ్యా గజడదబా స్తు సరళాః స్థిరా ఇతరే,
ఏతా స్సంజ్ఞా స్సర్వా జ్ఞాత్వా పశ్చా త్ప్రవర్తయే దత్ర. 2
బాలేందుపరిధిశృంగావర్తకుశగ్రంథిదాత్రపరశుసమాః,
ఆద్యా ఇభకరతుల్యా స్తద్దీర్ఘా శ్శూలసన్నిభా వన్యా. 3
సిద్ధ స్సాధ్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః,
హ్రస్వా త్పూర్ణోఽపి భవే ద్దీర్ఘా చ్ఛేత్ఖండ ఏవ స జ్ఞేయః. 4
దరశార్ఙ్గపిప్పలదళాంకుశపన్నగసన్నిభాః క్రమా త్పరుషాః,
స్తంభవిరేఖాధిక్యై స్త ఏవ వర్గద్వితీయవర్ణాద్యాః. 5

కీరతరిహాస్తిమస్తకశుక్తితులాసనవితర్దిసీరసమాః,
అంతస్థా శ్శోష్మాణో దంత్యచజౌ గురురలౌ చ బిందుయుతౌ. 6
ఆద్యాయాః పఞ్చాశద్వర్ణాః ప్రకృతేస్తు తే దశోనాస్స్యుః,
సప్తత్రింశదిహాన్యే చానుప్రవిశంతి శబ్దయోగవశాత్. 7
ద్వివిధా దిదుదేవో తో వో వక్రతమా వనుస్వారౌ,
కగచజయుగటడణతదనపబమయురయుగలయుగవసహాశ్చ హాలః. 8
వికృతిపదాదౌ ప్రథమాస్తస్య తృతీయానునాసికౌ నస్తః,
అయిగవుగాదేశౌ స్తః క్రమేణ సర్వత్ర వక్రతమయోర్వా. 9
వా స్యాత్క్వచిద్వకారో నాదిగత స్యాద్యవర్గసరళస్య,
అర్ధస్త్వ స్తాలవ్య శ్చ గర్వార్కైః స్యాన్నిషేధ స్సవర్ణ శ్చ. 10
లఘువౌ లఘువశ్చేతి ద్వేధా స్తస్తా న్విదన్తి శాస్త్రారః,
అన్యే న్యవర్ణాకరణస్పష్టా రస్సర్వత్ర గృహ్యతే ద్వివిధః. 11
ఆద్యః క్రియాసు భూతాన్వ్యసముద్యోతం వినా సర్వః,
యత్రశుతిమార్గ్యా లఘుమపి ప్రకటస్సి ప్రాణాతిః పరం ప్రాణమ్. 12
క్వచిదపిస్తూకార్త్తో దంత్యోష్ఠభవస్య వికృతిశబ్దాదౌ,
నా న్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయో స్తు నిత్యం స్యాత్.
శుభవర్ణా శ్శుభశబ్దాయే చ శుభగణా స్త ఏవ కావ్యాదౌ,
గ్రాహ్యాః పురాస్త్రనగరప్రదేశ్వకి చటతవా నింద్యాః. 14
ఆద్యో వళిర్ద్వితీయో వర్ణః ప్రాసోత్ర పాదసాదేషు,
స్వస్వచరణేషు పూర్వాః ప్రాస స్సర్వేషు చైక ఏవ స్యాత్. 15
వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్యం గణై ర్నిసర్గాఖ్యైః,
సంబద్ధం వృత్తం స్యా దుపగణమాత్రాభి రన్వితా జాతిః. 16
శాస్త్రార ఏకమాత్రాం లఘో ర్ద్విమాత్రే గురో రితి వదన్తి,
గౌ లౌ గగలలసంజ్ఞౌ గ్లో హాగణో లఘుగురూ లగో వగణః. 17
గత్రితయం లత్రితయం మనసంజ్ఞం వాద్యమధ్యమాంత్యార్ణాః,
గురవశ్చే ద్భజసగణా లఘవో యది యరతసంజ్ఞకాః క్రమతః. 18

మిశ్రౌ నగలౌ విన్ద్రౌ నలనగసలభరతౌ శ్చన్ద్రౌ మ లఘుః,
రలరగతలతగనవనహా భలభగసలలనలలనగగసవసహాః. 19

దీర్ఘ స్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ,
ఏతే గురవ శ్శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః. 20

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్ద
చిన్తామణౌ వర్ణపరిచ్ఛేదో ద్వితీయః.

వ. ఈశ్లోకంబు లిరువదియును నలుపదిరెండు సూత్రంబు లయ్యె నవి యెల్ల నిందు వివరించెద. 4

తే. కాంచనాంబర కవితాప్రపంచ మెల్ల, వర్ణరూపంబు గాన నావర్ణములకుఁ
గలుగుభేదంబు తెలుఁగక కవిత పలుక, వలను గామి వచించెద వానినెల్ల. 5

## వర్ణసంజ్ఞలు.

క. మాతృకలు వర్ణములు మఱి, భూతలమున వర్ణములు లిపులు వ్రాలు ననన్
దైతేయవిభంజన వి, ఖ్యాతము లగు నక్షరాహ్వయము లీరైదున్. 6

సీ. ఆదులు పదియాఱు నచ్చులు స్వరములు నుప్పదిమూఁడు కా మొదలు గాఁగ
నవిపై నాల్గును వ్యంజనములు నయ్యె నీవ్యంజనములలో నిరువదేను
స్పర్శము ల్గాదలియక్షరములు పయినాల్గు నంతస్థములు యకారాదికములు
పిదప శవర్ణంబు మొదలుగా నూష్మంబు లయ్యె నాస్పర్శంబు లైదులైదు
తే. వర్ణములు గూడ నొక్కొక్కవర్గ మగును, వర్గవర్గంబుతుద లేనువర్ణములును
ధరణి ననునాసికము లనఁ బరఁగుచుండు, జమ్మికిడఁ గా మెసలి నున్నచక్రపాణి. 7

సీ. అత్వం బకారంబు ననఁ బలకట్టు నిక్కము దానిదీర్ఘ మాకార మయ్యె
నిత్వం బికారంబు నిది గిల్లగుడికిఁ జే రీకార మన గుడి నెసఁగుదీర్ఘ
మమరు నుత్వము నుకారము ననఁ గుఱుచకొ మ్మూకార మన దీర్ఘయుక్తశృంగ
మొనరు వట్రువ ఋత్వమును ఋకారము నన దీనిఁ జాఁపిన ౠత్వదీర్ఘ మయ్యె
తే. నేత్వ మేకార మైకార మైత్వ మయ్యె, నోత్వ మోకార మౌకార మౌత్వ మయ్యె
వసుధఁ బ్రత్యేకలిపు లైనవ్యంజనముల, పైనిఁ గూడిన నిమ్మాడ్కిఁ బలుకఁబడును. 8

తే. అత్తు నాత్తును మఱి యిత్తు నీత్తు నుత్తు, నూత్తు నేత్తును వెన నైత్తు నోత్తు నౌత్తు
వరుసతో నివి పదియును స్వరము లయ్యె, ముంగలఁ బ్రయోగములఁ దెలియంగవలయు.

క. నిడుదలు నెఱయక్కరములు, పొడవులు చాఁపులును దీర్ఘములు నన నొక్కై
వడి వ్రాలు కుఱుచ లలరును, గిడుసులు గుజ్జాలు ననంగ క్షితి హ్రస్వలిపుల్. 10

క. సున్న యన బొట్టనంగా, నెన్న ననుస్వారసంజ్ఞ లివలపల రెం
డున్నవి విసర్గ మనఁ జనుఁ, బన్నగపతిశయన ధవళపంకజనయనా. 11

ఆ. గజడదబలు మొదలుగా వర్గవర్గంబు, నందు మూఁడు మూఁడు హా యొకండు
యాదిలిపులు నాల్గు నన్యవర్ణయుతంబు, లైనశసలు ఘోష లనఁగఁ దనరు. 12

తే. ఒత్తు జడ్డయు ద్విత్వసంయుక్తములును, మహిని సంయోగివర్ణనామంబు లయ్యెఁ
బైస్వరము లేక కడుఁ దేలఁ బలుకఁబడిన, వ్యంజనంబులు పొల్లు లనం జెలంగు. 13

మూ. సూ. ప్రాణా స్సమానతో ఉచో బిన్దు రనుస్వార ఏ జఘో వక్రః,
వక్రితమ ఏ జఞల స్స్యు స్సమానజః ప్రాణనో ద్రుతాఖ్యో నః.
కచటతపాః పరుషాఖ్యా గజడదబా స్తు సరళా స్స్థిరా ఇతరే,
ఏతా స్సంజ్ఞా స్సర్వా జ్ఞాత్వా పశ్చాత్ప్రవర్తయే దత్ర. 1

సీ. అచ్చులు ప్రాణంబు లని చెప్పఁబడు ననుస్వారంబు బిందుప్రశస్తిఁ గాంచు
నేత్వంబు నోత్వంబు నెసఁగు వక్రము లన వానిమీఁదివి రెండు వక్రతమము
లిలఁ బ్రాణ లనుపేర నేపారు హల్లులు ద్రుత మనంగ నకార మతిశయిల్లు
వర్గాదులను గలవర్ణంబు లైదును బరుష నామంబు లై ప్రబలుఁ గెల్లెఁ

తే. బంచవర్గతృతీయముల్ పరమపురుష, సరళములు శేషహల్లులు స్థిరము లయ్యె
శబ్దశాస్త్రంబు గాన నీసంజ్ఞ లెల్లఁ, దెలిసి యీగ్రంథమునఁ బ్రవర్తింపు టొప్పు. 14

## వర్ణోత్పత్తిస్థానంబులు.

క. ఇమ్మహి ద్విస్థానోద్భ, వమ్ములు ఐ ఔ ల్వక్రవక్రతమయుగ్మవకా
రమ్ములు మఱి యేకస్థల, జమ్ములు శిష్టవర్ణములు భుజంగశయనా. 15

సీ. ఉదయించు నత్వంబు మొదలుగా [illegible] రెం[illegible]చ్చులు నసుపతో నలుతఁ దాలు
వుల నోష్ఠముల నపుదల దం[illegible] గంఠమున వుల నోష్ఠలలములంను
బొట్టు నాసను గళంబున విసర్గంబును గావర్ణము లైదు నైదు గూడి
తగఁ గంఠతాలువు స్తకరదోష్ఠముల నంతస్థము ల్దాలుమ స్తకరవముల

తే. మూర్ధ్నదంతాధరంబుల నూష్మలిఘులు, క్రమతఁ దాలుశిరోదంతకంఠములను
బలువుప్రాయి శిరంబున బండిరాను, స్థానభేదంబు లేదు దంత్యములఁ జజలు. 16

వ. బలువుప్రాయి యనఁగా దొడ్డళకార మనుట. 17

తే. అలఘురలదంత్యచజలకు ప్రాస్యవక్ర, ములకు నిందుఁ బ్రత్యేకించి పలుకనియెడఁ
గ్రమతఁ దత్తత్ప్రధానవర్ణముల కవ్వి, యువియె వానికి నని తెలియంగ వలయు.

తే. అచ్చు లొకవర్గ మయ్యె స్పర్శాక్షరంబు, లయిదువర్గంబు లయ్యె యాద్యష్టకంబు
దలఁప నొకవర్గ మిందుఁ గొందఱమతంబు,నూష్మములు నొకవర్గ మై యొప్పుచుండు.

## శుద్ధాంధ్రలిపులు, వీనికి లేఖనక్రమము.

క. మొదల నకారాద్యచ్చులు, పదియాఱును వానిపిఱుఁద బాణాసురదు
ర్మదహర కాదిలిపులు ను, ప్పదిమూఁడును బుట్టె వాక్ప్రపంచం బయ్యెన్. 20

మూ. సూ. బాలేందుపరిధిశృంగాప ర్తకుశ గ్రంథిచాత్రపరశుసమాః,
ఆద్యా ఇభకరతుల్యా స్తద్దీర్ఘా శూ్లాలసన్నిభా వన్యా. 2

సీ. విదియచంద్రునిమాడ్కి వెలయు నత్వము దానికుడివంక శృంగంబుకొన గుణింపఁ
బ్రభవించుఁ దక్కిన ప్రాణంబు లెల్లను నడిమికి గుడి పెట్టి విడువ నిత్తు
కుడి నావుకొమ్ముకై పడి వ్రాయ నుత్వంబు క్రిందను సుడి నిల్ప ఋత్వ మయ్యె
వలపల మీఁదికి మెలి గొన్న లిస్వర మెడమ నెత్వం బొప్పుఁ గొడవలిక్రియ
తే. యామ్యమున గండ్రగొడ్డలియట్లొనర్పఁ, గ్రాలు నోత్వ మిన్నింటిదీర్ఘములు కుడిని
గరికరాకృతి నిలుపంగ వఱలఁ దనరు, నను నైత్వౌత్వములు త్రిశూలములకరణి.

## వీనికి రూపములు.

౦ - ఇది అకారము, ూ - ఇది ఆకారము, ꝏ - ఇది ఇకారము, ꝏ° - ఇది ఈకారము, ω - ఇది ఉకారము, ωూ - ఇది ఊకారము, ౯ - ఇది ఋకారము, ౯ూ - ఇది ౠకారము. ◡౭ - ఇది ఌకారము, ◡౭ూ - ఇది ౡకారము, చె - ఇది ఎకారము, చా - ఇది ఏకారము, చే - ఇది ఐకారము, కె - ఇది ఒకారము, కే - ఇది ఓకారము, చో - ఇది ఔకారము, "అనుక్త మన్యవత్" అనున్యాయము చేత నీశబ్దానుశాసనసూత్రమునందుఁ జెప్పినయనుస్వారమును, విసర్జనీయమును, సకలదేశప్రశస్త మైననాగరలిపియందు, నెటువలెనో, యటులఁ దెలిసికొనునది. తత్స్వరూపంబులు - ౦ం - అం - ఇది పూర్ణానుస్వారము, ౦ః - అః - ఇది విసర్జనీయము, ఇవి యచ్చులనంబడు.

## అనుస్వారనిర్ణయము.

మూ. సూః—సిద్ధ స్సాధ్య శ్చా నుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః,
హ్రస్వా త్పూర్ణో పి భ వేద్దీర్ఘా చ్ఛేత్రండ ఏవ స జ్ఞేయః.

సీ. పొసఁగ దీర్ఘాఖండపూర్ణంబు లనుపదంబులు సంజ్ఞ లౌ గట్టిబొట్టులకును
హ్రస్వఖండార్ధంబు లనుశబ్దములు మూఁడు నరసున్నలకుఁ బేరు లగుచు నుండు

శబ్దంబుతోడనె జనియించుబిందువు సిద్ధంబు నాఁగఁ బ్రసిద్ధ మగును
బుడమి నకారంబు చెడి యైనయాయనుస్వారంబు సాధ్యసంజ్ఞముగ వెలయు
తే. నిక్క మీసిద్ధసాధ్యంబు లొక్కటొకటి, ఖండపూర్ణంబు లన ద్విప్రకార మయ్యె
నవియె క్రమ్మఱ హ్రస్వదీర్ఘాక్షరముల, మీఁద రెండుతెఱంగు లై మెఱయుఁ గృష్ణ.
ఆ. వెలఁది చెలఁగు నిన్నుఁ దలఁచిన నన సిద్ధ, ఖండబిందు వయ్యెఁ గమలనాభ
పొంక మైనయింతిపొందు సొంపగు నన, సిద్ధపూర్ణబిందు విద్ధచరిత. 23
క. భువిఁ గొలిచెదఁ గాళిందీ, ధవు ననుచును వికృతులను ద్రుతంబులు చెడి బిం
దువు లైన వెల్ల సాధ్యో,ద్భవఖండము లయ్యెఁ గామెపల్లినివేశా. 24
క. కెందమ్ములు చెంగలువలు, ముందర చెంగావిచీర ముంగొం గన నీ
చందములెల్లను నందిత; బృందారక సాధ్యపూర్ణబిందువు లయ్యెన్. 25
మూ. సూ:—హ్రస్వాత్పూర్ణోపి భవే ద్దీర్ఘాచ్చేత్ఖండ ఏవ స జ్ఞేయః.
తే. జగతిపై సిద్ధసాధ్యసంజ్ఞలఁ బొసంగు
ఖండములు హ్రస్వలిపులపై నుండెనేని
వానిఁ బూర్ణంబులను జేయ వచ్చుఁ గృతులఁ
బూర్ణములు ఖండములు సేయఁ బొసఁగ వెందు. 26
క. కొలఁకులకుఁ గొలంకులు నాఁ, దలఁపులకుఁ దలంపు లిట్లు తగ సిద్ధము లై
కల వందుఁ జిఱుతసున్నలు, వెలయును బూర్ణంబు లగుచు విషధరతల్పా. 27
క. జలజాక్షుఁ గొలుతు ననుచో, జలజాక్షుం గొలుతు ననుచు సాధ్యార్ధము భూ
తలమున నెరసున్నయు నై, చెలు వగుఁ గామెపలివాస సిద్ధోల్లాసా. 28
తే. నిడుద లగునక్కరములపై నిలిచినట్టి, యర్ధబిందువు లన్నియు నరసి చూడ
ధరణి సిద్ధంబు లైన సాధ్యంబు లైన, ఖండములె కాని పూర్ణముల్ గావు సుమ్ము.
ఆ. లోఁగ వించు కైన తాఁగతసంబున, నోఁచి నలువ లెల్ల దాఁచినావు
గీఁజుపోర కిమ్ము నేఁ జన నలె నన్న, నిడుదమీఁద సున్న నిలుచు సగము. 30
తే. వాల్లులను బంచవర్గంబులందు మొదలి, వర్ణములకును మూఁడవవర్ణములకుఁ
దక్క నితరాక్షరములను దాపలికడ, నాంధ్రపదమధ్యమునఁ బుట్ట దయ్యె బొట్టు.
సీ. కొంకక వీఁక పై కొమ్మతోఁ జనుదెంచి ముంగల నాగినముచు వధించె
మించి చెయ్యాఁచక మేదినీసురుఁ బ్రోచి తెంజలి రోఁజాకన్నియలఁ గొనియె
మింటితోఁటను గల మేటివృక్షము దెచ్చి మెండుగా వేఁడిన మెలఁత కిచ్చె
వింతసేఁతల గోపకాంతల వలపించి బొం దాఁరఁ బహువిధంబుల రమించె

తే. కంపుతూపులు గలవన్ని కానఁ గాంచెఁ, గంబమునఁ బుట్టెఁ దాఁ జేటికరణి నొప్పె
నౌర హరి యనఁ బూర్ణంబు లర్ధములును, బరుషసరళాదులను గనుపట్టు నిట్టు. 32
తే. సగముజాబిల్లివలె వ్రాయ సగమునున్న, నిండుజాబిల్లివలె వ్రాయ నిండునున్న
యయ్యనీభేదము లెఱింగి యాంధ్రకృతుల, వ్రాయఁ దగు బిందువులు పాండవేయపక్ష.
వ. ( ఇది యర్ధబిందువు, ం ఇది పూర్ణబిందువు. 33

మూ. సూ:—దరశార్ఙ్గపిప్పలదళాంకుశసన్నిగసన్నిభాః క్రమాత్స్వరుపాః,
స్తంభ ఇవ రేఖాదక్షైః స్త ఏవ వర్గద్వితీయవర్ణాద్యాః.

సీ. శంఖశార్ఙ్గద్విపాశనదళాంకుశపన్నగాకృతులను మీఁద నడ్డరేఖ
వలపల నొక్కటి నిలుపంగఁ బరుషంబు లైదును వరుసఁ జెన్నారుచుండుఁ
గ్రిందఁ గంబమువోలిక్కి గీ టొక్కటిడిన నావ్యములు రెండవవీఁపు లై పొసంగుఁ
బైనున్నగీటు లిబ్బడి సేయఁ బ్రథమాక్షరంబులు సరళవర్ణంబు లగును
తే. గంబ మొక్కటి రేఖాయుగంబుక్రింద, వ్రాసినఁ దృతీయమును జతుర్థంబు నగును
నిలువుగీటులు రెండునుం గలసె తమ్ముఁ, గదియఁ దొల్లిటి పనుసాసికంబు లగును 34

హల్లులకు రూపంబులు.

క - ఇది క్ కారము, ఖ - ఇది, ఖ్ కారము, గ - ఇది గ్ కారము, ఘ - ఇది ఘ్ కారము, ఙ - ఇది ఙ్ కారము, చ - ఇది చ్ కారము, ఛ - ఇది ఛ్ కారము, జ - ఇది జ్ కారము, ఝ - ఇది ఝ్ కారము, ఞ - ఇది ఞ్ కారము, ట - ఇది ట్ కారము, ఠ ఇది ఠ్ కారము, డ - ఇది డ్ కారము, ఢ - ఇది ఢ్ కారము, ణ - ఇది ణ్ కారము, త - ఇది త్ కారము, థ - ఇది థ్ కారము, ద - ఇది ద్ కారము, ధ - ఇది ధ్ కారము, న - ఇది న్ కారము, ప - ఇది ప్ కారము, ఫ - ఇది ఫ్ కారము, బ - ఇది బ్ కారము, భ - ఇది భ్ కారము, మ - ఇది మ్ కారము.

ఇవి స్పర్శము లనంబడును.

మూ. సూ:—కీరనౌహాస్తిమస్తకశుక్తితలాసవపితద్రసీరసమాః,
అంతస్థాః శోష్మాణో దంత్యాచజౌ గురురతా చ బిందుయుతౌ.

తే. శుకతరిమత్తంగభవసంభశుక్తిపన్ని, భంబు లంతస్థములు తులాభప్రసిత
వేదికాహాలనిభములు శాదిలిపులు, దంత్యచజగురురలలకుఁ దనరు బొట్లు. 35

[glyph] - ఇది య్ కారము, [glyph] - ఇది ర్ కారము, [glyph] - ఇది ళ్ కారము, [glyph] - ఇది ల్ కారము, [glyph] - ఇది వ్ కారము. ఇవి యంతస్థము లనంబడు.

[glyph] - ఇది శ్ వర్ణము, [glyph] - ఇది ష్ కారము, [glyph] - ఇది స్ కారము, [glyph] - ఇది హ్ కారము, [glyph] - ఇది ళ్ కారము, ఇవి యూష్మము లనంబడు.

క. పొల్లు లయి తాము పుట్టియు, హల్లులు ప్రాణములతోడ సంబంధితనయా
వల్లభ కూడి కదా తల, సుళ్లు గుడులు శృంగములును మొదలుగఁ దాల్చున్. 36

వ. అది యెట్లనిన. 37

క - క్, కు - క, కూ - కా, కి - కి, కీ - కీ, కు - కు, కూ - కూ, కృ - కృ, కౄ - కౄ, కె - కె, కే - కే, కై - కై, కొ - కొ, కో - కో, కౌ - కౌ, కం - కం, కః - కః. 38

ఇటుల హల్లుల కెల్ల వ్రాయునది.

## ఇది స్వరగుణితము.

తే. ఎన్నిహల్లులు జడ్డలై యున్న నేమి, పొల్లులకు మీఁద నుండెడుహల్లు లెల్లఁ
గడపటను వ్రాయుద్విత్వ మొక్కటియు తాల్చు, దాని మొదలైనతలకట్లు వాని నెల్ల.

వ. ప్రద్యుమ్నుఁడు — [glyphs] ఇటువలెఁ గ్రిందను వ్రాసినయొత్తులకే తలకట్లు మొదలైనవి వ్రాయునది. ఈలిపియందు రేఫమునకు నొత్తులు వ్రాయునది గాని వలపలగిలక లేదు అది యెట్లనిన. 40

తే. మొదల రేఫాక్షరంబు నాఁడిడప దాని
జడ్డయును గూర్చి యొకటిగాఁ జదువుకొనుచు
ముందు జడ్డయు నను రేఫమునకు బదులు
గిలుక విభజించియు లిఖింతు రలఘుమతులు. 41

వ. స్వర్గమనుటకు — [glyphs] యిటుల వ్రాయునది. 42

క. పద్యాదప్రాణంబుల, నాద్యంతస్థములుగాను నజ్ఞులు కృతులం
జైద్యసార వ్రాయుదురు తము, విద్యాధకు లెల్లఁ జూచి వికవిక నవ్వన్. 43

ఈప్రాఁతలిపులు ప్రతిపుస్తకమున వేఱువేఱుగా నుండుటంజేసి పినికుదిరిక చక్కఁగాఁ దెలియఁబడ దయ్యె. 44

క. ఇరు తీఁగ లుడత లూళ్ళై, స్వరు నేమిటి కొక్కఁ డోపు వానికి ననునీ
కరణిపదంబుల మొదలివి, స్వరము లనుచుఁ దెలిసి వ్రాయఁ జనుఁ బద్యాదిన్. 45

క. వలబొట్టుల పైవర్ణం, బులక్రిందట నవియె మరల మూర్ధమతులు జ
డ్డలు చేసి వ్రాయుచుందురు, విలిఖింపరు వాని నెందు ద్విత్వము లార్యుల్. 46

ఆ. హల్లుమీఁద నున్నహల్లు దానికి ద్విత్వ, మొందుఁ గాని వేఱె యొకటి గాదు
సంధివేళ నది విచారించి వ్రాయుచోఁ, బాప రెందు దానిఁ బ్రాజ్ఞు లెల్ల. 47

## పంచాశద్వర్ణనిర్ణయము.

మూ. సూ:-ఆద్యాయాః పంచాశద్వర్ణాః ప్రకృతే స్తుతే దశోనా స్స్యుః,
షట్త్రింశ దత్ర తే న్యే చానుప్రవిశంతి శబ్దయోగవశాత్.

తే. అయిదుపదు లగు సురభాష కక్షరమ్ము, లందుఁ బది ప్రాకృతమునను నడఁగిపోవు
దొలఁగిచనుఁబదియును మూఁడు దెలుఁగుబాస, కెనఁగుఁదత్సమపదముల నేఁబదియును.

## వరరుచివచనము.

శ్లో. ద్విధాక ఏచో నుస్వారో విసర్గ ష్షోడశ స్వరాః,
స్పర్శా అంతస్థ ళోష్మాణ శ్చతుస్త్రింశ ద్ధల స్మృతాః.

టీ. ద్విధా=రెండువిధము లైన, అకః=అక్ప్రత్యాహారంబును, అక్కు- లనఁగా-అ ఇ ఉ ఋ ఌ, ఈ యయిదక్షరములనుఁ జేరు. అని యెట్లనఁగా.

## పాణినీయసూత్రములు.

హల న్త్యమ్.

వృ. ఉపదేశే న్త్యం హ లి త్స్యాత్.

టీ. ఉపదేశే = సూత్రమునందు, అంత్యం=కడపటిదైన, హల్ =వ్యంజనాక్షరము, ఇత్ =ఇత్తనుసంజ్ఞ గలది, స్యాత్ =అగును-ఇందుచేత నిత్తనఁగ సూత్రముకొన నున్న హల్లనుట.

ఆది రంత్యేన సహేతా.

వృ. అంత్యేన ఇతా సహితః ఆదిః మధ్యగానాం స్వస్య చ సంజ్ఞా స్యాత్.

టీ. అంత్యేన=కడపటనున్న, ఇతా=ఇత్తుతోడ, సహితః=కూడుకొన్న, ఆదిః= మొదటిఅక్షరము, మధ్యగానాం = నడుమనుండెడు నక్షరములకును, స్వస్యచ=తనకును,

సంజ్ఞా స్యాత్ = పేరగును. కడపట నున్న యిత్తుతోఁ గూడుకొని మొదటి అక్షరమునందు మ నుండెడు నక్షరములకును ననకును పేరగును అన్నందుచేతఁ నుడ నున్న నకారము నకుఁ బొల్లు పనిలేదాయెఁ గనుక.

సూ:—తస్య లోపః.

వృ. తస్యేతో లోప స్స్యాత్.

టీ. దానికొన నున్న యిత్తునకు లోప మవును. ఇందున్న వర్ణము పొల్లు లోపింపఁగాఁ జిక్కినయక్షరములును హ్రస్వములుగాను దీర్ఘములుగాను నుచ్చరింపఁగా అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ అని పది యక్షరంబు లయ్యెను, ఏచః= ఏ, ఓ, ఐ, ఔ, చ్ అను నేచ్ప్రత్యాహారమునందు మునుపటివలెఁ గొన నున్న చకారము లోపింపఁగా మిగిలినవి నాలు గాయెను.

సూ:—“ఏజ్ హ్రస్వో నాస్తి.”

అనుదానిచేత నీయేచ్చునకు హ్రస్వము లేదు గాన ఏ, ఓకారములు గీర్వాణభాషయందుఁ గుఱుచలు లేవు. అనుస్వారః=పూర్ణబిందు వొకటి (సంస్కృతమునందు నర్ధానుస్వారము లేదు,) విసర్గః=విసర్జనీయ మొకటి ఇవన్నియుఁ గూడఁగా, స్వరాః=అచ్చులు, షోడశ=పదియాఱు, స్పర్శాః=స్పర్శములు ఇరువదియైదు, అంతస్థోష్మాణః = అంతస్థములు నాలుగును దొడ్డళకారమును, ఊష్మములు నాలుగును, హలః=వ్యంజనములు, చతుస్త్రింశత్ =ముప్పదినాలుగు, అచ్చులు పదునాఱు, హల్లులు ముప్పదినాలుగు, ఉభయములు గూడ నేఁబది వర్ణములాయెను.

తే. అచ్చులొకపదియాఱును వ్యంజనములు
పాండుపుత్రసహాయ ముప్పదియు మూఁడు
దొడ్డళా యందులోపలఁ దొరల నయ్యె
నమరభాషకు నేఁబది యక్షరములు. 49

సీ. ఏకసీళము దేవహేళనంబు నటంచు యాజుషామ్నాయంబునందు లేదా
కాళనాళవ్యాళగోళహింతాళంబు లనుచు సంస్కృతభాషయందు లేదా
గయ్యాళి త్రుళ్లు నగళ్లు వజ్రపుతళ్కు తాళికి నంచు నాంధ్రమున లేదా
పాళెం బెఱుంగనికూళ విరాళి పిసాళించు ననియు దేశ్యమున లేదా

తే. యాగమజ్ఞులు దొడ్డబీజాక్షరంబు, లందు లేకున్కి నన్నంబు నదియుఁ గూడ
నొకటిగాఁ జేసి బీజోపయోగి గాన, ళాను జేకొని రది శబ్దసరణి గాదు. 50

వ. ఆగమజ్ఞులు పంచాశద్వర్ణంబులలో నున్న క్షకారమును గూర్చుకొన్నందులకు మహా
విద్యలోనిశ్లోకంబులు. 51

శ్లో. మూలాధారం గుదస్థానం స్వాధిష్ఠానం తు మేహనం,
నాభి స్తు మణిపూరాఖ్యం హృదయాబ్జ మనాహతం.
తాలుమూలం విశుద్ధాఖ్య మాజ్ఞాఖ్యం నిటలాంబుజం,
సహస్రారం బ్రహ్మరంధ్ర మిత్యాగమవిదో విదుః.

శా. ఆధార స్తు చతుర్దళో రుణరుచి ర్వాసాంతవర్ణాశ్రయః
స్వాధిష్ఠాన మనేకవైద్యుతనిభం బాలాంతషట్పత్రకం,
రత్నాభం మణిపూరకం దశదళం డాద్యం ఫకారాంతకం
పత్రై ర్ద్వాదశభి స్త్వనాహతపురీ హైమీ కఠాంతాన్వితా.

శా. దృష్ట్వారం స్వరషోడశైశ్చ సహితం జ్యోతిర్విశుద్ధాంబుజం
హం క్షేత్యక్షరపద్మపత్రయుగళం రత్నోపమాజ్ఞాపురీ,
తస్మా దూర్ధ్వ మధోముఖం వికసితం పద్మం సహస్రచ్ఛదం
నిత్యానందమయీ సదాశివపురీ శక్తేః సమ శ్శాశ్వతం.

తే. కాకు షా జడ్డ యైన క్షకార మగుట, బలఁప కేఁబదిలిపులలోఁ దానిఁ గూర్చి
తొలుత భిన్నాక్షరం బైనదొడ్డళాను, విడిచిపెట్టె ననంతుండు వెల్లి గాఁడె. 52

వ. ఛందమునందు ననంతుఁడు చెప్పినవిధము. 53

క. యరలవ లంతస్థలు నాఁ, బరఁగును శషసహలు దేఁటపడు నూష్మ లనన్
సొరిది క్షకారము గూడుక, సరి నేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్. 54

క. లళలకు భేదము లే దను, పలుకున శా దొలఁగి యైదుపదు లగు వర్ణం
బులు సంస్కృతభాషకు మఱి, తెలుఁగున అళ లనఁగ రెం డధిక మగుఁ గృష్ణా. 55

## ప్రాకృతోనాక్షరపరిగణన హేమచంద్రాచార్యవచనము.

శ్లో. ఋౡవర్ణా హ్రస్వదీర్ఘా వైజాద్యా వనునాసికా,
శషౌచ దశ తే న్యూనాః ప్రాకృతోక్తిషు సర్వతః.

టీ. హ్రస్వదీర్ఘా=హ్రస్వదీర్ఘము లైన, ఋౡవర్ణా=ఋకారౡకారములును, అనఁగా ఋ, ౠ, ౡ, ౣ అనునవియును, ఐచ్=ఐఔలును, ఆద్యా=మొదటి వైన, అనునాసికా=అనునాసికములును, అనఁగా మొదటియనునాసికము లైనఙకారఞకారము లనువవి, శషౌ చ=శవర్ణషకారములును, తే దశ=ఆపదివర్ణములును, ప్రాకృతోక్తిషు=ప్రాకృతవచనములయందు, న్యూనాః=తక్కువ. అనఁగా సంస్కృతభాషకుఁ జెప్పినయేఁబది

వర్ణములలో, ఋ, ౠ, ఌ, ౡ, ఐ, ఔ, ఙ, ఞ, శ, ష, అను నీపదివర్ణములు ప్రాకృతభాషకుఁ దక్కువ యగుచున్న వనుట.

తే. సప్తమస్వరముఖచతుష్టయము ద్వాద, శస్వరంబును లోకసంఖ్యాస్వరంబు
నుర్వి నాద్యనునాసికయుగము శషలు, ప్రాకృతంబున నిక్కి మీపదియు లేవు. 56

వ. లోకసంఖ్యాస్వర మనఁగా గణితశాస్త్రోక్తసంజ్ఞను జతుర్దశలోకములు గనుకఁ బదునాలవస్వర మనుట. అనఁగా ఔకారము. 57

## ఆంధ్రభాషావర్ణసంఖ్య.

మూ. సూ:—ద్వివిధాదదు ఏదోతౌచౌ వక్రతమా వనుస్వారౌ,
కగచజయుగటడణతదనపబమయరలవసహాళంతువాల్వర్గః.

సీ. అచ్చులలో సప్తమాక్షరంబాదిగా నైన నాల్గును మదివర్ణ మొకఁడు
స్పర్శాక్షరములందుఁ బంచవర్గములను సముఖులై యుండునక్షరములు పది
మొదలివ్యంజనవర్గములను రెంటను దుదిఁ గనుపట్టునను నాసికద్వయంబు
నూష్మవర్ణములన నొప్పునాల్గింటిలోనఁ బ్రథమద్వితీయాక్షరములు రెండు

తే. నెన్న నీయొందు కడమగా నిరువదియును, జగతి శుద్ధాంధ్రదేశ్యభాషాపదముల
వెదకినను లేవు తత్సమపదములందుఁ, దనరు నన్నియు నది సంస్కృతంబు గాన. 58

క. తుదలను వికృతివిభక్తులు, గదియుటచేఁ దెలుఁగులందుఁ గలసెను గాకో
యదువర తత్సమపదముల, మొద లాద్యప్రకృతిశబ్దములు దెలుఁగగునే. 59

సీ. దేవతాభాషను దీర్ఘంబులే కాని కలవైనఁ గుఱుచలు గాక యుండు
హారవిశ్వదివససంఖ్యాచ్చులు దెలుఁగులఁ గడు హ్రస్వములును దీర్ఘములు నగును
సంస్కృతంబునఁ దాలుజనమాత్రమె కాని జగతి నన్యస్థానసంభవంబు
చర్చింప నెఱుఁగనినిజ లాంధ్రమునఁ దాలుజాతంబులును దంతజములు నగును

తే. దలఁప నేకప్రకారమై దైవతోక్తి, లందు భేదంబు లేని రేఫాక్షరంబు
రేఫము ఱకారమును నన రెండుదెఱఁగు, లగుచు వికృతులఁ దనరు దుగ్ధాబ్ధిశయన.

వ. హారవిశ్వదివససంఖ్యాచ్చు లనఁగా గణితశాస్త్రోక్తసంజ్ఞను, హార యనఁ బదునొకొండవయచ్చు ఎకారము, విశ్వ మనఁగాఁ బదుమూఁడవయచ్చు ఒకారము, దివస మనఁగాఁ బదునేనవయచ్చు అఁ అనునది. యీమూఁడచ్చులకుఁ దెలుఁగున హ్రస్వమ్మును దీర్ఘంబును గల వనుట. అం అనుదానికి దీర్ఘము రాఁగా ఆం ఆయెను. ఇంతమాత్రమున కచ్చుల మొదల నకారంబును ఆకారంబును రెండు నున్నవి దానికిం జెప్ప రాదా దీనికిఁ జెప్ప వలెనా యనఁగా, ఇవి యీకారమునకుఁ జెప్పుట గాదు. అనుస్వారము ప్రత్యేక ముచ్చరింప శక్యము కాదు గానఁ బాణిన్యాచార్యులువ్యాకరణమునందు 'అం

ఇత్యనుస్వారః అని అకారముతోఁ గూర్చి చెప్పెను గాన అం అనఁగా బిందువునకు సంజ్ఞ. ఆబిందువునకు హ్రస్వదీర్ఘము లెట్టులఁగలుగు ననఁగా వక్ష్యమాణపద్యముచేతఁ దెలిసికొనవచ్చును. 61

ఆ. బిందువునకు రెండు భేదంబు లగు హ్రస్వ, దీర్ఘరూపములను దెలుఁగులందు
హ్రస్వ మనఁగ నొప్పు నర్ధబిందువు దీర్ఘ, మనఁగఁ బూర్ణబిందు వయ్యెఁ గృష్ణ. 62
క. తక్కువపదియును దొమ్మిది, యొక్కువపదియు లాఱు నయ్యె నేఁబదిలో నీ
లెక్కను దప్పదియును నే, డక్కరము లనిచె శుద్ధ మగునాంధ్రమునన్. 63
వ. తద్వర్ణభేదానాభేదంబు లెఱింగించెద. 64

మూ. సూ:—వికృతిపదాదౌ ప్రథమాంతస్థతృతీయానునాసికౌ నస్తః.

క. తెలుఁగున యణాకారంబులు, గలుగవు శబ్దాదులను యకారము పగిదిన్
బలుకఁబడునవి స్వరము లగు, ఖలపూర్వామరవినాశ కామెపలీశా. 65

## కొమ్ముర్రారలు.

సీ. క్రుశ్ క్రుధ క్రూర క్రిగు శ్రుతి విశ్రుత శుశ్రూష విశ్రుతి స్రు స్రుతిపదులు
భ్రూణ భ్రుశంశ భ్రు బ్రువాణంబులు భ్రుకుటిత భ్రూలతా ప్రకటితములు
క్రుస్న ద్రుపద ద్రుమ ద్రుహిణ ద్రుహ సౌరద్రు విద్రుమ శత్రువులును
ధ్రువమును ద్రుతమును ధ్రువిఁ గ్రారకొమ్ము లై తనరాఱుఁ గాని ఋత్వములు గావు
తే. వ్రటువలు లేవు తెనుఁగున వానిపగిదిఁ, బలుకులిపు లెల్లఁ గ్రారకొమ్ములు నిజంబు
దునుము నిందాకఁ జైద్యుఁడు ద్రుళ్లె ననఁగ, రోహిణీభర్త చరమాద్రిఁ గ్రుంకె ననఁగ.

నృసింహపురాణమునందు సీసపాదము:—

సీ. క్రూరకల్పిప శైలకులిశనిపాతంబు ఘనకలుషోరగగరుడమూర్తి. 67
చ. శ్రుతిమతధర్మయోగములు చోద్యపుమాల్యము లప్పురంబునన్
జతురతఁ బుణ్యవస్తువుల సారవిముక్తిపదంబు లమ్మువా
రతులితవిష్ణుశాసనసమాహితు లైనమహాత్ము లంచితో
ద్ధతిఁ గొనువారు మోసువిహితవ్రతపారగు లైనబోధనుల్. 68

కావ్యాలంకారచూడామణియందు:—

క. భావమె యించుక వదనా, వ్యావళితవికాస మైనహాసము శృంగా
రావిర్భావనిదానము, భ్రూవల్లిమదంచనంబు మును నెఱుఁగఁబడున్. 69

ప్రభావతీప్రద్యుమ్నమునందు సీసపాదము:—

సీ. సురటి చేకొని భద్ర శుభ్రరూప గావింప. 70

ఆ. అద్రువ విద్రువ నను క్రియాపదంబులయందుఁ, గలిగి వట్రుసుడులగతిని నుండు
ద్రావాలు తేలఁ బల్కఁ గ్రారగొమ్ములు గావి, వట్రుసుడులు గావు వనజనాభ. 71

ఋత్వాక్షరంబులు.

సీ. ఋష్యమూకాద్రియు ఋశ్యశృంగుండును ఋక్షమృగేంద్రుండు ఋక్షపదము
ఋతము ఋత్విక్కు నైరృతి ఋతి ఋతుషట్కము ఋతుపర్ణభూపతి ఋతుమతియును
ఋషభవాహనుఁడును ఋషిరయు ఋగ్వేదంబు ఋభురాజు ఋణమును ఋద్ధియు జావు
ననునీపదంబుల కాదివర్ణంబులు ఋత్వస్వరము లై జగతిఁ బరఁగుఁ
తే. గృష్ణ వృత్రాంతకా స్పృష్టికేశి మదన, జనక పృథ్వీకుమారభంజన యటంచు
నాల్గులందును వట్రువ అమరి యుండు, సంస్కృతంబున యదువంశసార్వభౌమ. 72

వక్రభేదంబులు.

ఆ. ఏక మేక మిట్టు లేత్వంబు నోత్వంబు, నమరభాష నిడుద లగును గాని
హ్రస్వలిపులు గావు హల్లుపై నట్లన, యగు నిలగిరిక్రోకిలాల యనఁగ. 73
ఆ. పెక్కు లేల కృష్ణుఁ డొక్కఁడే పఁడె పసి, నెలవు నేల యరసి పాలము హోప
ననఁగ నిట్టు దెనుఁగులందు వక్రయుగంబు, హ్రస్వములును నిడుద్రావాలు నగును. 74

వ్యంజనలోపము.

ఆ. పూనె నెగసెఁ బొదనెఁ బొనరెఁ బొందె నటన్న, పలుకులందు మొదలఁ గలుగునట్టి
వ్యంజనంబు లడఁగి వానిపై స్వరములు, నిలుచు పలసినపుడు నీరజాక్ష. 75

పూనె ననుటకు విష్ణుచిత్తీయమునందు:—

ఉ. పూని ముకుందు వాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి యజాండభాండముల్
వానను మీఁదఁ బ్రోవ నడుపం గొనెఁ దన్నన నగ్రనిశ్చల
త్వానచలత్వనిష్ఠ లై సమస్తజగంబులజాడ్యచేతనల్
గా నుతి కెక్కు సైన్యపతి కాంచనవేత్రము నాశ్రయించెదన్. 76

హల్లు లోప మై ఊనె ననుటకుఁ బారిజాతాపహరణమున:—

క. మానవతి యిట్లు మానిని, మానక్రోధముల చేత మరలించి చింతా
ధీనగతి నుండ మదిలో, నూనినప్రేమమున నంబుజోదరుఁ డనియెన్. 77

నెగసె ననుటకు ఆదిపర్వమునందు:—

ఆ. కర్మబంధములను గ్రక్కునఁ బాయుఁడుఁ, బుణ్యగతికి నెగయు పురుషునట్ల
బంధనంబు లెల్లఁ బాయుచు భీముఁడు, నీరిలోనినుండి నెగయుదెంచె. 78

విరాటపర్వమునందు సీసపాదము:—

సీ. నెగసినకొనలతో నింగి యంతంతకు నవలఁ బోవఁగఁ దనరారుదాని. 79

ఉద్యోగపర్వమునందు:—

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, దెఱచుచు వ్రేఁగడఁచి సొగసి త్రెళ్లి విఱుఁడై
యఱచిన నోడకు మని హరి, నెఱి చక్కఁగఁ ద్రోచి యొత్తె నెగయఁగఁ గృపతోన్.

వ్యంజనలోప మైనందులకు శృంగారనైషధమునందు సీసపాదము:—

సీ. ఒంటికాలున నిల్చి యూర్ధ్వమానితనులఁ జిగురుఱెక్కలరేఁకు లెగయుచుండ. 81

పాదవె ననుటకు నృసింహపురాణమున:—

తే. అదరిపాటున వెస విచ్చి పాదవికొనినఁ, దొలఁగి పోనఁ గూడక మలయపవనుఁ
డిందుఁ దల దూర్చుకొనియెనో యిప్పు డనఁగ, నమరుఁ దాళవృంతములమందానిలంబు

తే. పాదవి యొండొండ దివియును భువియు దెసలుఁ
బొదవికొని యుండుచీఁకటిప్రోవువలన
మిక్కుటంబుగ గాటుక గ్రుక్కినట్లు
కరవటం బన జగదండ ఖండ మమరె. 83

క. అది యట్లు కాదె నిప్పనఁ, జెద లంటునె దేవదేవు శ్రీరమణీశున్
మది నుంచుకొన్నవానిని, బొదవునె ఘూపదలు రవిని బొందునె తమముల్. 84

వాల్లోపమునకుఁ జిత్రభారతమున:—

క. తదనంతరంబ గ్రమ్మఱ, యదువిభుఁడు కృపావిధేయుఁడై వాణీశ
త్రిదశేశుల కాశ్చర్యం, బొదవ మనిచె నుభయసైన్యయోధుల నెల్లన్. 85

ఉద్యోగపర్వమునందు:—

క. పదపడి దుస్తర మగునీ, పదుమూఁడవయేఁడు గడపఁబడుట యఁది ద
మ్మెదు రెఱుఁగకుండ నాపద, లొదవఁగ సైరించి రిట్టి యునికియుఁ గలదే. 86

పానరె ననుటకు నుద్యోగపర్వమునందు:—

క. ధనమును విద్యయు వంశం, బును దుర్మదులకు మదంబుఁ బొనరించును స
జ్జను లైనవారి కడఁకువ, యును వినయము నివియ తెచ్చు నుర్వీనాథా. 87

మ. అని నిన్నెచ్చి వృకోదరుం డతఁడు కార్యం బింత తెల్లంబుగాఁ
బొనరం బల్కెనె యంచుఁ జేరెలుఁగు సొంపుం జెంద వక్త్రంబుపా
ల్పున దర్పం బెలయంగ నంగ మలుకం బొం గారఁ దద్భ్రంహిత
ధ్వని యై మించుమహాగసింధురముచందం బొంది పాల్పెం దగన్. 88

హాల్లోపమునకుఁ బ్రబంధపరమేశ్వరుఁడు చెప్పినయహోబలమాహాత్మ్యమున:—

క. నిను నాశ్రయించియును నే, ననఘా కడ లేనివనట యనువననిధిలో
మునుఁగుదు నె ప్రతీకారం, బొనరింపఁ గదయ్య దీని నూహించి కృపన్. 89

హరిశ్చంద్రోపాఖ్యానమునందు:—

చ. ధనదునిపుష్పకంబునకుఁ దా నెన యిచ్చు నటంచు లోకముల్
వినుతి యొనర్పఁ బొల్పెసఁగి విద్రుమమౌక్తికవజ్రనీలకాం
చనయుతము న్సువేగహయసంఘటితంబును నైన తేరు పెం
పొనరఁగ నెక్కి మిక్కిలి సముత్సుకతం బురబాహ్యవీథులన్ 90

పొందెననుటకు శంభుదాసునిలక్ష్మీనృసింహకథయందు:—

ఉ. పొందవు దుఃఖము ల్భయము పొందదు పొందదు దైన్య మెమ్మెయిం
బొందవు తీవ్రదుర్దశలు పొందుఁ బ్రియంబులు పొందు సంపదల్
వొందు సమగ్రసౌఖ్యములుఁ బొందు సమున్నతకీర్తు లెందు గో
విందపదారవిందపదవీపరిణద్ధగరిష్ఠచిత్తులన్. 91

## ఓదాదేశహ్రస్వంబులు.

తే. కాంచు హ్రస్వద్వితీయవక్రంబు నంద, ఒక్కఁ డనువీని రెండవయక్కరంబు
హ్రస్వ మగుఁ జో టనుపదంబునందు మొదలి,వర్ణమును గబ్బములను గావలసినపుడు.

'అందొఱు' అనుట కాదిపర్వమున:—

క. గిఱపు నెడ నేయునెడ వడిఁ, బఱపునెడం బెనఁగునెడ నపారబలంబుల్
మెఱయునెడ భీమునకు నం, దొఱు గీడ్పడఁ దొడఁగి యుద్ధతులు రాజసుతుల్. 93

ఆరణ్యపర్వమునందు సీసపాదము:—

సీ. శూరులు ధృతరాష్ట్రసుతులు దుర్యోధనాదులు దురాధర్షు లందొఱును మనకు 94

ఓత్వము రామికి విరాటపర్వమునందు:—

క. ఎఱుక గలవారి కైనను, గఱపక దక్కఁ యుచితప్రకారము శుభముల్
గొఱలుహితు లట్లగుట నం, దఱును జెప్పంగ వలయుఁ దగియెడుబుద్ధుల్. 95

ఒక్కొ యనుటకుఁ గర్ణపర్వమునందు:—

మ. నముదాటోపత వాయునందనుఁడు ధృష్టద్యుమ్నుపై నేయ లే
కమనోవృత్తిఁ గడంగి తో వడువ దోర్గర్వంబు శోభిల్ల శా

ర్వ్యయ సాంపార నిలింపకోటి వోఁగడఁకన్ గారాజ సైన్యంబు లో
న్రె మొగిం బెల్లగిలంగ బెట్టదము సంక్రాంతి ఘంతరంగంబునన్. 96

మనుచరిత్రమునందు:—

క. ఇట నవ్వరూథినియు నొ, క్కొ-టఁ గతిపయసఖులు దన్నుఁ గొలిచి నడువఁగాఁ
గటకరఝుళంఝుళరవపద, కటకసమాకృష్టకేళికలహంసిక యై. 97

రాఘవపాండవీయమునందు:—

స్రగ్ధర. ఆరాజన్యోత్తముం డి ట్లనుదితరభసుం డై ధనశ్శల్యరవ్యా
హారం బి ట్లోర్చి యుం టన్యముగఁ గొనకు మాత్తాంగనాశులు తాదృ
క్షాత్రోగ్రేష్వాస మ ట్లుగ్రశమజిత మగు బెంసంగ నా చేతి కాటం
గ్రూరేష్వాసంబు లే దొక్కఁడు గలుగ నె మద్ఘోరయుద్ధంబు సైపన్. 98

ఓకారము రానందులకుఁ గాశీఖండమున:—

ఉ. కంటికి నిద్ర వచ్చునె, సుఖం బగు నే రతికేళి, జిహ్వకున్
వంటక మిందు నే, యితర వైభవము ల్పదివేలు మానసం
బంటునె మానుషంబు గలయట్టిమనుష్యున కెంతవానికిన్
గంటకుఁ డైనశాత్రవుఁ డొకండు తనంతటివాఁడు గల్గినన్. 99

విరాటపర్వమునందు సీసపాదము:—

సీ. శక్రాదిసురలతో సంగ్రామ మొనరించి ఖాండవం బేర్చె నొక్కరుఁడు గాఁడె.

చాటువులకు ద్రోణపర్వమునందు.—

క. కటకట పేరిన పెన్నె, త్తుట జొత్తిలి యున్న మోముతోడను గొడు కె
చ్చటఁ బడి యున్నాఁడో యు, చ్చోటుఁ జూపెడువారు లేరె చూచెద వానిన్.

విష్ణుచిత్తీయమునందు.—

చ. స్ఫుటభూరియోహ్వృతిశంక వార్ధిరవిరశ్మి లిన్నుఁ జేర్పం దటి
చ్ఛటగార్యంబుగఁ గాఱుకొంచు ఘన మై త్మాధీర వర్షింప న
చ్చొటునం ద్రోచి గ్రసింపఁ బోలుఁ గలశీసూనుండు గాకున్న నొ
క్కొ-టఁ దారాగ్రహభాస్కరేందుమణిశుక్తుల్ వ్యక్త మై తోఁచునే. 102

హ్రస్వము గానందులకు మనుచరిత్రము.—

ఉ. పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక నీవు ద్రోయ ని
చ్చోట భవన్నఖాంకురము సోఁకెఁ గనుంగొను మంచుఁ జూపి య

ప్పాటలగంధి వేదననెపం బిడి యేడ్చెఁ గలస్వనంబునన్
మీటిన విచ్చుగబ్బిచనుమిట్టల నశ్రులు చిందు వందఁగాన్. 103

## వక్రభేదంబులు. పాణినీయసూత్రము.

**సూ.—తద్ధితేష్వచామాదేః.**

వృ. ఞితి ణితి చ తద్ధితే పరే అచా మాదేరచో వృద్ధిస్స్యాత్.

క. హైయంగవీనమునకున్, నైయంకవశబ్దమునకు నైయగ్రోధ
నైర్వ్యాయకృతంబుల కాదిని, వ్రాయంగా వలయుఁ బ్రథమవక్రతమంబుల్. 104

క. వైయర్థ్యత్రైయంబక, వైయాకరణాగ్రగణ్యవైయాఘ్రపదీ
వైయాత్యంబుల మొదలను, వ్రాయం దగు బుధులు ప్రథమవక్రతమంబుల్. 105

క. యౌవనయౌవతకౌస్తుభ, సౌవర్ణకయౌవరాజ్యసౌహిరమహీ
దౌవారికశబ్దంబులఁ, దావుకొను ద్వితీయవక్రతమములు మొదలన్. 106

క. సౌవగ్రామికశౌవన, సౌవర్చనసౌవిదల్లసౌదశ్వలన
త్సౌవరశబ్దముల మొదల, వావిరినిలుచున్ ద్వితీయవక్రతమంబుల్. 107

నృసింహపురాణమునందు.—

ఉ. శ్రీస్తనకుంకుమప్రవసిషిక్తభుజాంతరభాగవిస్ఫురి
త్కౌస్తుభనూతనార్కరుచిగర్వితనాభిసరోజసౌరభ
ప్రస్తుతమత్తభృంగరవరాగరసోల్బణగీతిభాగిత
ల్పాస్తరణుం దలంచుసుకృతాత్ములపాస్తసమస్తకల్మషుల్. 108

క. మెచ్చు లగుకబ్బములలో, నచ్చతెనుఁగుపల్కులందు నైత్వౌత్వంబుల్
వచ్చిన నొండగు రెండగు, విచ్చలవిడి వలసె నేని విబుధస్తుత్యా. 109

**మూ. సూః—అయిగవుగాదేశౌస్తః క్రమేణ సర్వత్ర వక్రతమయోర్వా.**

క. క్రమమున వక్రతమములకు, నమరు నయిక్కును నవుక్కు ననియెడునాదే
శములు వికల్పంబున నై, త్వమదాపహ యాంధ్రభాషయం దెల్లెడలన్. 110

ఆ. లోకహితముకొఱకుఁ బైకొని దుష్టుల, నయ మొనర్చి శిష్టులయిననృపుల
నేల యేల నిలిపెఁ గాలిచ్చి నలుదెసఁ, దవిలి కృష్ణరాయఁ డవుర యనఁగ. 111

## కవర్గాక్షరభేదంబులు.

**మూ. సూ:—వా స్యాత్క్వచిద్వకారో నాదిగతస్యావ్యవర్గసరళస్య.**

సీ. పరుగులు పరువులు పగడంబు పవడంబు పగలుట పవలుట పగలు పవలు
నగుబాటు నవుబాటు నలుగురు నలువురు తగులాట తవులాట తొగలు తొవలు

త్రాగుట త్రావుట ప్రేగులు ప్రేవులు ప్రోగులు ప్రోవులు సోఁగ సోవ
యుగ మివ మిగు నవు నిగుడాకు నివుడాకు లీగు లీవులు మ్రానిచేగ చేవ
తే. తీగియలు తీవియలు పయిఁ దిగిచెఁ దివిచె
ననుచు నిట్లుంగి నొక వేళ నాఁడు వర్ణ
ములకుఁ దక్కొంటఁ గొన్ని మాటలను గృతులఁ
బ్రథమవరశంబులందు వకారగములు సమ్ము. 112

శృంగారనైషధమునందు.—

మ. పవిసంగంబునఁ దాప మొందిన శచీప్రాణేశు కెంగేలికిం
జివురుం గైదువ జోడు మల్లమసమేశం జేసె రహస్యంబుగా
నవనీహారపయోధిశైన్యలయజస్నానార్ద్రిపర్యంత మై
యువతాళించు విదర్భరాజతనయావ్యాపృష్టస్తనద్వంద్వమున్. 113

శాంతిపర్వమునందు.—

చ. వినుము నరేంద్ర విప్రుఁ డలివేళ జమదగ్నిసుతుండు శాప మి
చ్చె నమరభర్త నందనను చేసె వరం బని కోర గొంతి మా
న్చె నలుక భీష్ముఁ డర్థగుణుఁ జేసి యలంచెఁ గలంచె మద్రరా
జను చితి మాడి శోకవిధి యాయ్యె నయం డనిఁ జంపెఁ గర్ణునిన్. 114

చ. ఘననిబిడాంధకారరపుఖండనచండమయూఖరాజిచే
ననుదినముం బ్రభాతములయందు దమప్రతాంశుమరీచు లేగఁగా
వనజము లుల్లసిల్లఁగఁ దోప ల్వడుఁగం బ్రథమాద్రిఁ బొల్చిన
ద్దినమణికి న్నభోమణికి శిఖరోమణి కేను మ్రొక్కెదన్. 115

తే. ఆఁగె లాఁగెను వీఁగెను డాఁగె నీఁగె, వాఁగె ననునివి మొదలగు వాక్యములను
బొదలు నక్షరములు చిన్నబొట్లు పెట్టఁగ, కారములు గాని యనునాసికములు గావు. 116

## చవర్గాక్షరభేదంబులు.

మూ. సూ:—అద్దంత్యాస్తాలవ్యాశ్చ ద్వావిమౌ స్యాన్నిథస్సవర్ణశ్చ.

ఆ. ధరణి దంత్యములును తాలవ్యములు నన, వికృతిజములు రెండువిధము లయ్యె
? వీనిఁ దెలియ నున్న విభ్రమభంగంబు, వోడరి కావ్యములను దోష మొదవు 117

ఆ. దంతజంబు లెల్లఁ బలకట్టులును వాని, యందు దీర్ఘములును బొంది యుండుఁ
దాలుజాక్షరములు దనరారు బ్రాస్వాది, వక్రయుతము లగుచు వనజనాభ. 118

ఆ. చలము మాని కుడువు నట్టికేళ ప్రొద్దు, చాల నయ్యెఁ బశుప్రజంబు వెడలె
జతలు గూడి వచ్చి సఖులు చీరెద రేల, జాగనంగ దంతజంబు లయ్యె. 119

ఆ. చెప్ప రానిక్రొవ్వుచేఁ గంసుపంపునఁ, జెలఁగికొనుచుఁ దన్నుఁ జేరి పెనఁగ
దిట్టి మట్టుబెట్టెఁ జిఱుతయే నందుని, పట్టి యనఁగఁ దాలుభవము లయ్యె. 120
ఆ. చేతఁ జీర లైదు చేరెడువరహాలు, చేసి దంత జిత్తు చేక టొకటి
చేఁదుకొనియెఁ గృష్ణుఁ జేస్చుక యన నిట్లు, పఱలుఁ గొన్ని దీర్ఘవక్రలిపులు. 121
తే. దంత్యముల నరవంకలు ద్రావిభాషఁ, గనను తాలవ్యములఁ బలకట్లు లేవు
ప్రాకృతమునందుఁ దద్భవపదములందు, దంత్యములె కాని తాలుజాతములు లేవు. 122
వ. వక్రమునకుఁ దద్భవము వంకలు, అరవంక లనఁగా గుఱుచయొత్వములు, దీర్ఘమునకుఁ
దద్భవములు తీఁగలు. 123
ఆ. చందమామ గారుఁ జక్కెరవిలుకాఁడు, జాజిపువ్వుటంపజల్లు గూరుఁ [illegible]
జామ కాక [illegible] జాలక [illegible], [illegible] దంత్యచజలు. 124
వ. చంద్రమశ్శబ్దతద్భవంబు చందమామ, జాతిక జాజి, శ్యామ [illegible] చామ, శర్కరకు
చక్కెర, జలమునకు "లశయో రభేదః" అను [illegible] జల్లు, దానికి
"లడయో రభేదః" అను [illegible]. [illegible] నాది
వర్ణము దంత్యమాయెను. [illegible]. 125
క. తోడను జటాశబ్దమునకు, [illegible] జానుం
గడు నచ్చతెనుఁగు లిపి పద, పడి మాఁడును [illegible] సరి. 126
వ. జటాశబ్దతద్భవము జడ. 127
ఆ. జడలు మెఱయ వచ్చి [illegible] శేషుఁడు, [illegible]
సరస నున్న దనుచు జానొప్ప భీష్మక, [illegible]. 128
పారిజాతాపహరణమునందు [illegible].—
తే. దేహకాంతులు [illegible] నీన, [illegible] జేయు. 129
నైషధమునందు సీసపాదము.—
సీ. చదలేటిబంగారుజలజములహారాళ్లు, [illegible] బూవ్వుబోఁడి. 130
అనంతునిఛందమునం [illegible].—
పినాకికోదండము బిట్టు ద్రుంచెక్, జానొప్ప [illegible] సూనుక్
ఘనుం డితం డుర్వి ననంగ రెంటెక్, జా [illegible] త్రం బుసజాతి యయ్యెక్. 131
క. భూమిని మింటను జంచ, త్సామరజాతీయ యనుట పరికించి బుధ
గ్రామణులు దంత లని వెనఁ, దా మేత్సం బిడగ సదిరి తలకట్టుగుటక్. 132
తే. ప్రాసముల రెండు నొకటిగాఁ బలుకవచ్చు,వడికి స్వరమైత్రి లేకున్న నడుగ రాదు

పాట్టియెత్వములకు దంత్యములకుఁ దక్క, భేదములు లేవు చజలకు వేదవేద్య. 133

ఆ. రాచనెలఁతలందు నీచెలియకు భోజ, రాజతనయవంటియోజ గలదె
చక్కఁదనము గాక సద్గుణంబును గాంచెఁ, జెఱకుఁగోల ఫలముఁ జెందినట్లు. 134

తే. దంత్యతాలవ్యచజలకు ధరణి వ్రాయు, తఱిని శుద్ధాంధ్రలిపిని భేదంబుకలిమి
వ్యర్థకృతులను వలకట్టు లనుచు నొకట, నిదియు నొకదాన నదియును నిడఁగరాదు.

రాఘవపాండవీయమునందు.—

ఆ. ఎందు వేఁట రారె యితరు లేమన సుతో, దారసంగసుఖము తప్పఁ ద్రోచి
తకట పాండురాజయశ మెన్న నై తతి, క్రూరదశరథేశపులము రోయ. 136

వ. ఈపద్యములో రామాయణార్థమున అజయశ మని సమాసము చేసి పలుక జకారము తాలవ్యం బయ్యె భారతార్థమున పాండురాజ యని సంబుద్ధిగాఁ బలుక నావర్ణమే మరల దంత్యం బయ్యె. ఇటువలెనే యాదిమహాకవిప్రయోగంబు లుండఁ, దాలవ్య మర్థాంతరంబున దంత్యముగాఁ జెప్పరా దని యేల పలికితి వనఁగా నాద్యప్రకృతిని దంత్యచజలు లేవు గాన శుద్ధసంస్కృత మైనపాండురాజశబ్దంబునం గల జకారము తాలవ్యమే కాని దంత్యము కానేరదు. ఇది తెలియక కేవలాంధ్రులు దంత్యాక్షరముగా నుచ్చరింతు రది లాక్షణికమతము కాదు. అట్లగుటం జేసి కవితాప్రవర్తకు లైనసూరపరాజుగారు ఇంతవట్టును విచారించి ప్రయోగించిరి. 137

## పాణినీయసూత్రము.

సూ:—ఛే చ.

వృ. హ్రస్వస్య, ఛే పరే తుగాగమ స్స్యాత్ సంహితాయాం విషయే. "హలంత్య" మితిసూత్రేణ కకారస్య ఇత్సంజ్ఞా. "తస్య లోప" ఇతిలోపః తు, "ఉపదేశే జ నునాసిక" ఇతి ఉల్లోపః.

సూ:—స్తో శ్చునా శ్చుః.

వృ. స్తోః స్సకారతవర్గయోః శకారచవర్గాభ్యాం యోగే శకారచవర్గౌ స్తః. శివచ్ఛాయా.

సూ:—ఆఙ్మాఙో శ్చ.

వ. ఏతయో శ్ఛే పరే తుగాగమ స్స్యాత్. ఆచ్ఛాదయతి, మాచ్ఛిదత్. పదాంతా ద్వేతి వికల్పాపవాదః.

సూ:—దీర్ఘాత్.

వృ. దీర్ఘా చ్ఛే పరే తు క్స్యాత్. హ్రీచ్ఛతి, మ్లేచ్ఛతి.

సూ. పదాన్తాద్వా.

వృ. దీర్ఘాత్పదాన్తాచ్ఛే పరే తు గ్వా స్యాత్, లక్ష్మీచ్ఛాయా, లక్ష్మీఛాయా.

సీ. ఛాగపుచ్ఛచ్ఛటాచ్ఛందోయదృచ్ఛాసితచ్ఛత్రపద్మచ్ఛదచ్ఛలాచ్ఛ
విచ్ఛిత్తికచ్ఛాపకచ్ఛపరిచ్ఛేదపృచ్ఛాచ్ఛవిచ్ఛిరతుచ్ఛగుచ్ఛ
పదములు మొదలైన త్రివశభాషాశబ్దముల నాదిమధ్యాంతములను గలుగు
సప్తమవ్యంజనాక్షరము హ్రస్వముమీఁదఁ దనరింపఁ దాన ద్విత్వ మగుచుండు
తే. నిడుప లగునక్షరంబులకుడిన నిలుచు, నప్పు డవికల్పకంబున నట్లన యగు
బంధురవిలాస చంద్రికాభదరహాస, భర్మమయవాస శ్రీకామెపలినివాస. 138

## టవర్గాక్షరభేదంబులు.

ఆ. తవర శీవి తేవ తావును ఢాకయు, మొదలుగా ద్వితీయములు చతుర్థ
వర్ణములును గలుగువాక్యంబులును స్వదే, శ్యములు గాని వైకృతములు గావు. 139

క. కొమ్మపయి నీవు పక్షము, లిమ్మెయి నెరపుదు వి దేల యేచెద వకటా
కమ్మఁగ నవాతుచక్కెర, గ్రమ్మఁగ మాటాడు తవర కలకంఠవరా. 140

మనుచరిత్రమునందు:—

క. దివి బిసరుహబాంధవసైం, ధవసంఘం బెంతదవ్వు దగ లే కరుగున్
భువి నంతదవ్వు మేనును, తవరన లేక రుగుదుము హుటాహుటినడలన్. 141

పాండురంగమాహాత్మ్యమునందు సీసగీతి:—

తే. సఖులు పరిహాసకులు వేఁడఁ జనక యువతి, భుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁ డగుచు
ననుచు ఘంటాపథంబున నగుచుఁ దిరుగు, నొఱపుగలశీవి జాతిమాత్రోపజీవి. 142

రామాభ్యుదయమునందు సీసపాదము:—

సీ. తేవ మీరంగఁ దటిన్నటి ప్రేరేచి క్రొవ్విగా మెఱపులు గొనగఁ జేసి. 143

సుభద్రాపరిణయమునందు:—

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు ప్రియసత్కృత్యంబు కాణాచి వి
ద్యావైశద్యముదిక్కు ధర్మమునకుం దారాణ మర్యాదకున్
తా వౌచిత్యముజీవగట్టు హితశిష్టవ్రాతసంతోషణ
శ్రీవజ్రాంగి యజాతశత్రుఁడు మహీభృన్మాత్రుఁడే చూడఁగన్. 144

శశిబింబచరిత్రమునందు:—

క. నాకౌకసులైనను నీ, ఢాకకు నిల్చెదరె కటకటా మముఁబోట్లం
జేకొని సంరక్షింపక, నీ కిటు లుచితంబె యురవణింప నరేంద్రా. 145

సీ. క్ష్వేళంబు క్ష్వేడంబు చోళుఁడు చోడుఁడు తాళంబు తాడంబు దళము దడము
క్రోళంబు క్రోడంబు నాళంబు నాడంబు నీళంబు నీడంబు గాళి గాడి
వ్యాళంబు వ్యాడంబు మాళిక మాడిక వళి వడి హేళి సర్వజ్ఞ హేడి
జలకేళి జడకేడి వెలుఁడు వెడలుఁడు కేళంబు కేడంబు పాళి పాడి
తే. నేవళము నేవడం బిట్లు నిర్జరాంధ్ర, భాషలను రెంట గొన్ని శబ్దంబులందు
నరయ "లడయోరభేద" యటన్న సూత్ర, మున ళకారంబునను డత్వములు ఘటించు.
సీ. డిండీరదీప్తి పోఁడిమి మీఱు నీకీర్తి దిండీరపాండిమఁ దెగడు నవ్వు
డంభ మిచ్చటను గూడదు కృష్ణ నీ వేగి దంభంబు మితవింపకడఁ జేయు
డాడిమీఫల మియ్యెడను నేల కొనిపోదు దాడిమీఫలము సుదంత కిమ్ము
డోలిక నూఁగవేఁడుక నీకుఁ గల్గిన దోలిక లక్షణతోడ నెక్కు
తే. మనుచు నీపద్యమునఁ జరణాములందు, నిలుపుపదముల మొదలను గలుగువ్రాలు
డత్వదత్వంబులందు రెంటను బొసంగు, శాబ్దికమతంబునను వనజాతనయన. 147
తే. డంభడిండీరడోలికాడాడిమాది, శబ్దముల కాదివర్ణము లన్యకృతుల
నుపరివర్గప్రతీయ మై యొప్పునట్లు, దెనుఁగున డకారము దవర్ణ మొనరుచుండు. 148
తే. దాక దగ్గర దగ్గియు దాయుఁ బోయి, దాపలను దగ్గు మను వైకృతముల మొదల
డాక డగ్గఱ డగ్గియు డాయుఁ బోయి, డాపలను డగ్గు మను డాకడంగి నిలుచు. 149

రాజశేఖరచరిత్రమునందు:—

శా. డాకేల న్నిజకన్యకామణులు కంఠశ్రీలు గీలించి వీ
ణాకంజాతము లాత్మహేల నఖరేఖం దార్చి సంగీతవి
ద్యాకౌశల్యము గాన నాపదికి నాహ్లాదంబు సంధిల్ల గౌ
రీకల్యాణముఁ బాడి రప్పుడు పురంధ్రీరత్నముల్ వేడుకన్. 150

ద్రోణపర్వమునందు:—

చ. డిగకుఁడు వాహనంబులు నడిందెమగంటిమి గెలుపోవ మీ
రు గడఁక దక్కనెట్టుకుఁడు రూపఱ నాయుధము ల్మహాస్త్రశ
క్తి నెలుతు సేన మొక్కలిశతీవ్రశరంబులనై భవంబు భూ
రిగదవిహారభంగియు నరప్రకరంబుల నిచ్చలించఁగన్. 151

ఉద్యోగపర్వమునందు:—

ఉ. డక్కెను రాజ్య మంచు నకటా యిటు తమ్ముని భాగ మీక నీ
వెక్కటి ద్రుంగఁ జూచెద వదే ట్లరుగున్ విను మీను లోలతన్

గ్రసన్న వానిమనంబుచవి గాలము మ్రింగినమాడ్కి నువ్వె యి
ట్లుక్కివుఁ డైననీకొడుకునల్లను నిన్నిటు లాడఁ గూడునే. 152

వైజయంతీవిలాసమునందు:—

తే. దొంగవలె వచ్చి యిక్కడ దాఁగినాఁడ, వేమరా బాపగారికి పెద్దామె కోప
గించినందులకా బళా మంచివాఁడ, వేమనందును మునులావ యేపి వేకి. 153

వ. డంభడిండిరాదిశబ్దములవలెనే యున్నందుచేతను రెండుంగిలవు గినుక పకారమునకు.

ఆరణ్యపర్వమునందు:—

క. జగముల నెల్లను నిండిన, పొగడ్తను వెలితి చేసె పాలయొడకు నై
తగునీ జన్మవ్రతములు, దిగ విడువఁగ నీపు నాకుఁ బ్రభువనపీపా. 154

ఉద్యోగపర్వమునందు:—

క. తగ నీలో నాహింపుము, దిగ విడుకను ధర్మతనయు నృపమతి వై పాం
డగునందను కొడుకులకును, బ్రెగడలకును జెప్పి తేర్పు మెం పేర్పడఁగన్. 155

పారిజాతాపహరణమునందు:—

ఉ. తామరడోయలోఁ దవిలి దాఁగుడు తేఁటులు వోలెఁ బెన్నురున్
వేమఱుఁ జేతులం బిడిచి విప్పి పిదర్చి నఖాంకురంబులన్
గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగినీరును చల్లి చల్లి నం
ధామలకంబు వెట్టి నొకయంగన కాళిమ వాంగ ఖేదికిన్. 156

తే. పడఁతుక పడంపుగుబ్బలిపడుక చెంతఁ, గడమ్రోఁకలకడ నుండుఁ గడఁకతోడ
వేఁడుకొనఁ దగు నాపుప్పొడి ననఁగఁ, గడపిపులు గావు సరశము ల్గాని కృష్ణ.

నృసింహపురాణమునందు సీసపాదము:—

సీ. వడిగాలి సుడిసిన మిడుఁగురు లంపంపఁ బొదలినఁ దాలిమి సదలనీక. 158

చ. కడిఁదివరంబు వారిసుహృగర్భుని చేఁ గొని నాఁడు వాఁడు మీ
యెడ ననిశంబు పెన్కగయు నీసును గోపము నెమ్మనంబులో
జడి గొని యుండుఁ గావున నసాధ్యుఁ డబధ్యుఁడు దైత్యనాథుఁ డే
పడువునఁ బౌరుషంబు గొని వాని జయించుట ప్రేఁగు చూడఁగన్. 159

రాఘవపాండవీయమునందు సీసపాదము.—

సీ. పుడమి తేఁ డీరితిఁ గడఁగి డెందమున మృగవ్యాపారఖేలన మభిలషింప. 160

తే. పోఁడిమియు నారుపడియును నాఁడె మునను,పలుకులఁ దృతీయాసరశముల్ పలసినపుడు
భువి స్వకీయానునాసికంబులును గాఁగఁ, బలుకఁబడు నాదికవులకబ్బములకలిమి.

రంగనాథునిరామాయణమునందు ద్విపదము.—

రాణివాసద్రోహి రావణుఁ బట్టి, పోణిమి చెఱుపవా బుధులు నుతింప. 162

రాఘవపాండవీయమునందు ద్విరదగతి రగడము.—

పోణిమిగ వకుళకుజపూగములఁ బూగముల, రాణఁ బనరారినపరాగముల రాగముల.

తే. సారవంత మై కర్ణునిసైన్యము రవ, ణించుఁ గా కేమిటికి నిల్చు నృపవరేణ్య
పూని సేయుంగఁ దగ నది దాన వార్య, మతని సమయించుటయు నాకు నతిభరంబె.

శాంతిపర్వమునందు.—

చ. యజనము దానకర్మములు నధ్యయనంబు తపస్స్పృహింపయున్
ప్రజ కనురాగ మైనపరిపాలన శాంతియు సంగరంబున
న్విజితవిభీత మై యురవణించుట యన్నియు ధర్మముల్ కురు
ప్రజతిలకాయమాన నమరంబు సుధర్మము వినిలోపలన్. 164

చంద్రికాపరిణయమునందు.—

ఉ. నాశెము సూడ నున్నదితినందను లంపఱు నొక్కరాశి దు
ష్ప్రాణుఁడు వీఁ డొకండు నొకరాశి యజుండు జగంబు గాల్పఁ గ
ల్యాణవిదూరు లొకడమయుందఱు పుణ్యజనాఖ్యులు న్జగ
త్ప్రాణసమాఖ్యుఁ డీథలుఁడు నైర సుఁడీ విపరీతలక్షణుల్. 165

తవర్గాక్షరభేదంబులు.

ఆ. వైత్రకి వానికత్తికె జత్తికిలఁ బడి యావుఁ, బిత్తుక చీర లుత్తికె గొత్తికె ననుచుఁ
బలుకుచోఁ దకారముల దకారములును, పలసె నేని నిలుప వచ్చుఁ గృతుల.

కవిగజాంకుశమునందు.—

క. ఒమగుచు లక్షణ మెఱుఁగక, గొదుకుచుఁ బ్రాసంబు వడియుఁ గూడక మీఁదుల్
వెదకుచుఁ బదసంధులు చెడ, నదుకుచు వెడకవిత చెప్పునతఁడుం గవియే. 166

ఆముక్తమాల్యదయందు.—

చ. కదళిగభీరపుష్పపుటికాచ్ఛటఁ జేతుల నిప్పపిండి పైఁ
గుదురుగ నిల్పి యోపుగతి గూనలమూనియు నించి ప్రాట ము
న్నదికినశాటి ప్రేల నడి నొక్కటఁ గ్రుంకిడి పత్తు రెండ కే
వదలక యాతసింట శనివారమునం బరదేశవైష్ణవుల్. 167

చిత్రభారతమునందు:—

చ. చదివినవారికి న్వినినసభ్యుల కున్నవి వాంఛ సేయుబ
ల్లిదులకుఁ గల్గు విప్రులకు లేఁగలతోఁ గనుపట్టులక్షపె
న్మోదవుల నిచ్చునట్టిఫలము న్హయమేధము సేయుపుణ్యమున్
గోదకక ధాత్రి యంతయు నకుంఠితదాన మొనర్చుశ్రేయమున్. 170

కళాపూర్ణోదయమునందు:—

చ. అది శతతాళదఘ్న మనసార్థకనామముతోడ నుత్తమ
ప్రాదములలోఁ బొగడ్తఁ గనినట్టిది యందునఁ బడ్డవానికిన్
బ్రదుకు లె యంచు. 171

వశిష్ఠరామాయణమునందు:—

చ. కదిసిన నోరవోవుదురు కబ్బపుదొంతులసత్పదార్థముల్
గదుకుచు నెట్టివారిఁ బొడగన్నను గుఱ్ఱని స్నేహసౌఖ్యముల్
మద్రికి నసహ్యమై శునకమార్గమునం జరియింపుచున్నదు
ష్పథకవు లెల్ల మత్కవిత తప్పులు పట్టక యూర కుండుఁడీ. 172

అంతస్థభేదంబులు:—

శబ్దానుశాసనమూలసూత్రము.

మూ. సూ:—లఘుప్రొ లఘువ శ్చేతి ద్వేధా న్తస్థా న్వద న్తి శాస్తారః,
అన్యే న్వవ్యాకరణస్పష్టా ర స్త్వత్ర గృహ్యాతే ద్వివిధః.

క. అలఘులఘునామకంబుల, నలరు నిరుదెఱంగు లగుచు నంతస్థము లీ
తెలుఁగున నయ్యును రేఫము, యలవలు సెప్పఁబడి యుండు వ్యాకరణములన్. 173

క. ఆద్యంతాంతస్థంబులు, చోద్యం బగుపాణినీయసూత్రమువలనన్
హృద్యము లై యాగమసం, వేద్యా లఘ్వ లఘువు లన ద్వివిధము లయ్యెన్. 174

వ. యవలు రెండువిధము లయినందులకు.

పాణినీయసూత్రము.

సూ. హలి సర్వేషాం.

క. పలుకులఁ బ్రాకృతసూత్రము, వలనను ద్వివిధంబు లగుచు వసుమతిలోన
న్వెలయుఁ దృతీయాంతస్థము, వలమును గొంచెం బనంగ వనజదళాక్షా. 175

లకారము రెండువిధము లైనందులకు—వాల్మీకిసూత్రము.

సూ. లో ళః పైశాచ్యామ్.

వృ. లకారస్య ళ స్స్యాత్, ముకులస్య, ముకుళః. కలస్య, కళః. ప్రలయస్య, ప్రళయః.

క. అంతస్థంబులలోపల, వంతున కనఁగా ద్వితీయవర్ణం బీగ్రం
థాంతరమున నిరుదెఱఁ గగుఁ, గంతుజనక రేఫమును ఱకారం బనఁగాన్. 176

రేఫము ద్వివిధ మైనందులకు.

మూ. సూ.—ర స్త్వత్ర గృహ్యతే ద్వివిధః.

టీ. రస్తు=రేఫమయితే, అత్ర=ఈ యాంధ్రభాషయందు, ద్వివిధః=రెండువిధములుగా, గృహ్యతే=గ్రహింపఁబడుచున్నది.

యకారభేదంబులకు.

మూ. సూ.—ఆద్యః క్రియాసు భూతాద్యర్థసముద్యోతిన మాద్యగం
వినా సర్వః.

సీ. ఆంధ్రోక్తిమొదల నాద్యంతస్థ ముండదు ప్రాణ మై యది గనుపట్టుఁ గాని
నడుగులనడుమను గడను యా కెందును దలకట్టు దక్క నెత్వంబు లేదు
యాకు భూతాదిక్రియాద్యోతితములఁ జూపట్టునత్వము దలకట్టు గాదు
తలకట్టు వక్రము ల్దాల్చునీరెండును నలఘుయకారంబు లనఁగఁ బరఁగు
తే. నిప్పు డీవంకఁ గనుగొంటి నింతలోన, నెచ్చటికి నేగె ననఁగ నాద్యచ్చు లయ్యెఁ
గయ్య మైనను గానిమ్ము గాయకమునఁ, గాయ వెలె శౌరి ననఁ దలకట్టు లయ్యె. 177

సీ. ఎక్కడఁ గనఁబడియెడుఁ జక్రి చెలులార యింక నెవ్వరు చనియెదరు వెదుక
నీవేళ నెటకుఁ బోయెద వన్న మిన్నక యేగె నన్నే మనియెదరు మీరు
హేమాంగదము లిడియెదఁ జెప్పరే వాని నేరీతిఁ బొడఁగనియెదను మనము
హితము దలంపఁ డాయెను నన్నుఁ గని నగియెడుసవతుల కిది హేతు వయ్యె
తే. ననుచు నిట్లు భూతాదిక్రియాపదాంత, ములకును విశేషణపదక్రియలను దక్క
మొదలియంతస్థమున కేత్వములు త్రిలింగ, దేశభాషను బుట్టవు దితిజభేది. 178

ఆదియకారంబునకు నుద్యోగపర్వమునందు:—

తే. కొంచె మైనను దగఁ బంచి కుడువ మేలు, పనులయెడ దుఃఖమోర్చి యల్పంబుసుఖము
ననుభవించుట హితము శత్రునకు నైన, నిచ్చుటయె లెస్స యడిగినయెడ నృపాల.

మధ్యయకారమునకు రుక్మాంగదచరిత్రమునందు:—

మ. ధననాథప్రియకంఠకాళిమను మోదం బొప్ప వీక్షించి చ
య్యన జంబూఫల మంచు దాని నిజహస్తాగ్రంబు వే చాచి యే

పునఁ బల్లాఱును బట్టి రాఁ దిగుచువేల్పుంబ్రోడ విఘ్నేశ్వరుం
డనుమోదంబునఁ జేయు మత్కృతికి నత్యంతంబు నిర్విఘ్నముల్. 180

విజయవిలాసమునందు:—

మ. అనిన న్నీమదిలోఁ దలంచునది మే లౌ సిద్ధసంకల్ప లీ
రని యావేళ నె చిత్రవాహనుఁడు కొల్వై యుండఁగాఁ బోయి యా
యన రా ర మ్మని గారవించి సుముఖుం డై రాజు గా రిప్పు డే
మని నా రెయ్యది వా ర్త లంచుఁ బయి పై నాస క్తితోఁ బల్కఁగన్. 181

వ. భూతాద్రికి నూర్థంబులు దెలుపని కడపటియకారమునకు.

విరాటపర్వమునందు:—

ఉ. స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధము గాఁగ శంక యా
వంతయు లేక కీచకుఁ డహంకృతి ముంగలి నాగమంటపా
భ్యంతరసీమఁ జొచ్చి దరియం జని యారసి సెజ్జ గాంచి య
త్యంతముదానహం బగుడు నందు రయంబునఁ గేలు సాఁపఁగాన్. 182

చమత్కారమంజరియందు:—

మ. ధరలోనన్ ద్విజరాజనామమున సత్సంగంబున న్నత్కళా
నిరతి న్మించియు నుత్పలప్రియుఁ డన న్నిత్యంబు రాజీవసం
హరణం బే కరజాలముల్ సొనిపి సేయం బూను నీచంద్రుఁ డో
తరుణీ వీనికి నెంతఁ జేసిన దయాదాక్షిణ్యముల్ గల్గునే. 183

క్రియాపదాంతయకారమునకు శృంగారనైషధమున:—

చ. అడిగితి నొక్కనాఁడు కమలాసను తేరికి వారువంబ నై
నడుచుచు నుర్విలో నిషధనాథున కెవ్వతె యొక్కొ భార్య య
య్యెడు నని చక్రఘోషమున నించుక యించుక గాని యంత యే
ర్పడ విన నైతి నీ వనుచుఁ బల్కె నచందము దోఁచె మానినీ. 184

తే. ధరణి నుయ్యేల పయ్యెద తాయెతులను, గలయుకారంబులకు వ్రక్కములు నిజంబు
ముద్దరాజు రామన వానిమాఁటిని బద, మధ్యయా లని చెప్పె నిమ్మాట మిథ్య. 185

తే. ఊచు నెలతా కగుటచేత నుయ్యె లయ్యెఁ
బయిని యొద కునిక వ్రక్కిఁ బయ్యె దయ్యెఁ
దల్లి కా పునక్తి కట్టఁ దగినసరులు
తేలఁ బల్కఁగఁ దాయెతు లిక్కమునను. 186

వ. హేలాశబ్దమునకు దద్భవము ఏల. అది కుఱుచకాకుచే హ్రస్వముగాఁ బలుకఁగా ఎల అయినది. ఊఁచెడునెల గనుక ఉయ్యేల హృదయశబ్దమునకుఁ దద్భవము ఎద ఆయెను. దానికిఁ బై నుండెడిది గనుక వక్రసమాసమునఁ బయ్యెద యాయెను. ఎత్తులనఁగా దక్షిణదేశీయమున దండలకుఁ బేరు. దానిజడ్డను తేలఁ బలికిన ఎతు లాయెను. తాయి యనఁగాఁ దల్లి ఆతాయి శిశువులకు శరీరరక్షగాఁ గట్టునది యెతులు గనుక తాయెతులు అటు గనుక శబ్దాది నున్న అచ్చులు గాని హల్లులు గావు సంధిచేతను లఘుయకారము లైనవి. ఇవి మూఁడును బ్రత్యేకపదములు గాని యేకపదములు గావు. వీనిని దెలియక ముద్దరాజురామనకవి లోకసంజీవనియందుఁ జెప్పికొనిన పద్యము. 187

తే. తాయెతులు నుయ్యేలయుఁ బయ్యెదయును దక్కఁ
గలుగ దెత్వంబు మధ్యయకారమునకుఁ
దుదిని గ్రియఁ దక్క నెత్వంబు గదియ దాది
నత్వ మొందదు దెనుఁగున నబ్జనాభ. 188

## ఉయ్యేలకు నరణ్యపర్వమునందుః—

చ. కలి దమయంతిఁ బాప సమకట్టఁ బొరింబొరిఁ బాయ నోపఁ డా
లలనను దీర్ఘసౌహృదబలంబున నిట్టులు రెంటియందు న
న్నలుఁడు విమోహరజ్జులు పెనంగ గతాగతకారి యైనను
య్యేలయును బోలె నూఁటడక యెంతయుఁ బ్రొద్దు వినిశ్చితాత్ముఁ డై. 189

## పయ్యెదకు యయాతిచరిత్రమున సీసపాదముః—

సీ. వలఁ బడ్డజక్కవల్ వలె నున్న జిలుగుపయ్యెదలోనిగుబ్బపాలిండ్లు మెఱయ. 190

## తాయెతులకుఁ జంద్రభానుచరిత్రమునందు సీసపాదము:—

సీ. ఒకయింతి యొరఁగిన సికమీఁద ముడిపువ్వు లెత్తులు దొరయుతాయెతులు చుట్టి. 191

## లఘుయకారమునకు.

మూ. సూ:—య శ్శ్రుతి మార్యా లఘుయం ప్రవద న్తి ప్రాణతః పరం ప్రాణమ్.

తే. తొలిపదము తుదివర్ణంబుతోడఁ దమకుఁ సంధి లేనిపదాదిగ స్వరము లెల్ల
లఘుయకారంబు లై భూతలమున వెలయు, దేవకీపుత్ర జాంబవతీకళత్ర. 192

క. సురనది యాత్మజ కాకో, దరపతి యాసనము మరుఁడు తనయుఁడు రతిసుం
దరి యన్న నసుఁగుకోడలు, సిరి యత్తియు నాలుఁ బరపు శ్రీహరి కపుడున్. 193

## రేఫభేదంబులు.

తే. రేఫము ఱకారమును నన రెండు దెఱఁగు, లగుచు వికృతిపదంబుల నమరియుండు
వాని సంస్కారపూర్వ కావ్యప్రయోగ, సరణుల నెఱుంగవలయు సజ్జనవిధేయ.

వ. సంస్కార మనఁగా లక్షణవంత మనుట. ఇందులోనే భాషాపరిచ్ఛేదమునందుఁ జెప్పి యున్నది.

తే. ప్రకృతి శబ్దానుశాసనోభయకవిసఖు, శంభుసేవకసోమభాస్కరులచేత
భారతాదుల విభజింపఁబడియెఁ దొల్లి, కరివరద రేఫములును ఱకారములును.

## రేఫాక్షరసీసమాలిక.

శ్రీకామెపల్లి పురీగోపికాజార యసురసంహార నీ కంకితముగ
నాదికవీంద్ర కావ్యము లెల్ల శోధించి క్రమత హ్రస్వములు దీర్ఘములు నైన
యచ్చులమీఁదను హల్లులమీఁదను గలుగు రేఫఱకారము లేచింతుఁ
దాళ్లపాకాన్వయోదధిపూర్ణధవళదీధితి వేదతిరుమలదేశికుండు
మొదలైనవారలు మునుపు రచించినయవి యెల్లఁ జాలవా యనఁగ వలదు
వెండియు నొకకొన్ని వెదకి కూర్చితిఁ గవిరాజులు మే లని ప్రస్తుతింప
నిట్టి వెట్టియు నని యిట్లు క్రిందను జడ్డ లుండెడులిపు లెల్ల బండిఱాలు
వీనిద్విత్వము లొకవేళఁ బోయినఁ బోవు జెఱిపోఁతు కఱిమేఁక గొఱియ యనఁగ
జనిరి కాంచితిరి చేకొనియెద రనియెడునవి మొదలైనక్రియాపదముల
తుదలను సంస్కృతపదములందును దద్భవములయందును ఱకారములు లేవు
క్రచ్చఱ బ్రతుకుట గ్రాలుట మొద లగుక్రకారము రేఫవర్ణములె యగును
జేకూఱె ననుటకుఁ జేకుఱె నని యిట్లు పొడుగు లెల్లను హ్రస్వములుగఁ జేసి
పలికెడువేళ రేఫములును ఱాలును మునుపటియట్లనే తనరుచుండు
రా దక్క సకలాక్షరములమీఁదను గార కదియ నకారక్షకారము లన
నట రవర్ణమున కొక్కటికిని బై నిఫ యని నిల్చుటను రేఫ మనఁగఁ బరఁగె
నరదంబు సేనాంగ మరుగుట పోవుట యరి కప్ప మరసగ మరుదు వింత
యరయుట వెదకుట యిర వొందు టమరుట యిరుపదంబు యూగార్థ మిరవు నెళవు
కలనఁ బెట్టుచునుట గద్దిక సేయుట యొరణించు టురు లొడ్డు టురులఁ ద్రోయు
టురువడించుట వీఁక నొత్తుట యురువడి యూరియాడుటయు డెంద మురియఁ జేయు
టెరగలి చిచ్చు పేఁకరు వెరువానుట యొర గాఁగ భోజనం బిడి యొరియుట
యొరు లొండొరులసొమ్ము లారయుట యొరిమె కేకరి వాఁడి తూపులు కరిసెయు కృషి

కమునలి పుత్తడి కరఁగి యాకరణిఁ గరుగునఁ బోసి యొక్కఁడుఁ జేసెఁ
గరవాలు ముక్కెర కరకరల్ కరకరి కరిగోరుటలు కనికరము వాన
గురియుట తోలుకరి కొరఁ బ్రాణములు కరకరఁ గాలి కర మొప్పఁ గరలి పడుట
గరత బంగరుమేను గరు దాల్చెఁ గరచేతఁ గరగఁ జేఁబట్టుట గరుపతినము
గిరగిర బ్రాయు వేగిరపడి జేగురుకొండపై గురుపోతు గురుసు పట్టి
గురువులు బారుదు గురువుగా గురుగాకు గురుగుల జెట్టి ముగ్గురును పండి
చెరుచుటయును మరి చచ్చెర చేటను జెరుగుట చెరువులోఁ జొరువఁ జేసి
చొరక యచ్చెరువుగా చిరుగసోకల చెరఁగులు చించుట చెరగు మనుట
తెరచి యూడుట యుఁ జిత్తరుబొమ్మ తరఁగలు తరచినమజ్జిగ తరము బలత
తరము శక్యము మూఁడుతరముల చుట్టంబు తరలఁ బారుట తరతర జరుగుట
తిరిసెనపూవు మాత్తర మేని నెత్తురు తెరలఁ గాఁగిన నెయ్యి తెరువు దారి
తెర తెర విచ్చుట తెరలు గట్టుట రెండు తెరఁగులవారితో బోరలుకొనుట
తోరతోర చేయుట బోరగుట బెదరుట దరి ద్రొక్కి జూదరి దరకొలుపుట
దురము సేయుట దురదురఁ బోయి కుదురుట దొరయుట సరి యాట దొరకొనుటయు
నోర రాజు దొరకోలు దొరుసుట బొనఁగుట నర నెంద్రుకలు పెద్దనరము నురుగు
నెరయుఁ గాఁ జల్లుట నెరసులు పసుసంబు పరువులు వెట్టుట పరపు నిడుపు
పరిచను దెంచుట పరగొని పరిపరి పరపుట నించుట పసుపడి యనఁ
బరమాడుచుట పెనుపరి నేరుపరి దొడ్డపరి చప్పరంబు దెప్పరము పరగఁ
బరికింప పరసు పొంపరి వోవఁ బరికొని పురపురఁ బొక్కుట పసుగు పరడు
పెర తేనె పొరపొరి పొరుగునఁ బొరిగొని పొరగడుగుట పొరపొచ్చెము పొర
పొరలుట చీపురు పొరకలు బరికట్టి బరబులు గజ్జలు బరవసంబు
బరు లుబ్బఁగా నానవాలు ద్రావుట బరిమేను గంధఁపు చెక్కిమీఁదిబరడు
బిరుదు లుబ్బరము గొబ్బెరకాయ బెరయుట బురబురఁ బొంగుట బురుద నేల
మరులు మోహాపుబుద్ధి మరుపుట తామర మరియాద క్రమ్మర మరలి చనుట
మిరియంబు మురిపెంబు మురియులు తునియలు మురమురలాడుట మొరయుటయును
మొరప నేలయుఁ దేంట్లు మొరయుట మొరడును రమ్మని పిలుచుట రచ్చ రంగు
రంకెలు రజ్జులు రమణ రక్కసి రహి రిచ్చలు రిత్తయు రెట్ట రెండు
దేవర వివరంబు తెరువరి తలవరి యెవ్వరు నివ్వరు నవ్వ రనఁగ
వరిచేను వరుజులు వరుసయు వరపును నోవరి విరవిరఁ బోవు టనఁగ
విరిసినవిరు లెల్ల విరియఁ జల్లుట కాలువురు పలువురు నలువురు పదువురు

వెరువరి పెరువాడ వెరుసు దూసరియొద్దు సరసు లమ్ముట సరి సరకు కొనవి
సిరికి నై సురియల సురుగుట నెరబడి సారిది మోహారములు హానువు గొనుట
మొదలుగా నొకకొన్ని పదముల హ్రస్వాక్షరములపై రేఫంబు లమరి యుండు
నారెకు త్రలలవు లారాట మారట మారఁ గూరినకోక మారఁ గాఁగి
నట్టిపా లారనియునల మారఁగ ధర్మ మారసెఁ దనకన్నులారఁ జూచె
శ్రమ మారెఁ బొంగారెఁ జల్లారెఁ దనవారె నీరికె లెత్తుట యిగురు వెట్టు
టీరేడుజగము తీరెలుఁగు హీనస్వర మీ రన నిమ్ము పేరూరు పల్లె
యూరార్చు టూరట యూర కుండుట దొంగ తేరి యనుట యిది యేరి కనుట
యోరోరి యనుమాట కోరుచుకొనుటయు నోర వోయినగోనె కోరసిలుట
కారులు కల్లలు కారుమెఱుంగులు పటుకారు నుకార్కొ రా పంటరివులు
గారు కారించుట కడు నొప్పి పెట్టుట కారాకు కారాట కారియంబు
కూరుట పోరుట కూరుకు నిద్ర చేఁగూరుట కూరిమి కూర దినుట
యెమ్ములు గూరగా నేయుట గాటంబు గూరుట దానికిఁ గూరుతు ననఁ
గోరికె గోరుట కోరప్పనము పంది కోరాడె కోరుఁడీ కోర గిన్నె
గారెలు భక్ష్యముల్ గారాము బంగారు గోరు గారాబంబు గారవంబు
చీరికిఁ గొనకైదు చీరలు గోరుట చేరువ చెంతలఁ జేరఁ డనఁగఁ
జీరుట పిలుచుట చూరనఁగాఁ బొడి చారు ద్రావుట చిన్నిచూరుకత్తి
తారెల్ల నేగిరి తీరనికినుకతోఁ దూరుపునాటికిఁ దేరు లెక్కి
తేరెద మనుచు నే తేర తేరకు తేర తేరోరి సొమ్ములు తోరముగను
దూరులు పలుకుట నారచీరలు వింటినారి విన్నారు కన్నార్చు మనఁగ
నీరు ద్రావుట పోర నీరయి పోవుట నేరపు నేరేడు నోరు పడుట
పూరేడు జగడంబు పేరుట పేరాఖ్య పేరిన నేతులు పేరురంబు
పోరామి పోరచి పోరోరి యనుటయు పోరుట పోరాట పోరితంబు
బారు గట్టుట వైత్యబారికిఁ దప్పుట బారెడు బీరంబు బూరటిలుట
బూరుగుచెట్లలో బూరుగ లూఁదుట బూరెలు బేరంబు బేరజంబు
బోరనిద్రోయుట బోరుఁగొండ లనంగ బోరలు క్రిందుగా బోరగిలుట
మారటమ్రాకు మైమారిమసంగుట మారేడు వేమారు మారుతు రన
మీరలు మేరలు మోరతోపు లనంగ రాయంచ రాచూలి రాయడి పడి
రాణ రాణించుట రా రాయ రాణువ రాఁబొడి రాముల్కి రాసు రావి
రాచుట రాజుట రాయుట రాలుట రావిల్లుటయును రారా యనుటయు

ఱాము పొమ్మనుటయు ఱాఱాపు పలుకు పోఱా వినుఱా యేలఱా చలంబు
ఱీతి గాఁ దనక నీఱీతి ఱూపించుట ఱూపుట ఱూపఱి ఱూపు ఱూక
ఱేయు గేదంగిపూఱేకులు ఱేయెండ ఱోఁజు ఱోఁకలి ఱోలు ఱోవెలంది
ఘనులార బాలుఱు కాలాఱి జాలాఱి తేఱు కోలాఱి తలాఱికాండ్రు
వాఱువ మశ్వంబు వాఱనికోపంబు వాఱించుకొనుటయు వాఱకులును
వాఱక వారలెవ్వారును దెలియనివారు గాఱది యెల్ల వాఱకంబు
పిఱలపాటి లేఱీ రాజ్యమున నన సాఱెల జూదంబు సాఱె సాఱె
సైఱణ లేక వేసాఱుట సూఱెలు సోఱణగండ్లును సెఱుపసపు

తే. సౌఱు సౌఱంబు నోడబేహాఱి వింత, హాఱ యనునిట వాదిగా నొక్కకొన్ని
తెలుఁగుపలుకులలోపల దీర్ఘలిపుల, పైనిఁ దనరారుచుండు రేఫములు కృతుల. 196

## హ్రస్వాక్షరములమీది రేఫములకు రూపములు.

అఱుగుట...పోవుట
అఱి యనఁగాఁ దనకన్న దొడ్డ రాజునకుం బెట్టెడుపన్ను
అఱసగము...దీనికిలక్ష్యము
అఱగంటఁ జూచుట-సగము కంటఁజూచుట
అఱవాయి...సగమునోరు
అఱగొఱఁత...సగముతక్కువ-ఇవి మొదలైనవి
అఱుదు...వింత
అఱయుట..పరామృశించుట
ఇఱవొందుట...అమరుట
ఇఱు...అనఁగా రెండు దీనికి లక్ష్యములు
ఇఱువాగు
ఇఱువంక
ఇఱువురు...ఇద్దఱు
ఇఱువాయి...రెండునోరులు
ఇఱుగేలు...రెండుచేతులు
ఇఱుమేను ఇవి మొదలయినవి
ఇఱునెళవు
ఉఱుముట - జగడమున గద్దించుట
ఉఱు లొడ్డుట..వేఁట కానిపని
ఉఱులఁ ద్రోయుట...ఱోటలు మొద లయినవి పడఁగొట్టుట
ఉఱువడి...బిగ్గర
ఉఱియాడుట
డెంద మురియఁ జేయుట
ఎఱగిలి=చిచ్చులు
మేఁకెఱువు - మేఁక వెండ్రుక
ఎఱమానుట...ఎఱపఱికము విడుచుట
ఎఱగా నాహారముఁ బెట్టుట
ఎఱియుట
ఒఱులు...అన్యులు
ఒండొఱులు...ఒకరొకరు
సొమ్ము లొఱయుట..ఒఱగంటను వ్రాయుట
ఒఱిమె...కలిపికోలుతనము
ఒఱిమి యనియుం గలదు
కేకఱి...వాఁడితూఁపులు
కఱసెము...కృషి
కఱువలి...గాలి
పుత్తడి కఱఁగుట...కంసాలవానిపని
ఈకఱణిని...ఈరీతిని
కఱఁగునఁ బోయుట పోఁతఁ బోయుట
ఒక్కఱుఁడు
కఱవాలు...ఖడ్గము
ముక్కఱ=ముత్తెము
కఱకఱలు
కఱకఱి
కఱి గోరుట
కనికఱము పాడి
వాన గుఱియుట
తొలకఱివానలు
కఱకఁ గ్రాలుట
కఱమొప్పుట...మిక్కిలియొప్పుట
కెఱలుట
గఱిత...పతివ్రత
బంగఱు...పైఁడి
మేను గఱు దాల్చుట...గగుఱుపొడుచుట
గఱిచెడి

గరిగె-పెండ్లిలోఁ జేతఁ బట్టు
కొనియుండెడుముంత
గురుగులు పిడతలు
ముగ్గురు
గిరగిర వ్రాయుట
వేగిరపడుట
జేగురుకొండ
గురుపోతు
గురుసులవరపు గురుసులు
గరువతనము ..సరకు సేయక
పోవుట [విశేషము.
గురువులు బాయుట...గమన
గురువుగాను..దొడ్డగానగుట
గురుగాకు...గురుగుకూర
చెరుచుట
చెచ్చెర చేటను చెరుగుట
చెరువు...తటాకము
చొరవఁ జేసికొనుట
అచ్చెరు వందుట
చొరకపోవుట
అచ్చెరియము
చిరుగనికోక
చెరఁగులు=అంచులు
తరచి చూడుట
చిత్తరువుబొమ్మ
తరఁగలు కరళ్లు
తరచినమజ్జిగ
తరము బడితె [ముగాదనుట
తరము గా దంటెను...శక్య
మూఁడుతరములచుట్టము
దేహము తరలఁ బారుట
తరతర
తిరుగుట...సంచరించుట
తిరిసినకూడు
మాత్తురు...పగవాఁడు

మేనినెత్తురు
తెరలఁ గాఁగిననేయి
తెరువు తోడు
తెరతెర వచ్చుట
తెరలు గట్టుట [గలు
రెండుతెరఁగులు - రెండుతె
తొరలుట-కలయుట
తొరితొర
చెమట దొరగుట
చెదరుట చింత్యము
దరి ద్రొక్కుట
జూదరి
దరికొలుపుట [సేయుట
దురము సేయుట...జగడము
దురదురఁ బోవుట
దురుసు సేయుట
దొరయుట...సరి వచ్చుట
దొరకొనుట
దొర...రాజు
దొరకోలు
దొరయుట...పొసఁగుట
నర నెంద్రుకలు
పెద్దనరము...జీవనరము
నీటినురుగులు
నెరయఁ జల్లుట
నెరసులు
పరుసము
పరువులు వెట్టుట
పరపు నిడుపు
పరిచను దెంచుట
పరిగొనుట
పరిపరి
పరపుట...నించుట
పరువడి
పరిమారుచుట

పెనుపరి
నేరుపరి
దొడ్డపరి
పెప్పరము
దెప్పరము
పరగి
పరికింపుట
పరుసు
పొంచిరి వోవుట
పొరగొనుట
పురపురఁ బొక్కుట
పురిటిపొగవు
పురుడు...ఈడు
పురకొల్పుట
పుట్టెపురువులు
పెనుగుట నిక్కుట
పెరుగు
పెరడు ...ఇంటివెనుక
పెర-తేనెతెట్టె
పొరిపొరి
పొరుగు
పొరిగొనుట
పొరిఁబడుగుట
పొరిపొచ్చెము
పొరి
పొరలుట
చీపురు
పొరకలు
బరిగట్టె
బరజులు...గజ్జెలు
బరవసము
బరులు...వళులు
బరిమేను ..దిసమొల
గంధపుచెక్కమీఁది బరడు
తాఁట

బిరుదులు
అబ్బురము
కొబ్బెరకాయ
పెరయుట
బురబురఁ బొంగుట
బురదనేల
మరుఁగు... మోహము
బుద్ధిమఱపుట
తామరపువ్వు
మరికూడ
క్రమ్మర
మరలి చనుట
మిరియము
మురిపెము
మురియలు... తునియలు
కోపము మురముఱలాడుట
మదిలో మెర మెర
మొరపనేల [యుట
తేంట్లు మొరయుట... కూ
మోటు... మొరడు
ర మ్మని పిలుచుట
రచ్చరంగు
రంకెలు వైచుట
రజ్జులాఁడి
రమణి
రక్కసి
రహి
రిచ్చపడుట
రిత్తరిత్త
రెట్టవఱుట
రెండుచేతులు
దేవర
వివరము
తెరువరి
తలవరి తలారి

ఇయ్యరు దానమియ్యరు
నవ్వరు
వరిచేను
వరుజులు గట్టుట
వరుపు వాన లేకుంట
వరుస
ఓసరి
విరవిరఁ బోవుట
విరియుట... వి ప్పవుట
విరులు... పువ్వులు
విరియఁ జల్లుట
కాలువురు... కాల్బలము
పలువురు
నలువురు
పదువురు
వెరవరి
వెరవాక
వెరుసులు వేయుట
దూసరివడ్లు
కేసరులు [యు
దినసరులు మొదలయిన పన్ని
సరకు అమ్ముట
సరి
సరకు గొనమి
పరవసేసుక పోవుట
సిరి... లక్ష్మి
సురియలు... చూరుకత్తులు
సురుఁగుట వచ్చుట
సిరిబడి
సొరిది... చాలు [మొన
మోహరము దండునకుఁ బెద్ద
హారువు... ఉపాయము

## ఇవి హ్రస్వాక్షరముల మీఁది రేఫములు.

## దీర్ఘాక్షరములమీఁది రేఫములకు రూపములు.

ఆరెకులు... తలవరులు
ఆరాటము
ఆరటము
ఆరఁ గూరినశోకము... తీర
  నాడినదుఃఖము
ఆరఁ గాఁగినపాలు
ఆరనియనలము... శమింపని
ఆరగ ధర్మము [యగ్ని
ఆరయుట పరామర్శించుట
తనకన్నులారఁ జూచుట క
  న్నులనిండుగఁ జూచుట
శ్రమ మారుట బడలిక దీరుట
పొంగారుట పొంగు దీరుట
చల్లారుట చల్లఁదనము నిండు
తనరారుట [ట
ఈరిక లెత్తుట.. ఇగురు వెట్టుట
ఈరేడుజగములు
ఈరెలుఁగు... హీనస్వరము
ఈరు... ఇమ్ము
ఊరు గ్రామము [పుట
ఊరార్చుట... దుఃఖ ముడు
ఊరకుండుట చాలించుట
దొంగ లేరని యడుగుట
ఇది యేరికి... ఎవ్వరి కనుట
ఓరి యని పిలుచుట
ఓరుచుకొనుట
ఓర వోయినగోనెలు
ఓరసిలిపోవుట
కారులు కల్లలు
కారు మెఱుంగులు
పటుకారు
ముక్కారుపంట

UNIVERSITY OF HYDERABAD LIBRARY

ఱిపులు గాఱించుట నొప్పి చేయుట
కాఱాకులు
కాఱాటము
కాఱియము...కర్జము
కూఱుట పొరలుట
కూఱుకుట నిద్ర వోవుట
చేకూఱుట
కూఱిమి
కూఱ దినుట
ఎముకలు గూఱఁగా నేయుట యెముకలు నాట నేయుట
గాతము కూఱుట నాటుట
దానిఁ గూఱుతు ననుట
కోఱిక
కోఱు అప్పనము
మది కోఱాడుట
గాఱాము
బంగాఱు
గోఱు నఖము
గాఱాబము
గారవము
చీఱికిఁ గొనక
అయిదు చీరలు*కోకలు
చేఱుట
చేఱువ...సమీపము
తీఱనికినుక...శమింపనికోపము
తూఱుపునాఁడు
తేఱులు రథములు
తేఱెదము అనుట
ఏ తేఱిన వచ్చి తేని అనుట
తేఱకు తేర
తేర యనియుం గలదు
తేఱోఱి సొమ్ములు తేఱోఱి యనుట
తోఱము

దూఱులువలుకుట
నాఱచీరలు
వింటినాఱి
విన్నాఱు
కన్నాఱము
నీఱు ద్రావుట
పొఱ నీఱయి పోవుట చచ్చుట
నేఱుపు
నోఱు పడుట
పూఁఱేకుట్టు
జగడము పేఱుట
పేఱు...నామము
పేఱిన నేతులు
పేఱురము..పెద్దఱొమ్ము
పేఱాముదపుగింజలు మొదలయినవి
పొఱామి
పొఱచి కూఱ మొనలైనవి
పోఱోఱి పోఱా యోఱి యనుట
పోఱు
పోఱాట
పోఱితము
బాఱు కట్టుట
వానిబాఱికిఁ దప్పుట
బాఱెడు
బీఱము
బూఱటిలుట
బూఱుగుచెట్టు
పెద్దబూఱుగ యూఁదుట
బూఁరెలు పిండివంటలు
ఓడబేఱము
బేఱజము
బోఱని మ్రోయుట
బోఱుగొండలు
బోఱలు క్రిందుగాను బోఱగిలుట
మాఱాట మూర్తి

మాఱి మ[illegible]
మాఱేడు
మాఱుట
మాఱుతుఱు పగవారు
మీఱలు
మీఱును
మేఱలు
మోఱత్రోపు
ఱాయుంచి
ఱానాలి
ఱాయిడిపడి
ఱాణ
ఱాణించుట
ఱాయలు
ఱాణువ
ఱాపాడి...ఱాచినపాడి
ఱాములకపండు
ఱాసు-యథార్థము
ఱావిచెట్టు
ఱాచుట
ఱాఁజుట
ఱాయుట
ఱాలుట
ఱాగిల్లుట
ఱాఱా యని పిలుచుట
ఱాను పొమ్మనుట
ఱాఱాపు
పోవద్దుఱా
పోఱా
వినుఱా
ఏలఱా చలము
ఱీతి గాఁదు నడితి గాదు
ఈఱీతి నిరూపించుట
ఱూపుట ఒకరిని తెలుపుట
ఱూపరి

| | | |
|---|---|---|
| రూపుచెడుట | జాలారి | వారకము |
| బంగారురూక | వేఱు | వారలు |
| రేయి రాత్రి | కోలారివాఁడు | వీరలు |
| గేదంగిపూరేకులు | తలారివాఁడు | సాటిలేరు |
| రేయెండ వెన్నెల | వారువము గుఱ్ఱము | సారెలు జూదము |
| ఱోఁజు పుట్టుట | వారనికోపము...శమింపనికో[పము | సారెసారె |
| ఱోఁకలి | వారించుకొనుట | సైరణ లేక |
| ఱోలు | వారకలు | వేసారుట |
| ఱో వెలఁది-లంజ | వారక | సౌరు |
| ఘనులార సంబుద్ధి | వారలు | ఓడబేహారి |
| జాలుఱు ప్రథమాబహువచన[ము | ఎవ్వారు | వింతహోరలు |
| కాలారి | తెలియనివారు గారు | |

ఇవి దీర్ఘాక్షరములమీఁది రేఫములు.

ఱకార సీసమాలిక:—

సీ. ఱెఱవలు లనఁ దునియలు నోట నఱచుట యఱ్ఱియుఱి యఱకోఱ లఱను టబ్బ
టఱకడఁ బెట్టుట యఱచేత నఱకాల నఱనలు ద్రావిడు లఱపు డఱ్ఱెను
బఱ్ఱిగిపోవుట కోఁ౦ద మఱు టఱమఱ చేయుట లేక నను టఱ గఱపుకొనుట
ఱఱువదిగో ట్లఱ పొఱఁడు గు జ్జుకుఱ్ఱి గూపఱ్ఱి పొలపఱ్ఱి యేపఱచుట
పెంపఱ్ఱి గిగ్గఱ్ఱి బిట్టఱఁ జిల్లఱ నఱయుట్లు క్రిస్పఱ యుక్కుఱపడి
యఱకమ్మ టమ ఱఁటులఱడఱకం ఓఱ్ఱియుట కదియుట యుఱ్ఱియుటయును నన
నిఱులు చీఁకటి బంఢియుఱును క్రిక్కిఱ్ఱియుట యిఱుకడం బిఱుకన్న మిఱ్ఱిసి చెడుట
యుఱఁడు గైకొనఁ డేఁ నుఱునుట నేను టఱపసం బెల్లెడ నుఱుతపిల్ల
లుఱు వన్నెలా వను టంఁది బెట్టిన మన్ను నుఱక మానక మొగులాడ్డి యుఱ్ఱిమ
నుఱుకఱ్ఱి బలుమఱ్ఱి యుఱ్ఱియుఱ్ఱి యుట యుఱనిగోపంబున నుఱుతఁ బట్టి
యొఱపరికంబున నెఱగుట మ్రొగ్గుట గుఱపు కెంపెఱుసువాఁ డెఱుకఁజెప్ప
టెఱకలు నా జెక్కు నెఱుఁగుట తెలియుట యొఱపుసొమ్ము కరిది యొఱచి మాంస
మొఱలుట విలపించు టొఱ దేహం బొఱగాల నుండుట యొఱ కత్తిమూఁత
యొఱకటంబునఁ బోపు కొఱపులు నాఁ కుక్క లొఱుగుబిళ్ల తలాట యొఱగు వంక
కఱపుట నేర్పుట కఱవలు పోకిళ్లు కఱపులు బుద్ధులు కఱపు మంచు
కఱుకు కాఠిన్యంబు కఱవు దుర్భిక్షంబు కఱ కిప్ప నుకనులఁ గఱచుఁ గుక్క
కెఱపుట కెఱయు నుక్కెఱయుఁ బక్కెఱయును గుఱమాపు కుఱుగండ్ల కుఱుచకుఱులు
కుఱువఱిగొనుటయుఁ గుఱ కుఱ కుఱకలు కుఱుగోని కుఱఁగలికుఱుపు ప్రణము

కొఱకొఱలాడుట కొఱఁత తక్కువ పండ్లు గొఱుకుట కోపంబు కొఱడు వడుట
కొఱ యనఁగాఁ బని కొఱలుట నిండుట కొఱవిఁ జూడుట సొమ్ము కొఱవ ననుట
గఱిక నట్టులు గఱగఱికలు గఱుగులు గఱిసె డగ్గఱ నంపగఱి వగఱులు
గిఱిగొనుటయు మాటగిఱి సేయు గిఱుపట్లు గిఱులు వ్రాయుటయును గిఱుపుటయును
గుఱక వెట్టుట గుఱుగుఱు గుఱ వెట్టుట గుఱుకొని గుఱి గుఱు కొండ గుఱుతు
గుఱుములు గిఱజలు గొఱుగుట వపనంబు గొఱువంక పిట్టలు గొఱక కట్టె
వాఁ నఱచుట గొడవలి కాఁచి చఱచుట కరమునఁ జఱచుట గట్టుచఱులు.
చిచ్చఱపిడుగులు చిఱుతయుఁ జిఱునవ్వు చిఱికొట్టి చిఱిమి ముచ్చిఱితనమునఁ
జుఱుకు పుట్టఁగ మేను చుఱచుఱఁ గాల్చుట చెఱువున భుజియించి చఱుక బిట్టు
చెఱలాట చెఱగుట చఱుగుట చెఱుచుట చెఱసాల చెఱకులు చెఱిసగంబు
జఱిజఱి పూజఱి జాజఱి జఱిగొని జఱపుట జఱజఱ జఱిగె ననుట
చేతుల విసఱుట జిఱజిఱఁ ద్రిప్పుట జుంజుఱు వెండ్రుకల్ జొఱజొఱ యనఁ
దఱుగుట వెలితి యుఁ దక్కువయును గాని వైచుటయును నగువలసినపుడు
తఱుగఱి జేహారి తఱుగనిసంపద తఱిగొలుపుటలు సుతెఱులు తఱుచు
తఱి వేళ పయనంబు వఱుట పుచ్చినతఱుకలు శత్రుల దఱియఁ జొచ్చి
దఱుముక వచ్చుట తఱిగొని నడచుట తిఱుగ రెండవపారి తిఱిఁ బెనుచుట
తిఱుగలి తుఱుము వాఁ తెఱ మోవి సుడెఱ తెఱలినవానస తెఱకొనుటయుఁ
దెఱపి సేయుట కన్ను దెఱచుట సొచ్చుట తెఱవలు తెఱువవ తెఱఁగు విధము
తొఱలుట కలయుట తొఱుగుట నఱవొఱు నందఱు నెందఱు కొంచ ఱెంచ
ఱెడ్డఱు పదఱుచుఁ బెద్దఱికంబున గిద్దఱి యొద్దఱ కట్టెదుఱను
నఱుజు కొంచెము వ్రాను నఱుకుట నిఱు పేద నూఱుముగా నఱుపుట నెఱపు పొడవు
నెఱ యనఁగా బాగు నెఱవొడ్డు గొప్పయు నగు నెఱి యనఁగను మిగుల ననుట
నీటుల నెఱపుట నెఱ లేసుపుత్రుఁడు నెఱయుట నిండుట నఱికి కొనుట
నెఱుసు లాయంబులు నెఱులు కేశంబులు పఱపఱఁ జించుట పఱుసదనము
పఱచుట సేయుట ప్రవహించుటయు వేగ నుఱుకుటయును నగు నుచితభంగిఁ
బఱికెలు పఱియలు పఱినోళ్ళు టెంపఱ పఱతెంచి పఱిగొని పఱ పఱియలు
పఱు వైచపువ్వు మాపఱఁ బరమాచ్చుట తెంపఱి పెంపఱఁ దెప్పిఱిలుట
పిఱుఁదను వెనుకను బిఱుఁదు కేతంబంబు పిఱుసనుటయు దొడ్డ పిఱికితనము
పుఱియ కపాలంబు పెఱికెలు గొనెలు పెఱిగినమీసముల్ పెఱికికొనుట

పెఱ యుత్తరార్థంబు పెఱసనిపోవుట బఱబఱ నీడ్చి దబ్బఱ పలుకుట
బిఱబిఱఁ ద్రిప్పుట బిఱుసులు బఱుజులు మఱవ మృద్భాండంబు మఱుఁగు చాటు
మఱచుట మఱునాఁడు మఱఁదలు మఱఁదియు మఱియు నేమఱుటపల్లఱు మఱుగుట
మఱుపడి క్రమ్మఱ మఱ లేక క్రమ్మఱి పడమఱ మఱుగాలు పెడమఱలుట
మిఱిమాపు మిఱిమిట్లు ముఱిముఱి చీఁకటి ముఱి మొండె ముఱిముఱి మొఱము లిడుట
మెఱుపులు మెఱయుట మొఱఁగు లీనుట కనుమొఱఁగుట దాఁగుట మొఱక వెలితి
మొఱలు పెట్టుట మొఱమొఱలుగా మొఱయుట నెఱగుడుసుక్కలు మొఱకుతనము
ఱట్టు ఱంపిల్లుట ఱవ ఱంకు ఱవికలు ఱవఱవల్ ఱంపము ఱంతు ఱవిసి
ఱిక్కన వైచుట ఱివ్వన ఱువ్వుట ఱెక్క ఱెప్పలు ఱెల్లు ఱొమ్ము ఱోమ్ము
వఱతయు వఱపయు వఱదా గూయుదు వంగవఱుగులు వఱలుట విఱిగి నుట
విఱిచోటు విఱిగాలి విఱివిడి కంబము విఱుగుట వెఱ బొమ్మ వెఱ వఱుచుట
వెఱచుట వెఱఁగు నివ్వెఱ సుఱ స్రుక్కుట యును ఉఱు ఉఱు టెవి యాది గాఁగఁ
గొన్ని తెనుంగుఁబలుకుల ప్రాస్వములమీఁదఁ దప్పక బండిఱా లొప్పుచుండు.
వెల్లంకితాతన బోలెను బండిఱా నడుపఁ బైఁ గలుగదు నిక్క మనుచుఁ
గావున నేను దీర్ఘములపైఁ గలపెద్దఱా లొకకొన్ని యేర్పఱతు నింక
నాఱు సంఖ్యాపద మాఱడి యాఱికపంట చిచ్చాఱెఁ బాపంబు లాఱె
నాఱని తేజము లాఱినముత్తెంబు తడియాఱె శ్రమ వాఱెఁ దాప మాఱె
వాఱుపు లాడ నోటాఱె దేహం బెల్ల నూఱడి చాలించు టూఱుగాయ
లుదకంబు లూఱుట యొకపం డ్లేఱుక యేఱుపసీమలో నేఱు దాఁటి
కాఱుపోతులు హరాంతకాఱి కాఱడవులు కాఱియఁ బెట్టుట గాసిలుటయుఁ
గాఱుట జాఱుట కోఱలు పండ్లు గీఱుట నాఱుటయును దీఱుటయు నయ్యెఁ
జేఱెడు మడలు చీఱుట రెండుగాఁ జేయుట యుయ్యాలఁ జేఱు టనఁగఁ
జూఱ యెల్లరను దోఁచుట చోఱమీనులు చాఱలబెబ్బులి చాఱపప్పు
జాఱుపయ్యెద లబజాఱికన్నియలు హజాఱంబులోన దుజాఱు లనఁగఁ
దాఱు మొకంబు తీఱువ దీఱిమ దీఱుట పొదలలో దూఱుటయును
దేఱి చూచుట గడి దేఱుట ధర్మంబు దేఱుట యింతకు దేఱుదు రన
సొన్నాఱె వాఱు వైచుట వాఱు విడుచుట నీఱు నిప్పులమీఁదినిండుబూఁది
పసపు నూఱుట నూఱుపదులు నన్నూఱు మున్నూఱు అన వస దొమ్మన్నూఱును నసఁ
బాఱుఁడు బ్రాహ్మణుఁ డేఱు పాఱుట యింకఁ బాఱుట వెన్నిచ్చి పాఱుటయును
బడఁతిదేహము గఱు పాఱుట పేఱుట చీఱుట పోఱఁడు చిన్నవాఁడు

బీఱు వోవక యినుమాఱు మాఱడుగుట మాఱి మసంగుట మాఱుపడుట
మాఱుమాటాడుట మాఱు మెఱుఁగంబు వేమాఱు పెద్దలమాట మీఱి చనుట
ఱాచు నీలపుఱాయి ఱాఁగ వెన్నెలఱేఁడు ఱేని ఱేసున గంగ ఱేవుతెప్ప
ఱేఁచుకుక్కలు ఱేల ఱేఁగు ప్రేఱేఁచుట ఱోయుట వెఱకుట ఱోఁత పడుట
తే. వేఱు పడుటయు పిఱిఁడి వే ఱొకటియు
నాదిగాఁ గొన్ని యాంధ్రవాక్యములయందుఁ
బాదుకొను దీర్ఘములమీఁద బండిఱాలు
వీని నెఱుఁగక కృతిసేయు వెట్టి గలఁడె. 197

## కుఱుచలఘుండి ఱకారములకు రూపములు.

| | | |
|---|---|---|
| అఱవఱలు ... తునుకలు | రూపఱి | ఇఱులు చీఁకటులు |
| నోట నఱచుట ... కూయుట | పొలుపఱి | బండియిఱుసు.. చింత్యము |
| అఱిముఱి. . బడబడి యనుట | ఏపఱచుట | క్రిక్కిఱియుట ... మిక్కిలిక |
| అఱగోఱలు | పెంపఱి | ఇఱుకటము. .కుసిలి[దియుట |
| అఱుచుట ... అబ్బుట | నిగ్గఱి | ఇఱుసు ... కొంచెము |
| అఱకడఁ బెట్టుకొనుట ... పొ | ఒట్టఱి | అన్న మిఱిసిపోవుట... కది |
| దిగిటఁ బెట్టుకొనుట | పెల్లఱి | యఁబడి ముద్ద కట్టుట |
| అఱచేయి | ఆఱమూఁత యిల్లు చింత్యము | ఉఱఁడు. .సూరేంద్రుడు నై |
| అఱకాలు | క్రిచ్చఱ | నను గైకొనఁడు |
| అఱవలు ద్రావిడులు ... చిం | అక్కఱపడి | ఉఱుకుట ... వేగముగఁ బో |
| అఱువుడు కుప్పసము [త్యము | అఱకమ్మట | వుట |
| అఱిసెలు ... అప్పములు | అఱకంబములు చింత్యము | ఉఱ యనఁగా మిక్కిలి |
| అఱిగిపోవుట.. తక్కు వయి | అఱసులు ... స్త్రీలు మెడను | యనుట ... దీనికి లక్ష్యములు |
| పోవుట చింత్యము | గట్టుకొనెడుపూసలు చిం | ఉఱునట్టివరము |
| అఱమఱసేయుట చింత్యము | త్యము [డుట చింత్యము | ఉఱుతెనదుశక్తి వోలయఁగ |
| అఱ లేక చనుట...అపోహ | అఱకము ... అన్నమఱుగకుం | ...ఇవి మొదలైనవి |
| ము లేకపోవుట | ఇఱియుట...కదియుట, దీని | ఉఱు లావు |
| పెండ్లియఱుగు... చింత్యము | కి లక్ష్యములు | ఉఱు |
| అఱుపుకొనుట ... దక్కించు | ఇఱిచను చిన్నచనుగవ | ఉఱక మానక |
| కొనుట చింత్యము | ఇఱికికొనిపోవుట... కదియిం | మేఘ ముఱుముట |
| అఱునదికోట్లు | చుకొనిపోవుట...ఇవి | ఉఱుకఱి |
| అఱపొఱఁడు ... పొట్టివాఁడు | మొదలైనవి [చింత్యము | బలముఱి |
| అక్కఱ | ఇఱియుట...నలిగిపోవుట... | ఉఱియు...దిట్ట...చింత్యము |

ఊఱని తెగువ
ఊఱుతీపిల్లలు
ఎఱపఱికము చింత్యము
అఱుగుల కెఱఁగుట... [మొ
క్కుట చింత్యము
ఎఱుపువన్నె
ఎఱుకువాఁడు
ఎఱిక చెప్పుట
ఎఱకలు ఱెక్కలు
ఎఱుఁగుట తెలిసికొనుట
ఎఱవులసొమ్ముమఱొకరిసొమ్ము
చింత్యము
ఎఱచిమాంసము
ఒఱలుట శోకించుట
ఒఱవదేహము
ఒఱగాల నిలుచుట
ఒఱకత్తిమీఁదిమూఁత
ఒఱకటువుదోఁపను బోవుట
ఒఱపులు ఎమ్మెలు
ఒఱగుబిళ్ల
ఒఱగు వంక
కఱపుట... నేర్పుట
కఱతలు ..పోకళ్లు
కఱవలు ..బుద్ధులు
కఱటి . మంకువాఁడు
కఱను... కాఠిన్యము ..దీనికి
కఱ కెక్కుట [లక్ష్యములు
కఱకు లాడుట ఇవి మొద
లైనవి
కఱవు దుర్భిక్షము
కఱ...కప్పు దీనికిలక్ష్యములు
కఱకంఠుఁడు
పోఁకకఱ
తమ్మకఱ
నీలకఱ ఇవి మొదలైనవి

కఱచుట దీనికి లక్ష్యములు
పండ్లఁ గఱచుట
వేళ్లు గఱచుట
ప్రాఁతి గఱచుట
కంజపుంజ గఱచుట ... ఇవి
కెఱపుట కెఱ [మొదలైనవి
కెఱయుట
కుక్కెఱ పిండిపంట
పక్కెఱ చింత్యము
నుఱుమాపుచీర . కొంతయా
త్రము మాసినచీర
నుఱు . కంతు
నుఱుచు ..కొంచెము
నుఱులు... వెంట్రుకలు చిం
నుఱుపలిగొనుట [త్యము
నుఱుకెఱ
నుఱులు
నుఱుకొని
నుఱుగడ
కుఱుపు వ్రణము చింత్యము
కొఱకొఱలాడుట చింత్యము
కొఱత తక్కువ
పండ్లు గొఱుకుట
గుజ్జుపుకొఱడ [డు మునది
కొఱడు . ఆ కాశమునఁ బొ
కొఱ... పస ..దీనికి లక్ష్య
ములు
కొఱగాము
కొఱగాదు
కొఱమాలుట
కొఱ... అవుట [దలైనవి
కొఱగలవాఁడు...ఇవి మొ
కొఱలుట పూర్ణమవుట
కొఱవిని గాల్చుట
వానికొఱకు చతుర్థి

గఱికెనక్కలు చింత్యము
గఱుగారాములు చింత్యము
గఱిసె
డగ్గఱ . సమీపము
అంపగఱి
పగఱ పగవాఁడు
గిఱికొనుట..చుట్టబడుట
మాటగిఱుకు... చింత్యము
గిఱుకు మెట్లు
గిఱుకు చెప్పులు
గెఱలు వ్రాయుట చింత్యము
గెఱపుట [రము
గుఱుకు పెట్టుట నిద్రాపికా
గుఱుగుఱు
గుఱు పెట్టుట
గుఱుకొను
గుఱిగడచుట మేర దప్పుట
గుఱుకొండి
గుఱుతు
గుఱుములు గింజలు
తలఁగొఱుగుట చింత్యము
గొఱవంకపిట్టలు చింత్యము
గొఱకకట్టె
వాచఱచుట
కొడవలి కాఁచిచఱచుట
అడచుట దీనికిలక్ష్యములు
చేతఁ జఱచుట
వీఁపు జఱచుట
నేలఁ జఱచుట
గోడ సున్నము జఱుచుట
యివి మొదలైనవి
కొండచఱులు
చిచ్చఱ ..ఇంగలము దీనికి
చిచ్చఱపిడుగు [లక్ష్యములు
చిచ్చఱకన్ను

తెఱఁగులేమి [నవి
ఇత్తెఱఁగున- ఇవి మొదలై
తొఱలుట కలయుట
తొఱగుట
ముందఱను
కొందఱు
అందఱు
అందొఱు
ఇందఱు
ఎందఱు
ఇద్దఱు
పదఱుట
పెద్దఱికము
గద్దఱికాఁడు
అద్దిఱ
కట్టెదుఱు [క్ష్యములు
నఱుజు కొంచెము - దీనికి ల
నఱుజు పేలు
నఱుజు ముత్తెములు
మ్రాను నఱుకుట
నిఱుపేద
నుఱుము నుగ్గు
ధాన్యము నూఱుపుట
కోక నెఱవు పొదవు
నెఱబాగు దీనికి లక్ష్యములు
నెఱ దప్పి పడుట
నెఱి చెడుట
నెఱిఁబడుట
నెఱిమొగము
నెఱికుఱులు
నెఱినొచ్చుట
నెఱిద్రోప [మొదలైనవి
నెఱిచక్కఁ ద్రోచుట ఇవి
నెఱయనఁగా దొడ్డ దీనికి ల
నెఱతనము [క్ష్యములు

నెఱగూఱుట దొడ్డనాటుట
నెఱనారసము
నెఱసఱి
నెఱవాదులు
నెఱదాతలు
నెఱబిరుదులు
నెఱపంటలు [లైనవి
నెఱచందురుఁడు, ఇవి మొద
మఱియు నెఱయనఁగా గొ
ప్ప దీనికి లక్ష్యములు
నెఱమంట
నెఱదెవులు
నెఱవెండ్రుకలు మొదలైనవి
నెఱియను మిగులను
నెఱులు నెఱపుట
నెఱితేనిమిత్రుఁడు [చుట
నెఱయుట అంతట విస్తరిం
నెఱికాక
నెఱసులు-ఆయములు
నెఱులు-తలవెండ్రుకలు [ము
కోకపఱపఱ చించుట చింత్య
పఱుసదనము చింత్యము
పఱచుట సేయుట దీనికిలక్ష్య
పఱచినపాట్లు [ము
చిక్కఁ పఱచుట
సిగ్గు పఱచుట [లైనవి
భంగపఱచుట ... ఇవి మొద
కొన్నిచోట్ల పఱచుట యనఁ
ప్రవహించుట దీనికి ల
క్ష్యము
నెత్తురు కాలువలై పఱచుట
ఒకచోట పఱచుట-యనవేగ
[నుఱుకుట దీనికిలక్ష్యము
వెనుకొని పఱచుట
గుఱ్ఱము పఱచుట

శత్రులఁ బఱపుట [లైనవి
అమ్ములఁబఱపుట. .ఇవి మొద
పెఱికెలు
పఱియలు సేయుట
పఱివోవుట ముంచుకొనుట
అంపఱక, ఓపక
పఱతెంచుట వచ్చుట
పఱిగొనుట నిండికొనుట
పఱిపఱియలు సేయుట
పఱు వైనపువ్వు
మాపఱ పొగడను
పఱిమార్చుట
తెప్పఱ
పెంపఱ
తెప్పిఱిలుట [క్ష్యము
పిఱుఁదను వెనుకను దీనికి ల
వానిపిఱుఁద నె చొచ్చుట
విఱిగి పిఱిఁదికిఁ బాఱుట
ఇవి మొదలైనవి
ఒకపట్టు పిఱుఁదు కటిస్థలము
పిఱిసనుట
పిఱికిపోవుట వెనుకదీయుట
దొడ్డపిఱికితనము
తలపుఱియ కపాలము
పెఱికెలు ..గోనెలు
పొడవు పెఱుగుట
అమ్ములు పెఱుకుట...పీకుట
పెఱ యన మఱి యొకటి దీ
నికి లక్ష్యములు
పెఱమూఁకలు
పెఱచేతను
పెఱవారు
పెఱచోట ఇవి మొదలైనవి
పిఱుసనిపోవుట
బఱబఱ నీడుచుట

దబ్బఱమాటలు
బిఱబిఱఁ ద్రిప్పుట
బిఱుసు గాల్చుట
కోటబుఱుజులు
మఱువ...మంటికుండ
మఱుఁగు ...చాటు...దీనికి లక్ష్యములు
మాట మఱుఁగు పెట్టుట
కనుమఱుఁగుచోటు
బలవంతునిమఱుఁగుచొచ్చు
మైమఱుఁగు...కవచము [ట
కొందఱు మఱు అని యనిరి ...ఇవి మొదలైనవి
మఱచిపోవుట
మఱునాఁడు
మఱఁదలు
మఱఁది
మఱియు
ఏమఱిపాటు
పలుమఱు
మఱుగుట మచ్చిక లౌట
మఱుపడి
క్రమ్మఱ తిరుగ
మఱులేక మఱుఁగులేక
క్రమ్మఱుట తిరుగుట
పడమఱ...దిక్కు
మఱగాలు
పెడమఱలుట
మిఱిచూపుట
మిఱుమిట్లుగొనుట
ముఱిముఱి చీఁకటి
ముఱి... మొండెములు
పిల్లఱిముఱి...బడిబడి
ము మెఱములు వైచుట
మెఱుపులు మెఱయుట

మెఱుఁగు లీనుట
కనుమొఱఁగుట దాఁగుట
మొఱక వెలితి
మొఱ పెట్టుట
మొఱమొఱ లాడుట
మొఱయుట కోపవికారము
కుక్కలు మొఱగుట
మొఱకుతనము
ఱట్టు వొందుట
ఱంపిల్లుట
వ్రజపుఱవలు
ఱంకు వోవుట
పట్టుఱవిక
ఱవఱవలు కోపము
ఱంపము
ఱంతు
ఱవళి
ఱెక్క వైచుట
ఱెప్పన నెగయుట
ఱాళ్లను ఱువ్వుట
చిలుక ఱెక్కలు
కను ఱెప్పలు
ఱెల్లుగడ్డి
పూఱెమ్మలు
పూఱె
బలుఱొమ్ము
వఱద వెల్లి
ఏటివఱద
వఱదుగూయుట
కాసఱవఱుగు
వఱలుట
దండు విఱిగి చనుట
విఱివోవుట
విఱిగాలి
విఱివిఱి

కంబము విఱుగుట
వెఱ బొమ్మలు
వెఱచఱచుట
వెఱచుట
వెఱ గొందుట
నివ్వెఱపడుట
సుఱసుఱ స్రుక్కుట
ఉసు ఱుసు ఱనుట

ఇవి కుఱుచలమీఁది ఱ కారములు.

నిడుదలమీఁద ఱకారము లకు రూపములు.

ఆఱు లెక్క దీనికిలక్ష్యములు
ఆఱుచవులు
ఆఱుమాట లివి మొదలైనవి
ఆఱిపోవుట
ఆఱికెపంటచింత్యము
చిచ్చాఱుట
పాపము లాఱుట
ఆఱని తేజము
ఊటలూఱినముత్యములు
సోకతడియాఱుట
శ్రమ మాఱుట
ఆఱుపులు
దేసంమంతయునోటాఱుట
ఊఱడి విశ్రమించి
ఊఱుగాయలు చింత్యము —
నోరూఱుట
రేఁగుబండ్లేఱుట
ఏఱువసీమ
ఏఱుదాటుట
కాఱుపోతులు
హొంతకాఱి చింత్యము—
కాఱడవులు

కాఱియఁ బెట్టుట గాసి పె
కాఱుట జాఱు [ట్టుట
కోఱలు నోటిపండ్లు
గీఱుట నాటుట
పండ్లను గీఱుటతీపుట
చేఱెడుమాడలు
చీఱుట నడిమికి రెండుగాఁ
ఉయ్యాలచేఱులు [జేయుట
చూఱ అందఱిని దోఁచుకొ
చోఱమీను చేఁప [నుట
చాఱలబెబ్బులి
చాఱపప్పు
పయ్యెదజాఱుట
బజాఱివాండ్లు చింత్యము—
బజాఱు పెద్దకొలువుసావ
డి చింత్యము — [త్యము
తుజాఱిధనముగలవాఁడు చిం
తాఱుటపలువెతుకుట యీతి
తీఱుట సేయవలసిన [ఱున
పనితీఱుట
తీఱినమిట్టగుడ్లు
పొదలలోఁ దూఱుట
తేఱి చూచుట
తేఱికొనచూచుట
గడిదేఱుట
ధర్మముదేఱుట
ఇంతకుం దేఱుదురు
సొన్నాఱి-అగసాలవాఁడు
వంగనాఱు వైచుట

నీఱు అనఁగా నిప్పుపైఁ గప్పి
యుండెడుబూడిద
పసపు నూఱుట
నూఱుపదులు
పాఱుఁడు బ్రాహ్మణుఁడు
ఏఱు పాఱుట
ఇంకఁ బాఱుట
వెన్నిచ్చి పాఱుట
దేహము గఱుపాఱుట
పీఱుట-చినుగుట
పోఱఁడు-చిన్నవాఁడు
బీఱు వోవుట
ఇనుమాఱు
మాఱడుగుట
మాఱిమసంగుట గావు పట్టుట
నీలపుఱాయి
వెన్నెలఱేఁడు-చంద్రుఁడు
ఱేసి
ఱేనున
గంగ ఱేవున
ఱేవు
ఱేఁచుకుక్కలు
ఱేల
ఱేఁగు
ప్రేఱేచుట
ఱోయుట-వెదకుట
ఱోఁతపడుట
వేఱు పడుట
వీఱిఁడి

వేఱొకటి

ఇవి నిడుదలమీఁదిబండి
ఱాలు ఉభయరేఫలు.

అరుగుట పోవుట
చెఱుచుట
తెఱఁగులు
తోఱలుట
తోఱఁగుట
నెరయుట విస్తరించుట
పరిగొనుట
పరిచనుదెంచుట
పరిమెయి పరయొకటి
పరిమార్చుట
పెరుగుట
క్రమ్మర
మరలుట

ఇవికుఱుచలమీఁది రేఫఱ
కారములు రెండునగును

ఆరుట - శమించుట
తీరనికినుక
తీరుట
పోర నీరయి పోవుట
మారిమసంగుట
వేమారు

ఇవి దీర్ఘములమీఁది రేఫ
రకారములు.

---

కుఱుచలమీఁది రేఫఱకారములు రెండు నయినందులకు లక్ష్యము.

అఱుగుట పోవుటకు మానసలపర్వమునందు.—

క. మఱునాఁడ యగుట లెస్సగ, నఱిగె నినుం డపుడు వేఁడి యడరినదీ ప్తుల్
కుఱఁగలి గొని పశ్చిమగిరి, చఱికిన నతిదూరుఁ డై విశదుఁ డై తోఁచెన్. 198

చెఱచుటకు సభాపర్వమునందు:—

క. వెఱచఱువ నింతకంటెను, దఱుమఁగ బాణంబు లేసి తడయక పగఱం
జెఱుతు నని యిసుముఁ జల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయోన్నతి వరిగెన్.

తెలుఁగునకుం గవిజనాశ్రయమునందు:—

క. నెఱయంగా నీఛందము, తెఱఁ గెఱుఁగక కవితఁ జెప్పఁ దివురునతఁడు ద
బ్బఱచీకు చీకుగుజ్జుముఁ, బఱపినగతి నిఖిలహాస్యపదనిరతుఁ డగున్. 200

తొరఁగుట నృసింహపురాణమున సీసపాదము:—

సీ. పరమాత్మపదములఁ దొరఁగి పాఱెడు నేటితరఁగలపై లీల దాఁటి దాఁటి. 201

నెఱయుట.—

తే. పొగడ(మాఁకుల మొదలను బుష్పరసము, తొఱఁగి నెత్తావి యందున నెఱయ నొప్పెఁ
బూచుకొఱకును మున్ను నింపులు దలిర్పఁ, గడఁగి వనలక్ష్మి యుమిసినకళ్ల యనఁగ.

పరిగొనుట పరిచను దెంచుటకు విరాటపర్వమునందు:—

చ. పరిచను దెంచె గోగణము పట్టె నన న్విని పిన్న గాన మీఁ
దరయక రాజనందనుఁ డహంకృతితోఁ బఱతెంచి సైన్యవి
స్ఫురణముఁ జూచి భీతిఁ దనబుద్ధి గలంగినఁ బాఱఁ జొచ్చె నీ
పురుషునిశౌర్యసంపదయు భూరిబలంబు నెఱుంగఁ డేమియున్. 203

పరిమెయి యన్నందులకు శాంతిపర్వమునందు:—

చ.। పరిమెయిఁ బాఱి వాఱు గని పట్టి వెసం బెడకేలు గట్టి తె
చ్చి రసురభర్త యిట్లు దగఁ జేరఁగఁ దేవల దీకృతఘ్ను నిం
బొరిగొని వేతినుం డనినఁ బోకడ మాలినవార మయ్య యి
ద్దురితశరీరముం దినఁగ దోసము మా కని వార లొల్లమిన్. 204

పెరుగుటకు స్త్రీపర్వమునందు:—

క. పెరుగుట (స్రగ్గఁగఁ జవులం, బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట సావం
బెరయుట। పాయుఁ ప్రబద్ధార్థో, త్కరములనైజ మది యెట్లు దప్పింప నగున్. 205

క్రమ్మఱ కారణ్యపర్వమునందు:—

మ. పఱచుం దవ్వుగఁ జేయలంతి నిలుచుం బట్టీక యాసాసలం
బెఱువోవుం బొదలందు డిందుఁ బొడముం బిట్టుల్కి వే దాఁటుఁ (గ

మఱి చూచుం జెవి దార్చి నిల్చు మలయు న్నట్టాడుఁ గోరాడు నే
మఱిన ట్లుండుఁ దృణంబు మేయు మలయున్ మాయామృగం బిమ్ములన్. 206

మఱఁద లనుటకు భాస్కరరామాయణమునందు:—

క. ఎఱిఁగి యెఱింగి ము న్నతఁడె యె గ్గొనరింపఁడె దానికై కదా
చెఱఁ గొని తెచ్చితిం బిదప సీత వృథాకథ లింక నేల పెం
పఱ బ్రతు కింత తీయనె ఖరాదులచావున కేమి చింత నీ
మఱఁదలిబన్న మేపగిది మానిని యీగుదు సంధి చేసినన్. 207

నెరసె ననుటకు - నృసింహపురాణమునందు:—

మ. ధరణీమండలి దద్దిరం దిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె ని
ర్జరనాథప్రముఖాఖిలామరనివాసశ్రేణులం దోలిమై
నెరయం బంకజసంభవాలయమున న్నిండారె నవ్వేళ శ్రీ
కరదైతేయతనూభవోద్భవకథాకల్యాణ ముద్ఘోషమై. 208

నిడుదలమీఁది రేఫఱకారములు రెండునుఅయినవానికి లక్ష్యములు-

ఆరుటకు శాంతిపర్వమునందు:—

క. కౌరవులు సేయునపమతి, కారణముగఁ గోప మెత్తెఁ గర్ణునిపదవాం
భోరుహము గనుఁగొనఁగ శ్రమ, మారు న్నావశము గాక యాతనిబుద్ధిన్. 209

ఆదిపర్వమునందు:—

క. కాఱడవిఁ బఱచుమృగముల, నూఱడకం దిగిచి డస్సి యున్నతనిశ్రమం
బాఱంగా నెదఁ దాపము, దీఱఁగఁ బై వీచె నన్నదీపవనంబుల్. 210

కాఱులకు నుద్యోగపర్వమునందు:—

ఉ. ఆఱడిపోకయు న్ఫలము నందుటయుం గని పల్క నేరమి
న్నాఱటనోరిదాన నయి మాటలు చిత్తమునందు నిల్పకేఁ
గాఱులు ప్రేలెద న్వినుఁడు కర్జము నెగ్గును గాన నల్కమై
వీఱిఁడి యైనమానిసికి వెండి వివేకము గల్గ నేర్చునే. 211

తీఱుటకు రామాయణమునందు:—

ఉ. మీఱినకోఱలు న్నిగిడి మింటికిఁ బర్వినపల్లవెంట్రుకల్
తీఱినమిట్టగ్రుడ్లు నతితిగ్మతరం బగునట్టిసాహసం

బాఱని తేజము న్దిశల నంటినచేతులు లోకరాజిలో
నేఱినమేటిరూపముల నెంతయు నేర్చిరి రాక్షసు ల్వడిన్. 212

తేఱుటకు యుద్ధకాండమునందు:—

క. తేఱుదురు రిపుల నక్కఱ, మీఱుదురును నిపుడు మూర్ఛ మెయి నిట్లున్నా
రాఱని తేజంబులతో, నీఱు పయిం గవిసి యున్ననిప్పులువోలెన్. 213

త్రిపురాంతకదేవుని యుదాహరణమునందు:—

ఉ. ఆఱడి యాస నీరసధనాధిపలోకమునిండ్లవాకిళుల్
దూఱుట మాని శ్రీనగముతూరుపువాకిట దూఱి పాపముల్
నీఱుగఁ జేసి గంధవతి నీళ్లను గ్రుంకి మనంబులోనిచి
చ్చాఱఁగఁజేయు టొప్పుఁ ద్రిపురాంతకదేవునకై నమస్కృతుల్. 214

మాఱు యనుటకుఁ గర్ణపర్వమునందు.

ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూతతనూజుతోడ నీ
కాఱియ మద్బలంబునకుఁ గాఁ దగునే వివిధాస్త్రసంపద
న్మీఱిననీవు గల్గఁగ నమేయపరాక్రమ నీకుఁ బాండవు
ల్మాఱి తలంప నీదగుబలంబును జేవయుఁ జూపు మిత్తఱిన్. 215

వేమా అనుటకు నృసింహపురాణమునందు:—

క. మీఱినమానులకినుకకు, మా ఱలుగక యున్నమీసమగ్రక్షమ వే
మాఱు గొనియాడఁగాఁ దగు, గీఱునె సాత్వికులబుద్ధిఁ గిల్బిషచయముల్. 216

క. తెలిపితి నన్నయభట్టా, దులకావ్యములందు నాకు దొరకినరేఫం
బులు ఱాలు మఱియు నెంతులఁ, గలిగినఁ దగ నవక యవియుఁ గైకొను టొప్పున్.

క. తొలుతటివారలు వాడని, తెలుఁగులపలుకులను గలద్వితీయాంతస్థం
బులు గూర్పరు తద్భేదం, బులు దెలియమి బుధులు ప్రాసములకు యతులకున్. 218

లకారభేదంబులు:—

తే. దురితసంహార నిర్జరోత్తములనె కాదు, వెలయుచోడ్డళకారంబు వికృతియందు
నెళవు దళవాయి మేళంబు నీళ్లనంగఁ, బళ్లెరం బనఁ గస్కాలకళ్లె మనఁగ. 219

ఆ. ప్రథమమీఁద నుండుపంచమవర్గాద, వర్ణమునకు బదులు వచ్చి నిలుచు
లాఁతి యనువకార మాఁతమై తెలుఁగునఁ, బరువు వెట్టె చిక్కు వడియె ననఁగ. 220

మూ. సూ.—క్వచిదపి న స్తు ఉదూతౌ దంతోష్ఠభవస్య వికృతిశబ్దాదౌ.

సీ. జాతివాగలవోష్ఠ్యశబ్ద మొక్కటి దక్క సంస్కృతాంధ్రముల ముజ్జగములందు
శబ్దంబు మొదల నిశ్చయముగాఁ గొమ్ములు నోత్వంబులును గల్గ వొకటి కైన
వాకు శృంగములకై వడి నోత్వములభంగి శబ్దాదిఁ గలయవి స్వరము లగును
రెండును లాఁతుల నుండుఁ గృష్ణుఁడు గిన్క వుట్ట మోదినఁ జెట్టు వొలిసె ననఁగ
తే. నడుమఁ గొమ్ములు సంస్కృతాంధ్రముల రెంట, బలసి జాత్యక్షరములకే గలిగి యుండు
భావుకము నీవు భవుకంబు భవుఁ డనంగఁ, బొడవు దీవులు సవ్వరంబు పువ్వు లనఁగ.

లఘ్వలఘుభేదంబులకు.—

మూ. సూ.—నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయో స్తు నిత్యం
స్యాత్.—

క. వైకృత కావ్యంబులలోఁ, గాకోదరశయన లఘుయకారము వాహ్ణై
కైకొనఁ దగు ప్రాసములకు, జోకయె స్వరహాయులు పడికిఁ జొప్పడు టరుచే. 222
తే. ప్రియుఁడు రాఁడాయె సత్యభామయెడఁ గాఁగ, నెన్నిమాయలు పన్నెనో యెఱుఁగ రాదు
గాయఁగాఁ జొచ్చె శశి మింటనా యనంగఁ, డేయఁగాఁ జొచ్చె సఖిచక్రి యేడి యనఁగ.

క. రెండర్థంబుల పద్యము, లుండెడిచో నొకటి యచ్చు నొకయర్థమునన్
నిండారు హల్లు నగు మురఖండన పలసినను లఘుయకారము కృతులన్. 224

రాఘవపాండవీయమునందు.—

క. విని యతనిం దనపై నిడు, కొని యేఁగిని యమికిఁ దగనిఘోరార్త్రి యొన
ర్చినవాఁడ మీకు దండ్యుఁడు, నని తనుఁ దెలుపుచును వారి కప్పనఁ జేసెన్. 225

సీ. తైత్రియత్రు పానీయ పీయూష వైయాత్య హైయంగవీన వైయాసిక త్వ
దీయ స్వకీయాస్మదీయ మదీయ ప్రభృతులను గియ్యలు పెట్ట రాదు
క్షయ్య జయ్య న్యాయ్య సాహాయ్య సాన్నాయ్య ధాయ్య హేయ్యములని కాయ్యములను
గ్రయ్యశబ్దమునను గియ్యలు గల వని తెలిసి ప్రాసములకు నిలుప వలయు.
తే. పైయెద సయాటయు నొయారి బలుగయాళి, యనుపదంబులఁ గొన్నిటి నరసి చూడఁ
దొలఁగు నిలుచును గియ్యలు దెలుఁగులందు, సత్యభామాముఖాంభోజచంచరీక. 226

శశిబిందుచరిత్రమునందు.—

ఉ. పయ్యెదఁ బాపి గుబ్బలను బాహులఁ బట్టనిచ్చి మోవిపైఁ
దియ్యనిమోవియు న్మనసు దీరఁగఁ గ్రోలఁగ నిచ్చి యిప్పుడో

తోయ్యాలి నీవి ముట్టినను ద్రోచెద వేనుఁగు నిచ్చి యంకుశం
బియ్యక కయ్య మాడఁ దగునే నను నీగతి నేచఁ బాడియే. 227

చిత్రభారతమునందు:—

ఉ. ఆయమరాచలంబు ధను వై విలసిల్లఁగ విష్ణుఁ డమ్ముగా
వేయువిధంబులం బరిఢవిల్లెడుశింజిని గూర్చినట్టిశూ
లాయుధు నొక్కమాత్రమున నంగము ప్రయ్యఁగ మోది మించి తోఁ
దీయనివింటనే వెనుకఁ దీయనిబీరమున న్మనోభవా. 228

రేఫమునకు:—

తే. జ్ఞాతివైరంబు నొంది ప్రాసంబులందు, విశ్రమములందుఁ దమలోన వేఱు గలిగి
దేవదానవులట్లన తెనుఁగులందు, మించి రేఫఱకారముల్ మెలఁగుఁ గృష్ణ. 229

క. భ్రమయక రేఫములకు రే, ఫములను ఱాలకును ఱాలుఁ బ్రాసములను వి
శ్రమములను జెప్పఁ దగు నీ, క్రమ మెఱుఁగక రెండునుం గుకవి గూర్చుఁ గృతిన్.

ఆ. సారిది భోజకన్య నరదంబుపై నిడి, రేయిఁ దెచ్చె ననఁగ రేఫ మయ్యె
మఱఁది యనక సిగ్గు పఱిచి రుక్మిని జాల, ఱట్టు చేసె ననఁగ ఱా ఘుసంద. 231

తే. చెల్లు నని ముందు భీమన చెప్పె ననుచుఁ, గలుపుదురు రేఫములును ఱకారములును
దుష్టకవు లవి యొకటైనఁ దొంటిపెద్ద, లందఱును నేల విభజింతు రని తెలియుము. 232

క. వలసినరేఫఱకారము, లలవడుఁ దా మొకటె కొక్కటని భీమనయే
పలుకుట గలిగిన నాతఁడు, గలిపినలక్ష్య మొకటైనఁ గనఁబడ దున్నే. 233

ఉ. బమ్మెరపోతరాజకృతభాగవతంబు సలక్షణంబు గా
కిమ్మహి నేమిటం గొదువ యెంతయు నారసి చూడఁగాను రే
ఫమ్ములు ఱాలునుం గలసి ప్రాసము లైనకతంబునం గదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లను మాని రుదాహరింపఁగన్. 234

శారదాదర్పణమునందు:—

తే. చఛజఝులకు మొదలియూష్మములు మూఁడు, సరసపడి నిల్పఁగా నేకజాతి యైన
బండిఱాకు రేఫము వడి కుండ రాదె, ప్రాసవర్ణంబులకుఁ గూర్ప రాదు గాని. 235

అనంతుని ఛందమునందు:—

క. ధర నెక్కటివళు లై తగు, లరమఱవలు దానితోఁ దొలంగక లాకు
న్సరి శా యని విశ్రమవేళ రమాధవ రెండునుం గలసి వర్తించున్. 236

ఆ. మరునితండ్రి లోకమహితుండు యాదవ, రాజసింహమూర్తి రక్షకుండు
ఱాఁగ వేలు పనఁగ ఱంపిల్లు నెక్కటి, వళు నాఁగ నిట్లు వనజనాభ. 237

కావ్యాలంకారచూడామణియందు:—

క. అరమఱల లేకతఱవలు, లరయఁగఁ దమతమకె కవులయనుమతి వలు లై
పరఁగుఁ బదాంతముకారము, పొరి నూఁదిన మూరి దనినఁ బుపుబుభువు లగున్. 238

లక్ష్యము.

ఆ. అజ్జు లాడి యాగి ఱాపడి సభలోన, తేనిపోరిలోన జిచ్చఁ బొరసి
తెన్న ముడుగుపుడమి తేండ్ల నేల నుతింప, మనకు విశ్వనాథుఁ డొనరి యుండ.

సర్వలక్షణసారసంగ్రహమునందు:—

తే. మహిమ నెక్కటివలు లన మరపఱలలు, రహిని దమతమకయి యేగు రమ్యచరిత
వనధిగంభీర సద్గుణవాస యనఁగ, భంజితాసురసముదాయ యాంజనేయ. 240

రేఫలోపము.

క. నేరు పనునట్టిలపితము, లో రేఫం బచ్చుతోడ లోపం బగు రా
ధారమణ వలసినప్పుడు, భారతమున సోమయాజి పలుకుటవలనన్. 241

విరాటపర్వమునందు:—

క. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుం గపటమున నొప్పనిజనంబులు నా
చేతిధన మెల్లఁ గొని పరి, భూతి యొనర్చిన విరక్తి పొడమి వెడలితిన్. 242

మౌసలపర్వమునందు:—

క. కాచి కొని వచ్చి తగ నా, నేచినయ ట్లచట నిచట నిలిపితి మునినా
థా చేటును భంగంబును, నై చిత్తము శోకమునకు నగ్గం బయ్యెన్. 243

లోపము రామికి రాజశేఖరచరిత్రమునందు:—

క. ఏరికి బుద్ధిబలంబులు, కారణములు గావు సువ్వె కలరె ధరిత్రిన్
నేరిచి బ్రతికినవారలు, నేరక చెడ(డ)ట్టివారు నీరరజనేత్రా. 244

క్రారపదములకు.

తే. క్రిందు గ్రద్దయుఁ గ్రోవయుఁ దిమ్మటయుఁ
బ్రోచుటయు బ్రతికించుట బ్రొక్కుటయును
వ్రేలుటయు వ్రుక్కుటయు నన వీనిమొదలి
వ్రాలిటులఁ గొన్నిటను గ్రారపదములు చెందు. 245

లకారమునకు.

// క. విరమణములకును బ్రాసా, క్షరములకును లళలు దొడ్డసన్నములును మ
చ్చరము లెఱుంగక చెల్లును, హరనుత "లళయో రభేద" యనుసూత్రమునన్. 246

ఆ. గంగకొడుకుమాట గా దని సభను బె, ట్లుపడ నెల్లనృపులలోన వారిని
గొల్ల డనుచుఁ జాలఁ ద్రుళ్లి చేదివిభుండు, వొలిసెఁ బఱచి బలము నెళవుఁ జేరె. 247

వకారమునకు.

తే. పొలుపడి నిల్చు లాఁతివా ప్రాసమునకు, జాతివాను సవర్ణ మై శంక లేక
యతికిఁ బంచమవర్గాద్య మగుటఁ జేసి, చెల్లను వకారమునను లక్ష్మీభుజంగ. 248
తే. అవనితనయునిచేతఁ బట్టు వడి యున్న, పడుచుకొమ్మల వారి చెట్ట పట్టి యేఁలెఁ
దవిలి పదియాఱువేవురు దమకుఁ దాను, మేలువాఁ డని తను నిచ్చ మెచ్చుకొనఁగ.
తే. లాఁతి జాతికి వడికి నిల్వఁ దగ దనుచు, సూత్రమునఁ జెప్ప లే దని చూడ వలదు
నన్నయార్యుఁడు పంచమామ్నాయమునను, నిలుపులక్ష్యంబులకు మాఱు వలుక వశ మె

ఆదిపర్వమునందు:—

ఉ. భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు పుట్టఁగఁ దోడనె పుట్టు నుత్తమ
జ్ఞానము సర్వభూతహితసమ్మతబుద్ధియుఁ జిత్తశాంతియు
న్మానమదప్రహారము సమత్వము సంతతవేదవిద్యను
ష్ఠానము సత్యవాక్యము దృఢవ్రతముం గరుణాపరత్వ మున్. 251
క. నువు నువ్వు నూవు నూఁబు, వ్వాఁ డెవ్వాఁ డెవ్వఁ డేవఁ డీతఁ డనంగాఁ
బువు పువ్వు పూవు పూ వొ, గ్గవురా వికసించె నఁనగ నగు వలయు నెడన్. 252

నూ వనుటకు శశిబింబుచరిత్రమునందు:—

క. నూవుంబువ్వును సంపెఁగ, పూవు గెలిచి బిరుదుముత్తెపుంజల్లి దగ
ద్దా వైచె ననఁగ ముంగర, తో వనరుహనేత్రనాస తుల లే కొప్పున్. 253

ఏవాఁ డనుటకు శాంతిపర్వమునందు:—

క. నీ వొకతె వేల యిలఁ బది, వేవురు నే వలచి పట్టి వెదకిన నడ్డం
బై వచ్చి వలదు నా నిం, దేవాఁడు మగండు లేమి నెఱుఁగవు కంటే. 254

శాంతిపర్వమునందు:—

క. ఏవానిబంధుమిత్రులు, జీవధనంబులును దప్పిఁ జెందును గృశునిం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతనుకార్శ్యయుతుఁడు కృశుఁడె నరేంద్రా. 255

పూ వన్నందుల కాముక్తమాల్యదయందు:—

ఊ. వేవినమేడపైవలభి వేణికఁ జంట వహించి విప్పఁగాఁ
బూవులు గోళ్ల మీటుతఱిఁ బోయెడుతేఁటుల మ్రోఁత కామిశం

కావహమౌఁ గృతాభ్యసన లౌటను దంతపు మెట్లవెంబడిం
జేవడి వీణ మీటుటయుఁ జిక్కడలించుటయుఁ సరింబడున్. 256

వ. తక్కినవి ప్రసిద్ధంబు లగుటంజేసి యిందు వ్రాయఁబడ వయ్యె.

## సకారభేదంబులు.

క. శస తెలుఁగక చదువంగాఁ, బొసఁగ వదెట్లనిన శకలము సకృత్తనుచో
వసుధ సకలము శకృత్తన, రసికులు నవ్వుదురు గాన రాక్షసవైరీ. 257

సీ. వికృతిపదాదిని వెలయు నాఖపహల్లు మొదలి విభక్తిపైఁ గదిసెనేని
యరయఁ దృతీయోష్మ మగు శౌరి సీరలు దాఁచి గోపస్త్రీల నేఁచె ననఁగఁ
బ్రథమోష్మవర్ణంబుఁ బరికింపఁ దద్భవాద్యంధ్రదేశోక్తులయందు లేదు
సింగంబు సింగిణి సెవము సెలగోల సిసెఁడు పసి గొనఁ జేసి రనఁగ.

తే. భీష్మసన్నుత యివి తృతీయోష్మలిఖులు, గాని ప్రథమోష్మవర్ణము ల్గావు వీనిఁ
దెలియక రచించు కృతులు ధాత్రీతలమునఁ, బ్రాసభంగంబులై నగుబాటుఁ జెందు.

క. తెలుఁగుపదంబుల నెత్వము, గలమూఁడవయూష్మమును శకారముఁ గాఁగం
బలుకుదు రజ్ఞజనంబులు, సెలగోలలు సెనగ లాఊసేములు ననుచోన్. 259

## హకారవివేకము.

సీ. బహ్వర్థ విహ్వల జిహ్వ హ్వ లాహ్వాన గహ్వర గోపహ్వర ప్రహ్వ కహ్వ
శబ్దంబులు వకారసహితంబు లగుఁ గాని బిందుపూర్వములు దా మెందుఁ గావు
సంహతి సంహూతి సంహితా సంహార సంహన నాంహసో నృసింహ రంహ
బృంహణ పదములు బిందుపూర్వకములు గాని వకారయుక్తములు గావు

తే. మానుదులు నిల్చు బ్రహ్మజిహ్మగపదములఁ
జిహ్మ మనుచోట నాముడిఁ జెందియుండుఁ
గియ్య లగు లేహ్య గుహ్య ప్రగుహ్యములను
బ్రాసముల వీని నెఱిఁగి చెప్పంగ వలయు. 260

## కావ్యాదిగ్రాహ్యవర్ణంబులు.

మూ. సూ. శుభవర్ణా శ్శుభశబ్దా యే చ శుభగణా స్త ఏవ కా
వ్యాదౌ గ్రాహ్యాః.

తే. లిఖుల కధిదైవతంబులు లింగములును, బ్రాణగతి ఫలబీజంబు లాసనములు
నమృతములు విషములును దగ్ధాదిభములు, దెలిసి కావ్యముఖంబున నిలుప వలయు.

క. జడ్డలు గలమాతృక తొలి, నిడ్డ నధోవర్ణములకు నేటికి మీఁదన్
దొడ్డదొరబిడ్డకైవడి, నొడ్డెలకనుపడ్డ వ్రాయు కూహింపఁ దగున్. 262

## వర్ణాధిదైవతంబులు.

తే. హరిధరలు కంతురమ లంబికామరాంబ, లలకుమారవరాహశక్తులు వసుశ్రీ
దివభివక్త్రులు మధుచిత్తభవులు కాళి, కార్యులు హరాభవులు సతు లచ్చులకును.

సీ. స్పర్శవర్గములకుఁ జతురాస్యపవమానకరిముఖగణపతినరమృగేంద్రు
లింద్రావరజగుహాద్రీంద్రజాభైరవజిను లంతకాగ్రసపశివమహేశ
వాణులు ఫణినాథవాసుకినందికేశ్వరపద్మమిత్రశంకరులుపిర
భద్రకేశవదగ్రసభద్రకాళీశూలధారులు నింక నంతస్థములకు

ఆ. మారుతాగ్నిపూర్వమాతంగవరుణులు, శాదివర్ణములకు శ్రీదినేశ
వాక్పినాకధరులు వల మైనళాకు భూ, తములు నాగమోక్షదైవతములు. 264

తే. కృతిముఖాక్షరదేవత పతికి సుకవి, వరునకును లేఖకునకును వాచకునకు
శ్రోతృజనములకును శుభాశుభఫలంబు, లెలమిఁ గల్పించుచుండు మహీస్థలమున. 265

## వర్ణలింగంబులు.

క. పుల్లింగంబులు ప్రాణము, లెల్లను స్త్రీలింగములు మహిని స్వరములతో
హల్లులు నపుంసకంబులు, పొల్ల లగుఁ గకారముఖ్యములు నలినాక్షా. 266

తే. చిరవిభూతి పతికి స్త్రీలింగలిపు లిచ్చు, భంగపఱుచు షండలింగలిపులు
భూరివైభవంబుఁ బొందించుఁ బుల్లింగ, లిపులు తొలుత నిలిచి లేఖవినుత. 267

## వర్ణంబులకు నల్పప్రాణమహాప్రాణంబులు.

ఆ. స్పర్శవర్గజాతసమలిపు ల్యూఁడవ, వర్గమునను విషమవర్ణములును
నాలు గూష్మములును నలిమహాప్రాణంబు, లల్పసంజ్ఞికంబు లన్యలిపులు. 268

క. తొలుత మహాప్రాణంబులు, నిలిచినఁ గృతినాయకుండు నీల్గును నెలలో
పల నల్పప్రాణాక్షరములు, గూర్చినఁ బెక్కువర్షములు జీవించున్. 269

## వర్ణంబులకు దేవమనుష్యతిర్యగ్రౌరవగతులు.

సీ. ప్రాణవర్ణములును బదియాఱు పంచమాక్షరములఁ బాసినస్పర్శములును
హ్రస్వంబు లగుతఱి నాదిత్యగతు లగుఁ జాపు లైనపుడు భూజనగతు లగుఁ
జింతింప ననునాసికాంతస్థవర్ణంబు లరయ నెప్పుడును దిర్యగ్గతు లగు
శషసహాక్షరచతుష్టయమును దొడ్డకారంబును గూడ రౌరవగతు లగుఁ

తే. గృతిమొదల నిల్పుసురగతు కీర్తి సేయు, మనుజగతులు విరోధినాశనముఁ జేయుఁ
గినిసి తిర్యగ్గతులు చాలఁ గీడు సేయుఁ, బతికి రౌరవగతులు పాపంబుఁ జేయు. 270

## వర్ణంబులకుఁ బ్రత్యేకఫలంబులు.

ఆ. శుభకరంబు లాఱు విభవనాశదములు, నాల్గు కీర్తిదములు నాల్గు హాని
దములు రెండు వరుస దప్పక కావ్యంబు, మొదల నిలుపఁ బ్రాణములు ముకుంద. 271

సీ. ధనధాన్యసుతరాజ్యకనకంబులును యశోనాశనారోగ్యదైన్యప్రతాప
మరణంబులును దుఃఖమానభంగద్రవ్యరోగభద్రములును భోగయుద్ధ
ధైర్యతేజఃపరితాపంబులును శౌర్యభీతినిరోగసంప్రీతివంశ
నాశనంబులును మానక కాదివర్గంబు లైదు నొసంగుఁ గల్యాణదాహ
తే. ఖేదదీర్ఘాయువులు యకారాదు లిచ్చు, జయభయశ్రీసుఖంబు లూష్మము లొసంగు
నాయు వల్పంబుగా దొడ్డశా యొసఁగ్చుఁ, గఁకిఁ బతికిని బద్యాదిఁ గదియునపుడు.

## వర్ణంబులకు బీజచక్రము.

సీ. నిలువుగీటులు పది నిలిపి రేఖాషట్క మడ్డంబుగాఁ గీచి యాదిలిపులు
తొలిదొంతిక్రిందుక్రిందుల రెండురెండు చేసి రెండవదాని నొండొండు గూర్చి
కడపలిప్రాణంబు కడగ మున్న లిఖించి హెచ్చు లాదానిపైయింట నిలిపి
తరువాతిదొంతులధామంబులను గాదు లొక్కటొక్కటి క్రమ మొప్ప వ్రాసి
తే. యడ్డముగఁ జూడ నయ్యె వాతాగ్నిభూమి, జలజబీజంబు లివి కావ్యములకు మొదల
నిలుప ఖేదార్తిధనహార్షనిర్ధనంబు, లొసఁగుఁ గర్తకు భర్తకు సువధిశయన. 273

## బీజాక్షరచక్రము.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అఆ | ఎ | క | చ | ట | త | ప | య | ష | ఇవిగంయు | వాయుబీజాక్షరములు పద్యాదిని నిలిపిన ఖేదము. |
| ఇఈ | ఐ | ఖ | ఛ | ఠ | థ | ఫ | ర | స | ఇవిగంయు | అగ్నిబీజాక్షరములు పద్యాదిని నిలిపిన ఆర్తి. |
| ఉఊ | ఓ | గ | జ | డ | ద | బ | ల | హ | ఇవిగంయు | భూమిబీజాక్షరములు పద్యాదిని నిలిపిన ధనము. |
| ఋౠ | ఔ | ఘ | ఝ | ఢ | ధ | భ | వ | శ | ఇవిగంయు | జలబీజాక్షరములు పద్యాదిని నిలిపిన హర్షము |
| ఌౡ | అం | ఙ | ఞ | ణ | న | మ | శ | అః | ఇవిగంయు | గగనబీజాక్షరములు పద్యాదిని నిలిపిన నిర్ధనము. |

## ఊర్ధ్వముఖాధోముఖపార్శ్వముఖంబులు.

తే. వృతుసుదులూర్ధ్వముఖములు వక్రములును, గురుసులు నధోముఖంబులు గడమపదియుఁ
బార్శ్వముఖములు వరుసతోఁ బ్రాణహాని, ఖేదసంపద లొసఁగుఁ గావ్యాదినిలిచి.

## వర్ణంబులకు సమృతవిషంబులు.

క. పరువడి హ్రస్వము లమృతా, క్షరములు కృతిమొదలఁ గూర్పఁ గదము లడంచున్
ధర నిడుపులు విషలిపు లవి, గరళముగతి ద్రుంగుఁ బతిని గావ్యాది నిడన్. 275

## వర్ణంబులకు దుష్టసుక్షేత్రంబులు.

క. పలికెడుకబ్బమునకు మొదఁ, దల నెలకొనునక్షరంబు తారకదగ్ధా
దుల నైదింటను దొరలక, వెలసిన నాయకున కింద్రవిభవం బబ్బున్. 276

## దగ్ధజ్వలితధూమితతారలు.

తే. క్రూరఖేటము విడిచినతార దగ్ధ, యప్పుడు వసియించునది జ్వలితాఖ్య దాని
ముంగలిది ధూమితం బివి మూఁడు గృతికి, మొదలఁ గదిసిన మృతిదుఃఖగదము లొదవు.

## మృతజీవరోగభంబులు.

తే. సైంహికేయగ్రహస్థితర్క్షంబుమీఁది, తార మొదలుగఁ బదుమూఁడవదనుక జీవ
యుతము లవలి వన్నియు మృతము లిట్లు, త్రివిధముగఁ జెప్పఁబడియె విరించిజనక.

ఆ. తమ్మిచుట్టమున్నతారక మొదలుగ, మృతము లేడు ప్రాణయుతము లర్క
పరిమితములు రోగభంబులు గూడంగ, నిది వశిష్ఠమతము యదుకులేశ. 279

క. కృతిమొదల నిలిచి చంపును, మృతనక్షత్రంబు చాల మే లొనరించున్
సతతంబు జీవతారక, పతికిఁ దెవులు సేయు రోగభము నెలలోనన్. 280

## అవకాద్యర్ణస్వరనిర్ణయము.

## వరరుచిసంహితోక్తవచనంబులు.

శ్లో. స్వరాః పంచవిధాః ప్రోక్తా అ, ఇ, ఉ, ఏ, ఓ ఇతి క్రమాత్,
తైర్యుక్తా అవకాద్యర్ణా ఏకైకం పంచధా భవేత్.
అవకహడా మటపరతా నయబజఖా శ్ఛాధ గసదచలాః,
వర్ణా ఏతే భానా మేకైకం పంచధా క్రమశః.
ఐత్వ మాత్వ మనుస్వారో విసర్గో వా భవే ద్యథా,
సర్వస్వరాణాం మాత్రాత్వా దేతేషా మస్వరో భవేత్.
ఋత్వఌత్వయో రిత్థో హ్రస్వదీర్ఘయో రైక్య ముచ్యతే,
యామళోక్త మిదం జ్ఞాత్వా వదే త్సర్వబలాబలం.

క. తలకట్టులు గుడుసులు కొ, మ్ములు వెస నేత్వములు నోత్వములు ననఁ బ్రాణం
బులు పంచవిధము లై వ, ల్లుల నెల్లను గూడుకొని నిలుచుఁ దారలకున్. 281

తే. అవకహాడలును మటపరతాక్షరములు, నయబజఘగసదలచవర్ణములు వరుస
నిరువదియు స్వరపంచకాన్వితము లగుచుఁ, గృత్తికాదుల నాల్గేసి హత్తి యుండు. 282

తే. ప్రాణషోడశమునకు నాద్యస్వరంబు, జనని యగుటను బిందువిసర్గవక్ర
తమములకుఁ దాన యగు నిడుదలను నెల్ల, గలుప లగు వత్తుసుతులకు గుడుసులగును.

## నక్షత్రాధిపతులు

సీ. అశ్వినీప్రభృతుల కైదింటికిని దస్రయమకీలిధాత్రనీహారకిరణు
లార్ద్రాదులకు శంకరాదితిచిత్రశిఖండిసంభవభుజంగమపితలును
నిజముపూర్వాఫల్గునీముఖ్యములకు భగార్యమార్కత్వష్ట్రప్రహారిణపాయులు
మఱి విశాఖకు శతమఖవహ్ను లిద్దఱు పిదప ననూరాధ మొదలుగాఁగ. 284

తే. నాలుగింటికి మిత్రేంద్రనైరృతాంబు, లుత్తరాషాడనుండి యష్టోడువులకు
విశ్వవిధివిష్ణువసుతోయవిభువిరించి, పాదహిర్బుధ్న్యపూషులు పతులు కృష్ణ. 285

క. ఏతారకు నెవ్వఁడు విభుఁ, డాతనినామంబు లెల్ల నాతారకుఁ బ్ర
ఖ్యాతముగాఁ జెప్పంబడు, జ్యోతిశ్శాస్త్రంబునందు సుమనస్స్తుత్యా. 286

వ. ఇంక వర్ణంబులకు నక్షత్రంబులును రాసులును నెఱుంగు తెఱంగు వివరించెద. 287

## కాలజ్ఞానోక్తశ్లోకంబులు.

శ్లో. అకారః కృత్తికా మేష ఈ, ఊ, ఏకృత్తికా వృషః,
ఓ, వా, వీ, వూ, ధాన్యవృషో వే, వో, మృగవృష స్తథా.
కా, కీ, మృగశిరాయుగ్మం కూ, ఘం,జం, ఛ, శివాయుగం,
కే, హో, కో, అదితిద్వంద్వం హీ, సురాంబాకులీరకాః,
హూ, హే, హో, డా, పుష్యకర్కి డీ, డూ, డే, డో, హి కర్కటః,
మా,మీ,మూ,మేమఘాసింహో మో,టా,టీ,టూ,భగేభభుక్.
టే, ఉత్తరాభహర్యక్షో, టో, పా, పీ, ఉత్తరావధూః.
పూ, ష, ణా, ఠా, హ స్తకన్యా పే, పో, చిత్రా కుమారికా,
రా, రీ, చిత్రా, తులారాశీ రూ, రే, రో, తా, మరు త్తులా,
తీ, తూ, తే, వైశాఖతౌలీ తో విశాఖా సరీసృపః,
నా, నీ, నూ, నే, మైత్రికీటో నూ, యా, యీ, యూ, స్వారా డవిః
యే, యో, బా, బీ, దైత్యచాపో బూ, ధా, భా, డా, జలం ధనుః,

బే, విశ్వేదేవర్క్షో దండో బో, జా, జీ విశ్వవాశ్చరః.
జూ, జే, జో, ఖాభిజిన్నక్షో ఖి, ఖూ, ఖే, ఖో, హరిగ్రహః,
గా, గీ, ధనిష్ఠామకరో గూ, గే వసుపయోధరః,
గో, సా, సీ, సూ శతభిషగ్ఘటరాశి రుదాహృతః,
సే, సో, దా అజరాశ్యుంభో ధిఅజైకపదో ఝషః,
దూ, శా, ఝూ, దా అహిర్బుధ్న్యతారాక్షేత్రం తిమింగిలః.
దే, దో, చా, చీ, పౌష్ణతారా రాశిః పాఠీనసంజ్ఞకః.
చూ, చే, చో, లా అశ్విని భా లీ, లూ, లే, లో, భరణ్యజః.

వ. వెండియు వీనికి నాధారంబులు కొన్ని గల వివియునుం జెప్పెద. 288

శ్లో. ఘోరార్ద్రికద్వితీయస్థా ఘహిర్బుధ్న్యతృతీయకే,
డకారో జలభ స్యాంతే తద్వితీయో ఫకారకః
భవర్ణక స్తత్తృతీయో ఏతే వర్గచతుర్థకాః,
ద్వితీయే హిర్బుధ్న్యభస్య ప్రథమాస్యాక్షరం విదుః,
రౌద్రాహిర్బుధ్న్యతో మార్గ వక్షత్రాణాం మనీషిభిః,
ద్వితీయాదిత్రిపాదేషు యే వర్ణాః కీర్తితాః పురా,
తేషా మేకైకవర్ణ స్యాన్య త్స్వస్వానసమన్వితః,
మాతృత్వా దస్వర స్తేషా మేక ఏవ ప్రవర్తితః,
ఆద్యద్వితీయవర్ణానునాసికాక్షరయో ర్మిథః,
భేదో నా స్తి మిథ స్తద్వ దంత్యవర్గసవర్ణయోః,
యత్ర తిష్ఠంతి నామాదౌ సంయోగవ్యంజనాక్షరాః,
తత్రాదివ్యంజనం గ్రాహ్య మిత్యుక్తం బ్రహ్మయామళే,
రేఫాన్వితాక్షరో యత్ర నామాదౌ నృపభృత్యయోః,
ధనధాన్యాయ దంపత్యో ర్గ్రాహ్యా రేఫ స్తు నేతరః.

తే. హాయనిరిక్క రెండవ పాదాలు నవనిభాభ్ర, మూఁడవపదంబునను నలిలోఁడువునకు
నబ్ధినేత్రకృశానుసంఖ్యాంఘ్రులందుఁ, గ్రమత వర్గచతుర్థాక్షరంబు లమరు. 289

క. జలరవిశివోత్తరాభా, ద్రలతొలిపాదములఁ బక్కఁ దక్కినమూఁటన్
గలిపుల కేస్వరంబులు, తల నిలచివ నొకటి గాఁగఁ బలఁపఁగ వలయున్. 290

క. మించి ప్రథమానునాసిక, మెంచఁ జవరాంత్యమునకు నెల్లెడఁ జెల్లున్
బంచమవర్గచతుర్థము, వంచింపక స్వద్వితీయ వర్ణమున కగున్. 291

క. పతినామాద్యర్ణమునకుఁ, గృతిముఖమున నుండువ్రాయికిని గీర్వాణ
స్తుత ద్విత్వము లున్న నధో, గతము లుడిగి మీఁదిమాత్రకయ కొను టొప్పున్. 292
క. నామాది నుండువర్ణము, దామోదర రేఫసంయుతం బై యున్నన్
యామళమునందు రేఫం, బే మిక్కిలి గ్రాహ్య మనుచు నెన్నంబడియెన్. 293

## నాయకాక్షరకూటంబులు.

తే. నేతృనామాది నుండెడిమాత్రకకును, గావ్యముఖవర్ణమునకును గాంతిజాతి
చక్రగణయోనిలింగనక్షత్రయోగ, రాశిఖగమైత్రు లరసి కూర్పంగ వలయు. 294
క. కుశలమున వధూవరులకుఁ, జతురత దైవజ్ఞమణి విచారించుగతిన్
గృతికన్యానాయకులకు, హితమతిఁ దెలియఁ దగు సుకవు లివి తొమ్మిదియున్. 295

## అక్షరకాంతికూటములు.

తే. ప్రథమదశమచతుర్థస్వరంబు తెలుపు, లసితరుచులు తృతీయషష్ఠాష్టమములు
పంచమైకాదశంబులు పచ్చనన్నె, లిందునిభములు తక్కినయొమ్మిదియును. 296
సీ. శ్యామలశుభ్రశోణార్జునకృష్ణంబు లసితవినీలాసితాంజనాభ
కాళిమ లరుణశుక్లచ్ఛవిపీతసితేతరరక్తంబు లిందుకాంతి
హరిణమేచకహారిద్రాభపాండురములు సితకృష్ణధవళలోహితసుపర్వ
పతిశిలాభంబులు స్పర్శవర్గములకుఁ గృష్ణారుణాసితక్షీరరుచులు.
తే. నాల్గునంతస్థములకుఁ గుందనఁపు చేట, గెంపుఁదావాయయును బవడంపుజగియు
మొల్లవిరిమిసిమియు నూష్మములకుఁ దెలుపు, నెఱ ళకారంబునకును వన్నియలు పసుప.
ఆ. విభుశరీరకాంతి వీక్షించి తత్కాంతి, గలుగునక్షరములు కావ్యములను
మొదల నిలుపఁ దేజ మొదవు వేఱొకచాయ, వర్ణ మిడినఁ దెవులు వచ్చు నిజము.
క. శ్వేతము నీలము నేకము, భూతలమునఁ బీతరక్తములను నభేదం
బై తనరుఁ గృతులయందును, నీతెఱఁగున దెలియ వలయు నిభపతివరదా. 299

## అక్షరకులకూటము.

సీ. ఆదిషోడశమును గాదిపంచాదశవర్ణంబులును ద్విజాన్వయభవములు
తపవర్గమాతృకాదశకసమాంతస్థములు రాజగోత్రసముద్భవములు
తలపోయ నంతస్థములలోన జేసులు నూష్మంబులును విట్కులోద్భవములు
రదనజాతచజాక్షరములును గుఱుళల్ జగతి నంఘ్రిజవంశసంభవములు
తే. వీనిఁ దెలిసి కావ్యవిభుని దేజాతి త, జ్జాతియక్షరంబు సత్కవీంద్రు
లరసి కృతిముఖంబునందుఁ బొందించిన, నెసఁగు సకలశుభము లివురకును. 300

## స్నిగ్ధరూపాక్షరంబులు.

ఆ. అధిపునకలను వ్రాయి యల్పాసు వైనను, స్నిగ్ధ మయ్యె నేని సిరు లొసంగు
నన్యజాతిలిపి మహాప్రాణ మైనను, మనఁగ మొదల నిలిచి యునికిఁ బాపు. 301

## అక్షరచక్రకూటము.

సీ. అయి యూర్ధ్వరేఖలయందుఁ దిర్యగ్రేఖ లైదిడి యిండ్లు పదాఱుఁ జేసి
యధిపనామాద్యక్షరాదిగా నచ్చులు హల్లులు గురుళకారాంతములుగ
నాద్యగ్నివారసిధివార్త్తవేదాదిత్యదిగ్రసకరన్నృపతిమనుబాణ
శైలవాసరవిశ్వసంఖ్యాలయంబుల లిఖియించి యామీఁదిలిపులు మరల
తే. వెనుకటట్టుల నిలిపి తక్కినవి రెండు, పదియు మూఁడవతావునఁ గుదురుపఱిచి
జగతి నరిసర్ణశోధనచక్ర మిట్లు, వ్రాయఁగాఁ దగు నేఁబదివర్ణములను. 302
సీ. నాల్గిండ్లు పైని గ్రిందను బ్రదక్షిణముగా జత గూడి యొక్కొక్కచవుక మయ్యె
నట్టిచౌకములు నాల్గవి క్రమంబున సిద్ధసాధ్యసుసిద్ధారిసంజ్ఞము లగు
నపి గాక యొక్కొక్కచవుకంబునను గల్గునిరవులు నాల్గును వరుసతోడ
క్షితి సిద్ధసాధ్యసుసిద్ధారు లన నొప్పుఁ గావునఁ గడచవుకంబునందుఁ
తే. గలగృహంబులు నాల్గింటఁ గడమమూఁడు, చవుకములయందుఁ గడపలిసదనములను
బద్యముఖవర్ణములు గనుపట్టెనేని, పతికి నెటువంటిహితుఁ డైనఁ బగర యగును. 303

## అరివర్ణచక్రోద్ధారణము.

| | | | |
|---|---|---|---|
| ౧<br>ఎటర | ౨<br>అంణవ | ౩<br>ఐఠల | ౪<br>అఃతస |
| ౫<br>ఛబౠ | ౬<br>గధఅ | ౭<br>జభఊ | ౮<br>ఘనఆ |
| ౯<br>ఔఢఌ | ౧౦<br>ఖదఌ | ౧౧<br>ఓడవ | ౧౨<br>కథహ |
| ౧౩<br>ఞఙయ<br>క్ష | ౧౪<br>చఫఈ | ౧౫<br>ఝమఋ | ౧౬<br>జపఇ |

వ. ఎఱ్ఱాప్రగడ తనకును, ఆరణ్యపర్వశేషము మొదలిపద్యమునకును, అక్షరచక్రము చూచు
కొనినందులకుఁ దెలివిడి. తెనుఁగున శబ్దాదిని యకారము లేదు గనుక నెఱ్ఱాప్రగడ వా
మాద్యక్షర మచ్చు గాన, ఎకారము అది మొదలుకొని వ్రాయఁ గాఁ బద్యాదివర్ణము,
స్ఫురదరుణాంశు, అన్నాఁడు గాన ద్వితీయాక్షరమునందు మీఁదటి యక్షరమే కార
ణము గనుక సకారము సాధ్యపుచోకమునందు సాధ్యపునింట నిలిచెఁ గాన సాధ్య
సాధ్యము మంచిది, యెవరికిఁ జూచినను నిటువలెనే. 304

క. ఆరయ నామాద్యక్షర, తారాగణమును వధూశతారాగణముల్
వైరము నొందిన భర్తకు, ఘోరార్తి ఘటించు మైత్రిఁ గూడిన నొప్పుల్. 305

తే. అధిపతికి నేండ్లు ముప్పది యైనవనుక, నతఁడు పుట్టినరిక్కయు నంతనుండి
నామధేయంబు మొదలివర్ణమున కైన, చుక్కయును జేకొని బలంబుఁ జూడవలయు.

క. జనియించినతార యెఱుం, గనిజనులకు నామతారకయ చేకొనఁ గాఁ
జను నని సంహితలోపల, ననియె వశిష్ఠుండు గోచరాధ్యాయమునన్. 307

సీ. నవతార లొక్కొకగణం బగు నట్టిగణంబులు మూఁడువిధంబు లయ్యె
హాయమృగాదితిపుష్యహస్తమారుతమైత్రరేవతీశ్రవణముల్ దేవగణము
లగ్నీంద్రవరుణచిత్రాహిమూలలు విశాఖావసుమఖలు రాక్షసగణములు
పూర్వత్రయవిరించిశర్వోత్తరత్రయయామ్యముల్ నృగణంబు లనఁగఁ దలఁగు

తే. నుత్తమము రెండుగణములు నొకటి యైన, మధ్యమును సురనరగణద్వయము లైన
నధమ మాదిత్యగణము దైత్యంబు నైన, నాశనము దానవంబు మానవము నైన. 308

## యోనినిర్ణయము.

ఆ. మురవిభేది కావ్యముఖవర్ణతారకా, యోని నాయకర్క్షయోనితోడఁ
బొందు గూడెనేని పూర్ణాయు వగు వైరి, యుండెనేని హాని యొందుఁ బతికి. 309

సీ. వాజిశతోడు లశ్వములు యామ్యాంత్యభంబులు కరు లగ్నిజ్యములు గొఱియలు
బ్రహ్మేంద్రు లహులు సర్పపునర్వసులు పిల్లు లిల మఘాఫల్గును లెలుకలూన
లుత్తరాహిర్బుధ్న్యలు లూహింప గోవులు వాయుహస్తంబులు మహిషములు
వలఁప నింద్రాగ్నిచిత్రలుపులు లింద్రానురాధ లేణంబులు రాక్షసార్ద్ర

తే. లడవిశునకములు జలభంబు హరియుఁ గపులు, విశ్వతారాభిజిత్తులు వేఁటముంగి
లజపదంబు ధనిష్ఠయు నరసి చూడ, బాలకంఠీరవంబులు పద్మనాభ. 310

ఆ. ఏకయోను లైన నెంతయు మంచిది, కొంతమేలు భిన్నజంతు లైన
వైరజాతు లైన వర్జనీయము వాని, తెలుఁగు గౌరవరిబు దెలియ వలయు. 311

సీ. అశ్వంబునకు హరివ్యాఘ్రమహిషములు కరటికి శార్దూలతురగవాహులు
మేఁకకుఁ గరిపుండరీకహర్యక్షంబు లురగంబునకుఁ బిల్లియును నకులము
మార్జారమునకు సింహవ్యాఘ్రశునకంబు లాఖువునకు బిడాలాహిబభ్రు
లర్వగోశ్వాసరైణాలికిఁ గేసరిద్వీపులు పులికి హాస్తిద్వయంబు
తే. గుక్క లేటికి సింగంబు గోల్పులియును, బభ్రుకపులకు శునకడింభంబు నరులు
గట్టితనమున మృగరాజుఁ బట్టునట్టి, జంతువులు లేవు దానిచే సమయుఁ గాని. 312
క. ఇభరాజభయనివారణ, ప్రభుతారాలింగమును ప్రబంధాదిమవ
ర్ణభలింగంబును గలసియు, శుభదంబులు గాఁగ సుకవి చూడఁగ వలయున్. 313

## లింగనిర్ణయము.

ఆ. ప్రథమయోని పురుషభం బొక్కటైనను, యువతిభంబు మిథునయోగమైన
నుత్తమంబు స్త్రీభయుగమైన మధ్యంబు, పురుషభద్వయమునఁ బోరు వుట్టు. 314
క. నెలఁతలకుఁ బురుషతారలు, తలఁపఁగఁ బురుషులకు యువతితారలు నైనం
ధిలునపుడు లింగదోషం, బులు వని లేదనిరి కశ్యపుండును భృగువున్. 315

## అక్షరనక్షత్రదూరము.

ఆ. కృత్తికముఖంబు వ్రాయిరక్కకు విభుతార, పదియు మూఁటిమీఁదఁ బోదలు లేని
భర్తృ వర్షశతము బ్రతుకు లోపల నున్న, నల్పకాలమునఁ గృతాంతుఁ గాంచు. 316

## అక్షరరాశికూటము.

క. అక్కజ మగుక బ్బముతొలి, యక్కర పుంజుక్క రాశి యారభ్యముగా
లెక్కింప నధిపురాశికి, నిక్క శుభాశుభము తెలిసి నిలుపఁగ వలయున్. 317

## రాశినిర్ణయము.

తే. క్రమతఁ గావ్యాది మొదునక్షత్రరాశి, నుండి లెక్కింప భూరామయుగశరాద్రి
కరితపనసంఖ్యలను గృతీశ్వరునినామ, రాశి దనరిన నతులసామ్రాజ్య మొదవు. 318
తే. మేషమునకు వృశ్చికమును మిథునమునకు, నక్రమును సింహమునకు మీనంబు నహితు
లెనిమిదవయవి శుభదంబు లనుచు నీనిఁ, గైకొనుట గూడ దని చెప్పెఁ గశ్యపుండు.
తే. హితతముగ రెండు నాలు తొమ్మిదియుఁ బదియుఁ
బదునొకొండు నై పదిరాశి పరఁగు నేని
నిర్ధనంబుఁ గళత్రహానియు నపత్య
నాశనంబు దుఃఖంబు దైన్యంబు గలుగు. 320

ఆ. కన్యకాకుళీరకార్పిజలగ్రహ, వృషతిమింగిలంబు లెంచునపుడు
షష్ఠరాసు లైన జాయకు దీర్ఘాయు, వనుచు నక్షపాదుఁ డానతిచ్చె. 321

తే. రాశి యొక్కటి రెండు తారకలు నైన, రాముగతిఁ గృతిపతి శత్రురాజి నడఁచు
రిక్క యొకటియు రాసులు రెండు నైన, రిపులచేఁ గృతిపతి సంహరింపఁబడును.

క. మును దూషించినరాసులు, గనుఁగొన నేకాధిపత్యఖగమైత్రము లొం
దినఁ దద్దోషము లెల్లను, జను నని నారదుఁడు సెప్పె సంహితలోనన్. 323

## అక్షరగ్రహకూటము.

ఆ. కర్తృరాశి పతికిఁ గావ్యాదివర్ణము, రాశికేశుఁ డైన గ్రహమునకును
నూఁడు గలుగఁ జెప్పవాఁడు కాలయముండు, గాని కవివరుండు గాఁడు పతికి. 324

క. ధరణీసుతభృగుబుధశశి, సరసిజహితసౌమ్యకవిరసాభవసుమనో
గురుమందపంగుజీవులు, తిరముగ మేషాదిరాశ్యధిపతులు వరుసన్. 325

వ. మఱియు నొక్కవిధంబు. 326

చ. హరిపతి హేళి, కర్కివరుఁ డంబుజశత్రుఁడు, డజాళిభర్త గ
హ్వారితనయుండు, యుగ్మవనితాధిపుఁ డిందుసుతుండు, చాపమ
త్స్యరమణుఁ డింద్రమంత్రి వృషతౌలివిభుం డుశనుండు, నక్రకు
మ్భరధరరాశివల్లభుఁడు సౌరసబంధుకుమారుఁ డచ్యుతా. 327

క. జ్యోతిశ్శాస్త్రము గావని, మాతృకలకు భైరవుండు మహీయుక్తంబం
దై తనరఁ జెప్పె గ్రహాసం, ఘాతము రాశిపతి యక్క గ్రహ మొకఁ డగునే. 328

తే. అధిపతులకంటె గణముల కర్ణములకు, గ్రహములే బలవంతు లామహిమఁ గాదె
యడుగు దాకినఁ గవిభానుఁ డలిగి మూఁడు,గడియలకుఁ బొల్లి శిల పాడిగాఁగఁ దిట్టె.

## గ్రహమైత్రినిర్ణయము.

సీ. భానున కాప్తులు భౌమేజ్యసోములు శత్రులు భృగుపుత్రశనులు, శశికి
సఖులు బుధార్కులు శత్రుఁ డొక్కఁడును లేఁడు, కుజునకుఁ జుట్టలు గురురవీందు
లరి రౌహిణేయుఁడు,హరిణాంకసుతునకు హితులు భార్గవమందు లీసు తంద్రు,
గురునకుఁ జెలులు భాస్కరచంద్రకుజులు వైరులు కావ్యసౌమ్యులు, బలిగురునకు

తే. బంధులినతనయజ్ఞులు పరులు మిహిర, తుహినకరకుజులు శనికి హితులు కవిజ్ఞు
లహితు లారార్కతారేశు లందఱకును, సములు తక్కినహరిపదచారు లెల్ల. 330

క. సమమిత్రము లైనను భ, ద్రము సేయుం బతికి సుహృదరాతిగ్రహముల్
సమకూడిన భయ మొదవును, సమశాత్రవు లైనఁ గీడు చాల ఘటించున్. 331

తే. ఈశుఁ డొకఁ డైన నిద్దఱి కిష్టుఁ డైన, మంచిది సమత్వ మైనను మధ్యమంబు
వైర మైనను వర్జింప వలయుఁ గాని, తగదు సేకొన నవియెం బితామహుండు. 332

తే. రవియుతుఁడు నీచగతుఁడు పరాజితుండు, నహితరాశిస్థితుండు నై యప్పు డుండు
గ్రహము వర్ణంబు గణమును గావ్యమునకు, వాది నుండిన లేవు శుభాశుభములు. 333

తే. శారదాదర్పణంబున జ్యోతిషంబుఁ, బట్టి గ్రహమైత్రి మాత్రంబు పలుకఁబడియె
దానిఁ గని విస్తరించిరి తద్విధంబు, భైరవాదులు తెనుఁగునఁ బనికిమాలి. 334

## కృత్యాదివర్ణద్వయయోగ ఫలంబు.

ఆ. గరిమ యోనిలింగగణతారకామార, రాశిఖేటతత్త్వ రిక్కాశబీజ
చక్రకూటములు విచారించి కావ్యాది, వర్ణయుగము నిలుప వలయు సుకవి. 335

తే. ఆదిలిపి కన్యయును ద్వితీయాక్షరంబు, పతియుఁ గాఁ జేసి యీరెండువర్ణములకు
నిపుడు చెప్పినకూటంబు లెల్ల వరసి, కూర్చినప్రబంధము నిలింపకుజము పతికి. 336

క. మొదలను సంయుక్తార్ణము, గదిసిన నారెంటికిని సకలకూటంబుల్
పదిలముగఁ జూడ వలయును, వదరక యామీఁదిలిపికిఁ బని లేదు వాగీ. 337

క. క్రిందను జడ్డక్షరములు, సెందనిలిపు లాది నున్న సిద్ధముగాఁ జూ
డం దగుఁ గూటము లెల్లను, బొందుగఁ బ్రథమద్వితీయములకు ముకుందా. 338

తే. త్రిదశనుత యోని లింగంబు మొదలు గాఁగ
నాలుగును జెప్పఁబడి యుండు నవలఁ ఖేట
కాంతికూటము మొదలుగాఁ గ్రమత మూఁడు
దెలియఁ బలికెద నికఁ గూట మెల్ల గాఁగ. 339

## గ్రహకాంతికూటము.

క. మొదల నున్నమాతృకాద్వయ, మునను గణయుగ్మమునను మును జెప్పినచొ
ప్పున నైన ఖేచరంబుల, తను కాంతులవలనఁ దెలియఁ దగుఁ దత్ఫలముల్. 340

## గ్రహవర్ణంబులు.

క. రవిభౌములు రక్తాంగులు, కవిజైవాతృకులు ధవళకాయులు సోమా
ర్భకగురులు పీతగాత్రులు, దివాకరసుతుండు నీలదేహుం డరయన్. 341

తే. పాండుపీతాంగు లెల్ల శుభగ్రహములు, రక్తమేచకతనులు క్రూరగ్రహములు
సద్గ్రహితుఁ గూడి శశియును బాపి యగును, క్రూరసంగతి బుధుఁడును గ్రూరుఁ డగును.

తే. రెండును ఖలగ్రహము లైన మృత్యు వగును, సౌమ్యుఁ డొకండు నైనను శర్మ మగును
బాపశుభఖేచరము లైన బవర మగును, శోభనక్రూరు లైనను శోక మగును. 343

ఆ. నృపునినామమునను గ్రిందివంకను మీఁది, వంకయందు నుండువర్ణములకు
గణములకును బాపఖచరంబు లై యున్నఁ, జెడక యుండువాఁడు శివుఁడో హరియొ.
క. కమలాప్రమదాప్రియ కా, వ్యముఖంబున నుండు రెండు వ్రాలకు నగుబీ
జము లుత్క్రమమున మిత్రము లైనను బతికి శుభము దారోగ్యమును టరుదే. 345

### బీజమైత్రీనిర్ణయము.

తే. చవలు గాడ్పులముంగల జగతి పుడమి, సరస నేలయు నీరును జలముమీఁద
క్షితియు నప్పును నిప్పును జిచ్చుచెంత, నుదకమును గృతిముఖమున నున్న మైత్రి. 346
ఆ. కీలిమీఁదిగాలి కృతిముఖంబున నిల్చి, యేటిలోనఁ బొత్తె మెల్లఁ గాల్చు
గాలిమీఁదికీలి కర్తమందిర మెల్ల, నిర్దహించు నాలు నెలలలోన. 347

### అరివర్ణశోధనచక్రకూటము.

క. నిక్కము మొనలిఖి రెండవ, యక్కరమున కరిగృహంబునం దుండినయా
వెక్కసుకబ్బం బొడయనిఁ, జిక్కు వడఁగఁ జేయుఁ బగరచే రణభూమిన్. 348

### ప్రశస్తకూటంబులు.

తే. క్షితిసురుల కాఱు ధారుణీపతుల కైదు, వైశ్యులకు నాల్గు శూద్రాంత్యవర్ణజులకు
మూఁడు రెండును శుభకరంబు లయి యున్నఁ, జాలు ననియె సంహితలోన శౌనకుండు.
తే. విప్రులకు గ్రహమైత్ర్య మూర్వీపతులకు, గణవిధము వైశ్యులకు రాశిగణన శూద్ర
నీచులకు యోనితార లిన్నింటిలోనఁ, గడుఁ బ్రశస్తంబు లిది వృద్ధగర్గమతము. 350
క. కూటము లెఱుఁగవు మాతో, సాటికిఁ బద్యములు చెప్పి చదివెద విది బల్
చేటు సుమీ యని పెద్దలు, నేటించినఁ గుకవి కడుఁగినిసి జగడించున్. 351

### సంయుతాక్షరవిశేషము.

సీ. క్షారసారద్రదారజంబులు గూడఁగఁ దమశుభ్రపీతవర్ణములు విడిచి
రక్తవర్ణంబు లై రాణించుచాడ్పున నశుభప్రదంబు లైనట్టివ్రాలు
జగతిపై సంయుతాక్షరము లై కనుపట్టి నిజదుష్టఫలము లిన్నియును బూని
సకలసంపత్ప్రదాయకము లై తనరారు పంచదారయు నానవాలు గలసి
తే. తొంటికంటెను మిగుల మాధుర్యరుచుల, నొప్పఁగతి శుద్ధలిఖలు సంయుతము లగుచు
నధికమంగళకరము లై యమరు ననుచుఁ, బ్రమథపతి మాతృకానిధానమునఁ జెప్పె.

### శ్రీకారప్రభావము.

తే. వేదముల కెల్ల నోంకార మాది యైన, కరణిఁ గృతులకు నెల్ల శ్రీకార మాది
గానఁ గవివరు లెల్లను దానిఁ దక్క, నితరవర్ణంబు లిడరు సత్కృతుల మొదల. 353

క. ఎంతయు శ్రీకారము లా, ద్యంతంబుల నుంచి లేఖ లంపిన నగు న
శ్రాంతంబు గార్యసిద్ధి ము, రాంతక కావ్యాదిఁ గూర్ప నరుదె శుభంబుల్. 354

క. పదపడి శ్రీకారము కృతి, మొదల నిలిచి దోషపుంజము నడంచి శుభం
బొదవించుఁ బరుస మినుమును, గదిసి సువర్ణంబు సేయుకరణిన్ ధరణిన్. 355

క. శుభదేవతాత్రయంబును, శుభఖచరత్రయము గలిగి శుభవాచకమై
యభినుతి గాంచినకతమున, శుభములు శ్రీకారమునను జొప్పడు టరుదే. 356

వ. దీనితాత్పర్యము శవర్ణంబును రేఫము ఈకారస్వరమును ఈమూఁడును గూడఁగాఁ శ్రీకార మయ్యెను. అందు శవర్ణంబునకు ఈకారంబునకు అధిదేవత లక్ష్మీదేవి రేఫమునకగ్ని దేవుఁడు గావున "శ్రియ మిచ్ఛే ద్ధుతాశనాత్" అని పురాణవచనము గలుగుటం జేసి అతఁడును లక్ష్మీప్రదుండు గాన మూఁడువర్ణములకును శుభదేవతలైరి. మొదలి శవర్ణమునకు గ్రహము గురుఁడు రేఫమునకును ఈ యనుస్వరమునకును శుక్రుఁ డొక్కఁడే కావున మూఁటికిని శుభగ్రహములే యయ్యెను. "కమలా శ్రీ ర్హరిప్రియా" అని లక్ష్మీనామ మగుటం జేసి శుభవాచకమయినది అది గానఁ గృతిముఖమునందుఁ బ్రయోగించిన శ్రీకారమువలన శుభము గలుగుట యాశ్చర్యము గాదు నిశ్చయమే యనుట. 357

సీ. మొదలి తాలుభవోష్మములకు నభోబీజకారవగతి మహాప్రాణములును
దిగువ రేఫమునకుఁ దిర్యగ్గమన దావాఘలవీతిహోత్రాధిపత్యములును
గనుఁగొన నారెంటికిని మర్త్యదానవగణబృహస్పతిశుక్రఖచరములును
ప్రథమాక్షరమునకుఁ బతికిని వైశ్యబాహుజకులగోవ్యాఘ్రయోనిభములు
తే. నగుకతంబున శ్రీ యనునక్షరమున, నిండి యుండుదోషంబు లిన్నియు నెఱింగి
సంయుతం బనియును శుభశబ్ద మనియు, నడియ నిలిపె నన్నయ భారతాదియందు.

## కృతిముఖప్రశస్తంబులు.

మూ. సూ:—శుభవర్ణా శ్శుభశబ్దా యే చ శుభగణా స్త ఏవ కావ్యాదౌ గ్రాహ్యాః.

తే. అమరవాచకములు మంగళార్థవాచ, కములు నైనశబ్దములు కావ్యములమొదల
నిలిచి దుర్వర్ణదోషము ల్దొలఁగఁ ద్రోచి, కర్తకును భర్తకును భావుకంబుఁ జేయు.

క. శ్రీవాణీకీర్తిసతీ, జైవాతృకహర్షమేఘసాగరధరణీ
భావుకనీరోగాయు, రావాఖ్యానములు శుభకరము లాది నిడన్. 360

క. మోదంబున సత్కవి ప్రతి, పాదింపఁగ వలయు శుభముఁ బడయుటకై కా
వ్యాదిని వరునకు నాశీ, ర్వాద మయిన దేవతాభివాదన మైనన్. 361

క. గాయకపుకవులు కొందఱు, నాయకకల్యాణగుణగణము లొందఁగ నభి
ప్రాయితవస్తువు లొండెను, బాయక కీర్తింపుదురు ప్రబంధము మొదలన్. 362

వ. అమరవాచకంబులకు నేకావళియందు "ప్రాలేయాచలకన్యకా" యనియును, కల్పిత కల్పవల్లియందు, "హేరంబ మహలంబే" యనియును రామాయణమునందు "రాముని శుభచరితమ్ములు" అనియును మంగళార్థవాచకంబులకు శ్యామలాదండకంబునందు "జయమాతంగతనయే" యనియును త్రిస్థలీదండకమునందు "విజయనగరహేమకూటంబునన్నిల్చి" యనియును ఆశీర్వాదంబునకుఁ గృష్ణవిజయంబునందు "పాయాదపాయా" త్తనియును సాహసాంకంబునందు "అవ్యాత్స వో" యనియును దేవతాభివాదంబునకు ఛప్పన్నంబునందు "ప్రణమ్య లోకకర్తారం" మనియును నాయకగుణంబులకు నైషధమునందు "సువర్ణదణ్డైకసితాతపత్రితజ్వలత్ప్రతాపావళికీర్తిమండల" యనియును అభీష్టవస్తువులకు వృత్తరత్నాకరమునందు "సుఖసంతానసిద్ధ్యర్థ" మనియును లక్ష్యంబులు గలిగియుండును. 363

తే. క్లీబలింగశబ్దంబులు కృతిక మొదలఁ, గూర్ప నాయకుధన మెల్లఁ గొల్ల వోవు
నరవి స్త్రీలింగపుల్లింగశబ్దము లిడ, సంపదలు వైభవంబులు చాలఁ గలుగు. 364

క. అతిశుభదపదయుగాంత, ర్గత మై పతి పేరు కృతిని గనుపట్టిన నీ
క్షితి వజ్రపంజరాంత, ర్గతుమాడ్కి నభేద్యుఁ డగు నరాతుల కెల్లన్. 365

## తత్తత్స్థానప్రయోగనిషిద్ధాక్షరంబులు.

మూ. సూ:—పురాస్త్రరసగిరియద్రేష్వాకచటతపా మాత్రికా నింద్యాః.

క. ఆదిస్వరమును బ్రథమ్మై, కాదశపఞ్చార్ణములు కకారాదులలో
నాదట దంతోష్ఠ్యము లిడ, రాదు పురశరర్తుగిరిహారస్థానములన్. 366

క. మూఁడవతావున మొదలిటె, మూఁడుసరళపర్ణములును మూఁడవస్వరమున్
మూఁడవయష్టాక్షరమును, గూడదు కదియింప నెట్టికూర్పైనన్. 367

తే. వ్యంజనాహ్వయమున నొప్పు వ్రాలలోన, షోడశాక్షర మైనచోట నిలిపి
మచ్చరంబునఁ దనుఁ జంప నచ్చినట్టి, చెడుగునకు నైనఁ బద్యంబు నుడుగ వలదు.

సీ. గడియలోపల మూఁడుకంద్రికలై త్రాడు ధరఁ గూలఁ దిట్టె మేధావిభట్టు
కినిసి యొక్కముహూర్తమున బ్రహ్మదండిముం డెల్ల డుల్లఁగఁ దిట్టె మల్లనుండు
మూఁడునాడికలకు ముట్టడి వైచినమారని భీమన మడియఁ దిట్టె
నరజాముననుఁ జెఱు వంతయు నింకంగఁ దిట్టెను బడబాగ్ని భట్టసుకవి

తే. వాసరత్రయమునకుఁ జావంగఁ దిట్టె, శ్రీనగము దోఁచుతుక్కరిని శేషమంత్రి
తురగచోరకుఁ బడఁ దిట్టెఁ దుమలయ్య, పద్యగతిదుష్టవర్ణప్రభావములను. 369

వీరలు చెప్పినలక్ష్యంబు లెవ్వి యనిన మేధావిభట్టు ఆఱవచోటఁ దకారము నిలిపి గడియకుఁ బ్రాటిచెట్టు విఱుగఁ దిట్టినచాటుధార:—

క. సాళువపెదతిమ్మమహీ, పాలవరుఁడు నేఁడె వచ్చెఁ బద్యము వ్రాయన్
గేలను లే దా కొకటియుఁ, దాళము ముత్తునియ లగుచు ధరపైఁ బడుమా. 370

ప్రౌఢకవిమల్లన మూఁడవచోట అకారమును నిలిపి రెండుగడియలకు బ్రహ్మదండిచెట్టుముండ్లు రాలఁ దిట్టినచాటుధార:—

క. గుడియన్న నృపతిఁ బొడఁగన, నడవంగాఁ గొండపల్లినగరిపడమటం
గుడియెడమమడమ గాడిన, చెడుముండులు బ్రహ్మదండిచెట్టున డుల్లున్. 371

వేములవాడభీమకవి పదునొకండవచోట హకారంబు నిలిపి మూఁడు గడియలకు రామగిరిదుర్గమున ముత్తికి దిగనమూరనిజావఁ దిట్టినచాటుధార:

ఉ. చక్కఁదనంబు దీపి యగుసాహిణిమారఁడు మాఱుకై పడెన్
బొక్కి పడం గలండు చలము న్బలముం గలయీచళుక్యపుం
జొక్కనృపాలుఁ డుగ్రుఁ డయి చూడ్కుల మంటలు రాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరునిమీఁదికి వచ్చిన రిత్త వోవునే. 372

బడబానలభట్టు ఏడవచోటఁ డకారం బిడి త్రిపురాంతకమునుండి శ్రీశైలమునకుం బోయెడు తెరువునం దెలుఁగురాయఁడు గట్టించిన చెఱువు నీళ్లన్నియు నాలుగుగడియలకు నింకి పోవునటులఁ దిట్టినచాటుధార:—

క. బడబానలభట్టారకు, డిడి చేయుంగరము రవికి గొబ్బున నర్ఘ్యం
బిడువేళ నూడి నీళ్లోఁ, బడియెఁ దటాకంబు నీరిఁ బాయును వేగన్. 373

ఏలూరిమంత్రి యైదవచోటఁ గకారము నిలిపి శ్రీశైలముం దోఁచిన తుక్కరుసును మూఁడుదినములకుం జావం దిట్టినచాటుధార:—

చ. మును పాకశేల రావణుఁడు మోదమున న్రజతాద్రి యెత్తినం
తనె నాఁడుఁ దప్పఁడే తనపదంబునఁ ద్రొక్కి మదం బడంచెఁ గా
వనమయు గారితుక్క సచివా యల శ్రీగిరి గడ్డపారలన్
గనలుచుఁ ద్రవ్వి సర్వమును గైకొనునీ కిపు డాతఁ డోఁపడే. 374

రెల్లూరి తిరుమలయ్య ఆఱవచోటం దకారంబు నిలిపి తనగుఱ్ఱమును దొంగిలించిన శ్రీపతిరాజు పోతరాజును నేడుదినములకుంజావఁ దిట్టిన చాటుధార:—

చ. హాయ మది సీత పోతవసుధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ సహ్యజ వారిధి మారుఁ డంజనా
ప్రియతనయుండు లచ్చన విభీషణుఁ డాగుడిమెట్ట లంక నా
జయమును బోతరక్కసునిచావును నేడవనాఁడు సూడుఁడీ. 375

వ. మఱియును గొన్ని యుదాహరణంబు లెడవల్లి సర్వత్న్న పంచమస్థానంబునను హకారము గూర్చి చెప్పినపద్యము:—

క. అంగజసంహారుం డగు, సంగరభీముండు ప్రళయసమయోగ్రుం డై
యింగలపుఁగంటఁ జూచిన, బంగరుకామయ్య మేను భస్మం బయ్యెన్. 376

పింగళిరామరాజు పంచమస్థానంబునఁ గకారంబును షష్ఠస్థానంబునం జకారంబును గూర్చి చెప్పినపద్యము:—

ఉ. పింగళి యేకచక్రపురి పెంపుగ నందు వసించి యున్నయా
తంగెడకొండఁడే బకుఁడు తథ్యము మానవులార వానిబా
ధం గడ ముట్టఁ జేసె మును ధర్మజుతమ్ముఁడు భీముఁ డిప్పు డీ
యొంగిలిముచ్చుఁ జంపుటను నీశ్వరు వేఁడుఁడు భీముఁ డయ్యెడిన్. 377

తెనాలిరామకృష్ణము పంచమస్థానంబునఁ గకారంబును సప్తమంబునం డకారంబును గూర్చి చెప్పినపద్యము:—

క. బసవనకుఁ బుట్టినప్పుడె, పసరము గోవిందరాజు పసరం బైనం
గస వేటకిఁ దినఁ డనఁగాఁ, గసవుం దిను శత్రులు లాజిఁ గదసినవేళన్. 378

రంగరాజులింగయ తృతీయస్థానమునందుఁ గకారము గూర్చి గూఢముగాఁ దిట్టినచాటుధారపద్యము:—

క. రవికోటిధామమయు మై, నవకాంతినయుతేసు నగుచు నానాఁటఁ గొగిన్
భువిని శివాన్వితమగు నీ, భవనము జూపల్లిలింగ భవగుణసంగా. 379

తే. ఆదిపర్వంబు మొదలిపద్యంబునందు, సప్తమస్థానమున శబ్దశాసనుండు
జమిలియక్కరమును విశేషము దలంచి, పాదుకొలిపెఁ జవర్ణంబుభయము దక్క.

## దోషస్వభావము.

క. ఇప్పటినియమము లన్నియు, నొప్పఁగఁ గావ్యంబు మొదల నొకపద్యము దాఁ
జెప్పినను జాలు నవలఁ, దప్పిన దోషంబు లేదు దర్పకజనకా. 381

క. గట్టిగ దోషము తెలియఁగక, తిట్టిన నది దీవన యగు దీవించినచోఁ
దిట్టగు నది తెలిసియు మఱి, తిట్టిన దీవించినను బతికి నిక్క మగున్. 382

క. గుడ్డి యగునెద్దు జొన్నను, బడ్డపగిది లక్షణంబుపథ మెఱుఁగనియా
యొడ్డె కవిత్వముఁ జెప్పిన, నడ్డం బై బుధు లపల్ప నది యే మగునో. 383

## గుణాపగుణబాహుళ్యవిశేషంబులు.

తే. ఇపుడు చెప్పినదోషంబు లెల్ల మాని, గుణము లన్నియుఁ గలుగంగఁ గూర్ప నగునె
స్రష్ట కైనను స్వల్పదోషంబు సహిక, గుణము లగు నేని దానిఁ జేకొనఁగ వలయు. 384

క. ఇల సద్గుణనికరములో, పల నొకదోషం బడంగుఁ బదిగాఅమృతాం
శులలోన నొకకళంకము, జలజారికి నెన్నఁ బడనిచందమున హరీ. 385

తే. విఫలము సకంటకంబును విషధరాశ్ర
యంబు వక్రంబు పంకభవంబు నైన
మొగలి పరిమళమున యోగ్య మగుతెఱఁగున
సద్గుణంబొక్కటియు దోషసమితిఁ జెఱుచు. 386

క. తెలియఁగ నీశుభలక్షణ, ములు సుకవుకవులకావ్యముల లేవు సుమీ
తొలుత మహాకవిసర్యలు, పలికిన సత్కృతులఁ దక్కఁ బన్నగశయనా. 387

## మాతృకార్చనావిధానము.

చమత్కారచంద్రికాయామ్:—

శ్లో. అకారాదిక్షకారాంతవర్ణాః స్యు ర్మాతృకాహ్వయాః,
సాహిత్యరత్నాకరే.

శ్లో. ప్రభూ నుద్దిశ్య పద్యం వా ప్రబంధం వా కదాచన,
న వక్తవ్యం న వక్తవ్యం మాతృకాపూజనం వినా.
లక్షణదీపికాయామ్.

శ్లో. నాయకేన ప్రయుక్త స్సన్ దంతధావనపూర్వకమ్,
పుణ్యనిర్మలతోయేన మంగళస్నాన మాచరేత్.
శుచి ర్ధౌతాంబరధరో గంధమాల్యై రలంకృతః,
పూజాగృహం వ్రజే న్మౌనీ గీతవాద్యాదినిస్వనైః.

శుభాసనే సుఖాసీనః ప్రాఙ్ముఖో న్యాసపూర్వకమ్,
విప్రాదిమాతృకా స్తత్తద్వర్ణద్రవ్యైః ప్రపూజయేత్.

ఆ. కవులు మొదల మాతృకాపూజ సలుపక, కావ్య మొండెఁ జాటుకావ్య మొండెఁ
జెప్పిరేని తమకుఁ దప్పగుఁ బతికిని, హాని వచ్చుఁ గృతియు నడఁగి పోవు. 388

సీ. ప్లక్షకాష్ఠంబునఁ బలుదోమి మంగళస్నాతుఁడై శుభ్రవస్త్రములు కట్టి
మలయజకర్దమంబలఁది భూషణములు పైఁ దాల్చి కుసుమదామములు చుట్టి
కవిలాక్షణికలేఖకగ్రంథవాచకశాబ్దికతార్కికసహితముగను
గానతతానద్ధఘనసుషిరస్వనంబులు సర్వదిక్కుల భోరుకలుగ

తే. వచ్చి దక్షిణపాదపూర్వకముగాఁగ, మాని యై మాతృకార్చనమందిరంబుఁ
జొచ్చి పూర్వాభిముఖముగా సుకవివరుఁడు, చిత్రకంబళమున సుఖాసీనుఁ డగుచు.

శ్లో. విఘ్నరాజ నమ స్తుభ్యం లమ్బోదర గజానన,
నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా.

క. ఈమంత్రంబున మున్నుగ, సామజముఖు నేకదంతుఁ జామరకర్ణున్
ధూమధ్వజుఁ బ్రమథగణ, స్వామిని బూజించి సుకవి సమధికభక్తిన్. 390

సీ. జ్యోతిర్విదుక్తముహూర్తకాలంబునఁ బ్రస్థపంచకమాత్రపాండుశాలి
తండులంబులను హస్తద్వయవిస్తారసమచతురశ్రకస్థండిలంబు
గావించి నాల్గుచౌకపుటిండ్లు రచియించి వామదేవునిమూలగీమునందు
విప్రమాతృకలను వీతిహోత్రునితావుమందిరంబున రాజమాతృకలను

ఆ. దనుజుచాయభవనమున వైశ్యమాతృక, లను సమీరభాగమునను గలుగు
సదనమునను శూద్రజాతిమాతృకలను, వరుస దప్పకుండ వ్రాయ వలయు. 391

## మాతృకానిర్ణయము.

శారదాదర్పణే:—

శ్లో. స్వరాః కచటవర్గాశ్చ ధరణీసురమాతృకాః,
తపవర్గా సమాంతస్థా బాహుసంభవమాతృకాః.
యవౌ శాదిహాకారాంత వర్ణా శ్చోరవ్యమాతృకాః,
దంత్యౌ చ జౌ గురు రలౌ జఘన్యభవమాతృకాః.

అ ఆ, ఇ ఈ, ఉ ఊ, ఋ ౠ, ఌ ౡ, ఏ ఐ, ఓ ఔ, అం అః, ఈస్వరములు పదియాఱును క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, ఈకచటవర్గాక్షరములు పదునేనును గూడ ముప్పదియొకటియు విప్రమాతృకలు. ఇవి యీశాన్యమూలయింట వ్రాయ వలసినది. త థ ద ధ న, ప ఫ బ భ మ, యీతపవర్గాక్షరములు పదియును అంతస్థము

లలోన సరియక్షరములైన రేఫవకారములు రెండును గూడఁగాఁ బంద్రెండును రాజమాతృకలు, ఇవి యాగ్నేయదిక్కున నుంచి నిలసినది యవర్ణలవర్ణములు రెండు శ ష స హా లు నాల్గును గూడ నాఱును వైశ్యమాతృకలు ఇవి నిరృతిభాగమున నిలిపి యుంచ నిలసినది దంత్య జచలు రెండును ళకారళకారములు రెండును గూడ నాలుగును శూద్రమాతృకలు ఇవి వాయవ్యకోణమున లిఖించునది.

సీ. అస్వర మవుదల గూ ఫాల మిద్వాయి శ్రవణయుగ్మం బుకారములు రెండు
గన్నులు ఋత్వయుగంబు చెక్కు లు లివర్ణద్వంద్వ ముభయదంతచ్ఛదములు
వక్రముల్ భుజములు వ్రకతమాక్షరంబులు కక్షములు సున్న లలితగళము
పటువిసర్గము లుగోభవసూచకంబులు కవర్గములు పాణికరరుహములు

తే. టాదు లైదును గూడఁ బృష్ఠము చతుర్థ, వర్గ ముదరంబు పంచమవర్గజములు
జఘన మంతస్థలిపులు నూష్మములు నంఘ్రు, లేనహూమణి కట్టివాగ్దేవిఁ గొలుతు. 392

క. అని వారిజాతసంభవు, వనితకుఁ బ్రణమిల్లి సుకవివరుఁ డీపద్యం
బునఁ జెప్పినట్లు న్యాసము, తనకుడికడ నొసలుగాఁ బిదపఁ జేయ నగున్. 393

## న్యాసప్రకారము.

అం శిరసి, ఆం లలాటే, ఇం దక్షిణకర్ణే, ఈం వామకర్ణే, ఉం దక్షిణనేత్రే, ఊం వామనేత్రే, ఋం దక్షిణకపోలే, ౠం వామకపోలే, ౡం ఊర్ధ్వోష్ఠే, ౡం అధరోష్ఠే, ఏం దక్షిణభుజే, ఓం వామభుజే, ఐం దక్షిణకక్షే, ఔం వామకక్షే, అం గళే, అః దక్షిణోత్తర స్తనాగ్రయోః, కం ఖం గం ఘం ఙం దక్షిణహస్తాంగుళిషు, చం ఛం జం ఝం ఞం వామహస్తాంగుళిషు, టం ఠం డం ఢం ణం పృష్ఠే, తం థం దం ధం నం ఉదరే, పం ఫం బం భం మం జఘనే, యం రం లం వం దక్షిణపాదే, శం షం సం హాం వామపాదే విన్యసేత్.

విప్రమాతృకాపూజామంత్రః విధిప్రదీపికాయామ్.

శ్లో. శ్వేతమాల్యాంబరధరాం శ్వేతరత్నవిభూషితామ్,
శ్వేతాబ్జవాసినీం విప్రమాతృకాం పూజయా మ్యహమ్.
అనేన వాగీశ్వరీధ్యాన ముక్తం తల్లక్షణం మంత్రరహస్యే ద్రష్టవ్యమ్.

వ. అకారము మొదలు ముప్పదియొక్క మాతృకలను నీమంత్రముచేత వేఱువేఱఁ బూజించునది. 394

సీ. వెలిపట్టుపుట్టంబు మలయజగంధంబు మాక్తికామలవజ్రమయము లైన
భూషణంబులు దెల్లపువ్వులు కర్పూరధూళిధూపంబు మధూకతైల
నీరాజనంబు ఖర్జూరపాత్రంబు సమన్వితశర్కరామసృణధేను
దుగ్ధాన్నమును భక్తితో సమర్పణ చేసి శ్వేతాబ్జకర్ణికావిష్టరస్థఁ

తే. దారకాకుందమందారధవళదేహఁ, బుస్తకసువర్ణవల్లకీహస్త విప్ర
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె. 395

రాజమాతృకార్చనమన్త్రః.

శ్లో. రక్తమాల్యాంబరధరాం రక్తరత్నవిభూషితామ్,
రక్తాబ్జవాసినీం రాజమాతృకాం పూజయామ్యహమ్.
అనేన వశ్యముఖీధ్యాన ముక్తమ్.
తల్లక్షణం ప్రపంచసారే ద్రష్టవ్యమ్.

వ. ఈమంత్రముచేతఁ బండ్రెండుమాతృకలను బూజించునది. 396

కవిగజాంకుశే:—

సీ. జిలుగునందుడుకావిచీరయుఁ గుంకుమగంధంబు పద్మరాగప్రవాళ
ఖచితంబు లగుపరిష్కారంబులును గెంపుఁగన్నియ గలపుసుంపువిరులు
ప్రసృతాలక్తధూపంబులు తిలబీజతైలదీపికయును ద్రామధుక
పూరితగోఘృతాహారంబు భక్తితో నర్పించి రక్తతోయజనివిష్టఁ
తే. గోకనదనిభలోహితఁ గోమలాంగిఁ, బ్రసవబాణేక్షుకోదండపాణి రాజ
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె. 397

వైశ్యజాతిమాతృకారాధనమన్త్రః.

శ్లో. పీతమాల్యాంబరధరాం పీతరత్నవిభూషితామ్,
పీతాబ్జవాసినీం వైశ్యమాతృకాం పూజయామ్యహమ్.
అనేన సిద్ధలక్ష్మీధ్యాన ముక్తమ్.

తల్లక్షణం మన్త్రార్ణవే ద్రష్టవ్యమ్:—

వ. ప్రతిమాతృకారాధనము నీమంత్రము చదువుచును జేయునది. 398

సీ. ఆతతబహుమాల్యపీతకౌశేయముల్ నవహరిద్రాలేపనంబు పుష్య
రాగగారుత్మత రత్నకీలితమండనంబులు పచ్చక్రొన్ననలసరులు
సాంద్రసౌరభహరిచందనధూపంబు బస్తాజ్యసహితదీపంబు రీతి
ఘటపరిపూరితక్షౌద్రోపహారంబు గడు భక్తి నర్పించి కనకనలిన
తే. కర్ణికాపీఠికాసీన గౌరగాత్రి, వనజకుట్మలాన్వితకరద్వంద్వ వైశ్య
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె. 399

## శూద్రమాతృకారాధనమంత్రః.

శ్లో. నీలమాల్యాంబరధరాం నీలరత్నవిభూషితామ్,
నీలాబ్జవాసినీం శూద్రమాతృకాం పూజయామ్యహమ్.
అనేన త్వరితాధ్యానముక్తం తల్లక్షణం మంత్రదర్పణే ద్రష్టవ్యమ్.

వ. శూద్రమాతృకల నన్నిటిని బూజించునపు డీమంత్రమును జెప్పవలసినది. 400

సీ. నీలవర్ణదుకూలచేలంబును లవంగమృగమదగంధంబు నగవిరోధి
రత్నవిభూషణరాజియుఁ గృష్ణపుష్పములు కాలాగురుసాలమూల
రచితధూపంబు నేరండబీజస్నేహనీరాజనంబును జారుకాంస్య
మయచషకాన్వితమధ్యమై వేద్యంబు నొసఁగి సద్భక్తిఁ బెంపొంది మదిని

తే. శ్యామపద్మనివిష్ట మేచకశరీర, శరధనుఃకాండధృతపంచశాఖ శూద్ర
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగుటరుదె. 401

వ. ఇది ప్రబంధోపక్రమం బింక నాసుధాకరకవిత్వమున కెట్లనిన. 402

తే. సభలను సమస్య లొసఁగినసమయమునను, మాతృకాపూజ కవుల కేరీతి నబ్బు
నపుడు వాగ్దేవతాధ్యాన మాత్మఁ జేసి, యాశువుగఁ జెప్ప నొప్పుఁ బద్యంబు లెల్ల.

## వాగ్దేవతాధ్యానముక్తమ్.

సీ. త్రయి వేణి మీమాంస తల వైద్యశాస్త్రంబు నును రోగమంబు కన్బొమలనడుము
కడపలి ప్రాఁబల్కు కణతలు శ్రౌతంబు తళుకుఁజెక్కులు నిరుక్తంబు శ్రుతులు
న్యాయంబు చుబుకంబు జ్యోతిషం బక్షులు శిక్ష గంధవహంబు స్మృతి రదములు
కావ్యంబు జివ్వ వ్యాకరణంబు పెదవులు గీతంబు గళ మలంకృతి కుచంబు

తే. లలపురాణంబు నడు మితిహాస మఱ్ఱు, కల్పము కరద్వయము రతికళ జఘనము
ఛంద మూరులు నాట్యలక్షణము పదము, లేవఁగామణి కట్టివాగ్దేవిఁ గొలుతు. 404

ఆ. అనుచు శారదాంబ నధరనిర్జితబింబ, భ్రమరవేణిఁ బద్మభవునిరాణి
సుకవిరాజకీరసురమహీరుహలతఁ, గొలిచి యాశుకవితఁ గూర్ప వలయు. 405

## ప్రబంధోపక్రమశుభకాలంబులు.

క. వెన నయనమాసపక్షది, వసవారభయోగకరణవర్జవిలగ్నా
భ్రభసరేక్షణము లరసి సద,వసరమునను మొదలు సేయ వలయుం గృతికిన్. 406

తే. సింహమున గురుఁ డున్న రాజీవబంధుఁ, డార్ద్ర మొదలుగఁ బదితారలందు నడువ
జీవకవు లస్తమయమును జెంది యున్నఁ, గావ్యసముపక్రమము సేయఁగాదు పతికి,

సీ. అబ్దంబు మొదలిదినాష్టకం బయన ర్తుమాసాదులను బంచవాసరములు
కవిబృహస్పతులు గ్రుంకకనుండుఁ బొడిచిన వెనుకను ముప్పొద్దుమనుయుగాదు
లగుదినములు సంక్రమాది రెండుపగళ్లు గ్రహణంబుతోలునాఁడు కామదహన
మునకు మీఁదను మూఁడుదినములు తిథ్యాదిఘటికాత్రయంబు బుక్షంబు మొదల
తే. నాడికాయుగ్మమును విలగ్నమున కాది, వెలసినవవాంశ మొకటియు విడిచిపెట్టి
చిక్కినప్పుడు శుభములు సేయ వలయు, ననుచు యవనుఁడు సంహితయందుఁ జెప్పె.
సీ. షష్ఠ్యంతమున నొక్కసంవత్సరము హోయనాంతంబునను బక్ష మయనమునకుఁ
గడపల దివసాష్టకము బుతుమాసావసానంబునను దివసంబు లైదు
రవిశశిగ్రహణాదివివిధమహోత్పాతముల కెల్లఁ దరువాత మూఁడునాళ్లు
సంక్రమాంతమున వాసరము తిథ్యంతంబునందు నాడీత్రితయంబు రిక్క
తే. కొనను బదిగడియలు లగ్నమునకుఁ దుదిని, గదయుసార్ధనవాంశంబు వదలి కావ్య
మునకుఁ దొలుతటిపద్యంబు నొగి రచింప, వలయు నక్కవి తక్కినవానియందు.
క. ఉదగయనంబునఁ జెప్పిన, సదమలకావ్యంబు పతికి సంపద లిచ్చున్
బదపడి యామ్యాయనమున, మొదలుకొనినఁ బ్రాణమునకు మోసముఁ దెచ్చున్.
తే. శ్రావణజ్యేష్ఠకార్తికచైత్రమాఘ, మార్గశీర్షకఫాల్గునమాధవముల
సకలశుభకర్మములు సల్పఁ జను నటంచుఁ, జెప్పిరి పరాశరాత్రివసిష్ఠమునులు. 411
తే. నింద్యములు భాద్రపద మను నెలయు శుచియు, సరవి ఝషచైత్రకర్కటశ్రావణములు
నధికమాసంబు పుష్యంబు నాశ్వయుజముఁ, గార్తికాది నేకాదశ ఘస్రములును
క. కావ్యమునకు నారంభము, కావ్యుఁడు సితపక్షమునను గావించిన నా
ధివ్యాధు లడఁగు విభునకు, ద్రవ్యక్షయ మగుసి తేతరంబున నైనన్. 413
క. దశమీద్వాదశ్యేకా, దశులను బంచమిని విదియతదియల హిమధా
మశశాంకసుతబృహస్ప, త్యుశనోవారములఁ గావ్య మొనరింపఁ దగున్. 414
తే. ఉభయపక్షములందుఁ ద్రయోదశియును, సప్తమియు దిననాథవాసరము నంత
రాయ మొనరించుఁ గృతిసమారంభమునకు, నితరతిథివారములు గూడ నెంచిచూడ.
క. లిపులను బూర్వాహ్ణంబున, నుపక్రమించిన శుభంబు లొసఁగును గావ్యం
బపరాహ్ణంబున సంధ్యల, క్షపలను దొరకొనిన సాధ్వసం బొనరించున్. 416
సీ. నందయు భద్రదినంబును జయయు రిక్తయును బూర్ణయు ననఁ గ్రమత నైదు
భంగుల దివసముల్ పదియేను నొప్పారు భూమిబీజాక్షరంబులకు నంద
వనబీజలిపుల కెల్లను భద్ర శిఖిబీజరాజికి జయ వాయుబీజములకు
రిక్త నభోబీజరేఖకుం బూర్ణయు నాదిగాఁ బంచసంఖ్యాస్వరములు

తే. రెండు దిన మొక్కటొక్కటి శిశుకుమార, రాజ్యవృద్ధమృతాఖ్యలఁ బ్రమదవిత్త
విజయభయలయదంబులై వీని నెఱిఁగి, వలయుఁ గృతిపతినామాదివర్ణమునను. 417

క. బాలాదిస్వరములకును, గాలము నాఱేసినాడికలు చేసి కృతుల్
వాలాయము నందాదుల, మేలగువేళల నుపక్రమింపఁ దగుఁ గృతుల్. 418

సీ. ఐదగు భూజలవహ్ని వాయునభస్తత్త్వములు పంక్తిగతశాస్త్రభూతశైల
పరిమితఘటికలఁ బగలును రేయును దినమున కైదుమాఱు దిరుగుచుండు
సూర్యేందుభౌమజ్ఞవారంబులను ధరాంభోగ్నివాతము లాది యగుఁ గ్రమమున
గురుశుక్రమందవాసరముల నాకాశతత్త్వంబు మొదలుగాఁ దనరు నైదు

తే. కార్యములఁ దత్త్వమున నుపక్రమము సేయ, ధన ముదకతత్త్వమున సుఖ మనలతత్త్వ
మున భయంబు మరుత్తత్త్వమున గదార్తి, గగనతత్త్వంబున మృతంబు గలుగుఁ బతికి.

సీ. నాడికాత్రయము వినాడికావింశతిమాత్రకాలములఁ గ్రమంబుతోడ
సత్త్వరజస్తమస్సంజ్ఞల వేళలు త్రివిధంబులై పద్మరిపుసురేజ్య
దినముల సత్త్వాఖ్యయును భౌమభృగువారముల రజోవేళయు జలజమిత్ర
బుధమందవాసరంబులఁ దమోవేళయు నాదిగా సూర్యోదయమున నుండి

తే. పదియు నెనిమిదిమాఱులు ప్రతిదినంబుఁ, దిరుగుఁ గావున నివి యెల్లఁ దెలిసి కవులు
భర్తరాశికి మైత్రి చొప్పడినవేళఁ, జెప్పుదురు కబ్బములు వానిఁ జెఱుచుకొనక. 420

తే. సత్త్వపరిపంథులు కుళీరచాపమీన, కన్యలు రజోభిధానులు కార్పివృషభ
మేషతులలు తమోమయులు మిథునసింహ, ఘటమృగంబులు చుట్టలు కడమ లెల్ల. 421

తే. వైష్ణవత్రయమునను బూర్వత్రయమున, మిత్రపూషాశ్వినుల భాస్కరత్రయమున
ధాతృపట్కనిశాచరతారకలను, గావ్యసముపక్రమముఁ జేయఁ గలుగు శుభము. 422

తే. వజ్రశూలవ్యతీపాతవైధృతులను, గండపరిఘాతిగండవిష్కంభములను
బదియు మూఁడవదానను బ్రతుకు నాస, సేయుహాని శుభంబులు చేయఁ బోరు. 423

క. బవ మొదలగు నాలింటను, నవి కబ్బ ముపక్రమింప ఘనతరవిభవం
బవు భద్రాముల నేనిటఁ, దివిరి మొదలు సేయ దొడ్డతెవులు జనించున్. 424

తే. వ్యాఘ్రపలత్తలు క్రాంతియోగావయోగ, దుర్ముహూర్తములును త్యాజ్యదోషములును
దుష్టచంద్రోపబలములు దొరలునపుడు, కృతికిదొరకొనునట్టిదుర్గతియుఁ గలదె. 425

తే. తనకు భర్తకు నష్టమద్వాదశారి, జన్మములు గానిశుభఖేటసదనములను
మొదలు సేయఁగఁ దగుఁ గబ్బమునకు గ్రహము, లష్టమంబున లేకుండ నరసి సుకవి.

తే. పాపు లాఱింట మూఁటను బదునొకంట, సౌమ్యులు ధరాగ్నిగతదిశాజలజగర్భ
మునిగృహంబుల నుండంగ మొదలుకొనినఁ, గబ్బములు గడతేఱు విఘ్నములు లేక.

క. బుధుఁ డినుఁ గూడనివేళల, బుధదినమున బుధవిలగ్నమున బుధదృష్టిన్
బుధహోరను గావ్యములకు, బుధవర్యు లుపక్రమింపఁ బూనుదు రెపుడున్. 428

## సారస్వతౌషధంబులు.

తే. బ్రాహ్మి బోడతరంబు పిప్పలియు వసయు, శుంఠియు సమంబులుగఁ దూఁచి చూర్ణఁ జేసి
ప్రతిదినము రేపకడ సగబాలు తేనె, గలిపి గూరకెత్తు దినిన సూక్తులు ఘటించు. 429

బ్రాహ్మి యన మండూకబ్రహ్మిపేరు.

సీ. కరకకాయలమీఁదఁ గలుగుబబ్బరియును పిప్పలిమూలంబు పిప్పలీఁగ
బ్రాహ్మియు శుంఠియు బాసంచివిత్తనములు నపామార్గము నెండవివేళ్లు
వాయువిళంగంబు లాయష్టిమధుకంబు సన్నపిప్పలియు వచ్చప్రసముద్ర
పొడవిత్తనంబులు బోడతరంబును పలమారితుంగముస్తలును వసయు
తే. సమములుగఁ దూఁచి పొడి చేసి సంతతంబు, ప్రొద్దునను లేచి నేతితో బుద్దఁ జేసి
కర్షమాత్రంబు భక్షింపఁ గలిగెనేని, గడియ కొకపద్యశతకంబు నుడువు టరుదె. 430

సీ. చెంగల్వకోష్టును జీలుతపిప్పలియును మంచిమయూరమషుఁబోట్లు మానిపసపు
మైపూఁతపసపును మధుకంబు సైంధవలవణంబు చిత్రమూలంబు బరడు
జీలకఱ్ఱయు శుద్ధి చేసినశుంఠియు సమభాగములు గాఁగ సంతరించి
చూర్ణంబు గావించి శుభ్రపటంబుపై రాచి పూరించిన రాలినట్టి
తే. పొడుము నూతనఘటములో నిడి ప్రభాత, సమయమునఁ బ్రత్యహంబు నాజ్యమున నుడిపి
వేసరక చిన్నమొత్తు సేవించువరుని, నాలుకను గాపురం బుండు నలువచెలువ. 431

## కందద్వయరుగ్మవతికమలవిలసితగర్భకౌంచపదవృత్తము.

ద్వారవతీనాథా సదుదారా, తరుణధనశీకరధరనుతనామా
మారమణీధామా సుకుమారా, మరుదధిపతిరిపుమదగిరిశంబా
సారసనేత్రా సత్యవిచారా, శరరుహాభవముఖసకలసురేశా
శూరకులా తేజోజితసూరా, సురవరమణినిభసురుచిరదేహా. 432

## గర్భప్రథమకందము.

క. ద్వారవతీనాథా సదు, దారా తరుణధనశీకరధరనుతనామా
మారమణీధామా సుకు, మారా మరుదధిపతిరిపుమదగిరిశంబా. 433

## ద్వితీయకందము.

క. సారసనేత్రా సత్యవి,చారా శరరుహాభవముఖసకలసురేశా
శూరకులా జోజిత, సూరా సురవరమణినిభసురుచిరదేహా. 434

### గర్భరుగ్మవతీవృత్తము.

ద్వారవతీనాథా సదుదారా, మారమణీధామా సుకుమారా
సారసనేత్రా సత్యవిచారా, శూరకులాతేజోజితసూరా. 435

### గర్భకమలవిలసితవృత్తము.

తరుణధవళకరధరనుతనామా, మరువధిపతిరిపుమదగిరిశమ్బా
శరరుహాభవముఖసకలసురేశా, సురవరమణినిభసురుచిరదేహా. 436

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్రభారద్వాజగోత్రకామేపల్లిపురమందిరనందనందనచరణారవిందవందనాఖిలాషమనీషాప్రాభవవెంగనార్యతనూభవ విద్యావిశేషసురాచార్య కాకునూర్యప్పకవివిరచితంబైనయాంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణసూత్రంబులనువర్ణసంజ్ఞలును వర్ణవృత్తిస్థానంబులును శుద్ధాంధ్రకలిపివిలేఖనక్రమంబులును బంచాశద్వర్ణనిర్ణయంబును బ్రాకృతోనాక్షరపరిగణనయు నాంధ్రభాషావర్ణసంఖ్యయుఁ దత్తద్వర్ణభేదంబులును గావ్యాదిగ్రామ్యవర్ణంబులును నాయకాక్షరకూటంబులును గృత్యాదివర్ణద్వయయోగఫలంబులును సంయుతాక్షరవిశేషంబును శ్రీకారప్రభావంబును గృతిముఖప్రశస్తంబులును దత్తత్స్థానప్రయోగనిషిద్ధాక్షరంబులును దోషప్రభావంబును గుణావగుణబాహుళ్యబలంబును మాతృకార్చనవిధానంబును శుభకాలంబులును సారస్వతౌషధంబులును గల వర్ణపరిచ్ఛేదం బనుద్వితీయాశ్వాసము. 437

శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

# అప్పకవీయము.

## తృతీయాశ్వాసము.

శ్రీశైలభ్రమరాంబా
ధీశేశానీవిదిజ్మపీఠతలవిలస
త్కాశీసమతెంగడనగ
రీశమనాశానివేశ రిపుజననాశా. 1

క. అఘధారు శబ్దశాసనుఁ, డవనిఁ గవియుగ్మున కాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పిన యాం, ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

క. ఇమ్ముగ వర్ణపరిచ్ఛే, దమ్మునఁ జెప్పంగఁబడియెఁ దగ నేకశ్లో
కమ్మున ముఖ్యవళిప్రా, సమ్ములు సంక్షేపములుగ సామజవరదా. 3

మూ. సూ—ఆద్యో వళి ర్ద్వితీయో వర్ణః ప్రాసోత్ర పాదపాదేషు,
స్వస్వచరణేషు పూర్వః ప్రాస స్సర్వేషు చైక ఏవస్యాత్.

వ. ఈశ్లోకం బొక్కటి యొకసూత్రం బయ్యె నది యెల్ల నిందు వివరించెదను. 4

క. నరణచరణమున కాద్య, క్షరములు వళు లయ్యె నవియె క్రమ్మఱఁ దత్త
చ్చరణములలోనఁ జెప్పిన, యిరవులఁ బొందింప వలయు నెల్లకృతులలోన్. 5

తే. విరతి, విశ్రాంతి, విశ్రామ, విశ్రమములు, శ్రాంతి, విరమణ, విరమ, విరామ, యతులు
ననఁగ నివి తొమ్మిదియు వళి కాఖ్య లయ్యె, భవ్యసత్ఫలా యామ్యభాగగేహ. 6

క. భీమన పది చెప్పె ననం, తామాత్యుఁడు చేసె వెనుక యతు లిరువది నా
ల్గామీఁదఁ గొందఱు కవి, గ్రామణు లిరువదియు నేడు గావించి రొగిన్. 7

ఆ. పూర్వకవులలక్ష్యములు గూర్చి సత్కవి, జనము లవు నటంచు సమ్మతింప
విశ్రమంబు లేను, విరచింతు నాలుగు, పదులమీఁద నొకటి విదితముగను. 8

## యతిభేదములు.

క. స్వరయతులు వ్యంజనాక్షర, విరతు లుభయవళులు ప్రాసవిశ్రాంతులు నాఁ
బరికింప నాల్గుదెఱఁగుల, విరమణములు వెలయుచుండు విహగతురంగా. 9

## అందు స్వరవళు లెట్టి వనిన.

తే. రసను స్వరమైత్రివళులు స్వరప్రధాన, వళులు లుప్తవిసర్గకస్వరవళులును
ఋవళి, ఋత్వసంబంధంబు ఋత్వసామ్య, వృద్ధు లన స్వరవళులేడు విధము లయ్యె.

## స్వరమైత్రివళులు.

తే. అద్వయమునకు వక్రతమద్వయంబు, నిద్వయమునకు ఋయుగంబు నెద్వయంబు
నుద్వయమునకు నంత్యవక్రద్వయంబుఁ, జెల్లు స్వరమైత్రివళు లన శేషశయన. 11

## అకారయతులు.

ఆ. అబ్జపత్రనేత్ర యార్తావనచరిత్ర, యాతతాయిజైత్ర యైంద్రమిత్ర
యైందవప్రగోత్ర యౌర్వశేయస్తోత్ర, యనుచుఁ జెప్ప నొప్పు యతులు కృష్ణ. 12

## ఇత్వవళులు.

ఆ. ఇందువంశసోమ యీశ్వరీనుతనామ, యీడితాంగధామ యృషభభీమ
ౠక్షజాభిరామ యెటు లైన మాభామ, యేడఁ గటాక్ష ముంచి యేలు మనఁగ. 13

## ఉద్వారావము.

ఆ. ఉరగరాజశాయి యూర్ధ్వవిష్టపదాయి, యూర్జితోరుకీర్తియొడలి కార్తి
యొదవ కుండఁ బ్రోచి యోలి దాసునిఁ గావి, చేరి కనకకశిపుఁ జీరి తనఁగ. 14

## స్వరప్రధానవళులు.

క. తెలిసి పదాంతగతాక్షర, ములతోఁ బైశబ్దములకు మొదలఁ గలుగున
చ్చులు గూర్చినసంధుల క, వ్వల స్వరములె నిలుచు నుభయవళులను దక్షా. 15

తే. అతులగుణధామ భానువంశాబ్ధిసోమ, యినతనూభవమిత్ర లంకేశజైత్ర
ఉరుగుణకలాప శకలీకృతోగ్రచాప, నాఁగ నిట్లు స్వరప్రధానవళు లొప్పు. 16

## లుప్తవిసర్గస్వరవళులు.

తే. దైవభాష నదంతసాంతములమీఁద, నత్తు మొదలను గలశబ్దమతుకు వేళ
నమరు నోత్వంబునకుఁ జెల్లు నయహాలిపులు, జగతి లుప్తవిసర్గకస్వరవళు లన 17

తే. అంబుదశ్యామ తవకింకరోహ మనఁగ, యామినీచరగర్వతమోర్క యనఁగ
హరిసుతుండును నీవు నన్యోన్యమిత్రు, లయి ప్రవర్తింతు రనఁగ లక్ష్యంబు లయ్యె. 18

మరున్నందనశతకమునందు:—

శా. కోపాటోపము గుప్పిగంతులు నిజాకుంఠీభవచ్ఛౌర్యశౌ
ర్యాపాండిత్య మయారె నీకును నమస్కారంబు లంకాపురీ
పాపగ్రంథికులాంగనాకుచతటీపైతాపతద్గ్రాహిహాబా
హాపాటచ్చర రామదాస తవ దాసోహ మ్మనన్నందనా. 19

సుభద్రాపరిణయమునందు.—

శా. తాసైరింప కపర్ణ యుండఁగ భవద్గర్భంబునం దాల్చి తే
జోసహ్యున్ శరజన్ముఁ గాంచి యలనీహారక్షమాభృత్కుమా
రీసాపత్న్యము గన్న మోహపుపురంధ్రీరత్నము న్నీవ కా
దే సర్వజ్ఞున కేల నిన్నుఁ దలపై నెక్కించుకో జాహ్నవీ. 20

ఉద్యోగపర్వమునందు:—

ఉ. దైన్యము దక్కి మాత యుచితంబుగఁ బాండునృపాలుపాలు రా
జన్యవరుండు ధర్మజుఁడు సమ్మతి వేఁగడి నన్న లోకసా
మాన్యవిధిం దగంగ గరిమంబున నిచ్చినఁ బుచ్చికొంద మ
న్యోన్యవిరుద్ధభాషణము లాడినఁ దత్ఫల మాతఁ డందెడిన్. 21

ఋవళి.

క. ఇత్త్వోత్త్వంబులఁ గలయుక, ఋత్వంబును ఋవళి యనఁగ రేఫముతో మి
త్రత్వంబు నెఱపు నెట్టిమ, హ ర్త్వ మొయట్ల నగుఁ గామలం దున్నపుడున్. 22

క. రతివల్లభజనక విని, ర్జితకనకవిలోచనాఖ్య ఋగ్యజురాది
శ్రుతిచయగోచర వాహీ, కృతఖేచరకులలలామ రిపుజనభీమా. 23

సభాపర్వమునందు సీసపాదము:—

ఋత్విజుం డని విచారించి పూజించితే ద్వైపాయనుం డుండ ధర్మయుక్తి. 24

విజయవిలాసమునందు:—

ఉ. అణిమెఱుంగు ముత్తెపుటొయారపు ముగ్గులు రత్నదీపికా
శ్రేణులు ధూపవాసనలు వ్యాప్యనిరంతరవాద్యఘోషము
ల్రాణఁ బొసంగఁ బ్రోలు మిగులంగను విం దొనరించు నిత్యక
ళ్యాణముఁ బచ్చతోరణము నై జను లందఱు నుల్లసిల్లఁగాన్. 25

ఋత్వసంబంధవళులు.

తే. సారిదిఁ గాదులఁ గలవ్రుసుదుల కెల్ల, ఋత్వమిత్రంబు లగు నచ్చు లెనయు నైదుఁ
జెల్లు హాయలును స్వరమైత్రిఁ జెందునపుడు, వెలయు నివి ఋత్వసంబంధవళు లనంగ.

ఆ. ఇనతనూభవుండు వృషదశ్వసుతు నేసె, ఋభునదీసుతుండు కృష్ణు నేసె
నేమి చెప్ప నపుడు దృఢశక్తిశల్యుండు, హీనబలునిఁ జేసె వృష్ణికులుని. 27

జైమినిభారతమునందు సీసగీతి:—

తే. తండ్రితరమునఁ బెనిమిటితరమునందు, వీసమంతయుఁ బుణ్యంబుఁ జేసి యెఱుఁగ
వార్ధకంబున నిం కేల నట్టితోడుసు, కృష్ణు దర్శింప నున్న నా కేమి చిక్కు. 28

మనుచరిత్రమునందు:—

సీ. తీర్థసంవాసు లేతెంచినా రని విన్న నెదురుగా నేగు దవ్వైన నైన
నేగి తత్పదములఁ గెరఁగి యింటికిఁ దెచ్చుఁ దెచ్చి సద్భక్తి నాతిథ్య మిచ్చు
నిచ్చి యిష్టాన్నసంతృప్తులఁ గాఁ జేయుఁ జేసి కూర్చున్నచోఁ జేర వచ్చు
వచ్చి యిద్దరఁ గల్గువనధిపర్వతసరిత్తీర్థమాహాత్మ్యము ల్దెలియ నడుగు. 29

నృసింహపురాణమున సీసపాదము:—

ఏదేవులీల లై యొనఁగుజగంబులు సృష్టిరక్షాసమాపేక్షఁ బరఁగు 30

ఆముక్తమాల్యదయందు:—

చ. హితులు భిషగ్గ్రహజ్ఞబుధబృందకవీంద్రపురోహితుల్ హితా
హితులు ధనార్జనాదినృపకృత్యనియుక్తులు వెండి కేవలా
హితులు దశాదశార్పితసమృద్ధరమాచరణేచ్ఛ లౌట నా
హితమును నట్ల కాఁ జతురవృత్తిఁ జరించుట నీతి యేలికన్. 31

సుభద్రాపరిణయమునందు:—

తే. చెఱకువిలుకానిబారికి వెఱచి నీదు, మఱుఁగుఁ జొచ్చితిఁ జేపట్టి మనుపు నన్నుఁ
బ్రాణదానంబుకన్నను వ్రతము గలదె, యెఱుఁగవే ధర్మపరుఁడవు నృపకుమార. 32

ఎడవల్లి పర్వతన్న చాటుధార:—

మ. రణరంగంబున నీశితాసి యరినోరం బూరి గైకొన్నఁ దా
నణుమాత్రంబును వానిపైని దెగ దాహా చిత్ర మూహింపఁగాఁ
దృణమే కావలె దారికట్టు మొన కట్టిద్ధారుణీమండలీ
ప్రణుతప్రాభవ కందనోలిపురగోపాలా క్షమావల్లభా. 33

## ఋత్వసామ్యవళులు.

గీ. వట్రువఁ జెంది తమలోన వ్యంజనంబు, లన్నియును గూడు ఋత్వసామ్యవళు లనఁగ
వృష్ణివంశాబ్ధిసోముఁ డై పృథివిఁ బుట్టి, మృతునిఁ గావించెఁ గంసునిఁ గృష్ణుఁ డనఁగ.

విష్ణుచిత్తీయమునందు సీసగీతి:—

తే. తిరుగుదు రయూరె సురపురి సురల మరిగి, బహుళహాలనాలభరితకల్హారిగనగర
నగరపురవరపరివృఢజవనయానన, వృత్తిఁ భవవని ననిఁ దెగి కృష్ణరాయ. 34

మ. గృహసమ్మార్జనమో జలాహరణమో శృంగారపల్యంకకా
వహనంబో నవమాలికాకరణమో వాల్లభ్యలభ్యధ్వజ
గ్రహణంబో వ్యజనాతపత్రధృతియో ద్రాఘిష్ఠకాదర్పమో
నృహరీ వాదను తేల నేర యిటులన్ నీకిచ్చెదం బాత్రముల్. 35

వృద్ధిసంధులు.

క. తలకట్టులపై నంస్కృతి, గులుఁగ నిదియుపదాదివక్రములకు వసుసతో
నెలకొనువక్రతమంబుల, కిల నుపనూరుఁ బొల్లుచుండు వృద్ధివలు లనన్. 36

తే. ఇభభయవిదార సర్వలోకైకవీర, [illegible] జితైణహస్త
ఉదధిజాశ్రితవక్ష భక్తాఘరక్ష, [illegible] యనఁగ. 37

ఏత్వమునకు విష్ణుచిత్తీయమునందు:—

మ. గుబగుం [illegible] తెల్లనల్లనో
త్కరమును గూడఁ [illegible]
గిరము నైక్త [illegible] మాయి న్నాక మేఁ
కెరుపుంగుంపు [illegible]. 38

ఐత్వమునకు విరాటపర్వమునందు:—

ఉ. ఆకమలాక్షి [illegible]
నైకపరాయ [illegible]
స్వీకృతలోకుఁ బట్టుకొఁ జేటు [illegible] కెన్నియున్
గా కెటు లుండు నిట్టియనగా [illegible] నవ్వునే. 39

ఓకారమునకు భాస్కరరామాయణమునందు:—

శా. నీకంఠార్పితకాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
కాకన్సంచయకాళరాత్రి [illegible] కాలాహి [illegible]
న్యాకారాగతమృత్యు [illegible] జనకకన్య న్వేగ నొప్పించి లో
కైకత్రాణుని రాముని [illegible] గా కొండిదన్. 40

ఔకారమున కయ్యలరాజురామభద్రునిచాటుధార:—

క. రాజమనోజా విద్యా, భోజా [illegible] కల్పభూజా రిపుసం
క్షాజా వైభవవిజితబి, డౌజా రవితేజ గుత్తియప్పలరాజా. 41

ఇవి యేడును స్వరయతిభేదంబులు.

వ్యంజనాక్షరవిరతు లెట్టి వనిన.

సీ. క్రమమునఁ బ్రాణివర్గజబిందుతద్భవవ్యాజవిశేషసమాహ్వయములు
మహి ననుస్వారసంబంధానునాసికాక్షరనువిభక్తి ముకారయతులు
నొగి మఱ ర్ణవిరామములు ఋజుప్రత్యేకభిన్నైకతరము లభేదవిరతు
లోలి నభేదవర్గోష్మవిశ్రాంతులు సరససంయుక్తవిశ్రామములును
తే. గరిమ నంతోష్మసంధివికల్పసంధి, విరమములు నాఁగ వ్యంజనాక్షరవిరతులు
నిఖిలసుకవిప్రయోగము ల్నెమకి చూడ, నేకవింశతిభేదంబు లెఱుఁగ వలయు. 42

ప్రాణివిరామము.

తే. ప్రాణములు నాఁగ స్వరసమాహ్వయము లయ్యె, నవికలిమిఁ జేసి హల్లులు ప్రాణులయ్యెఁ
బొల్లుహల్లుల నచ్చులు పొందకునికిఁ, బ్రాణు లని పల్కఁ గూడదు వాని నెందు. 43
తే. వ్యంజనంబులు స్వరమైత్రివలనఁ దమకుఁ, దాము ప్రాణివిరామాభిధానములను
బొంది మూఁడుతెఱంగులై చెల్లుచుండు, వాని నెఱుఁగక కృతి సేయ వలను గాదు.
క. చెలులు తలకట్టు లాదా, పులు నైత్వోత్వములు మిత్రములు గుడిగనయుక్
సుళిగనయు నేత్వయుగమును, జెలు వగుమట్టులు ద్వివిధశృంగాత్వమ్ముల్. 45
సీ. కలశాబ్ధిగంభీర కాంచనానలధీర కాళియోరగవైరి కైటభారి
కైలాసపతిమిత్ర కౌశికస్తుతిపాత్ర కిల్బిషార్దసురేంద్ర కీర్తిసాంద్ర
కీలాలరుహనాభ కృష్ణజీమూతాభ కృతవర్మతో నేగి కెలను లాగి
కెరలి చైద్యుఁడు సూడఁ గేకయు ల్గానరాఁడఁ గుండినేశునిపట్టిఁ గూడ ముట్టి
తే. కూర్మి నలకేల సింగంపుఁగొదమలీలఁ, గొని శతాంగంబుపై నుంచి కోర్కె మించి
ద్వారకకు వచ్చునీవైభవంబుఁ బొగడ, శక్యమే యనఁ గాను లక్ష్యంబు లయ్యె. 46

వర్గయతులు.

ఆ. శబ్దమాత్రములను జగతి నేకస్థాన, సంభవంబు లగుచు సంధివేళఁ
గలసవర్ణసంజ్ఞఁ దలపోసి యతులకుఁ, గూర్ప వచ్చు మఱియుఁ గొన్నికృతుల. 47
క. తమతమయనునాసికవ, ర్ణములు విడిచి వెనుకలిపులు నాల్గును దమలోఁ
దమకు నర లేక నిలిచిన, నమరాహితదమన వర్గయతు లనఁ బరఁగున్. 48
ఆ. కంధిమధ్యగేహ ఖండితారిసమూహ, ఖంజనాభదేహ గానమోహ
గరుడపక్షివాహ ఘనవాహజస్నేహ, భర్గవినుత యనిన వర్గయతులు. 49
వ. తక్కిన నాలుగువర్ణములకు నీతీరున నే యని తెలిసికొనునది. 50

## బిందుయతులు.

క. పనిఁ బూని నిలుచుఁ దమతమ, యనునాసికములకు బిందుయతులను వెనుకన్
గనుపట్టు నాల్గులిపులను, బెనుసున్నలు డాసి తమకుఁ బిఱుఁదఁ గదియుచోన్.

తే. జ్ఞానవేద్యాయ తప్తకాంచనవిభూష, ణాయ మేచకవర్ణకంఠప్రియాయ
నగధరాయ నమోస్తు సౌందర్యవిజిత, మనసిజాతాయ గోపడింభాయ యనఁగ. 52

## తద్భవవ్యాజవిశ్రమములు.

సీ. విజ్ఞానమునకు భావింప విన్నాణంబు విజ్ఞాపనమునకు విన్నపంబు
సంజ్ఞకు సన్న యజ్ఞమునకు జన్నంబు నాజ్ఞప్తి కానతి యాజ్ఞ యాన
యని యిట్లు సంస్కృతవ్యవహారమధ్యాపనానంబుల ద్వితీయసరళమునకు
నడుగునఁ గలతాలుజానునాసికములు తద్భవంబున ద్రుతత్వంబు గాంచి

తే. వెలయుటను దద్భవవ్యాజవిశ్రమగున, జరిగి నణలకు రెంటికి జ్ఞా తనర్చు
జ్ఞానిచేతోంబుజాతశోణకర యనఁగ, జాతివిద్వేషినృపనాశనకర యనఁగ. 53

గణితమునందుఁ బావులూరి మల్లన్న:—

ఉ. శ్రీనిధి యైనశిష్యునను జిష్ణునకున్ మఱి సూర్యదేవునిన్
ధీనిధిఁ బోలనార్యులను దేవునకున్ రవితుల్యు లైనయా
సూనుల నెల్వురం బడసె సూరజనస్తుతుఁడైన భారతీ
జ్ఞానులఁ బద్మగర్భునిసనంబులు నాలుగుఁ బోలువారిలోన్. 54

## విశేషవళులు.

తే. ప్రౌఢకవులు కొందఱు జ్ఞకారంబునకును, బ్రథమవర్గంబుతోడియుకారమును నాల్గు
నిడుమురు ప్రబంధముల నొక్కయెడ విశేష, వళు లనుచు సోమయాజులు వాడుకొనిన.

## శాంతిపర్వమునందు.

క. జ్ఞానము కేవలకృప న,జ్ఞానికి నుపదేశసిద్ధిఁ బ్రకాశము సేయం
గా నది సకలధరిత్రీ, దానంబునకంటె నధికతరఫలద మగున్. 56

## అనుస్వారసంబంధయతులు.

ఆ. ఆదిపూర్ణయుతము లై టతవర్గాక్ష, రములు తుదను గలుగువాలు దక్కఁ
బొసఁగు నొకటి కొకటి భువి ననుస్వారసం, బంధయతులు నాఁ బ్రబంధములను. 57

మనుచరిత్రమునందు:—

శా. శీలంబుం గులము న్శమంబు దమముం జెల్వంబు లేఁబ్రాయముం
బోలం జూచి యితండు పాత్రుఁ డని యేభూపాలుఁ డీవచ్చినన్

సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు మాన్యక్షేత్రముల్ వేడ్కఁజేం
దాలం బండు నొకప్పుడుం దలఁగి దంటుం బాడియుం బంటయున్. 58

**రావిపాటితిప్పరాజుచాటుధార:—**

మ. సరిచేసై రిపు డేల భాస్కరులు భాషానాథపుత్రా ననుం
ధరయం దొక్కఁడు మంత్రి యయ్యె నినకొండగ్రామయామాత్యభా
స్కరుఁడో యా నయినన్ సహస్రకరశాఖల్ లేవి యున్నవే
తిరమై దానము సేయుచో రిపుల హేతిన్ వ్రేయుచో వ్రాయుచో. 59

**ఆముక్తమాల్యదయందు:—**

మ. దవఘర్మంపుతమంబులోఁ దమరిసప్రస్యంబు పంకేజబాం
ధవభానుప్రతతుల్ వాఁడుపఁ గుయి వట్రన్ స్వల్పగానోప్పుకరా
పవితానంబులఁ జూడఁజూడఁ బుడమిం బాతప్తి పై పిప్పలై
యవసం బంచుల నాడఁగా నెగసె వాతాళి గ్రాజశ్చ్రక్రముల్. 60

అనునాసికాక్షరయతులు.

తే. అల ద్రుతంబునకును మధ్యమానునాసి, కములకును జెల్లు ననునాసికయతు లనఁగ
డాపలను బూర్ణములు గల్గుటనెడఫలము, లెడఫలము గ్రమంబున దానవారి. 61

క. మనుసంతతిమండన భం, డననిర్జితకామ రిపుర్వశరనాయకహం
డన పద్మస్యందనసం, దన నిలిచిన గ్రమనాదులు, తేఁ, గీ. 62

కిష్కింధాకాండమునందు.

క. బలవంతుఁ డైన వాలికిఁ, దలఁచుమఁ గిష్కింధ వసుధ త్వరతో నలుద
స్కులకుం బాటి మహీమం, డల మెల్లను జూచినాఁడ నాఁడు నరేంద్రా. 63

**రాజశేఖరచరిత్రమునందు:—**

మ. కలమాన్నంబు ఘృతంబుఁ బాయసము శాకవ్రాతముల్ పిండిపం
టలు బాల్తేనియ జున్ను వెన్న యుడి మాధాన్యక్కరల్ చక్కెరల్
ఫలముల్ పానకముల్ రసాయనములుం బర్ణాదులుం ద్రాక్షగా
యలు బజ్జుల్ దధిపిండఖండములు సంబారవ్రజంబుల్ వెసన్. 64

**పరమయోగివిలాసమునందు సీసపాదము:—**

నిగమచోరకుని ఖండించినయలఁతిమోము యబ్ధిఁ గిరి మోచినట్టియలఁతో. 65

**చిత్రభారతమునందు:—**

తే. వకులవనదేవులార ఖండనపటిష్ఠు,లార సౌందర్యలక్ష్మీకుమారులార
పోయితిరె మీరు నేఁడు నాపొందు విడిచి, యనుచు పిలిచించు నలుదిక్కు లాలకించు.

హారిశ్చంద్రోపాఖ్యానమునందు సీసపాదము:—

పల్లవారుణజటాపటలభారముతోడ నవ్యపలాశదండంబుతోడ. 67

### మువిభక్తియతులు.

తే. పున్నపుంసకతత్సమంబులకడపలఁ, దత్సమాంధ్రదేశ్యశబ్దములతుదలఁ
గదిసినమకారశృంగముల్ కావ్యములను, బొసఁగు మువిభక్తియతు లనఁ బుధబుధులకు.

తే. పుష్కరము సూక్ష్మమధ్యముగ నొనర్చె, ఫుల్లపుంకేరుహము వక్త్రముగ నొనర్చె
బొండుమల్లెలు పరహాసముగ నొనర్చె, భోజనృపనందనకు నిక్కముగ నజుండు. 69

ఆదిపర్వమునందు:—

క. ఎట్టివిశిష్టకులంబునఁ, బుట్టిన సదసద్వివేకములు గలిగినఁ దాఁ
గట్టినకర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్. 70

### ముకారయతులు.

క. హెచ్చరికను బుధబుధులకు, నచ్చుపుమకొమ్ముతో మహాకవులాదిన్
మెచ్చులుగ నిలిపి రచ్చట, నచ్చటను ముకారయతు లటంచును గృతులన్. 71

వసంతవిలాసమునందు:—

క. అత్తఱి విటనాగరికులు, చిత్తమున వసంతకేళి చిగురొత్తంగా
మొత్తములు గట్టి తప్పక, ముత్తెపుఝల్లరులతోడ బుల్పటకొమ్ముల్. 72

శ్రీరంగమాహాత్మ్యమునందు:—

చ. పరిచయుఁ గాఁగ నేల నిరపాయచిత్రునిఁ బాపకానన
స్ఫురదురువీతిహోత్రుని సముజ్జ్వలమేరుసమానగాత్రునిన్
బరమపవిత్రునిన్ మునిసుపర్వవరస్తుతిపాత్రుని న్నమ
హారఫలశేముషీకబలితాంబుజమిత్రుని వాయుపుత్రునిన్. 73

హారిశ్చంద్రోపాఖ్యానంబున ద్విపదము:—

ముందు మీ రెఱిఁగినభూతలాధీశు, లందు రాజ్యంబుఁ బోనాడె క్రమ్మఱను. 74

### మవర్ణవిరామములు.

సీ. మర్దితదైత్యసంయమిమనోబ్జాదిత్య మహితమేఘాభ సంరక్షితేభ
మాయాప్రవర్తి సంలబ్ధకర్మలక రిపుకంఠహారి సురపకంఠసుహారి
మందరధైర్య వంశనినాదచాతుర్య మాభూప యువతిపుంజమండగోప
మంజులస్వాంత కంసధరాపరకృతాంత స్మరహరారాధ్య సింహాసిభమధ్య

తే. యనుచుఁ జరమానునాసికంబునకు నిట్లు, గ్రాలుఁ గృతుల మవర్ణవిరామము లన
దండిసున్నలు దాపల నుండ నేని, పెలుచ నంతస్థములు నూష్మములును గృష్ణ. 75

భీమనచాటుధార:—

చ. గరళపుముద్ద లోహ మవగాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొల్మి యురగాధిపుఁ డూరలు పట్టుకార్లు ది
క్కరటిశిరంబు దాయి లయకాలుఁడు కమ్మరి వైరివీరసం
హరణగుణాభిరాముఁ డగు మైలమభీమనఖడ్గసృష్టికిన్. 76

అనంతునిఛందమునందు:—

తే. యరలవలు శషసహలును నాదిబిందు, యుతము లై మకారవిరామయుక్తిఁ దనరు
మారుతాత్మజుఁ డగిదిసంయమి యనంగ, మదనజనకుఁడు దనుజసంహారుఁ డనఁగ. 77

ఋజుయతులు.

తే. మొదలియంతస్థవర్ణంబు తుదిని బొదలు, నూష్మమును ఋజుసంజ్ఞచే నొకటికొకటి
యతు లగు నపారశూరసంహార యనఁగ, హారముఖార్చితపాదతోయజ యనంగ. 78

ప్రత్యేకయతులు.

తే. ఉత్తరపదాద్యలిపి లోప మొదవకుండు, తానిఁ బ్రత్యేకయతి నాఁగఁ దనరుచుండు
నరయ శార్ఙ్గంబు నాకచేతముగయము నాఁగ, దివ్యచాపంబు శూలిచేతది యనంగ. 79

భిన్నయతులు.

తే. గుణుసుపైఁ గ్రియునడుమ నాగుణుసు వచ్చి
భిన్నయతి యగు రానిచోఁ బెఱయతి యగు
నెదను లచ్చిని హరి ధరియించె ననఁగ
రిపుల నెల్లను గోర హరించె ననఁగ. 80

విజయవిలాసమునందు:—

ఉ. చిత్తజుఁ డగ్గితూపు మొనఁ జేసినఁ జేయఁగ నిమ్ము పై ధ్వజం
బెత్తిన నెత్తనిమ్ము వహియించెదఁ గల్గినమాట కట్టిగా
నుత్తరశాయతేక్షణకటాక్షవిలాసరసప్రవాహముల్
కుత్తుకబంటి తామరలకుం దలమున్కలు గండుమీలకున్. 81

ఉ. చెట్టతనంబునన్ జనకుజీవన మంతయు వెళ్లి పుచ్చి తోఁ
బుట్టినయాపెయిల్వెడిచి పుట్టినబిడ్డనికిం బగైన నీ
యిట్టినికాటకృత్యమున కెవ్వఁడు రోయక సమ్మతించు నీ
వెట్టిప్రదోషవేళ జనియించినవాఁడవొ గాక చంద్రమా. 82

ఆగమము రానందులకు శ్రీరంగమాహాత్మ్యమునందు.—

ఉ. గంధపుఁగొండనెత్తముల గందువమేలిమితీవయిండ్లలోఁ
గెందలిరాకుపాన్పున సుఖించి నితాంతరతిశ్రమంబునం
జెందినచెంచుగుబ్బెతలచెక్కులఁ జిమ్ముజవాదివాసనల్
విందులు సేయుచు న్మెలఁగు వేఁకువఁ గోమలగంధవాహముల్. 83

ఏకతరయతులు.

తే. మహిని రేఫాక్షరంబును మఱి శతాంగ
నామక అకారమును సవర్ణంబు లయ్యెఁ
గావ్యములయందు నొకటి కొక్కటి గలయుక
దమకుఁ దా మయి యగు నేకతరయతు లన. 84

ఆ. రార బాలకృష్ణ రచ్చలగమిఁ గూడి, రాఁగ యనుచు నిన్ను అవ్వఁ బెట్టు
వాండ్రయిండ్ల కేగి వాదేల దెచ్చెద, వనిన నేకతరము లై పొసంగు. 85

అభేదవిరతులు.

తే. వేదముఖమున నబయోర భేద యనుట, బలన నబ లొక్కటొక్కటి నిలుచు విరతి
కవని లడలకు లళలకు నట్లు కలిమిఁ, జేసి తమలోన నివియును జెల్లుచుండు. 86

ఆ. వసుమతీకళత్ర బకజైత్ర గానక, శాలసత్కలాపడంబ గోప
లలితదేహ పింగళపురదక్షిణగేహ, యన నభేదవిరతు లప్రమేయ. 87

ఆదిపర్వమునందు:—

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్కస
త్క్రతు వది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు చూడఁగన్. 88

ఆరణ్యపర్వమునందు:—

చ. ప్రతిబలదర్పభంజనుఁడు పార్థుఁడు దారుణబాణవర్షము
న్నతి నతిధీరుఁ డై కురిసినం బరముండు మహాంబువృష్టి ప
ర్వతము గ్రహించునట్లు తనబాహుల వాని గ్రహించి పోర న
క్షతతనుఁ డయ్యె వాని నతిగర్వితుఁ బార్థుఁడు చూచి యాత్మలోన్. 89

భీమనచాటుధార:—

చ. బిసరుహగర్భువ్రాఁతయును విష్ణునిచక్రము వజ్రివజ్రముం
దొసలను రాముబాణము యుధిష్ఠిరుకోపముఁ గాలుదండముం

మనకపుహానుకాటును గుమారునిశక్తియు మానిరోషముల్
బనవని నాయ్యఘూలఘుకు బంధితవాక్యము రత్తవోవునే. 90

చ. బిరుసుహాగమ్ము వాఁతయును విష్ణునిచక్రకము సుజీవ్రజముల్
దశరథసూనుబాణమును ధర్మజుకోపము మౌనిశాపముల్
మనకపుహానుకాటును గుమారునిశక్తియుఁ గాలదంష్ట్రముల్
బశుపతికంఠసీమంటయును బంధితవాక్యము రిత్తవోవునే. 91

చమత్కారమంజరియందు:—

ఉ. బంగరుముప్పటంబు వలెవాటుగ నొప్ప హాసమ్ముఖాబ్జుఁడై
రంగున నారిఁ గోల నమరించి శటాలునఁ బ్వెంచె నాధను
శ్శృంగుఁడు గోపకామినతభుజంగుఁడు మోహితసంగుఁడుం గృపా
పాంగుఁడు వృత్తపర్వతబలభంజనసుం త్రెసు మత్స్యయంత్రముల్. 92

తే. పెద్దవాలను వనసు నభేద మగుట, లఘులను నభేద మట్లన కలుగుకతన
క్షితిని మాఁడవసరసంబు యతులఁ బ్రాస, గులను లఘ్వలఘులకారములకు నిలుమ.

అనంతుని ఛందమునందు:—

క. కాంక్ష్వరయుతి యగు నితఁ, డే కపలక జలధిఁ గ్వాలించె ననఁగఁ బ్ర
శ్నాకలితదీర్ఘ మగు నితఁ, డే కన్యాపరిధముఁ గవిసు నిమ్ముల ననఁగన్. 94

లఘులకు నాదిసర్వమునందు:—

స. అలవతి నోరఁగాఁ దరుణి యమ్ముపుంగవు మోముల నన్నతా
మిళితసుగంధబంధురసమీరణశంబునఁ దూఁచి తాలపై
నలు వెడల న్మయల్పడి యు నల్లుడసంబులుఁ గాఁక యుగ్మనుల్
లలితకృశోదరంబుఁ దరశ్రీవళీయుక్తనోమరాజియున్. 95

ఉత్తరరామాయణమునందు:—

శా. చేసేతం బృథవీశు లందుకొనఁగా శ్రీపుణ్యాశోయంబునన్
జేసి న్మజ్జనముం గుటుంబున నాసించెన్ బల్లవోక్ష్వీశును
ల్లాసంబై తగ ఫాలలోచనమువీలం గట్టెఁ గావేరి వే
లాసాధ్యాఖిలదిఙ్ముఖుండు కలికాశక్ష్మావిభుం డల్పుఁడే. 96

పారిజాతాపహరణమునందు:—

మ. అలినీలాలక నీవు నీపతి రహస్యక్రీడ సత్రించువే
ళ లతాంతాయుధసంగరంబునకు నుల్లాసంబు గల్పించును

జ్వాలదీపాంకుర మై రతిశ్రమతనూసంజాతధారాళఘ
ర్మలవంబుల్ దొలఁగింపఁగా సురటి యై రంజిల్లు నిచ్ఛారతిన్. 97

అభేదవర్గయతులు.

క. తన కరలేనిబకారం,బునకు స్వవర్గజము లైన మొదలిలిపులరెం
టను బైలిపి నొకటను నా, యనుప్రాయి యభేదవర్గయతి నానెనయున్. 98

ఆదిపర్వమునందు:—

ఉ. ప్రల్లదుఁ డైనయొక్క-కులపాంసను చేసినదానఁ దత్కులం
బెల్లను దూషితం బగుట యేమి యపూర్వము కావున న్మహీ
వల్లభ తక్షకాధమునెపంబున సర్పము లెల్ల నగ్నిలోఁ
ద్రెళ్లఁగ సర్పయాగ మతిధీయుత సేయుము విప్రసమ్మతిన్. 99

క. ఉరగకళేబర మంసాం, తరమునఁ బడి వ్రేలుచునికిఁ దలఁపక యచల
స్థిరుఁ డై పరమధ్యానో, పరతేంద్రియవృత్తి నున్నవాని శమీకున్. 100

ఆరణ్యపర్వమునందు:—

క. కోరి యనేకయుగంబు ల, పారతపోయుక్తు లైనవారికిఁ బడయన్
దూరము నీసభ మేదిని, కారుణ్యమునంతకెంతెఁ గడుప న్వెందున్. 101

షకారమునకు సాంబోపాఖ్యానమునందు:—

క. సురసంహాటనాటోప, స్ఫురణమ్మునఁ గ నదాశిఘుం డైన రణ
స్థిర నిలుపఁ గలఁడ నాఁడా, సురుచిరుఁ డోడుకుచు నచ్చు సోలయుట పిన దే. 102

ఆదిపర్వమునందు:—

మత్తకోకిల. ధీరు లీధృతరాష్ట్రపాండులతిప్రశస్తగుణాల్పసి
ద్ధోరుకీర్తులు నాఁడు సిద్ధులు నొక్క-ఁరూప తలంపఁగా
వీరు వారనునట్టిబుద్ధివిభేద మెన్నఁడు లేదు గాం
ధారిపుత్రశతంబునందుఁ బృథాతనూజులయందునున్. 103

తే. అంత్యవర్ణంబుఁ బాసి యూష్మాక్షరంబు, లూష్మవిశ్రాంతు లనఁ జెల్లు నొకటి కొకటి
శతమఖోపలభూషానుషంగ యనఁగ, షడ్జయుతవేణునాదప్రసంగ యనఁగ. 104

క. హాయ లత్వమునకు శషసలు, నయవర్తన చభజఝులకు నలి మధ్యమవ
ర్గయుతానునాసికము ని, శ్చయముగ ద్రుతమునకుఁ జెల్లు సరసవళులన్. 105

తే. హరిహయాదిసురాధ్యక్ష యంబుజాక్ష, యతిజనమనోంబుజవిహార యఘవిదూర
నరకదైత్యవిరోధి ఘృణాపయోధి, యనఁగ సరసాఖ్యవళ్యుదాహరణము లగు. 106

తే. శకటదానవసంహారి చక్రధారి, షట్పదశ్యామమూర్తి స్వేచ్ఛాప్రవర్తి

స్వర్ణపటపరిధాయి భుజంగశాయి, కరుణ నను బ్రోవు మన నయ్యె సరసపదులు. 107

ఆ. ఒకటి రెండు జడ్డ లుండెడువర్ణంబు, విశ్రమస్థలమున వెలసెనేని
యవల దాని కెద్ది యైన సంయుక్తవి, శ్రామసంజ్ఞ చేఁ బొసంగుచుండు. 108

తే. క్ష్మాధరం బాతపత్త్రంబుగా ధరించె,క్ష్మాసుమారుని బోరను సంహరించె
క్ష్మారుహంబునకై నిలింపపతి నొంచెఁ, జక్రి యనిన సంయుక్తవిశ్రామములగు. 109

క. ఏకపదంబున విరతు ల,నేకంబులు గలిగి యుండు నేని పదాదిం
జేకొన్నలిఖిదొ యన్నిటఁ, బ్రాకటముగ నిలుచు నీసపదములఁ దక్కన్. 110

ఆ. ఒక్కపదములోనఁ బెక్కువిశ్రమములు, గలుగుచోట మొదల జడ్డ లున్న
నడుగు వెడలుపనుక నం గొక్కటియె కాని,యుండ నొకట నదియు నొకట నిదియు.

జయభద్రరగడ:—

క్ష్మాపుత్రికాలోల కమనీయగుణజాల, ఘననీల యని చెప్పఁగా బహువిరతు లొప్పు
క్ష్మాపాలకలలామ కంధిగర్వవిరామ, సంగ్రామభీమ యన మహిని రెంటికిఁ దప్పు. 112

తే. ఒంటియడుగున బహుయతు లుండునపుడు, నడుమ నొకదాన జమిలివర్ణంబు గదియ
నందుఁ జరణాదిక సవర్ణ మయ్యె నెద్ది, దానికయ నిల్చు విరతి ముందరను గృతుల.

విజయమంగళరగడ:—

వైరిమదతిమిరపతంగ స్వజనపోషితాంతరంగ
ప్రాజవనాభుజంగ యనఁగ వలయుఁ బెక్కువడులయెడల
వారితక్షమాకుమార ద్వారకాపురీవిహార
వ్యాసనన్నుతప్రచార యనఁగఁ దప్పకడకు వెడల. 114

అంత్యోష్మసంధియతి పాణినీయసూత్రము.

ఝయో హో న్యతరస్యామ్:—

వృ. ఝయః పరస్య హస్య పూర్వసవర్ణో వా స్యాత్. వాక్ హరిః, ఘోషవత్త్వాదిగుణ
వతో హస్య వర్గచతుర్థః పూర్వ స్సవర్ణ స్స్యాత్. వాగ్ఘరిః.

సీ. కైరవకామధుగ్ఘరవాహకవిముందహైరణ్యగర్భవాగ్ఘరిసబృంద
డిండీరభోగిరాడ్ఢిమశైలకైలాసహరిధవళాంబుధుడ్ఢరినివాస
దేవాశ్వసురసరిద్ధీరముక్తాకాశహరిచందనైణభృద్ధాద్రిదినీశ
పారదప్రాక్కుబ్భస్త్రీకబుక్షీరహాలధరశారదాబ్భ్రయపటీర

తే. పాండుసత్కీర్తి యని యిట్లు వర్గహల్లు, హల్లులకుఁ బైహకారంబు పొందునపుడు
సంధిబంధన యంత్యోష్మసంధివిరమ, ణాఖ్యచే దాని కెయ్యది యైనఁ జెల్లు. 115

## వికల్పసంధి పాణినీయసూత్రము.

**యరో నునాసికే నునాసికో వా:—**

వృ. యరః పదాన్తస్యానునాసికే పరే అనునాసికో వా స్యాత్. ఏతన్మురారిః, ఏతద్మురారిః, మయటి నిత్యమ్ వాచ్యమ్, చిన్మయః,

తే. వ్యాకరణసూత్రముల సంధు లతుకునపుడు, రెండువిధముల రూపంబు లుండెనేని
వసుధ నయ్యక్కరముల కవ్వల వికల్ప, సంధి విరమణ మన రెండు సాగుచుండు.

తే. నందసుకుమార గాఢపాన్మదవిహార, దళితశిశుపాల గోత్రభిన్మణివినీల
నాగపర్యంకశాయి సన్మార్గయాయి, ధాతృనుతనామ యోగివాఙ్మధ్యధామ. 117

**ఆదిపురాణమునందు:—**

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీసర
న్నికటానేకవనప్రదేశముల దైతేయేంద్రకన్యాప్సరో
నికురుంబంబులు పారిజాతకుసుమానీకంబు పైఁ జల్లఁ ద
ర్పకబాణంబుల కెల్ల నెల్ల యగుసౌభాగ్యంబు శోభిల్లఁగాన్. 118

**మనుచరిత్రమునందు:—**

మ. అకలంకౌషధసత్త్వముం దెలియ మాయామ్నాద్వారకాకాంతికా
శకురుక్షేత్రగయాప్రయాగముల నే సేవింప కుద్దండగం
డకనేపండవరాహవాహారిపుఖడ్గవ్యాఘ్రము మిమ్మంచుఁగాం
డకు రాఁ జెల్లునె బుద్ధిజాడ్యజనితోన్మాద ల్గదా శ్రోత్రియుల్. 119

తే. హలధరానుజ మయటి నిత్య మ్మటంచుఁ, బలుకువాక్యంబుచే మయుపదము గూడు
నప్పు డనునాసికంబె నిత్యమయి నిల్చు, నలినలోచను మేను చిన్మయ మనంగ. 120

ఇవి వ్యంజనాక్షరవిరతిభేదంబులు.

ఇఁక నుభయవళు లెట్టివనిన వివరించెద.

సీ. సర్వేశ యుష్మదస్మచ్ఛబ్దయతులును బరరూపవిరతులు ప్రాదియతులు
వెండి నిత్యసమాసవిశ్రాంతి దేశ్యనిత్యసమాసనిత్యాభిధానములును
రాగమసంధివిభాగనామకఖండపంచమీవికృతివిభక్తియతులు
కాకుస్వరప్లుతాక్షరయుగవిశ్రామములు నన నుభయాఖ్య వెలయువళులు

తే. క్రమత శబ్దానుశాసనప్రభృతిపూర్వ, కవిజనంబులకృతుల లక్ష్యములకలిమిఁ
బదియు రెండువిధంబులై పరఁగుచుండుఁ, దద్విధంబులు దెలియంగఁ దగు ముకుంద.

క. క్షితి నస్మద్యుష్మత్పద, యతు లనఁ గావ్యముల యుష్మదస్మచ్ఛబ్ద
ద్వితయమునకుఁ బైఁ బ్రాణము, లతికిన నుభయంబుఁ జెల్లు నభయవిహారా. 122

సాంబోపాఖ్యానమునందు:—

క. చతురాననందన ది, వ్యతపోధనపర్య యుష్మదాగమనమునన్
కృతకృత్యుఁడ నైతిని నే, నతిపావన మయ్యె నస్మదన్వయ మెల్లన్. 123

అథర్వణాచార్యులవిరాటపర్వమునందు:—

ఆ. ధర్మతనయ యుష్మదాజ్ఞానిగళవిని, బద్ధ మగుచుఁ జిక్కుపడియెఁ గాక
విజయమత్తగజము విడివడ్డచో నడ్డ, పాటు గలదె విష్టపత్రయమున. 124

ఆదిపర్వమునందు:—

క. ప్రస్తుతఫణిసత్రభయా, త్రస్తాత్ముల మైనయస్మదాదుల కెల్లన్
స్వస్తి యని పలుక నవసర, మస్తీసన కయ్యె నిప్పు డంబుజనేత్రా. 125

పరరూపవిరతి వ్యాకరణసూత్రము.

అచో న్త్యాది టి:—

వృ. అన్త్యాచ్ ప్రభృతిశబ్దస్టిసంజ్ఞ స్స్యాత్. శకంధ్వాదిషు టేః పరరూపం వాచ్యమ్.

శ్లో. శకంధు రథ కర్కంధూః కుద్దాలో లక్తపర్కటీ,
లాంగలీషా హాలీషా చ మనీషా చ పతంజలిః.
కుత్కీలోష్టీషమంజీరము స్తిష్కకులటాదయః,
తథా పృకంధుసీమన్తౌ శకంధ్వాదిగణే స్మృతాః.

శకానాం దేశానాం కంధుః కూపః శకంధుః, శకంధు వనఁగా, శకదేశమం దున్న బావి, కర్కస్యాం ధూః, కర్కంధూః కర్కంధూర్బదరీ కోలీ త్యమరః, కర్కంధు వనఁగా రేఁగుచెట్టు, కం శిరః, ఉష్ణ్యర్యత్వా దుద్దాలయతీతి కుద్దాలః, కుం భూమి ముద్దాలయ తీతి వా, దళ విశరణే, ఉ దిత్యుపసర్గః. కుద్దాలో బహువారక ఇత్యమరః. కుద్దాల మనఁగా విరిగిచెట్టు, పాద మలతీ త్యలక్తః, అల భూషణే యావో లక్తో ద్రుమామయ ఇత్యమరః, అలక్త మనఁగా లత్తుకపేరు, పర్చ్యతే పరస్పరం స్పృశ్యత ఇతి పర్కటీ, పృచిసంసర్గే. ప్లక్షో జటీ పర్కటీ స్యా దిత్యమరః. పర్కటి యనఁగా, జువ్విచెట్టు లాంగలస్యేషా లాంగలీషా. ఈషా లాంగలదండస్స్యా దిత్యమరః. హాల స్యేషా హాలీషా, ఈ రెండును, ఏడికోలపేళ్ళు. మనస ఈషా లాంగలవండవ త్సంబద్ధా మనీషా. బుద్ధిర్మనీషాధిషణేత్యమరః. మనీష యనఁగా బుద్ధిపేరు, పతత్ అంజలిః పతంజలిః. పతంజలి యనఁగా వ్యాకరణమునకు మహాభాష్యము చేసిననాగముపేరు. కో ర్యాభమే రుత్కీలః, కుత్కీలః. అగ కుత్కీలజీమూత సానుమన్నగపర్వతా ఇత్యమరః. కుత్కీల మనఁగా గట్టుపేరు,

ఉష్ణస్య ఈషః, ఉష్ణీషః. ఉష్ణీష శ్శిరోవేష్టకిరీటయో రితి నానార్థే. ఉష్ణీష మనఁగా తలపాగ పేరు, మంజు రుచ్య మీరయతీతి మంజీరః ఈర స్వనే. మంజీరో నూపురో స్త్రియా మిత్యమరః. మంజీరమనఁగాఁ గాలిగజ్జె, మ స్తం శిర ఇష్యతి ప్రాప్నోతీతి మ స్తిష్కం, ఇష గతౌ. తిలకం క్లోమమ స్తిష్కం మిత్యమరః, మ స్తిష్క మనఁగాఁ తల మెదడు పేరు, కులం విటకుల మటతీతి కులటా, అట గతౌ. అసతీ కులటేత్వరీత్యమరః. కులట యనఁగా లంజె పేరు. ఆదిశబ్దముచేత వేదండసారంగములు మొదలైనవి మఱి కొన్ని గలవు, వేదః సామవేదః అండః జననకారణం యస్యసః వేదండః, సామోద్భవ ఇతి ప్రసిద్ధిః. సామజ స్సింధురోపి స ఇత్యమరః. వేదండ మనఁగా నేనుఁగు పేరు. సారా ణ్యంగాని యస్య సః సారంగః. సారంగ శ్చాతకే భృంగే కురంగే చ మతంగజ ఇత్యమరః. సారంగ మనఁగాఁ, జాతకాదుల పేరు, వృకస్య అంధుః వృకంధుః వృకంధు వనఁగా వృక దేశమం దున్న బావి పేరు, సీమ్నః అంతః సీమంతః సీమంత మనఁగాఁ బాపట పేరు. ఇవి శకంధుశబ్దము మొదలుగాఁ గలవి గావున శకంధ్వాదిగణ మనఁబడును.

క. విరతికి వ్యాకరణమునను, వరరుచి చేఁ జెప్పఁబడినవాక్యమువలనన్
బరరూపము నిత్యం బై, పరఁగుశకంధ్వాదులకు నుభయమును జెల్లున్. 126

వేదండశబ్దమునకు నాదిపర్వమునందు:—

మత్తకోకిల. దండితాహితవీర సూరినిధాన దానవినోద కో
దండపార్థ పరాక్రమప్రియధామ దిక్పరిపూరితా
ఖండపాండుయశోనిధీ పరగండభైరవ వైరివే
దండమండలచండతుండవిదారణాసిభుజార్గళా. 127

భీష్మపర్వమునందు:—

ఉ. పాండునృపాలనందనులు పాఱని మున్నుగ నేఁటి యుద్ధ భీ
ష్ముండు గడంకమై నడుచుచోఁ బికిఁ జక్కఁగఁ గాఁగఁ ద్రోఁచి యొం
డొండ గడంగి సేన తమయుబ్బున కబ్బగ నన్యసైన్యవే
దండముఖాంగము ల్తృణవితానముఁగాఁ గొని నిర్వికారు లై. 128

సారంగశబ్దమునకుఁ జంద్రికాపరిణయమునందు:—

ఉ. జంగమకోహణాద్రిసదృశంబులు తత్పురిఁ గల్గుభద్రసా
రంగవరేణ్యము ల్పయికి హస్తము లించుక సాఁచి యవ్వియ
ద్గాంగరుహంబు పీల్చి మఱి తద్వమధుప్రకరంబు దప్పి వా
యంగ నొసంగు రంగుగ నిజాఖ్య వహించినచాతకాలికిన్. 129

ద్రోణపర్వమునందు:—

ఉ. అంగద నాథు(?)గ్రమింగినవృకావలి ద న్వెసఁ జుట్టుకొన్న స
ర్వాంగములుం జలింప బెగ డందుచు దిక్కులు చూచుచున్న సా
రంగము పోలె నుండెఁ గురురాజ భవత్సుతసేన భీష్ము నా
జిం గబళించి పాండవులు జృంభితవిక్రమలీలఁ బొల్చుటన్. 130

ప్రాదియతులు ఉపసర్గలు.

శ్లో. ప్ర పర ప్రతి ప ర్యత్యధ్య భ్యవానూప సం స్వప,
ని వి ని ర్దు రుద ప్యాజేత్యుపసర్గా స్తు వింశతిః.

ప్ర, పర, ప్రతి, పరి, అతి, అధి, అభి, అవ, అను, ఉప, సమ్, సు, అప, ని, వి, నిర్, దుర్, ఉత్, అపి, ఆఙ్, ఇవి యిరువదియును నుపసర్గలు.

వ. ప్రకారోపసర్గం బాది యగుటంజేసి ప్రాదు లనంబడును. 131

తే. ఆంధ్రమునకుఁ జేరనిపరాదులు మూఁడు, గాక తక్కినయుపసర్గకములతలల
స్వరము లతికిన వాని కవ్వలను నిలుచు,న చ్చియున హల్లయినఁ బ్రాదియతి యనంగ.

తే. అబ్జయోని రజోగుణప్రాప్తిఁ దనరు, బద్మనాభుఁడు సాత్త్వికప్రాప్తిఁ దనరు
రజతగిరిమందిరుఁడు తమఃప్రాప్తిఁ దనరు,ననఁగ నిట్లుంగిఁ బ్రాదుల కమరుయతులు.

వ. కడమయుపసర్గముల కిన్ని టికిని నిటువలె నే రెండునుం జెల్లు నని తెలిసికొనునది. 134

నిత్యసమాసాఖండయతి.

తే. ఒక్కసమసనమున శబ్దయుగము గూడి, పదము లేర్పాటుగాఁ గానఁ బడని ప్రాణ
సంధులకు నిత్యసమసన ప్రాంతయును న,ఖండవిశ్రమములు నన రెండుఁ జెల్లు. 135

క. లోకంబునఁ గర్ణాటప, కోకోచ్ఛ్వాసాంతికోపనాస్తిపదార్థా
నేకాన్యోన్యజనార్దన, నాకాదులు నిత్యసమసనము లండ్రు బుధుల్. 136

వ. ఆదిశబ్దముచేత మందారనారికేళశబ్దాదులు మఱియు ననేకంబులు గలవు. 137

కర్ణాటశబ్దమునకు రామాయణమునందు:—

శా. లాటీచందనచర్చ చోళమహిళాలావణ్యసామగ్రి క
ర్ణాటీగీతకళాసరస్వతి కళింగాంతఃపురీమల్లి కా
వాటీమంజరి గౌళవామనయనావక్షోజహారాళి యై
పాటింపం దగు నీదుకీర్తి రఘునీపాలాగ్రణీ సాహిణీ. 138

శ్రీనాథునివీథినాటకమునందు:—

మ. కుసుమం బద్దినచీరకొంగు వొలయం గ్రొవ్వారుపాలిండ్లపైఁ
బ్రసరంబుల్వొలుపార వేణి యవటూదేశంబుపై రాయఁగాఁ

బన నెవ్వాఁడో యొకండు రాత్రి రతులం బల్గాసి గావించిన
న్వసివాళ్వాసుచు వచ్చుచున్నయది కర్ణాటాంగనం గంటిరే. 139

వ. వనాకశబ్దమునకు వనే కాననే, ఓకః స్థాన మస్యేతివనౌకాః. 140

అథర్వణాచార్యులవిరాటపర్వమునందు:—

క. శ్రీకంఠుఁ డెదురునపుడు వ, నౌకోధ్వజ మింద్రమకుట మజ్జునతురగా
నీకము దివ్యశతాంగము, నాకవ్వడి కబ్బియున్న నతఁడే మగఁడో. 141

వ. దానియందు.

క. ఆకర్ణదురాలాపము, లాకర్ణింపఁగ ననహ్య మై ద్రోణునితో
నాకనదీసుతుఁ డనియె వ, నౌకోధ్వజ మెఱుఁగ వచ్చునరుఁ జూపి తగన్. 142

ద్వీపశబ్దమునకుఁ గావ్యాలంకారచూడామణియందు:—

ఉ. ద్వీపులఁ ద్రుంచువిశ్వజగతీపతి యుత్తమశక్తిజాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటయుం బ్రసన్నుఁడై
గోపతి ధేను వప్విభునకుం దనవైభవ మిచ్చెఁ గాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధి వహించి రుర్వరన్. 143

నైషధమునందు సీసపాదము:—

వితతనవద్వయద్వీపనానాజయశ్రీసఘాటీసమాశ్లిష్టభుజుఁడు. 144

వ. అంతరీపప్రతీపశబ్దములకును నిట్లవలెనే. 145

నాస్తిపదమునకు శృంగారషష్ఠమునందు సీసగీతి:—

తే. తల్లియును దండ్రి దైవంబు తలఁప గురుఁడు
కాఁడె యితఁ డేమి చేసినఁ గనలఁదగునె
నాస్తికాధమ యోరి యన్యాయవృత్తి
"నాస్తి తత్త్వం గురోః పర" మ్మనఁగ వినవె. 146

విష్ణుచిత్తీయమునందు:—

శా. ఆనిష్ఠానిధిగేహసీమ నడురే యాలించిన న్శ్రోత్రియు నెం
తే నాగేంద్రశయానుపుణ్యకథలుం దివ్యప్రబంధానుసం
ధానధ్వానము "నాస్తి శాకబహుతా, నాస్త్యుష్ణతా, నాస్త్యపూ
పో, నాస్త్యోదనసౌష్ఠవం చ, కృపయా భోక్తవ్య" మన్పల్కులున్. 147

పదార్థశబ్దమునకు సాంబవిలాసమునందు:—

తే. వాలికి నెదు రేగి సకలపదార్థములు ను, పాయనము వెట్టి నీముద్దుపట్టితోడ

జాంబవంతునిదౌహిత్రు శౌరిపుత్రు, సాంబు నొప్పించి బ్రతికించు సకలజనుల. 148

భాస్కరశతకమునందు:—

ఉ. దక్షత లేనియింటికిఁ బదార్థము వేఱొకచోటనుండి వే
లక్షలు వచ్చెనేనియుఁ బలాయనమై చనుఁ గల్ల గాదు ప్ర
త్యక్షము వాగుల న్నదు లన్నియు వచ్చిన నీరు నిల్చునే
యక్షయ మైనగండి దెగినట్టితటాకమునందు భాస్కరా. 149

అనేకశబ్దమునకు విష్ణుచిత్తీయమునందు:—

క. తునియలు తొమ్మిది యఁట పదు, గనమం డ్రఁట మోచువా రనేకపకిటిరూ
ర్మనగాహు లేటిలారరు, లని తానేక బాహు వొక్కఁడే యనఁ ధరించెన్. 150

కాళహస్తిమాహాత్మ్యమునందు:—

ఉ. తాను గుమారజంగమసుధాకరమౌళియుఁ గూడి మాడి యిం
పైనరతిప్రసంగముల నర్ధనిమీలితనేత్రపద్మముల్
మానిని చుంబనం బలర మాటలసొక్కులు వీడి వీడిపో-
నీనికవుంగిలింతలు ననేకవిలాసములుం జెలంగఁగాన్. 151

కర్ణపర్వమునందు:—

ఉ. క్రొగ్గెసువాహనంబులును మోఁగులు వాడఁగ వాహనంబులన్
డిగ్గి తొలంగుసైనికులు నేలకుఁ గిట్టఫుఁ గుప్ప వుప్పడన్
వగ్గుపిడంబులుం గులముఁ దన్నుఁ దలంచి యొదిర్చి యొంటిమై
గ్రమ్మడువారు నై యురుధరావరుసైన్యము సొంపు మాయఁగాన్. 152

ఆముక్తమాల్యదయందు:—

చ. మలఁచి పయోజకోశములమాడ్కి నొనర్చినపద్మరాగపుం
గలశపుబొట్టదాల్చిమిడికంబులతో నపరంజియోడుబి
ల్లల నలవైజయంతముఁ జలంబున గెల్వఁగ దంశితంబులై
నిలిచినయట్లు మాడువు లనేకము లుల్లసిలుం బురంబునన్. 153

వ. అనాద్యనంతానంగామారుశబ్దములు మొదలైననఞ్సమాసముల కన్నిటికి నిటువలెనే
రెండును జెప్ప వచ్చును. 154

అన్యోన్యశబ్దమునకు గావ్యాలంకారచూడామణియందు:—

ఉ. ధన్యుఁడు విశ్వభూవిభుఁడు ధారుణి నేలఁగ భూజనంబు ల
న్యోన్యహితత్వసంపదల నొందిరి దంపతు లింపు నింప న

న్యోన్యసుఖానుకూలతల నోమిరి విప్రులు వేల్పుపిండు న
న్యోన్యసుపుష్టితుష్టికుశలాదుల నొందిరి నాఁడు నాఁటికిన్. 155

జనార్దనశబ్దమునకు సాంబవిలాసమునందు:—

వ. జనా నర్దయతి సుఖయతీతి జనార్దనః అర్ద గతౌ యాచనే చ. ని. విష్వక్సేనో జనార్దన ఇత్యమరః.

ద. శరధిసుతాకళత్ర నవసారసనేత్ర జలాంతికాదిని
ర్జరనుతనామ పాతకవిరాము విహంగమయాన చారుక
ర్బురపరిధాన పాండవవిరోధివిభంజన నిర్మలాత్మ కా
యరుచిజితాభ్రఖంజన జనార్దన కైటభదైత్యమర్దనా. 156

ఆరణ్యపర్వమునందు:—

చ. నగినగియేనియున్ వినుజనార్దన యున్నఁడు బొంకు నల్కమ
త్యాగ శీలవిక్రమాయుబలధైర్యసమగ్రుల మెల్లభంగిఁ గా
లగతి నొలంగఁ ద్రోవఁగ దళం బగునే యగుఁ గాక నీకు మెచ్చ
గ నిదె ప్రాణ మిచ్చెదము ప్రస్ఫుటము చావున కాత్మ నేమియున్. 157

వ. నాకశబ్దమునకు న విద్యతే అకం దుఃఖ మత్రేతి నాకః. ని. స్వ రవ్యయం స్వర్గనాకత్రిదివత్రిదశాలయాః ఇత్యమరః.

గౌరరాజుచాటుధార:—

ఉ. ప్రాకటపర్వతేన్ సకలరాయని లక్కనృపాలు నాజిలో
దాఁకువిరోధిసైన్యము మదం బొదవ న్వధియింప నచ్చుచో
నాకస మెల్లఁ గ్రమ్ముకొను నంచితదివ్యవిమానసంచర
న్నాకవిలాసినీచరణహంసకభూరిఘుణంఘుణధ్వనుల్. 158

విరాటపర్వమునందు:—

క. మును వెఱతు నేను మీరలు, నను నేసినఁ గాని యనుడు నాకేశసుతున్
ధనురాచార్యుఁడు డెబ్బది, సునిశితబాణముల నేసెఁ జాపము వొగడన్. 159

కావ్యాలంకారచూడామణియందు:—

క. నీకరవాలముపాఁలై, నాకంబున కేగి రాజనారాయణ యా
భూకాంతు లెట్టిచనవో, నాకవిటోత్తములఁ దూలనడఁతురు కడిమిన్. 160

వ. నఞ్ సమాసశబ్దము లెన్ని యున్నను నన్నిటికిని నిటువలెనే యని తెలిసికొనునది.

విశ్వామిత్రశబ్దమునకు రంగనాథునిరామాయణమునందు ద్విపదము:—

ఎక్కడా గురుఁడని యెఱుఁగనినీకు, నక్కటా గురుఁడు విశ్వామిత్రుఁ డయ్యె. 161

రామాయణమునందు:—

మ. హరకోదండవిఖండనుండు జనకక్ష్మాధీశుజామాత భా
స్కరవంశాగ్రణి జానకీప్రియుఁడు విశ్వామిత్రయాగాహితా
సురసంహారి విరాధకాలుఁడు ఖరాసుధ్వంసి మారీచసం
హరుఁ డన్యప్రమదాపరాఙ్ముఖుఁ డయోధ్యానాయకుం డాదటన్ 162

ఆపోశనశబ్దమునకుఁ జమత్కారరామాయణమునందు:—

క. ఓశశిముఖి లోపాము, ద్రేశుఁడు కలశభవుఁ డుండు నట నతఁడు తపో
రాశి మహాత్ముఁడు మును పా, పోశనముగఁ గొనియె సాగరంబుల నెల్లన్. 163

శృంగారషష్ఠమునందు సీసగీతి:—

తత్తరమున నాపోశన మెత్తఁ బోయి, భూమిసురుం డెత్తు నుత్తరాపోశనంబు. 164

స్వాంతశబ్దమునకు మాశృంగారనైషధమునందు:—

గీ. అధికరోషకషాయితస్వాంతుఁ డైన, నరపతికి విన్నవింపను నాయవస్థ
పైత్యదోషోదయంబునఁ బరుస నైన, జిహ్వకును జందనాదియుఁ జేఁదు గాదె. 165

విరాటపర్వమునందు:—

ఉ. స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధము గాఁగ శంకయుం,
వంతయు లేక కీచకుఁ డహంకృతి ముంగలినాగమంటపా
భ్యంతరసీమఁ జొచ్చి దరియం జని యారసి సెజ్జఁ గాంచి య
త్యంతముదావహం బగుడు నందు రయంబునఁ గేలు సాఁచెఁ గాన్. 166

ఏకాంతశబ్దమునకుఁ బారిజాతాపహరణమునందు:—

ఉ. అంతట నొక్కనాఁడు ధవళాంబుజనేత్రుఁడు వచ్చి రుక్మిణీ
కాంతగృహంబులోన శశికాంతశిలామయవేదిమీఁద నే
కాంతమునందుఁ గొందఱు మృగాయతనేత్రలు గొల్వ జూద మ
త్యంతవినోదకేళిమెయి నాడుచు నుండఁగ నద్భుతంబుగాన్. 167

ఆదిపర్వమునందు:—

తే. కామసుఖసంగములకు నేకాంతగృహము, పాలిచిపాలిబియు ధర్మార్థములకు నిదియ
యాస్పదం బన వర్గత్రయానురమ్య, లైనజనుల కెంతయు నొప్పు నప్పురంబు. 168

వ. సిద్ధాంత రాద్ధాంత లతాంత ప్రాంత నిశాంతాదిశబ్దముల కన్నిటికిని నిటువలెనే రెం
డును నడుచును. 169

వ. నారాయణశబ్దమునకు నారాః ఆపః అయనం స్థానం యస్య! నారాయణః.

ఆదిపర్వమునందు:—

ఉ. పాయక పాకశాసనికి భారతఘోరరణంబునందు నా
రాయణునట్లు దానును ధరామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁ డీకృతి కిష్టుఁడు న్సహా
ధ్యాయుఁడు నైనవాఁ డభిమతంబుగఁ దో డయి నిర్వహింపఁగాన్. 170

వాతాయనశబ్దమునకుఁ జారుధేష్ణచరిత్రమునందు:—

గీ. అచ్చరలు నందనంబునఁ దెచ్చుకొనుచు, రాగసుముఖులు హర్మ్యవాతాయనముల
చెంతఁ గాఁ బూఁచె విత్తుపరస్త్రీల కొసఁగి, వేఁడి కొనిపోవుదురు కప్రకేళికాములు. 171

విరాటపర్వమునందు సీసపాదము:—

తరుణులుఁ బసులు వాతాయనస్థుల నల్లమల్లికలై వేఁబోక పలయుపవను. 172

ఉపాయనశబ్దమునకు సుదక్షిణాపరిణయమునందు.

ఉ. సలఁ బడి యున్న యక్కుసుమకంకణ బురణించుచు నన్న పైఁటలో
పల బిగియబ్బబోయి కనుపడుచున్న నేయుఁగ మోదు చేయు తో
దలను ఘటించి క్రొమ్ము కట్టడి పసంపడి మెల్లన డాయఁ బోయి తో
య్యాలి విరిబంతి గోయుట నుపాయన నాయన కిచ్చి యిట్టనున్. 173

అష్టమహిషీకల్యాణమునందు ద్విపదము:—

ఇంతుల మేల్బంతియిన నేఁడిట, నంతి నేనోయి నుపాయన మిచ్చె. 174

రసాయనశబ్దమునకు వసంతవిలాసమునందు:—

ఆ. నాస్తికునకు మనసు నరలోకమునకు నా, రాయణుండు దోసంబు దద్వ్య మగుర
సాయనంబు బుధుల కతఁడు సద్విద్య, నాయకులు కొంటె నంటి యుండు. 175

జైమినిభారతమునందు:—

గీ. మస్త్రిమాత్రంబె పిల్లలమట్టి పేరు, పేరువాఁడు గాదు శారదాపేటకంబు
వారిలోపలఁ బినకీరువాక్యసరణి, సరసులను దెల్లఁ గర్ణరసాయనంబు. 176

రామాయణశబ్దమునకు రాఘవపాండవీయమునందు:—

ఉ. ఏయెడ నర్థగౌరవసమృద్ధియు శబ్దవిశుద్ధియుం దిరం
బై యనవద్యతం బరఁగ సంగ్రథపద్ధతి భారతంబు రా
మాయణమున్ రచించినమహాత్ముల నాత్మఁ దలంచెద న్జగ
ద్గేయుల నన్నపార్యుని దికన్నన నెఱ్ఱన భాస్కరాఖ్యునిన్. 177

జైమినిభారతమునందు:—

తే. మానిజల్పిత మైనరామాయణంబు, స్వరనయగ్రామమూర్ఛనాసరణి లెఱిఁగి

గానశక్తుల మెఱసి సాక్షాత్కరింపఁ, బాడి రాలాపములఁ బ్రదిసప్తములు మట్టి. 178

వ. పరాయణ, పలాయన, బాదరాయణ, సాంఖ్యాయన, శాకటాయన, కాత్యాయన, వాత్స్యాయన, బోధాయన, దక్షిణోత్తరాయణాదిశబ్దములకును నిటువలెనే రెండును గలవు. 179

మార్తాండశబ్దమునకు శ్లేషలింగ రషష్ఠమునందు సీసగీతి:—

తే. నలవదు భయంబు వారెంతివార లైన, నట్టివారలు మన కగ్గ మైనవారు
వారు నిరయంబునకుఁ గాఁపు నమ్మువార, లనుచు బుద్ధిగఁ జెప్పెమార్తాండసుతుఁడు

ద్రోణపర్వమునందు:—

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె మార్తాండుండు సింహీభవ
త్క్రూరణుం డయ్యె దశాపితానయు నడంకె న్శిష్యసంఘచ్ఛన్నహీ
ధరసంతానము లోనఁ గ్రక్కదల సాంద్రాభ్రాంతంబు లై యంబుధుల్
పొరలె న్గట్టులమీఁదఁ బెట్టునదురుగాఁ బ్రాపి సంక్రాంతధ్వనిన్. 181

వ. బ్రహ్మాండాదిశబ్దములకును నిటువలెనే యుచ్చును హల్లును జెప్పఁదగును. 182

ఉపసర్గసంధికిఁ జంద్రికాపరిణయమునందు:—

ఉ. అంతట రుక్మబాహువసుధాధిపనందన యొక్కనాఁడు శు
ద్ధాంతగృహంబు వెల్వడి విహారరతిం జనుదెంచె నెచ్చెలుల్
చెంతలఁ గొల్వఁ జంచదళిశింజితరంజితకుంజమంజుల
ప్రాంతగళత్ఫలాసవరతాంగజఘోటికఁ బుష్పవాటికిన్. 183

కవిజనాశ్రయమునందు:—

ఉ. మానుగ విశ్రమాక్షరసమంచితమై స్వర మూఁదినం దదీ
యానుగుణాక్షరంబు కొని యైనను జెప్పఁగ నొప్పు నీక్రియన్
భానుసహస్రభాసి నృపభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
పూనినచో నఖండబలి పొల్పగు నాదికవిప్రణీతమై. 184

వ. ద్వారశబ్దమునకు, ద్వే ఆరే పార్శ్వ యస్య తత్ ద్వారమ్. పృషోదరాదీని యథోపదిష్ట మితిసూత్రేణ ద్వశబ్దాంతస్య అకారాదేశః.

ఉ. వారక వారకామినులపర్తులవారుకుచోపగూహముల్
కోరక కోరకోల్లసితకుంజములం జిగురాకుసానుపుల్
చేరక చేరకేరళకళింగకుళింగనరేంద్రమందిర
ద్వారవిహారులై సిరుల నందక నందకపాణిఁ గొల్వరో. 185

హల్లులకు నుత్తరరామాయణమునందు:—

ఉ. వారలు వారిభూరిపరివారముతోడ విమాన మెక్కి వే
గా రఘునందనుం డరిగి కాంచనతోరణచిత్రితోన్నత
ద్వారనికాయ మైననిజపట్టణ ముత్సుకవృత్తిఁ జొచ్చెఁ దిం
డారుముదంబునన్ స్మరసునాకృతి బాలికనృత్తిఁ గ్రాలఁగన్. 186

వ. కుమారవ దాచరితా శక్తిః కుమారాయితశక్తిః కుమారాయితయా శక్త్యా శాలత ఇతి
కుమారాయితశక్తిశాలీ కుమారసమానపరాక్రమవా నిత్యర్థః. 187

ఆదిపర్వమునందు:—

ఉ. ఆయమ గర్వము న్విడిచి యన్యపథంబులని సేయ కిట్లు గాం
గేయభుజాశ్రయంబున నకృత్త్రివిరోధిసమాజుఁ డై కుమా
రాయితశక్తిశాలి ధృతరాష్ట్రుఁడు రాజ్యము సేయుచుండె న
త్యాయతకీర్తితోఁ బనుపఁ హాస్తిపురంబున రాజధానిగన్. 188

వ. భద్రవ దాచరితా మూర్తిర్యస్య సః భద్రాయితమూర్తిః శోభనమూర్తిమ దితి
యావత్, అయ మపి క్యఙ్ప్రత్యయాన్తః.

విరాటపర్వమునందు:—

ఉ. శ్రీ యన గౌరి నాఁ బరఁగు చెల్వకుఁ జెల్వము పల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహరాకృతి దాల్చి "విష్ణురూ
పాయ నమశ్శివాయ" యని పల్కెడుభక్తజనంబు వైదిక
ధ్యాయిత కిచ్చు మెచ్చుపరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్. 189

వ. ఈరెండుపద్యములయందు నన్నయతిక్కనలు కుమారభద్రశబ్దములు క్యఙ్ప్రత్యయాం
తములు చేసి సంయుక్తవిశేషణంబులుగాఁ బ్రయోగించిరి, అది గానఁ గొంద ఱారెం
డుశబ్దములమీఁదను, అకారము లున్నవి నిత్యసమాసవిశ్రాంతు లని భ్రమింతురు. శ
బ్దసూత్రములవలన వానికే దీర్ఘములు వచ్చినవి గాని యుండుటలో సత్తులు లేవు. 190

దేశ్యనిత్యసమాసవిశ్రాంతులు,

తే. శబ్దశాసనముఖకవీశ్వరకృతిప్ర, బంధములలక్ష్యములఁ గనుపట్టుకతన
దేశ్యనిత్యసమాససంధిఁ బొసంగు, నడిస్వరంబైన వ్యంజనవర్ణమైన. 191

క. రూపఱఁ బెంపఱఁ జెల్లఱ, నేపఱచుట గ్రక్కదియుట నలఁ గ్రచ్చఱయుం
జూపఱి యుక్కఱి మొదలుగ, క్ష్మాపతి దేశీయనిత్యసమసనపదముల్. 192

వ. కొందఱు వీనిపేరే దేశ్యాఖండము లందురు. 193

అనంతుని ఛందమునందు:—

తే. అఱ యనంగను బోవుట కర్థమైన, సంధి నిత్యసమాసోక్తి జరుగు రెంట
నసురవీరుల నెల్ల నుక్కఱ వధించె, భానుకులుఁడు రావణుని నేపఱిచె ననఁగ. 194

ఆరణ్యపర్వమునందు:—

క. ఎఱకలు గలకులశైలము, తెఱఁగున మైరయము మెఱయు దివికి నెగసి బి
ట్టుఱుము జలధరము క్రియ ను, క్కఱఁ దద్వన మెల్ల నద్రువ నార్చుచుఁ గడిమిన్.

యుద్ధకాండమునందు:—

చ. ఎఱిఁగిరొ యెఱింగి మున్నతఁడె యగ్గొనరించినదానికై కదా
చెఱఁ గొని వచ్చితిం బిదప సీత వృథాకథ లింక నేల పెం
పఱ బ్రతు కింత తీయనె ఖరాదులచావున కేమి చింత నీ
మఱఁదలిబన్న మేపగిది మానిని యీగుడు సంధిఁ జేసినన్. 196

వశిష్ఠరామాయణమునందు:—

ఉత్సాహ. మఱియుఁ బెక్కుయోనులందు మహితచిత్రగతులఁ బెం
పఱ జనించి దుఃఖభాజియై చరించి వెండియున్
వఱలువిప్రవరునియింట వాసుదేవుఁ డనఁగఁ దా
నెఱుక గలిగి పుట్టె వేల్పుటేటితీరభూములన్. 197

విరాటపర్వమునందు:—

చ. చిఱునగ వొప్ప గాండివము చెచ్చెర సజ్యముఁ జేసి నేవలు
క్కఱ రథనంబుమై నడరఁ గవ్వడి ద్రోణియు నీడఁ బోక య
త్తఱిఁ దఱుమంగ నస్త్రములు దంపడి దార్కొని మంచుముం డెఁ జి
చ్చఱపిడుగు ల్వడిం దొరఁగుచాడ్పున నంబరవీథి నుగ్రమై. 198

లక్షణసారసంగ్రహమునందు:—

చ. ఎఱుఁగవు గాక భోగముల కెల్లను నెచ్చెలి జవ్వనంబు ని
త్తఱి నుడి వోవకుండ నుచితంబుగ జక్కవదోయిఁ బోలి క్రి
క్కిఱిసిన చిన్నిచన్నుఁగవ యిం పెసలారఁగ నాదు చిత్తము
న్వఱలు సరోవరంబున నవారణకేళి యొనర్పు కోమలీ. 199

ఆరణ్యపర్వమునందు:—

చ. ఎఱిఁగితి నిన్ను నేను విబుధేంద్రుఁడ వీవు జగత్త్రయంబు గ్ర
చ్చఱ భవదీయరక్షణమునం దవెలుంగుచునుండు నట్టిని

న్నఱువుగ నేను వేఁడుకొన నొప్పను గార్య మెఱింగి నన్న న
క్కఱపడి నీవు వేఁడు టిది కర్జమె నిర్జితదైత్య చెప్పుమా. 200

ఉద్యోగపర్వమునందు:—

చ. తఱి యగునంతకు న్రిపునుదగ్రత సైచుట నీతి నీవు నా
కఱపినయట్లు సేయుము తగం జని యాతనిఁ గాంచి నన్ను నె
త్తెఱఁగున నైనఁ బొందఁగ మనిం గలదేనియు నింత యేల క్ర
చ్చఱ మునినర్గవాహనుఁడ వై చనుదెమ్మను మంతఁ దీఱెదన్. 201

ఉ. నన్నయముఖ్యసత్కవిజనంబుల కావ్యములందు లేఖకుల్
గొన్నియుఁ బాఠకాధములు గొన్నియుఁ బోకడఁ బెట్టి తక్కు వై
యున్నెడఁ గాంచి జానపదు లోడక దిద్దినతప్పుత్రోవ లె
ల్లన్నిజ మంచుఁ గైకొనిన లక్షణవేత్తలు సమ్మతింతురే. 202

వ. అది యెట్లనిన సులక్షణసారంబునందు లింగముగుంటతిమ్మన వ్రాసినయప్రశస్తంబు లగు లక్ష్యంబులకు నాశ్చర్యంబు నొంది బహుపుస్తకంబులు నిరీక్షించి వాని నెల్లను బ్రక్షిప్తంబులుగా నెఱింగినవాఁడ నై లక్షణవంతంబు లగుపురాతనకవిప్రోక్తంబులు వివరించెద. 203

ఆదిపర్వమునందు:—

క. నాసదనమున నపత్యము, గావించుము నీకు గొంతి కడు నెయ్యమునన్
నీనగఁ జివయాయర్థము, నూవె మనంబునఁ దలంతు సుందరిఁ యెపుడున్. 204

ఉద్యోగపర్వమునందు:—

క. తమతండ్రిభంగి నీకును, సముచితముగ భక్తిఁ జేసి సజ్జననుతమా
ర్గమునను జరియింపంగా, నమలమతీ కన్నకొడుకుల ట్లరయఁ జనున్. 205

అనుశాసనికపర్వమునందు:—

క. అతిథి నినుఁ గోరెనేనియు, మతిఁ గింకిరిపడక యోలమాన పడక నీ
నతనికిఁ బ్రియంబు సలుపుము, సతికిం బతిపనుపు సేయఁ జను నెల్లెడలన్. 206

రామాయణమునందు:—

ఉ. అన్నవు తండ్రియట్ల విను మంతియ కా దటమీఁద రాజ వే
మన్నఁ గొఱంత లేదు మణిహారము లాదిగఁ బెక్కు కానుక
ల్మున్నుగ సీత నిచ్చి జనలోకపతిం గని మమ్ముఁ బ్రోవు మీ
సన్నపుకార్యము ల్వలదు సంధియ మే లటు గాక తక్కినన్. 207

యుద్ధకాండమునందు:—

ఉ. ఓకపివీరులార సుగుణోదధి నీరఘురాము సర్వలో
కైకశరణ్యునిం గొలువ నిప్పుడు వచ్చితి నొండు గాదు నా
రాక మహాపరాధి యగు రావణుతమ్ముఁడ నే విభీషణా
ఖ్యాకుఁడ మీరు నా నుడువు లర్కసుతాగ్రణితోడఁ జెప్పరే. 208

దేవకీనందనశతకమునందు:—

మ. చతురంభోధిపరీతభూవలయరాజన్యాళికోటీరరం
జితమాణిక్యవిరాజితచ్చరణరాజీవుండు ధర్మాత్మజుం
డతికార్పణ్యముతోడ మత్స్యనృపతిం దా నాసింపఁడే తాఁ గా
యతకారుణ్యము గల్గునంతకును కృష్ణా దేవకీనందనా. 209

అరణ్యపర్వమునందు:—

చ. ఉరమున రెండు గన్నులు పృథూదరదేశమునందు నోరు ప్ర
స్ఫురితభుజద్వయంబును సముజ్జ్వలదున్నతభాసనుం గరం
బరుదుగ నుగ్రమైనవికృతాకృతితోడ నశేషసత్త్వసం
హారుఁ డగుచున్నవాని దివిజారిఁ గబంధుని గాంచి రచ్చటన్. 210

ఉద్యోగపర్వమునందు:—

చ. అని మది నిశ్చయించి తగ నందఱఁ బిల్వఁగఁ బంచి వారితో
ననిచినమాటలాడి వినయంబునఁ బ్రార్థన చేసి మీరు మా
కొనరిన సైన్యము ల్పదునొకొంటికిఁ బ్రాభవ మాచరింపఁ జొ
చ్చిన సకలంబు నొప్ప నభిషేకముఁ గైకొనుఁ డుత్సవంబునన్. 211

ప. దీనిమూఁడవపాదంబునందుఁ బదునొకొంటికి నని యున్నచోట సంధి గూర్చి స్వరప్రధానవడిగాను సోమయాజులు ప్రయోగించినారు, ఇది తెలియక కొందఱు మూఢులు దేశ్యనిత్యసమానవడి యని యనుకొందురు. 212

## నిత్యయతులు.

క. ఏని యనునాంధ్రశబ్దము, తో నదికినపూర్వపదము తుది వ్రాయికి న
చ్చైనను వ్యంజనవర్ణం, బైన రచింపుదురు నిత్యయతు లనుచుఁ గవుల్. 213

శేషధర్మములయందు:—

క. మెట్టఁడు నారకమార్గం, బెట్టిమహాక్రూరకర్ముఁ డేనియుఁ దుద ని
ట్టట్టనక నెమ్మనంబున, నెట్టన హరిఁ దలఁపు గలిగెనేని మహాత్మా. 214

### రాగమసంధివళులు.

తే. ఆ లనుపదంబు మొదలను రాగమంబు,వచ్చు సంధికి నుభయంబు వళికిఁ జెల్లు
నతివ జవరాలు బాలింతరాలు ముద్దు, రాలు ధర్మాత్మురా లన రాజసారి. 215

మనుచరిత్రమునందు:—

ఉ. ఇంతలు కన్ను లుండఁ దెరు వెవ్వరి వేఁడెదు భూసురేంద్ర యే
కాంతమునందు నున్న జవరాండ్ర నెపం బిడి పల్కరించులా
గింతియె కాక నీ వెఱుఁగవే మును వచ్చినత్రోవచొప్పు నీ
కింత భయంబు లేక డుగ నెల్లిద మైతిమె మాట లేటికిన్. 216

చారుదేష్ణచరిత్రమునందు:—

క. ఈలలన వేలుపుంజవ, రాలో యచ్చరయొ కిన్నరవధూమణియో
వ్యాళాంగనయో కాకీ, భూలోకస్త్రీల కిట్టిపొంకము గలదే. 217

### విభాగవళులు.

క. తులసీభూషణసంఖ్యకుఁ, దెలుఁగునఁ బరిమాణసంజ్ఞ దేటపఱచుప
ట్టుల నేసి యనుపదమునకు, నలరు విభాగవడి యనఁగ నచ్చును హల్లున్. 218

కాశీఖండమునందు:—

తే. అప్పటికి నియ్యకొంటిఁ గా కంబుజాక్షి, ఋషులపాలిటివే యింతలేసిపనులు
కొదుక కాఁబోతు నాఁబోతుఁ గుమ్ములాడ,నడిమి యాఁబెయ్య దెస వచ్చెనాకుఁ జూడ.

కావ్యచింతామణియందు:—

ఆ. కృష్ణుఁ డిచ్చె నాలుగేసిచీరలు కూర్మి, నింతులకును నాలుగేసిమణులు
తీవితోడ దోసెడేసిమాడలు కడు, నిం పెసంగ గంపెడేసిసొమ్ము. 220

### నామాఖండవిశ్రమములు.

ఆ. అప్ప యయ్య యన్న యరసవ్వ యమ్మక్క, యాయి యనుపదంబు లదుకుసంధు
లుభయమునకుఁ జెల్లుచుండు నామాఖండ, వళు లనంగ నూఁదఁబడక నైన. 221

అప్ప యనుటకు సందితిమ్మన:—

క. ఇప్పటిదాతల సరిగాఁ, జెప్పకురా భట్టుకర్ణశిబిఖేచరులన్
జెప్పుము మూర్తిఘనునివెం, కప్పకు దానమున నిర్భయంబున సభలన్. 222

హాళక్కిభాస్కరునిచాటుధార:—

క. అప్ప లికునతఁడు ఘనుఁడా, యప్ప డొసఁగి మరలఁ జెందునాతఁడు రాజా
చెప్పఁగ వలె సాహిణిమా, రప్పను దానమున ఘనుఁడు రాజు నటంచున్. 223

అన్న అనుటకు పొట్లూరిగోపన:—

క. అన్నలుఁడు రూపమున సిరి, యన్న కళాయుక్తి భరతుఁడన్న కరుణచే
నన్నసముద్రపుపెదచి, న్నన్నకుమారుండు వెంగళామాత్యుఁ డిలన్. 224

మనతెనాలిరామలింగకవి:—

క. చిన్నన్న ద్విపద కెఱుఁగును, బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱుఁగు
న్మిన్నంది మెఱసె నరసిం, గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్. 225

తేలఁబలుకుటకు విక్రమార్కచరిత్రమునందు:—

చ. అనఘుఁడు సింగనార్యునకు నబ్బయ గోపయమంత్రి చిక్కనా
రనయును గల్గి రాత్మజులు రాములు మువ్వురు దోఁచినట్లు పెం
పున వెలయంగ నబ్బయకుఁ బుత్రులు పుట్టిరి రామరాజుఁ గే
సనయును బాచిరాజు గుణసంగుఁడు లింగనయుం గ్రమంబునన్. 226

ఊఁదఁబడక యున్నందులకు వసంతునిఘంటువునందు:—

తే. ఒరుల న మ్మయ్య యనుచోట నూఁదఁబడక
ద్వివిధ మగుఁ బ్రభు నామాంతవిరమణంబు
మహి నయోధ్యకు రాజు రామయ యనంగ
నతనిపట్టంపుదేవి సీతమ యనంగ. 227

రుక్మాంగదచరిత్రమునందు ద్విపదము:—

శ్రీకరగుణసాంద్ర చిరయశోరుంద్ర, ఆకారచంద్ర రామయభాస్కరేంద్ర. 228

అరుసు అనుటకు నాంధ్రకవితాపితామహుఁడు:—

క. చేపట్టిన ధ్రువు లగుదురు, కోపించిన రంభఁ గూడుకొందురు జగతిన్
స్థాపింపఁ బొడవఁ జాలని, యాపందలు సాల్వకోనమరుసున కెనయే. 229

వలకలూరిగోపన:—

తే. గోలకొండమలక గోవుల భక్షించుఁ, గొండవీటివిప్రకులము నెల్ల
బాచమరుసు చేరి భక్షించుచున్నాఁడు, మలక మేలొ బాచమరుసు మేలొ. 230

అమ్మ యనుటకు నీవనిపెద్దిరాజురామరాజుచాటుధార:—

క. ఇమ్మహిలో మహనీయగు, ణమ్ముల నీసాటి గలరె నానావిధదే
శమ్ముల శ్రీరామునినీ, తమ్మా మాయమ్మ నిత్యహర్షము లిమ్మా. 231

క. ఇమ్మా మదభీష్టంబులు, కొమ్మా మాబ్రొక్కు లెల్ల గురుమతితో మా
యమ్మా రఘునందనునీ, తమ్మా సౌభాగ్యసిద్ధిదాయిని వమ్మా. 232

అక్క యనుటకుఁ జాటుధార:—

క. ఇక్కలియుగశక్తులలో, లెక్కింపకు భట్టశంక లేక ధరిత్రిన్
మిక్కిలి మల్లేశునియం, బక్కకు సరివేల్పు గలదె యవనీస్థలిలోన్. 233

క. చొక్కపు శ్రీగిరినిలయుని, మక్కువ మదిలో నెఱింగి మనుజులఁ బ్రోవన్
దిక్కయి నిల్చినమాయం, బక్కకు సరిగలదె సకలభాగ్యస్ఫురణన్. 234

ఆయి యనుటకు రాచపూడివెంకటయ్యచాటుధార:—

క. వ్యాయామజనితమాయో, పాయసమస్తాఘములు నివారణ మగు దు
ష్కాయంబు పూత మగు గం, గాయిని బొడగన్నఁ దాన మాడినమాత్రన్. 235

వణుకూరిగుర్వరాజు శమంతకమణిచరిత్రమునందు:—

ఉ. కాయవచోమనఃస్థలనకల్పితదోషము లెల్లఁ బాయఁగా
నాయెదలోన నిత్యము సనాతనధర్మముఁ బూని నిర్మలం
బాయక కొల్తు రామనరపాలనిరంతరసౌఖ్యదాయి నీ
తాయి సమస్తశోభనవిధాయి మహాఫలసిద్ధిదాయిఁగన్. 236

పంచమీవిభక్తివిరామము.

ఆ. తత్సమంబుఁ జేయుతఱిని బంచమి నన్న, నంటె నను విభక్తు లదుకుసంధి
మెలఁగుఁ గృతులఁ బంచమీవిభక్తివిరామ, మనఁగ నచ్చునకును హల్లునకును. 237

చమత్కారరామాయణమునందు:—

క. నిన్నుఁ జెఱఁ గొన్న హైహయు, కన్నన్ దోర్వీర్య మెక్కుడగు భార్గవు లీ
లన్నిర్జించినరాముని, కన్నను శూరుండు ముజ్జగంబులఁ గలఁడే. 238

ఆదిపర్వమునందు:—

చ. వితతమఖప్రయోగవిధివిత్తము లుత్తమధీయుతు ల్జగ
న్నుతసుమహాతపోధను లనుగ్రహనిగ్రహశక్తియుక్తు లీ
క్రతువున ఋత్విజు లక్కమలగర్భసమానులు పూర్వదిక్పతి
క్రతువున యాజకోత్తములకన్నఁ బ్రసిద్ధులు సర్వవిద్యలన్. 239

కాకుస్వరవళులు.

క. పలుకులతలఁ గలప్రాలకు, వల నగుచోఁ బ్లుతము నిలిపి వానికి రెండున్
వళులుగఁ జెప్పినఁ గావ్యం, బుల నది కాకుస్వరంబుఁ బ్లుతవళియు నగున్. 240

ఆ. ఏకమాత్రహ్రస్వ మినుమడించిన దీర్ఘ, మయ్యె మూఁడుమాత్ర లయినఁ బ్లుతము
భీతిశోకతర్కగీతదూరాహ్వాన, సంశయార్థములను జరుగుఁ బ్లుతము. 241

భాస్కరునిరామాయణమునందు:—

ఉ. ఏ జనకాత్మజ న్దశరథేశ్వరుకోడల రాముభార్యఁ జాం
డోజనులార యడ్డపడరో సురలార సురారి కంచు నం
భోజదళాక్షి శైలవనభూములు దాఁటుచు భీతి నేగుచో
నీజలరాశిఁ జూచి మది నెంత దలంకెనొ యేమి సేయుదున్. 242

మనుచరిత్రమునందు:—

ఉ. ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటిఁ జరించె దోట లే
కివ్వనభూమి భూసురుఁడ నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ దప్పితిం
గ్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుదెంచి పురంబుఁ జేర నిం
కెవ్విధిఁ గాంతుఁ జెప్పఁగదవే తెరు వేది శుభంబు నీకగున్. 243

శోకప్లుతమునకు రామాయణమునందు:—

శా. అన్నా లక్ష్మణ నిన్నుఁ బుణ్యనిధి నే నజ్ఞాననై పల్కితి
న్నన్నా పాపము వచ్చి ముట్టుకొనియె న్నాపాలిదైవంబవై
యున్నీచుం బరిమార్ప వేగఁ బఱతేవే నన్ను రక్షింపు మీ
యన్నం గ్రక్కునఁ జీరవే యరుగవే యత్యుగ్రశీఘ్రంబునన్. 244

తర్కప్లుతమునకు హరిశ్చంద్రోపాఖ్యానమునందు:—

శా. ఓరీ రాజకులాధమా నృపులు లేరో వేఁట రారో మద
క్రూరాభీలమృగావళిం దునుమరో ఘోరాటవు ల్లేవో నా
యారామంబు గలంచి జంతుతతి మాయం జేసి యస్మత్కుమా
రీరత్నంబులు వేఁడ వచ్చినను వారి న్నొంచినా వేమిరా. 245

శాంతిపర్వమునందు:—

మ. అనుమానింపక తోడఁబుట్టులనె కాదా తున్మి తూఁటాడె నెం
దునుఁ గ్రొన్నెత్తురు లేఱులై పఱవ నింద్రుం డుగ్రతన్ దైత్యులన్
మును లవ్వీరు భజింపరో క్రతువు లామోదంబుతో నమ్మహా
త్మునిఁ జేయింపరొ యూర్ధ్వలోక మది కాదో నాక మూహింపుమా. 246

రంగనాథునిరామాయణమునందు ద్విపదము:—

అట్టినామీఁద నీవా యలిగెదవు, పట్టి చెట్టలు వాపి పాఱవైచెదను. 247

ఆనుశాసనికపర్వమునందు:—

ఉ. ఆనరనాయకుం డొకమహాధ్వర మెంతయు వేడ్కఁ జేయుఁగాఁ
బూని మహీసురావలికిఁ బూజ యొనర్పఁగఁ దాను బ్రాహ్మణుం

డై నయ మారఁగా ననలుఁ డాతనిపాలికి వచ్చి! వాకు నీ
వే నృప నీదుపుత్రిఁ గృప యేర్పడ దానముగాఁగ నావుడున్. 248

దూరాహ్వానప్లుతము:—

తే. ఆదితేయార్చితాంఘ్రిపద్మా యనంగ, ద్వారకాపురమధ్యసద్మా యనంగ
నసురకులవైరివీరులారా యనంగ, రసికచిత్తాబ్జవాసులారా యనంగ. 249

కళాపూర్ణోదయమునందు:—

మ. అకటా యే మని దూఱుదాన నిను నాథా వేఁగుజా మయ్యెఁ బొం
దిక గాఁ బాదము లొత్త ర మ్మనుట గానీ యొంటి యేమో కదా
నికటక్షోణికిఁ జేర ర మ్మనుట గానీ కొంత నెయ్యంపుపూ
నికతోఁ గన్నుల విచ్చి చూచుటయు గానీ లే దొకింతేనియున్ 250

సంశయప్లుతము:—

ఆ. హరి యనంగ నాతఁడా నిన్నుఁ గంసు న, డంచెఁ గృష్ణుఁ డీతఁడా యశోద
కెంతభాగ్య మబ్బె నేబోటి నాబోటి, నెలఁత కట్లు గలుగు నే తలంప. 251

రామాభ్యుదయమునందు సుగంధివృత్తము:—

అంగనాలలామఁ గానవా లతాకుడుంగమా, తుంగమా భుజంగమా పతంగమా కురంగమా
లుంగమా లవంగమాతులుంగమాధవీనట, ద్భృంగమా వనీరమా కరీరమా సమీరమా.

విజయసేనమునందు:—

ఉ. వల్లభుఁ డేగు దుర్లభుఁడు వానిదెసం దగు లూఁది యిమ్మెయిన్
దల్లడ మందె దేల యుచితస్థితికి న్మనుఁ బాపఁ జూపినన్
దల్లియు బంధులోకమును దండ్రియు నే మనువా రెఱింగి రే
నుల్లమ యిట్లు నీవుఁ దగునో తగదో పరికించి చూడుమా. 253

రామాయణమునందు:—

క. జనకజకు సుమిత్రానం, దనునకుఁ బ్రణమిల్లి సముచితస్థితి దర్భా
సనమున నుండఁగ రఘుపతి, యనుజన్ముని జూచి నేమమా జనపతికిన్. 254

## ప్లుతయుగవిశ్రామములు.

క. తా మేపర్ణము లైనను, త్వామండలమునను బ్రాణమైత్రి గలిగినన్
దామోదర ప్లుతయుగవి, శ్రామము లనఁగాఁ బ్లుతాక్షరద్వయ మమరున్. 255

వజ్రపంజరశతకమునందు:—

ఉ. శ్రీగజగామినీమణిని సీతను గా నిరపాయిఁగాఁ ద్రిలో
కీగృహమేధిఁగా గరుడకేతనుఁగా భవరోగవైద్యుఁగా
నాగురువాన నిన్నె మది నమ్మితి వేఱొకవేల్పుఁ గొల్వ నీ
వే గతి కావవే రఘుపతీ శరణాగతవజ్రపంజరా. 256

వ. ఈపదునొకొండును నుభయవళిభేదంబు లింకం బ్రాసయతు లెట్టి వనిన. 257

గీ. గీతముల సీసములను సంగీతములను, విరతి విడనాడి యొక్కొక్కచరణమునను
రెంటికిని బ్రాసవర్ణంబు నంటఁ బలుకఁ, బ్రాసవిశ్రాంతు లండ్రు కబ్బముల వాని. 258

ఆ. దేవకీకుమార గోవర్ధనోద్ధార, తోయజాక్ష పాండవేయపక్ష
ఘనవినీలగాత్ర మునిజనస్తుతిపాత్ర, యదుకులాబ్ధిసోమ కదనభీమ. 259

అగ్రామ్యవిరామంబులు:—

ఆ. వికటకవులు కొన్ని వింతలు గల్పించి, కవిజనాశ్రయమునఁ గలిపినారు
వానిఁ గైకొనంగ వల దప్రయుక్తంబు, లేల చెప్ప భీముఁ డెఱిఁగియెఱిఁగి. 260

వ. అవి యెవ్వి యనిన. 261

క. వెలయఁ గకారాదులు భూ, తలమున నైదైదువళులు దా మగు సముచుర్
లలనామతనుఁడు రేచన, నలినభవనిభుండు గుణవతంసుం డనఁగన్. 262

వ. ఈపద్యములోఁ జెప్పినయయిదువర్గములయందును మొదలివర్ణములు నాల్గింటికి వర్గవళ్లు గనుకఁ జెల్లుబడి యవి యున్నియు దాపలఁ బూర్ణబిందువు లేకుండిన ననునాసికములకుం జెల్లవు. ఆబిందువు లున్నచో బిందుయుతులు గనుక నవి చెల్లును. ఈభేదము చెప్పనందుచేత నీపద్య మగ్రామ్యము. 263

అగ్రామ్యసంబంధవళులు.

క. దడలకు భేదము లెంచక, వడియును బ్రాసంబు నిలుప వచ్చును గృతులం
దది యెట్లన్నను శ్రీహరి, దొడిబడి దానవులఁ జంప డులి యాయె ననన్. 264

వ. ఈచెప్పినదడలకుం బదాదినున్న చతుర్థవర్గసరళ మాదేశ మై వచ్చునప్పు డాదేశయతిగాఁ జెప్ప వచ్చునదియుఁ గాక యారెంటికిని దాపలించి నెఱసున్నలున్నప్పు డనుస్వారసంబంధయతులు గనుక నటువలెను జెప్పవచ్చు నవి గలుగఁ జెప్పలేదు గాన నిది సమ్మతి గాదు. 265

అగ్రామ్యవర్ణచతుష్టయపదంబు.

క. యరలవలనునీనాల్గును, వసుసతి దమలోన వళ్లు రయమునఁ జెల్లున్
ధరశవసహావర్ణంబులు, సరవి నొకటి కొకటి చెల్లు హరినిభ రేచా. 266

వ. ఈ మొదలను జెప్పినయక్షరలవలకు నాల్గిటికిని జెల్లుబడి గాదు శషసహలలోపలను దొలుతటివి మూఁడును నూష్మవిశ్రాంతులు గనుకఁ జెల్లును వానికి హకారము చెల్లదు. ఇవి తెలియక చెప్పినకతంబున నివియు నగ్రాహ్యంబు లయ్యె. 267

అగ్రాహ్యాభేదవర్గయతులు.

క. ధరఁ బఫబభ మాక్షరములు, పరువడి నీయేనుగూడ వాతోఁ జెల్లున్
సరి సంభావన వడి యన, మరుదీమను లేమ; కీరవాణి యనంగన్. 268

వ. పంచమవర్గాక్షరము లైదింటిలోను వబల కభేదయతి గానఁ బ్రథమద్వితీయచతుర్థ వర్ణములు వకారమునకు నభేదవర్గయతులు గాన నవి నిలుచును మకారము నడపదు. ఇది విచారింపక చెప్పినాఁడు గాన నిదియు నయుక్తమని తెలిసికొనునది. 269

తే. భరితభువనార్ణవంబుతో బ్రంత సరియె, రమ్యమణిరాజరాజుతో లక్క సరియె
లలితవీణారవంబుతో ఢక్క సరియె, యనఁగఁ జెల్లు నభేదాఖ్య నమరువళ్లు. 270

వ. ఈమూఁటిలోపలను భకార వకారములకు నభేదవర్గవిరతి గనుకఁ బ్రయోగింప వచ్చును, లవర్ణ ఢవర్ణములకు నభేదవర్గయతులును గావు గావునఁ బ్రయోగింప రాదు రేఫమునకును లకారమునకును గ్రాహ్యంబు గాదు వానికిని లక్షణవిలాసమువారు తెలియక కొన్ని యుదాహరణంబులు వ్రాసినారు. అవియును వివరించెద. 271

శృంగారనైషధమునందు:—

క. కైలాటరాయ యభినవ, లీలామకరాంక చంద్రరేఖాంకురచూ
డాలంకారపదాంబురు, హాలింగితసుఖితనిర్మలాంతఃకరణా. 272

రామాయణమునందు:—

క. దానవసుందరు లత్తఱి, జానకి నందలముమీఁద నమ్మద మొదవన్
గా నిలుప శారదాభ్రవి, లీనత నేపారుచంద్రరేఖయు వోలెన్. 273

వ. సంస్కృతమునందు రేఖాలేఖాశబ్దములు రెండును గలవు గాన నీరెండు పద్యములయందును జెప్పిన రేఖాశబ్దము మొదలిది తృతీయాంతస్థ మని యెఱుఁగునది. 274

హరిశ్చంద్రునికథయందు ద్విపదము:—

చీఁకటి విరియించుఁ జిఱునవ్వు పసిఁడి, రేకులతో నెదిరించుచెక్కులును 275

వ. కొందఱు రేకులతో మురాళించుచెక్కులును అని చదువుదురు అది వ్రాఁతతప్పగాని కవిహృదయము గాదు. 276

వసుచరిత్రమునందు:— ×

శా. ఓలంబాలక యోల యోల యన నోలో లంచు మేలంబునన్
లోలంబాలక యొత్తు గ్రుంకి విసవల్లుల్దున్ని తూఁటాడి కెం

× [illegible]

గేలం బూని తటాలున న్నెగసె నక్షీణాంబునాథాంబుజా
క్షీలోకంబు జయించి వారలయశశ్శ్రీఁ దెచ్చు చందంబునన్. 277

వ. ఈపద్యము రెండవచరణము మొదలను లోలంబాలకయనికవిహృదయము. ఇది గానక కొంద "ఱిందిందిర శ్చంచరీకో రోలంబో బంభరోపి చ" అని యున్న దని రోలంబాలక యని చదువుదురు. ఇట్లని రామరాజభూషణకవితలంపు గాదు. 278

క. నణ లను రెండక్కరముల, కును వడి ప్రాసంబుఁ బెట్టుకొన వచ్చుఁ గృతిన్
విను ఱరల కిట్లు పెట్టం, జను లళల కభేద మరయ సర్వజ్ఞనిధీ. 279

వ. ఈచెప్పినమూఁటిలోపలను మొదలం జెప్పిననణలకును సరసవడిని కడను జెప్పినలళలక భేదవిరతియుఁ గనుక నీరెంటను గూర్పవచ్చు నను నడుమను జెప్పినఱరలకు "రయోస్తు నిత్యంస్యాత్" అని శబ్దశాసనసూత్రముకలిమింజేసి యేకతరయుతు లగుటనుం గూర్ప రాదు అట్లు గాన నీపద్యమును బ్రశస్తము గాదు. 280

వ. ఇవి నలువదియొక్కటియు యతిభేదంబు లింకఁ బ్రాసస్వభావం బెట్టి దనిన. 281

**మూ. సూ:—ద్వితీయో వర్ణః ప్రాసో త్రపాదపాదేషు, కించ ప్రాసస్సర్వేషు చైక ఏవ స్యాత్.**

తే. ప్రథమపాదద్వితీయాక్షరంబు ప్రాస, మయ్యెఁ బదపద్యముల నడుగడుగునందు
నదియు రెండవవర్ణ మై యమరు సీస, గీతదండకమంజరీకృతులఁ దక్క. 282

## ప్రాసపూర్వాక్షరనిర్ణయము.

క. గురులఘువులలో నెయ్యెది, మురహర తొలిచరణమునకు మొదల నిలుచు ని
ద్ధర నాపై నిడుప్రాసా, క్షరములఁ బూర్వమున నదియ కదియింప నగున్. 283

ఆ. దానపారిజాత వాసవావరజాత, ఘనఘనాఘనాంగ దనుజగర్వ,
భంగ యనుచు నిట్లు ప్రాసాదులను గూర్ప, వలయు నొక్కభంగివ్రాలు కృతుల. 284

ఆ. క్రింద జడ్డలును బిఱుంద బిందువులును, నూఁది ప్రాసములకు నుండె నేని,
హ్రస్వ మొకటి నిడుదయక్కరం బొక్కటి, వాని మొదల నిలుప వచ్చు నెందు. 285

ఆ. పక్షిరాజపత్ర రాక్షసతృణదాత్ర, దంతిభయవిరామ శాంతిధామ
యింద్రనీలమూర్తి సాంద్రపాండురకీర్తి, యనఁగఁ బ్రాసమాత్రకాదు లొప్పు. 286

ఆ. వేదవేద్య యసమవృత్తపాదములను, బ్రాసనియమరహితపాదములను
వలసినట్లు మొదలివ్రాలు సెప్పఁగ నొప్పు, నొక్కదానగురువు నొకట లఘువు. 287

## స్వస్థానార్థసమవృత్తోపజాతివృత్తము.

క్షమాకళత్రున్ వనజాతనేత్రున్, గామేపలీశుం ద్రిజగత్ప్రకాశున్
దమాలనీలు న్సముదారశీలున్, హేమాక్షవైరి న్భజియింతు శౌరిన్.

ఆ. వారిజాతగర్భవామదేవసహస్ర, నయనముఖ్యపుణ్యనామ యనుచుఁ
బ్రాసనియతి లేనిసీసాదిపదముల, మొదల రెండు నిట్లు గదియుచుండు. 289

## ప్రాసాక్షరస్వరమైత్రి.

తే. ప్రాసముల కెల్లఁ దుల్యాక్షరంబు లైనఁ, జాలు స్వరభేద మైన దోషంబు లేదు
చరణములకడఁ గూర్చుప్రాసముల కెల్ల, నన్నియు సమస్వరంబులై యమరవలయు.

ఆ. సరసిజాతనేత్ర దురితగుల్మలవిత్ర, హరితనూజమిత్ర గరుడపత్త్రి
ధారుణీకళత్ర నీరదాసితగాత్ర, యనుచుఁ గూర్ప వచ్చు నచ్చు లెల్ల. 291

క. దురితద్విపహర్యక్షా, నరకమురాసురవిపక్ష నాళీకాక్షా
శరధిసుతాలయవక్షా, కరినాయకరక్ష హరముఖసురాధ్యక్షా. 292

తే. వట్రువయు ద్విత్వమును గలవ్యంజనంబు, ప్రాస మై యుండు నెడఁ బెఱప్రాసములకు
వ్యంజనంబు సమాక్షరం బైనఁ జాలు, వానిపై నేస్వరం బైన బూనఁ వచ్చు. 293

ఆ. నకిఁ బూర్వజన్మసుకృతఫలంబునఁ, గాక తనువిభానిరాకృతార్భు
నిక్కృపాపయోధి దక్కఁగఁ గొనుటకుఁ, దరమె భోజసుతకుఁ దక్క ననఁగ. 294

కర్ణపర్వమునందు:—

క. చావరు నొవ్వరు పాండవు, లేవురు నని నీవు సెప్ప నిప్పలుకులు దుః
ఖావేశకరము లై చే, తోవృత్తిఁ గరంపఁ జొచ్చె దుర్భరభంగిన్. 295

కవికర్ణరసాయనమునందు:—

మ. అమరీవిభ్రమరీతిలోలనయనాహాస్త్రాబ్జదోర్మూలయా
వమణీదండకచామరాగ్రపవమానాస్పందనాందోళన
క్రమశోభానృపకుంతలప్రకర ముత్కృష్టార్హ మయ్యెం దదీ
యమృదుస్పర్శసుఖోన్నతిం బరవశం బై తూఁగుచందంబునన్. 296

క. విరమము స్వరప్రధానము, ధరఁ బ్రాసము వ్యంజనప్రధానము నగుటన్
స్వరసంధిఁ బొందునపుడును, బరుచిరముగ హల్లు దాన ప్రాసము లయ్యెన్. 297

క. అనలు వెట్టిన సిలువకఁ, దా నూరక యలిగి యాసుపంతిని జేరెన్
దానవసంహరుఁ డేక్రియ, చే నిఁకఁ జనుదెంచు నాకుఁ జెప్పవె యనఁగన్. 298

## ప్రాసభేదంబులు.

సీ. అర్ధబిందుసమాహ్వయముఁ బూర్ణబిందుఖండాఖండములు సంయుతాక్షరంబు
ధర సంయుతాసంయుతము రేఫయుతలఘుద్విత్వవికల్పముల్ వెస నుభయము
ననునాసికప్రాసమును బ్రాసమైత్రియుఁ బ్రాసవైరంబు స్వవర్గజంబు
బుప్రాసలఘుయకారప్రాసములు నభేదంబును సంధిగతంబు ననఁగఁ

తే. బదియు నేడు దెఱంగులఁ బరిఢవిల్లుఁ, బ్రాసములు పూర్వసుకవిప్రబంధములను
గ్రమత లక్షణలక్ష్యయుక్తంబు గాఁగ, దేటపఱిచెద వాని నిశాటదమన. 299

## సమప్రాసములు.

తే. పూర్వమున నర్ధమైనను బూర్ణమైన, దిగువ జడ్డకారంబైనఁ దగిలి మొదలి
ప్రాస ముండినయెడ సమప్రాస మనఁగఁ, బరప నన్నియు నట్లనఁ గదియు వలయు

## సమప్రాసములం దర్ధబిందుప్రాసము.

ఆ. వీఁకఁ బక్షిముఖుని దాఁకి కోసలవల్ల, భుఁడు బలాసురాంతకుఁడు సెలంగ
నవనిఁ గూల్చె ననుట నర్ధబిందుప్రాస, మిట్లు గూర్ప వలయు నెల్లకడల. 301

## పూర్ణబిందుప్రాసము.

క. పొందింప వలయు నెల్లెడ, బృందావనచారి పూర్ణబిందుప్రాసం
బిందీవరాక్షి భీష్మక, నందనఁ జేకొనియె నందనందనుఁ డనఁగన్. 302

## ఖండాఖండప్రాసములు.

క. నిడుపులు నరసున్నలు దమ, కెడమను గలకచటతపల కిలఁ బ్రాసము లై
దొడరును నిర్బిందువు లా, కృడ ఖండాఖండసంజ్ఞ నిరశశినయనా. 303

ఆదిపర్వమునందు:—

క. వీఁకఁ బఱతెంచి నల్గడఁ, దాఁకినఁ గడు నలిగి ఘోరతరశరహతి న
మ్మూఁకలు విరియఁగ నర్జునుఁ, డాకర న నేసె నుగ్రుఁడై రణభూమిన్. 304

విరాటపర్వమునందు.—

క. నాకొఱఁత దీర్చి వచ్చితి, నీకొఱఁతయు నింక సూతుని న్దెగఁ జూడ
స్లోకము వంచింపఁగఁ దగు, చీఁకటిరే యొదవె నేమి సేయుదొ చెపుమా. 305

ద్రోణపర్వమునందు సీసపాదము:—(ఇది పొరపాటు. పు. సూ.)

మూఁకలు విరియించి వీఁక నాచార్యాదియోధుల కెల్లను నొక్కదెపను. 306

రుక్మాంగదచరిత్రమునందు:—

ఉ. ఒకపుణాకలాప వికచోత్పలలోచన యిప్పు డియ్యెడన్
గాకులు చంప కుండ నను నైకొని కాచిననీకృపాగుణం
బే కలిగె న్వసింపఁ దగునే తొలిపుట్టువునందు భర్తపైఁ
గాఁకలు సేసినట్టిఘనకల్మషము ల్విను నీకుఁ జెప్పెదన్. 307

ఆదిపర్వమునందు మత్తకోకిల:—

తీఁగయుయ్యెల నూగుఁ జల్లని తియ్యమామిడిమోకలం
డాఁగుఁ బువ్వులతేనెసోనలఁ దారుఁ గేతకిఁ జేరుఁ బు

న్నాగపున్నాగమహాగవీథుల నాట్యము ల్సచరించు నా
భోగనాగలతాగృహంబుల భోగము ల్గనువేడుకన్. 308

రామాయణమునందు ద్విపదము:—

మూఁగి చరించునమ్మైకరితుమ్మెదలు, బా గొప్పఁ గొప్పునఁ బరఁగినదాని. 309

వరాహపురాణమునందు:—

క. ఆచింతామణి ముని తన, పేఁచ మడఁచుదాఁక నీక పృథులోభముచే
దాఁచుకొనుఁ గాక నాచే, నీచే నిఁక మోసపోవునే నరనాథా. 310

ఉద్యోగపర్వమునందు:—

క. మీటుగల రథికులను నొక, నాటికి వేవుర వధింతు నరుశరములు నో
నాటి పడవైచునంతకు, వేఁటాడెదఁ బ్రతిబలంబువీరుల నెల్లన్. 311

ఆ. బోఁటి యొకతె పెండ్లిపాట పాడఁగఁ జొచ్చె, నాఁపలేనివిరహతాపమునను
జేసి గూర్చి తాను బెండ్లికూఁతురు గాఁగ, గోత్రధరుఁడు పెండ్లికొడుకు గాఁగ. 312

ఆదిపర్వమునందు:—

క. ఆపన్నగముఖ్యులఁ దన, వీఁపునఁ బెట్టుకొని పఱచి విపినములు మహా
ద్వీపములు గిరులు సకలది, శాపాలపురములుఁ జూపెఁ జని వారలకున్. 313

సంయుతాక్షరప్రాసము.

తే. సంయుతాక్షరప్రాసమై జగతి వెలయు, గర్గుఁ డర్చించుదైవంబు భర్గుఁ డనఁగఁ
బక్ష్మలేక్షణకొ నతిసూక్ష్మ మనఁగఁ, జంద్రవంశ్యుఁడు భోగదేవేంద్రుఁ డనఁగ. 314

సంయుతాసంయుత ప్రాసము.

తే. రలలు తిమ్మక్రింప జడ్డలైఁ గ్రాలువ్రాలు, ప్రాసవర్ణంబులై వానిఁ బాసియైనఁ
గూడి యైనను బెఱయుడుగులను నిలుచు, సంయుతాసంయుతప్రాససంజ్ఞఁ దనరి. 315

తే. పాఁడి ద్రచ్చఁగ నిమ్ము నాతండ్రి కృష్ణ, వేఁడుకొనియెద నందాఁకఁ బండ్లు దినుము
దుండగపుచేష్టలను నోటిగాండ్రతనము, మెండుగాఁ జొచ్చె నీకు నై దేండ్లు కనఁగ.

రేఫశ్లిష్టమునకు నాదిపర్వమునందు.—

ఉ. క్షత్రియవంశ్యులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రు లనఁగాఁ దగునాలుగుజాతుల న్స్వచా
రిత్రముఁ దప్ప కుండఁగఁ బరిక్షితుకాచినయట్లు రామమాం
ధాతృరఘుక్షితీశులు ముదంబునఁ గాచిరి యీయుగంబునన్. 317

వ. మాంధాతృశబ్దము ఋకారాంతము గనుకఁ దకారముక్రింద నున్నది. ఋటువసుడిగాని
ప్రకారవడి గాదు. అందులకు. 318

కవికర్ణరసాయనమునందు సీసగీతి:—

తే. దానగుణశాలి భూనరుద్ధరణదక్షుఁ
డనిశమఘదీక్షితుండు మత్తారిహారిణ
విహృతినిరతుఁడు యువనాశ్వవిభుసుతుండు
ఘనుఁడు మాంధాత నృపుఁ డైనకాలమందు. 319

సోమునిహరివంశమునందు:—

శా. నాతో మార్కొన లేరు నిర్జరపురీనాగేంద్రబృందారకా
రాతుల్ మున్నగు దేవసంఘములు పోర న్ధీరసంగ్రామకృం
దీత్రైలోక్యమునందుఁ గల్గఁడు రణం బెచ్చోట లేకుండఁ గాఁ
జేతుల్ వ్రేయుఁ వృథాభరం బగుచు వచ్చె న్దేవ యీమేనికిన్. 320

దేవీవిజయమునందు:—

తే. వాక్త్రినేత్రాంగనాశచీశక్తు లధిక, సంభ్రమంబునఁ గుంభనికుంభదైత్య
హంత్రిఁ బూజింపుదురు త్రయీమంత్రములను, స్తోత్రములు చేసి మంగళారాత్రిక లిడి.

పద్మపురాణమునందు:—

క. శ్రీకరచక్రాంకితు లగు, లోకులు శుద్ధులును బుణ్యులును నగుదురు వా
రీక్రియలు లేక యుండిన, బ్రాకృతు లనఁ బతితు లనఁగఁ బడుదురు జగతిన్. 322

లకారశ్లేషమునకు రాఘవపాండవీయమున:—ఇది పొరపాటు. పు. సూ.

శా. లోకత్రాణరతిం దదాదిమమహీలోకప్రవేశోత్కభా
షా*క్లిష్టప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీరగ
న్వాకల్పామలరామభారతకథాసర్గంబుల న్నించువా
ల్మీకివ్యాసులఁ గొల్చెదం దదుభయశ్లేషార్థసంసిద్ధికిన్. 323

## రేఫయుతప్రాసము.

ఆ. సుదులు తెలుగులందుఁ బొడమ వ్రాకైవడి, వ్రాలు కొమ్ము క్రాఁకవడులు గాన
రేఫయుతసమాఖ్యఁ గృతులఁ బ్రాసము లగు, సొరిదిఁ దమకుఁ దాము సుదులఁ బాసి.

క. సంగ్రామరంగమునఁ బెలు, చం గ్రమ్ముచునున్న సాల్వజగతీపరుమే
నం గ్రుచ్చిపార నాటెం, జెం గ్రూరాస్త్రములు నాల్గు శ్రీకృష్ణుఁ డొగిన్. 325

క. ఈకార పలుకునకు మొద, లైక్రాలుచుఁ దేలి ప్రాస మగుఁ దనతనకే
శ్రీక్రొమ్ముడిసౌందర్యము, వాక్రుప్పం దరమె యురగపతునకు నైనన్. 326

## లఘుద్విత్వప్రాసము.

తే. ఘన లఘుద్విత్వసంజ్ఞకంబు లయి కొన్ని
యూఁదఁ బడని క్రారలకోడ కొకటి కొకటి

ప్రాసముల కగుఁ దమలోనఁ బ్రతియుగము
విద్రుచె వినతాత్మజుఁడు దిక్కు లద్రువ ననఁగ. 327

## వికల్ప ప్రాసములు.

తే. పంచవర్గంబులను గనుపట్టునట్టి
పొల్లు లనునాసికాక్షరంబులను గదిసి
తమదుపంచమములుఁ దృతీయములు నగుచు
నమరుఁ బ్రాసంబులకు వికల్పాహ్వయముల. 328

తే. ప్రాజ్యగసమానధృతి సుధారుజ్నిభాస్య, ప్రజ్నిచయనక్తకంఠ దావాగ్నిపాయి
దిఙ్మహితకీర్తి యర్జునయుఙ్మభేది, వాఙ్మనోహరనుత యనదృఙ్మహాత్మ. 329

## ఉభయప్రాసము.

ఆ. ధాత్రిఁ బాణినీయసూత్రములను దృతీ, యోష్మమును ద్రుతంబు నొక్కచోటఁ
గ్రమత షాక్షరము ణకారము నై ప్రాస, ములకు నుభయసంజ్ఞఁ బొసఁగు రెండు.

త్రైశంకవోపాఖ్యానమునందు:—

క. ఝషకేతుద్విషునకుఁ గి, ల్బిషపర్వతవృషున కమృతవిషనిధిజామా
త్రిషునకు ఋషిపూజితునకు, విషమాక్షున కింద్రముఖదివిజపక్షునకున్. 331

సాంబవిలాసమునందు:—

క. వసుధాకళత్రునకు సా, రసదళనేత్రునకు మరుదరాతిమదతమో
విసరాంబుజమిత్రునకు, స్వఃషమశిలీముఖసనాసనిభ గాత్రునకున్. 332

తే. ప్రాణములఁ బాపె నాహవక్షోణియందుఁ, బ్రాణవల్లభఁ గొని చన్న దానవేంద్రుఁ
దమ్ముఁడును దాను గిశజాతమ్ముతోడ, శరధి బంధించి దాఁటె దాశరథి యనఁగ. 333

ఉద్యోగపర్వమునందు:—

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణశల్యులున్
బ్రాణము లాసుయోధనుసిపాలివ యంద్రుం నిజానుజన్ము ల
క్షీణపరాక్రము ల్సుతు లజేయులు బాహ్లికసోమదత్తు లా
స్థాణున కైన నోడరు వశంబె జయింపఁగ వారి నేరికిన్. 334

కాళహస్తిమాహాత్మ్యమునందు:—

మ. ప్రణతు ల్సేయుచుఁ గాంచెఁ గుంభజుఁడు లోపాముద్రతోఁ గూడి ద
క్షిణకైలాసము నంబికావరకృతశ్రీపాదుకావ్యాసమున్
మణిమంత్రౌషధవాసము న్స్వర్ణముఖీమాయావిపర్యాసమున్
గణవాటీతనటీవిలాసము సమగ్రశ్రీసముల్లాసమున్. 335

కాశీఖండమునందు:—(ఇది పొరపాటు. త్రినయన, అగును. పు. నూ.)

క. త్రిణయను నిర్వాణివాసము, నణిమాద్యైశ్వర్యవితరణామరతరువు౯
మణికర్ణిక ముక్తిపథగా, మణికర్ణికఁ దలఁచె మూఁడి మానసవీథి౯. 356

రామాయణమునందు:—

చ. రణమున నుగ్రసాయకపరంపర భానుకులం బరాతుల
క్షణము జగం బవానరముగా విలు నేర్పున మద్భుజావిజృం
భణమును జూపి తండ్రిమదిఁ బట్టినచింత దొలంగఁ బెట్టి శూ
ర్పణఖకు నిట్లు వాటిలినబన్నము నీఁగుము నేనవశ్యము౯. 337

మధుసేవనమునందు:—

క. పో నుద్యోగముఁ జేసిన, ప్రాణంబా యింక నీకుఁ బాథేయం బీ
మానినిమందస్మితమధు, రాననచంద్రికలు గ్రోలి యరుగుము పిదప౯. 338

శృంగారషష్ఠమునందు:—

క. అనుటయుఁ గృష్ణద్వైపా, యనతనయుం డిట్టులనియె నపహితమతి యై
విను మతిగుహ్యము నారా, యణకవచము భక్తవాంఛితార్థప్రదము౯. 339

ఆరణ్యపర్వమునందు:—(ఇది పొరపాటు. "త్రినయన" అగును. పు. నూ.)

చ. కనకగిరిం బ్రదక్షిణముగా శశిభాస్కరతారకాగణం
బనవరతంబుఁ ద్రిమ్మఱు మహామునిసప్తకమండలంబుతో
ననఘ తదీయశైలశిఖరాగ్రమునందుఁ బయోరుహాసన
త్రిణయనవిష్ణు లుండుదురు దేవగణంబులు గొల్వుచుండఁగ౯. 340

## అనునాసికప్రాసము.

తే. తమకుఁ దాము ద్విత్వంబు లైతనరునవియుఁ
బూర్ణబిందులు డాపలఁ బొరయునవియుఁ
గలసి యనునాసికప్రాసము లను పేర
నమ లమరుఁ గావ్యములయందు దమకుఁ దారు. 341

క. మిన్నేఱు పాదమున ధాత, నాభిని గుసుమశరు నెదం గాంచిననీ
సాన్నిధ్యము దొరకుటకై, సన్నుతి సేయుదురు నిన్ను సనకాదు లజా. 342

క. తమ్ములను మల్లికాకుసు, మమ్ముల మరువాదిపత్రమాలికలను భ
క్తిమ్మురసంహరుపూజలు, నమ్మదమున సలుపఁ గలుగు సకలార్థంబుల్. 348

## ప్రాసమైత్రిప్రాసము.

తే. గట్టిబిందువుమీఁదిబకారమునకు, జమిలిమాప్రాసమైత్రి నా జరుగుచుండుఁ
గమ్మతావులు వెదచల్లునంబుజములు, శంబరారాతి చేతివాలమ్ము లనఁగ. 344

## ప్రాసవైరము.

తే. కబ్బములు రేఫమునకు అకారమునకు, మైత్రి గలుగమిఁ గవిశిఖామణులు ప్రాస
వైర మనుచును గలపరు వాని నెందుఁ, గూర్తు రెండు నెఱుఁగక కుకవిజనులు. 345

## స్వవర్గజప్రాసము.

తే. గ్రంథమంథశబ్దంబులఁ గలద్వితీయ, వర్ణములు రెండును నఘోషవర్ణము లగు
నైన నిజవర్గభవచతుర్థాక్షరములఁ, గలియుఁ బ్రాసంబులను స్వవర్గజము లనఁగ. 346

వ. శ్రంథ గ్రంథ సందర్భే యను ధాతువువలనను శాస్త్రద్రవిణయోర్గ్రంథః అని నామలింగానుశాసనమునందు నానార్థవర్గములోపలను దవర్గద్వితీయాంతములయందే అమరసింహుఁడు చెప్పుటచేతను గ్రంథిశబ్దము తనయందు రెండవదైనాయి తవర్గమునందు ద్వితీయాక్షర మైనను బ్రాసములయందుఁ జతుర్థాక్షరములకు మహాకవిప్రయోగములు గలుగుటం జేసి చెల్లును. 347

అరణ్యపర్వమునందు:—

ఉ. అంధకవృష్ణిభోజకురాన్వయభూపతు లెల్ల నీదెసన్
బాంధవసౌహృదప్రణయభక్తివిశేషము లొప్ప నీమనో
గ్రంథి యడంగఁ జేయు నెసకంబునఁ బూనినవారు లోభమో
హాంధులు ధార్తరాష్ట్రులు నయమ్ము మెయి న్మన కుర్వి యిత్తురే. 348

విరాటపర్వమునందు:—

ఉ. బాంధవశాత్రవాకలితభావభవాభవపాశబంధసం
బంధవిరామకామపరిపక్వవివేకనిరూఢభక్తహృ
ద్గ్రంథివిభేదనా పరమకారుణికా పరిమాణదూర దుః
ఖేంధనపావకాయితసమీక్షణశైత్యమహోద్భుతాత్మకా. 349

వ. మంథ విలోడనే యను ధాతువు కవికల్పద్రుమమునందుఁ దవర్గద్వితీయాంతధాతువులలోను బరిగణిత మైనది గనుక మంథశబ్దములోని రెండవదైనాయి తవర్గమునందు ద్వితీయాక్షర మైనను బ్రాసములపట్లను బూర్వకవిప్రయోగములు గలుగుటచేతను జతుర్థవర్ణములకుఁ జెప్ప వచ్చును. 350

ద్రోణపర్వమునందు.—

క. సింధురము మహోద్రేకము, దాంధం బై వచ్చెనోజ నాచార్యునిపై
గంధవహసుతుఁడు గవయఁగ, మంథరగతి నవ్వఁ డాఁగు మనయోధులలోన్.

ఆముక్తమాల్యదయందు:—

ఉ. కంధరనీలవర్ణ మధుకైటభనాగసుపర్ణ యోగిహృ
ద్గ్రంథిభిదోర్థభోగివనితాస్వనవచ్ఛ్వనస్రవచ్ఛిర
స్సంధివనన్నిశాపతిరసస్రుతిదుగ్ధపయోధివీచికా
మంథరకేళికాధర సమాశ్రితపఙ్క్తిశిరోధిసోదరా. 352

వ. బుధ అవగమనే అనుధాతువువలనను బుధశబ్దములోని రెండవవ్రాయి తవర్గమునందుఁ జతుర్థాక్షర మైనను ప్రాసములపట్లను బూర్వకవిప్రయోగములు కలుగుటచేతను ద్వితీయవర్ణమునకుఁ జెప్ప వచ్చును సుధాశబ్దము మొద లైనవానికిని నిటువలెనే యని తెలిసికొనునది. 353

ఆదిపర్వమునందు:—

ఉ. కాదన కిట్టిపాటియపకారము తక్షకుఁ డేకవిప్రసం
బోధనఁ జేసి చేసె నృపపుంగవ నీవు ననేకభూసురా
పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతిన్ హుతవహోగ్రమహోగ్రశిఖాచయంబులన్. 354

నృసింహపురాణమునందు:—

క. వేదము లాదిగఁ గలయ, ష్టాదశవిద్యలకు నీవ స్రష్టవు తత్త
ద్బోధకులును భవదాజ్ఞా, పాదకులు సమస్తధర్మపాలనచతురా. 355

విరాటపర్వమునందు:—

క. ముద మొదవ రమ్యహర్మ్యము, తుది నిలువున నిష్టసఖులతోడ విహారా
స్పద మగునెలవున మెలఁగెదు, సుధేష్ణ తజ్జాలకములఁ జూచెం బ్రీతిన్. 356

ద్రోణపర్వమునందు:—

క. బంధ్యాద్రిఁ బోలె నాప్రతి, వింధ్యుఁ డచలితోగ్రమూర్తి వెలయ నిలిచి గ
ర్వాంధ్య మలరఁగను దీప్తా, వంధ్యాస్త్రము లక్కుమారవరుపైఁ బఱపెన్. 357

విరాటపర్వమునందు.—(ఇది చింత్యము. పు. సూ. నా. శా.)

ఉ. ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుచోటనాక నా
కొండ నలంగుదు న్నిదురకుం జటి దప్పెను డప్పి పుట్టెనో

కన్గొండను నెట్లకో యనఁగఁ గార్యము గల్గినవేళ నేలినా
తండొకచాయఁ జూపినను దత్పరతం బని సేయు టొప్పగున్. 358

ఋప్రాసము.

తే. సర్వము తెల్లను బ్రకృతిభావంబులందు, రా వెనుకవ్రాల యగు ఋస్వరం బొకండు
తగుయణాదేశమున రేఫ మగుటఁ జేసి, ప్రాసముల కట్ల యగు వళిపట్ల గాదు. 359

క. ధారుణి ఋప్రాస మనం, గా రేఫాక్షరమునకు ఋకారము చెల్లున్
వారికి నై నాకకుజం, బా ఋభుపతిఁ గెలిచి తెచ్చె నచ్యుతుఁ డనఁగన్. 360

ఆరణ్యపర్వమునందు.—

క. ఆఋషిపుత్రుఁడు గట్టిన, చీర్ణలు మృదులములు నవ్యశిష్టములు మనో
హరులు నాతనిపృథుకటి, భారంబున నొక్కకనకపట్టము వ్రేలున్. 361

లఘుయకారప్రాసము.

తే. ప్రకృతిభావంబుఁ జెందినప్రాణములకు, మొదలియంతస్థములు ప్రాసములకు నిలుచు
నెడమెడలు లేక లఘుయకారాహ్వయములు, నాయజానితండ్రి ఫణిరాజశాయి యనఁగ.

కళాపూర్ణోదయమునందు:—

ఉ. ఏయెడ నెన్నఁడుం గననియింపులు గుల్కెడుగద్గదస్వనం
బాయత మైనకౌతుకము నద్భుతము న్నొలపింప నెయ్య దె
ద్దీ యిది చాలఁ గ్రొత్తబళి యింకొకమాటిఁక నొక్కమా టటం
చాయలనీలవేణి నలకాధిపసూనుఁడు వేఁడె వేఁడినన్. 363

అభేదప్రాసము.

తే. రేఫమునకుఁ బైనుండుమాత్రకకుఁ బెద్ద, లా యభేదాహ్వయప్రాస మై యెసంగు
ఖలజనవిపక్ష జలరుహదళనిభాక్ష, కాళియోరగమదవనకేలి యనఁగ. 364

రాజశేఖరునిచరిత్రమునందు:—

శా. కేళీకాంచనసౌధవీథికలచక్కిన్ దొట్లలోఁ బెట్టి యో
ప్రాలేయాచలకన్యకాధవకృపాపారంగతా నిద్ర వో
వే లావణ్యపయోనిధీ యనుచు నావిర్భూతమోదంబుతో
జోలల్పాడుదు రక్కుమారకునకున్ శుద్ధాంతకాంతామణుల్. 365

రామాభ్యుదయమునందు:—

ఉ. పాలును నీరు నేఱుపఱుపం గలమావుల వేదవీధి వా
హ్యాళి యొనర్చు నేయలికులాలక తా సితవర్ణ యయ్యు నే

బాల సువర్ణదేహమున భాసిలు నానలు మోము వేల్పుప్రో
యాలు ప్రవీణ మామక మహాకృతినాథుఁ గృతార్థుఁ జేయుతన్. 366

తే. పెద్దలాకును దనకు నభేద మగుట, లకలకు నభేద మట్లను గలుగుకతన
క్షితిని మూఁడవసరళంబు యతులఁ బ్రాసములను లఘ్వలఘుల కారములకు నిలుచు.

ప్రభావతీప్రద్యుమ్నమునందు:—

క. జలనిధి యను తెరమఱుఁగటు, వెడలి నిలిచినట్టి యూటవెలఁదియసోలెన్
గడు నింపులు గులుకుచుఁ దన, రెడు నీపురలక్ష్మి యవధరించితె యధిపా. 368

ఉద్యోగపర్వమునందు:—

క. కొడుకులు దానును గుఱ్ఱపు, దళములు కరిఘటలు భటరథవ్రాతములుం
బుడమి చలింపఁగ ద్రుపదుఁడు, గడు వేడుకఁ దోడు సూపెఁ గౌంతేయులకున్. 369

భీష్మపర్వము:—

క. కొడుకులు దమ్ములు గుఱ్ఱఁపు, దళములు పెక్కైనబలవితానము తగుమై
నడపింపుచు మెలపున సం, గడములతో నడుదుశకుని కడు నొప్పారెన్. 370

శృంగారనైషధమునందు:—

చ. చిలుకలు గూయునో చెవులు చిల్లులు వోఁవఁగ నంచు నెన్నఁడు
న్వెడలఁడు నందనోపవనవీథులకై యట మాళిభాగని
ర్మలశశిరేఖ చేయునపరాధమునన్ గజదైత్యశాసనుం
గొలువఁడు పాకశాసనుఁడు కోమలి నీదెసఁ గూర్మి యెట్టిదో 371

కూర్మపురాణమునందుఁ దోటకవృత్తము:—

తాలిమి దూలిన తాపసపత్నుల్, వ్రీడమనంబున పీడ్కొని జాఱన్
లోలమదాలసలోచనపఙ్క్తిన్, జాలఁ దలిర్చిరి శంకరులీలన్. 372

సంధిగతప్రాసము.

తే. సంధిఁ గూడినవ్రాలు ప్రాసంబులైన, నవియె సంధిగతాఖ్యల నమరుచుండు
దివిజు లాశ్చర్య మొంద శౌరి వడవైచెఁ, జెంగి పోనీక మధురలోనం గరి నన. 373

శల్యపర్వమునందు:—(ఇది పొరపాటు. పు. సూ. నా. శా.)

క. కవవొనలును గాండీవము, నవల నిడం బనుపు మొంద రరదము డిగు మే
ను * వివప డిగియెద శుభకర, మవు నివ్విధ మిట్లు సేయు మనుడు నతండున్. 374

కళాపూర్ణోదయమునందు:—

శా. ఆవాలుంగనుదోయి యానగుమొగం బాగుబ్బపాలిండ్లపెం
పావేణీభర మాతనూవిలసనం బాయొప్పు లేఁ జెప్పినం
గైవారం బగుఁ గాదె కేవలశిరఃకంపంబు గల్పించి యా
హా పుట్టింపదె యిక్షుధన్వునకు నయ్యబ్జాక్షి నీక్షించినన్. 375

విరాటపర్వమునందు—

శా. సింగం బాఁకటితో గుహాంతరమునన్ జేడ్పాటుమై నుండి మా
తంగస్ఫూర్జితయూధదర్శనసముద్యత్క్రోధమై వచ్చునో
జం గాంతారనివాసఖిన్నమతి నన్నత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరశ్రీమాభిరామాకృతిన్. 376

లకారప్రాసము, కాకుత్థ్సవిజయమునందు:—

శా. మాఱుం డద్భుతశంఖ ముక్కుటిని సంపాదించి దోర్మధ్యశ
స్త్రీచర్చానెపంబునం దనదుకేల్ద్రోపన్ సువర్ణత్వరే
ఖాలిప్సన్ శశి కత్తిఁ జూప నతఁ డుత్కంఠోత్థుఁడై చేర నిం
పారన్ బట్టుట దోఁచెఁ దద్గళము కేళాఘంబు మోముం గనన్. 377

వ. ఈపద్యములోను రేఖాలిప్స ననుచోట రభరాభ స్యే యనుధాతువువలనఁ బుట్టినది లి
ప్సాశబ్దము గనుక సంధిగత ప్రాసమాయెను. (ఇది చింత్యము. పు. సూ. నా. శా.) 378

అప్రశస్తప్రాసము.

ఆ. అప్రశస్తము లగుప్రాసజాలము లలం, కారవిస్మితములు గావు గానఁ
దివిరి ధూర్తులైనకవులు కల్పనఁ జేసి, యొప్పిదంబు లనుచుఁ జెప్ప రాదు. 379

వీథినాటకమునందు:—

ఉ. కందుకకేళి సల్పెడుప్రకారమునం బురుషాయితక్రియా
తాండవకేళి సల్పెడువిధంబునఁ బాపరభామ లేఁతనీ
రెండఁ బ్రభాతవేళ రచియించెను గుబ్బలమీఁదిహారముల్
కుండలము ల్కురుల్గదల గోమయపిండము లింటిముందటన్. 380

రామాయణమునందు:—

చ. కడుకొని వేడిబావ్వనులు గ్రమ్మె పయిం బడి పర్వ భీతిమై
నడుగుచు వీన్న నైనహృదయంబునఁ బో ల్పుగుహారయుక్తి వ

య్యెద దడియంగఁ గానఁబడియెం జితనిర్మలరత్నభూషలన్
ద్రద్దుదితదృశ్యమానమణిధామసముజ్జ్వలభాతి దోఁపఁగన్. 381

వ. ఇవి పదియేడునుఁ బ్రధానప్రాసంబు లింక శబ్దాలంకారంబు లగువిశేషప్రాసంబు లె
ఱింగించెద. 382

సీ. ప్రాసంబు సులభాక్షరం బైన సుకరంబు దుర్లభం బైనను దుష్కరంబు
తగ రెండుమూఁడునాలుగువర్ణములపదంబుల నెల్ల నొకభంగిఁ బొసఁగెనేని
వరుసఁ గావ్యముల ద్వంద్వప్రాసమును ద్ర్యక్షరప్రాసమును జతుఃప్రాసము నగుఁ
బదములఁ దుది నొక్కపగిదియక్షరములు దనరు నంత్యప్రాసమునకు నెంచు

తే. బడిబడిని వర్ణ మొక్కఁడు కడకు వెడలఁ, బలుకఁబడు నేని యది యనుప్రాస మయ్యెఁ
గంజలోచన యవి యలంకారశాస్త్ర, కథితములు వీని నేడింటిఁ గాన వలయు. 383

## సుకరప్రాసము.

క. కమలదళనయన సకలా, గమవేద్య పురాణపురుష కరుణాకర మ
ద్రమహీశప్రియతనయా, రమణ యనుచుఁ బలుక సుఖకరప్రాస మగున్. 384

## దుష్కరప్రాసము.

క. దుష్కృతగిరివజ్రాయుధ, పుష్కరసదనాధినాథ బుధనుత దవశో
చిష్కేశాహార యనన్, దుష్కర మని దీనిఁ బలుకుదురు ప్రాసజ్ఞుల్. 385

## ద్వంద్వప్రాసము

క. వ్యాసమునివినుత గోప, స్త్రీసముదయమానహరణ శృంగారరసా
వాసముగ నిట్లు ద్వంద్వ, ప్రాసము కావ్యములఁ జెప్పఁబడు నెల్లెడలన్. 386

## త్ర్యక్షరప్రాసము.

క. తిర మగుఁ ద్రిప్రాసము సుం, దర మగుసురవైరిరూపు తరుణులకు మనో
హర మగు దానవులకు భీ, కర మగుఁ దపసులకు ముక్తికర మగు ననినన్. 387

## చతుష్ప్రాసము.

క. ధీరుఁడు కమనీయశుభా, కారుఁడు కమలావధూటికామ్యదుహృదయా
ధారుఁడు కుమతిజనాధిక, దూరుఁడు కమలాక్షుఁ డనఁ జతుష్ప్రాసమగున్. 388

## అంత్యప్రాసము.

క. తొలుతను గురులఘువులలో, పల నెయ్యది పదముతుదిని ప్రాసమునకుఁ దాఁ
పల నిల్చు నదియె నాల్గడు, గులకడఁ బ్రాసముల మొదలఁ గూర్పఁగ వలయున్. 389

తే. అంఘ్రితుది వ్రాయి డాఁపలియక్షరంబు,
గురు వయినఁ బ్రాస మొక్క యక్కరమ యగును
గాక లఘు వైన వర్ణయుగ్మంబు నడుచు,
స్వరవిభేదంబు గాక కావ్యంబులందు. 390

క. నందాంగనాకుమారా, మందరగిరిధీర దనుజమదసంహారా
బృందాగహనవిహారా, కందర్పాకార రాధికాస్త్రీజారా. 391

క. గోపవధూజనమదనా, గోపాలనచతుర కుందకుట్మలరదనా
గోపారివిజితకదనా, గోపతివాహాప్త ధవళగోసమవదనా. 392

## అనుప్రాసము.

క. నందసుత పురందరముఖ, బృందారకవంద్య దానబృందావన గో
విందయన ననుప్రాసం, బ్బదగు బగు నెందుఁ గృతులయందు ముకుందా. 393

క. పదులకుఁ బ్రాసంబులకును, విడువక చెల్లుబడు లెల్ల వివరించితిఁ బా
ల్పడి వీనిలోన నక్కఱ, లాడఁబడి కావలసినవి ప్రయోగింపఁ దగున్. 394

## వృత్తకందగీతగర్భసీసము.

సీ. వినయసంపన్నరవిప్రభూతరమణీనాథా పయోజేక్షణా నరాప్త
విభయదాకారహావిర్భుగాయతరిపుప్రాణానిలాహీశ్వరా రమేశ
విలయకాలానలవిక్రమప్రథితసాల్వగ్రావవృద్ధశ్రవా వరేణ్య
విజయశీలా యదువీర కౌస్తుభధరా చక్రి యశోదాత్మజా ముకుంద

తే. కరివరద పూతనాంతక గరుడగమన, సత్త్వసహిత కామజనక శంకరసఖ
కనకవసనసుందరదేహ వనధిశయన, సనకమునివినుతచరణసరసిజయుగ. 395

## గర్భమత్తేభము.

నయసంపన్నరవిప్రభూతరమణీనాథా పయోజేక్షణా
భయదాకారహావిర్భుగాయతరిపుప్రాణానిలాహీశ్వరా
లయకాలానలవిక్రమప్రథితసాల్వగ్రావవృద్ధశ్రవా
జయశీలా యదువీర కౌస్తుభధరా చక్రీ యశోదాత్మజా. 396

## గర్భకందము.

కరివరద పూతనాంతక, గరుడగమన సత్త్వసహిత కామజనక శం
కరసఖ కనకవసనసుం, దరదేహా వనధిశయన సనకమునినుతా. 397

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్రభారద్వాజసగోత్రకామెపల్లిపురమందిరనందనందన చరణారవిందవందనాభిలాష మనీషాప్రాభవవేంగనార్యతనూభవ విద్యావిశేషసురాచార్య కాకునూర్యప్పకవివర్యవిరచితం బైన యాంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణశాస్త్రంబునందు వళిస్వరూపంబును నేకచత్వారింశన్ముఖ్యవిశ్రామంబులును నగ్రాహ్యవిరామంబులును, ప్రాసలక్షణంబులును, సప్తవశప్రధానప్రాసనిర్ణయంబును, ఉభయప్రాసంబులును, శబ్దాలంకార నిరూపణంబునుం గలవళిప్రాసపరిచ్ఛేదం బనుతృతీయాశ్వాసము సంపూర్ణము. 398

శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

# అప్పకవీయము.

## చతుర్థాశ్వాసము.

---

శ్రీసహ్యాద్రిప్రత్యంతో
ర్వీసంభృత్ప్రభవకృష్ణవేణీతటభూ
వాసైకేశ్వరపూర్వా
శానస్తమయోజనప్రసన్న నమస్తే. 1

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుగమున కాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయాం, ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

తే. ఘనుఁడు వాగనుశాసనకవివరుండు, ముందు వర్ణపరిచ్ఛేదమునకుఁ దుదిని
బద్యలక్షణ మెల్ల నేర్పడఁగఁ జెప్పె, సొరిది సంక్షేపముగ నైదుశ్లోకములను. 3

### ఆర్యావృత్తశ్లోకంబులు.

వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్యం గణై ర్నిసర్గాఖ్యైః,
సంబద్ధం వృత్తం స్యా దుపగణమాత్రాభి రన్వితా జాతిః,
శాస్త్రార ఏకమాత్రాం లఘో ర్ద్విమాత్రే గురో రితి వదన్తి,
గలౌ గగలలసంజ్ఞౌ గ్లౌ హాగణో లఘుగురూ లగౌ వగణః.

గత్రితయం లత్రితయం మనసంజ్ఞా వాద్యమధ్యమాన్త్యార్ణాః,
గురవ శ్చే ద్భజసగణా లఘవో యది యరతసంజ్ఞకాః క్రమతః,
మిత్రౌ నగలౌ విందా న్నలనగసలభరతా శ్చందా న్మలఘుః,
రలరగతలతగనవనహాభలభగసలలనలలనగగసవసహాః.

దీర్ఘ స్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ
ఏతే గురవ శ్శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః.

వ. ఈశ్లోకంబు లైదునుం దొమ్మిదిసూత్రంబు లయ్యె నవి యెల్ల నిందు వివరించెద. 4

ఆ. సకలభాషలందు ఛందంబు దెలియక, పద్యములు రచింపఁ బాడి గామిఁ
దద్విధం బెఱుంగఁదగుఁ గావ్యములు సేయ, దలఁపు గలిగినట్టిధన్యమతులు. 5

మ. హరభక్తుం డగుభీమసత్కవి ననంతామాత్యునిం బెద్దన
ద్వరునిం దాతనఁ గాచిరాజు బసవప్ప న్భైరవు న్శ్రీధరుం
బరమోత్సాహమునం దగం దలఁచి చెప్పం బూనితి న్వారిచే
త రచింపంబడినట్టిఛందములచందం బెల్ల నందంబుగాన్. 6

క. భువి నీఛందముఁ దెలియక, కవిత్వము రచింతు ననుచుఁ గడఁగుట లెల్లన్
వివరింప నీత నేరక, తవిలి యమున దాఁటి పోవఁ దలఁచుట గాదే. 7

ఛందఃప్రభావము.

తే. ఆదిమూలస్వరూపుఁ డైనట్టివేద, పురుషుఁ డాఱుప్రధానాంగముల వెలుంగు
వాని నెఱిఁగింతుఁ జేదిభూవరకృతాంత, తంగెడాహ్వయదేశమధ్యమనిశాంత. 8

తే. శిక్ష నాస నిరుక్తంబు చెవులు ఛంద, మంఘ్రియుగ్మంబు కల్పంబు హస్తయుగము
జ్యౌతిషము నేత్రయుగళంబు శబ్దవిద్య, సురుచిరానన మామ్నాయపురుషునకును. 9

తే. వేదములకుఁ బాదంబు లై వెలయుకతన
ఛంద మన్నిటిలోఁ బ్రశస్తంబు గాదె
పురుషుఁ డఖిలాంగయుతుఁ డయ్యుఁ జరణయుగము
లేక నడవ సమర్థుఁడే లోకమునను. 10

క. ఛందస్సూత్రంబులచే, తం దగఁ గూర్పంగఁబడి కదా వాక్యమణుల్
చెందుఁ జతుర్దశవిద్యా, సుందరహారంబు లై యజునిసతిగళమున్. 11

ఛందోవ్యాపకసంప్రదాయము.

తే. అట్టిఛందంబు నంది దా నందె ముందు, శివునిచే నంత నొక్కనిచేత నొకరు
వడసిరి సనత్కుమారకుంభజబృహస్ప, తీంద్రవాసుకిపింగళాహిప్రముఖులు. 12

క. కరుణను బింగళశాఙ్గో, దరపతి వెసఁ జెప్పె మానిదానవవిద్యా
ధరనిర్జరగంధర్వా, ప్సరోభుజగయక్షసిద్ధసాధ్యుల కెల్లన్. 13

వ. తత్స్వరూపం బెట్టి దనిన. 14

క. క్షేమమున బ్రహ్మ గాయ, త్రీమహిమగ్రంథకథితదివ్యచ్ఛందో
నామము లింకను దెలిపెదఁ, గామెపలీపురనివేశ కంసవినాశా. 15

## అనుష్టుప్ శ్లోకత్రయము.

ఉక్తాత్యుక్తా తథా మధ్యా ప్రతిష్ఠా న్యా సుపూర్వికా,
గాయత్ర్యుష్ణిగనుష్టుప్చ బృహతీ పఙ్క్తి రేవ చ. 1
త్రిష్టుప్చ జగతీ చైవ తథా తిజగతీ మతా,
శక్వరీ చాతిపూర్వా స్యా దష్టి రత్యష్టి రేవ చ. 2
ధృతి శ్చాతిధృతి శ్చైవ కృతిః ప్రకృతి రాకృతిః,
వికృతి స్సంకృతి శ్చైవ తథా భికృతి రుత్కృతిః. 3

## పదవిభాగగద్యము.

ఉక్తా, అత్యుక్తా, మధ్యా, ప్రతిష్ఠా, సుప్రతిష్ఠా, గాయత్రీ, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతీ, పఙ్క్తిః, త్రిష్టుప్, జగతీ, అతిజగతీ, శక్వరీ, అతిశక్వరీ, అష్టిః, అత్యష్టిః, ధృతిః, అతిధృతిః, కృతిః, ప్రకృతిః, ఆకృతిః, వికృతిః, సంకృతిః, అభికృతిః, ఉత్కృతిః, ఏతాని షడ్వింశతి శ్ఛందో నామాని.

క. యదుతిలక కామెపలిపుర, సదనా యివి యిరువదాఱుఛందంబులకున్
మొదలుకొని వరుస వెంబడి, సదమలనామములు వీనిఁ జనుఁ దెలియంగాన్. 16

## ఇతిహాసాదిస్వరూపము.

ఆ. కవిత యనుచు నొకటి కల్పించి వాల్మీకి, చెలఁగి రామకథ రచించె మొదల
నతనిఁ జూచి చెప్పి రామీఁదికవు లెల్లఁ, గామెపల్లిగోపకామినీశ. 17

వ. అది యెట్లనిన. 18

తే. ఎఱుకు మును క్రౌంచమిథునంబు నేయఁ గాంచి
వగచి వాల్మీకి దాఁ బల్కువాక్యములును
బద్య మైనను నేర్చి చెప్పంగఁ దొడఁగెఁ
బూర్వరామాయణము నాఁడు పుట్టెఁ గవిత. 19

క. విను మితిహాసము కావ్యము, నన ద్వివిధం బయ్యెఁ గవితయం దితిహాసం
బనుపమచాతుర్యపురా, తనవృత్తం బయ్యె భారతం బదియ కదా. 20

క. పుడమిని గవిచేఁ జెప్పం, బడునది కావ్యం బటంచుఁ బలుకుదు రార్యుల్
తొడిబడ నదియె కదా యిప్పుడు రామాయణ మనంగ భూనుతచరితా. 21

ఆ. ద్వివిధ మయ్యెఁ గావ్య మవని సంగీతసా, హిత్యసంజ్ఞలను మహేంద్రవంద్య
సప్తతాళభవము సంగీత మాజయు, దేవకావ్య మదియె పో వచింప. 22

మ. ధర సాహిత్యము గద్యపద్యము లనం దా రెండుభేదంబు లై
పరఁగు న్గద్యమునందుఁ బాదనియతు ల్భావింపఁగా లేవు వా
క్స్ఫురణం బై విలసిల్లఁగా నడుప నొప్పుం గావ్యఁ డెంతేనియుం
మరుతండ్రీ మఱి దీనికే వచననామం బయ్యె నాంధ్రంబునన్. 23

గద్యము. శ్రీవిలాసినీవక్షోరుహద్వయగిరిదుర్గసర్వాధ్యక్ష, పద్మజాండానేకభరణదక్ష దక్షజామాతృధాతృప్రథమవిశాలనేతృప్రముఖనిఖిలబర్హిర్ముఖప్రస్తూయమానశుభశీల ధరణీతనూజాదిదైత్యకాల కాలయవనజరాసుతప్రభృతిదుష్టక్షితిపతినిగ్రహోపాయపారీణ, సౌందర్యవిజితారవిందబాణ, బాణాభిధానపూర్వగీర్వాణేంద్రసహస్రబాహురంభాస్తంభసునిశితకుఠార, ద్వారకాపట్టణవిహార, హారాంగదవలయమకరకుండలకిరీటాద్యశేషభూషణభూషితగాత్ర, భూమిధరారాతిపుత్త్రమిత్ర, మిత్రకుమారీకాంతికకాంతారాంతరలతానికాంతసంచరణసముల్లాస, యోగీంద్రహృదయపయోజవాస, వాసవరత్నాభ, వారిజనాభ, నాగారిస్యందన, నందగోపనందన, కరుణాలవాల, కాంచనచేల, భుజగేంద్రశయన, ఆర్తరక్షణపరాయణ, గోవింద, ముకుంద నమస్తే నమస్తే నమస్తే. 24

వ. అని యివ్విధంబున గద్యరూపంబుగా నాదిమధ్యాంతశూన్యుండును, సకలసద్గుణసంపన్నుండును, సజ్జనాసన్నుండును, భవబంధమోచనుండును, పంకజలోచనుండును, గామెపల్లినివాసుండును, ననుచు గోపాలబాలు వినుతించుజనంబులకు ధర్మంబు కరతలామలకంబు, అర్థంబు ముంగొంగుబంగారంబు, కామంబు తంగేటిచెట్టునం బెట్టినజుంటితేనియపెర, మోక్షం బంగణంబునం గలవేల్పుటా విది నిశ్చయం బని విపశ్చిద్వచనంబులు ప్రచురంబు లై వెలయుచుండు. 25

తే. కొంగనా నిషాదుఁ డేయఁ గన్గొనినవామ, లూరుభవునిశోకంబు లకారసహిత
మై కదా శ్లోక మయ్యెఁ బద్యంబు నంద్రు, దానిఁ గొందఱు నాల్గుపాదములకలిమి.

మూ-సూ:—వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్యం గణై ర్నిసర్గాఖ్యైః, సంబద్ధం వృత్తం స్యాదుపగణమాత్రాభి రన్వితా జాతిః.

తే. పాదనియమంబు గలయట్టిపద్యసమితి
వృత్తములు జాతులును నన ద్వివిధ మయ్యె
నిట నిసర్గగణంబుల వృత్త మగు
జాతు లుపగణమాత్రల జరుగుచుండు. 27

UNIVERSITY OF HYDERABAD LIBRARY

## ప్రథమప్రత్యయోద్ధారణక్రమము.

క. అత్యాశ్చర్యము లగుచ, ట్ప్రిత్యయములు దాన నైనప్రస్తారాఖ్య
ప్రత్యయమువలన గణములు, నైత్యాంతక తెలియఁ జెప్పెద న[illegible] 28

మూ-సూః—శాస్త్రార ఏకమాత్రాం లఘో ర్ద్విమాత్రే గురో
రితి వదన్తి.

క. భరితేందిర కామెపలీ, పురమందిర యొక్కమాత్ర భువి లఘువునకుౕ
గురువు ద్విమాత్రాయుత మీ, యొరపువలన రెండులఘువు లొకగురువునకుౕ. 29

తే. మహిని లఘువులు నిడుపులు మరుశరముల, వైఖరిని వ్రాయ నగు గురుల్ వానిరెట్టి
యగుట రెండేసి రేఖలు దిగువకొనలు,గలయఁగాఁ గ్రొన్నెలలభంగి నిలుపఁ దగును.

క. సమవృత్తప్రస్తార, క్రమ మిది హో యుక్త మొదలుగా నెన్నవఛం
దము వలయు నన్నిగురువులు, కమలాప్రియ యడ్డచాలుగా నిడి పిదపౕ. 31

ఆ. బంతిబంతి మొదల భాసిల్లు గురు వెందు, దానిక్రింద లఘువు దానికుడిని
పైకె సమము వామభాగోర్వి గురువులు, నయ్యె సర్వలఘువు లైనదనుక. 32

తే. ఇటుల వ్రాయంగ నేఛంద మెన్నిబంతు
లన్నిసమవృత్తములు దానియందుఁ బుట్టె
బంతి యొక్కొక్కసద్వృత్తపాదగణము
లయ్యె నాలుగుపదముల నవియె నిలుచు. 33

వ. ప్రస్తారప్రత్యయ మనఁగా నిన్నవఛందంబున నెన్నిసమవృత్తంబులు పుట్టెను? వాని లోపల నిన్నవవృత్తంబునకు నేమేమిగణంబు లని యడిగిన సరిచెప్పెడువిధము, వా రెన్నవఛందమున నడిగిన నన్నిగురువు లడ్డపఙ్క్తిగాను వ్రాసి ప్రస్తరించునది. అది యెట్లనిన ఆబంతికి మొదల నెక్కడ గురు వుండునో దానిక్రింద లఘువు వ్రాయున ది. ఆలఘువునకు వలపటను మీఁదను గురు వుండిన గురువును లఘు వుండిన లఘువును నిలుపునది యేదియు లేకుండిన నేమియు వ్రాయక యూరక యుండునది. ఈబంతిని ముందుగా వ్రాసినలఘువునకు నెడమదిక్కునను మీఁదను గురులఘువులలోపల నేది యున్నను దానిక్రిందను గురువే నిలుపుచు వచ్చునది మీఁదను నేదియు లేకుండినఁ గ్రిందనువ్రాయుంబనిలేదు. ఇప్పుడు వ్రాసినక్రమముననే క్రిందిబంతి చూచియాక్రిందను దిరుగాఁ దిరుగా బంతిని అన్నిలఘువులు వచ్చినదనుక ప్రస్తరించి అన్నిబంతులను లెక్కఁబెట్టఁగా నెన్ని యవునో యాఛందమున నన్నిసమవృత్తములు పుట్టిన వను నది యెన్నవవృత్తమడిగిన నన్నవబంతి నున్నగురువులు లఘువులు గణములు చేసి ఆ వృత్తమునకు నొకపాదమునకు నవిగణము లని చెప్పునది నాలుగుచరణములకును ఆగణ

ములే నిలుచు నని తెలిసికొనునది. ఇఱువదియాఱుఛందములకును బ్రస్తరించుక్రమ మీలాగుననే యని యెఱుంగునది. 34

క. భూమి నిసర్గోపగణ, స్తోమము వివరింతు వినుము సురరిపుభీమా
కామెపలీపుటభేదన, ధామా సుగుణాభిరామ దైవలలామా. 35

క. ఉక్తాత్యుక్తల మధ్యల, వ్యక్తం బగునాప్రతిష్ఠ యందును గణముల్
సూక్తిమయము లై పుట్టెను, భక్తపరాధీన కామెపలిపురవాసా. 36

## నైసర్గికగణములు, ప్రథమచ్ఛందోజాతగణములు.

క. గా యన్న నొక్కగురు వగు, లా యనఁగా ధాత్రి నొక్కలఘునామం బౌ 37
నీయక్షరములు గణముల, పై యోగం బైనఁ గలయఁ బలుకఁగ వలయున్.

## ద్వితీయఛందోజాతగణంబులు.

మూ-సూ:—గౌ లౌ గగలలసంజ్ఞౌ గ్లో వాగణో లఘుగురూ లగో వగణః.

క. గగ మాయె రెండుగురువులు, లగమును వగణంబు నయ్యె లఘువును గురువున్
జగతిని లఘుయుగ్మము లల, మగు గురువును లఘువు గలము వాగణంబు నగున్. 38

## తృతీయచ్ఛందోజాతగణంబులు.

మూ-సూ:గత్రితయం లత్రితయం మనసంజ్ఞా వాద్యమధ్యమాన్త్యవర్ణాః । గురవ శ్చే ద్భజసగణా లఘవ్వో యది యరతసంజ్ఞకాః క్రమతః.

తే. మూఁడు గురువులు లఘువులు గూడిన మన, లాదిమధ్యాంతముల గురు లైనభజస
లవియె లఘ్వక్షరము లైన యరత లయ్యెఁ, గ్రమము దప్పక నెనిమిదిగణములకును.

## ఉపగణోత్పత్తిప్రకారము.

మూ-సూ:—మిత్రౌ నగలా వింద్రా నలనగసలభరతా శ్చంద్రా మలఘుః, రలరగతలతగనవనవాభలభగసలలనలలనగగసవసహాః.

క. ద్వివిధం బయ్యెను గణచయ, మవని నిసర్గములు నుపగణాలియు ననఁగా
నివి నైసర్గగణంబులు, రవిశక్రశశాంకు లివి ధరణి నుపగణముల్. 40

తే. గరిమ నత్యుక్త మొదలు గాఁ గలుగునట్టి, మూఁట రెండేసిబంతులు మొదల విడిచి
మొదల లఘు వున్నబంతుల మొదల లఘువు, రెండియును నిల్ప రవిశక్రవిధుగణములు.

# చతుర్థాశ్వాసము.

ప. దీనికిఁ దెలివిడి అత్యుక్త యనురెండవఛందము ప్రస్తరించిననాలుగువృత్తములు మధ్య యనుమూఁడవది లిఖించిన యెనిమిదిచాళ్లవును నాల్గవది వ్రాసిన ప దాఱువీథులు నిలుచును. ఈమూఁడుఛందములయందును మొదలివి రెండేసిబంతులు విడిచి మిగిలినవీథులలో నేవీథిమొదలను లఘువు వుండిన నాలఘువునకు మొదలను మఱియు నొక్కొక్కలఘువు నిలుపునది. ఇటువలెను బ్రస్తరించి యొక్కొక్కచాలునఁ గలగురులఘువులు గణములు చేసిన అత్యుక్తయందలి రెండుబంతులవియు సూర్యగణము లవును మధ్యయందలి ఆఱుచాళ్లవియు నింద్రగణము లవును ప్రతిష్ఠయందలి పదునాలుగువీథులవియుఁ జంద్రగణము లవును. 42

క. నగణంబు గురువు నగ మగు, నగణము తుదిలఘువు గదియ నల మనఁ బరఁగున్
నగణముపై గగ ముండిన, నగగం బగు మఱియు నుపగణము లిట్లొప్పున్. 43

క. హన లర్కగణము లనఁ గాఁ, జను నింద్రగణములు భరత సలనలనగముల్
పనివడి జాతులయం దివి, కనఁబడు నక్కరలు మొదలుగా శశి సొచ్చున్. 44

క. భలభ గురుతలతగములును, మలఘురలరగములు నేడు మఱి నవనహలున్
నలలనగగములు నాల్గును, సలలసవసహములు మూఁడు చంద్రగణంబుల్. 45

## గురులఘువర్ణనియమము.

క. గురువు పరమేశ్వరాకృతి, యరయ లఘువుగిరికుమారి కాకృతి గణముల్
పరికింపఁగఁ దత్ప్రకృతులు, మురహర గణములకు లక్ష్యములు వర్ణంబుల్. 46

మూ-సూ:—దీర్ఘ స్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ,
ఏతే గురవ శ్శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః.

క. ఇల జమిలియక్కరములకుఁ, బలుసున్నకు నెడమ నూఁది పల్కెడువర్ణం
బులుఁ జూపి పలుకునవియును, లలి గురువులు కడమలివులు లఘువు లఘారీ. 47

క. విను తన్వంగీ యని ప, ల్కిన మూఁడును గురువు లయ్యె గిరిజ యనుచుఁ బ
ల్కిన మూఁడు లఘువు లయ్యెను, ఘనరు లిపుల కెల్ల నిట్లు దనుజవిభేదీ. 48

తే. కొమ్ముకారలు మఱి ద్విపర్ణమ్ము లగుట, వానియెడమవి గురువులు వట్రుసుడులు
ప్రాణములు గాన వానిడాపలను గల్గు, నక్కరము లెల్ల లఘువులు నిక్కముగను. 49

ఆ. వ్యంజనాక్షరంబులందుఁ గ్రిందటివ్రాఁత, లైనవట్రుసుడులు నైత్వములును
వాని గూడి యున్నస్వరములు కాని జ, డ్డక్కరములు గావు యజ్ఞరూప. 50

ఆ. అనృతసదృశ మగు మహావృజినంబును, బితృసమర్చఁ బోలునతిసుకృతము
నమృతసింధుశాయిసముఁ డగుదైవంబు, గలుగఁ డనఁగ లక్ష్యములు ముకుంద. 51

UNIVERSITY OF HYDERABAD LIBRARY HYDERABAD

ఆ. ఆంధ్రకృతులమాట శాదివర్ణముక్రింద, నూఁదఁబడనిజడ్డ లుండెనేని
వానియెడమ నున్నవ్రాలి నందులఁ గూర్చి, గురువు లనుచు గణము గూర్పవలదు.
తే. భవవినుతనామ వ్రజధామ ప్రథనభీమ, కంజదళనేత్ర స్తుతిపాత్ర క్ష్మాకళత్ర
శౌరి ప్రధ్వస్తవైరి భాస్వజత్కిరీట, హారకేయూర యనఁగ లక్ష్యంబు లయ్యె. 53

## సర్వగణలక్ష్యంబులు.

క. ఇలఁ బద్మా యన గగ మై, పొలుచు రమా యనిన వగణమును లగమును నై
వెలయు గిరి యనఁగ లల మగు, లలి లక్ష్మి యనంగ నగు గలము హగణంబుల్. 54
క. మయరసతజభనగణములు, భయమునఁ బింగళుఁడు దొల్లి పక్షీంద్రునితో
రయమునఁ బల్కినమాటల, పయిపొల్లు లడంచఁ జెప్పఁబడు నెనిమిదియున్. 55
వ. అవి యెయ్యవి యనిన మాగూకామ్, యంరాహోయ్, కాగుహార్, వసుదాస్, సాతే
కృత్, కదానజ్, కింషిదభ్, నసహాన్, అనియెడు నీయెనిమిదివాక్యంబులయందు నొ
క్కొకదానికి మొదల నుండెడుమూఁడక్షరంబులకు నైనగురులఘువులకు నాలవది
యగుపొల్లు గణసంజ్ఞాక్షరం బని విద్యుద్గంగాతరంగిణీరంగదుత్తుంగభంగశృంగార
సంగతోత్తుంగదయాపాంగసుధారసైకపావనాంగుం డగుపింగళభుజంగమపుంగవుండు
వేదాంగంబునందు ముంగల నెఱింగించె నట్లు గావున. 56
క. శ్రీరామా యన మగణం, బౌరయ ఘనుఁ డనఁగ నగణ మగు మధ్యాగ్రప
స్తారాద్యవసానంబుల, నీరెండును వెలయుఁ గ్రమత నెఱుఁగఁగ వలయున్. 57
క. ధీరుఁ డన భగణ మొప్పు ము, రారి యనం జగణ మయ్యె ననఘా యనఁ జె
న్నారు సగణంబు వీనికి, నారయ గురు లాదిమధ్యమాంతగతంబుల్. 58
క. సారిది నుపేంద్రా యనినను, బరువడి యగణంబు వల్లభా యన రగణం
బరుదుగ గోవింద యనన్, ధరఁ దగణము క్రమత లఘుయుతము లీమూఁడున్. 59
తే. నరమృగా యన నగమగు నరసఖ యనఁ, దలఁకొను నలంబు నరకజైత్రా యనంగ
నగగ మైతగు నీగతి జగతి నింద్ర, చంద్రగణములు మఱియును జను నుపేంద్ర. 60

## గణాధిదేవతాఫలంబులు.

తే. కంసమర్దన కృతిముఖగ్రాహ్యవర్ణ, సూత్రమున శబ్దశాసనసూరివరుని
చేత సంక్షేపముగ మును జెప్పఁబడిన, శుభగణము లిచ్చట వచింతు సుకవు లలర. 61

మూ. సూ:—యే చ శుభగణా స్త ఏవ కావ్యాదౌ గ్రాహ్యాః.

క. తలఁపఁగ శుభఫలదాయక, ములు మంగళదేవతాకములు నగుగణముల్
నిలుపఁ దగు గృతిముఖంబునఁ, దెలిసి కవీశ్వరుఁడు పతి కతిశ్రేయముఁగాన్. 62

ఆ. బాలచంద్రనిభము పార్వతీవల్లభు, దాని పేరఁ జరించుతతి ద్విమాత్ర
హారలఁ దక్క గణములం దెల్ల మొదలను, భూతిదాయి గురువుఁ బొగడ వశమె. 63

క. శరసన్నిభము లలనజే,తరగణముల మొదల భద్రదాయి పలుకుచో
ధర నేకమాత్ర హిమభూ, ధరనందన దాని లఘువు తర మే పొగడన్. 64

ఆ. గగము భూమిగణము లగ మంబుగణమును, లలము వాయుగణము గలము పావ
కమును మధ్యనై నకతమునఁ దత్సమా,నంబులై శుభాశుభంబు లొసఁగు. 65

క. మయరసతజభనలకు భూ,పయోగ్నిలగగనభానుపద్మారివృషా
హ్వాయులీశులు శివజయులయు, భయబలరుగ్ధనముదములు ఫలములు వరుసన్. 66

వ. అది యెట్లనిన నథర్వణవేదముఖంబగు మగణంబు వసుమతీదేవతాకంబు గాన శివప్రదం బని మహానాటకంబునందు "వహ్నౌ శో న స్న పాయా"త్తని హనుమంతుండును, సూర్యశతకంబునందు, "జంభారాతీభకుంభోద్భవ" మని మయూరుండును, మేఘసందేశంబునందుఁ "గశ్చిత్కాంతావిరహగురుణా స్వాధికారాత్ప్రమత్త" యని కాళిదాసుండును, కాలామృతమునందు "శ్రీమద్వేంకటనాయక" మ్మని మదీయాన్వయప్రభవుం డగు తిరుమలభట్టారకుండును, భారతంబునందు "శ్రీవాణీగిరిజా" యని వాగనుశాసనుండును, కవిజనాశ్రయమునందు, "శ్రీకాంతా" యని వేములవాడభీమకవియును, ఛందంబునందు "శ్రీరామాస్తనమండలీమిళితకాశ్మీరార్ద్రవక్షంబుతో" నని యనంతుండును, మొదలం గదియించిరి యాజుషామ్నాయాద్యం బగు యగణంబు జీవనదేవతాకంబు గాన జయప్రదం బని యాదికావ్యంబునందు, "తపస్స్వాధ్యాయనిరతే" మ్మని వాల్మీకియుఁ, ప్రథమశైవస్తవంబునందు "మహిమ్నః పారం తే" యని పుష్పదంతుండును, సౌందర్యలహరియందు "శివశ్శక్త్యాయుక్తో" యని శంకరాచార్యభారతులును తొలుత నిలిపిరి ఋక్సామంబులకుం బ్రథమం బగు రగణ మాశ్రయాశదేవతాకంబు గాన లయప్రదం బని యెల్లవారు నిడ నోడిరి, కవికంఠపాశంబునందు "వ్యోమసూర్యం వితనుతే" యనిపల్కె నకతంబునఁ ఖంచత్వంబు నొందె సగణంబు పవనసఖదేవతాకంబు గాన భయప్రదం బని చంచలత్వంబు నొందిరి. 67

తే. గగన మేలిక గావునఁ దగణమునను, ఫలము శూన్యం బటందు రాపలుకు మిథ్య
యఖిలభూతంబులందు నిత్యమయి నిల్చు, వ్యోమము శుభప్రదంబు గాకుండు టెట్లు.

ఆకాశము నిత్యమైనందులకు ద్వితీయస్కంధమునందు:—

ఉ. సర్వఫలప్రదాతయును సర్వశరణ్యుఁడు సర్వశక్తియున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును సర్వగుణుండును నైనచక్రియా

సర్వశరీరులు న్వీగతసంగతిఁ జెంది విశీర్యమాణు లై
పర్వినచో నభంబుగతి బ్రహ్మము దాఁ జెడ కుండు నెప్పుడున్. 69

తే. ఎల్లవారు శుభము లని యెన్నునట్టి, గణములకు వ్రాయు చేపాటి కాని పనిఁ
దజలు మంచివిగా వ్రాయుఁ దగు మహాక, విప్రయోగలక్ష్యంబులు వెదకి పెక్కు.

వ. అవి యెయ్యవి యనినఁ బ్రక్రియాకౌముదియందు "యేనాక్షరసమామ్నాయ" మని ధర్మ
కీర్తియు తర్కభాషయందు "బాలోపి యో న్యాయనయే" యని కేశవమిత్రుండును
మంత్రదర్పణమునందు "నాధారపద్మవనఖేలనరాజహంసీ" మనిపృథ్వీధరాచార్యుండును
కృష్ణవిజయంబునందుఁ "బాయాదపాయా" త్తని కుసుమాయుధుండును సాహసాం
కంబునందు "నవ్యాత్సవో" యని పరిమళుండును కావ్యాదిని బ్రతిపాదించిరి మఱియు
"నారోగ్యం భాస్కరా దుపైతి" యని మనువచనంబు గలుగుటంజేసి. 71

తే. అరయ నారోగ్యకరుఁ డైనయినుఁ డేలు
జగణమున నెట్లు రోగంబు సంభవించుఁ
గాంతి యగుఁ గాని రోగంబు గాదు రుక్ప
దార్థ మనుచు వెల్లంకితాతప్ప చెప్పె. 72

వ. కావున శిశుపాలవధంబునందు "శ్రియః పతి శ్శ్రీమతి" యని వణిజ్మాఘుండును కిరా
తార్జునీయంబునందు "శ్రియః కురూణా" మని భారవియును మణిదర్పణమునందు
"దివాకరంనమస్కృత్య" యనియును శాకున నామగ్రంథంబునందు "విరించినారాయణ
శంకరేభ్య" యనియును ఛప్పన్నంబునందుఁ "బ్రణమ్య లోకకర్తార" మనియును భో
జరాజీయంబునందు "సునీతిశాస్త్రసద్విద్యా" యనియును ముందరం బొందించిరి. భగ
ణంబు సుధాకరదేవతాకంబు గాన ధనప్రదం బని శుభ మపేక్షించి భారతశేష
మగువిరాటపర్వము ప్రారంభించునప్పుడు "శ్రీ యన గౌరి నాఁ బరఁగు" నని తిక్కన
యును శ్రీమద్రామాయణమునందు "రామునిశుభచరితంబు" నని హుళిక్కిభాస్క
రుండును యుద్ధకాండమునందు లంకాదహనముపట్టుకథ యుపక్రమించుచును "శ్రీ
యుతమూర్తి యైన" యని యయ్యలభట్టారకుండును నృసింహపురాణమునందు "శ్రీకి
నిరంతరం" బని ప్రబంధపరమేశ్వరుండును రుక్మాంగదచరిత్రమునందు "శ్రీమయపత్ర
మూల్ జడలు" అని ప్రౌఢకవిమల్లనయుం బ్రయోగించిరి. నగణం బమృతాంధోనాథ
దేవతాకంబు గాన సకలభోగప్రదం బని నలోదయమునందు "హృదయసదా" యని
కాళిదాసుండును శివభద్రంబునందు "ప్రణమితశిరస" యని కవివరుండును ఆరణ్యపర్వా
వశిష్టంబునందు భీమకవిశాపభయంబున జయము గోరి "స్ఫురదరుణాంశురాగరుచి"
యని శంభుదాసుండును త్రిస్థలీదండకమునందు "విజయనగరహేమకూటంబున న్నిల్చి"
యని నందితిమ్మనయుం జెప్పి రదియునుం గాక. 73

సీ. గ్రహములలోన భాస్కరునిచందంబునఁ దరులలోఁ బారిజాతంబుకరణి
క్ష్మాధరంబులలోనఁ గనకాద్రికైవడి నదులలో జహ్నుకన్యకవిధమున
దైవతంబులలోన దైత్యారిచాడ్పునఁ బ్రమథులలో శూలపాణిపగిది
మృగములలోఁ గరిద్వేషిభాతిని జూడ వివిధవిద్యలలోన వేదముక్రియ
తే. క్షేత్రములలోన వారణాశీస్థలంబు, శివి నిభములలోన నైరావణంబు
రీతి గణములలోనఁ జర్చించి చూడ, నగణ మొప్పారు శుభసిధానంబు గాన. 74

క. కృతిమొదల నిలిచినప్పుడు, మతిఁ దలఁపఁగ నుపగణములు మగణాదులతో
జత గూడి యాఫలంబులె, పతి కిచ్చు రవీంద్రశీతభానులమహిమన్. 75

## అష్టగణలక్షణంబులు.

సీ. చంద్రసూర్యాగ్నిలోచనుఁ డగుముక్కంటి మూఁడు నేత్రములను మూఁడుగురువు
లావిర్భవించి మధ్యాఖండమున కాది యై మగణం బయ్యె నందువలన
జనియించెఁ బ్రస్తరించినఁ గ్రమంబున యరసతభజన లనఁగ సప్తగణము
లివి మగణముఁ గూడ నెనిమిదిగణము లై తనరు వీనికి రూపదైవవర్ణ
తే. కులరసస్వరదిగ్యామగోత్రయోని, గణభరాశిగ్రహాతదీయకాంతిజనక
తనయఫలములు నాఁ బదునెనిమిదియును, దెలిసి కృతిముఖమునఁ గూర్పవలయుఁ గృష్ణ.

## మగణలక్షణము.

సీ. అలఘుత్రయంబు కాశ్యపము గోత్రము వన్నె పచ్చన సంతతి పాదజంబు
ధరణి దైవంబు రౌద్రము రసంబు శుభంబు ఫల మాది సూను ముత్పత్తివేళ
స్వరము మధ్యమము శంబరయోనియును దైత్యగణమును నగువృషర్క్షంబు తార
వృశ్చికాఖ్యము రాశి విపులాంశుమారుండు గ్రహము వాసిశరీరకాంతి యెఱుపు
తే. ప్రమథనాథునిలోచనత్రయము జన్మభూమి గాంభోబుపట్టి యుంభోగణంబు
మందిరము శంభుకోణంబు మగణమునకు, దానవవినాశ కామెపలీనివేశ. 77

## యగణలక్షణము.

సీ. ఆదిలఘువు ద్వితీయప్రహరము జన్మవేళ బాలిష్ఠ్యంబు భావింపఁ గులము
గౌతమగోత్రంబు కారుణ్యము రసంబు జలము దైవమ్ము పంచమము స్వరము
కపియోని మర్త్యంబు గణము పూర్వాషాఢ నక్షత్ర మిష్వాసనంబు రాశి
గ్రహము గురుండు తత్కాంతి పీతాభంబు పడమటిదిక్కు నివాసభూమి
తే. తండ్రి ధరణి గణంబు సంతాన మగ్ని, దేవతాకంబు ఫల మతిభావుకంబు
హారిణవర్ణంబు తనుకాంతి యగణమునకు, దానవవినాశ కామేపలీనివేశ. 78

## రగణలక్షణము.

సీ. మధ్యమలఘువు యామంబు మూఁడవయది క్షాత్రంబు కులము రక్తంబు చాయ
దైవతంబు స్వరంబు దైత్యంబు గణము దస్రము యోని శతతార జన్మభంబు
రాశి కుంభము వికర్తనసుతుండు గ్రహంబు ఖంజనాభంబు తత్కాయకాంతి
శృంగారము రసంబు కృష్ణవర్త్మ యధీశుఁ డాంగిరసము గోత్ర మంబుగణము
తే. గణుతి సేయంగఁ గడుపారఁ గన్నతండ్రి, యనుఁగుపట్టి సకారంబు వ్యథ ఫలంబు
రచ్చపట్టు హుతాశాశ రగణమునకు, దానవవినాశ కామెపలీనివేశ. 79

## సగణలక్షణము.

సీ. గురు వంత్యవర్ణంబు ఘోరంబు రసము ఐంశంబు పంచమము తేజంబు నలుపు
ధవుఁడు మారుతము గోత్రంబు కౌశిక మునిపట్టు వాయవ్యంబు ఫలము లయము
నాకేశము గణంబు హస్త తారక యోని మహిష మంగన రాశి గ్రహము బుధుఁడు
వానిదేహము పీతవర్ణంబు స్వరము గాంధారంబు యామంబు నాలవయది
తే. యేడుచేతులు గలదయ్య మేలునట్టి, వార్యి జనకుఁడు గగనదైవత్య మాత్మ
సంభవుం డెంచి చూడంగ సగణమునకు, దానవవినాశ కామెపలీనివేశ. 80

## తగణలక్షణము.

సీ. అవసానమున లఘు వాకాశ మీశుఁడు రసము శాంతంబు భార్గవము గోత్ర
మనిలదైవత్యంబు జనకుఁడు వనజబాంధవదైవతాకుండు నందనుండు
జనన మగ్రజము పంచమము యామము వర్ణ మసితంబు ఫలము శుభాభివృద్ధి
సౌరంబు గణము పుష్యమి తార బస్తంబు యోని రాశి కుళీర ముడువిభుండు
తే. గ్రహము తద్విగ్రహాచ్ఛవి తుహినశైల, సన్నిభంబు నిషాదసంజ్ఞంబు స్వరము
తావు దేవేంద్రభాగంబు తగణమునకు, దానవవినాశ కామెపలీనివేశ. 81

## జగణలక్షణము.

సీ. నడుచక్కి నుండువర్ణము గురు వాఱవయది యామ మన్వవాయంబు క్షత్రి
యము రుక్కు ఫలము శోణాభంబు రుచి నభోగణ మయ్యు శీతాంశుగణము కొడుకు
నరసంజ్ఞికంబు గణంబు యోని వృషంబు రెండవఫల్గుని రిక్క రసము
వీరంబు రాశి కంఠీరవం బాత్రేయుగోత్ర మంబరచరి కువలయారి
తే. యతని మైచాయ కెంపు పూర్వాశ యిరవు
ఋషభసంజ్ఞంబు స్వరము త్రయీతనుండు
జలజబంధుఁడు వేలుపు జగణమునకు
దానవవినాశ కామెపలీనివేశ. 82

## భగణలక్షణము.

సీ. ప్రథమాక్షరము ద్విమాత్రము కాపిలము గోత్ర ముత్తరం బిరవు మహోరగంబు
యోని మృగోక్షంబు లుడురాసు లుశనుఁడు ఖచర మాతఁడు మల్లికానిభాంగుఁ
డూరుజంబు కులంబు సూరదైవత్యంబు జనకుఁ డైంద్రము చూలు స్వరము షడ్జ
మధిపతి జాబిల్లి యాదితేయంబు గణంబు సప్తమము జన్మప్రహరము
తే. రసము హాస్యంబు వన్నియ రజతనిభము, ఫలము ధనహేమమణివస్త్రపశుతనూజ
పరిజనాశ్వాదిసంప్రాప్తి భగణమునకు, దానవవినాశ కామెపలీనివేశ. 83

## నగణలక్షణము.

సీ. ఏకమాత్రలు మూఁడు నింద్రుఁడు పతి యద్భుతము రసంబు నిశీశదైవతాక
మారయఁ దండ్రి బృందారకాధీశునిదంతావళం బుండుతావు నెలవు
దివ్యభోగం బీగి తెలుపు వర్ణము జాతి విప్ర ముత్సవవేళ వేగుజాము
రవము షడ్జము ప్రవరంబు వాశిష్ఠంబు చుక్క రేవతి గాము సురగురుండు
తే. వానితేజంబు పచ్చన యోని గజము, రాశి మీనంబు గణము సుధాశనంబు
నందనుఁడు లేఁడు మధ్యను నగణమునకు, దానవవినాశ కామెపలీనివేశ. 84

## దేవతాంకితనియమంబులు.

క. స్వరమును జామును దిక్కును, బరికించి కవీశ్వరుండు పదపద్యంబుల్
సురనామాంకితములుగా, విరచించినఁ గలుగు సకలవిభవము లెపుడున్. 85

## స్వరకూటము.

క. నిరతము నిషాదముఖ్య, స్వరములపదములు రచించుచక్కని దత్త
త్స్వరగణములె మొదలను గూ, ర్తురు గానకళాయుగంధరులు భద్రేచ్ఛన్. 86

## యామకూటము.

క. పనివడి పద్యం బేజా, మునను రచింపంగ వలయు మొదలను నాజా
మునఁ బుట్టినగణ మిడఁ దగు, ఘననీకాశప్రకాశ కామెపలీశా. 87

## దిక్కూటము.

క. ఏదిక్కున నెలకొను గణ, మాదిని గూర్పంగఁబడియె నపుడు కృతికిఁ దా నా
దిక్కున కభిముఖ మై, మోదంబునఁ జెప్ప వలయు మురనరకహరా. 88

## నరాంకితనియమంబులు దగ్ధాదితారలు.

తే. దగ్ధమును జ్వలితము ధూమితంబు మృతము, గదయుతము లగుతారలగణము లాది
నిడఁగ నొల్లరు విభునకు నిష్టసిద్ధి, గలుగఁ గోరెడునట్టిసత్కవులు కృతుల. 89

వ. వీనిలక్షణం బంతయు ముందు రెండవపరిచ్ఛేదంబున వర్ణదుష్టతారానిర్ణయంబునందు 90
విస్తరింపఁబడియెఁ గావున నది చూచి తెలిసికొనునది.

## నాయకకూటంబులు.

చ. అలరఁగఁ గబ్బపుందొరకు నాదిగణంబునకుం గ్రమంబునన్
గులములు యోని లింగములు గోత్రములు న్మఱి కాంతులు న్గణం
బులు నుడురాశి ఖేటములు బొందిక లై శుభదాయకంబు లై 91
వెలయ నరాంకితంబులుగ విప్రవరు ల్రచియింపఁగాఁ దగున్.

క. కుతలమున వధూవరులకుఁ, జతురత దైవజ్ఞమణి విచారించుగతిన్
కృతికన్యానాయకులకు, హితమతిఁ దెలియఁ దగు సుకవి యివి తొమ్మిదియున్.

## గణకులకూటము.

తే. నాథకులమును మొదలిగణంబుకులము, నొకటి గాక విజాతు లై యుండెనేని 93
భిన్నకులజాత యగుచంద్రబింబవదనఁ, గేలు పట్టినపగిది దుష్కీర్తిఁ జెందు.

## గణయోనికూటము.

క. జా నగునాయకతారా, యోనియుఁ గృత్యాదిగణభయోనియు వైరం 94
బూనక యుండ నహల్యా, జానివచనమున నెఱుంగఁ జను సుకవులకున్.

తే. తత్తదాఖ్యముఖార్ణసంతతికి నైన, తారకలు గావు ఛందోమతంబునందు 95
జన్మతారక లని బహుజనము లాడు, కతన నవియె వచించితి గణములకును.

క. వర్ణపరిచ్ఛేదంబున, వర్ణములకుఁ గూటసిద్ధి యంతయు వి 96
స్తీర్ణముగా మును జెప్పితిఁ, గర్ణాహితమిత్ర దానిఁ గని తెలియనగున్.

## గణలింగకూటము.

క. మొనగణమురికస్త్రీలింగం, బును బతినక్షత్రలింగమును వైరముఁ జెం 97
దిన నాయకుధన మెల్లను, మనుజపతి హరించుఁ బంచమాసంబులకున్.

## గణగోత్రకూటము.

క. పతిగోత్రప్రవరములో, సతతంబును బలుకఁబడిన సన్మునిగోత్రాం 98
కితము లగుగణము లతినిం, దితములు కావ్యాదినాడె నే నసహాయా.

## గణకాంతికూటము.

తే. నాయకునికాయ మేచాయ నలువు మీఱు, నరసి తద్వర్ణమునఁ దనరారునట్టి
గణము పద్యాదిఁగూర్చినఁ గలుగు శుభము, వ్యత్యయం బయ్యెనేని దేహంబు చెడును.

క. శ్వేతము నీలము నేకము, భూతలమున రక్తపీతములకు నభేదం
బై తనరు నరతనుద్యుతు, లీతెఱంగునఁ దెలియ వలయు నిభరాడ్వరదా. 100

గణదేవాదికూటము.

తే. గద్యపద్యాదిగణతారకాగణంబు, భర్తృనక్షత్రగణమును బంధులైన
వత్సరశతంబు బ్రతుకుఁ గావ్యప్రభుండు, మైత్రి లేకున్న నెలకు ధర్మపురిఁ జేరు.

గణనక్షత్రవిచారము.

ఆ. ఆదిగణమురిక్క కధిపతినక్షత్ర, మెన్నఁ బదియు మూఁటి కెక్కుఁ డైన
బ్రతుకు నూఱువత్సరంబులు కృతినేత, తక్కువైన వేగఁ దనువు విడుచు. 102

గణరాశికూటము.

క. పదపద్యగద్యముఖమున, గదియు గణమురాశినుండి గణుతించిన నా
రదనుత విభురాశి శుభ, ప్రద మై యుండంగ సుకవి పరికింపఁ దగున్. 103

గణఖేటకూటము.

క. మహి నధినాయకురాశి, గ్రహమును కృతిముఖగణోడురాశి గ్రహమున్
మిహిరేందులు సమగతిలో, సుహృత్తులై యున్న సరియ చుట్టము గాదే. 104

క. కొందఱు జ్యోతిశ్శాస్త్రము, పొందు వదలి భిన్నమార్గముల గణములకుం
బొందింతురు గ్రహముల నా, చందమునకు గణము శాస్త్రసాధక మెంచున్. 105

కృత్యాదిగణద్వయకూటములు.

తే. మొదల నుండుగణద్వయంబునకు లెస్సఁ, జూడఁ దగు యోనిలింగగణోడురాశి
ఖచరతత్కాంతినైసర్గికరసనామ, కూటములు తొమ్మిదియును నిశాటదమన. 106

ఆ. ప్రథమగణము మధువు పైగణంబు వరుండు, నగుట నాగణద్వయంబునకును
బొత్తు గలిగినట్టిపాత్రంబు మొంగిటఁ, గలుగు వేల్పుటావు గాదె పతికి. 107

ఆ. తొలుత నేడుకూటములు మాత్ర కాపరి, చ్ఛేదమునను దెలియఁ జెప్పఁబడియెఁ
గాన వాని మాని కడమవి రెండును, వివరపఱుతు నిచటఁ గవులు వొగడ. 108

గణనైసర్గికకూటము.

ఆ. తంత్రికోడుకు లగుచుఁ దనరారుగణములు, గలసి మెలసి కృతిముఖమున నిలుచు
రసలనడుమఁ బచ్చికసవు వైచిన మందు, నగ్నిపవనగణము లగుట నేమొ. 109

క. సుతజనకులు గదిసిన ధన, యుతుఁ డగుఁ గృతిభర్త రెండు నొకగణ మైనన్
గృతలాధినాయకుం డగు, నితరగణద్వయము గూడ నిల పైఁ గూలున్. 110

## గణరసకూటము.

క. మొదలఁ గలగణయుగమున, కగపడురసములకు వైర మగుపాత్రము భ
ర్తగళంబునఁ జుట్టినపాం, ముగతం దత్ప్రాణపవనములు భక్షించున్. 111

తే. తలఁప శృంగారబీభత్సములకుఁ బగలు, హాస్యకృపలకుఁ బోరు రౌద్రాద్భుతముల
కధికవైరంబు వీరభయానకముల, కీను శాంతంబునకుఁ జెల్లు నెనిమిదియును. 112

క. రసములకు రెంటికిని సమ, రస మైన శుభంబు వైరరససంగతి సా
ధ్వస మొకరస మైనను సం, తస మన్యరసములు గూడినను మున మొనవున్. 113

## ప్రశస్తకూటంబులు.

తే. క్షితిసురల కారు ధారుణీపతుల కైదు, వైశ్యులకు నాల్గు శూద్రాంత్యవర్ణములకు
మూఁడు రెండును శుభకరంబులుగ నెన్నఁ, జాలు ననియె సంహితలోన శౌనకుండు.

తే. విప్రులకు గ్రహమైత్ర్య మూర్వీపతులకు, గణవిధము వైశ్యులకు రాశిగణన శూద్ర
నీచులకు యోనితార లిన్నింటిలోనఁ, గడుఁ బ్రశస్తము లిది వృద్ధగర్గమతము. 115

## దోషాదోషబాహుళ్యంబులు.

ఆ. స్వల్పదోషములును సమధికగుణములు, నైన నుత్తఫలము లధిక మగును
సద్గుణంబు లిచ్చు సప్తాశ్వపవమాన, కీలిగుణము లిడవు కృతముఖమున. 116

తే. గుణము లవగుణములకన్నఁ గొంచె మైన, నాఘునకు మెంతు దుష్టగణంబు లోసఁగు
సోఁకనీక యొకింతయు శుభగణములు, నిజఫలములను బద్యాదిసిలిచినపుడు. 117

వ. మగణద్వయయోగమునకు యోనికూటము రెండును హరిణయోనులే కాన నేకయోనులు గనుక మంచిది. 1. లింగకూటము జ్యేష్ఠప్రథమయోని గానఁ బుంలింగనక్షత్రము రెండును బుంలింగతారలాయెను. పోరు పుట్టినను మొదలిగణము వధువును రెండవగణము వరుఁడును గనుక స్త్రీకిఁ బుంలింగతారయయినందుచేత నాదోషము పనిలేదు. 2. గణకూటము రెండును రాక్షసగణములే కావునను త్తమము. 3. ఉడుకూటము మొదలిగణముతారనుండి రెండవగణముతారదనుకను లెక్కపెట్టఁబడవలయుఁ గనుక రెంటికిని జ్యేష్ఠ యొక్కటే ఆయెను. 4. రాశికూటము ప్రథమగణమురాశినుండి ద్వితీయగణమురాశిదనుకను నెన్నవలయుఁగనుక రెండును వృశ్చికరాసులే కాఁబట్టి సంఖ్యకుఁ దొలుతటి దాయెఁ గాన సామ్రాజ్యము. 5. ఖేటకూటము రెంటికిని గుజుఁడే కనుక మంచిది. 6. గ్రహకాంతికూటము అంగారకుఁ డెఱుపు గనుక పాపి యాయెను నా రెంటికిని బాపగ్రహ మైనను నతఁ డొక్కఁడే కనుక సుఖము. 7. నైసర్గికకూటము, రెండును మగణములే కనుకఁ గుతలాధినాయకత్వము. 8. రసకూటము, రెండును

రౌద్రరసములే యాయెను గనుక సంతసము. 9. వీనికిఁ దేరుగడవివరము. ఉడుకూట మొక్కటి చెడ్డదియుఁ గడమకూటము లెనిమిదియు మంచివి గనుక దోషము కొంచెమును గుణములు చాలాను గాన నాది నున్న మగణము తనమీఁద మగణము నిల్చినప్పుడు దా నిచ్చుశుభఫల మధికముగా నుండును. 10.

### మగణయగణయోగమునకు యోనికూటము.

హరిణకపులు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 1. లింగకూటము రెంటికిని బుంలింగ తారలే కనుక పోరు పుట్టును, అయిన నేమి మొదలిగణము పధువు గనుక స్త్రీకిఁ బుంలింగతార యయినందుచేతను నాదోషముపనిలేదు. 2. గణకూటము రాక్షసమనుష్యగణములు గనుక నాశము. 3. ఉడుకూటము జ్యేష్ఠకుం బూర్వాషాఢ మూఁడవనక్షత్రము గనుక పదుమూఁటికి లోపలనుండుటచేతను గృతిపతి కల్పాయువు. 4. రాశికూటము వృశ్చికమునకు ధనుస్సు రెండవరాశి గనుక, నిర్ధనము అయిన నేమి వృశ్చికాధిపతి యైనకుజుఁడును ధనురధిపతి యైనగురుఁడును నన్యోన్యమతము గనుక నారదమతమున నాదోషము పనిలేదు. 5. ఖేటకూటము, కుజగురు లన్యోన్యమిత్రులు గనుక మంచిది. 6. గ్రహకాంతికూటము కుజుఁ డెఱుపు గనుకపాపియు గురుఁడు పచ్చ గనుక శుభుఁడును గాఁగాఁ బాపశుభయోగము గనుక జగడము వచ్చును. 7. నైసర్గికకూటము ప్రస్తరించునప్పుడు మగణమువలనను యగణము పుట్టుటచేతను మగణము తండ్రియు యగణము కొడుకును గనుక సుతజనకయోగము నిధనము. 8. రసకూటము రౌద్రకారుణ్యరసము లన్యములు గనుక సుఖము. 9. వీనికిఁ దేరుగడవివరము గణోడు గ్రహకాంతికూటములు మూఁడును జెడ్డవియుఁ గడమకూటము లాఱును మంచివి గనుక దోషము కొంచెమును గుణములు చాలాను గనుక మగణము తనమీఁదను యగణము నిల్చినప్పుడు తా నిచ్చుశుభఫల మధికముగా నుండును. 10.

### మగణరగణయోగమునకు యోనికూటము.

హరిణతురగములుభిన్నజంతువులు గనుక కొంత మేలు. 1. లింగకూటము. పుంలింగ స్త్రీలింగతారలు గనుక ఉత్తమము. 2. గణకూటము రెండును రాక్షసగణములే కనుక మంచిది. 3. ఉడుకూటము జ్యేష్ఠకు శతతార యెనిమిదవనక్షత్రము గనుక పదమూఁటికి లోపలఁ గనుక కృతిపతికల్పాయువు. 4. రాశికూటము వృశ్చికమునకుఁ గుంభము నాలుగవరాశి గనుక సామ్రాజ్యము. 5. ఖేటకూటము కుజునకు శని సముఁడు ఆమందునకు భౌముఁడు శత్రుఁడు కాఁగాను సమశాత్రవము కీడు. 6. గ్రహకాంతికూటము కుజుఁ డెఱుపును శని నలుపును గనుక నిద్దఱును బాపగ్రహములే కాన మృత్యువు. 7. నైసర్గికకూటము మగణతగణము లితరగణములు గనుక మరణము. 8. రసకూ

టము రౌద్రశృంగారము లన్యరసములు గనుక ముదము. 9. వీనికిఁ దేరుగడవివరము. ఉడుఖేటగ్రహకాంతి నైసర్గికకూటములు నాలుగును జెడ్డవి కడమకూటము లయిదు మంచివి గనుక దోషములు కొంచెమును గుణములు చాలాను గనుక ఆదినున్న మగణము తనమీఁదను రగణము నిలిచినప్పుడు తా నిచ్చుశుభఫల మధికముగా నుండును. 10.

## మగణసగణయోగమునకు యోనికూటము.

హరిణమహిషములు గనుక కొంత మేలు. 1. లింగకూటము పుంలింగ స్త్రీలింగతారలు గనుక నుత్తమము. 2. గణకూటము రాక్షసదేవగణములు గనుక నధమము. 3. ఉడుకూటము జ్యేష్ఠకు హస్త యిరువదినాలుగవది గనుక పదుమూఁటికిఁ బైనుండుటచేతను గృతిపతికి శతాయువు. 4. రాశికూటము, వృశ్చికమునకుఁ గన్య పదునొకొండవరాశి గనుక దైన్యము. 5. ఖేటకూటము కుజునికి బుధుఁడు శత్రుఁడు ఆసౌమ్యునకు భౌముఁడు సముఁడు కాఁగాను సమశాత్రవము గనుక కీడు. 6. గ్రహకాంతికూటము కుజుఁ డెఱుపు గనుక పాపి బుధుఁడు పచ్చ గనుక శుభుఁడు అయినను గ్రూరగ్రహముతోఁ గూడినపుడు తానును గ్రూరుండే కావునను ఖలద్వయయోగము గనుక మృత్యువు. 7. నైసర్గికకూటము. మగణసగము లితరగణములు గనుక మరణము. 8. రసకూటము రౌద్రభయానకము లన్యరసములు గనుక ముదము. 9. వీనికిం దేరుగడవివరము గణరాశిఖేటగ్రహతత్కాంతికూటము లైదును జెడ్డవియుఁ గడమకూటములు నాలుగును మంచివి గనుక దోషములు చాలాను గుణములు కొంచెమును గనుక మగణము తనమీఁదను సగణము నిలిచినపుడు తా నిచ్చు శుభఫలము నియ్యదు. 10.

## మగణతగణయోగమునకు యోనికూటము.

హరిణమేషములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 1. లింగకూటము పుంలింగ స్త్రీలింగతారలు గనుక నుత్తమము. 2. గణకూటము రాక్షసదేవగణములు గనుక నధమము. 3. ఉడుకూటము జ్యేష్ఠకుం బుష్యమీనక్షత్రము పందొమ్మిదవది గనుక పదుమూఁటికిం బైనుండుటంజేసి కృతిపతికి శతాయువు. 4. రాశికూటము వృశ్చికమునకుం గర్కాటము తొమ్మిదవరాశి గాన నపత్యము. 5. ఖేటకూటము కుజునకుం జంద్రుండు మిత్రుండు నాశశికి మంగళుండు సముండును గాఁగాను సమమిత్రము గనుక భద్రము. 6. గ్రహకాంతికూటము కుజుఁ డెఱుపు గానఁ బాపియుఁ జంద్రుఁడు తెలుపు గనుక శుభుఁడును గాఁగాను బాపశుభయోగము గనుక జగడము వచ్చును. 7. నైసర్గికకూటము మగణతగణము లితరగణములు గనుక మరణము. 8. రసకూటము రౌద్రశాంతములు మిత్రములు గనుక శుభము. 9. వీనికిఁ దేరుగ

డవివరము. 9. రాశిగ్రహకాంతి నైసర్గికకూటములు నాలుగును జెడ్డవియుఁ గడమ కూటము లయిదును మంచివి గనుకదోషములు కొంచెమును గుణములు చాలాను గను క యాది నున్నమగణము తనమీఁదఁ దగణము నిలిచినప్పుడు తా నిచ్చు శుభఫల మధికముగా నుండును. 10

మగణజగణయోగమునకు యోనికూటము.

హరిణవృషభములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 1. లింగకూటము రెంటికిని బుంలింగతారలే కనుక పోరు పుట్టును అయినను ఏభాగణమునకుఁ బుంలింగతార యయినందుచే నాదోషము పనిలేదు. 2. గణకూటము రాక్షసమనుష్యగణములు గనుక నాశనము. 3. ఉడుకూటము జ్యేష్ఠకు నుత్తర యిరువదిమూఁడవనక్షత్రము గనుక పదుఁమూటికిఁ బై నుండుటంజేసి కృతిపతికి శతాయువు.4. రాశికూటము వృశ్చికమునకు సింహము పదియవరాశి గనుక దుఃఖము అయిననేమి వృశ్చికాధిపతి యైనకుజుఁడునుసింహాధిపతి యైనసూర్యుడును నన్యోన్యమిత్రులు గనుక నారదమతము న నాదోషము పని లేదు. 5. ఖేటకూటము కుజసూర్య లన్యోన్యమిత్రులు గనుక మం చిది. 6. గ్రహకాంతికూటము మంగళభాను లిద్దఱును నెఱుపు గనుక పాపగ్రహ ములే కాఁగాను ఖలద్వయయోగమునను మృత్యువు. 7. నైసర్గికకూటము మగణజగ ణ ము లితరగణములు గనుక మరణము. 8. రసకూటము రౌద్రవీరము లన్యరసములు గను క మదము.9.వీనికిఁ దేరుగడవివరము గణగ్రహకాంతి నైసర్గికకూటములు మూఁడు నుజెడ్డవియుఁ గడమకూటము లాఱును మంచివి గనుక దోషములుకొంచెమును గుణ ములు చాలాను గనుకను నాది నున్నమగణము తనమీఁదను జగణమునిల్చినప్పుడు తా నిచ్చుశుభఫల మధికముగా నుండును.10.

మగణభగణయోగమునకు యోనికూటము.

హరిణభుజగములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 1. లింగకూటము పుంలిం గ స్త్రీలింగతారలు గనుక నుత్తమము. 2. గణకూటము రాక్షసదేవగణములు గనుక నధమము. 3. ఉడుకూటము జ్యేష్ఠకు మృగశిర పదియాఱవనక్షత్రము గను క పదుమూఁటికిఁ బై నుండుటచేతఁ గృతిపతికి శతాయువు. 4. రాశికూటము వృ శ్చికమునకు వృషభ మేడవది గనుక సామ్రాజ్యము. 5. ఖేటకూటము. కుజశుక్రు ల న్యోన్యసములు గనుక మధ్యమము. 6. గ్రహకాంతికూటము కుజుఁ డెఱుపు గనుక పాపియు శుక్రుఁడు తెలుపు గనుక శుభుఁడును గాఁగాఁ బాపశుభయోగముగాన జ గడము.7. నైసర్గికకూటము మగణభగణము లితరగణములు గనుకమరణము.8.రసకూ

టము రౌద్రహాస్యము లన్యరసములు గనుక ముదము. 9. వీనికిఁ దేరుగడవివరము-గణఖేటగ్రహకాంతినైసర్గికకూటములు నాలుగును జెడ్డవియుఁ గడమకూటము లయిదును మంచివి గనుక దోషములు కొంచెమును గుణములు చాలానుగనుక - ఆది నున్న మగణము తనమీఁదను భగణము నిలిచినపుడు తా నిచ్చుశుభఫల మధికముగా నుండును.

### మగణనగణయోగమునకు యోనికూటము.

హరిణగజములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 1. లింగకూటము. పుంలింగ స్త్రీలింగతారలు గనుక నుత్తమము. 2. గణకూటము రాక్షసదేవగణములు గనుక నధమము. 3. ఉడుకూటము - జ్యేష్ఠకు రేవతి పదునొకొండవనక్షత్రము గనుక పదుమూఁటికి లోపలనుండుటచేతను గృతిపతి కల్పాయువు. 4. రాశికూటము వృశ్చికమునకు మీన మయిదవరాశి గనుక సామ్రాజ్యము. 5. ఖేటకూటము - కుజబృహస్పతు లన్యోన్యమిత్రులు గనుక మంచిది. 6. గ్రహకాంతికూటము మంగళుఁ డెఱుపు గనుక ఖలుఁడును గురుఁడు పచ్చ గనుక శుభగ్రహము కాఁగాను పాపశుభయోగము గనుక జగడము వచ్చును. 7. నైసర్గికకూటము మగణనగణము లితరగణములు గనుక మరణము. 8. రసకూటము, రౌద్రాద్భుతములు నిత్యవైరములు గనుక సాధ్వసము. 9. వీనికిఁ దేరుగడవివరము. గణోడుగ్రహకాంతినైసర్గికరసకూటము లైదును జెడ్డవియుఁ గడమకూటములు నాలుగును మంచివి గనుక దోషములు చాలాను, గుణములు కొంచెమును గనుక ఆది నున్న మగణము తనమీఁద నగణము నిల్చినపుడు తా నిచ్చుశుభఫలము నియ్యదు. 10.

తే. మగణమున కెల్ల వ్రాసితి మిగిలినట్టి, గణములకు నిట్లు వ్రాసిన గ్రంథ మధిక
విస్తరం బగు నని వ్రాయ వెఱచినాఁడఁ, దెలిసికొనఁ దగుఁ గవులు యాదులకు నిట్లు.

వ. ఇఁకఁ గావ్యముఖంబున నుండు రెండుగణంబులకుం గవిరాక్షసమతానుసారంబులగు గణ
నాథయోగఫలంబు లెఱింగించెద. 120

తే. అష్టగణములు శివవిష్ణునష్టమూర్తు, లయి వెలిం గెడుతమతమయధిపతులకుఁ
జెల్లుచుండెడు నామంబు లెల్లఁ దాముఁ, దాల్చి ఛందంబులం దెల్లఁ దనరుచుండు. 121

ఆ. ధరణిపై ధరాంబుదహనమారుతవిష్ణు, పదరవీందు దేవపతులు గదియఁ
బ్రమదవిత్తతాపభద్రార్థజయసౌఖ్య, శత్రునాశములు బొసంగు వరుస. 122

క. తోయముపై భూజలశిఖి, వాయుగగనసూర్యచంద్రవాసవు లున్నన్
శ్రేయోవ్యాధిక్లేశా, ల్పాయుర్మరణసుఖభంగహర్షము లబ్బున్. 123

ఆ. వీతిహోత్రుమీఁద విశ్వంభరాంభోగ్ని, వాయుగగనసూర్యవారిజారి
వృషులు గదియఁ గుశలవిభవాగ్నిభయరాజ్య, శోకరోగయుద్ధశుభము లగును. 124

చ. అవనిజలాగ్నివాయుగగనార్కశశీంద్రులు దాయఁ గల్గు గం
ధవహుపయిన్ స్వరాజ్యగృహదాహమృతార్తిగదార్థభోగముల్
రవిపయి ఖేదముద్భయపరాభవభోగమృతిస్వరాజ్యముల్
దివిపయిఁ గీర్తిశర్మలయదీప్తిబలక్షయభద్రయోగముల్. 125

క. హిమకరుమీఁద నిలాంభో, గ్నిమరుద్వియదర్కసోమనిర్జరనాథుల్
క్రమమున నిత్తురు జ్వరభయ, సమరశుభాశుభగదార్థసౌఖ్యము లెపుడున్. 126

సీ. శర్కరతోఁ గూడి చవి గానివస్తువు లెంతయు మధుర మై యొనసినట్లు
గంగోదకంబులఁ గలసి పల్వలతోయమును బవిత్రం బయి తనరినట్లు
పరుసము సోఁకంగఁ బడి యయఃపిండంబు బంగార మై కనుపట్టినట్లు
చందనవృక్షంబుసంగతి నిర్గంధతరువు నామోది యై పరఁగినట్లు
తే. నిర్జరేశ్వరగణముపై నిలిచి దుష్ట, మగుగణంబును శుభకారి యై మెలంగ
శోభనగణంబు గదసినచోట నిత్తు, దండమునఁ బండుపండుచందంబు గాదె. 127

వ. మఱియుఁ గొందఱుకవిపురందరులు నిజకృతచ్ఛందంబులందుఁ గొన్నివిశేషంబులు చె
ప్పి రవియు వివరించెద. 128

తే. భువనముల కెల్ల నాధారభూత మైన, జగతి యధిదైవతంబు గాఁ జనుమగణము
తమకుఁ గారణ మగుటచే దానిఁ గూడి, ధన మొసఁగు నేదు నని పల్కెఁ దాతనొజ్జ.

తే. చందనోదకములను నిచ్చలును బెంపఁ, బడియు వెల్లుల్లి తనకంపుఁ బాయనిగతి
శుభగణము గూడియును నిజశూన్యఫలము, తగణము త్యజింప దనియె నధర్వణుండు.

ఆ. ఇది గణప్రపంచ మింక నీగణముల, చేతఁ గూర్పఁబడుచుఁ జెల్వు మీఱు
వృత్తముల తెఱంగు విదితంబు గాఁగ ష, ట్ప్రత్యయములు తేటపఱుతు మొదల. 131

## షట్ప్రత్యయములు.

తే. వృత్తసంఖ్యయుఁ బ్రస్తారవిధము నష్ట
లబ్ధియును వెస నుద్దిష్టలఘుగురుక్రి
యాధ్వభాగము లనఁగఁ బ్రత్యయము లాఱు,
వెలయు వానిఁ గవీంద్రులు దెలియ వలయు. 132

## వృత్తసంఖ్యాప్రత్యయము.

ఉ. ఇన్నపదాన నెన్ని జనియించెను వృత్తము లన్న ధాత్రిపై
నన్నిగురు ల్లిఖించి యొకఁ డాదిగ నిబ్బడి వానిక్రిందటన్
సన్నుతలీల వ్రాసి తుదిసంఖ్యలు రెట్టిగఁ జేయ నెన్ని యా
నన్నియె వానియందుదయ మా సమవృత్తము లన్నఁ జెన్నగున్. 133

తే. ప్రత్యయము లాఱు నీచెప్పుపద్యములను, దెలిసికొన నెంతవారికి నలవి గామి
వరుస నన్నింటికిం డీక వ్రాయ వలసెఁ, దెనుఁగుమాటలఁ గడు తేటతెల్ల గాఁగ. 134

టీ. వృత్తసంఖ్యాప్రత్యయ మనఁగా నిన్నవఛందమునందు నెన్ని సమవృత్తములు పుట్టినవి అవి యడిగిన సరి చెప్పెడివిధము వా రెన్నవఛందమున కడిగిన నన్ని గురువు లడ్డవరుసగా వ్రాసి వానిక్రింద నొకటి మొదలుగా నినుమడించుచును లెక్కలు వరుస వెంబడిని గడకు వెడల వ్రాసి తుది లెక్క లినుమడింపఁగా నెన్ని యౌనో యన్ని సమవృత్తము లాఛందమునందుఁ బుట్టినవి యని చెప్పవలెను. 135

తే. అక్షరం బొక్కటియె యుక్త కంతకంత, కవలి వానికి నేకోత్తరాధికంబు
లుక్తయం దెల్ల సమవృత్తయుగము వుట్టె, నదియె మొద లంతకంతకు నయ్యె రెట్టి.

తత్తచ్ఛందోవృత్తసీసమాలిక.

ఉక్తను గరము లత్యుక్తను వేదముల్ మధ్యను వసువులు మఱి ప్రతిష్ఠ
వలనను రాజు లవ్వలిసుప్రతిష్ఠను నేత్రపావకులు గాయత్రియందు
విద్య లుష్ణిక్కున వేదండలోచనక్షమ లనుష్టుప్పునను శాస్త్రబాణ
పాణులు బృహతిని బాదభూశరములు పఙ్క్తిని గతికరాంబరజగతులు
త్రిష్టుప్పునందు దంతియుగాభ్రనయనముల్ జగతి నంగవిరించిగగనయుగము
లతిజగతిని లోచనాజభూవసువులు శక్వరిని గతీభసలిలయోని
శాస్త్రకుంభిను లతిశక్వరిని గజర్తుమునిబాహురాము లష్టిని రసాగ్ని
సాయకభూతరసంబు లత్యష్టిని హస్తగోత్రనభోధరాగ్నిశశులు
ధృతియందు గతియుగక్షితిపక్షబాహువు లతిధృతిని వసుద్విపాక్షినిగమ
శయబాణములు కృతిచ్ఛందంబున రసాద్రిపర్వేభవేదాభ్రపద్మరిపులు
ప్రకృతిని నేత్రనారాచసోమాహార్యగీర్వరాభ్రాత్రులు లాకృతిని ధాతృ
వదనాంతరిక్షపావకయుగబ్రహ్మచంద్రశ్రుతు లవికృతుని నాగశూన్య
తర్కసింధురవసుదహనకుంజరములు సంకృతిని రసాంబుజాతవైరి
హస్తాద్రిగిరిపర్వతాంగోడుపతు లభికృతిని బాహుకృశానుగతియుగాస్త్ర

తే. రతిపశరశిఖివహ్ను లుత్కృతిని వేద,శాస్త్రసామజగజనభశ్చంద్రశైల
రసము లిట్లుద్భవం బయ్యెఁ బ్రస్తుతింప, సమపదము లగువృత్తము ల్ఛందములను. 137

టీ. ఇవి యన్నియు నుక్తాదిషడ్వింశతిచ్ఛందంబులకును ద్వితీయాదిద్విగుణితంబులై యొక్కొక్కఛందంబునం బుట్టినసమవృత్తసంఖ్యలకు గణితశాస్త్రోక్తసంజ్ఞలు గావున జ్యోతిశ్శాస్త్రానుసారంబునఁ గుడినుండి యెడమకుఁ బద్యక్రమంబున నాయాసంజ్ఞలు లెక్క వైచి యుగ్గడించి నామాదిగాఁ దెలిసికొనునది. 138

## ఉక్తాదిజవృత్తసంఖ్య.

తే. ఛందమున నొక్కటను వృత్తసంఖ్య మడపి, రెండు దివియ నుక్తాదిజవృత్తసంఖ్య
యటుల నుత్కృతివృత్తసంఖ్యయును జేయ, సర్వసమవృత్తసంఖ్య భుజంగశయన. 139

టీక. ఉక్తాదిజవృత్తసంఖ్య యనఁగాఁ బ్రథమచ్ఛందం బగును క్త మొదలుకొని యున్నవఛం దము వద్దికి నీవెనుకటిఛందము లన్నిటియందును బుట్టినవృత్తములు అన్నియు నెన్ని యాయె నని యడుగఁగా నరి చెప్పెడువిధము వా రెన్నవఛందమువద్ది కడిగిన నాఛం దమునను బుట్టినసమవృత్తసంఖ్య యినుమడించి ఆలెక్కలో రెండు దీసివేయఁగా నెం త లెక్క నిలిచె నన్నిసమవృత్తములు మొదలిఛందమువద్దినుంచి వారడిగిన దానివద్దికి నాయె నని చెప్పెడిది- ఉక్తాదిషడ్వింశతిచ్ఛందంబుల నన్నింటను బుట్టినసమవృత్తము లన్ని కలయఁ గూడ నెన్ని యయ్యె నని యడిగిన నరి చెప్పెడువిధము మునుపటివలె నే కడపటిఛంద మగునుత్కృతియందుఁ బుట్టినసమవృత్తసంఖ్య రెట్టించి యందులో రెండు కడకుఁ దీయఁగా నెన్ని నిలిచె నన్నిసమవృత్తము లిరువదాఱుఛందములయందు ను బుట్టిన వని చెప్పునది. 140

క. పదుమూఁడుకోటులును నలు, వదిరెండును లక్ష లవలఁ బదియేడ్వేలున్
దుది నేడునూటిపై నిరు, వదియాఱు సమాంఘ్రివృత్తపద్యములు హరీ. 141

తే. అందులో నొకకొన్ని వేదాంగ మైన, ఛందమునఁ బల్కఁబడి యుండె నందులోనఁ
గొన్ని తెనుఁగుగఁ జేసె భీమన్న మొదల, నవియు వెసఁ జెప్పకొనిరనంతాదికవులు.

## ప్రస్తారప్రత్యయము.

సీ. పరఁగ నేఛందంబు ప్రస్తరించు మటన్న నాఛందమునఁ బుట్టినట్టిసర్వ
సమవృత్తసంఖ్యకు సమ మగునందాఁక దొంతిగాఁ గ్రిందుక్రిందులను వ్రాయ
నగు మీఁదగురువును నాక్రింద లఘువును నొప్పారఁ దొలిబంతి నొక్కటొకటి
తరువాత నది మొద ల్దప్పక రెట్టించి ఛంద మెన్నవ దన్ని చాల్లుగాఁగ

తే. బొడవులును నడ్డవరుసలు పొనఁగ నిలుప, నందనందన వేడినఛంద మగును
ధారుణీమండలమునఁ బ్రస్తారమనుచు, దీనినామంబు కవులచేఁ దేటపడియె. 143

టీక. ప్రస్తారప్రత్యయ మనఁగా నిన్నవఛందబునందుఁ బుట్టినసమవృత్తంబులకు నేయే గణంబు లని యడుగఁగా నరి చెప్పెడువిధము వారు ప్రస్తరించుమనినఛందమునం దు నెన్నిసమవృత్తములు వుట్టె నన్ని గురులఘువులు దొంతరగా నొకదానిక్రింద నొ కటి వ్రాయునది. అది యె ట్లనిన తొలిదొంతరకు నొకగురువును నొకలఘువును రెం డవదానికి రెండుగురువులును రెండులఘువులును మూఁడవదానికి నాలుగుగురువులును నాలుగులఘువులును నిటువలెనే యినుమడించుచు నెన్నవఛంద మైన నన్ని నిడుపు

చాల్లుగాను నడ్డవరుసలు సరిపోవునట్లుగాను బొడవునకును వ్రాసి వా రెన్నవసమవృ
త్తమునకు నడిగిన నన్నవయడ్డవరుస నున్న గురులఘువులు గణములు చేసి యావృత్త
మునకు నొక్కొక్కచరణమున కాగణంబు లని చెప్పునది. 144

## ప్రస్తారద్విగుణము.

క. ఆందముగా నేఛందము, క్రింద మఱియు నదియె నిలిపి రెండర్ధములం
బొందుగ గురులఘువులకుడి, బందునఁ జెజిసగము వ్రాయఁ బైఛంద మగుర్. 145

టీక. ఎదియేని యొకఛందము ప్రస్తరించి యాఛందమే దాని తరువాతిదిగాను బ్రస్తరిం
చు మనఁగాఁ బ్రస్తరించువిధము. ఆఛందము క్రిందను దిరిగి యాఛందము ప్రస్తరించి
కుడికడను మీఁదినుండి క్రిందుక్రిందులను నిడుపుగా సగముదనుక గురువులును
గడమ సగము లఘువులును వ్రాయఁగా నామీఁదటిఛంద మవును. 146

## నష్టలబ్ధిప్రత్యయము.

సీ. జలజాక్ష యిన్నవఛందంబులోపల నిన్నవసమవృత్త మెట్టి దనిన
నావృత్తసంఖ్య దా నందందు సర్ధించి వ్రాయంగ దిగుదానివైపు దెలిసి
సరిలెక్క నెడనెడ సగము గావించువేళల నెల్ల నొక్కొక్క లఘువు నిలిపి
విషమంబులను బోలి వెలయ మఱొక్కటి గలిపి యర్ధముఁ జేయుకాలములను

తే. గురువుభాకార యొక్కొక్క గురువు నిడుచు, నడిగి రెన్నవఛందమునందు వారు
దన్న గురువులు లఘువులు నన్నియైన, మానఁ దగు నష్టలబ్ధి రమాసహాయ. 147

టీక. నష్టలబ్ధిప్రత్యయ మనఁగా నిన్నవఛందంబున నిన్నవసమవృత్తమునకు నేయేగణం
బు లని యడుగఁగా సరి చెప్పువిధము వా రెన్నవసమవృత్త మడిగిన నన్నవలెక్క
నుండి తేపతేపకు నర్ధించుకొనుచును గురులఘువులు వ్రాయునది అది యెట్లన్నను
సరిలెక్క యర్ధించునప్పు డెల్లను నొక్కొక్కలఘువు పెట్టునది బేసిలెక్క యైనప్పు
డర్ధించుటకుఁ జాలుపోదు గనుక మఱి యొక్కటి కలియఁ గూడి సరిగాఁ జేసి య
ర్ధించుట ఒకటి కూడి యర్ధించునపు డెల్లను నొక్కొక్కగురువు పెట్టునది తన్నా వా
రెన్నవఛందములోనిసమవృత్త మడిగిన నన్ని యయ్యేటట్లుగాను గురులఘువులు వ్రాసి
అవి గణములు చేసి ఆఛందమున నన్నవఛందమునకు నొక్కొక్కపాదమునకు నవి గ
ణము లని చెప్పునది. 148

## వృత్తోద్దిష్టప్రత్యయము.

సీ. తనయిచ్చ వచ్చినట్లును గురులఘువులు జగతిపై నడ్డచాలుగ లిఖించి
యేఛందమునఁ బుట్టె నెన్నవసమవృత్త మిది యన్న నొక్కఁడు మొదలు గాఁగ

రెట్టించుచును వానిక్రిందను లెక్కలు వరుస దప్పక యుండ వైచియందు
లఘువులక్రింది వెల్లను గూడి వెండియు నొక్కటి గలుపుక యుగ్గళింప

ఆ. యైనసంఖ్య వృత్త మది గురులఘువుల, సంఖ్య ఛందమునకు సంఖ్య యిట్లు
దెలిసి చెప్ప వలయు దీని వృత్తోద్దిష్ట, మండ్రు ప్రత్యయజ్ఞు లంబుజాక్ష. 149

టీక. ఉద్దిష్టప్రత్యయ మనఁగాఁ దనమనసునకు వచ్చినట్లు గురువులఘువు లడ్డచాలుగా వ్రాసి యిది యేఛందమునఁ బుట్టినది, ఆఛందమునం దిది యెన్నవసమవృత్తము అని యడుగ సరి చెప్పెడువిధము. అతఁడు వ్రాసినగురులఘులక్రిందను వరుసకు నొకటి మొదలుకొని లెక్క లినుమడించి వ్రాసి వాటిలోపలను గురువులక్రిందివి యన్నియు విడిచిపెట్టి లఘువులక్రింది లెక్క లన్నియుఁ గలయఁ గూడి అందులోపలను మఱి యొకటి కలిపిన నెన్ని యాయెనో అన్నవవృత్త మనునది అతఁడు వ్రాసినగురులఘువు లెన్ని యైన నన్నవఛందమునఁ బుట్టినది యనుట, యిరువదియాఱింటిలోపల నెన్ని గురులఘువులు వ్రాసిన నిటువలెనే వ్రాసి సరి చెప్పునది. 150

## లఘుగురుక్రియాప్రత్యయము.

సీ. రెండిండ్లు వ్రాసి యాక్రింద వెంబడి నిరుమేల నొక్కొక్కటి మించి యుండ
మొదలనుండియు నిరువదియునాఱడ్డవీథు లమర్చి రెండుకోపులను గల్గు
గీముల నన్నింట సోముల నిడి మధ్యగృహములయందుఁ బైయిండ్లరెంట
నిలుచు లెక్కలు గూడి విలిఖింప నీమేరుచక్రపార్శ్వద్వ్యంతసదనములను

తే. వెలయునవి సర్వగురులఘువృత్తసంఖ్య, లగు ద్వితీయాదిగృహములయందుఁ దనరు
సంఖ్య లేకాదిలఘువృత్తసంఖ్య లయ్యె, నన్నియును వానివృత్తసంఖ్య లగుఁ గృష్ణ.

టీక. మేరుచక్ర మనఁగా నిన్నవఛందమునందు నెన్నెన్నిలఘువులవృత్తము లెన్ని యని యడిగిన సరిచెప్పెడివిధము మొదల నడ్డవీథిగా రెండిండ్లు వ్రాసి యాక్రిందను వెంబడిగాను రెండుపార్శ్వములయందును నొక్కొక్కయిల్లుమించియుండునట్టుగా మొదటివీథితోఁ గూడ నిరువదియాఱడ్డవీథులుగా గీటులు తివిచి యుభయపార్శ్వములయందు మించి యున్నకడపటియిండ్లను మీఁదియిండ్లు మొదలుకొని యన్నియిండ్లను దప్పకుండను నొక్కట్లు పెట్టి మీఁదివీథి నున్నలెక్కలక్రిందను దిగువవీథియందు నిడుపుగా నొక్కొక్కయింటను నాలెక్కలకుఁ గ్రిందఁ నుండునట్టుగా వ్రాయునది. ఇటుల వ్రాయఁగా మీఁదివీథికంటెఁ గ్రిందివీథి యొక్కొక్కయి ల్లెక్కువ యవుచునువచ్చును. ఈక్రమమున వ్రాయఁగా నీమేరుచక్రమునందుఁ బైవీథిమొదలుగా నడ్డవీథు లన్నియు యుక్త మొదలైనయిరువదియాఱు ఛందములును గ్రమముననే యవును. ఆవీథుల యందు మొదలియిండ్ల నున్నయొక్కటొక్కటియు సర్వగురువృత్తములు తుదియిండ్ల

నున్న యొక్కొక్కటియు సర్వలఘువృత్తములు రెండవయిండ్ల నెన్ని యుండినను నన్నియు నొంటిలఘువృత్తములు మూఁడవయిండ్లవి రెండేసిలఘువులవృత్తములు నాలవయిండ్లవి మూఁడేసిలఘువులవి యీప్రకారముననే ముందరను నన్నియిండ్లకు నని తెలిసికొనునది. ఆవీథిని నున్న లెక్క లన్నియుఁ గలయఁ గూడ నాఛందమునఁ బుట్టినసమవృత్తసంఖ్య యవును, వా రెన్నవఛందమున కడిగిన నన్నవయడ్డవీథి చూచి యిప్పుడు చెప్పినచొప్పున సరి చెప్పునది యేఛందముదనుకను వ్రాయు మన్నను నాఛందముదనుక వ్రాయ వచ్చును. 152

## లగనిర్ణయశకటచక్రము.

సీ. ఒకమందిరంబులో నొకలెక్క వైచి యాదిగువ నడ్డంబిండ్లు దిద్దుకొనుచుఁ
క్రమతఁ బైవీథిలెక్కలు ద్విగుణించుచుఁ దొలుసారి యవి యెల్లఁ గలుగ వ్రాసి
వెండియు రెట్టించువేళ నొక్కొకటిని విడిచి వ్రాయుచు దానివృత్తసంఖ్య
కెచ్చైన మానుచు నీరీతి నావృత్తసంఖ్యపక్కికిఁ దొలినదనమునను
తే. నిలుచునందాఁక బంతు లెన్నేని వ్రాయ; శకటచక్రంబు నాఁగఁ బ్రశస్త మయ్యె
వరుస నాద్యంతములు సర్వగురులఘువులు, కడమ వేకాదిలఘునియుక్తంబు లిందు.

టీక. శకటచక్ర మనఁగా నిన్నవఛందమునందు నొకలఘు వాదిగా నెన్నేసిలఘువృత్తములు ఎన్నవ వెన్నవవి యని యడుగ సరి చెప్పెడువిధము. వారడిగినఛందమువృత్తసంఖ్య నిర్ణయించుకొనుముందుగా నొకయిల్లు వ్రాసి యాయింట లెక్క యొక్కటి వైచి దానిక్రిందనుండి యడ్డముగా నిండ్లు వ్రాసికొంచు నాయిండ్లలో వానికి మీఁద నున్న యడ్డవీథియిండ్ల మొదలియిల్లు మొదలుకొని వరుస వెంబడి నొక్కొక్కయింట నున్న లెక్క సారెసారెకు నినుమడించుకొంచు వ్రాయుచు వచ్చునది. అది యెట్లనినఁ దొలుసారి ద్విగుణించునపు డెంతలెక్క యైనను నంతయు వ్రాయునది. ఆది మొదలవి యెన్నిమాఱు లినుమడించిన నొక్కటొక్కటి కడమం బుచ్చి చిక్కినలెక్క వేయునది. ఇటుల వ్రాయ నాఛందంబునం బుట్టినవృత్తసంఖ్య యెప్పుడు మించుచున్నదియో యప్పు డది విడిచి మీఁదివీథి నాతరువాత నుండునిండ్లలెక్క లొక్కటొక్కటి యిప్పుడు వ్రాసినటుల రెట్టించుచు వ్రాయునది. ఎద్దియైనను వృత్తసంఖ్యకు నధిక మయ్యేనేని నది విడిచివేయునది పైవీథిలెక్క లయ్యేనేని నంతట నావీథిని వ్రాయక మానునది. ఇప్పుడు వ్రాసినబంతిలెక్కలు తొల్లింటియట్ల సేయునది.ఆక్రింద మరల నిండ్లు వ్రాసి యయ్యిండ్లలో నిప్పటియట్ల లెక్క నిలుపునది.ఇటుల నొక్కొక్కబంతి వ్రాయుచు రాఁగా బంతికి మొదలియింట నాఛందమునం బుట్టినవృత్తసంఖ్య యెచ్చటవచ్చినను నచ్చటినుండి వ్రాయక మానునది. ఈతీరున వ్రాయ నేయింట

వచ్చినలెక్కరాక వచ్చును. ఇదే శకటచక్ర మనిపించుకొనును. ఈచక్రమున మొదలి బంతిది సర్వగురువృత్తము కడపటిబంతి యెంతయుండినను అన్నవయది సర్వలఘువృత్తము రెండవబంతియింట నెన్నియున్నను నన్నియు నొంటిలఘువృత్తములు మూఁడవయడ్డవీథిని నెన్నియున్నను నన్నవయవి రెండేసిలఘువులవృత్తములు నాల్గవచాలున నెన్నియున్నను నన్నవయవి మూఁడుమాత్రలు గలవృత్తములు ఈచక్రమునన ముందర నెన్నిబంతు లున్నను రెండవబంతి మొదలుగా బంతిబంతికి నొక్కొక్కలఘు వెక్కువ యని తెలిసికొనునది. ఇం డ్లన్ని లెక్కింప నెన్ని యయినవో యన్నివృత్తము లాఛందమునం బుట్టిన వని యెఱుఁగునది. ఈరెండుచక్రంబులం జెప్పినలఘువులు సంఖ్యలోను దివిచి వేయఁగా నెన్ని మిగిలి యున్నవో యన్నిగురువులు ఆయావృత్తములకుం గలవు గాన నీచక్రములు రెండులఘుగురుక్రియాచక్రము లని యనంబడుఁ గొందఱు లగ నిర్ణయచక్రములు నందురు. 154

## అధ్వభాగప్రత్యయము.

క. నందసుత యధ్వభాగము, ఛందస్సంఖ్యయును వృత్తసంఖ్యయు రెంటన్
బొందుగ గణించి యొక్కటి, యందుఁ దిగియ నెన్ని యన్ని యంగుళము లగున్.

టీ. అధ్వభాగప్రత్యయ మనఁగా నిన్నవఛందము ప్రస్తరించుటకు నెన్నియంగుళములపొడవుభూమి కావలె ననిన సరిచెప్పెడువిధము. ఎన్నవఛందమున కడిగిన నంత లెక్కపెట్టి యందులో నాఛందమునఁ బుట్టినవృత్తసంఖ్య గలయఁగూడి యది యినుమడించి యందులో నొకటి తివిచి వేయఁగా నెన్నియైనవో యన్నియంగుళముల పొడవు భూమి యా ఛందమునకుఁ బ్రస్తరించుటకుఁ గావలె నని చెప్పునది. 156

## సమవృత్తసంఖ్యాజ్ఞానము.

అయిదవఛందమునం దెన్నిసమవృత్తములు
పుట్టిన వని యడుగ సరిచెప్పెడువిధము.

◡ ◡ ◡ ◡ ◡
౧ ౨ ౪ ౮ ౧
―
౬

ఈకడపలిలెక్క పడునాఱు రెట్టింప ముప్పదిరెం డయ్యె నది గాన నైదవఛందమున ముప్పదిరెండుసమవృత్తములు పుట్టిన వని చెప్పునది. ఏఛందమున కడిగినను నిటువలెనే వ్రాయునది ప్రస్తరించి చూడ నన్నివృత్తములే పుట్టును. 157

## పంచమచ్ఛందమునకుఁ బ్రస్తారము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| U | U | U | U | U | ౧ |
| I | U | U | U | U | ౨ |
| U | I | U | U | U | ౩ |
| I | I | U | U | U | ౪ |
| U | U | I | U | U | ౫ |
| I | U | I | U | U | ౬ |
| U | I | I | U | U | ౭ |
| I | I | I | U | U | ౮ |
| U | U | U | I | U | ౯ |
| I | U | U | I | U | ౧౦ |
| U | I | U | I | U | ౧౧ |
| I | I | U | I | U | ౧౨ |
| U | U | I | I | U | ౧౩ |
| I | U | I | I | U | ౧౪ |
| U | I | I | I | U | ౧౫ |
| I | I | I | I | U | ౧౬ |
| U | U | U | U | I | ౧౭ |
| I | U | U | U | I | ౧౮ |
| U | I | U | U | I | ౧౯ |
| I | I | U | U | I | ౨౦ |
| U | U | I | U | I | ౨౧ |
| I | U | I | U | I | ౨౨ |
| U | I | I | U | I | ౨౩ |
| I | I | I | U | I | ౨౪ |
| U | U | U | I | I | ౨౫ |
| I | U | U | I | I | ౨౬ |
| U | I | U | I | I | ౨౭ |
| I | I | U | I | I | ౨౮ |
| U | U | I | I | I | ౨౯ |
| I | U | I | I | I | ౩౦ |
| U | I | I | I | I | ౩౧ |
| I | I | I | I | I | ౩౨ |

పంచమచ్ఛందము ప్రస్తరించిన ముప్పదిరెండువృత్తములే పుట్టెను.

## ప్రతిచ్ఛందోవృత్తములు.

| | |
|---|---|
| ౧. ఉక్తయందు | ౨ |
| ౨. అత్యుక్తయందు | ౪ |
| ౩. మధ్య యందు | ౮ |
| ౪. ప్రతిష్ఠయందు | ౧౬ |
| ౫. సుప్రతిష్ఠయందు | ౩౨ |
| ౬. గాయత్రియందు | ౬౪ |
| ౭. ఉష్ణిక్కునందు | ౧౨౮ |
| ౮. అనుష్టుప్పునందు | ౨౫౬ |
| ౯ బృహతియందు | ౫౧౨ |
| ౧౦. పఙ్క్తియందు | ౧౦౨౪ |
| ౧౧. త్రిష్టుప్పునందు | ౨౦౪౮ |
| ౧౨. జగతియందు | ౪౦౯౬ |
| ౧౩. అతిజగతియందు | ౮౧౯౨ |
| ౧౪. శక్వరియందు | ౧౬౩౮౪ |
| ౧౫. అతిశక్వరియందు | ౩౨౭౬౮ |
| ౧౬. అష్టియందు | ౬౫౫౩౬ |
| ౧౭. అత్యష్టియందు | ౧౩౧౦౭౨ |
| ౧౮. ధృతియందు | ౨౬౨౧౪౪ |
| ౧౯. అతిధృతియందు | ౫౨౪౨౮౮ |
| ౨౦. కృతియందు | ౧౦౪౮౫౭౬ |

| | | | |
|---|---|---|---|
| ౨౧. ప్రకృతియందు | ౨౦౯౭౧౫౨ | ౨౪. సంకృతి | ౧౬౭౭౭౨౧౬ |
| ౨౨. ఆకృతియందు | ౪౧౯౪౩౦౪ | ౨౫. అభికృతి | ౩౩౫౫౪౪౩౨ |
| ౨౩. వికృతియందు | ౮౩౮౮౬౦౮ | ౨౬. ఉత్కృతి | ౬౭౧౦౮౮౬౪ |

ఇవి యన్నియుఁ గలయఁగూడిన సర్వసమవృత్తసంఖ్య యగును.

### ఉక్తాప్రభృతిచ్ఛందోజాత వృత్తసంఖ్యావివేకము.

ప్రథమచ్ఛందం బగునుక్త మొదలుకొని చతుర్థచ్ఛందమువద్దికి నీలాగుఛందముల యందుఁ బుట్టినసమవృత్తము లన్నియు నెన్నియాయె నని యడుగ సరిచెప్పెడువిధము.

### నాలవఛందమువృత్తసంఖ్య.

U U U U
౧ ౨ ౪ ౮
౧౬

పదునాఱుసమవృత్తములు పుట్టెను.

ఈవృత్తసంఖ్య యినుమడింప ముప్పదిరెండయ్యె నందులో రెండుపుచ్చిన ముప్పది గాన నుక్తనుండి ప్రతిష్ఠవద్దికి నాలుగుఛందములయందును ౩౦ సమవృత్తములు పుట్టె నను నది. ఏఛందమువద్ది కడిగిన నిటువలెనే చూచునది. వెరుసువేసి కూడినను సరే. 159

### సర్వవృత్తసంఖ్య..

ఇరువదియాఱుఛందములయందు నెన్నిసమవృత్తములు పుట్టె నన సరిచెప్పెడువిధము. ఈయుత్కృతిచ్ఛందమువృత్తసంఖ్య మునుపటివలె ద్విగుణించి రెండుతివిచి వైచిన ౧౩౪౨౧౭౭౨౬ అయ్యెఁ గాన నిరువదాఱుఛందములయం దిన్నిసమవృత్తములు పుట్టె నని చెప్పునది వెరుసువేసి కూడినను సరి. 160

### వృత్తప్రస్తారవిధము.

నాలవఛందం బగుప్రతిష్ఠయందుఁ బుట్టినసమవృత్తంబుల కేయేగణంబు లని యడుగ సరిచెప్పెడువిధము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| U U U U | ౧ | మగము | U U U \| | ౯ | మలఘువు |
| \| U U U | ౨ | యగము | \| U U \| | ౧౦ | యలము |
| U \| U U | ౩ | రగము | U \| U \| | ౧౧ | రలము |
| \| \| U U | ౪ | సగము | \| \| U \| | ౧౨ | సలము |
| U U \| U | ౫ | తగము | U U \| \| | ౧౩ | తలము |
| \| U \| U | ౬ | జగము | \| U \| \| | ౧౪ | జలము |
| U \| \| U | ౭ | భగము | U \| \| \| | ౧౫ | భలము |
| \| \| \| U | ౮ | నగము | \| \| \| \| | ౧౬ | నలము |

ఇవియన్నియు నడ్డబంతులుగాఁ జేసి యాయాబంతినమవృత్తమునకు నాయాగణంలనునది నాలుగుపాదములకును నాగణములే యని చెప్పునది. ఏఛందమునను నిటువలెనే వ్రాయునది. 161

## ద్విగుణప్రస్తారలేఖనక్రమము.

### మూఁడవఛందమునకుఁ బ్రస్తారద్విగుణము.

| | | | |
|---|---|---|---|
| ∪ ∪ ∪ | మగణము.........౧ | ∪ ∪ ∪ | మగణము.........౧ |
| \| ∪ ∪ | యగణము.........౨ | \| ∪ ∪ | యగణము.........౨ |
| ∪ \| ∪ | రగణము...........౩ | ∪ \| ∪ | రగణము...........౩ |
| \| \| ∪ | సగణము.........౪ | \| \| ∪ | సగణము.........౪ |
| ∪ ∪ \| | తగణము.........౫ | ∪ ∪ \| | తగణము.........౫ |
| \| ∪ \| | జగణము.........౬ | \| ∪ \| | జగణము.........౬ |
| ∪ \| \| | భగణము.........౭ | ∪ \| \| | భగణము.........౭ |
| \| \| \| | నగణము.........౮ | \| \| \| | నగణము.........౮ |

ఈమూఁడవఛందము నాలవయదిగాఁ బ్రస్తరించువిధము. ఒకప్రతికడ గురువులు లఘువులును వ్రాయునది. ఏఛందమున కడిగినను నిటువలెనే వ్రాయునది. 162

| ౧ | | ౨ | |
|---|---|---|---|
| ∪ ∪ ∪ ∪ | ∪ ∪ \| ∪ | ∪ ∪ ∪ \| | ∪ ∪ \| \| |
| \| ∪ ∪ ∪ | \| ∪ \| ∪ | \| ∪ ∪ \| | \| ∪ \| \| |
| ∪ \| ∪ ∪ | ∪ \| \| ∪ | ∪ \| ∪ \| | ∪ \| \| \| |
| \| \| ∪ ∪ | \| \| \| ∪ | \| \| ∪ \| | \| \| \| \| |

## నష్టవృత్తప్రస్తారము.

ఆఱవఛందమున నలువదినాలవసమవృత్తమునకు నేయేగణము లని యడుగ సరిచెప్పెడువిధము వారు నలువదినాలవదియడిగిరి గనుక సరిలెక్కగాన నవి యర్ధించి లఘువు పెట్టునది నిలిచినయిరువదిరెండును సరిగాన నవి యర్ధించి లఘు వుంచునది చిక్కినపదునొకొండును బేసిగనుక మఱియొకటి కలియఁగూడి పండ్రెండుచేసి యర్ధించి గురువు పెట్టునది మిగిలినయాఱును సరిగాన నవి యర్ధించి లఘువు పెట్టునది. ఉన్నమూఁడును బేసిగనుక మఱియొకటి గూర్చి నాల్గుచేసి యవి యర్ధించి గురువు పెట్టునది కడమరెండును సరిగనుక నవి యర్ధించి లఘువు పెట్టునది వా రాఱవఛందమున కడిగిరి గనుక గురులఘువు లాఱుయినఁ జాలింపవలయు. ఏవృత్త మడిగినను నిటువలెనే సరిచెప్పవలయును. 16

## ఆఱవఛందమునకుఁ బ్రస్తారము.

| | | | |
|---|---|---|---|
| U U U U U U | ౧ | U I I U I U | ౨౩ |
| I U U U U U | ౨ | I I I U I U | ౨౪ |
| U I U U U U | ౩ | U U U I I I | ౨౫ |
| I I U U U U | ౪ | I U U I I U | ౨౬ |
| U U I U U U | ౫ | U I U I I U | ౨౭ |
| I U I U U U | ౬ | I I U I I U | ౨౮ |
| U I I U U U | ౭ | U U I I I U | ౨౯ |
| I I I U U U | ౮ | I U I I I U | ౩౦ |
| U U U I U U | ౯ | I I I I I U | ౩౧ |
| I U U I U U | ౧౦ | I I I I I U | ౩౨ |
| U I U I U U | ౧౧ | U U U U U I | ౩౩ |
| I I U I U U | ౧౨ | I U U U U I | ౩౪ |
| U U I I U U | ౧౩ | U I U U U I | ౩౫ |
| I U I I U U | ౧౪ | I I U U U I | ౩౬ |
| U I I I U U | ౧౫ | U U I U U I | ౩౭ |
| I I I I U U | ౧౬ | I U I U U I | ౩౮ |
| U U U U I U | ౧౭ | U I I U U I | ౩౯ |
| I U U U I U | ౧౮ | I I I U U I | ౪౦ |
| U I U U I U | ౧౯ | U U U I U I | ౪౧ |
| I I U U I U | ౨౦ | I U U I U I | ౪౨ |
| U U I U I U | ౨౧ | U I U I U I | ౪౩ |
| I U I U I U | ౨౨ | I I U I U I | ౪౪ |

ప్రస్తరించినను సగణజగణములే యాయెను.

## ఉద్దిష్టవృత్తనిర్ణయము.

U U I U U I U

౧ ౩ ౬

౧ ౨ ౪ ౮ ౬ ౨ ౪

---

౪

౩౨

---

౩౬

౧

---

౩౭

ఇది యెన్నవఛందమునఁ బుట్టినది. ఆఛందమునం దెన్నవసమవృత్త మని యడుగ
సరిచెప్పెడువిధము వారు వ్రాసినగురులఘువులక్రిందను వరుసనెంబడిని ఏకాదిద్విగుణితము
గా వ్రాసిన లెక్కలలో లఘువులక్రింది లెక్క లన్నియు వెరసు వేసి వానిక్రింద మఱొకటి
పెట్టి కలయఁగూడ ముప్పదియేడయ్యెఁ గాన నన్నవసమవృత్త మనునది వారు వ్రాసినగు
రులఘువులు లెక్కింప నేడు ఆయెను గనుక నేడవఛందమునను బుట్టినది యనునది. 164


## సప్తమచ్ఛందః ప్రస్తారము.

| | | | |
|---|---|---|---|
| UUUUUUU | ౧ | \|\|UU\|UU | ౧౯ |
| \|UUUUUU | ౨ | UU\|U\|UU | ౨౦ |
| U\|UUUUU | ౩ | \|U\|U\|UU | ౨౧ |
| \|\|UUUUU | ౪ | U\|\|U\|UU | ౨౨ |
| UU\|UUUU | ౫ | \|\|\|U\|UU | ౨౩ |
| U\|\|UUUU | ౬ | UUU\|\|UU | ౨౪ |
| \|\|\|UUUU | ౭ | \|UU\|\|UU | ౨౫ |
| UUU\|UUU | ౮ | U\|U\|\|UU | ౨౬ |
| \|UU\|UUU | ౯ | \|\|U\|\|UU | ౨౭ |
| U\|U\|UUU | ౧౦ | UU\|\|\|UU | ౨౮ |
| \|\|U\|UUU | ౧౧ | \|U\|\|\|UU | ౨౯ |
| UU\|\|UUU | ౧౨ | U\|\|\|\|UU | ౩౦ |
| \|U\|\|UUU | ౧౩ | \|\|\|\|\|UU | ౩౧ |
| U\|\|\|UUU | ౧౪ | UUUUU\|U | ౩౨ |
| \|\|\|\|UUU | ౧౫ | \|UUUU\|U | ౩౩ |
| UUUU\|UU | ౧౬ | U\|UUU\|U | ౩౪ |
| \|UUU\|UU | ౧౭ | \|\|UUU\|U | ౩౫ |
| U\|UU\|UU | ౧౮ | UU\|UU\|U | ౩౬ |

ప్రసరించినను రెండుతగణములు నొకగురువు నాయెను.

## మేరుచక్రోద్ధారణము.


నాలవ ఛందమున నెన్నెన్నిలఘువుల వృత్తము లెన్నెన్ని పుట్టినవనఁగా సరిచెప్పె
డువిధము వీథివీథి యొక్కొక్కఛందము గనుక నీచక్రమునకు నాలుగడ్డచాళ్లు గాననాల 165
వఛందముపర్యంత మాయెను దీని నాలుగవబంతి చూచి చెప్పునది.




నాలవబంతి మొదలింటి దొకటియు సర్వగురువృత్తము రెండవయింటి నాలుగును నొంటిలఘువృత్తములు మూఁడవయింటియాఱును రెండేసిలఘువులవృత్తములు నాలవయింటి నాలుగును మూఁడేసిలఘువులవృత్తములు కడపలియింటి దొక్కటియు నాలుగులఘువులసర్వలఘువులవృత్తము. 166

## శకటచక్రోద్ధారణము.

ప్రతిష్ఠాఛందమునందు నెన్నేసిలఘువులవృత్తము లెన్నవయెన్నవియని యడుగ సరి చెప్పెడువిధము. 167




ఈచక్రమునందు మీఁదియింటి దొకటియు నాలుగుగురువులసర్వగురువృత్తము రెండవ యడ్డవీథి నున్న ౨ వది ౩ వది ౫ వది ౯ వదియు నొంటిలఘువృత్తములు ౩ వ చాలున నున్న ౪ వది ౭ వది ౧౩ వది ౬ వది ౧౧ వది ౧౦ వదియు రెండేసిలఘువులవి నాలుగవబంతి నున్న ౮ వది ౧౫ వది ౧౪వది ౧౨ వది మూఁడేసిలఘువులవృత్తములు కడపటి ౧౬ వది యొక్కటియు నాలుగులఘువుల సర్వలఘువృత్తము. 168

## పద్యలక్ష్యోపయోగిసంజ్ఞలు.

ఉక్తాఛందం బొక్కయక్షరంబుననుండి యొండొంటికి వచ్చునక్షరంబు షడ్వింశాక్షరపర్యంతంబుగా జరుగు నందు నుక్తకుఁ బ్రతిపాద మేకాక్షరం బౌను. 169

| | ఛందస్సంజ్ఞలు, | వృత్తసంఖ్యలు. |
|---|---|---|
| ౧ | శ్రీవృత్తము ... | ౧ |
| ౨ | స్త్రీవృత్తము | ౨ |
| ౩ | నారీవృత్తము | ౩ |
| | మృగీ | ౪ |
| | వినయ | ౫ |
| ౪ | కన్యా | ౬ |
| | వ్రీడా | ౭ |
| | సుకాంతి | ౮ |
| | బింబ | ౯ |
| ౫ | ప్రీతి | ౧౦ |
| | ప్రగుణా | ౧౧ |
| | సతీ | ౧౨ |
| | పఙ్క్తి | ౧౩ |
| | నందా | ౧౪ |
| | అంబుజ | ౧౫ |
| ౬ | సావిత్రీ | ౧౬ |
| | విచిత్ర | ౧౭ |
| | తనుమధ్యా | ౧౮ |
| | చంద్రవదనా | ౧౯ |
| | శశివదనా | ౨౦ |
| | సురలతా | ౨౧ |
| | వసుధా | ౨౨ |
| | వసుమతీ | ౨౩ |
| ౭ | లోలా | ౨౪ |
| | హంసమాలావృత్తము | ౨౫ |
| | మదరేఖా | ౨౬ |
| | కుమారలలితా | ౨౭ |
| | సరసిజ | ౨౮ |
| | విభూతి | ౨౯ |
| | మధుమతీ | ౩౦ |
| | మదనవిలసిత | ౩౧ |
| ౮ | విద్యున్మాలా | ౩౨ |
| | వితాన | ౩౩ |
| | విమాన | ౩౪ |
| | సింహరేఖా | ౩౫ |
| | చిత్రపద | ౩౬ |
| | హంసరుత | ౩౭ |
| | నారాచ | ౩౮ |
| | ప్రమాణికా | ౩౯ |
| | నాగర | ౪౦ |
| | మాణవక | ౪౧ |
| | సమానీ | ౪౨ |
| ౯ | భుజగశిశురుత | ౪౩ |
| | ఉత్సుక | ౪౪ |
| | భద్రకర | ౪౫ |
| | హలముఖీ | ౪౬ |
| ౧౦ | పణవ | ౪౭ |
| | మయూరసారి<br>దీనిపేరే మయూరభాషిణి | ౪౮ |
| | రసాలివృత్తము | ౪౯ |
| | రుగ్మవతీ | ౫౦ |
| | చంపకమాలీ | ౫౧ |
| | మణిరంగ | ౫౨ |
| | మత్తా<br>దీనిపేరే హంసశ్రేణి | ౫౩ |
| | కౌముదీ | ౫౪ |
| | భోగివిలసిత<br>దీనిపేరే విలసిత | ౫౫ |

| | | |
|---|---|---|
| | మనోరమా | ౫౬ |
| | శుద్ధవరాటీ | ౫౭ |
| | నందినీ | ౫౮ |
| | పఙ్క్తి | ౫౯ |
| ౧౧ | ఇంద్రవజ్రా | ౬౦ |
| | ఉపేంద్రవజ్రా | ౬౧ |
| | ఉపస్థిత | ౬౨ |
| | దోధక | ౬౩ |
| | రథోద్ధత<br>దీనిపేరే పరాంతిక | ౬౪ |
| | భద్రక | ౬౫ |
| | స్వాగత | ౬౬ |
| | కాంతి | ౬౭ |
| | శ్యేనీ | ౬౮ |
| | వాతోర్మి | ౬౯ |
| | కలితాంత<br>దీనిపేరేగీతాలంబన | ౭౦ |
| | శాలినీవృత్తము | ౭౧ |
| | సుముఖీ | ౭౨ |
| | భ్రమరవిలసిత | ౭౩ |
| | వృత్తా | ౭౪ |
| | పృథ్వీ | ౭౫ |
| | వృంతా | ౭౬ |
| | మౌక్తికమాలా | ౭౭ |
| | ఉపస్థిత | ౭౮ |
| | శిఖండిరుత | ౭౯ |
| | స్త్రీ | ౮౦ |
| | ఏకరూపా | ౮౧ |
| | చంద్రికా | ౮౨ |
| ౧౨ | స్రగ్విణీ | ౮౩ |
| | భుజంగప్రయాత | ౮౪ |
| | తోటక | ౮౫ |
| | జలధరమాలా | ౮౬ |
| | వంశస్థ | ౮౭ |
| | ఇంద్రవంశ | ౮౮ |
| | ద్రుతవిలంబిత | ౮౯ |
| | తోదక | ౯౦ |
| | తామరస | ౯౧ |
| | ప్రియంవదా | ౯౨ |
| | ప్రమితాక్షర | ౯౩ |
| | జలోద్ధతగతీ | ౯౪ |
| | విశ్వదేవీ | ౯౫ |
| | చంద్రవర్త్మ | ౯౬ |
| | ప్రహేయ | ౯౭ |
| | ప్రముదితవదనా | ౯౮ |
| | కుసుమవిచిత్ర | ౯౯ |
| | మణిమాలా | ౧౦౦ |
| | మేఘవిలసిత | ౧౦౧ |
| ౧౩ | మత్తమయూర | ౧౦౨ |
| | ప్రహర్షిణీ | ౧౦౩ |
| | ప్రభాత | ౧౦౪ |
| | జలద | ౧౦౫ |
| | మంజుభాషిణీ | ౧౦౬ |
| | రుచిర | ౧౦౭ |
| | క్షమా | ౧౦౮ |
| | క్షపా | ౧౦౯ |
| | చంచరీకావళీ | ౧౧౦ |
| | మత్తహంసినీ | ౧౧౧ |
| | సుమంగలీ | ౧౧౨ |
| ౧౪ | వనమయూర | ౧౧౩ |
| | వసంతతిలకా<br>సింహోన్నత<br>ఔద్ధర్షిణీ<br>శోభావతీ<br>మధుమాధవీ | ౧౧౪ |
| | భూనుతి | ౧౧౫ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | సుందరీ | ౧౧౬ | | మందాక్రాంత | ౧౪౫ |
| | ప్రహరణకలితా | ౧౧౭ | | పాలాశదళ | } ౧౪౬ |
| | నవనందినీ | ౧౧౮ | | త్వరితగతి | |
| | అపరాజిత | ౧౧౯ | | వంశపత్రపతితా | ౧౪౭ |
| | అసంబాధా | ౧౨౦ | | చంపకకేసరీ | ౧౪౮ |
| | కమలవిలసితవృత్తము | ౧౨౧ | ౧౮ | మత్తకోకిల | ౧౪౯ |
| ౧౫ | మాలినీ | ౧౨౨ | | కుసుమితలతావేల్లితా | ౧౫౦ |
| | సుకేసర | } ౧౨౩ | | నిశా | ౧౫౧ |
| | భద్రక | | | హరనర్తనా | ౧౫౨ |
| | మనోజ్ఞా | ౧౨౪ | | క్ష్మాహర | ౧౫౩ |
| | మణిభూషణ | ౧౨౫ | ౧౯ | శార్దూలవిక్రీడితా | ౧౫౪ |
| | సుగంధి | } ౧౨౬ | | తరళ | ౧౫౫ |
| | శాలినీ | | | మేఘవిస్ఫూర్జిత | ౧౫౬ |
| | చామర | | | చంద్రకళా | ౧౫౭ |
| | ప్రశాంతి | | | భూతిలక | ౧౫౮ |
| | ఇలా | ౧౨౭ | | కవికంఠభూషణ | ౧౫౯ |
| | చంద్రరేఖా | ౧౨౮ | ౨౦ | మత్తేభవిక్రీడితా | ౧౬౦ |
| | నలినీ | ౧౨౯ | | ఉత్పలమాలా | ౧౬౧ |
| | అలసగతి | ౧౩౦ | | అంబురుహా | ౧౬౨ |
| | మణిగణనికర | ౧౩౧ | | ఖచరప్లుత | ౧౬౩ |
| ౧౬ | ప్రియకాంతా | ౧౩౨ | | ప్రభాకలిత | ౧౬౪ |
| | పంచచామర | ౧౩౩ | ౨౧ | చంపకమాలా | ౧౬౫ |
| | పద్మక | ౧౩౪ | | వనమంజరీవృత్తము | ౧౬౬ |
| | చంద్రశ్రీ | ౧౩౫ | | లాటీవిట | ౧౬౭ |
| | మేదినీ | } ౧౩౬ | | మణిమాలా | ౧౬౮ |
| | వాణీ | | | కరిబృంహిత | ౧౬౯ |
| | ఫలసదన | ౧౩౭ | | కనకలతా | ౧౭౦ |
| | అశ్వగతి | ౧౩౮ | ౨౨ | మహాస్రగ్ధరా | ౧౭౧ |
| | మదనదర్పణ | ౧౩౯ | | భద్రక | ౧౭౨ |
| | గజవిలసిత | ౧౪౦ | | మానినీ | ౧౭౩ |
| | శిఖరిణీ | ౧౪౧ | | విచికలిత | ౧౭౪ |
| | పృథ్వీ | ౧౪౨ | | తురగ | ౧౭౫ |
| | హరిణీవృత్తము | ౧౪౩ | | మద్రక | ౧౭౬ |
| | నర్కుట | } ౧౪౪ | ౨౩ | కవిరాజవిరాజిత | ౧౭౭ |
| | కోకిలకాకళీ | | | అశ్వలలిత | ౧౭౮ |

| | | | |
|---|---|---|---|
| పద్మనాభ | ౧౮౯ | ౨౫ బంధుర | ౧౭౫ |
| మత్తాక్రీడా | ౧౭౦ | భాస్కరవిలసిత | ౧౭౬ |
| ౨౪ సరసిజ | ౧౯౧ | ధరణీధరగతి | ౧౭౮ |
| క్రౌంచపద | ౧౭౨ | ౨౬ భుజంగవిజృంభితా | ౧౭౭ |
| తన్వీ | ౧౭౩ | వరాహా | ౧౭౯ |
| అష్టమూర్తి | ౧౭౪ | మంగళమహాశ్రీ | ౧౯౦ |

క. యతిగణనామస్తోత్రము, వితతంబుగ నలిపి గురుల వినుతించి తగన్
యతిగణనామయుతంబులు, పతగధ్వజ తేటపఱుతుఁ బద్యవిధంబుల్. 170

క. సమవిషమవృత్తమణులకు, సముద్రము లనంగఁ దనరి షడ్వింశతిభే
దము లై వేదములకుఁ బాదము లై ఛందంబు లొప్పిదము లగు వరుసన్. 171

తే. జగతి సమవృత్త మెన్నవఛందమునను, సంభవము నొందు నన్నియక్షరము లమరుఁ
బదపదమునకు హెచ్చును గొదువ లేక, గణములను నొక్కభంగిని గానఁబడును. 172

ఆ. ఒంటికాలఁ గొంద ఱుండఁ జేసిరి పాద, యుగముతోడ గొంద ఱుండఁ జేసి
రేను సకలవృత్తవృషముల నడిపింతు, నాల్గుపాదముల జనంబు వొగడ. 173

క. ఒక కాలను రెండడుగులఁ, బ్రకటంబుగ గ్రంథవిస్తరభయంబునఁ బూ
ర్వకవులవలెఁ జెప్పిన లే, ఖకుఁ డొకలిఫి విడువఁ దప్పఁ గనఁ దర మగునే. 174

క. నేను రచించినవృత్తవి, తానములో నొకట రెంటఁ దప్పుండిన వి
ద్యానిధులు కడమపదముల, లో నారసి యతులు గణములును దెలియఁ దగున్. 175

తే. అడుగులకు వర్ణములు గొంచె మగుటఁ జేసి, యందు నుక్తాప్రభృతినవచ్ఛందములను
బొడము వృత్తములకు నెల్లవడులు లేవు, నాల్గుపదములఁ బ్రాసము ల్నడచుఁ గాని.

క. గురులఘుగణసంజ్ఞలయ, క్షరములు దీర్ఘంబు లైనఁ జను నవి రెం డై
పరువడి సంయుక్తము లై, పరఁగిన నవి రెండు నెన్నఁబడు వెంబడి గాన్. 177

వ. ప్రథమచ్ఛందం బగునుక్తయందుఁ బ్రతిపాదంబునకు నొక్కొక్కయక్షరం బై రెం
డువృత్తంబులు వుట్టె నందు శ్రీ యనువృత్తము. 178

శ్రీవృత్తము
శ్రీ
గో
పా
లా
∪గ

ద్వితీయచ్ఛందం బగు నత్యుక్తయందుఁ బ్రతి పాదంబునకు రెండేసి యక్షరంబు లై నాల్గు వృత్తంబులు వుట్టె నందు స్త్రీవృత్తము...... స్త్రీనా
గానీ
త్మానిం
∪∪గగము బూనున్

తృతీయచ్ఛందం బగుమధ్యయందుఁ బ్రతి

పాదంబునకు మూఁడేసియక్షరంబు లై
యెనిమిది వృత్తంబులు వుట్టె నందు
నారీవృత్తము

శ్రీనాథుఁడే
నే నెంతుఁడే
మా నొప్పం
గా నాడిఁడే

∪∪∪ మగణము

అందు మృగీవృత్తము

భూమిలో
రా మహో
ద్దామ మూఁ
దా మృగిఁడే

∪ | ∪ రగణము
ఇది మూఁడవది

అందు వినయవృత్తము

వినయం
బనఁగాఁ
జను సా
ననఘా

|| ∪ సగణము
ఇది నాలవది

చతుర్థచ్ఛందం బగుప్రతిష్ఠయందుఁ బ్రతి
పాదంబునకు నాలుగేసియక్షరంబు లై
పదియాఱు వృత్తంబులు వుట్టె నందు
కన్యావృత్తము

భావింప న్నా
గావాప్తి న్గ
న్యావృత్తం బీ
తేవ న్వొల్చుఁడే

∪∪∪ మ ∪ గ
ఇది మొదటిది

అందు క్రీడావృత్తము

యగల్ చెప్పం
దగు నీక్రీడఁడే
నగోద్ధర్తా
జగద్భర్తా

| ∪∪ య ∪ గ
ఇది రెండవయది

అందు సుకాంతివృత్తము

జకారముఁడే
గకారముఁడే
సుకాంతికిఁడే
శుకస్తుతా

| ∪ | జ ∪ గ
ఇది యాఱవది

అందు బింబమనువృత్తము

ఇమ్మహిలోఁ
గమ్ము భగల్
బింబమునం
గంబుధరా

∪ || భ ∪ గ
ఇది యేడవది

పంచమచ్ఛందం బగుసుప్రతిష్ఠయందుఁ బ్రతి
పాదంబునకు నై దేసియక్షరంబుల ము
ప్పది రెండువృత్తంబులు వుట్టె నందు,
ప్రీతివృత్తము

ప్రీతికి న్రేఫా
స్త్రీతగద్వంద్వం
బై తగుఁడే దైత్యా
రాతి వర్ణింపఁడే

∪ | ∪ ర ∪∪∪ గగ
ఇది మూఁడవవృత్తము

అందు ప్రగుణావృత్తము

ప్రగుణాఖ్యం బొ
ప్పగుఁ జెప్పంగా
నగ గాన క్కిఁడే
నిగమస్తుత్యా

|| U న U U గగము-ఇది ౮ వది
అందు సతీవృత్తము
క్షితిం జగాసం
గతిం దనర్చున్
గతీసువృత్తం
బతిప్రసిద్ధా
| U | U U గగము-ఇది ౯ వది
అందుపఙ్క్తివృత్తము
ఏకభకారం
బేకగగంబున్
జైకొను బఙ్క్తిన్
శ్రీకమలాక్షా
U || భ U U గగము ఇది ౭ వది
దీని పేరే సుందరీవృత్తము
అందు నందావృత్తము
దేవసుత నం
దావృత్తమునన్
తేవన్నిలుపం
గా వచ్చుఁ దవల్
U U | త | U వగణ-మిది ౧౩ వది
అందు నంబుజవృత్తము
ఇమ్ముల భకా
రమ్ము లగయు
క్కిం బరఁగుఁ దా
నంబుజమునన్
U || భ | U లగము-ఇది ౧౪వ
వ. వక్త్రచ్ఛందం బగుగాయత్రియందుఁ
బ్రతిపాదంబునకు నారేసియక్షరంబు లై
యఱువదినాల్గు వృత్తంబులు వుట్టె నందు
సావిత్రీవృత్తము
గోవిందస్తోత్రంబుల్
దైవారు న్యాయుక్తిన్
సావిత్రీవృత్తంబుల్
గావింపంగా నొప్పున్
U U U మ U U U మ
ఇది మొదటిది
అందు విచిత్రవృత్తము
తనర్చు న్విచిత్రం
బనంగా యయాప్తిన్
ఘనశ్యామగాత్రా
మునిస్తోత్రపాత్రా
| U U య | U U య ఇది ౧౦ వది
అందుఁ దనుమధ్యావృత్తము
కామేపలివాసున్
మే మెంతు మనంగన్
స్వామీ తనుమధ్యన్
భూమిన్ దయ లొప్పన్
U U | త | U U యగణము ఇది౧౩
అందుఁ జంద్రవదనావృత్తము
చంద్రవదనన్ దే
వేంద్రవినుతా ని
స్తంద్ర తభయంబుల్
సాంద్రముగఁ జెప్పన్
U || భ | U U య-ఇది౧౪వది
అందు శశివదనావృత్తము
శశివదనాఖ్యన్
విశదము లయ్యెన్
దిశల నయంబుల్
దశముఖవైరీ
| | | న | U U య, ఇది ౧౬ వది
సురలతావృత్తము
మురహరుఁ దేవే
గురుకుచ నాఁగా
ధరణి నయంబుల్
సురలత నొప్పున్
|||న| U U య-ఇది౧౬వది
అందు వసుధావృత్తము

వసుదేవసుతుఁ
బొసఁగింపు మనఁ
వసుధావ్యాయ మిం
పెసఁగుఁ బసలఁ
॥U న॥U స-ఇది ౨౬వది
అందు వసుమతీవృత్తము
బృందావనవిహా
రిం దర్శించెద నం
చందు న్వసుమతిం
బొందింతురు తనల్
UU।త। ।U స-ఇది ౨౭వది
వ. సప్తమచ్ఛందం బగునుష్ణిక్కనందుఁ బ్ర
తిపాదంబునకు నేడేసి యక్షరంబులై నూ
ట యిరువది యెనిమిది వృత్తములు పుట్టె
నందు లోలావృత్తము.
ధరిత్రీసుతారాతిఁ
సరోజాతప్రతాతుఁ
హారిఁ యాగలఁ లోలఁ
గరం బొప్ప వర్ణింతుఁ
।UU య।UU యU గ(ఇది ౧౦
అందు హంసమాలావృత్తము
సరగంబులఁ రచింపఁ
బరఁగుఁ హంసమాలా
నరసింహావతారా
సురవిద్విడ్విదారా.

। । U న U । U ర U గ ఇది ౨౦ వది.

అందు మదరేఖావృత్తము.

గోపాలాఖ్యుఁడు నిచ్చల్, మాపాలం గలఁ డంచుఁ
రూపింప న్మసగంబుల్, దీపించు న్మదరేఖఁ.

UUU మ॥ U స U గ ఇది ౨౯ వది.

అందుఁ గుమారలలితావృత్తము.

సుమాయుధనిభాంగా, రమాహృదయనాథా
కుమారలలితావృ, త్త మొప్పు జసగాప్తిఁ.

। U । జ. ॥ U స U గ ఇది 30 వది.

అందు సరసిజవృత్తము.

కోరి సరసిజం బిం, పారు భసగయుక్తిఁ
నారదనుతిపాత్రా, నీరదనిభగాత్రా.

U ॥భ॥ U స U గ ఇది 3౧ వది.

అందు విభూతివృత్తము.

ఇమ్మహీ వ్రజంబులం, తమ్మునం గకారముఁ
గ్రమ్మి యుండునట్టివృ, త్తమ్ము దా విభూతి యగా.

U । U ర । U । జ U గ ఇది ౪3 వది.

### అందు మధుమతీవృత్తము.

కుధరవైరికడన్, విధుఁడు దా నమరున్
మధుమతి న్నవమ, న్మథశరీర హారీ.

| | | న ∪ ‖ భ ∪ గ ఇది ౫౬ వది.

### అందు మదనవిలసితవృత్తము.

పదపడి ననగల్, గదసి వెలసినన్
మదనవిలసితం, బది యదుతిలకా.

| | | న | | | ∪ గ ఇది ౬౪ వది.

వ. అష్టమచ్ఛందం బగుననుష్టుప్ఛందంబునకుఁ బ్రతిపాదంబునకు నెనిమిదేసియక్షరంబులై యి న్నూటయేఁబదాఱు వృత్తంబులు పుట్టె నందు.

### విద్యున్మాలావృత్తము.

శ్రీదేవీధాత్రీప్రాణేశా, యాదిత్యజ్యోత్స్నాదిస్తుత్యా
వేదోద్ధర్తా విద్యున్మాలం, బా దై మాగాప్రాప్తిం బొల్చున్.

∪∪ మ ∪∪∪ మ ∪∪ గగము ఇది మొదటిది.

### అందు వితానవృత్తము.

క్షితి జ్ఞగాయుక్తం బైనన్, వితానవృత్తం బై యొప్పున్
వితామహాద్యాదిత్యప్రస్తుతప్రభావా సర్వేశా.

| ∪ | జ ∪∪∪ మ ∪∪ గగము ఇది ౬ వది.

### అందు విమానవృత్తము,

క్షమన్ జతాంతస్థగాయు, క్త మై రచింపం బొసంగున్
విమాన మంభోరుహాక్షా, రమాంగనావాసవక్షా.

| ∪ | జ ∪∪ | త ∪∪ గగము ఇది ౩౦ వది.

### అందు సింహరేఖావృత్తము.

ద్వారకాపురీవిహారా, మేరుధీర పంచబాణా
కార సింహరేఖకుం బెం, పారు రేఫజల్ గగంబున్.

∪ | ∪ ర | ∪ | జ ∪∪ గగము ఇది ౮౩ వది.

### అందుఁ జిత్రపదవృత్తము.

చిత్రపదం బనువృత్తం, బత్రిమునిస్తుత శౌరీ

స్తోత్రము సేయఁగ నొప్పున్, ధాత్రిని భాగగయుక్తిన్.

U ॥ భ U ॥ భ UU గగము ఇది ౫౫ వది.

### అందు హంసరుతవృత్తము.

శ్రీవత్సాంకితసువక్షా, దేవా హంసరుత మెందున్
భావింప న్మనగాప్తిన్, గావింపం దగు ధరిత్రిన్.

UUU మ ।।। న UU గగము ఇది ౫౬ వది.

### అందు నారాచవృత్తము.

క్షీరాబ్ధికన్యకాపతిన్, నారాయణుం బ్రదంబులన్
దోరంబుగా నుతించినన్, నారాచవృత్త మై చనున్.

UU । త U । U ర । U వగణము ఇది ౮౫ వది.

### అందు నాగరవృత్తము.

బాగమరున్ భరేఫసం, యోగలగంబుల న్మహా
యోగినుతు న్వినంబడున్, నాగరనామవృత్త మై.

U ॥ భ U । U ర । U వగణము ఇది ౮౩ వది.

### అందు మాణవకవృత్తము.

శోణమయూఖప్రవిభా, బాణసుపర్వారిహరా
వేణుధరా భత్వములన్, మాణవకం బై తనరున్.

U ॥ భ UU । త । U వగణము ఇది ౧౦౩ వది.

### అందు సమానీవృత్తము.

నారదాదిమానివరుల్, చేరి శౌరిఁ గొల్తు రనన్
గోరి రేఫముం జవముల్, ధారుణి న్సమాని కగున్.

U । U ర । U । జ । U వగణము ఇది ౧౦౬ వది.

వ. నవమచ్ఛందంబగుబృహతియందుఁ బ్రతిపాదంబునకుఁ దొమ్మిదేసియక్షరంబు లై యేనూటపండ్రెండు వృత్తంబులు పుట్టె నందు.

### భుజంగశిశురుతవృత్తము.

నిజమున ననయ లొప్పన్, భుజగశిశురుత మయ్యెన్
సుజనవినుతచరిత్రా, వృజినతృణఘనదాత్రా.

।।। న ।।। న । UU యగణము ఇది ౧౨౮ వది.

## అందుత్సుకవృత్తము.

వాసవముఖ్యసురస్తుతా, దాసమనోంబుజషట్పదా
వాసిగ భారము లొందినన్, భాసిలు నుత్సుకవృత్తముల.

U || భ U || భ U | U రగణము ఇది ౧౮౩ వది.

## అందు భద్రికవృత్తము.

శాద్రవేయశయనా సను, న్నిద్రదైత్యమదభంజనా
రుద్రమిత్ర రనరేఫముల్, భద్రకంబునకు భాసిలున్.

U | U ర | | | న U | U రగణము ఇది ౧౮౪ వది.

## అందు హాలముఖీవృత్తము.

కింకరీకృతసురవరా, పంకజాతదళనయనా
పొంక మూ రనసగణముల్, శంక లేక హాలముఖికిన్.

U | U ర | | | న | | U సగణము ఇది ౨౫౧ వది.

ఆ. పఙ్క్తినుండి వృత్తపఙ్క్తి కిన్నవ్రాయి, నడి యటంచుఁ జెప్పఁబడియె నిచట
సంస్కృతంబునందుఁ జనుఁ బదవిచ్ఛేద, మదుగు మొదలివర్ణ మగుఁ దెనుఁగున. 248

క. ఖర గణితశాస్త్రసంజ్ఞల, శరరసగిరిదంతినిధిదిశాశంకరభా
స్కరవిశ్వమనుదినోర్వీ, శ్వరనామములు యతివర్ణసంఖ్యార్థంబుల్.

వ. దశమచ్ఛందం బగుపఙ్క్తియందుఁ బ్రతిపాదంబునకుఁ బదేసియక్షరంబులై వేయు నిరువదినాల్గువృత్తములు పుట్టె.

## అందుఁ బణవవృత్తము.

ఉర్విన్మన్యగ యుతపాదంబుల్, పర్వన్షడ్యతిఁ బణవం బయ్యెన్
గీర్వాణాహిత గిరినాకేశా, సర్వేశ రవిశతసంకాశా.

U U U మ | | | న | U U య U గ ఇది ౧౦౨౧ వది.

## మాయూరసారివృత్తము

వెక్కసించు శైల విక్రమంబు, లొప్పెక్కి రేఫజంబులు న్రగంబుల్
చక్కఁగా మయూరసారి కొప్పున్, నిక్కమంబుజాతనేత్ర శౌరీ.

U | U ర | U | జ U | U ర U గ ఇది ౧౭౧ వది.

దీనిపేరే మయూరభాషిణీవృత్తము.

## రసాలివృత్తము.

గోత్రవిక్రమము గూడి భత్తిన్, ధాత్రి రేఫనగణంబు లాపైఁ

బో త్రిరూప రగ•ము ప్రసాలం, జిత్రభంగి నుతి•సేయు నిన్నుఁగ.

U | U ర | | | న U | U ర U గ ఇది ౧౨౭ వది.

## రుగ్మవతీవృత్తము.

అంగయతిం బొం•ద్రై భమస ల్వ, ర్వం గురుయు క్తి•రుగ్మవతి న్స
త్యాంగనకై తే•డా సురశాఖిం, బొంగుచు గోపీ•పుత్రుఁ డనంగ.

U || భ U U U మ || U స U గ ఇది ౧౯౯ వది

## చంపకమాలీవృత్తము.

భూమిధరశ్రాంతు • ల్పాలుపారఁగ, ప్రేమ భమంబు ల్గో•రి సగంబుల్
దాము నుతించు న్నం•దసుతు న్భా, మామకరాంకుం జం•పకమాలిఁగ.

U | భ U U U మ || U స U గ ఇది ౧౯౯ వది.

## మణిరంగవృత్తము.

అంగనామణు•లంగయతుల్గా, సంగ మెచ్చ ర•సాగురుయుక్తిఁ
బొంగుచు న్యదు•పుంగవు వేఁడఁగ, రంగగుఁ మణి•రంగ మనంగాఁ.

U | U ర || U స || U స U గ ఇది ౨౧౯ వది.

## మత్తావృత్తము.

శైలిశ్రాంతి న్మభ•నగ లోలిం, గ్రాల న్మత్తాఖ్యను•గనుపట్టుఁ
బాలించె న్యాదవ•పతి యాపాం, చాలిం గౌరవ్యుల•సభ నాఁగఁ.

U U U మ U || భ || U స U గ ఇది ౨౮౧ వది.

దీనిపేరేహంసశ్రేణీవృత్తము.

## అందుఁ గౌముదీవృత్తము.

మునినుతా కౌ•ముదీవృత్త మొ, ప్పును నతాగం•బులఁ వద్యతిఁ
దునిమెఁ జౌల•స్త్యు భూపుత్రికై, కినుక రామ•క్షితీశుం డనఁ.

| | | న U U | త U U | త U గ ఇది ౨౯౬ వది.

## అందు భోగివిలసితవృత్తము.

సాగభసములుఁ •జగంబులుఁ, జా గగు నగవి•శ్రమంబులఁ
భోగివిలసితం•బుఁ జెప్పఁగా, సాగరతనయా•సమన్వితా.

U || భ || U స | U | జ గ ఇది ౩౫౧ వది.

దీనిపేరేవిలసితవృత్తము.

## అందు మనోరమావృత్తము.

నరజగంబులన్మనోరమల్, సరవి శైలవిశ్రమంబులన్
దురితదూరు సింధుజాపతిన్, సొరిది సన్నుతించు నెంతయున్.

| | | న U | U ర | U | జ U గ ఇది ౩౪౪ వది.

## అందు శుద్ధవిరాటీవృత్తము.

చా లొప్ప న్మసజ ల్గకారమున్, గ్రాలు న్శుద్ధవిరాటిన్ వద్యతిన్
నీలాంగా రమణీమనోభవా, వాళీకాసననందనస్తుతా.

U U U మ | | U స | U | జ U గ ఇది ౩౪౫ వది.

## అందు నందినీవృత్తము.

శ్రీరమణా నిర్జితదానవా, సారసపత్రేక్షణ వద్యతిన్
సారె భతంబుల్జగము ల్దగన్, ధీరులచే నందిని నాఁ జనున్.

U | | భ U U | త | U | జ U గ ఇది ౩౫౬ వది.

## అందుఁ బణ్క్తివృత్తము.

గ్రావవిరామము గా విబుధుల్, భావజుతండిని భాభ గురుల్
గా వినుతించినఁ గావ్యముల, న్వావిరిఁ బఙ్క్తియనం బరఁగున్.

U | | భ U | | భ U | | భ U గ ఇది ౪౩౬ వది.

వ. ఏకాదశచ్ఛందం బగుత్రిష్టుప్పునందుఁ బ్రతిపాదంబునకుం బదునొకండేసియక్షరంబులై ౨౦౪౮ వృత్తంబులు వుట్టె నందు.

## ఇంద్రవజ్రావృత్తము.

ఇంతు ల్సదా పాడుదురింద్రవజ్రల్, స్వాంతంబున న్మోహముసంధిలంగన్
దంతావళిశ్రాంతినితా జకార, ప్రాంతంబునం గద్వయమంద మందన్.

U U | త U U | త | U | జ U U గగము ఇది ౩౫౭ వది.

## అందు నుపేంద్రవజ్రావృత్తము.

కృపాచరాయ జ్జత జ ల్గగంబున్, బ్రపూర్ణ మై దంతివిరామ మొప్పన్
ద్విపాధిపత్రాత నుతింపఁ జేరై, యుపేంద్రవజ్ర ల్వెలయు న్ధరిత్రిన్.

| U | జ U U | త | U | జ U U గగము. ఇది ౩౫౮ వది.

## అందు నుపస్థితవృత్తము.

భక్తు ల్హరిమీఁద నుపస్థితం బా, సక్తి న్విరతు ల్కరిసంఖ్య సాగన్

నూక్తు ల్గాని చెప్పెదు♦చోఁ దజాగా, యుక్తం బగుచుం జెలు♦వొందుచుండున్.

UU | త | U | జ | U | జ UU గగము. ఇది ౩౬౫ వది.

అందు దోదకవృత్తము.

తోరపువేడుక ♦ దోదక మెందున్, భూరివిరామము ♦ భూధరసంజ్ఞం
బారుచు భాభగ♦గాన్విత మై ల,క్ష్మీరమణా విర♦చింప నెసంగున్.

U | | భ U | | భ U | | భ UU గగము. ఇది ౪౩౯ వది.

అందు రథోద్ధతవృత్తము.

అంది రేఫనర♦వాప్తి నొప్ప గో,వింద భూమిధర♦విశ్రమంబులన్
జెంది కబ్బములఁ ♦ జిత్రభంగిఁ జె,న్నొందు నెంతయు ర♦థోద్ధతం బిలన్.

U | U ర | | | న U | U ర | U వగము. ఇది ౬౯౯ వది.

దీనిపేరే పరాంతికవృత్తము.

అందు భద్రికవృత్తము.

నరకదమన ♦ నారవంబులన్, సరగఁ గుధర♦సమ్మితంబు లై
విరతు లమర ♦ వేడ్కఁ జెప్పినం, బరఁగుఁగృతుల♦భద్రకం బనన్.

| | | న | | | న U | U ర | U వగము. ఇది ౨౦౪ వది.

అందు స్వాగతవృత్తము.

స్వాగతంబు దగు ♦ శైలవిరామం, బై గజేంద్రవర♦దా రనభంబుల్
పై గురుద్వయము ♦ భాసిలఁ జెప్పన్, యోగిమానసప♦యోజమిళిందా.

U | U ర | | | న U ॥ భ UU గగము. ఇది ౪౪౩ వది.

అందుఁ గాంతివృత్తము.

క్రాంతు లక్కరిసంఖ్యను ♦ రాజిలఁగా, సంతోషముతోడఁ ద♦జాలగముల్
చింతింపఁ బదంబులఁ ♦ జెంద రమా, కాంతాహృదయేశ్వర ♦ కాంతి యగున్.

UU | త | U | జ | U | జ | U లగము. ఇది ౭౨౨ వది.

అందు శ్యేనీవృత్తము.

మానితాద్రివిశ్ర♦మంబుఁ బూనఁగా, శ్యేనికి న్రజ ల్వ♦యి న్రవంబులన్
గాని యొండు గూర్పఁ ♦ గాదు రుక్మిణీ, ప్రాణనాథ కామ♦పల్లిమందిరా.

U | U ర | U | జ U | U ర | U వగణము. ఇది ౬౭౩ వది.

అందు వాతోర్మివృత్తము.

ఆమోదం బొప్పఁగ ♦ వ్యాసాదికవుల్, భూమిధ్రక్రాంతులు ♦ పొంగార మహీ

భామాప్రాణేశ మంభంబుల్ తవలుర్, దా మీవాతోర్కిని • దాపింతు రాగిన్.

U U U మ U ॥ భ U U । త । U గ. ఇది ౧౧౭ వది.

## కలితాంతవృత్తము.

సామోద్భవవిక్రమ•సంయుత మై, వేమాఱు తజాలగ•విస్తృత మై
దామోదరదేవుక•థ ల్పలుకర్, భూమిం గలితాంతము • పూర్ణ మగున్.

U U । త । U । జ । U । జ । U లగము. ఇది ౧౮౮ వది.

దీని పేరే గీతాలంబనము.

## శాలినీవృత్తము.

ధీరశ్రేష్ఠు ల్సన్నుతింపం గవీంద్రా,ధారం బై ధాత్రి న్మ•తాగాగణా ప్తిర్
దోరం బై భూభృద్య•తుల్ సంఘటింపర్, నీరేజాక్షా శాలి•నీవృత్త మొప్పున్.

U U U మ U U । త U U । త U U గగము. ఇది ౨౧౯ వది.

## సుముఖీవృత్తము.

ఖగపతివాహ • కపర్దినుతా, మృగపతిమధ్య • హితార్తిహరా
నగవిరమం బె•నయంగ నజా, లగములచేఁ జె•లఁగు న్సుముఖుల్.

। । । న । U । జ । U । జ । U లగము. ఇది ౧౧౦ వది.

## భ్రమరవిలసితవృత్తము,

ఏయంఘ్రిం బార•యి మగణభన• ల్యా యొక్కం డవ్వ•లను నెలకొనర్
మాయాతీతా భ్ర•మరవిలసితం, బై యొప్పం దర్కి•యతుల నిలుచున్.

U U U మ U ॥ భ । । । న U వగణము. ఇది ౯౧౯ వది.

## వృత్తావృత్తము,

అనయమును వే•దాంగంబు సెప్పర్, దనుజహర న• స్తంబు ల్గగంబుర్
బెనఁగొని ధరా•భృద్విక్రమంబుల్, దనరునది వృ•త్తావృత్త మంచున్.

। । । న । । U స U U । త U U గగము. ఇది ౨౧౧ వది.

## పృథ్వీవృత్తము,

నలినభవనుత • నాజలగం, బులు గలయతులఁ • బొందుపడం
బెలుచఁ బలికినఁ • బృథ్వి యనర్, వెలయు నొకసమ•వృత్త మిలన్.

। । । న । । । న । U । జ । U వగము. ఇది ౧౯౨ వది.

## వృంతావృత్తము,

నగణయుగము నగ•ణం బొందుర్, గగ మొకటియు జత•గాఁ గూడర్

ఖగవిరమములను • గల్పింపర్, దగుఁ గవులకు వసు•ధ న్వ్రంతల్.

I I I న I I I న I I U స U U గగము. ఇది ౨౫౬ వది.

## మౌక్తికమాలావృత్తము.

భక్తజనత్రాత • భతనగానం, యుక్తము లై మాని•యుతయతుల్ సు
వ్యక్తము లై సూక్తు • లమరఁ జెప్పన్, మౌక్తికమాలాక్ర•మము లెసంగున్.

U I I భ U U I త I I I న U U గగము. ఇది ౪౮౭ వది.

## ఉపస్థితవృత్తము, లేక శిఖండివిరుతవృత్తము.

ఉపస్థితమునం • బొప్పారుచుండున్, దపస్విరతు • ల్దాకం జకారం
బుపై సతగణం•బు ల్గద్వయంబున్, గపిధ్వజసఖా • కామేపలీశా.

I U I జ I I U స U U I త U U గగము. ఇది ౨౮౬ వది.

దీని పేరే స్త్రీవృత్తము.

## ఏకరూపావృత్తము.

ఏపారుం గావ్యముల • నేకరూపల్, క్ష్మాపుత్రీశ మభజ•గాగణంబుల్
ప్రాపించుం గుంజరవి•రామ మొప్పన్, బాపంబుల్ వాయుటకుఁ • బ్రస్తుతింపన్.

U U U మ U I I భ I U I జ U U గగము. ఇది ౩౬౯ వది.

## చంద్రికావృత్తము.

అగవరధర నార•వాన్వితం, బుగఁ గృతులను జెప్పఁ • బొందికై
తగ నిధివిరమంబు • దాఁకఁగా, జగతిని నెగ డొందుఁ • జంద్రికల్.

I I I న I I I న U I U ర I U లగము. ఇది ౭౦౪ వది.

వ. ద్వాదశచ్ఛందం బగుజగతియందుఁ బ్రతిపాదంబునకుఁ బండ్రెండేసియక్షరంబు లై ౪౦౯౬ వృత్తంబులు వుట్టె నందు.

## స్రగ్విణీవృత్తము.

శామెపల్లీమహా•గ్రామమధ్యంబునన్, భూమిదేవోత్తము • ల్పూజ సేయంగ నా
స్వామియున్నాఁడనన్ • స్రగ్విణీ లైలవి, శ్రామయుక్తింజతు•ష్కంబగున్ రేఫముల్

U I U ర U I U ర U I U ర U I U ర. ఇది ౧౧౭౧ వది.

## భుజంగప్రయాతము,

భజింతున్ సదా శామె•పల్లీనివాసున్, వ్రజస్త్రీవిటున్ యాద•వశ్రేష్ఠు నంచున్
భుజంగప్రయాతాఖ్య•ము ల్నాల్గు యాలన్, గజవ్రాతవిశ్రాంతి•గాఁ జెప్ప నొప్పున్.

I U U య I U U య I U U య I U U య. ఇది ౫౮౬ వది,

## తోటకవృత్తము,

తగుఁ దోటకవృత్తము ♦ ధాతృయతిన్, సగణంబులు నాలుగు ♦ సాగినఁ బ
న్నగపుణ్యనదీసుర ♦ నాథదిశా, జగతీద్విజపట్టణ ♦ సంచరణా.

| | U స | | U స | | U స | | U స. ఇది ౧౭౫౬ వది.

## జలధరమాల,

ధీరుల్ మెచ్చం గృతుల న ♦ తిశ్రీదంబై, మారాకారా జలధర ♦ మాలావృత్తం
బై రాజిల్లున్ భువిఁ జతు ♦ రాస్యక్రాంతుల్, సారం జేరన్ మభసమ ♦ సంయుక్తంబై.

U U U మ U | | భ | | U స U U U మ ఇది ౨౪౧ వది.

## అందు వంశస్థవృత్తము,

జతల్ జరేఫంబులు ♦ సామజాతస, మ్మితాక్షరక్రాంతుల ♦ మెప్పు పుట్టఁగాఁ
బతంగరాజధ్వజుఁ ♦ బద్మలోచనున్, నుతింప వంశస్థ మ ♦ నూనమై చనున్.

| U | జ U U | త | U | జ U | U ర. ఇది ౧౩౮౨ వది.

## ఇంద్రవంశవృత్తము.

ఇందీవరాక్షుల్ తగ ♦ నింద్రవంశ మా, నందంబునం బాడిరి ♦ నందసూతిపై
డెందంబుల న్మోహము ♦ రేప మీఱఁగాఁ, బొం దైగజక్రాంతులు ♦ పూనఁదాజ్రలన్

U U | త U U | త | U | జ U | U ర, ఇది ౧౩౮౧ వది.

## ద్రుతవిలంబితవృత్తము.

ద్రుతవిలంబిత ♦ రూప మగుం గుభృ, ద్యతి నభారయు ♦ తంబుగఁ జెప్పినన్
నతజనార్తిహ ♦ నశ్వసనప్రియా, వితతభూసుర ♦ వీరపురాలయా.

| | | న U | | భ U | | భ U | U ర. ఇది ౧౪౬౪ వది.

## తోదకవృత్తము.

నలలితతోదక ♦ సామజవిక్రాం, తులను నజాయలఁ ♦ దోదకవృత్తం
బలవడుఁ గేతవ ♦ రాసురకాంక్షో, జ్జ్వలనవకోశర ♦ సాస్థలవాసా.

| | | న | U | జ | U | జ | U U య. ఇది ౮౮౦ వది. దీనిపేరే
తామరసవృత్తము.

## ప్రియంవదావృత్తము.

విభు శమీరపృథి ♦ వీజరక్షభా, గభవనాలయునిఁ ♦ గామెపల్లికా
ప్రభు నభజ్రలను ♦ బ్రస్తుతింప నౌ, నిభవిరామమున ♦ నీప్రియంవదల్.

| | | న U | | భ | U | జ U | U ర. ఇది ౧౪౦౦ వది.

## ప్రమితాక్షరవృత్తము.

ప్రమితాక్షరం • బమరుఁ బద్మజవి, శ్రమ మొప్పమీఱ • సజసాయుత మై
యమునానదీతటవి • హార పృథా, ప్రమదాకుమారసఖ • భద్రయశా.

||U స|U జ||U స||U స. ఇది౧౭౮వది.

## జలోద్ధతగతివృత్తము.

జలోద్ధతగతిం ది • శాగజయతిన్, మెలంగు నినుమాఱు • మెచ్చఁగ జసల్
ఫలానుభవ కా మె • పల్లినిలయా, ఖలాంబుదసమీర • కామజనకా.

|U |జ||U స|U |జ||U స. ఇది ౧౭౯ వది.

## విశ్వదేవీవృత్తము.

శ్రీవత్సాంకా పద్మాధ • రిత్రీకళత్రా, దేవేంద్రస్తోత్రా విశ్వ • దేవీసమాఖ్యం [జెప్పన్.
బై విప్పాందు స్మాయాగ • ణావాప్తి దిక్సం, ఖ్యావిశ్రామంబుల్ చోద్య • మై యుండఁ

UUU మ UUU మ|UU య|UU య.ఇది ౪౭౭వది.

## చంద్రవర్త్మవృత్తము.

ఇంద్రవంద్య జగ • దీశ ఘనయశ, స్సాంద్ర కామెపలి • సద్మ యదువరా
చంద్రవర్త్మ యగు • శైలవిరతి ని, స్తంద్ర మై రనభ • సంబు లమరినన్.

U|U ర| | |న U||భ||U స. ఇది ౧౯౭౭వది.

## ప్రహేయవృత్తము.

కరివిరమణముల్ • గా నామయంబుల్, బరఁగ నిలుపఁ జా • పట్టుం బ్రహేయం
బురగశయన భో • జోర్వీశ పుత్రీ, వరపరమకృపా • వారాశి కృష్ణా.

| | |న| | |న UUU మ|UU య. ఇది ౪౭౪ వది.

## ప్రముదితవదనావృత్తము.

మమత నిభవిరా • మముల్ గూడఁగా, జమిలినరములన్ • సదా చెన్నగున్
బ్రముదితవదనల్ • రమానాయకా సుమశరజనకా • సుపర్వస్తుతా.

| | |న| | |న U|U ర U|U ర. ఇది ౧౮౩వది.

## కుసుమవిచిత్రవృత్తము.

కుతలములోనం • గుసుమవిచిత్రం, బతిశుభదం బై • యగయుతు లన్నం,
దతనయ యొప్పన్ • నయ లినుమా రై, సతతము విద్వ • జ్జనులు నుతింపన్.

| | |న|UU య| | |న|UU య. ఇది ౯౭౬వధి.

## మణిమాలావృత్తము.

కామేపలినామ గ్రామస్థలవాసా, స్వామీ తయకార ద్వంద్వంబు పొసంగన్
వేమాఱు మహీభృ ద్విక్రాంతులతోడన్, భూమండలిఁ గూర్పం బొల్చున్మణిమాలల్.

UU|త|UUయUU|త|UUస. ఇది ౭౨౧వది.

## మేఘవిలసితము.

కాళిందీముఖ కమలమధుకరా, నాళీకాసన నతనిరవిరతు
ల్గాంగిల మ్మేఘవి లసితము దనరు, న్వాలాయంబు మ ననసగణములన్.

UUUమ|| |స|| |న| |Uస. ఇది ౨౮౧వది.

ఇ. త్రయోదశచ్ఛందం బగునతిజగతియందుఁ బ్రతిపాదంబునకుఁ బదుమూఁడేసియక్షరం
బులై యెనిమిదివేలనూటతొంబదిరెండువృత్తములు పుట్టె నందు.

## మత్తమయూరవృత్తము.

శ్రీగోపాలా తంగెడ సీమావనిగేహా, వాగీశాదిస్వర్గని వాసస్తుతిపాత్రా
యోగిధ్యేయా మత్తమ యూరంబునకొప్పున్, నాగక్రాంతుల్ త్యగ ణంబుల్సగ మొందన్.

UUUమUUU|త|UUయ||Uస U గ. ఇది ౧౬౩౩వది

## ప్రహర్షిణీవృత్తము.

ధీరుల్ సింధురవిర తిన్ మనజగంబుల్, సారెం బాదములను సంఘటించుచుండన్
గ్రూరారిప్రహరున కుం బ్రహర్షణంబున్ బెంపారం జెప్పుదురు మహాముదంబుతోడన్.

UUUమ| |న|U|జU|U|రU గ. ఇది ౧౮౦౧వది.

## ప్రభాతవృత్తము.

మొనసి నజారగ ముల్ ప్రభాతవృత్తం, బునకుమదేభస మూహవిభ్రమంబుల్
దనరఁగ నిల్చుఁ బృందావనరాజతల్పా, కనకమయాంశుక కామెపల్లివాసా.

|| |న|U|జ|U|జU|U|రU గ. ఇది ౧౩౯౨వది.

## జలదవృత్తము.

బంగరుచుంగుపచ్చడము పైఁ గలయా, తంగెడదేశవాసు జల దంబులచే
తం గడు సన్నుతింతు నవతారయతిన్, బొంగుచు సారె భర్నభగ ముల్ గదియన్.

U||భU|U|ర|||నU||భU గ. ఇది ౩౫౮౩ వది.

## మంజుభాషిణీవృత్తము.

ఉరగాపగాదిహరి దుర్వారాలయా, కరుణాసముద్ర మురగర్వభంజనా

యిర నొందుచుండు నజ • లిబ్బడింపఁ బ, ల్కరు గాప్తి ధాత్రియతి•మంజుభాషిణుల్.

॥∪|స|∪|జ॥∪|స|∪|జ∪|గ. ఇది ౨౭౯౫వది.

## రుచిరవృత్తము.

గదాధరుఁ జభసజ•గంబులన్ గవుల్, సదా పితామహాయతి • సాగుచుండఁగా
ముదంబుతోడ రుచిర•ము బ్రచింతు రి, ట్లుదారభక్తిఁ గృతుల • నుర్వరాస్థలిన్.

|∪|జ∪||భ||∪|స|∪|జ∪|గము. ఇది ౨౮౦౫వది.

## క్షమావృత్తము.

క్రమమున నిభవి•క్రాంతి నాతాగయు, క్తముగ సుకవిప•ద్యంబు లూహించినన్
క్షమ నన బరఁగుం • గంజపత్రేక్షణా, కుమశరజనకా • శూరవంశోత్తమా.

॥ |న॥ |న∪∪|త∪∪|త∪|గ. ఇది ౨౩౬౮ వది. దీని
పేరే క్షపావృత్తము.

## చంచరీకావళి.

కంబుగ్రీవా సత్యా•కామినీప్రాణనాథా, బింబోష్ఠా మాగా•ల్పేర్చిభూభృద్యతుల్గాం
చుం బాదంబై ధాత్రిం• జంచరీకావళీనా,మం బొందుం గావ్యశ్రీ•మానినీభూషణంబై.

∪∪∪మ∪∪∪మ∪|∪ర∪|∪ర∪గ. ఇది ౧౧౦౯వది.

## మత్తహంసినీవృత్తము.

మనోహరాకార • మధుదైత్యసంహరా, వినాయకారూఢ • విబుధేంద్రవందితా
జనార్దనా జత్స•జగురుల్ కుభృద్యతిన్, దనర్చుం బద్యంబు • దగు మత్తహంసినిన్.

|∪|జ∪∪|త॥∪|స|∪|జ∪|గ. ఇది ౨౭౯౦ వది.

## సుమంగలి.

సౌరిదేఁ ధరిత్రిని సుమంగలివృత్తిం, బరయంగ సామజయతిన్ నజసాగల్
తిర మొందఁ నొప్పు విధిపూజితపాదాం, బురుహద్వయా ఖరమురాసురవైరీ.

॥ ∪ స | ∪ | జ ॥ ∪ స ॥ ∪ స ∪ గ ఇది ౫౮౨౭ వది.

వ. చతుర్దశచ్ఛందం బగుశక్వరియందుఁ బ్రతిపాదంబునకుఁ బదునాలుగేసి యక్షరంబు
లై ౧౬౩౮౪ వృత్తములు వుట్టు నందు.

## వనమయూరము.

శ్రీకర ధరాధర•జిష్ణునుత పుణ్యా, శ్లోక భజసన్నగగ•లుఁ ద్రుహిణసంఖ్యన్
సోఁకు విరమంబుగను•చు న్వనమయూరా, ఖ్యాక మనువృత్తమిల•నందమగుచుండున్.

∪ ॥ భ | ∪ | జ ॥ ∪ స | | | న ∪∪ గగము ఇది ౩౮౨౨ వది.

## అందు వసంతతిలకావృత్తము.

శ్రీమేదినీరమణ • సింధుతరంగరంగ, ద్రామాహితల్ప విన• తాసుతవాహ రాధా
కామా వసంతతిల•కన్ దభజాగగంబుల్, సామప్రభూతయుతి•సాగి ధరం జెలంగన్.
UU I త U II భ I U I జ I U I జ UU గగము ఇది ౨౯౩౨ వది.
దీనిపేరే సింహోన్నతము, ఔద్ధర్షిణి, శోభావతి.

## మధుమాధవి భూనుతవృత్తము.

సుమ్మరించి రనభాగగ•ముల్ వళవిశ్రా, మంబు భూతలమునందున • మానితమయ్యెన్
జాంబవత్యధిప కేశవ • సారసనేత్రా, కంబునందకగదాధర • ఖండితసాళ్వా.
I U I ర I I I న U II భ U II భ UU గగము ఇది ౩౫౧౪ వది.

## అందు సుందరీవృత్తము.

సూరిజనప్రకరంబు • సుందరి నెన్నఁగా, భారసవంబులు రత్న•భాసితవిశ్రమా
ధారముగాఁ దనరారుఁ•దార్క్ష్యతురంగమా, శౌరి ముకుంద•మునీంద్రసన్నుతకేశవా.
U I I భ U I I భ U I U ర I I U స I U వగణము ఇది ౫౭౧౪ వది.

## ప్రహరణకలిత.

పనిగొను నెపుడుం • బ్రహరణకలితన్, ననభనవలు మం•దగజవిరమమున్
ఘననిభఘనవి•గ్రహ బకమురమ, ర్దన మధునరక•ప్రహరణకలితా.
I I I న I I I న U I I భ I I I న I U వగణము. ఇది ౭౯౯౯ వది.

## నవనందినీవృత్తము.

నవనందినిన్ సజగణంన్సగగ లారయున్, నవవిశ్రమంబును ద•నర్చి చెలువొప్పన్
నవనీతచోరకు జ•నార్దను నుపేంద్రున్, భవమూరు నెంతురు స•భాసదులు భక్తిన్.
II U స I U I జ I I U స II న UU గగము. ఇది ౩౫౧౪ వది.

## అందు నపరాజితము.

నవరసలగ లొంది•న న్నవవిశ్రమం, బును గలిగి కవీంద్ర•భూషిత మై జనా
ర్దన నిగమసుగోచ•రా యపరాజితం, బనఁగఁ దనరు శ్రావ్య • మై వినువారికిన్.
II I న II I న U I U ర II U స I U-వగణము. ఇది ౫౭౨౩ వది.

## అందు నసంబాధ.

వాలాయంబున్ సత్కవిజనములు • వాక్రువ్వన్
వాలారున్ గోవింద వరద ధ్రువ•వాత్సల్యా

కాళిందీప్రాణేశ మతననగ • గప్రాప్తిఁ
జాలాభాస్వద్విశ్రమమునను న • సంబాధల్.

UUUమUUU|త| | |న||Uస UUUగగము. ఇది ౧౨౧౬వది.

## అందుఁ గమలవిలసితవృత్తము.

క్రమమున నననన • గగములు గూడన్, గమలవిలసితము • కమలజవిశ్రా
మము జగతిని నగు • మహితచరిత్రా, కమలదళనయన • కడుఁ బొగ డొందున్.

| | |న| | |న| | |న| | |నUUగగము. ఇది ౪౦౯౬ వది.

వ. పంచదశచ్ఛందం బగునతిశక్వరియందుఁ బ్రతిపాదంబునకుఁ బదియేనేసి యక్షరంబులై ౩౨౭౬౮ వృత్తంబులు వుట్టె నందు.

## మాలినీవృత్తము.

కనకకశిపుహర్తన్ • గానలోలున్ శుభాంగున్
దనుజహరణదక్షున్ • ధర్మమార్గానుసారిన్
మనసిజగురు నెంతున్ • మాలినీవృత్త మందున్
ననమయయుగణంబుల్ • నందివిశ్రాంతి గూడన్.

| | |న | | |నUUUమ|UUయ|UUయ-౯దింట యతి. ౪౬౭౨వది.

## అందు సుకేసరము.

సురుచిరధర్మమూల మయి • సొంపు మీఱు నా, గిరిధర నాభిపంకజ • సుకేసరంబువై
ఖరి నజభ్రజము లగదియుఁ • గల్పనంబునన్, గిరిశవిరామసంగతి సు • కేసరంబునన్.

| | |న|U|జU| |భ|U|జU|Uర-౧౧డింట యతి. ఇది ౧౨౭౦౩ వది. దీని పేరొభద్రకము.

## అందు మనోజ్ఞ.

అజమృడవాసవనంత • తార్చితపాదపం
కజయుగళున్ హరి నిర్వి • కారు మనోజ్ఞ నా
బుజ వగువృత్తమునందుఁ • బ్రీతి నుతింపఁగా
నజజభరంబులు వొల్చు • నచ్చిన దిగ్యతిన్.

| | |న|U|జ|U|జU| |భ|U|Uర. ఇది ౧౩౨౮౧వది. యతి౧౦.

## అందు మణిభూషణము.

వింత యైనమణిభూషణ • వృత్తమునందు న
త్యంతమోదమున నెన్నను • నద్దశవిశ్రమా

క్రాంత మయ్యు రనభారలఁ • గంజదళాక్షుఁ గం
పాంతకు న్నరకసంహరు • నార్యసమూహాముల్.

U|U ర|||న U||భ U||భ U|U ర. ఇది ౧౩౩౨౭ వది.

## × అందు సుగంధి యనువృత్తము. *also sung in a sorrowful tune*

రంబు జంబు రంబు జంబు • రంబు చెన్నుమీఱఁగాఁ
దొమ్మిదింట విశ్రమంబు • తోర మై సుగంధికిన్
గ్రమ్మఁగా నుతింప నొప్పుఁ • గానలోలుఁ డచ్యుతుం
డంబుజాక్షుఁ డాదిదేవు • డక్షరాఖ్యుఁ డెప్పుడున్.

U|U ర|U|జ U|U ర|U|జ U|U ర. ఇది ౧౨౫౫౪వది.

దీనిపేరే శాలినీవృత్తమును చామరవృత్తమును, ప్రశాంతివృత్తమును.

## అందు నిలావృత్తము.

గజవిశ్రమంబునఁ • గనలు నిల యనఁగా, సజనాస లుండిన • సకలకవికృత మై
భుజగాశనధ్వజు • భుజగపతిశయనున్, వ్రజసుందరీముఖ•వనజహితుఁ బొగడన్.

||U స|U|జ|||న|||న||U స. ఇది ౧౭౯౬౩ వది.

## చంద్రరేఖావృత్తము.

మత్తేభక్రాంతిచే ర•మ్యం బౌ మహిం జంద్రరేఖా
వృత్తం బౌ క్రమ్యయంబుల్ • వేడ్కన్ హృషీకేశుఁ బార్థ
క్షత్త న్నారాయణు న్వి•శ్వామిత్రయాగారిదైత్య
చ్ఛేత్త న్ద్వాశార్హు లక్ష్మీ•చిత్తాబ్జవాసు న్నుతింపన్.

UUU మ U|U ర UUU మ|UU య|UU య. ఇది ౪౬౨౪వది.

## నలినీవృత్తము.

ససపాసలచే దశవి•శ్రమయుక్తతచేఁ, బొసఁగ న్నలినిన్ మణికం•బు సుదర్శనహ
స్తసరోరుహు వామనుఁ గే•శవు శౌరినజున్, వసుదేవనృపాలతనూ•భవుఁ బాడుదురా.

||U స||U స||U స||U స||U స. ఇది౧౫౬౬౩వది.

## అందు నలసగతివృత్తము.

అలసగతి నాఁ జను స•భాంతరమునందు, న్వలసదవతారయతి నిండి నసనభ్యల్
గలయు శకటాసురవి•ఘాతను విశిష్టున్, బలుమఱుఁ గవీశ్వరులు•ప్రార్థనలు సేయన్.

|||న||U స|||న U||భ|UU య. ఇది ౫౬౪౭ వది.

## అందు మణిగణనికరము.

మణిగణనికరము మను లఘుగురు వై, మణివిరమణ మయి ♦ మధుదనుజహరున్
ఫణిపతిశయనుని ♦ బ్రమథితనరకు, న్ఘృణిమదయుతనిభు♦ని బొగడఁ దనరున్.

| | |న| | |న| | |న| | |న| | ◡ స. ఇది౧౫౪౨౮వది.

వ. షోడశచ్ఛందం బగునష్టియందుఁ బ్రతిపాదంబునకుఁ బదునా ఱేసియక్షరంబు లై ౬౫౫౩౬ వృత్తములు వుట్టె నందు.

## ప్రియకాంతావృత్తము.

అమరులు భృత్యు ల్తన♦య వియద్గంగ ధరిత్రీ,
కమలలు పెండ్లాములు ♦ రవికంజాక్షులు గన్నుల్
శమితతృణావర్తున కని ♦ చాటుం బ్రియకాంతా,
ఖ్యము శివసంఖ్యావిర♦మణ మై న్యన్యసగం బై.

| | |న| ◡ ◡ య| | |న| ◡ ◡ య| | ◡ స ◡ గ. ఇది౧౮౨౨౩వది.

## అందుఁ బంచచామరము.

జర్రజజంబులున్ గముం బొ♦సంగి తొమ్మిదింటిపై,
విరామ మొంది సత్క్రవు ల్స♦వి స్తరంబు సేయఁగా
బరాత్పరుండు మాధవుండు ♦ పంచచామరంబునన్,
బ్రరూఢగుంభనంబులందుఁ ♦ బాడ నొప్పు ధాత్రిలోన్.

| ◡ |జ ◡ | ◡ ర| ◡ |జ ◡ | ◡ ర| ◡ |జ ◡ గ. ఇది౧౬౦౨౫వది.

## అందుఁ బద్మకము.

నభజజాగగణయుక్తిఁ బ♦నాకివిరామక,
ప్రభవ మై కృతుల నొప్పును♦బద్మక మంద మై
ప్రభుఁడు నక్రమును ద్రుంచి సు♦రక్షితుఁ జేయ సా,
మభవపద్మకముచాడ్పున ♦ మానిత మై ధరన్.

|||న ◡ ||భ| ◡ |జ| ◡ |జ| ◡ |జ ◡ గ. ఇది ౧౮౬౨౫వది

## అందుఁ జంద్రశ్రీవృత్తము.

క్షమం జంద్రశ్రీతో యమన♦సరగ ల్భానువిశ్రా,
మముల్ సంబంధించు న్నరహరి ర♦మాచిత్తచోరా
శమీయామ్యాగారా శమనసహ♦జానాథకృష్ణా,
ప్రమత్తక్రవ్యాదక్షణదళన ♦ రాధాభుజంగా.

| ◡ ◡ య ◡ ◡ ◡ మ|||న|| ◡ స ◡ | ◡ ర ◡ గ. ఇది ౧౧౨౪౮వది,

## అందు మేదినీవృత్తము, దీనిపేరే వాణియు.

మృడయతి నజ్భజర్గములు • మేదినీసమాఖ్యన్
దడబడుచుండఁగాఁ దనరు • దంష్ట్రి పద్మనాభా
జడనిధితల్ప నందసుత • సాళ్వరాట్కృతాంతా
కడు హితభక్తి నీకు నతి • గావు మయ్య దేవా.

|||న|U|జU||భ|U|జU|U|రU|గ. ఇది ౩౭౦౩వది.

## అందు ఫలసదనవృత్తము.

ననననసగములు దొనరఁగ దశవిశ్రాంతిని ఫలసదనము లతిశయ మగుచొప్పన్
మునిజనహృదయములఁ బొలుచువానిన్, గొనబుగ మదమొదవఁ గొలిచెద మటంచున్.

|||న|||న|||న|||న||Uస Uగ. ఇది ౧౭౦౦౩వది.

## అందు నశ్వగతివృత్తము.

అందము లైనభకారము • లైదును గాంతము నై
పొంది పదింట విరామముఁ • బూనినయశ్వగతిం
గందసమానమహోన్నత • గాత్రుని శౌరిని గో
విందునిఁ బ్రస్తుతి సేయుఁగ • వేడుక యయ్యెఁ జుమీ.

U||భU||భU||భU||భU||భU గ ఇది ౩౨౯౮౨ వది.

## అందు మదనదర్పణము.

చారుమదనదర్పణంబు భ • స్జరజగము ల్దగున్
మారవిమతవిక్రమంబున • న్మహిం జెలంగు నా
భీరుల యమునాతటంబునం • బ్రియంబుఁ జేసి యా
ధీరవరుఁడు గూడె నంచు భ • క్తి సన్నుతింపఁగా.

U||భ||Uస|U|జU|U|ర|U|జU గ ఇది ౨౪౦౯౮ వది.

## అందు గజవిలసితవృత్తము.

బాలసరోజనాభ • వరద తనుమిళితజం,బాల దిగంబరా నమస్పృణక బళికర లం
బాలక మంగళావహా గజవిలసితమున, న్గ్రాలు భరేఫనానగము లిభవిరమ మై.

U||భU|U|ర|||న|||న|||నU గ ఇది ౩౭౪౯౨ వది.

వ. నష్టదళచ్ఛందం బగునత్యష్టియందుఁ బ్రతిపాదంబునకుఁ బదియేడేసియక్షరంబు లై ౧౩౧౦౭౨ వృత్తంబులు పుట్టె నందు.

## శిఖరిణీవృత్తము.

భజింతు న్నిత్యంబు న్మునిజనసదా•ప్రార్థనపరుఁ
గజేంద్రార్తిధ్వంసిం గృతకలలనా•గ్రావు నజరుఁ
ద్విజశ్రేష్ఠుల్ మెచ్చ న్యమనన భవల్ • విశ్వవిరతి
ప్రజాతాహ్లాదం బై శిఖరిణి యనా • భాసుర మగుఁ.

| ∪ ∪ య ∪ ∪ ∪ మ|| |న|| ∪ స ∪ ||భ| ∪ వగణము

## అందుఁ బృథ్వీవృత్తము.

జనల్ జనయువంబు లుష్ణకర•సంఖ్యవిశ్రాంతులుఁ
బొసంగి కవిపుంగవుల్ పలుక • భూమిలోఁ బృథ్వి నా
ననంశయ మగుం గళిందతన•యామనోవల్లభా
ప్రసన్నవదనాంబుజా ధృత•పరశ్వధా మాధవా.

|∪ |జ||∪ స| ∪ |జ||∪ స| ∪ ∪ య| ∪ వగణము ౩౮౭౮౬.

## అందు హారిణి.

హారిణి యనువృత్తం బొప్పు న్నభన్న•రాత్తవిరామ మై
నరి నసమరేఫస్వం బై షోడ•శప్రమదానహా
ప్రసరమణుఁ దృణావర్తక్రవ్యాద•సంహారు మత్తకో
పరిరుచిరపింఛామూడుం బీత•వస్త్రు నుతింపఁగా.

|||న|| ∪ స ∪ ∪ ∪ మ ∪ | ∪ ర|| ∪ స| ∪ వగణము ఇది ౪౬౧౧౨ వది.

## అందు నర్కుటవృత్తము.

దీనిపేరే కోకిలకాకము.

కొలిచెద నాదిదేవుపద•కోకనదంబులు నేఁ
దొలఁచెదఁ దొంటిబాముసఁ గు•దుర్వడుపాపములం
దలఁచెద, నామధేయ మతి•తత్పరత న్గజభా
వలఁ దగునర్కుటంబునకు • భర్గవిరాములఁ.

|||న| ∪ |జ ∪ ||భ| ∪ |జ| ∪ |జ| ∪ వగణము ఇది ౫౬౨౩౯ వది

## అందు మందాక్రాంతావృత్తము.

మందాక్రాంత న్గిరిశవిరతు • ల్మభ్నతాగాగణంబుల్
పొందె న్సాందీపునివలన సం•పూర్ణవిద్యాచయంబుల్

క్రమందించె స్థారుణరణఖునం ♦ శౌండ్రసాశ్వాదులం జే
యండెం జేరెం డడుకులకు నం♦దాత్మజుం డంచుఁ జెప్పన్

U U U మ U || భ ||| న U U | త U U | త U U గగము ఇది ౧౮౯౨౯ వది.

## అందు బాలాశదలవృత్తము.

దీనిపేరె త్వరితగతియు.

అదనదనున హరినుతు ♦ లమర ధరఁ బాలా
శదళ మనఁ దనరుఁ గవి♦జనులు వచియింపన్
బదునొకఁ డగునెడ యతి ♦ పదిలమునఁ జేరన్
గదియ నగణములయిదు ♦ గగము తుద నొందన్.

||| న ||| న ||| న ||| న ||| న U U గగము ఇది ౩౨౭౬౮ వది.

## అందువంశపత్రపతితవృత్తము.

బాగుగఁ జెప్ప నొప్పు వసుధన్ ♦ భరనభనలగల్
సాగి పినాకివిక్రమమమున్ ♦ సభలనుఁ గుదురై
రాగిలువంశపత్రపతిత ♦ క్రణమున నరకు
ద్రాగతనంబునం దుని మెనం ♦ దతనయుఁ డనినన్.

U || భ U | U ర ||| న U || భ ||| న | U వగ ఇది ౭౮౯౮౨ వది.

## అందుఁ జంపకకేసరి యనువృత్తము.

సనకాదియోగినుతు ♦ జాంబవతీప్రియు నిర్వికా
ల్పు నమేయు నక్షరు వి♦భు న్యమళార్జునభంజనున్
వనమాలిఁ గృష్ణు మర♦భంజను నెంతురు వారిజా
ననవిక్రమంబు నజ♦సాస్వలు చంపకకేసరిన్.

|| U న | U | జ || U స || U స || U స | U వగ ఇది ౮౭౭౨౬ వది.

వ. అష్టాదశచ్ఛందం బగుధృతియందుఁ బ్రతిపాదంబునకుఁ బదునెనిమిదియక్షరంబులై ౨౬౨౧౪౪ వృత్తములు పుట్టె నందు.

## మత్తకోకిల.

అత్తమిల్లు మహేశవిక్రమ ♦ మార్యసమ్మతి నొప్పఁగా,
సత్తులౌ రసజాభరేఫలు ♦ చౌకళింపుచు నొందఁగా
మత్తకోకిలవృత్తపద్ధతి ♦ మక్కువం బొనరింపఁగా
హత్తి పూజ యొనర్ప వచ్చు జ♦నార్దనాహ్వయు నెప్పుడున్.

U | U ర || U స | U | జ | U | జ U || భ U | U ర ఇది ౯౩౦౧౯ వది.

## అందుఁ గుసుమితలతావేల్లిత.

వేమా రెన్నంగాఁ గుసుమితలతా◆వేల్లిత న్మత్నయాయల్
శ్రీమార్తండక్రాంతియుఁ గుదిరినం ◆ జెన్ను మీఱు న్ధరిత్రిన్
గామేపల్లీశుం గనకవసనుం ◆ గంజనేత్రున్ శుభాంగున్
గోమద్భాలుం గాలయపవనహరుం ◆ గుంజరేంద్రార్తినాశున్.

∪∪∪మ∪∪।త।।।న।∪∪య।∪∪య।∪∪య ఇది ౧౦౭౯౬ వది.

## అందు నిశావృత్తము.

ప్రబలు నిశను నారరా◆రంబుల ప్రత్న విశ్రాంతియున్
గబళితదవపావకా ◆ పూతనాజీవితాహారి కృ
ష్ణ బలసహజ పారి◆జాతాపహారా యదుశ్రేష్ఠ దే
వబలదమనవంద్య ◆ బహ్వాష్ఠ వార్ష్ణేయ శైనేయకా.

।।।న।।।న∪।∪ర∪।∪ర∪।∪ర∪।∪ ర ఇది ౬౨౩౪౩ వది.

## అందు హారనర్తన వృత్తము.

దీనికిఁదొమ్మిదింట నాఱింట యతులు.

దావపావకఖాది మా◆ధవ దాశార్హా ◆దనుజాంతకా
దేవకీప్రియనందనా ◆ దివిషద్వంద్యా ◆ ధ్రువసన్నుతా
భావగోచర విశ్వరూ◆ప దగు న్వాక్రు◆వ్వ నవర్తనం
భ్యావిరామము రేఫస◆జ్యభ రేఫంబుల్ ◆హారన ర్తనన్.

∪।∪ర।।∪స।∪జ।∪∪య∪।।భ∪।∪ర ఇది ౧౪౨౩౦ వది.

## అందు త్వాహారము.

బాహాబాహిని దమలో ◆ భ్రాతల్ దొడ్డ◆పగలఁ బోరాడం
గా హాంవీరుఁ డగుబుభు◆క్షు నూనుజ◆గతిఁ గూలంగా
నాహా యేసినవరపా◆లా రత్నేషు◆యతులు పొందంగా
త్వాహారంబు మనయతి◆స్థ్నంబుల్ చెంది ◆ మనును నందం బై.

∪∪∪మ।।।న।∪∪య∪∪।త।।।న∪∪∪మ
ఇది ౭౩౦౪౦ వది. తొమ్మిదింట నైదింట యతులు.

వ. ఏకోనవింశతిచ్ఛందం బగునతిధృతియందుఁ బ్రతిపాదంబునకుఁ బందొమ్మిదేసి యక్షరం
బు లై ౫౨౪౨౭౭ వృత్తములు పుట్టె నందు.

## శార్దూలవిక్రీడిత.

దీనికిఁ బదుమూఁడింట యతి.

నీరేజాంచితలోచనాయ హరయే • నీలాంబుదాంగాయ మా
యారాత్రించరఖండనాయ విభవే • హార్యక్షవక్త్రాయ తా
ర్క్ష్యారూఢాయ యటంచుఁ గూర్తురు నిరీహా విశ్వవిశ్రాంతి వి
స్తారింప న్మసజ స్తతంబులు గము • న్శార్దూలవిక్రీడితన్.

U U U మ ॥ U స । U । జ ॥ U స U U । త U U । త U గము

ఇది ౧౪౯౩౩౭ వది.

## అందుఁ దరళ.

జలజలోచనుఁ గైటభాంతకు • శంఖచక్రగదాధరున్
గలశజాదిమునీంద్రసేవితుఁ • గాళియాంతకు నచ్యుతున్
బలుకుచోఁ దరళంబు లందుల • భానువిశ్రమపద్ధతిన్
గలియ న్రభనజాగముల్ సమకట్టి చెప్పుదు రుత్తముల్.

। । । న U ॥ భ U । U ర ॥ U స । U । జ । U । జ U గము. ఇది ౪౦౭౦౩౧వది.

## అందు మేఘవిస్ఫూర్జితము.

పదుమూఁటయతి.

క్షమాలక్ష్మీనాథున్ విదురవరదున్ • జాహ్నవీజాతపాదున్
సమామ్నాయ స్తవ్యున్ గరుడతురగున్ • సామజప్రాణదాతన్
మిముం దాఁ జేరం గన్న న్సభలఁ దనరు • న్మేఘవిస్ఫూర్జితంబుల్
విమర్శం గూర్పన్ యమ్న సరరగము • ల్విశ్వవిశ్రాంతి చేతన్.

। U U య U U U మ । । । న । । U స U । U ర U । U ర U గ

ఇది ౭౫౭౧౩౭ వది.

## అందుఁ జంద్రకళ.

దీనికిఁ బదునొకంట యతి.

తానకంబుగఁ జంద్రకళావృ • త్తంబు కవు ల్విరచించిరన్
వీనులార మనోజ్ఞపదంబుల్ • పేర్చి కపర్దివిరామమై
కాన వచ్చి రస స్తజజంబుల్ • గంబు దనర్చి కళిందజా
మానినీరమణ స్తవగాథా • మానితరత్నములం దగున్.

U । U ర ॥ U న ॥ U స U U । త । U । జ । U । జ U గ ఇది ౧౭౮౧౩౭ వది.

## అందు భూతిలకము.

భారసజాగణంబులుం బఱవంగ భానువిరామవి
స్ఫారత భూతిలకంబు పాండవపక్ష దైవతవృక్ష మిం
పార ధరిత్రికిఁ దెచ్చినట్టిమహాత్ము యందుఁ గవీశ్వరుల్
చారుపదంబులు గూర్చి చెప్పిన శ్రావ్య మౌ వినువారికిన్.

U॥భ U॥భ U।U ర॥ U స। U।జ। U।జ U గము ఇది ౧౬౫౯౨౨ వది.

## అందుఁ గవికంఠభూషము.

నవరత్నవిశ్రమమునన్ సజసాసజగంబులన్ గవుల్
గవికంఠభూషణము గా రచియింతురు మాటిమాటికి
న్నవణిల్లుకబ్బమున నందకపాణి నుపేంద్రు రుక్మిణీ
ధవు సత్కథాసుధలఁ దత్పరులైనమహాత్ము లట్లు గాన్.

॥U స। U।జ॥ U స॥ U స॥ U స। U।జ U గ ఇది ౩౭౪౦౧౫ వది.

వ. వింశతిచ్ఛందం బగుకృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదేసి యక్షరంబులై ౧౦౪౮౫౭౬ వృత్తములు పుట్టె నందు.

## మత్తేభవిక్రీడిత.

మనువిశ్రాంతిని సభ్రనమ్యవములన్ మత్తేభవిక్రీడితా
ఖ్యానువృత్తంబు చెలంగె మానవతులారా వీఁడె యేతెంచె భ
క్తిని గాత్యాయనిఁ గొల్చునాఁడు యమునాతీరంబునం బొంది వే
డ్కను మాచీరలు దోఁచుకొన్న పెడదొంగం జూచినారా యనన్

॥U స U॥భ U।U॥। U U U మ। U U య। U వగణము.

పదునాలవయింట యతి ఇది ౩౦౭౬౭౫ వది.

## అందు నుత్పలమాల.

పేరిననేయిదుగ్ధములు పెర్గును మీఁగడయు న్నదా వ్రజా
గారము సొచ్చి త్రాగి వెసగంతులు వైచుమురారి నెంచఁ గా
ధారుణి రూఢి కెక్కినవతారవిరామము చే లసద్భరన్
భారలగంబులుం గలయఁ బల్కిన నుత్పలమాల చెన్నగున్.

U॥భ U।U ర॥।న U॥భ U॥భ U॥ U ర। U వగణము ఇది ౩౫౫౭౯౬ వది.

## అందుఁ నంబురుహావృత్తము.

చారుతమాలదళాసితవర్ణునిఁ జక్రహస్తుసనాతను
ద్దారితకంసముఖక్షితిపాలకు నందనందను నవ్యయున్

శూరకులోద్భవుఁ గైటభభేదిని • జోలి చేసి నుతింప భా
భారసవంబులు విశ్వవిరామముఁ • బల్కు నంబురుంహ బగుౕ.

U II భ U II భ U II భ U II భ U I U ర II U న I U వగము పదుమూఁట యతి
ఇది ౩౭౨౧౫౦వది.

## అందు ఖచరప్లుతము.

యమునలోఁ జొర నోడిననానా • ప్రాకృతజంతువులం ప్రమో
దమునఁ బ్రోచుటకై కలఁచంగా • దర్పమునం జనుదెంచి ఘో
రముగఁ జుట్టినకాళియు సంహా • రం బొనరించినకృష్ణ య
ర్యమవిరామముతోడ నభామ్స • న్వ ల్వెలయుౕ ఖచరప్లుతౕ.

III న U II భ U II భ U U U U మ II U న II U స I U వగ, పంద్రెండిట యతి
ఇది ౩౭౩౧౭౫వది. (నాల్గవపాదములో యతి తప్పినది. పు. సూ. నా. శా.)

## అందుఁ బ్రభాకలిత.

పలి పదమూఁడవయక్కరంబుగ • వాసి కెక్కు నజాభరే
ఫలు సలగంబు లమర్చిసాం పాద • వం ప్రభాకలితాఖ్య మై
చెలువగువృత్తమునందు సత్కవి • శేఖరు ల్వినుతింతు రా
జలనిధిమీఁదను బవ్వళించిన • జాంబవత్యధిపాలుౕ.

III న I U I జ I U I జ U II భ U I U ర II U స I U వగము ఇది ౩౮౭౫౦౩ వది

వ. ఏకవింశతిచ్ఛందంబగు ప్రకృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదియొక్క యక్షరం
బులై ౨౦౯౭౧౫౨ వృత్తంబులు పుట్టె నందు.

## చంపకమాల.

చపలమనీషతోడ నొక • సంయమి వే మొఱ వెట్టుచుండఁగాఁ
గృపను దదీయపుత్త్రి బ్రతి • కించిన మేటివిభుండ వంచు నిౕ
నపరిగణంబులో నజభ • జాజలు రేఫయుఁ గూర్చి సత్కవుల్
త్రిపురవిభేదనాఖ్యవిర • తిం దగఁ జంపకమాలఁ గొల్తు రా.

III న I U I జ U II భ I U I జ I U I జ I U I జ U I U ర. ఇది ౮౮౯౮౫౫ వది.
పదునొకంట యతి.

## అందు వనమంజరి.

మనువిరతు ల్నజజాజభర ల్వన • మంజరిం గవిశేఖరుల్
దనరఁగ నాజయుఁడు న్విజయుం డను • ద్వారపాలకు లిర్వురు
న్మనకునిశాపము దాఁకి నిశాటు ల • నంగఁ బుట్టి సుపర్వులౕ

కైనకినవాంఁడను జంపినకోలన్నృసింహుని న్వినుతింతు రా.

|||న|⏑|జ|⏑|జ|⏑|జ|⏑|జ⏑|భ⏑|⏑|⏑ర. ఇది ౭౫౮౨౯౩ వది.

పదునాలుగింట యతి.

## అందు లాటీవిటము.

సగణంబులు నాల్గిట మత్యలవిశ్వక్రాంతి న్లాటీవిటవృత్తం
బగు నందుఁ గవీంద్రులు గొల్తురు సమ్యక్ప్రీతి న్యాచించి యథేచ్ఛం
దగు నేర్పున మూఁడు పదంబులుగాఁ త్రైలోక్యంబు ల్గొల్వఁగ శూరుల్
వొగలం బలిదానవుఁ ద్రొక్కి నయాపాట్టిం దిట్టన్వామనుఁ గృష్ణున్.

||⏑స||⏑స||⏑స||⏑స⏑⏑⏑⏑స⏑⏑⏑|త|⏑⏑⏑య ఇది ౯౦౦౦౦ వది.

పదుమూఁట యతి.

## అందు మణిమాల.

అజహాత్వయోపధిధృతంబులమ్మచు మురారిఁ బాడి రెలమిన్
వజాఁగాఁ దదీయచరణాత్తనవ్యహృదయారవింద లగుచు
న్వ్రజసుందరీజనము లొక్క నాఁడు మణిమాలయందుఁ బొసఁగ
న్సజము త్రివారము సముంబినాకవిరమంబు పొందు దనరన్.

||⏑స|⏑|జ||⏑స|⏑|జ||⏑స|⏑|జ||⏑స. ఇది ౯౬౫౩౫౬ వది.

పదునొకొంట యతి.

## అందుఁ గరిబృంహితము.

మూఁడు భనములు రేఫమును బదు మూఁట విరతియు సొంపుగాఁ
గూడుకొనఁ గరిబృంహితము సమకూర్చి వసుమతి మండలా
పీడ మనుకరిబృంహితరవము పెల్లుగఁ బలుకుచుండఁగాఁ
గోడిగపుచిననాఁడు శకటునిఁ గూల్చినహరి నుతించెదన్.

⏑||భ|||న⏑||భ|||న⏑||భ|||న⏑|⏑ర ఇది ౭౭౨౩౭౦ వది.

## అందుఁ గనకలత.

జవమున భగభగ యనుచు వ్రజజనపులఁ బొదవినం
దవశిఖి నుడిపినమధుమురనరకదమన యని పే
లవముగఁ బలుమఱు నిరువది లఘువులు గము పదుమూఁ
డవయెడ విరతిఁ బొసఁగిన బెడఁ గడరుఁ గనకలతన్.

|||న|||న|||న|||న|||న|||న|||⏑ స ఇది ౧౦౮౭౫౭౭ వది.

వ. ద్వావింశచ్ఛందం బగువాకృతియందుఁ బ్రతిపాదంబున కిరువదిరెండేసి యక్షరంబులై ౪౧౯౪౩౦౪ వృత్తములు పుట్టె.

## అందు మహాస్రగ్ధర.

స్తతనస్రాగ ల్వీరించా ♦ ష్టవిరతులు మహా స్రగ్ధరం జెప్ప నొప్పున్
గ్రతువిఘ్నుం బావహిల్లం ♦ బ్రమదమున బ్రజా♦వ్రాతదత్తాన్న మెల్లన్
క్షితిభృద్రూపంబున న్మై♦క్కొన రుష నమరా♦గ్రేసరుం డంప బ్రమబ్బుల్
ధృతిమై బాల్వానఁ గుర్వం ♦ దివిరి కరుణతో ♦ ధేనువర్ధాద్రి మోఁచెన్.

॥U స U U | త U U | త | ॥ న ॥ U స U | U ర U | U ర U గ.

ఇది ౬౦౦౫౭౭౦ వది. తొమ్మిదింట యెనిమిదింట యతులు.

## అందు భద్రకము.

భంబు రనత్రయంబు గము నొంది ♦ భానుయుతి భద్రకంబు దనరున్
బంటినపిల్లగోల కరయుగ్మ ♦ పాదములఁ బట్టి యూఁది పశువ
ర్గంబు నరణ్యమధ్యమధరిత్రిఁ ♦ గాచునమయంబున న్యమున తీ
రంబున గొల్లలం గలసి యొగి ♦ రంబు దినెఁ గృష్ణుఁ డంచుఁ బలుకన్.

U ॥ భ | U | ర ॥ | న U | U | ర | ॥ న U | U | ర ॥ | న గ ఇది ౧౦౦౩౩౫౧౦ వది.

పండ్రెండింట యతి.

## అందు మానిని.

రాజిలు సప్తభను ల్గను విశ్వవి ♦ రామను మానినియందు భర
ద్వాజముఖప్రమునీశ్వరు లందఱు ♦ దైత్యగురున్ భృగువాక్యమునన్
రా జలనాయకతల్పుని దైవత ♦ రాజు నజస్రము గొల్తురు వి
భ్రాజితమోక్షము చేకుఱఁ బుణ్యధ ♦ రాస్థలి నంచు వచించుటచేన్.

U ॥ భ U ॥ భ U ॥ భ U ॥ భ U ॥ భ U ॥ భ U ॥ భ U గ ఇది

౭౯౮౫౨౭ వది పదుమూఁట యతి.

## అందు విచికిలిత.

ప్రవిలయసమయమునను బద ♦ పడి జలనిధినడుమ న
ద్భువనములు కడుపున నిడుక ♦ భుజగపతిశయనముపై
నవిరళమతిఁ గురుకువరదుఁ ♦ డని విచికిలితిఁ బదుమూఁ
డవయెడ వడి యిరువదియొక ♦ లఘువు గము బలుక నగున్.

|||న|||న|||న|||న|||న|||న|||న U గ ఇది ౨౦౭౦౫౧వది.

## అందుఁ దురగము.

ననననసజజాలు తిథివిరమ • ణం బగు దురగంబునన్
గనలుచు నగరముపయి విడిచిన • గాంచి తా నొకరుం డెదు
ర్కొని దవులకుఁ గొని చని గిరిగుహఁ • గూర్చె నాముచికుందుచే
తను యవనునిఁ బొరిగొని తన పసు • ధ న్గణింతురు భూసురుల్.

|||న|||న|||న|||న||U స|U |జ|U |జ U గ ఇది ౩౧౪౯౦౯౪౪ వది.
పదేనింట యతి.

## అందు మద్రకము.

అధ్వ మువందు నడ్డ మయి వా • హానాకృతి నున్న బకాసురు మహా
సాధ్వసదు న్నరిజార్భకవినా • శనక్షము పక్త్రిముఁ జొచ్చి సురలున్
బ్రాధ్వగు లై నుతింపఁగఁ దదీ • యదేహము వెళ్లినఁ గృష్ణునుతి న
క్రోధ్వజమద్విరాముము భర • ప్రసానగలుఁ దగుమద్రకమునన్.

U||భU|U రU|||నU|U రU||సU||సU|||నU గ ఇది ౧౯౪౭౦౯౪ వది.
పదునొకొంట యతి.

వ. త్రయోవింశతిచ్ఛందం బగు వికృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదిమూఁడేసి యక్షరంబు లై ౮౩౮౮౬౦౮ వృత్తంబులు పుట్టెనందు.

## కవిరాజవిరాజితము.

కలయుఁగ నొక్క న • కారము నాలుజ • కారములు న్వము • గాటముగా
నలరినచో ద్విర • దాచలశైలము • లై త్రివిరామము • లంద నిర
ర్గళకవిరాజవి • రాజితవృత్తము • రాణ జనార్దన రమ్యకథా
వళులఁ గవీశులు • వర్ణన సేయుఁగ • ప్రాలు నజప్రము • వావిరిగన్.

|||న|U |జ|U |జ|U |జ|U |జ|U |జ|U |జ|U వగణము. ఎనిమిదింట
నేడింట నేడింట యతులు ౩౫౯౫౦౯౩ వది.

## అం దశ్వలలిత.

సలలితవిశ్వవిశ్రమను నజ్భ • జ ల్భజభవంబు లశ్వలలితన్
జెలువుగఁ గూర్చి సత్కవులు తెల్లి • చిన్నిసమయంబునందున నులూ
ఖలమునఁ గట్టి వైచినను నీడ్చు • క న్దరలి మద్దిచెట్లు ధరణిం
గలపినకృష్ణుఁ గీర్తనము సేయుఁ • గాఁ దనరు సర్వకాలము ధరన్.

|||న|U |జU||భ|U |జU||భ|U |జU||భ|U వగ. ఇది ౩౮౬౧౪౭౩వది.
పదుమూఁట యతి.

## అందుఁ బద్మనాభము.

**వేమాఱు** నప్పద్మనాభంబున న్విశ్వ ♦ విశ్రాంతియు న్సప్తతంబు ల్గగంబుల్
గోమారుగా దేవరాత్రించరుల్ క్షీర ♦ కూపారమధ్యంబున న్వీఁపుమీఁదన్
బ్రామంగ మంథాచలం బోపికం గచ్ఛ ♦ పస్వామి యై మోచె నీకృష్ణుఁ డంచున్
గామించి విద్వాంసు లెల్ల న్వచింపంగఁ ♦ గ్రాలు న్ధరిత్రి న్సదా మానితం బై.

UU|త UU|త UU|త UU|త UU|త UU|త UU గగము

పదుమూఁట యతి, ఇది ౧౧౦౦౦౧౭౨ వది.

## అందు మత్తాక్రీడ.

మత్తాక్రీడాఖ్యం బెం పారు ♦ న్మమతననననవ ♦ మహిత మగుచు ర
త్నాత్రబ్రహ్మ్రాంతు ల్గ్రాం దై ♦ యమరగ రణమున ♦ నధికబలు మదో
న్మత్తుం జాణూరక్రవ్యాదు ♦ న్మధురనడుమఁ బెడ ♦ మరలి పిడికిటన్
సత్తామాత్రుం డుర్విఁ గూల్చె ♦ న్సకలదివిషదులు ♦ సమతను బొగడన్.

UUUమ UUU|త UU|త|||న|||న|||న|||న UU నగ ఇది ౩౮౦౩౬౦వది.

తొమ్మిదింట తొమ్మిదింట యతులు.

వ. చతుర్వింశతిచ్ఛందం బగుసంకృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదినాలుగేసియక్షరంబు లై ౧౬౪౪౪౨౧౬వృత్తంబులు పుట్టె నందు.

## సరసిజము.

సంబంధించు న్మత్యలు నానా ♦ సలు పశనిధియతి ♦ సరసిజమునకున్
గంబూర న్బృందాటవిలోనం ♦ గవిసికొని సుర ♦ కపివలిదనుజున్
శంబాఖిలం బై తగుముష్టిం ♦ జదిపిన యదుపతి ♦ స్తవములు ననుం"
గం బూర న్శోభిల్లఁగఁ బ్రాంచ ♦ త్కవివరు లభినుతిఁ ♦ గఱపుదు రవనిన్.

UUUమ UUU|త UU|య|||న|||న|||న|||న|| U స ఇది ౭౩౭౮౧౮౮వది.

పదింట తొమ్మిదింట యతులు.

## అందుఁ గ్రౌంచపదము.

పంచమకేశుం డిచ్చినభాస్వ ♦ ద్వరమున మనమున ♦ బవరము గోరన్
వంచనతో బాణాసురుహ స్త ♦ వ్రజములు దరిగెను ♦ వడి హరి యంచు
న్బాలించితలీల న్శంకరనంది ♦ ప్రకటితవిరతులు ♦ భమసభ నాన్యల్
క్రౌంచపదీవృత్తమ్మునఁ జె న్నాఁ ♦ రఁగఁ బలుకుదు రిలఁ ♦ గవివరు లెల్లన్.

U||భ UUUUమ|| U స U||భ|||న|||న|||న UU య ఇది ౮౧౯౩౮౭౮వది.

పదునొకంటఁ దొమ్మిదింట యతులు.

## అందుఁ దన్వి యనువృత్తము.

దూడలతోఁ గాపరులను గుహాలో • దొంగిలిదాఁచినవిధి నదలింపక్
గూడుక తద్రూపము లయి పసులుం • గోపవధూటులు మురిపము నొందక్
బాడి వినోదంబులు సలిపినగో • పాలుఁ డటంచును భతనసభాన్యల్
దాడి గొన న్విశ్వవిరమణముతోఁ • దన్విని జెప్పఁగఁ దనరుఁ గవీంద్రుల్.

U II భ U U I త III న II U స U II భ U II భ III న I U U య. ఇది ౨౦౯౭౬౬౬ వది.
పదుమూఁట యతి.

## అందష్టమూర్తి.

శ్రీకృష్ణుం గనకవస్త్రుం • జితతృణావర్తదైత్యు • న్సితకుశేశయనాభుఁ
వైకుంఠు న్వరదు బృందా • వనచరు న్వాసుదేవు • న్వసుమయుం బరముం బ
ద్మాకాంతు న్నిధినిధానా • మలవిరామంబు లొప్ప • న్నతసర్భజయుంబుల్
సోకం జెప్పుదురు విద్వాంసు లిలలో నష్టమూర్తి • న్సుప్రతిభు లకృతచర్యుల్.

U U U మ III న U U I త II U స U I U ర U II భ I U I జ I U U య.
ఇది ౩౬౧౮౫౨౦ వది తొమ్మిదింటఁ దొమ్మిదింట యతులు.

వ. పంచవింశతిచ్ఛందం బగు నతికృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదియైదేసియక్షరంబు లై ౩౩౫౫౪౪౩౨ వృత్తంబులు పుట్టె నందు.

## బంధురవృత్తము.

సొరిది నననన సభ భ భ గ ములతో • షోడశసంఖ్యవిరామముతో
బరువడి దినదినమును బుధజనులీ • బంధురవృత్తమునందు నుతిం
తురు హిమకరకుసుమము నొసటను గ • న్నుఁ ఫణిహారయుఁ దాల్చినయా
దొరజడలనడుమనిలిచిన తెలుపుం • దూకొను వ్రంతకుఁ దంద్రి యనక్.

III న III న III న III న II U స U II భ U II భ U II భ U గ ఇది ౨౭౪౩౮౨౩౫ వది.

## అందు భాస్కరవిలసితము.

చెల్లెలి విజయున కిచ్చినవానిం • జేరెడుపృథుకములు దినినవానిక్
గొల్లతలను వలపించినవానిం • గొల్లకుఁ గొడుకనఁ బరఁగినవానిక్
మల్లుర రణమునఁ జంపినవాని • న్భజ్జయభననసగలు పదుమూఁటక్
బల్లిద మగువిరమంబు దలిర్ప • న్భాస్కరవిలసితములు గొనియాడుక్.

U II భ III న I U I జ I U U య U II భ III న III న II U స U గ ఇది ౮౩౮౧౩౧౧ వది.

## అందు ధరణీధరగతి.

ఏసునవములు గము • వసువసుయతులు • వల నగు ధరణిధరగతిన్
గన రొదవి సుడి • కరువలిపగిది • గడని యదుశిశుచయముతో
మనలెడునెడ మురమథన నినుఁ గొని • మది నలరుచు నెగసి యా
కసమున కెగయఁ • గ శకటదనుజు • క్షమఁ గలిపితి వని పలుకన్.

IIIన IIIన IIIన IIIన IIIన IIIన IIIన IIIన U గ ఇది౧౬౭౭౭౨౧౬వది. ఎనిమిదింట నెనిమిదింట యతులు,

వ. షడ్వింశతిచ్ఛందం బగుసుత్కృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదాఱేసియక్షరం బులై ౬౭౧౦౮౮౬౪ వృత్తంబులు వుట్టె నందు

## భుజంగవిజృంభితము.

వ్రాలు న్రత్నాశానశ్రాంతు • ల్వాహి సమతననరస • వల్ భుజంగవిజృంభితన్
గాళిందీతోయం బెండ్లాడ • న్నరదనుజుఁ డుని మెను శి • ఖాకలాంచితపింఛముఁ
మౌళిం దాల్చి స్పందం ద్రోచె • న్నందిక రథముఁ గడపె • మద్దిచెట్లఁ గూలిచెన్
దాలంబు ల్గూల్చె న్వేగ న్మూ • ర్ధలు భ్రమయఁగను మురళి • దాలిచెన్ సువిభుం డనన్.

UUU మ UUU మ UUI త III న III న III న UIU ర IIU స I U

వగణము. తొమ్మిదింటఁ బదునేకంట యతులు. ఇది ౨౩౮౫౪౮౪౯ వది.

## వరాహవృత్తము.

రాజిల్లు న్దశకుధరవి • రతులు మగణ • రసననసగగలు వరాహాఖ్యన్
జేజే లందఱు పొగడ నుం • చితుఁ డని తలఁ • చి భృగువు పలుకఁగ నిత్యంబున్
తేజశ్శ్రీ పెరుగఁగ మది • దృఢముగ నిడి • తిమురుచుఁ గొలిచిరి దాశార్హున్
రాజీవాక్షుని నరహరి • రవికులవరు • రఘుపతి బలసహజుఁ గృష్ణున్.

UUU మ III న III న III న III న III న III న IIU స U గ ఇది ౮౩౮౮౬౦౧ వది. పదింట నేడింట యతులు.

## మంగళమహాశ్రీ యనువృత్తము.

పొత్తు లెడఁబాయుటను • బోరుసమయంబునను • బొంగుచుఁ గురూద్వహుల నెల్లన్
దుత్తుమురు సేయఁగఁ గు • దుర్చును మనీష నది • దుష్టసమరావనిఁ గిరీటి
క్షత్త్రకు భజస్న భజ • సానగలు మణ్యజుల • శ్రాంతులును మంగళమహాశ్రీ
వృత్తములఁ జెన్నలర • నిచ్చిరి సువాసినులు • నిం పడర మంగళమహార్తుల్.

UII భ IUI జ IIU స III న UII భ IUI జ IIU స III న U U గగము.

తొమ్మిదింట తొమ్మిదింట యతులు • ఇది ౧౫౬౫౮౭౩౫ వది.

క. పొందుగ నిరువదియా ఱగు, ఛందములం దుదయ మైన సమవృత్తము లా
నందమునఁ గవులు పొగడెడు, కందువల వచించినాఁడఁ గామెపలీశా. 179

వ. ఇవి సమవృత్తలక్షణంబు లింక ముఖ్యగౌణవృత్తలక్షణంబు లెఱింగించెద. 180

## ముఖ్యగౌణవృత్తలక్షణము.

సీ. సమవృత్తపఙ్క్తి స్వస్థానార్ధసమములు స్వస్థానవిషమాఖ్యఁ జనునవియును
బృథివిపై సమవృత్తభేదంబు లీమూఁటి కక్షరంబులు సమం బన్నికాళ్ల
నివి వృత్తముఖ్యంబు లిఁకఁ బరస్థానార్ధసమవృత్తములు పరస్థానవిషమ
సంజ్ఞలఁ బద్యము ల్సర్వపరస్థానవిషమంబులును నివి విషమవృత్త
భేదములు వీని నాలుగు పాదములను, సమముగాఁ జూపడవు వర్ణసంఖ్య లెచ్చు
కడమ లై యుండు నీమూఁటి గౌణవృత్త, పద్యములటండ్రు శ్రీకామెపల్లినిలయ 181

## సమవృత్తవివేకము.

గీ. జగతి సమవృత్త మెన్నఁ జందమునను, సంభవము నొందె నన్ని యక్షరము లమరఁ
బదపదంబున హెచ్చును గొదున గాక, బ్రాసములు విరామంబులుఁ బరిఢవింప. 182

## స్వస్థానార్ధసమవివేకము.

ఆ. అక్షరములు సమము లయ్యె స్వస్థానార్ధ, సమములందు నాల్గు చరణములను
విషమపదము లొక్క విధముగణంబులు, సమపదంబు లొక్క సరిగణములు 183

క. నగ మొక్క విధంబునఁ బెఱ, నగ మొక్క తెఱంగు గాఁగ సమకూర్పఁ దగున్
జగతి నొకకా లొకకరణి, నొగి మూఁడుపదంబు లొక్క యోజం దనరున్ 184

తే. సాధుకవికృతగ్రంథసంజాత మెల్ల, వెదకి సకలోపజాతుల విచ్చలవిడిఁ
గాళిదాసుఁడు రఘువంశకావ్యమునను, జెలఁగి రెండవసర్గలోఁ జెప్పినాఁడు. 185

వ. అటు గాన స్వస్థానార్ధసమవృత్తంబులం దుపజాతి యనువృత్తము. 186

## ఉపజాతివృత్తము.

ఈపాటితోఁ బేసుల నింద్రవజ్రం, బుపేంద్రవజ్రాహ్వయ మిర్విసర్గం
దాపించినంతం గరుణాసముద్రా, జపిష్ఠలోలా యుపజాతి యయ్యెన్. 187

వ. ఇది పదునొకండవ త్రిష్టుప్ఛందంబునందలి యింద్రవజ్రాఛాయను బేసిపాదములును
నుపేంద్రవజ్రాఛాయను సరిపాదములును నడుచును. 188

## మఱియు సమోపజాతి.

తాపింఛనీలాంగుఁ బృందాకుతల్పున్, గోపాలబాలు న్రవికోటితేజున్
గృపాసముద్రు న్నుతియించెద న్మ, త్క్ష్యపాధిఁ గాంక్షించి సమోపజాతిన్. 189

వ. ఇంద్రవజ్రాఛాయను మొదలిరెండు పాదములను నుపేంద్రవజ్రాఛాయను గడమ రెండుపాదములను నడుచును. 190

## మఱియు వ్యత్యస్తసమోపజాతి.

తపంబుచేఁ గొల్తుఁ ధాత్రీతాతున్, గపాలికోదండవిఖండనాఖ్యున్
గోపీభుజంగున్ ధృతగోత్రు సన్నోఁ, త్రోపాయు వ్యత్యస్తసమోపజాతిన్. 191

వ. ఇది యుపేంద్రవజ్రాఛాయను మొదలిరెండు పాదములను నింద్రవజ్రాఛాయను గడమ రెండుపాదములను నడుచును. 192

## మఱియు వైపరీత్యోపజాతి.

తాజల్గగంబొంటుజ తజ్జగంబుల్, గజిన్న మ్మూఁటనుగంతువేయున్
వ్రజాంగనావల్లభ వైపరీత్యో, పజాతివృత్తంబుసభం జెలంగున్. 193

వ. ఇది యింద్రవజ్రాఛాయను మొదలిచరణమున నుపేంద్రవజ్రాఛాయను గడమమూఁడు చరణములను నడుచును. దీని పేరే నారాంగిని మఱియు నీవృత్తమున నే యింద్రవజ్రా నైదైన నొకచరణమును నుపేంద్రఛాయవజ్రాఛాయను గడమమూఁడు చరణములును జెప్పినను దప్పు లేదు. 194

## మఱియు నుపచిత్ర.

భిదురంచినసావలు చేసులన్, గాదిలి భాభగగంబులు సర్లన్
గుదురై రసిక స్తుతిగూడినన్, శ్రీదయితా యుపచిత్ర చెలంగున్. 195

వ. ఇది త్రిష్టుప్ఛందమునందలి వృత్తచ్ఛాయను చేసి పాదములను దోదకవృత్తచ్ఛాయను సరిపాదములను నడుచును. 196

## మఱియు నారీనుతము.

పేరెంబు ల్వారోరి చేసి న్నతాగా, సారంబు సర్లన్ దతజల్గగంబున్
ధీరోదాత్తుల్ సన్నుతింపన్ ధరిత్రిన్, నారీనుతం బయ్యె జనార్దనాఖ్యున్. 197

వ. ఇది పదునొకొంటఁ ద్రిష్టుప్ఛందస్సునందలి శాలినీవృత్తచ్ఛాయను బేసి పాదములను నింద్రవజ్రా ఛాయను సరిపాదములను నడుచును. 198

## మఱియును సజితప్రతాప మనువృత్తము.

జలజాక్ష చేసుల సజల్ ససలున్, బలుమఱున్ సరి నభ్రజ లొందఁగా
జలజోద్భవాబ్జజవి శాలయతుల్, దళము లైన యజి త్రిప్రతాపమా. 199

వ. ఇది పండ్రెండవజగతీచ్ఛందస్సునందలి ప్రమితాక్షరవృత్తఛాయను సరిపాదములను బ్రియంవదా వృత్తచ్ఛాయను బేసి పాదములను నడుచును. 200

## మఱియు రతిప్రియము.

ఱేసి న్నజ్జరగలు♦ పేర్చి సర్లజంబుల్, భస ల్సలుం గదసిన♦ పాదబద్ధ మై
యాసామోద్భవచతు♦రాస్యవిశ్రమఖ్యా, తి నన్నుతింపఁదగు ర♦తిప్రియంబనన్. 201

వ. ఇది పదుమూఁడవజగతీచ్ఛందస్సునం దలిప్రహర్షిణీవృత్తచ్ఛాయను బేసిపాదములను రుచిరవృత్తచ్ఛాయను సరిపాదములను నడుచును. 202

వ. ఇది స్వస్థానార్ధ సమవృత్తలక్షణం బింక స్వస్థానవిషమవృత్తంబు లెట్టి వనిన. 203

## స్వస్థానవిషమవృత్తవివేకము.

ఆ. చరణములను వర్ణ♦సంజ్ఞలు దప్పక, నాల్గుపాదములగ♦ణములు నాల్గు
విధము లై చెలంగు♦వృత్తముల్ స్వస్థాన, విషమవృత్తసంఖ్య♦వెలయుచుండు. 204

## అందు ధరణి యనువృత్తము.

రసపై సచతుష్కము ♦ రారసలున్, నాసనల్ మాసనల్ ♦ నాటిన న్నణితా
పసనగరస♦పరిపక్వయతు, ర్లా సొం పారు న్వా♦లాయముగా ధరణుల్. 205

వ. ఇది జగతీచ్ఛందస్సునందలి తోటకవృత్తచ్ఛాయను మొదటిపాదమునను గడమ మూఁడుచరణములును గవికల్పితము లై నడుచును. 206

## మఱియును వారాంగి.

తాజ ల్గయుక్తంబు జ♦తజ్జగంబుల్, తజాగగంబుల్ మభ♦తల్లగంబుల్
రాజిల్లు నిభేంద్రవి♦రామయుక్తిన్, వాజిగ్రీవా హరి♦వారాంగి దగున్. 207

వ. ఇది యింద్రవజ్రాఛాయను మొదటిచరణమునను నుపేంద్రవజ్రాచ్ఛాయను రెండవచరణమునను గీతాలంబనవృత్తచ్ఛాయను మూఁడవచరణమునను వాతోర్మివృత్తచ్ఛాయను నాలవచరణమునను నడుచును. 208

## మఱియు నంగజాస్త్రము.

రంగు భమస్గల్♦గ్రాలు మసజ్గల్, పొంగై మన్యగ♦ము ల్రజర్గ లొ
ప్పంగా నార్త♦వగిరివ శ్లైతే, నంగజాస్త్రవృత్త♦మంచగించున్. 290

వ. ఇది రుగ్మవతీఛాయను మొదలిచరణమునను శుద్ధవిరాటిచ్ఛాయను రెండవచరణమునను పణవచ్ఛాయను మూఁడవచరణమునను మయూరసారిచ్ఛాయను నాల్గవచరణమునను నడుచును. 210

## మఱియు నదీప్రఘోషము.

పోలిపై రారరం♦బుల్ జత్రజంబులున్, తలంచఁగా యాయయులున్♦దత్రజలున్
విలాసాచలాష్టైభ♦విశ్రాంతితోడన్, దేలింప నొప్పారు న♦దీప్రఘోషముల్. 211

వ. స్రగ్విణీవృత్తచ్ఛాయను మొదలిచరణమునను వంశస్థచ్ఛాయను రెండవచరణమునను భుజంగప్రయాతవృత్తచ్ఛాయను మూఁడవచరణమునను ఇంద్రవంశచ్ఛాయను నాలవ చరణమునను నడుచును. 212

వ. ఇది స్వస్థానవిషమవృత్తవివేకం బింకఁ బరస్థానార్ధసమవృత్తం బెఱింగించెద. 213

## పరస్థానార్ధసమవృత్తవివేకము.

క. మానుగ సమాంఘ్రు లొకగతిఁ, బూనిక విషమాంఘ్రు లొక్క♦పోలిక లిపునై
హీనాధిక్యములు పర, స్థానార్ధసమంబులందు♦సమవిషమములన్. 214

## అందు మనోహరవృత్తము.

పేరైనతజజ్వలు బేసియెడన్, సరులన్ సచతుష్క్రము♦సాగిన గం
భీరేభపితామహ♦విశ్రమముల్, పెరుగంగ మనోహరవృత్తము లౌ 215

వ. ఇది కవితాంతవృత్తవృత్తచ్ఛాయను బేసిచరణములను దోటకవృత్తచ్ఛాయను సరిచరణముల నడుచును. 216

## మఱియుఁ గేతుమతి.

జతబేసుల స్స♦జనగముల్, భాతి సరిన్ భరే♦భనగగంబుల్
యతి శైలసంఖ్య♦నమరఁగా, నాతత కేతుమ♦త్యభిధ మొప్పున్. 217

## మఱియు వేగవతి.

సగణత్రయగ♦ల్పను బేసిన్, బాగుగ సర్లను ♦ భత్రిగగంబుల్
నగవిశ్రమ మం♦దము నొందున్, వేగవతీనుత♦వృత్తమునందున్. 218

## అందు వియోగిని.

ససజల్ గము♦సాగ బేసులన్, బసస్రభ ల్గము ♦ భాసిలున్ సరిన్
రసశైలవి ♦ రామసంగతిన్, బొసఁగు న్వియోగిని♦ భూరమాధిపా. 219

## మఱియుఁ బరావతి.

ఓలి రజ్రజాంతగంబు♦లుంచి బేసులం, దులన్ జరజ్రగంబులు♦ న్గదిరింపఁగాఁ
గ్రాలుచు న్విధానదిగ్వి♦రామ మొప్పఁగా, నిలం బరావతీసువృత్త♦మింపుగాంచున్.

## మఱియు ద్రుతమధ్య.

బారిగ బేసుల ♦ భాభగగంబుల్, సరుల నజాయులు సాఁగఁగ మేల
య్యారె శిలోచ్చయ ♦ హస్తివిరామో, దారత యొప్పును ♦ దా ద్రుతమధ్యన్. 221

వ. ఇది తోదకవృత్తచ్ఛాయను బేసిచరణములను దోదకవృత్తచ్ఛాయను సరిచరణములను నడుచును. 222

వ. ఇది పరస్థానార్థసమవృత్తవివేకం బింకఁ బరస్థానవిషమవృత్తవివేకం బెఱింగించెద. 223

## పరస్థానవిషమవృత్తవివేకము.

క. దానవహర యొకచరణం, బైనను రెండడుగు లైన ♦ నక్షరగణసం
ధానములను బెఱ తెఱ వగు, వీనికిఁ బేరు పరదేశ ♦ విషమము లయ్యెన్. 224

## అందు శరభక్రీడ.

ఘనాదిత్యక్రాంతి న్యమనసర ♦ గ ల్మూఁడుకాళ్లన్
గనద్ధామక్రాంతి న్సభనయజ ♦ గద్వంద్వ మొందన్
దనర్పంగాఁ బౌరాణికకథల ♦ దాశార్హా వాక్రు
వ్వ నర్హాం బై చెన్నార వనిశర ♦ భక్రీడసంజ్ఞన్. 225

వ. ఇది చంద్రశ్రీఛాయను బ్రథమచరణమునను విశాలచ్ఛాయను మూఁడుచరణములను నడుచును. 226

## మఱియు శ్రీరమణము.

ఆది భమస్గ ♦ ల్హాత్తిన నాపై, గాదిలి భాభగ ♦ గంబులు మూఁటన్
బాదుకొనం గవి ♦ పల్కినచో ల,క్ష్మీదయితా ధర ♦ శ్రీరమణం బౌ 227

వ. ఇది రుగ్మవతీఛాయను దొలిచరణమునను దోదకచ్ఛాయను మూఁడుచరణములను నడుచును. 228

## మఱియు రథగమనమనోహరంబు.

గ్రథితనయుగర ల్జ ♦ గంబులుం బొసంగం, బ్రథమతృతీయచతుర్థపాదము ల్వచింపన్
విధిదళయతు లొంది ♦ వింతగా నజార్యల్, రథగమనమనోహరం బగున్ ధరిత్రిన్.

వ. ఇది పరస్థానవిషమవృత్తవివేకం బింక సర్వపరస్థానవిషమవృత్తవివేకం బెట్టి దనిన. 230

## సర్వపరస్థానవిషమవృత్తవివేకము.

క. ఉర్విని నాలుగుపదములఁ, బర్వినగణములను వర్ణ ♦ పఙ్క్తిగణనయున్
సర్వము విపరీతం బగు, సర్వపరస్థానవిషమసంజ్ఞలను హరీ. 231

## అందు వీణారచనము.

దారిం దయసాగ ల్మతిత ♦ జ్నభగాలు, న్సారించి తజ న్భనలు భ ♦ నాజనగంబుల్
శేర న్మణిదిగ్దశశశి ♦ శేఖరవళి వీ,ణారచన ధరఁ జెలఁగును నారదవినుతా. 232

## మఱియు నుద్గతము.

అరుదార ను ♦ ద్ధత మయ్యె, న్సరి సజయులున్ ♦ నసజ్గలున్
భారుభనజవలు నజ్సలున్, ధర వణ్మహీధ్రగజ ♦ ధాతృయతిన్. 233

వ. ఇది ప్రభాతచ్ఛాయను మొదటిచరణమునను అపరాజితచ్ఛాయను రెండవచరణమునను మాలినీఛాయను మూఁడవచరణమునను నడుచును నాలవచరణము కవికల్పితము. 234

### మణిదీపిక.

గురుపితామహాముఖ్యులఁ గినిసి ♦ ఘోరరణములోఁ
దెరలిచె నరుఁ డని పలుక రత్న♦దీపిక ల్దనరును న
క్షరనభభ్నభస ల్నానసజ ♦ కారభసలు నభర్సననసలు
న్భరసజాగలు భూపతు ల్వీన♦భానువిక్రమయుక్తితోన్. 235

ఉ. ఈసమవృత్తరాజి నుద♦యించువిరామములు న్గణంబులుం
బ్రాసము లెల్లఁ దప్పక న♦మర్చి వచించిన నైదుత్రోవ లై
భాసిలు వృత్తపద్యము ల♦పారము లై విషమాహ్వయంబు లై
వాసికి నెక్కు శిష్టజన♦పాలన దుష్టనిశాటచాలనా. 236

వ. ఇది పంచవిధవృత్తవివేకం బింక వైతాళీయజాతివృత్తంబు లెఱింగించెద. 237

మ. ప్రకటింతు న్ధర దక్షిణాంతికయు నౌ♦పచ్ఛందసంబుం బ్రవ
ర్తక యాపాతలికాపరాంతికలు వైతాళీయము న్జారుహా
సిక ప్రాచ్యంబు నుదీచ్యవృత్తి యనఁగాఁ ♦ జెల్వొందువృత్తంబు లిం
దుకులశ్రేష్ఠ యనేకము ల్గలుగు నం♦దుం గొన్ని వాక్రుచ్చెదన్. 238

క. ఖ్యాతి గనురగడలందును, వైతాళీయాఖ్యవృత్త♦వారములందున్
బీతాంబరగురువునకు, న్రీతిగఁ గృతుల న్లఘువులు♦రెండేసి యగున్. 239

### అందు దక్షిణాంతిక.

ఉరుసాజగ లుండు బేసులన్, సరులం దూకొను సభ్రవంబులున్
దొర లేడిటఁ♦దొమ్మిదింట రా, ధరలోఁ జెన్నగు♦దక్షిణాంతికల్. 240

### ఔపచ్ఛందసము.

ఇమిడి నలము♦లేదు తొమ్మిదింటన్♦సమకూఱు న్యతి♦షడ్లరేఫయంబుల్
సమత న్వసుల♦సహారేఫయంబుల్, క్షమలో నౌప♦చ్ఛందసంబు మిందున్. 241

### ప్రవర్తక.

స్థిర జేసి ను♦దీచ్యవృత్తియున్, బరఁగు న్సర్లను♦ప్రాచ్యవృత్తియున్
గిరిమణిద్యుతి♦కీలితంబుగన్, బరముఁ గొల్వఁ♦బ్రవర్తకాఖ్య మా. 242

### ఆపాతలిక.

లము లాఱు వలున్భగగంబుల్, లము లెనిమిదిటికడన్భగగంబుల్
క్షమ గిరినవ♦క్రాంతులుం దగున్, బ్రమథితముర యా♦పాతలికాఖ్యల్. 243

## పరాంతిక.

ఇలవర్తక♦వృత్తరీతితోఁ, దులయై పాదచ♦తుష్టయంబులన్
బలసినయది♦పద్మనాభ చెన్నలరుం గృతులఁ బ♦రాంతికాఖ్యచే. 244

## వైతాలీయవృత్తము.

ఋతులఘువులు♦రేఫవంబులున్, ధృతిపసులఘువులు♦రేఫనంబులున్
జత సమకొన♦సారసాక్ష పా, లితశుక వైతా♦లీయవృత్తమా 245

## చారుహాసిక.

ప్రథమమునను♦వర్తకాఖ్యవృ, త్తముచందంబున♦ధాత్రి సత్కవుల్
సమకూర్చిన♦శార్ఙ్గకార్ముకా, సమతి న్నిలుసు♦జారుహాసికల్. 246

## ప్రాచ్యవృత్తి.

తొలి నేడిటఁ♦దొమ్మిదంట త్రాం, తులు పదునాలుగు♦దూఱు జేసులం
దులఁ బదాఱు♦తొంగలించు స్వర్లలి న్మాధవ♦ప్రాచ్యవృత్తి యౌ. 247

## ఉదీచ్యవృత్తి.

తమ కిరవగు♦దక్షిణాంతికా, ఖ్యము తేజంబున♦నందగించు మే
లిమికృతులఁగ♦డిందివేలుపా, తిమురు ధ్నాత్రి ను♦దీచ్యవృత్తికల్. 248

వ. ఇది వైతాలీయజాతివృత్తవివేకం బింక మాలికావృత్తంబు లెఱింగించెద. 249

## మాలికావృత్తవివేకము.

తే. మాలికావృత్తము లనంగ♦మఱియు నైదు, దనరు నిరువదియాఱు ఛం♦దముల మించి
యలలయగ్రాహిలయవిభా♦తిలయహారి, గదసహజత్రిభంగియు దండ♦కంబు లనఁగ.

క. ముప్పదితొమ్మిదిమాత్రల, ముప్పదియక్కరములపద♦ములయంఘ్రులు నా
ల్గొప్పయతిప్రాసంబులు, గుప్ప లయగ్రాహి యనఁగఁ♦గొమరొందు హరీ. 251

## లయగ్రాహి.

ఇం బడరఁగా భజస♦నంబులతుదన్భజస♦నంబులపదంపడి భ♦యంబులులయగ్రా
హింబరఁగు ప్రాసవిర♦మంబు నలుమాఱు గుదు♦రంబటుకపీశులు తి♦రంబుగ వచింపన్
నంబరముగా వలసి♦తొంబగలి దానవక♦దంబము సహాయముగఁ♦బంచి త్రిదశుల్దు
గ్ధాంబునిధి ద్రచ్చి యమృ♦తంబు గొనఁ జాలుసమ♦యంబు దొరకించితి ము♦దంబున
ముకుందా. 252

క. ముప్పదితొమ్మిదిమాత్రల, ముప్పదినాల్గు లిపులపద♦ములయంఘ్రులు నా
ల్గొప్ప యతిప్రాసంబులు, గుప్ప లయవిభాతి యనఁగఁ♦గొమరొందు హరీ. 253

## లయవిభాతి.

పెనిమిటులుభార్యలును♦తనయులను గాంచిరటె♦మనమలరదొడ్డతప ♦ మునవలదళస్యం
దనుఁడుమతికోసలియుఁ♦దనకడుపులోపలభు♦వనములఖిలంబునిడుకొనినతోడుత♦ స్నా
మునవినసనద్వయము♦వెనుకనసగంబులును♦జొనిపియతులుంచునెడ♦లనలుమఱు ప్రాసం
బునిలిపి కవీశ్వరులు♦మును లయవిభాతి నిటు♦నినువినుతిసేయుదురు ♦ వనజదళనేత్రా.

క. ముప్పదితొమ్మిదిమాత్రలు, ముప్పదియేడులిఘులపద♦ములయం(ఘ్రులు నా
ల్గొప్ప యతిప్రాసంబులు, గుప్పిన లయహారి యనఁగ ♦ గొమరొందు హరీ. 255

## లయహారి.

నగణములుపదునొకడు♦సగణమునుగురువునిడి♦యుగులన పఱు యతులు♦దగులయహారిన్
బెగడిశతధృతిపరిప♦రిగతులిఁ నెఱయిడినమ♦రిగిరుషతనువుఁబొదివి♦విగిడిచనియంతన్
నిగమములు గొని వెనను♦జగములద్రుమఁబఱచి యొ♦దిగికడపలిజడధి ను♦నిగినభియాతిన్
బెగడుమనొడిసికరిచి♦తెగఁగొసనసురఁగఁగఁ♦డగుహరినఁగసుకవు♦లగణుతిచెలంగున్

క. ఇది నేత్రాంబుధిలమ్ము ను, ప్పదినాలుగుపర్ణములను♦బొదఁ బగుఁ ని
త్పదచాతుర్థికములచే, నొదవుఁ ద్రిభంగి యనువృత్త♦ముర్వరలోనన్. 257

## త్రిభంగివృత్తము.

విసువక సుపలు♦రసఁ బతిపదమున♦హసగగలుమూఁడొకతీరైమతివేరై♦మూఁడొకతీరై
రననగణములు♦ను ససభసగములు♦పొసఁగిన పద్యతిసంగి స్వరణరంగిం జెల్లుఁ ద్రిభంగిన్
మసలెడుప్రజమున♦ముసికిలి మధురసుఁ♦గసికసమృద్ధశుభాంగింపగుభంగిం జేరి త్రిభంగిన్
వెసమనిచినవ♦బిసరుహనయనయ♦ని సభలవేడ్కగురంతున్ వినుతింతున్ నిచ్చలుఁ
గాంతున్. 258

క. ఇదినియమము లేనిమహా, పథమునఁ గాపలసినంత ♦ సకాగ్జిరింపన్
గొదలేక నమరు దండక, ముపథిం ద్రశయాన తావ♦కోత్తమనుతులన్. 259

## దండకము.

విద్వాంసు లెల్లన్ హకారంబె కానీ నకారంబె కానీ సకారంబె కానీ వచిం
పం దగు న్నందుగా నిందుఁ గాదేని యాదిం దకారంబు గల్పించి యామీఁద
నెల్లం దకారంబులే మెండుగా నిచ్చను న్వచ్చునందాఁకనిర్మించి గుర్వంతయుం జేసిన
న్దండకం బంద్రు భక్తానుయాయీ భుజంగేంద్రశాయీ పయస్సత్రకపథ్యాదికస్థాయి
నైర్మల్యతాపింఛగుచ్ఛచ్ఛవిస్వచ్ఛమాయూరపింఛావచూడా సదా పూతబృందాటవీమ
ధ్యరథ్యా సమారాధ్య తథ్యార్భకక్రీడ హేమేక్షణాఖర్వదోర్గర్వసంభూతస్వరోర్వీర

రాభారనిర్వాహకార్థాంగీకృతక్రోడ చంద్రప్రభామండితానేకమార్తాండకోటిప్రతీకాశ నానావిధస్తోకలోకేశ వైకుంఠసంవేశ ఘోషాంగనాలోల కాదంబినీనీల గోపాల బాలా నమస్తే నమస్తే నమః. 260

క. దండిగ నేకపదంబున, నుండెడివిని నాల్గడుగుల ♦ నుండెడివిని వే
దండావన దండకముల, పిండుపు దనరారుఁ జండ♦వృష్ట్యాదికముల్. 261

దండకము. ధూర్తుల్ నకారంబులు న్రెంటిపై సప్తరేఫంబులుం గూర్చినం జండవృష్ట్యాఖ్య మయ్యె న్నకారంబులు న్రెంటిపై నష్టరేఫంబులుం గూర్ప నర్ణాఖ్య మయ్యె న్నకారంబులు న్రెంటిపై రత్నసంఖ్యాకరేఫంబులుం గూర్చిన న్నర్ణవం బయ్యె నోలి న్నకారంబులు న్రెంటిమీఁదం దశఖ్యాతరేఫంబులుం జెప్పినన్ వ్యాళ మయ్యె న్నకారంబులు న్రెంటిపై రుద్రసంఖ్యాకరేఫంబులు న్నిల్ప జీమూత మయ్యె న్నకారంబులు న్రెంటిపై నొప్పపండ్రెండు రేఫంబులుం జెంది లీలాకరం బయ్యెఁ జేర్చి న్నకారంబులు న్రెంటిపై మించు పద్మూఁడు రేఫంబులు న్నంత నుద్దామ మయ్యె న్నకారంబులు న్రెంటిపై రూఢిఁ బద్నాల్గురేఫంబుల న్శంఖ మన్దండకం బయ్యె నీరీతితోడ న్నకారంబులు న్రెంటితర్వాత నేడాదిగాఁ గారకారంబు లొప్పారఁగా నంఘ్రి నొక్కొక్క టెక్కించి కావించినం జండవృష్ట్యాది నానాలసద్దండకంబు ల్విసాళించుఁ గాకుండ నాల్గంఘ్రులుం జేయఁగా వచ్చు నీరీతి నేకోనసాహస్రపర్యంతముం గూర్చి యిచ్ఛావిధిం జెప్పఁగా వచ్చు గాంతంబు గా రాదికాజార శ్రీరుక్మిణీమానచోరా సుదంతాసునాథా కళిందాత్మజానాథవాఃకేళికాసక్తగోపీజనోత్సృష్టవస్త్రాపహారాశుకాస్యోక్తవాక్యామృతాంభోధిచంద్రోదయా సాంద్రదేవా నమస్తే పునస్తేనమః. 262

## జాత్యుపజాతినామములు.

క. జాతులు నుపజాతులు నన, భూతలమున రెండగువిధ♦ములవృత్తంబుల్
జాతులు కందాదులు నుప, జాతులు గీతాదికములు ♦ సరసిజనాభా. 263

సీ. కందభేదము లాఱు ♦ గాక నుత్సాహంబు తరువోజ మధ్యమా♦క్కరలు నైదు
దీపించుమంజరీ ♦ ద్విపదత్రిపదచతుష్పదపంచపాదిష ♦ ట్పదవిధములు
తొమ్మిదివిధముల ♦ తో నొప్పురగడలు కళికలు నుత్కళి♦కలును గూడ
జాతులు నవవిధ ♦ గీతంబులును సీసపత్తకంబును నుప♦జాతు లయ్యె
తే. ననుచు నన్నయభట్టు భీ♦మనయుఁ బెద్ద
సచివుఁడును మూర్తి తాతనో♦జ్జయు ననంత
మంత్రియునుఁ దిమ్మరాజు ని♦మ్మాడిక్కుఁ జెప్పి
దండముగఁ దాము చేసిన♦ఛందములను. 264

## జాత్యుపజాతినిరూపణము.

క. గురులఘువులలో నెయ్యది
మురసంహార ప్రథమపాద♦ముఖమున నిలుచున్
ధర నుపజాతులు దక్కఁగఁ,
బరఁగ నిలుచు నవియె నాల్గు♦పదముల మొదలన్. 265

మ. ధరణిన్ జాతుల కాదివర్ణ మొకఁడే♦తప్పంగరా దెల్లెడన్
హరి తజ్జాతిగణంబులైన సరి యి♦ట్టట్టైనఁ గావచ్చు మం
దరధారీ యుపజాతులం బ్రథమవ♦ర్ణంబు న్యథేచ్ఛంబుగా
సొరిదిం జెప్పఁగ వచ్చుఁ బ్రాసములు ని♦ల్చు న్వర్ణకై యొక్కచోన్. 266

క. తెలియఁగ వినుమీ కామే, పలినామగ్రామధామ ♦ ప్రస్తుతపద్యం
బులు గీతకందసీసా, దులు విరతిగణనియమముల♦తో వివరింతున్. 267

క. గురులఘువుల పేరిటివా, క్షరములు నష్టగణనామ♦కము లగులిపులున్
సురరిపుగర్వతమోభా, స్కర దీర్ఘము లైన రెండు♦గా నెన్నఁ దగున్. 268

## కందషట్కాభిధానంబులు.

గీ. పరఁగఁ గందము పథ్యయు♦మరి విపులయుఁ
జపలయును ముఖచపలయు♦ జఘనచపల
యనఁగ గందపద్యంబు లీ♦యాఱువిధము
లఖిలసుకవికృతులలోన ♦ నలరుచుండు. 269

సీ. నలగగభజనగ♦ణంబు లేను నై కాని కందంబునకు నొండు♦గణము సొరదు
వీటిలోపల నొక♦మూఁటిచే వడి లేనిహీనపాదము ముందుఁ ♦ గానఁబడును
దరువాత దీర్ఘపా♦దము పంచగణములఁ దగుదాని మూఁడవ♦తావునందు
నలజలు దక్కంగఁ♦గలయ వామీఁద నే యతి దాఁకునిజపదా♦ద్యక్షరంబు

తే. తుదిని గాసలు దక్కంగఁ ♦ గదియ దొకటి, కొంచెపడుగులబేసుల ♦ గొప్పకాల
సరుల జగణంబు గూడదీ♦చరణయుగము, భువిని సగమయ్యె రెట్టింపఁ♦బూర్ణమయ్యె.

వ. ఇది సమస్తప్రబంధములందుఁ జెప్పెడుసహజకందపద్యలక్షణము. 271

## పథ్య.

క. ధరలోఁ బథ్యాకందము, హరి యగు నాఱవయెడ నల ♦ మాటిటిపై
విరతియుఁ గూడఁగ మూఁటను, నెరయుఁ జతుర్గణములు గను ♦ నిలిచినచోన్. 272

## విపుల.

క్షమ బేసికాలు నముపా, దములోఁ జౌర శబ్ద మొకటి ♦ తనరింపన్
నమధికపథ్యాకందము, గమనిక విపుల యన నలరు ♦ కంద మగున్. 273

చపల.

సమపాదములమొదల జగ, ణముం గడయుదుగునను ద్విగ♦ణలఘువుపై
సమకొను యతి యాఱవయది, లమా ముకుంద చప♦లకు నమరున్. 274

ముఖచపల.

క. స్థిరఁ జపలాకందమువై, ఖరరిపు మొదలియడుగు చెప్పఁ♦గఁ గవులు పె
ట్టిరి ముఖచపల యనెడుపే, రిరదగ వైసంత వరద ♦ యఘజైత్రా. 275

జఘనచపలాకందము.

క్షమఁ బథ్యరీతిఁ బూర్వా, ర్ధము చపలాకందముక్రియఁ ♦ దగు నపరా
ర్ధము జఘనచపలకు ముకుం, ద ప్రసూనసమరాళి ♦ దాశార్హా. 276

ఉత్సాహలక్షణము.

ఈహ మీఱ సూర్యగణము♦లేడు గాంతి మైన ను
త్సాహవృత్త మనఁగఁ గృతులఁ ♦ జాగుచుండు సత్కృపా
వ్యూహనుతులు గాంచి కృష్ణుఁ ♦ డోడెను కాళ్లు వట్టి పెన్
ద్రోహి చావు మనుచు శిరముఁ ♦ ద్రొచ్చెఁ గాళ్ల మీఁదు గాన్. 277

తరుస్రాజ.

శతమఖత్రితయంబు ♦ జలజాప్తుఁ డొకఁడు శతమఖత్రయిమీఁదఁ ♦ జను విశ్రమంబు
ప్రతిభ నీయడుగు లొ♦ప్పఁగ రెండుగూర్పఁ బ్రతిమీఱ నొక్కొక్క♦పాద మై తనరుఁ
జతురంఘ్రు లీరీతి♦జత గూర్చు సుకవి చతురవాచాస్పదా♦జలజాక్షనుతులఁ
గృతులందుఁ దరువోజ♦నీయోజ నెసఁగఁ గృతికృత్యుఁడై చెప్ప♦కీర్తి నెల్లసభల.

పంచవిధాక్కరంబు లెట్టివనిన.

క. మధుదమన పురందరధా, మధిసంద్రగణాళిచే క్ష♦మ మహామధ్యా
మధురాంతరాల్పపూర్వ, గ్రథితాక్కర లైదు వనరు♦గ్రంథములందున్. 279

మహాక్కర.

సూరుఁ డొకఁడును మున్నుగాఁ దర్వాత ♦ సుత్రాము లేవురు పిఱుఁద నొక్క
తారకేశుండుజత యైన నిట్టిస♦ప్తగణంబు లొక్కపాదంబునకుఁ
జేసు రెండవచోట నాలవచోటఁ ♦ జిత్రభానుగణంబు గదియుమండు
నోరసిలు నాలవగణంబుపై శ్రాంతి ♦ యుత్పలాంగ మహాక్కరంబునకు. 280

మధ్యాక్కర.

మునుపుగాఁ బ్రాసంబు గూర్చి♦మూఁటిపై విరమంబు నిల్పి
చన నింద్రయుగళంబుమీఁద ♦ జలజాప్తు నొక్కనిఁ జేర్చి

యినుమడించిన నాలుగణము ◆ లెనసిన నొక్కపాదంబు దనర
వక్కాణించినంతఁ ◆ దగు నిట్లు మధ్యాక్కరంబు 281

మధురాక్కర.

మురనిశాటేంద్రసంహార ◆ మూఁటిపై విరతు లుంచి
తరణిశక్రత్రయంబు సు◆ధామయూఖునితోఁ గూర్చి
వరుసతో నేనుగణముల◆పాద మొక్కటి యొనర్చి
దొరలఁ జెప్పిన నొప్పుఁ గృ◆తుల మధురాక్కరంబు. 282

అంతరాక్కర.

భామఁ డిద్ద ఱాదిత్య ◆ పతులు చంద్రుండు
పూని నాలు గగుచరణ◆ములకుఁ ద్రిగణాంత
మైనవర్ణబు విరతి◆నంతరాక్కరంబు
భానుశీతాంశునేత్ర ◆ పద్మాకళత్ర. 283

అల్పాక్కర.

విరమంబు రెంటిపై◆వి స్తరిల్లు, సురపు లిద్దఱు నొక్క◆సోముండు రాఁ
జరణ మీమూఁటిచే◆సాగి యొప్పు, హరిపపర్యంక యు◆ల్పాక్కరంబు. 284

మఱియు మంజరి.

తుదమొదళ్లను నంటి◆దూఁకు శబ్దంబు, వర్జించి యతి మాఱు◆ప్రాసంబు లిడక
ప్రాసంబు లేనిద్వి◆పద యై చెలంగఁ, బ్రాసంబుతుదలందుఁ◆బదిలంబు చేసి
సాగింపఁ గాఁ జాల◆సత్కవీశ్వరులు. మోదంబు పెంపార◆భూమిలోపలను
బద్మాక్షుఁ డెపుడు చే◆పట్టు మంజరుల, చందాన నలరారు◆జగతి మంజరులు. 285

ద్విపద.

సురపతిత్రితయంబు◆సూర్యుఁ డొక్కండు
విరమంబు రెంటిపై◆ వెలయు నొక్కటికి
క్షితిఁ దగ నీరెంటి ◆ చే నొప్పు ద్విపద
విరతి లేక చెప్పిన ◆ మే లంద్రు కవులు. 286

త్రిపద.

తొలుతను నల్వు రిం◆ద్రులు రెంట మూఁటను
బలభిద్ద్వయంబును రవియు, వళి లేక నలరారుఁ ద్రిపద. 287

చతుష్పద.

జలజాసనవిశ్రమ ◆ సంయుక్త మై, లలి షోడశమిత◆లఘువులతోడన్
గలసి చతుష్పద◆గతులను ధరలోన్, జెలు వగుఁ జౌపద ◆ సేవకసులభా. 288

## వితాళచతుష్పద.

భానుయుగము పై ♦ పయి నవల నిం, పూన మణివిరతి ♦ నొంది ధరలోఁ
జా నలరుఁ జతు♦ష్పదవితాళా, ఖ్యానమున వినా♦యకతురంగా. 289

## కర్ణాటచతుష్పద.

మొగిఁ బంచలఘుగణం ♦ బులు మూఁడు రవియుఁ
దగులంగఁ బ్రాసంబు♦దాఁక రెంటేపయి
నగును వళి కర్ణాట♦కాఖ్యచౌపద కె
సఁగుఁ గృతుల సత్కవుల♦సమ్మతముతోడ. 290

## పంచపద.

క. ఆది సమవృత్తములలో, నైదంఘ్రుల నెద్ది యైన నార్యులు పలుకన్
బాదుకొని కృతులలోపల, నాదరమునఁ బంచపాది♦యనఁగా నలరున్. 291

ఉ. ధన్య సుశీల యన్వనిత ♦ తత్పరత న్నదియొద్దనుందు స
త్కన్యలు సేయుసువ్రతము ♦ తానును వేడుక నాచరించి స
న్మాన్యత గట్టినట్టినవ♦మండితతోర మసూయ చేసి పె
న్దైన్యము నొంది కానల వి♦ధాతృకృతంబున సంచరించు కాం
డిన్యమహామునీశ్వరుఁ గ♦డిందిగఁ బ్రోచినరుక్మిణీశ్వరా. 292

## షట్పద.

ప్రాసము లుమ్మాఱు ♦ వాసవు లార్గురి♦పై సుధా దీధితితో నిర్యతి
భాసిల్లఁగాఁ బాద ♦ మీసూటితో నాల్గుఁ ♦ జేసిన కృతులందు షట్పదాఖ్య. 293

## నవవిధరగడలు.

వ. మఱియు వైతాళీయభేదంబు లైనరగడ లనేకంబులు గల వందుఁ బ్రసిద్ధంబు లైన హయప్రచారాదినవవిధంబులు ప్రబంధంబుల వర్తిల్లు నవి యెయ్యవి యనిన.

క. నరసఖ హయప్రచారము, వసుసఁ దురగవల్గనము వి♦జయమంగళమున్ 294
ద్విరదగతి విజయభద్ర మ, ధురహరి హరిణప్లుతగతులు♦దొరలుం గృతులన్. 295

క. ఆద్యంతప్రాసంబు ల, భేద్యంబులు రెంటరెంటఁ ♦ బెనఁచి పదంబుల్
హృద్యంబుగఁ గూర్చిన నన, వద్యంబులు రగడ లెల్ల ♦ వాలుం గృతులన్. 296

క. కొద లేని నైపుణులఁ జౌ, పదచే నుత్సాహవృత్త♦పదయుగ్మముచేఁ
దుద వాదిని ప్రాసంబుల, వదలక విరచింప వలయుఁ ♦ బ్రాజ్ఞులు రగడల్. 297

## హయప్రచారము.

ఋతువిరామ • మినులు నల్వ, రతుక నొక్క•యంఘ్రి చెల్వ
దనర హయతఁ • దార్ఢ్యుఁ డంచు, ముని శుకాది•మునులు పొగడ
జను హయప్ర•చారరగడ. 298

## తురగవల్గనము.

ఇరవుల న్హయప్రచార • మినుమడించి కృతులఁ జెప్ప
దురు విమూరితాగ్నివరణ • తురగవల్గనాఖ్య మెప్ప. 299

## విజయమంగళము.

తురగవల్గనంబు రెంటి•తోడ విజయమంగళంబు
ఘూర్తకంసతూలదహన • తుహినహీరసదృశకీర్తి
పరఁగ దుగ్ధసింధుమధ్య•భాసురాంతరీపవర్తి
వారివాహసదృశమూర్తి • భక్తజనహృదబ్జపూర్తి. 300

## ద్విరదగతి.

కర మొప్పఁ బంచలఘు•గణచతుష్టయముచే
విరమంబు రెంటిపై • ద్విరదగతి పేరిచే. 301

## విజయభద్రము.

ద్విరదగతి రెట్టింప • విజయభద్రము చెల్లు
విబుధపూజితపాద • వేదసన్నుతనామ
దరచక్రకార్ముకగ•దాఖడ్గధారణా•తాపింఛసమగాత్ర • దళితదైత్యస్తోమ. 302

## మధురగతి.

నాలుగుమాత్రలు • నాటినగణములు, నాలుగు రెంటికి • నలి విరమణములు
గలసి మధురగతి•కనలును జగణము, తొలఁగిన ధృతకౌ•స్తుభ కవిరమణము. 303

## హరిగతి.

నలసభగగములలోపల నేదై • నను నెనిమిది నాల్గిటిపై విరమము
గలసిన హరిగతి చెలు వగుఁ గృతులం • గవివరు లౌ నని చెప్పిననియమము. 304

## హరిణగతి.

నరహరి పదియు • నాలుగులఘులు, కరియతి హరిణ•గతికి నెళవులు. 305

## వృషభగతి.

ఇరువదియొనిమిది లఘువులు పది♦యేనిట విశ్రాంతియుఁ గూర్చిన
నిర వగు వృషగతి పద్మాధిప ♦ యిది విను మాదరమున ముదమున. 306

## యక్షగానలక్షణము.

సీ. తుద నేడులఘువులు♦తొలఁగించి చదివినఁ ద్రిపుటకు వృషభగ♦తిపదయుగము
లలిఁ గడపల నొక్క♦లఘువు మానిన జంపె మనుద్విరదగతిని♦ మపదయుగము
గురు తగురచ్చెర ♦ కుఁ దురగ వల్గనా♦హ్వయ మేక తాళియా♦వ ధురగతిక
నంఘ్రి కిర్వదనాలు ♦ గటతాళిమున మాత్ర లోలి విశ్రాంతి ప♦ద్యాలుగింటఁ
తే. దెలియ నర్ధంబు నర్ధచం♦ద్రికలు వీటి, యక్షగాన ప్రబంధంబు♦లతుక వచ్చు
రగడభేదంబు లివి యంద్రు ♦ రసఁ గవీంద్రు, లవితనిజసేవకస్తోమ యం♦ఘ్రిధామ.307

## ఉదాహరణలక్షణము.

సీ. సప్తవిభక్తులు ♦ సంబోధనంబును గూడ నెన్మిదివిభ♦క్తులు క్రమమునఁ
బతిపేరు దొరలంగఁ ♦ బద్య మొక్కటిఁ జెప్పి రగడభేదములు మా♦ర్గములఁ గాఁగఁ
గళికలు నెనిమిది ♦ దళములు గావించి దానిలో సగము నుత్క♦లికఁ జేసి
యది యొక్కసమసనం ♦ బయ్యెడు దళము లెన్మిదిఁ గూర్చి వాసికిఁ ♦ దుదవిభక్తి
తే. బయలు పఱచి కట్టకడను ♦ బద్య మొకటి, పలుక వలయును సార్వవి♦భక్తికముగ
నిర్వదాఱుపద్యములందు ♦ నిడీన ధాత్రి, నిది యుదాహరణ మటండ్రు ♦ రద్ధచరిత.308
సీ. సంబోధనమునకు ♦ సరసాళి జయపతి ప్రథమకు వాణి వి♦రావళియును
శ్రుతి ద్వితీయకు ఝుట ♦ కీర్తిమతియుఁ దృతీయకుఁ గీర్తి సుభగయు ♦ నటఁ జతుర్థి
కిని దేవలాభిని♦యును భోగమాలిని పంచమికి నెనంగు♦పాణియును గ
శావతి షష్ఠియు ♦ లలిత కాంతిమతియు సప్తమికిని ఘోణి ♦ సత్కమలయు
తే. నాదిసూక్తులనామధే♦యములు వెనుకఁ, బలికినది వేల్పు లష్టవి♦భక్తులకును
వారుతమశక్తి కొలఁదిని ♦ వ్రాలుఫలము, లిత్తు నాయకద్వయమున ♦ కిందిరేశ. 309
సీ. సంబుద్ధి యెడలించి ♦ సప్తవిభక్తులు పలికిన భక్తిస♦ద్దలి యనంగ
సంబుద్ధితోఁ గూడ ♦ సప్తవిభక్తులు పలుక నొప్పారు బం♦ద్దలి యనంగ
సంబుద్ధితోడ విం♦షమవిభక్తులతోడఁ బలికినకృతియు విం♦ద్దలి యనంగఁ
గళిక లుత్కళికలు ♦ గమకింపఁ బలికినకావ్యంబు నుత్ఫుల్ల♦కంబు ననఁగ
తే. నవవిఁ జాటుప్రబంధంబు♦లందు మిగుల, నాటుకొని యొప్పచుండు నీ♦నాల్గుదెగలుఁ
గానఁబడు నుదాహరణము ♦ ల్గానలోల, కామెపల్లీశ వల్లవీ♦కామ కృష్ణ. 310

ఉ. శ్రీవనితాననాథుఁడు వం•శీకృతభక్తమనోంబుజుండు వి
శ్వావసుఁ డుగ్రసేనుఁ డురు•వైద్యుఁ డజేయుఁ డగణ్యసద్గుణ
ప్రావృతభూషణోజ్జ్వలుఁ డ•హఃపతికోటిమరీచి భద్రదం
తావళనాయకావనుఁ డు•దారుఁడు కృష్ణుఁడు మమ్ముఁ బ్రోవుతన్. 311

కళిక.

మఱియు దేవకీశౌరసేఁకు•మారనిర్మలరత్నరాజము
కఱకుటసురల నెల్లఁ దారుణ•కదనధారుణి దునుము తేజము
బలిమి నందనవనములోపలి•పారిజాతము ధరకుఁ దెచ్చెను
గొలఁది మీఱినసమ్మదంబునఁ • గుండలంబులు తల్లి కిచ్చెను
జెలఁగి నరునకు సూతకృత్యము • చేసి కౌరవులఁ బరిమార్చెను
దలఁపు మఱువనిదాసచయములఁ • దవిలి తిరుగనిముక్తిఁ జేర్చెను
వెలఁదికొఱకును బాణుచేతులు • వేయు నఱికినవిక్రమోగ్రుఁడు
జలదములజిగి దెగడునొడలున • జానుమీఱెడుశుభసమగ్రుఁడు. 312

ఉత్కళిక.

కమలనేత్రునిరాక కోయుచు • యమునయొడ్డునఁ దపము సేయుచు
నున్న కాంతను జూచి రయమున • నున్నసుద్ది వచించి ప్రియమున
నరుఁడు గూర్చినమిత్రునానతి • కరము పట్టెడుదానిఁ దానతి
విదళితాసురసార్వభౌముఁడు • యదుకులాంబుధిపూర్ణసోముఁడు. 313

ఉ. మానవులార రోగములు • మానును లేములు లేవు సంపదల్
జానగు దుఃఖము ల్దొలఁగు • జాఱు నఘంబులు మందబుద్ధులై
దీనత నొంద నేటికి స•తిస్థిరభక్తిని గొల్వుఁడీ పరా
ధీనులు గాక మీరు వసు•దేవకుమారకు ముక్తికోసమై. 314

కళిక.

మఱియు వ్రేతల నెల్ల • మరులుకొల్పినవానిఁ
దాళవృక్షము లెల్ల • ధరణిఁ గూల్చినవాని
గాలిరక్కసుఁ జావఁ • గాలఁ దన్నినవాని
లీలఁ గొల్తునుగడిఁది లేమిఁ బాపెడివాని. 315

ఉత్కళిక.

మందుపావకుఁ గొల్చి • ఖాండవాహుతిఁ దేల్చి
పార్థివేశ్వరుఁ గాంచి • పార్థునక్కడ నుంచి

దారకుం డమరించి ♦ చేరఁ దెచ్చినమంచి
యరద మెక్కక పూని ♦ పురికి వచ్చినవాని. 316

చ. పులసిల నేల మానవుల♦పుట్టువు పావన మయ్యె నెప్పుడున్
గళవళ మేల రోగము ల♦కాలగతిం గడపట్టు నీతిబా
ధలును దరిద్రతావ్యథలు ♦ దవ్వులకే చను వాంఛితార్థముల్
గలుగు నమేయుచేతఁ గమ♦లాధవుచే వటపత్రశాయిచేన్. 317

కళిక.

మఱియు బ్రహ్మమాయఁ గెల్చి ♦ మసలుమంత్రవాదిచేత
నెఱిఁగి సాంభకునకు వరము ♦ లిచ్చి మెఱయుమోదిచేత
మృతతనయుని మరల గురున ♦ కిచ్చినట్టియమృతుచేత
నతులరాసకేళి సలిపి♦నట్టిగూఢనటునిచేతఁ
బిండి రుబ్బునాతిమోము ♦ పెరుగు దుడుచుకొంటెచేత
మండుచున్నకారుచిచ్చు ♦ మరిగి త్రావునమరుచేత
నెలుఁగుతోడఁ బోరి మణియు ♦ నింతిఁ గొనినయజుచేతఁ
వెలయఁ దులసిపూసపేరు ♦ వేసికొనినజోగిచేత. 318

ఉత్కళిక.

గట్టిగళరపంజరంబు ♦ గట్టఁ బలఁచి వేగిరంబు
చవుటికడలిచెంతఁ జేరి ♦ పవనతనయుతోడఁ బోరి
తన్నుఁ జేరినంత వచ్చి ♦ చెన్ను గెలుపు నరున కిచ్చి
మహిమ మెఱయుకృష్ణుచేత♦మిహిరకోటిదీప్తుచేత. 319

శా. ఓలంబాసకు నేకమత్సరములో ♦ నుప్పొంగి పెక్కఁడులు
ల్లీలాకారమునం గొలంకునడుమ ♦ న్నిట్టాడునక్రంబుతోఁ
జాలం గయ్యము చేసి చిక్కినమద♦స్తంబేరమస్వామికై
కేలం బట్టి నిమిర్చినట్టిహరికై ♦ కృష్ణాంబుభృన్మూర్తికై. 320

కళిక.

మఱియును గౌమోదకియును ఖడ్గము ♦ మణియును శంఖముఁ బట్టినహరికై
మెఱయఁగ విద్యుచ్చేలముఁ దాల్చిన ♦ మేలఁ గెడుదధికణపరిదిగ్ధునకై
తెలుచం గదిసినమల్లుర నిరువురఁ ♦ బిడికిటఁ బొడిచినబలియుల్లునకై
వెలయఁగ యమునానదిలోఁ గాళియ♦విషధరుఁ దోలినయదుసింహునకై
విజయునిరథసారథి యై గురునృప♦భీష్మాదులఁ గెలిచినభూపతికై

గఱిగా యవనాభిధు ముచుకుందునిఁ • గనుదృష్టినిఁ జంపినశ్రీపతికై
బలువిడి దేవకితండ్రిని మధురకుఁ • బట్టము గట్టినగోవిందునకై
గెల దాల్చినవైఖరి గోవర్ధన•గిరి మోఁచినమహానందునకై. 321

ఉత్కళిక.

తొలిపుట్టువునోముఫలంబునకే, బలువిడి నగుపేదఱికంబునకే
సరి కొందల మందుచుఁ బైనంబై, పురికిం బరమానందమునం బై
కొని యుబ్బుచు వచ్చి కలిమిపనికిం, గని యటుకు లొసంగినబాపనికి
న్గలి మిచ్చినబాలస్నేహునకై, కలుములచే నేలినకృష్ణునకై. 322

మ. పురిటింటం బసిబిడ్డచందమున వా•పోవంగ నాఁ డాత్మలో
మురు వొప్ప న్విషదుగ్ధయుక్కుచ యై • ముద్దాడురాకాసిగు
ర్తెశేఁ గిష్టంబుగఁ బాలు ద్రావుమిష చే • నిర్వైనకాలంబునన్
ధరణిం గూల్చిననందపుత్రువలనం • దార్కాణ ధర్మస్థితుల్. 323

కళిక.

మఱియు గీతామృతస•మగ్రసింధునివలన, వఱలు భవపటుతిమిర•వనజబంధునివలన
బొంకు లెయ్యెడ లేని•భూరిసత్యునివలన, జంకు లెన్నఁడు లేని•సమరనిత్యునివలన
ఖేదము ల్బెడబాపు•కేళిమర్దనువలన, నాదికారణమూర్తి • యగుజనార్దనువలనఁ
గాన రానిపదముల•గాముపానుపువలనఁ, బూని గోత్రాలికిఁ • బుట్టుకానుపువలన.

ఉత్కళిక.

తనుఁ బిల్వ మిగులఁ గూర • దిని పాక మింపారఁ
జేసి ద్రౌపదిచేత • నాస దీరఁగ మేఁత
యడిగినమునీశులకు • నిడఁ గల్గుదాసులకుఁ
గల్పించువారివలనఁ • గల్పస్థాయివలన. 325

శా. కారాగారమునుండి వెల్వడి భుజం•గస్వామి సుచ్ఛత్ర మై
పై రాఁ దాష్టఁడు వాకిలు ద్దెఱువ నం•భస్తోమముల్ మీఱి శ్రీ
సూరోద్భూతి పథం బొసంగఁ దనుఁ గొం•చుం దండ్రి యేతెంచి చె
ల్వారం బల్లెను నిల్పఁ బొల్చువారికి • న్వాలార నేత్రమొక్కెదన్. 326

కళిక.

మఱియుఁ బెఱయు నెఱయు నుతియు•మధునిఁ గూల్చినట్టివారికి
నఱిమి తఱిమి చఱిమి నుఱుముఱు•నగ్రుఁ గెల్చినవితకరకిఁ
గఱచి చఱచి యఱచి పఱచుఁ • గపినిఁ జంపినచ్యుతునకు

మఱిగి తిరిగి విఱిగి యొరగు • మద్దులీడ్చినయమితునకు
సరలి కెరలి వరలి మరలి • సాళ్వుఁ జంపినక్షురునకు
గరిమ మెఱిమె యెఱిమి నెఱిమి • కా మెపల్లిమందిరునకు
నయముఁ బ్రియము రయము జయము • నరుని కిడినకేశవునకు
వ్యయము భయము లయము క్షయము • వైరి కొసఁగుమాధవునకు. 327

ఉత్కళిక.

గొల్ల లెల్లఁ దల్లడిల్లఁ • బెల్లుజల్లు లల్లి త్రాళ్ల
సోనవాన మాన పూని • కాన రానికానఁబోన
నూఁచి లోచి నోచి మోఁచి • ద్రోచినట్టివామనునకు. 328

మ. పృథులావంతివరస్వయంవరమున • న్విందానువిందాదులన్
బ్రథనక్షోణిని గెల్చి సద్గుణ సుభ • ద్ర న్భద్రఁ దోకొంచు వ
చ్చి ధరాధీశుననుజ్ఞ చే ననలసా • క్షీకంబు గృహోక్త్యుక్తన
ద్విధిఁ బెండ్లాడినకృష్ణునందు నిలిచె • న్దీర్ఘప్రతాపోన్నతుల్. 329

కళిక.

మఱియు నుగ్రసేనా • మాత్యునందు, నెఱి మీఱు లయకాల • నిత్యునందు
విమరార్చితపదార • విందునందు, విదళితఘోరారి • బృందునందు
నాభిజవప్త్రిప • హారునందు, బలిపట్టణద్వార • పాలునందు
జలగాదిదళితనూ • చ్ఛాదునందు. 330

ఉత్కళిక.

సజ్జరాగంబు, రజ్జనాగంబు, కంధియోగంబు, మందరాగంబు
రాపుతో నూచి, వీఁపుతో మోఁచి, వెలయుహరియందు, జలజాక్షునందు. 331

ఉ. ధర్మజుఁ డంపినం జరిగి • దంతిపురంబున నాంబికేయుతో
ధర్మముఁ జెప్పి దుష్కృతుల • డగ్గఱ శాంతనవాదిసజ్జనుల్
నిర్మలచిత్తు లెల్లఁ గను • నేరుపున న్సభఁ దాల్చినట్టిని
న్నర్మవహాకృతిం దలఁతు • నాదుమనంబున సందనందనా. 332

కళిక.

మఱియు జగన్మోహన • మాయఁ దాల్చినఁజాల, జెలువుమితిఱి ద్రౌపదికిఁ • జీరలిచ్చినకాల
సఖులతో నదిలోనఁ • జల్లి గుడిచినబాల, విఖనసుం డెదలోన • వేఁ దలిర్చినలోల
నరుతేరినొగలపై • నాట్యమాడినవీర, నరకుఁగొని భీష్మపైఁ • జక్ర మెత్తినశూర
తరిని సద్గురుసుతుల • దాపరించినసదయ, పెరిమెనాగపురంబు • పెకలించినవిజయ.

### ఉత్కళిక.

గురుభీష్మరాధేయు ♦ లురుజన్యమున నేయు
శరవహ్నిఁ బయ లెక్కి ♦ యరద మెల్లను నెక్కి
తరు గాల్చునెడ పాండు♦తనయుఁ లేగురి మెండు
బ్రతుకఁ జేసినపుణ్యా♦వితత దీనశరణ్యా. 334

శా. నీ వొక్కండవు నిన్ను నమ్మి కొలుతు ♦ న్నీచే సుఖం బబ్బె నీ
కై వేపండ మొనర్తు నీవలన ని♦ష్టావాప్తి చేకూఱె నీ
కే విశ్వాసముఁ జేర్తు నింక మదిలో ♦ హెచ్చయ్యె నీయందు నా
కై వారంబులు శౌరసేనతనయా ♦ కామేపలీవల్లభా. 335

ఉ. నామన విచ్చగింపు మిటు♦నన్నయభట్టకృతాంధ్రశబ్దచిం
తామణికల్పనోక్తికల♦నాచతురోపమ ముల్లసిల్ల ని
చ్చామతి నర్పణంబుగ నొ♦సంగితిఁ గామెపలీశ నీకు నై
రామయ మైతగ న్భవదు ♦ దాహరణంబు జగత్ప్రసిద్ధిగాన్. 336

వ. సీసంబు లనునవి సమవిషమంబుల రెండుదెఱంగు లయ్యె వానివిశేషంబు లెట్టి వనిన.

### సీసమాలిక.

యతి నైనఁ బ్రాసంబు ♦ నం దైన రెంటితోఁ జెప్పిరేనియు సమ ♦ సీస మగును
నియమము లీసుపై ♦ నిలిపిన సీసంబు లాఱుదెఱంగు లై ♦ యతిశయిల్లు
నెనిమిదంఘ్రులఁ బ్రాస ♦ మెక్కింప విల్లకై సర్వతఃప్రాససీ♦సం బనంగఁ
బ్రాస మాఱంఘ్రులఁ ♦ బదిలంబు గావింప నక్కిలిప్రాససీ ♦ సాఖ్య మనఁగ
నాది నేవడి నిల్పి ♦ రావడే పద మెల్లఁ జేయ నయ్యాదివడి♦సీస మనఁగఁ
బదఖండములయందుఁ ♦ బ్రత్యేకయతులు గా స్థిర నవకలివడి ♦ సీస మనఁగఁ
గుదురుగా నఃత్ప్రాస ♦ తుదయందు గీతంబు చెప్పిన విషమాఖ్య ♦ సీస మనఁగఁ
గడ వెల్ల లఘువులే ♦ కల్పించి రెద్దాన సరవి సర్వలఘుసీ♦సంబు ననఁగఁ
తే. సప్తవిధము లివియ శబ్ద♦శాసనుండు, పంచమామ్నాయఫక్కిలోఁ ♦ బల్కెఁ గాని
కడమకవు లాఱు సీసము ♦ ల్విడిచిపెట్టి, చెలఁగి సమసీసపద్యమే ♦ చెప్పినారు. 338

### అందు సీసలక్షణ మెట్టి దనిన,

క. సురపతులార్గురిపై భా, స్కరు లిరువురు గూడ నొక్క ♦ చరణము పొల్చుం
బరఁగు నవి నాలుగడుగుల, విరమముపై రెంట రెంట ♦ వెలయఁగ వలయున్. 339

క. వానఁ జరణములు నాలుగు, చేసి తుదిని గీత మొకటి ♦ చెప్పఁగ నయ్యెన్
సీసము తంగెడదేశవి, భాసురశుభ ఖేల కామె♦పలిగోపాలా. 340

## సమసీసము.

బ్రతికించె నెవ్వాఁడు ♦ మృతగురుతనయుని మెలఁత వేఁడిన మెచ్చి ♦ మేలు చేసెఁ
బోషించె నెవ్వాఁడు ♦ పొదివినదారుణాపద లెల్లఁ దొలఁగించి ♦ పాండుసుతుల
వెడలించె నెవ్వాఁడు ♦ వెడపాడుబావిలో నూసరవెల్లి యై ♦ యున్ననృగుని
మర్దించె నెవ్వాఁడు ♦ మానలంబుగ వృష్ణియదుభోజసైన్యాంధ ♦ కాదినృపుల
తే. ద్రేల్చె నేనాఁడు ఖాండవ ♦ విపిన మెల్ల, జాతవేదోత్థవిలసిత ♦ జ్వాలమీఁద
నతనిఁ గీర్తింతు మదిలోన ♦ ననుదినంబు, ననఁగ నలరారు సమసీస ♦ మఖిలకృతుల.

## సర్వతఃప్రాససీసము.

వేదండవరదుండు ♦ వేధోండగాంగుండు కాదేనశయనుండు ♦ యాదవేంద్రుఁ
డాదిత్యవంద్యుండు ♦ నాదాసనసులభుండు వేదాంతవేద్యుండు ♦ కాదనీశుఁ
డాదితేయుఁడు విందు ♦ నాదకళాతీతుఁ డాదిత్యకులజుండు ♦ బాధితారి
మేదినీశ్రీకుండు ♦ భూధరగాత్రుండు శ్రీదమిత్రసఖుండు ♦ ద్వాదశాత్ముఁ
తే. డాదిదేవుఁ డాశ్రితగంధ ♦ మాదనుండు, చేదిసౌంభకవైదర్భ ♦ సూదనుండు
మేదురమురళినాదవి ♦ నోదుఁ డనుచుఁ, జెప్పినను సర్వతఃప్రాస ♦ సీస మగును. 342

## అక్కలి ప్రాససీసము.

శిక్షించె నెవ్వాఁడు ♦ చేటుకై సభలోనఁ జెనుమాట లాడిన ♦ చేదివిభుని
రక్షించె నెవ్వాఁడు ♦ ద్రోణిబాణముచేతఁ జిక్కకుండఁగఁ బరి ♦ క్షిన్నృపాలు
భక్షించె నెవ్వాఁడు ♦ సర్వభాకృతిచేత నాభీరు లర్పించు ♦ నారగింపు
వీక్షించె నెవ్వాఁడు ♦ వేడ్కతో సేవకుల్ బ్రతుకునట్లుగఁ గృపా ♦ పాంగదృష్టి
తే. దాక్షిణాత్యుని సౌంభక ♦ ధారుణీశుఁ, జంపె నెవ్వాఁడు పోరులో ♦ సాహసమునఁ
బక్షిరాజతురంగుఁ డే ♦ వ్వాఁ డనంగఁ, జెలఁగుచుండు వృత్తప్రాస ♦ సీనము లిల. 343

## వడిసీసము.

విజయసారథిఁ గాని ♦ వినుతింపఁగా నొల్లఁ గిరివాహకునిఁ గాని ♦ కీర్తిసేయ
యాదవేంద్రునిఁ గాని ♦ యభినుతింపఁగ నొల్ల మధుసూదనునిఁ గాని ♦ మదిని నిల్పఁ
బద్మనాభునిఁ గాని ♦ ప్రణుతింపఁగా నొల్లఁ బాకీనపతిఁ గాని ♦ ప్రస్తుతింప
బాణసంహారుఁ గాని ♦ భజియింపఁగా నొల్లఁ బీతాంబరునిఁ గాని ♦ ప్రీతిఁ దలఁప
తే. నవితవేదండపతిఁ గాని ♦ యనుసరింప, ననుచు నినుఁ గూర్చి యనురక్తి ♦ నాత్మ నెపుడు
పొగడుసత్కవివ్రజములఁ ♦ బ్రోచి తనఁగఁ, దనరు వడిసీసభేదంబు ♦ తాళభేది. 344

## అవకలివడిసీసము.

సామాజికాహిత ♦ స్తోమంబు సామంబుగా మించి మైత్రికి ♦ నామతింప
నభిమానధారుణీ ♦ విభులు దానంబుచే నక్కజం బన్నియుఁ ♦ జక్కఁ జేయ

నతిరుక్షపక్షమా♦సతులు భేదంబుచే దినదినక్షీణత్వ♦మునకుఁ జెడఁగఁ
బదిలింపుటుద్దండు♦లాదిగి దండంబుచేఁ దనయాజ్ఞ యఱాదల ♦ నునిచి నడువ
తే. సంధియానాదిషాడ్గుణ్య ♦ బంధురముగ, సౌరశక్తిత్రయోపేతుఁ ♦ డై మురారి
నేల ననురక్తి నీతితో ♦ నేలె ననుచుఁ, జేయు నవకలిపడినామ♦సీస మగును. 345

## విషమసీసము.

అంచితముగ భీమునకు సం♦హాయ మేగుదెంచి తా
నించు కెదిరి దురము సేయ ♦ నేయునంకుశంబు తా
కించుకొనక కినుకపలనఁ ♦ గెరలి నరకపుత్త్రి మ
ర్దించినట్టిసవ్యసాచి ♦ తేరిఘోటకావలిం
గీ. దోలుకృష్ణ యంచుఁ ♦ దోరంపుటుత్సాహ, గీత మొకఁడు మేళ ♦ గింప విషమ
సీస మనఁగ వెలయు ♦ శ్రీకామెపల్లీశ, జన్మిచెంత నున్న ♦ చతురవచన. 346

## సర్వలఘు సీసము.

క. క్షమ షట్త్రింశల్లఘువుల, క్రమహేళవిరామము గల ♦ దీర్ఘపదచతు
ష్కముపై నొకగీతి మురప్రమథన సర్వలఘుసీస ♦ పద్యము నగుక్. 347
సీ. కరివరద పరమకృప ♦ ధరణిధర సురవినుత కనకవసన నరహరి ♦ గరుడగమన
నళినకరపదనయన ♦ దళితఖరదనుజలయ నరసఖ పరగుణనిధి ♦ శరధిశయన
పరమపదనిలయ హరి ♦ పరమపురుష ప్రకృతికిఁబరుఁ డని నినునిగమని♦వహము పలుకు
నిరతమును హృదయమున ♦ నినుఁ దలఁతు నను మనుపు మని యనఘచరిత జలం♦దనిభత
తే. సర్వలఘుసీస మీరీతి ♦ సకలసుకవి, వరులు చెప్పుదు రిలమీఁద ♦ వరుస నెల్ల [నువ
వారు మెచ్చంగ సర్వేశ ♦ వారిజాక్ష, కామెపల్లీశ యచ్యుత ♦ కామజనక. 348
క. బలసోదరగీత్యుదితా, ర్యలు నాల్గార్యాఖ్యగీతు ♦ లాటవెలఁదితే
టులురెండు సమము లెత్తుక, మలహాహ్వాయ పవడలు విష ♦ మంబులు మూఁడుక్.

## సమగీతి.

క్షమఁ బథ్యాకందముచంద మునక్ రెండరలు దెలియఁ ♦ దనరింపక్
సమ మనుగీతికృతులలోఁ, గమలాహృదయాబ్జవాస ♦ కమలాక్షా. 350

## ఉద్గీతి.

మొదలినగము చపలగతిం, దుద న్నగము పథ్యగతిని ♦ దొడరంగా
నిది యుద్గీతి యనం దగు, విదురాక్రూరాదివరద ♦ వేణుధరా. 351

ఉపగీతి.

ధరఁ జపలాకందమువై ఖరి స్సగం బైనఁ • గావ్యములన్
బరఁగు నుపగీతి పూర్వా, మరప్రజతమిశ్ర • మార్గాంకా. 352

ఆర్యాగీతి.

సముదీరితపథ్యాకం, దనుకన్న నొక్క గురువు • దాకించినచో
క్షమ నార్యాగీతి యగు, న్గమలాప్తపాణేశ సహజ•కంఠం బనియే. 353

సమగీతులందు నాటవెలఁది.

మేలు మే లటంచు • మిత్రులు మగ్గురు, వింత వింత యనుచు • విబుధు లిద్ద
ఱహహా యనుచు సూను•లయిదుగురును మెచ్చ, నాటవెలఁది మూఁట•నలరు సగము.

తేటగీతి.

మిత్రుఁ డొక్కఁడు వీణియ•మీటుచుండ, విబుధవరు లిద్ద ఱర్థంబు • విప్పిచెప్ప
నినులు నిద్దఱు వినుచుండ • నేకగతిని, దేటగీతంబు మూఁటను • వాట మయ్యె. 355

విషమగీతులందు నెత్తుగీతి.

సురనాథుమీఁద • సూరు లిరువురు రెంట విరతి
ధరణిఁ బ్రాసంబు • దనరు నెత్తుగీతియందు. 356

కమలనగీతి.

హగణ మైనఁ జాలు నగణ• మైనఁ జాలు హగణ
నగణములును రెండు గలసి • నాటి యంఘ్రి కేడు
తగినవిరతి నాలుగింటఁ • దనరఁ బ్రాస పొందవి
మిగుల మెఱయుచుండుఁ • గృతులఁ గమలనాఖ్యగీతి. 357

పవడగీతి.

అవని మగురుభాను • లాదిత్యపతు లిద్ద, ఱవల నేగు రర్క • లర్థమునకుఁ
బవడగీతియందుఁ • బ్రాసముల్ సమకూఱు, నవియె యాటవెలఁది•యందుఁ గలవు.

వ. ఇది సవగీతివివేకం బింక బిరుదావళిలక్షణం బెఱింగించెద.

తే. క్షితి మహారాష్ట్రభాషచేఁ • జెప్పఁబడెడు, ఖేకరోక్తులు బిరుదు లై • పెక్కు దనరు
వాని బిరుదావళి యొనర్పఁ•వలయు నంద్రు, బుధులు సంబుద్ధిపదములు • పొసఁగఁ గూర్చి.

చ. అతిభుజవిక్రమోద్భవము • లై రిపుకర్ణకఠోరకంబు లై
యతులితవీరవాక్కు లయి • యాదిమపార్థివలాంఛనంబు లై

ప్రతిపదయూతనంబు లయి ♦ భాసిలుసూక్తులు గూర్చి స్వస్తివా
క్యతతులఁ జెప్ప నొప్పు బిరు♦దావళి సార్వవిభక్తికంబు గాన్. 360

చ. సలలితవాక్యగుంభనల ♦ సర్వవిభక్తుల దీపనంబులన్
జెలు వగుపద్య మొక్కటి ర♦చించిన నిమ్మట గౌడరీతి సం
కలితచతుష్కషట్కదళ♦గద్యము లెన్మిదియుం బదాఱు నిం
పలరఁగఁ గూర్చి పేర్చ బిరు♦దావళిఁ జెప్పఁగ నొప్పు నెంతయున్. 361

## చక్రవాళము.

క. ఒకపద్యమునిదప దళా, ప్రకసందర్భిష్టద్య ♦ చతురం బగుప
క్కిక్కిఁ బేరు చక్రవాళం, బకట చతుర్భద మదియె ♦ యచ్యుత మఱియున్. 362

క. తొలిసమసనాంత్యవర్ణ యుగళమే పునరుక్తిఁ గాఁగఁ ♦ గైకొని సామీ
ప్యలసత్సమాసము మొదల, నలరించినఁ జక్రవాళ ♦ మగు దాశార్హా. 363

తే. అవధరింపుము దేవ ది♦వ్యప్రభావ, భావ♦నాతీత నిస్తుల♦పరమమూర్తి
పూతనాజైత్ర సుత్రామ♦పుత్త్రమిత్ర, మిత్రశశినేత్ర నిర్జర♦స్తోత్రపాత్ర. 364

## చిత్రకవిత్వము.

సీ. అనులోమము విలోమ♦ము నిరోష్ఠ్యమును, దలకట్టును గుడులు శృం♦గములు నక్షు
రవిలోపమును బద♦భ్రమకంబు పద్యభ్ర, మకమును నల్లెంట్లు ♦ మఱియు నేక
పదియు ద్విపదియుఁ ద్రి♦పదియును నేకవ, ర్ణంబును ద్వ్యక్షరి ♦ త్ర్యక్షరియును
సరవి నిచ్ఛావాక్య♦సంఘట్టనంబును, నాదిగాఁ గొన్నిప♦ద్యంబు లెల్ల
క్షితినిఁ జిత్రకవిత్వప్ర♦సిద్ధనామ, ధేయములచేతఁ బెంపొంది ♦ తెలివి మీఱు
వానిఁ దెలియఁగ వచియింతు ♦ వాసుదేవ, నందగోపాంగనాపుత్త్రి ♦ నరకజైత్ర. 365

## అనులోమము.

క. దామోదరసామతనధ, రామాసరసాకరదళ♦రథహారిరాధా
కామా సదయాతిపరమ, ధామా వరయాదవకుల♦దారకరాసా. 366

## విలోమము.

సారాకరదాలకువద, యారవమాధామరపతి♦యాదసమాకా
ధారారిహాథరళదరక, సారసమారాధనతమ♦సారదమోదా. 367

## నిరోష్ఠ్యము.

క. పావన పాఘాబాభా, మావా యనునాఱలిపులు ♦ మఱి పద్యములో
భావింప దొరల కుండిన, భూవలయమున న్నిరోష్ఠ్య♦ము పిసాళించున్. 368

క. నరహర్యక్ష దయాకర, కరిరక్షణ చక్రహస్త • కాంచనచేలా
గరుడతురంగ జనార్దన, ఖరదైత్యనికృంతన హరి • కంజదళాక్షా. 369

## గుడులు.

క. విరివిని నిలిచిరి విని చి, కిన్నరి దివి నిశఁ దిరిగిరి తిరిఁగి మిడికి భీతి
ల్లిరి చింతిల్లిరి తివిరిరి, సిరికోఱకు ధవాఘ్న్యు లనఁగ • క్షితి గుడుసు లగున్. 370

## కొమ్ములు.

క. గురుఁడును శుక్రుఁడు నుగ్రుఁడు, పురుహూతుండును శశుండు • బుధుఁడునుగుహుఁడున్
బురుకుత్సుండును గుత్సుఁడు, గురునుతు లొనరించి రనఁగఁ • గొమ్ములు కృష్ణా. 371

## అక్షరవిలోపము.

క. రవికన్యాసుందరకర, మవలంబన మొర్చి యూఁదె • నచ్యుతుఁ డని యే
నవవర్ణవిలోపముగా, నవనిం బఠియింప వలయు • నార్యులు నలరన్. 372

## పదభ్రమకము.

క. ధీరానానారాధీ, ధారాకరతాతరళిత • తారకరాధా
ధారాసుతతసురాధా, ధారితతరిధావ నాఁ బ•దభ్రమక మగున్. 373

## పద్యభ్రమకము.

క. రాధానాథా తరళిత, సాధకరథతావరసుత•సరసనిధానా
నాధానిసరసతనురవ, తాధరకధసాతళిరత•ధానాథారా. 374

## నల్లెంట్లు.

క. నారదమునిశార్దూలము, కూరిమి నడినంబు గప్పు•కొని వేడుకతో
నారాయణవాసమున క, నారత మేతెంచు ననఁగ • నల్లెంటు లగున్. 375

## ఏకపాది.

తే. మతివినాయకభరితసమ్మదుఁ డనంగ, మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ
మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ, మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ. 376

## ద్విపద.

తే. సౌమ్యగురుకవుల్ నినుఁ బ్రీతి • సరసిజాక్ష, భోగిభోగాసనుం డని • పొల్చు టరుదె
సౌమ్యగురుకవుల్ నినుఁ బ్రీతి • సరసిజాక్ష, భోగిభోగాసనుం డని•పొగడ ద్విపద.

## త్రిపద.

తే. దేవమునివంద్య గోవింద • దితిజహారణ, పుండరీకాక్ష యవ్యక్త • పుణ్యపురుష
యమరసన్నుత గోపాల•హరి ముకుంద, దేవ యవ్యక్త హరియు నాఁ • ద్రిపదయయ్యె.

## ఏకాక్షరి.

క. నానాననానున్నన, నూననునిన్నానునేను•నున్ననినినన్నై
నానీననునానానును, నానూన యనంగ నొంటి•యక్షర మయ్యెన్. 379

## ద్వ్యక్షరి.

క. మునినామా మన్మను మన, మున నూనిన నేమమునను • మొనమానను న
న్మనుమని మననము మన్నన, ననుమానానామునిన యం•న ద్వ్యర్ణ మగున్. 380

## త్ర్యక్షరి.

క. మానితమతితో మమతను, నీనామము నేమమునను • నేను మనమునన్
నూనమున మతము మానను, దానకముగఁ దలఁతు ననఁగఁ • దర్యక్షరి యయ్యెన్.

## ఇచ్ఛావాక్యసంఘట్టనము.

క. తోఁటలు లె స్సై యున్నవి, తాటాదూటములు గావు • తాపసు లండన్
బేఁటలు దామోదరుచె, ల్లాటలకు స్నేశఫలు మధు•రాపురిచెంతన్. 382

వ. ఈపద్యమునఁ దోఁట తాట పేఁట ఆట యనుమాట లర్థవంతముఁగాఁ గూర్చుటం
జేసి దీనిపేరు ఇచ్ఛావాక్యసంఘట్టనము. 383

## బంధకవిత్వము.

సీ. గోమూత్రికాఛత్ర•గుచ్ఛకుండలినాగ, కంకణమర్దల•ఖడ్గచక్ర
పంకజసర్వతో•భద్రమాలాక్షరీ, ప్రముఖబంధంబు లే•ర్పడఁగఁ జెప్ప
వృత్తము ల్బంధక•విత్వవిశ్రుతము లై, కవులకుఁ జెవులపం•డువులు సేయుఁ
బటుతరప్రౌఢిమఁ • బండితపామర, సాధారణంబుగా • జగతిలోన
రాధికాకేళికాలోల • రమ్యశీల, భూరిగుణసాంద్ర యదుకులాం•భోధిచంద్ర
వల్లవీమానచోర దు•ర్వారశూర, పరమవాచాల రాజగో•పాలబాల. 384

వ. ఇది బంధకవిత్వం బిఁక గర్భకవిత్వంబు వివరించెద. 385

## గర్భకవిత్వము.

సీ. గాంగేయకౌశేయ • ఘనకందగీతన, ద్గర్భచంపకమాలి•కయు వరిష్ఠ
కందపద్యద్వయీ•కమలవిలసితరు, గ్మవతికాగర్భిత•క్రౌంచపదము
గీతమత్తేభవి•క్రీడితాకందగ, ర్భితసీసము నట ష•డ్వృత్తగర్భి
తోత్పలమాలిక•యును సుకల్పితకల్ప, వల్లియు సీసరూ•పద్విపదయు
స్రగ్విణీగర్భభు•జంగప్రయాతంబు, కందగర్భితమణి•గణనికరము
కలితచతుర్విధ•కందపద్యము నష్ట, విధకందమును బంచ•విధసువృత్త

తే. మాదిగాఁ గలకొన్నిపద్యములు పెక్కు, సరవిఁ బద్యము లిమిడి దోషములు లేక
కాన వచ్చిన నవి యెల్ల గర్భకవిత, ధరణి నొప్పారు నీరీతిఁ దనరుఁ గృష్ణ. 386

### కందగీతగర్భచంపకమాల.

చ. నరహరి కేశవా వనజనాభ రమాధవ వంశహస్త బం
ధురసుగుణాకరా దురితదూర జనార్దన దోర్బలాఢ్య గీ
ర్వరగిరిశస్తుతా మురహరా సురపూజితముఖ్యపాద సుం
దరపురుషాగ్రణీ భుజగతల్ప శచీపతిపుత్త్రరక్షణా. 387

వ. ఇది భాషాపరిచ్ఛేదములోఁ దెలుపఁబడియె. 388

### కందద్వయకమలవిలసితరుగ్మవతీగర్భక్రౌంచపదము.

ద్వారవతీనాథా సదుదారా తరుణధవళకర ధరనుతనామా
మారమణీధామా సుకుమారా మరుదధిపతిరిపుమదగిరిశంబా
పారసనేత్రా సత్యవిచారా శరరుహభవముఖసకలసురేశా
శూరకులా తేజోజితసూరా సురవరమణినిభసురుచిరదేహా. 389

వ. ఇది వర్ణపరిచ్ఛేదములోఁ దెలియఁ జేయఁబడియె. 390

### మత్తేభవిక్రీడితాకందగర్భసీసము.

వినయసంపన్నరవిప్రభూతరమణీనాథా పయోజేక్షణా నరాప్త
విభయదాకార హావిద్భగాయతరిపుప్రాణానిలాహీశ్వరా రమేశ
విలయకాలానలవిక్రమప్రథిత సాల్వగ్రావవృద్ధశ్రవా వరేణ్య
విలయశీలా యదువీర కౌస్తుభధరా చక్రి యశోదాత్మజా ముకుంద.
తే. కరివరద పూతనాంతక గరుడగమన, సత్వసహిత కామజనక శంకరసఖ
కనకవసన సుందరదేహ వనధిశయన, సనకమునివినుతచరణసరసిజయుగ. 391

వ. ఇవి వళిప్రాసపరిచ్ఛేదములోఁ దెలుపఁబడియె. 392

### వాణీసద్మాంబారతిదరధ్వనితాళిమధురగర్భోత్పలమాలికావృత్తము.

శా. రదశాసిత ప్రసవచాపవిఖండన సామసన్నుతా
తారణ దానవౌఘధవతాపసమండన ధర్మతత్పరా
వారణభాసుర ప్రభవ ప్రాపక భండనవాసవానుజా
పారద వాసుదేవభవ పాపవిఖండన భర్గపూజితా. 393

ఇది యీపరిచ్ఛేదముతుదను దెలిపెదము,

కల్పితకల్పవల్లీ ప్రహరణకలిత.

కరధృతకరుహం ♦ కరిహితకరణం, కరుహానఖరుచిం ♦ గరుడఖగరథమ్
ఖరఘనకరవిం , ఖరతరకరగం, గరళముఖరిపుం ♦ గరధరకరతమ్ 394

ఇది సంధిపరిచ్ఛేదములోఁ దెలిపెదము.

మఱియుఁ గల్పితకల్పవల్లీ భాస్కరవిలసితము.

అక్షరహారివిక ♦ చాంబురుహాక్షా, యక్షపసఖనుత ♦ యదుకులదక్షా
రక్షకసురవిదు ♦ రద్విపరక్షా, రాక్షసవిదళన ♦ ప్రరుచిరవక్షా
పక్షగపతిరథ ♦ పాండవిపక్షా, భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షా
వృక్షగసహచర ♦ ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప ♦ ఋషిజనపక్షా. 395

గర్భప్రథమకందము.

క. అక్షరహారివికచాంబురు, హాక్షా యక్షపసఖనుత ♦ యదుకులదక్షా
రక్షకసురవిదురద్విప, రక్షా రాక్షసవిదళన ♦ ప్రరుచిరవక్షా. 396

గర్భద్వితీయకందము.

క. పక్షగపతిరథ పాండవి, పక్షా భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షా
వృక్షగసహచర ఋక్షస, దృక్షా ఋక్షపదుహితృప ♦ ఋషిజనపక్షా. 397

గర్భద్విపద.

అక్షరహారివిక ♦ చాంబురుహాక్ష, యక్షపసఖనుత ♦ యదుకులదక్ష
రక్షకసురవిదు ♦ రద్విపరక్ష, రాక్షసవిదళన ♦ ప్రరుచిరవక్ష
పక్షగపతిరథ ♦ పాండవిపక్ష, భక్షితదవశిఖి ♦ బహుసవదీక్ష
వృక్షగసహచర ♦ ఋక్షసదృక్ష, ఋక్షపదుహితృప ♦ ఋషిజనపక్ష. 398

లాలిపాట.

అక్షరహారివిక ♦ చాంబురుహాక్షా, యక్షపసఖనుత ♦ యదుకులదక్షా
రక్షకసురవిదు ♦ ర ద్విపరక్షా, రాక్షసవిదళన ♦ ప్రరుచిరవక్షా
పక్షగపతిరథ ♦ పాండవిపక్షా, భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షా
వృక్షగసహచర ♦ ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప ♦ ఋషిజనపక్షా. లాలి. 399

అర్ధచంద్రికలు.

అక్షరహారివిక ♦ చాంబురుహాక్షుఁడా. 1
యక్షపసఖనుత ♦ యదుకులదక్షుఁడా. 2
రక్షకసురవిదు ♦ రద్విపరక్షుఁడా. 3

రాక్షసవిదళన • ప్రరుచిరపక్షుఁడా. 4
పక్షగపతిరథ • పాండవపక్షుఁడా. 5
భక్షితదవశిఖి • బహుసవదీక్షుఁడా. 6
వృక్షగసహాచర • ఋక్షసదృక్షుఁడా. 7
ఋక్షపదుహితృప • ఋషిజనపక్షుఁడా. 8

## పెండ్లిపాట.

### లక్ష్మీకల్యాణవైభవమే.

అక్షరహారివిక•చాంబురుహాక్షా, యక్షపసఖనుత • యదుకులదక్షా.
రక్షకసురవిదు • రద్విపరక్షా, రాక్షసవిదళన • ప్రరుచిరవక్షా. లక్ష్మీకల్యా.
పక్షగపతిరథ • పాండవపక్షా, భక్షితదవశిఖి • బహుసవదీక్షా
వృక్షగసహాచర • ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప•ఋషిజనపక్షా. లక్ష్మీకల్యా.

## శ్రీధవళము.

అక్షరహారివిక చాంబురు•హాక్షా యక్షపసఖ 400
రక్షకసురవిదురద్విప•రక్షా రాక్షసవిదళన
పక్షగపతిరథ పాండవ•పక్షా భక్షితదవశిఖి
వృక్షగసహాచర ఋక్షస•దృక్షా ఋక్షపదుహితృప. 401

## సువ్వాలే.

అక్షరహారివిక•చాంబురుహాక్షా, యక్షపసఖనుత•యదుకులదక్షా
రక్షకసురవిదు•రద్విపరక్షా, రాక్షసవిదళన•ప్రరుచిరవక్షా. 402

## సువ్వి.

పక్షగపతిరథ•పాండవపక్షా, భక్షితదవశిఖి•బహుసవదీక్షా
వృక్షగసహాచర•ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప•ఋషిజనపక్షా.సువ్వాలే. 403

## కందద్విపదగర్భసీసము.

మకరకుండలకర్ణ • మహితాభ్రవర్ణ శకటదానవవిపక్ష • కమలజాక్ష
శుభిశాలసత్పాల • సుయశోవిశాల యభిరమతస్నిగ్ధయా • పీతదుగ్ధ
శ్రితదేవతరుమూల • చేదీశవాల ధృతమణిధరగదారి • తపతికథిత
నివసితవైకుంఠ • నియతాబ్జకంఠర వికళాదశుభనేత్ర • విజయమిత్ర.
తే. సతతసనకాదిసన్నుత • చతురచరిత, యాదవకుల సత్యనిరత•యచ్యుత మధు
విదళన హరి శాశ్వత కృష్ణ•విదురవరద,భవవిరించినుతా యంచుఁ • బ్రస్తుతింప. 404

## గర్భద్విపద.

మకరకుండలకర్ణ • మహితాభ్రవర్ణ
శకటదానవవిప • క్షకమలజాక్ష
శుభికాలసత్ఫాల • సుయశోవిశాల
యభిరమతస్నిగ్ధ • యాపీతదుగ్ధ
శ్రితదేవతరుమూల • చేదీశకాల
ధృతమణిదరగదా • రితపతికథిత
నివసితవైకుంఠ • నియతాబ్జకంఠ
రవికళాదశుభ నే • త్ర విజయమిత్ర. 405

## గర్భకందము.

క. సతతసనకాదిసన్నుత, చతురచరిత యాదవకుల • సత్యనిరత య
చ్యుత మధునిదళన హరి శా, శ్వత కృష్ణ విదురవరద భ • వవిరించినుతా. 406

## స్రగ్విణీగర్భభుజంగప్రయాతము.

నమో దాశకా వేణు • నాదప్రవీణో, ద్యమా యాతుషేణా • మహాయావనారీ
రమాధీశ దామోద • రా దేవదేవో, త్తమా భేశమిత్రాక్ష • తార్క్ష్యానుయాయీ. 407

## కందగర్భమణిగణనికరము,

కరధృతజలజునిఁ • గరిపతివరదున్, వరతనురుచిజిత • వనదునిఁ బరమున్
బరివృఢుఁ గొలిచెదఁ • బరమదశరణున్, శరవణభవనుత • చరితునిఁ గరుణన్. 408

## గర్భకందము.

కరధృతజలజునిఁ గరిపతి, వరదుని వరతనురుచిజిత • వనదునిఁ బరమున్
బరివృఢుఁ గొలిచెదఁ బరమద,శరణు న్శరవణభవనుత • చరితునిఁ గరుణన్. 409

## చతుర్విధకందము.

రెండవచరణంబునకు, బ్రెండవగణ మాది గాఁగ • నిర్మించినచోఁ
దండిఁ జతుర్విధకందము, పాండవపక్షా మెలంగుఁ • బ్రాజ్ఞులసభలన్. 410

## చతుర్విధకందము.

బలులేమిచేత వేసరు, చెలికిం జిపిటంబు లీయఁ • జేకొని కృపతోఁ
గలి మిచ్చినావు శౌరుమ, నెలమిం గృప నేగి తద్జ్ఞ • హితవుగ విభులన్. 411

### గర్భద్వితీయకందము.

చిపిటంబు లీయఁ జేకొని, కృపతోఁ గలి మిచ్చినావు • కేరుచు నెలమిం
గృప నేగి తద్జ్ఞహితవుగ, విపులం బలులేమిచేత • వేసరుచెలికిన్. 412

### గర్భతృతీయకందము.

కలి మిచ్చినావు కేరుచు, నెలమిం గృప నేగి తద్జ్ఞ • హితవుగ విపులన్
బలులేమిచేత వేసరు, చెలికిం జిపిటంబులీయఁ • జేకొని కృపతోన్. 413

### గర్భచతుర్థకందము.

కృప నేగి తద్జ్ఞహితవుగ, విపులన్ బలులేమిచేత • వేసరుచెలికిం
జిపిటంబుఁ లీయఁ జేకొని కృపతోఁ గలి మిచ్చినావు • కేరుచు నెలమిన్. 414

### మాలికాచతుర్విధకందము.

తరతర మవర్ణ మాదిగ, దొరలించిన మాలికాచ • తుర్విధకందం
బరుదారును సత్కృతులం, దురగాధిపనవ్యతల్ప • యుదధిశయానా. 415

క. శ్రీభూమీన వరద హారి, గోభూమానవవినుత సు•గుణబుధ మధునా
శా భీమా నవకృష్ణఘ, నాభా మానవహారి దరి • యభవకమలనా. 416

### గర్భద్వితీయకందము.

భూమీన వరదహారి గో, భూమానవవినుత సుగుణ • బుధ మధునాశా
భీమా నవకృష్ణఘనా, భా మానవహారి దరి యభ • వకమలనాశ్రీ. 417

### గర్భతృతీయకందము,

మీనవరదహారిగోభూ, మానవవినుతసుగుణబుధ • మధునాశాభీ
మానవకృష్ణఘనాభా, మానవహారిదరియభవక • మలనాశ్రీభూ. 418

### గర్భచతుర్థకందము.

నవరదహారిగోభూమా,నవవినుతసుగుణబుధమధు • నాశాభీమా
నవకృష్ణఘనాభామా, నవహారిదరియభవకమల • నాశ్రీభూమీ. 419

### అష్టవిధకందము.

రెండేసిగణంబులపై, నుండినగణ మాది గాఁగ • నొనరఁగఁ జదువన్
ఖండితసౌంభకఘోటకి, తాండజ యష్టవిధకంద • మనఁగాఁ బరఁగున్. 420

### ప్రథమకందము.

తన కిరుగేలనను గినలుచుఁ, గొన బయి గిలిపెడుక నుగోలు • కులఁ దగుఁ బెలుచ
న్ఘనులను గలయం బెనఁకువఁ, గనుచుం గలుములఁ దని పెను • ఖలశృంఖలపై. 421

### ద్వితీయకందము.

కనలుచుఁ గొనబయి గిలిపెడు, కనుఁగొలుకులఁ దగుఁ బెలుచను ♦ ఘనులను గలయం
బెనఁకువఁ గనుచుం గలుములఁ, దనిపెను ఖలశృంఖల మయి ♦ తన కిరుగెలనన్. 422

### తృతీయకందము.

గిలిపెడుకనుఁగొలుకులఁ దగుఁ, బెలుచ న్ఘనులను గలయను ♦ బెనఁకువఁ గనుచున్
గలుములఁ దనిపెడుఖలశృం, ఖల మయి తన కిరు, గెలనను♦కనలుచుఁ గొన బై. 423

### చతుర్థకందము,

కులదగు బెలుచ న్ఘనులను, గలయం బెనఁకువఁ గనుచును♦గలుములఁ దనిపెన్
ఖలశృంఖలమయి తనకిరు. గెలనను గనలుచు గొనబయి♦గిలిపెడు కనుకొల్. 424

### పంచమకందము

ఘనులను గలయం బెనఁకువఁ, గనుచుం గలుములఁ దనిపెను ♦ ఖలశృంఖల మై
తన కిరుగెలనను గనలుచుఁ గొన బయి గిలిపెడు కనుకొలు♦కులఁ దగుఁ బెలుచన్.425

### షష్ఠకందము.

పెనఁకువఁ గనుచుం గలుములఁ, దనిపెను ఖలశృంఖల మయి ♦ తన కిరుగెలనన్
గనలుచుఁ గొన బయి గిలిపెడు,కనుఁగొలుకులఁ దగుఁ బెలుచను♦ఘనులనుగలయన్ 426

### సప్తమకందము.

కలుములఁ దనిపెను ఖలశృం, ఖలమయి తన కిరుగెలనను ♦ కనలుచుఁ గొన బై
గిలిపెడుకనుకొలుకులఁ దగుఁ, బెలుచ న్ఘనులను గలయను ♦ బెనఁకువఁ గనుచున్.427

### అష్టమకందము.

ఖలశృంఖల మయి తన కిరు, గెలనను గనలుచుఁ గొన బయి ♦ గిలిపెడుకనుఁగొ
లుకులఁ దగుఁ బెలుచ న్ఘనులను,గలయం బెనఁకువఁగనుచును♦గలుములఁదనిపెన్.428

### కందద్వయనీలోత్పలమాలామణిగణనికరగర్భ సరసిజవృత్తము.

శ్రీవర్ధిష్ణుం బావనజీవు ♦ న్జితభృగుతనయుని ♦ సిరి గలుగుటకై
భావింతు న్సంభావితభావుం ♦ బ్రతియుగసముదిత♦బహుతనుమహితున్
దేవేంద్రాదిప్రస్తుతదేవు ♦ న్దితితనయతుహిన♦దినకరకిరణున్
ధీవిద్యాద్యోతు న్వసుదేవు ♦ న్ధృతిమదగుణయుతుఁ ♦ ద్ఘృణితవిదురదున్. 429

### గర్భప్రథమకందము.

శ్రీవర్ధిష్ణుం బావన, జీవు న్జితభృగుతనయుని ♦ సిరి గలుగుటకై
భావింతు న్సంభావిత, భావుం బ్రతియుగసముదిత♦బహుతనుమహితున్. 430

## గర్భద్వితీయకందము.

దేవేంద్రాదిప్రస్తుత, దేవు న్దితితనయతుహీన • దినకరకిరణుఁ
ధీవిద్యాద్యోతు న్వసు, దేవు న్ధృతిమదగుణయుతుఁ • దృణితవిదురదున్. 431

## గర్భనీలోత్పలమాల.

శ్రీవర్ధిష్ణుం బావనజీవుఁ • భావింతు న్సంభావితభావుఁ
దేవేంద్రాదిప్రస్తుతదేవుఁ • ధీవిద్యాద్యోతు న్వసుదేవున్. 432

## గర్భమణిగణనికరము.

జితభృగుతనయుని • సిరి గలుగుటకై, ప్రతియుగసముదిత • బహుతనుమహితుఁ
దితితనయతుహీన • దినకరకిరణుఁ, ధృతిమదగుణయుతుఁ • దృణితవిదురదున్. 433

## వాణీపద్మాంబారతిదరధ్వనితాళమధురతిగర్భోత్పలమాలికావృత్తము.

శారదశాసితప్రసవ • చాపవిఖండనసామసన్నుతా
తారణదాసపోషధవ • తాపసమండనధర్మతత్పరా
వారణభాసురప్రభవ • ప్రాపకభండనవాసవానుజా
పారదవాసుదేవభవ • పాపవిదండనభర్గపూజితా. 434

## గర్భవాణీవృత్తము.

శాసితప్రసవ • చాపఖండనా • సామసన్నుతా
దాసపోషధవ • తాపసమండన • ధర్మతత్పరా
భాసురప్రభవ • ప్రాపకభండన • వాసవానుజా
వాసుదేవభవ • పాపవిదండన • భర్గపూజితా. 435

## గర్భపద్మావృత్తము.

సవచాపవిఖండన • సామసన్నుతా, ధవతాపసమండన • ధర్మతత్పరా
భవప్రాపకభండన • వాసవానుజా, భవపాపవిదండన • భర్గపూజితా. 436

## గర్భాంబావృత్తము.

చాపవిఖండన • సామసన్నుతా, తాపసమండన • ధర్మతత్పరా
ప్రాపకభండన • వాసవానుజా, పాపవిదండన • భర్గపూజితా. 437

## గర్భరతీవృత్తము.

ఖండనసామసన్నుతా, మండనధర్మతత్పరా
భండనవాసవానుజా, దండన భర్గపూజితా. 438

## గర్భదరధ్వనితాళము.

శాసితప్రసవ•దానపోషధవ
భాసురప్రభవ•వాసుదేవభవ. 439

## గర్భమధురగతిరగడ.

శాసితప్రసవ•చాపవిఖండన, దానపోషధవ•తాపసమండన
భాసురప్రభవ•ప్రాపకభండన, వాసుదేవభవ•పాపవిదండన. 440

## ఆశ్వాసాంత్యగద్యము.

ఇది శ్రీమదాపస్తంబసూత్రభారద్వాజగోత్రకామెపల్లిపురమందిరనందనందనచరణారవిందవందనాభిలాషమనీషాప్రాభవవేంకటార్యతనూభవవిద్యావిశేషసురాచార్యకాకునూర్యప్పకవివర్యవిరచితంబైన యాంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణశాస్త్రంబునందు మూలసూత్రంబులును, ఛందఃప్రభావంబును, ఛందోవ్యాపకసంప్రదాయంబును, ఛందస్స్వరూపంబును, నితిహాసాదిస్వరూపంబును, గద్యవచనంబులును, ప్రథమప్రత్యయోద్ధారణక్రమంబును, గణజననచ్ఛందంబులును, గురులఘునిర్ణయంబును, సర్వగణలక్షణంబులును, గణాధిదేవతాఫలంబులును, అష్టగణలక్షణంబులును, దేవతానరాంకితనియమంబులును, నాయకగణకూటంబులును, గృత్యాదిగణద్వయకూటంబులును, ప్రశస్తకూటంబులును, దోషాదోషబాహుళ్యఫలంబులును, గణద్వయయోగఫలంబులును, గణనాథయోగఫలంబులును, షట్ప్రత్యయంబులును, బద్యలక్షణోపయోగిసంజ్ఞలును, షడ్వింశతిచ్ఛందోజాతిసమవృత్తంబులును, ముఖ్యగౌణవృత్తంబులును, మాలికావృత్తవివేకంబును, జాత్యుపజాతులును, జిత్రబంధగర్భకవిత్వంబును, గలచతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీ ర స్తు.

ఓం నమః కామేశ్వర్యై.

# అప్పకవీయము.

## పంచమాశ్వాసము.

శ్రీకృష్ణాపూర్వతట
ప్రాకారప్రాంతసుతల♦పరిశోభితవ
ప్రాకరకేతవరనగర
నాకారివిదిక్త్రియోజ♦నస్థితభవనా. 1

కం. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుగమున గాది♦నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయుం, ద్రవచోవ్యాకరణసూత్ర♦తతిఁ దెనుఁగింతున్. 2

ఆ. ఆంధ్రసంధు లెల్ల♦నష్టాదశార్యల, సుకవులౌ నటంచుఁ♦జోద్య మంద
ఛత్రితాద్రినాథ♦శబ్దానుశాసనుఁ, డవనిఁ దేటపఱచె♦నతిముదమున. 3

### సంధిపరిచ్ఛేదము.

మూ. సూ. తిఙ్మధ్యశేషషష్ఠీసుప్కర్మప్రవచనీయజవిభక్తీః,
కిఞ్చిత్ప్రశంసనాద్భుతసన్తాపయుదాత్తదాకిమేవాం శ్చ. 1
క్వాకిలతూష్ణీమాద్యా నభిదధతి కలాం ద్రుతో న యేషాం స్యాత్,
అన్యే ద్రుతప్రకృతయో యే స్యుర్హ్యనుజీవితద్రుతా నిత్యమ్.
సర్వ త్రాజ్వ తాత్పర్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః,
లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు. 3
సన్ధిర్వాచో వ్యనుతో వాతో నాదిషు విభక్తిషూతో వా
నిత్య మనుత్తమపురుషక్రియాస్వితరః పరిమితౌ సమస్తనామ్. 4

న స్యా త్తద్ధర్మోక్త శ్చే ర్వాస్యా ద్వర్తమానవిహితస్య,
తద్వ త్తదాదిజస్య ప్రాయ స్తు స్యా త్క్రమాదిక స్యైతః. 5
అపిశబ్దేతో లు గ్వా స్యా దిచ్చ విభక్త్య న్తిమస్య జే రలిచ,
శబ్దా త్తచ్ఛబ్దాతో లు గ్దారార్థే త ఉదపి రేఫ స్స్యాత్. 6
సామానాధికరణ్యే షూదన్తానాం టుగాగమో చి స్యాత్,
ధాతుపదసమ్భవానాం విశేషణానా ముత స్తథాను మచి. 7
షష్ఠ్యా ఉతో చి ను మ్స చాద్య స్యామ్రేడితే స్త్యలోప శ్చ,
అహమాదీనాం ద్విత్వం లోపో నమ ఆదికే విసర్గ శ్చ. 8
బో రద్భుతశబ్దార్థే పో శ్చ తదాద్యర్థవాచకే షూతః,
వికృతిపదే లా టో రప్యుపధా రే శ్చా వితశ్చలు గ్వా స్యాత్. 9
పదమధ్యసరలడానా ముత శ్చ పూర్వప్రయోగసిద్ధానామ్,
లోపో వా స్యా త్తేషా మిత శ్చ తద్వ త్త్రివిక్రమమతేన. 10
కవిభల్లటైః క్రియాణాం నామ్నా ముల్లోప ఇష్యతే హ్యేషు,
ప్రథమైకవచనమాత్రే వికృతౌ నాన్తాదయోపి కథ్యన్తే. 11
ఔపవిభక్తికసంజ్ఞా వర్ణా ష్టింట్యాదయో భవన్తీహ,
రుల్వా దే ర్న్యమ్నాం స్యు స్తేహి విభక్తౌ సమాసే చ. 12
ప్రథమావైభక్తికమో ర్లుక్ పూర్ణో వా సతి క్రియార్థే తు,
తస్య సమాసే పుంపూ ను మ్చోతో హల్యధర్వణార్యమతాత్.
శత్రర్థేతూత శ్చే నో స్తస్య స్యా చ్చ పూర్ణబిన్దు రపి,
వాత్స్యస్తదో ర్ద్రుతస్య స్యాల్లు గ్వాక్యా న్తగతపదానాం చ. 14
పరుషా ద్రుతప్రకృతికాత్సరళా స్స్యు స్తద్ద్రుతం చ బిన్దుస్స్యాత్,
అవికారగతే తస్మి న్నపి సరళా ఏవ స న్తి తే పరతః. 15
లు గ్వాస ప్రకృతిపదా త్పరత స్సరళే స్థిరే చ నస్య సాత్,
అలుకి చ సంశ్లేష స్స్యా ద్బిన్దుం ప్రవద న్తి తం క్వచి త్క్వచిత్.
ప్రథమలు గపి ద్విమల్వో ర్ద్రుతస్య సర్వత్ర లు క్సమాసేషు,
హేమో క్తేః పరుషాణాం గసడదవా స్యుః పదాద్వ న్ద్వే. 17

గసడదవాస్స్యుః ప్రథమామాత్రా దాత్తాస్తదో ర్వినా పరుషాః
న వికృతిశబ్దాత్పరత స్సంస్కృతికానాం భవన్తి గసడదవాః. 18
ఇతి సకలభాషావాగనుశాసననన్నయభట్టవిరచితాన్ధ్రశబ్దచిన్తా
మణౌ సన్ధిపరిచ్ఛేద స్తృతీయః.

వ. ఈశ్లోకంబులు పదునెనిమిదియును నలువదియెనిమిదిసూత్రంబు లయ్యె నవి యెల్ల నిందు వివరించెద. 4

తే. హేమచంద్రత్రివిక్రమ ♦ నాము లాదిఁ, బ్రాకృతము ద్రోవఁ జూపి రా♦ప్రాకృతంబు
నందు భేదంబుగావున♦నాంధ్రమునకుఁ, గలుగులక్షణ మెఱుఁగఁగ♦వలయుఁ గవులు. 5

ఆ. తెలుఁగుబాస యెంత ♦ దెలిసి యుండిన దీనిఁ, జదువకున్నఁ గవిత ♦ చక్క-గాదు.
ఇంటిలోన హేమ ♦ మెంత గల్గిన నేమి, తొడవు సేయకున్నఁ ♦ దొడుగ రాదు. 6

క. పదబంధులు చెడ నడికినఁ, బదపద్యము లార్యసభలఁ ♦ బరువడి హాస్యా
స్పదము లగుఁ దాన వైకృత, పదసంధివిధములు తేట ♦ పఱిచెద వరుసన్. 7

క. ఎసఁగ విసంధియును మహా, విసంధియుఁ గుసంధిదోష ♦ విధమును దుస్సం
ధిసమాఖ్యయు ననునాల్గును, బొసఁగింపరు సంధిదోష ♦ ము లటంచుఁ గవుల్. 8

తే. హరి ముసలికిని అనుజుండు ♦ అర్జునునకుఁ, జెలి యనుచు నిట్లు గుదుసు పై♦శృంగముపయి
స్వరములకు సంధి గలుగక ♦ సాగె నేని, దానిని విసంధి యండ్రు స♦త్కవులు కృష్ణ. 9

తే. సాల్వభూమివరు న్నండ ♦ జధ్వజుండు, ధరణిఁ గూల్చె సుర ల్యద్భు♦తంబు నొంద
ననుచుఁ బొల్లులవలపల ♦ నచ్చు లున్న, జరుగును మహావిసంధిదో♦షం బనంగ. 10

తే. మగు వొకతె సారెతెలనాకు ♦ మడుపు లీయఁ,
బోలఁ తొకతె తెల్లసనరంబు ♦ బూని విసరఁ
జే డొకతె చక్రితో నెత్త ♦ మాడె ననఁగ
సంధి యగు నిట్లు గలయుని ♦ సంధు లదుక. 11

క. ఎందును దుస్సంధిసమా, ఖ్యం దిర మగు నందు నిందు ♦ ననుచో నందు
న్నిందు న్నని పై నచ్చులు, పొంద నముచ్చయనకార ♦ ములు కృతి నూఁదన్. 12

తే. తొలుత నీసంధిదోషచ ♦ తుష్టయంబు ♦ చెంద కుండఁగఁ గావ్యము ♦ ల్చెప్పవలయుఁ
గానఁ దెలియంగ సంధిల ♦ క్షణము లెల్ల, విన్నవించెద గోపాల విమలశీల. 13

క. పుడుముఖు ప్రథమైకోక్తికిఁ, గడఁ గూర్చినయది విభక్తి ♦ కం బనఁబడుఁ బా
ల్పడి యది చెందనిపుడు గ్రొప్పుడు నవిభక్తికము నామ ♦ మును ననఁ బరఁగున్ 14

క. తరు వనఁ హారుఁ డనఁ బుర మనఁ, బరఁగ నివి విభక్తికములు ♦ బరువు పురుడు సుం
దరి దుర మనునివి యెల్లను, నరసఖ యవిభక్తికములు ♦ నామములు నగుణ్. 15

ఆ. వెనుక నున్నపదము ♦ కొనయక్షరంబుతోఁ, బైపదంబుమొదలి ♦ ప్రాణమునకు
నూత్రమునను సంధి ♦ చొప్పడకున్న నప్పట్ల బుధులు ప్రకృతి ♦ భావమంద్రు. 16

క. తొలఁగి చనుఁ దొలఁగ కుండును, గలుగును లే కుండు నవును ♦ గా కుండును ని
చ్చలు వచ్చును రాకుండును, జెలువార వికల్ప మనుచుఁ ♦ జెప్పెడుచోటన్. 17

క. మొదలను జెప్పినవిధమున, కొదవు వికల్పంబు లేక ♦ యొక్కట తెలుఁగునన్
బదపడి నిలిచినదానిని, యదుగోత్రపవిత్ర నిత్య ♦ మందురుధీరుల్. 18

తే. పుడమిఁ దొల్లింటిరాజుల ♦ వెడల నొత్తి, వారినెలవులఁ దా ముండు ♦ వైరినృపుల
పగిది మును పున్నవ్రాలను ♦ బాఱఁ దోలి, తా మచట నిల్చు నాదేశ ♦ నామకములు. 19

తే. వెండికొండను నెలకొన్న ♦ వేల్పు సేని, చెంత నత్యంతమైత్రి మైఁ ♦ జేరి యుండు
యక్షుగతి శబ్దమునఁ గల్గు ♦ నక్షరంబు, పొంత నుక్తాగమను పొందుఁ ♦ బూనినిల్చు. 20

తే. పదములను మున్ను గలవ్రాల ♦ తుదినిదాము, నతికికొని నిల్చులిపులుప్రత్యయములయ్యె
మునుపదములఁ గలవర్ణ ♦ ములు నిలుపక, తొలఁగి చనుట లోపం బని, పలుకఁబడును. 21

## ద్రుతప్రకృతికసంజ్ఞ.

మూ. సూ. తిజర్థ్యశేషషష్ఠీసుస్కర్మప్రవచనీయజవిభక్తీగ,
కిజ్ఞిత్ప్రశంసనాద్భుతసన్నాపయదాతదాకిమేవాశ్చ.
క్వాకిలతూష్ణీమాంద్యానభిదధతి కలా ద్రుతో న యేషాం స్యాత్,
అన్యే ద్రుతప్రకృతయో యే స్యుర్హ్యనుజీవిత ద్రుతా నిత్యమ్.

క. వలసినచోఁ దుది ద్రుతములు, తలచూపెడుశబ్దములు ద్రు ♦ తప్రకృతు లనన్
వెలయు నవి వోడమ కుండెడు, తెలుఁగుపదంబులు కళాప్ర ♦ దేశము లయ్యెన్. 22

తే. ధాత ధాతను భూపతి ధరణిపతిని
జనకు జనకుని గనియెఁ గ ♦ న్గొనియె ననుచుఁ
గడ ద్రుతము లిట్లు లోపము ల్గాంచి వలయు
పట్లఁ గనుపట్టునవి ద్రుత ప్రకృతు లిల. 23

క. వికృతిపదంబులలోపల, నకారములు వలయుచోఁ గొ ♦ నలఁ బొడముద్రుత
ప్రకృతు లసంఖ్యంబులు గాం, కక యవి యెన్నంగ నలవి ♦ గా దహిపతికిన్. 24

తే. గూను సెమ్మెను మెడ నాను ♦ మీను పేను, మానుపఱచెను బులిదోను ♦ మఱియు నిట్లు
భువి నకారంబులోఁ గూడఁ బుట్టి శబ్ద, ములు ద్రుతప్రకృతులు గావు ♦ మునిశరణ్య. 25

తే. అన్న బంగరుపొన్న చా♦య యగు తెన్న
చెన్న పులిజున్న దొరపన్న♦జొన్న యెన్న
మొదలుగా జడ్డలు నకార♦ములకుఁ దుదిని
దనరుపదములు గావు ద్రు♦త ప్రకృతులు. 26

ఆ. తన్న నిన్న నన్న♦విన్న మున్నామిన్న, చన్న కన్న వెన్న♦శబ్దములకు
జడ్డ లుండుఁ బోవుఁ♦జర్చింప నివి ద్రుత, ప్రకృతు లెపుడు గావు♦భక్తసులభ. 27

## కళాప్రదేశములు.

సీ. ఇనుఁడు గోత్రము గోవు జను లని యుబ్బుంగిఁ బలికెడుప్రథమావి♦భక్తులందు
రాముఁ గూర్చి రణోగ్ర♦భీముఁ గూర్చి యటంచుఁ దెలిపెడుకర్మద్వి♦తీయలందుఁ
గృష్ణునకై సురో♦చ్చిష్ణునకై యని తోడఁబడ నుడుగుచ♦తుర్థులందు
బలునిబట్టి మురారిఁ♦బట్టుండి యని పలికెడుపంచమీవిభ♦క్తితుదలందుఁ
తే. బద్మబాంధవసుతయొక్క♦భద్రయొక్క, జాంబవతియొక్క యను శేష♦షష్ఠులందు
క్షితిసముచ్చయములఁ దక్క♦ద్రుతము గానఁ, బడదు గావునఁ బల్కఁగాఁ♦బడుఁ గళలని.

సీ. సుగ్రీవుఁడే వాయు♦సూనుఁడే యనుచు నేవార్థము దెలుపువ్యా♦హారములును
నటియించెనఁట పాడె♦నఁట కూడెనఁట యను లలితకిలార్థాను♦లాపములును
వింటిమి కంటిమి వేఁడి రటంచు నీమాడ్కి ని బలుకుతి♦ఙ్మధ్యములును
గాంచి విచారించి♦కరుణించి యనియెడుక్త్వాప్రత్యయాంతార్థ♦వాచకములు
తే. నుఱక మిన్నక సేయక♦యెఱుఁగక యను, నట్టిఘూష్ణింపదార్థవా♦క్యములు నాది
శబ్దముండుట చేతను♦జనియె సుమ్ము, కనియెఁ గద యను నవియును♦గళలు కృష్ణ. 29

తే. నవ్వుచున్నాఁడు వచ్చుచు♦న్నాఁడు వాఁడు
మనఁ గలడటన్నతిఙ్మధ్య♦మంబు లెందుఁ
గాకయును బ్రథమలలోనఁ♦గలసి సరసి
జాతనేత్ర కళాప్రదే♦శంబు లగును. 30

సీ. కటకట యక్కట♦కట్ట యయ్యో యని పరితాపమునఁ బల్కు♦భాషణములు
ఔర బళీ మజ్జ♦యయ్యారె యంచుఁ బ్రశంసించునర్థభా♦షాపదములు
నిది క్రొత్త యిది వింత♦యిది లెస్స యద్దిరా యోహో యనుమహాద్భు♦తోదితములు
నించుక గోరంత♦యిసుమంత చీమంత యావంత యనుకించి♦దర్థములును
తే. హరిహయాత్మజసఖ యిప్పుడెప్పు డెప్పు, డనియెడుయదాతదాద్యశ♦బ్దార్థములును
నెద్ది యెయ్యది♦యెది యేదియేమి యనుకి, మర్థములును గళాసంజ్ఞ♦లంగజనక. 31

తే. ఇంతియే కావు తెలుఁగున నిట్టికళలు, మధునిషూదన వెదకిన మఱియుఁ గలవు

వీనికొనల ద్రుతంబులు♦ గానఁబడవు, తాపసమనోనివేశ కా♦మేపలీశ. 32

## సంధివివేకము.

క. వెనుకటిశబ్దమునకుఁ దుదిఁ, దనరెడువర్ణమును బైప♦దమునకు మొదలం
గనుపట్టునక్షరంబును, ననకస్తుతి కూర్చి పలుక♦సంధి యనఁ జనున్. 33

క. విను ప్రాణసంధులును వ్యం, జనసంధులు ననఁగ శబ్ద♦సంధులు కృతులన్
దనరారు నిరుదెఱంగుల, గొనకొని తద్విధము లెఱిఁగి♦కూర్పఁ దగు హరీ. 34

ఆ. మీఁదిశబ్దములకు♦నాదివర్ణంబులు, స్వరము లైనఁ బ్రాణ♦సంధు లయ్యె
హల్లు లయ్యెనేని♦వ్యంజనాక్షరసంధు, లయ్యె వాని తెఱఁగు♦లరయవలయు. 35

తే. హల్లు లై హల్లు లెల్లను♦బుట్టి పిదపఁ, బ్రాణములఁ గూడుకొని బహు♦భంగు లైన
కతన హల్లులఁ గలతల♦కట్లు గుడులు, మొదలుగా నిన్నియును స్వరం♦బులునిజంబు 36

ఆ. ఎచట సంధి గలుగు♦ నచటఁ బూర్వపదాంత, హల్లుతోడఁ గూడి♦నట్టిస్వరము
లోపముగ నొనర్చి♦ యాహల్లుతో మీఁది, యక్షరంబు గూర్ప♦ నయ్యె సంధి. 37

## స్వరసంధిలక్షణము.

క. అరయ శకంధ్వాదిషు టేః, పరరూపం వాచ్య మనుచుఁ♦ బ్రక్రియలోనన్
వరరుచివాక్యముకలిమిని, బరరూప మె వికృతిఁ గానఁ♦బడు స్వరసంధిన్. 38

తే. కృష్ణుఁ డవ్యయుఁ డాద్యుఁ డీ♦ ఖేంద్రవరుఁడుఁ
డీశ్వరుం డుత్తముం డూర్జి♦ తేష్టఫలదుఁ
డేకపదుఁ డైంద్రసఖుఁ డోష♦ధీశుఁ డౌర్వ
శేయనుతుఁ డన సంధులు♦ సెలఁగు నిట్లు. 39

## ఆంధ్రపదాదియకారమునకు

మూ. సూ. సర్వత్రాస్య త్వకార్యం జ్ఞేయం యస్య ద్రుత ప్రకృతికేభ్యః.

ఉ. అరయ వైకృతోక్తులఁ బ♦ దాదులయందు యకార ముండ దా
తీరునఁ బల్కఁ బ్రాఁత గణుతింపఁగ నచ్చగు దానిడాపలన్
నీరజనాభ నాంతములు♦ నిల్చిన నచ్చటఁ బ్రాణసంధి చె
న్నారు నితండు చైద్యవసు♦ధాధిపు నేపడఁగించె నేఁ డనన్. 40

వ. నాంతము లనఁగా ద్రుతప్రకృతుల పేరు. 41

క. శృంగాంత్యవక్రయుగముల, సాంగత్యము వాకు నాంధ్ర♦ సంస్కృతముల నా
దిం గలుగ దట్టిప్రాఁత ధ,రం గలయుద్రుతాంతములను♦ బ్రాణములట్లన్. 42

క. ముంగాముసువులు నాలుగు, నుంగరములు మూఁడు నేడు♦ నొడ్డాణంబుల్

పొంగుచు నొసంగి హరి యొక్క, యంగనను రమించె నన ను ♦ దాహరణంబుల్. 43

## ద్రుతప్రకృతిస్వరసంధిలక్షణము.

మూ. సూ. లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య సర్వత్ర లు క్సమాసేషు.

తే. అచ్చు పర మైన నాంతప ♦ దాంతమునకు, సంయుతమును లోపంబును ♦ జగతి లేవు
సంయుతం బయ్యెనేని దు♦స్సంధి యగునులోప, మైన గ్రామ్యం బగు ♦లోకవినుత. 44

ఆ. చూచె నింతి ననెడు ♦ చోటఁ జూచె న్నింతి
ననిన సంధిదోష ♦ మయ్యెఁ గృతులఁ
బొడిచె నర్కుఁ డనెడు ♦ నెడఁ బొడిచెర్కుండు
ప్రాచి ననఁగ గ్రామ్య♦భావ మయ్యె. 45

క. ధరణి ద్రుతప్రకృతులపై, స్వరపూర్వపదములు గదిసి ♦ సంధి గలయుచో
నరకాసురదమన ద్రుతా, క్షరములు లోపములు గాక ♦ కడపల నిలుచున్. 46

క. అవిభక్తికతత్సమములు, భువి నటువలె నుండు నాంధ్ర ♦ ములు నచ్చులపైఁ
గవసినను బ్రకృతిభావము, లవు శృంగాంతములు దక్క ♦ నహిపతిశయనా. 47

ఆ. హరి యొసంగు మోక్ష ♦ మాచక్రి యంగన
యందు భక్తి నిలుప ♦ నబ్బు సిరులు
నిక్కు మనుచు దీని ♦ ముక్కంటి యెఱుఁగును
నలువ యెఱుఁగు గట్టు ♦ తులువ యెఱుఁగు. 48

తే. కుత్సనుత యవిభక్తిక ♦ తత్సమాంత, శబ్దముల రెంటికొమ్ముల ♦ స్వరము లదుకు
కితరు కర్కద్రిరా జింద్ర ♦ జి త్తనంగఁ, బచ్చవిలుదాలు పెక్కుడు ♦ బం టనంగ. 49

## వ్యంజనసంధి.

క. పొల్లు లగువ్రాల కపతలి, హల్లులు ద్విత్వంబు లగుచు ♦ నసునాంతిక సం
ధిల్లును వ్యంజనసంధులు, తెల్లమిగాఁ దద్విధములు ♦ తెలియఁగ వలయున్. 50

తే. ప్రాణపరుషాదిసంజ్ఞలు ♦ పలికి వాని, యందొకక్కరమునకు ల ♦ క్ష్యములు పలికి
దాని తెఱఁగున నాసంజ్ఞ ♦ దనరునట్టివ్రాల కెల్లను బట్టింప ♦ వలయు నెందు. 51

## అకారాదిసంధులు.

మూ. సూ. సంధిర్నాచోఽ చ్యనుతః.

తే. పొల్ల యగుపూర్వశబ్దాంత♦హల్లుమీఁదఁ, బరపదాద్యచ్చు నిలిచెడుఁ ♦ బ్రాణసంధి
కొమ్ముపైఁ దక్క నితరస్వ♦రమ్ముమీఁద నచ్చు గదిసిన నచట లే ♦ దాంధ్రమునకు.

సీ. కడు లెస్స యగుపట్టు♦కమ్మిపుట్టం బన జాలువారెడునుపు ♦ చ్చడ మనంగ

సిరియున్నఁ బురణించు ♦ చిన్ని నెమ్మోమున వలదు సుమీ యింత ♦ వైర మనఁగ
జన్నెయావులపాల ♦ చవి చెప్ప రా వన రేయొండ విరహాంబు ♦ రేఁచు ననఁగ
మైమెుప్పు చూపట్టెఁ ♦ బైయుంట వెదకినఁ గలదొ యించుక లేదొ ♦ కౌననంగ

తే. ధన మెుకో యింతులకుఁ జక్కఁ ♦ దన మనంగ
నలినము నివాసమా యెల ♦ వాగ హరికి
దేవి యన నీపదింటిపైఁ ♦ దెలుఁగులందు
స్వరము లెనిరినఁ బ్రకృతిభా ♦ వంబె నిలుచు. 53

క. ఒప్పగు పేరెద నొప్పుల, కుప్ప ననారతము నుంచు♦కొను గోవిందుం
డెప్పుడు భోగించు ననం, దప్పక కొమ్మపయిసంధి♦దనరు రమేశా. 54

## అదంతసంధి.

### మూ-సూ. వాతః.

తే. నెట్టన వికల్పమునఁ దల♦కట్టునకును, స్వరము పై నిల్చినప్పుడు ♦ సంధి కలుగు
హరికి బలదేవుతల్లి పె♦ద్దమ్మ యనఁగ, నల్లపాండునిసతి మేన♦ యత్త యనఁగ. 55

## విభక్తిసంధి.

### మూ-సూ. అనాదిషు విభక్తిషూతో వా.

తే. ప్రథమఁ దక్కంగ నితరవి ♦ భక్తులందుఁ
దుదలఁ గొమ్ములు గలవిభ ♦ క్తులకుఁ షష్ఠిఁ
బలుకు కాగుడికిని విక♦ల్పంబువలన
నిల ద్రుతప్రకృతిత్వంబు గలుగుచుండు. 56

సీ. నిన్ను నే నెఱుఁగంగ నే నెంతవాఁడను న న్నేలుకొనుము ఘృ♦ణాసముద్ర
సారె నీకొఱకు నం♦జలి మోడ్చి మ్రొక్కెద నిమ్ము నాకొఱ కైహి ♦ కమ్ము లెల్ల
నీకు నాశ్రితులు వా♦ణీనాథముఖ్యులు గణుతింప నా కేడ ♦ గడయు నీవె
నిలువఁ జేయుము నాకు నీయందు నతిభక్తి స్వజనులం దర్మిలి♦నిజము నీకు

తే. ద్రౌపదికి నక్షయాంబర♦దాన మిచ్చి, సవ్యసాచి కాయోధన♦జయ మొసంగి
ప్రోచుపగిదిని మమ్ము నె♦ప్పుడును గావు,మయ్య శ్రీకృష్ణ యనఁగ ♦ లక్ష్యంబులయ్యె.

తే రాముఁ డధికుండు తారక♦బ్రహ్మ మాత్రి, తొఘసురధేను వాహేటి♦యనుజు లహిత
భంజను లటంచుఁ బ్రథమావి♦భక్తులందుఁ, గొమ్ములకు సంధి వచ్చు ని♦త్యమ్ముగాఁగ 58

తే. కూర్చి విడిచి ద్వితీయఁ బ ♦ ల్కునవి మూఁడు
నవతలివిభక్తిఁ దెలుపువా♦క్యములు నాల్గు

వలనఁ గంటె లోపల నను ♦ వచనములును
బదివిభక్తులు లో ద్రుత ♦ ప్రకృతు లయ్యె. 59

సీ. తాటక నొకకోల♦ధరణిపైఁ గూల్చెను మొక్కలపుసుబాహు♦ను ఖండఁజేసె
మానుల నానంద ♦ మగ్నులఁ గావించె వారిచే నందె దీ♦వనలు పెక్కు
జనకుని చేత న♦ ర్చనములు గావించె ఘనతతో నధ్వరా♦గారమునను
వరశక్తితోడ నీ♦శ్వరువిల్లువిఱిచెను నరులకంటె నమర్త్య ♦ వరులు పొగడ
తే. వెస విదేహునివలన ను♦ర్వీతనూజ
మిథిలలోపల నుద్వాహ ♦ విధిని జెంది
ద్యుమణికులుఁ డన నివి విభ♦క్తులు పదియును
ధరణి ద్రుతప్రకృతికలు ని ♦ త్యముగ నగును. 60

## భూతార్థక్రియాసంధి.

### మూ. సూ. నిత్యమనుత్తమపురుషక్రియా స్వితః.

తే. వసుధ నుత్తమపురుషైక ♦ వచనమునను
దక్క భూతక్రియాపదాం ♦ తములఁ గల్గు
నిత్తులకు మీఁద నచ్చులు ♦ వాత్తునపుడు
నిత్యముగ సంధులు ఘటించు ♦ దైత్యదమన. 61

తే. పుడమి సూత్రోక్త ముత్తమ ♦ పురుష మనుచుఁ
దత్పురుష మెల్లఁ గొన రాదు♦తద్బహూక్తి
మున్ను తిజ్మధ్యములతోడ ♦ నెన్నకతన
నిత్యముగఁ బ్రాణసంధి దా ♦ నికి ఘటించు. 62

తే. వనిని దీవించిరఁట మునీ ♦ శ్వరులు నిన్ను, రవిజు సేలితివఁట నీవు♦రామచంద్ర
మీరు గట్టితిరఁట కపు ♦ లార జలధి, వింటి మీవార్త మేమన♦వెలయునిట్లు. 63

క. విరచించెను శ్రీనాథుఁడు, ధరణిని శృంగారనైష♦ధంబునఁ గూర్చుం
డిరి యొండొరు నని కానక, పరపురుషక్రియలఁ బ్రకృతి ♦ భావముఁ గలదే. 64

వ. నైషధంబున గుడిమీఁద విసంధిగా శ్రీనాథుఁడు చెప్పినపద్యము. 65

మ. బలభిద్వహ్నిపరేతరాజవరుణు ♦ ల్పర్యుత్సుకత్వంబు సం
ధిలఁ గూర్చుండిరి యొండొరుం గదిసి యు♦ర్థం దత్ప్రదేశంబున
న్నలనాళీకమృణాళనాళలతికా ♦ నవ్యప్రణాళీమిళ
ల్లలనాలాపకథాసుధానుభవలీ♦ లాలోలచేతస్కులై. 66

క. గరుడధ్వజ ప్రథమోత్తమ, పురుషైకవచనము లెల్ల ♦ భూతార్థమునన్
ధర నగును ద్రుతప్రకృతులు, భరియించె నుపేంద్రుఁ డేను ♦ బ్రతికితి ననఁగన్. 67

## వర్తమానక్రియాసంధి

తే. వర్తమానత్రిపూరుష ♦ వచనములకు, జరుగుస్వరసంధు లని శబ్ద ♦ శాసనుండు
చెప్పఁ డయ్యెఁ గొమ్ముల సంధి ♦ సిద్ధమగుటఁ, బ్రథమసూత్రంబునన కాన ♦ బడుటఁ జేసి.

మ. చనుచున్నాఁ డదె సీరి గోపకులు ప ♦ జ్జం జీరుచున్నా రహో
యనుచున్నా వఘవైరి నీ వరుగు కా ♦ ర్యం బే మన స్త్రీరలు
న్వినుచున్నా రెఱుఁగింపుఁ డెద్దియును దా ♦ నే చెప్పుచున్నా నిఁకన్
జనులారా చోరనీయ మావ్రజము ని ♦ చ్చ ల్నిల్పుచున్నా మనన్. 69

## భావిక్రియాసంధి.

తే. భావిపదములలో ద్రుత ♦ ప్రకృతి గాన, నొర్వఁ గల నను నుత్తమైకో ♦ క్తి దక్కఁ
దక్కినవి శృంగములు తుదిఁ ♦ దాల్చుకతన, స్వరపరము లైన నిత్య మై ♦ సంధిఁ జెందు.

తే. కావఁ గలఁ డచ్యుతుఁడు మెచ్చఁ ♦ గల రమరులు
తోడరఁ గల వర్కనందను ♦ తోడ నీవు
మెలఁగఁ గల రానరుపిఱుంద ♦ మీరు భూమి
కాంతులార మేము చూడఁ ♦ గల మనంగ. 71

## పరిమాణసంధి.

మూ. సూ. పరిమితౌ సమస్తానామ్.

సీ. కనిపెడు వ్రేలెడు ♦ కమికెడు జేనెడు మూరెడు చేతెడు ♦ బారె డనఁగఁ
జేటెడు పుడిసెడు ♦ చేరెడు దోసెడు గంపెడు పుటికెడు ♦ గాదె డనఁగఁ
జెంబెడు దుత్తెడు ♦ చెరవెడు బిందెడు పఱఁటెడు కుండెడు ♦ శాసె డనఁగఁ
బారెడు చిట్టెడు ♦ పడెడు సోలెడు తవ్వె డామానకుంచెడు ♦ తూమె డనఁగఁ
దక్కె డన వీసె డన నొక్క ♦ చిక్కె డనఁగ
వాటె డన మోపె డనఁ బెద్ద ♦ వామె డనఁగ
బరిమితార్థంబు తుది నిల్చు ♦ పట్ల నిట్లు
ప్రాణముల నెల్లఁ దఱిమి వ ♦ క్రములు బలయుఁ. 72

## తద్ధర్మార్థక్రియాసంధి.

మూ-సూ. న స్యా త్తద్ధర్మోతః.

తే. ఊర్విఁ దద్ధర్మమునఁ బ్రథ ♦ మోత్తమాఖ్య, పురుషముల నేకవచనముల్ ♦ పోవ విడిచి
కడమ పదములు లిజ్మధ్య ♦ కములు గానఁ, గొమ్ము-లను బ్రాణసంధులు ♦ గూర్చు టొప్పు

క. కాంతు రజఃప్రభృతులు నిను, సంతతమును బ్రోతు వీవు•సనకాదుల మ
ర్దింతు రభవుండు నీవును, బంతంబుల ఖలుల ననుచు•భావింతు మదిన్. 74

క. వదలక తద్ధర్మములను, బొదలెడు ప్రథమోత్తమాఖ్య•పురుషైకవచః
పదములు ద్రుతప్రకృతు లగుఁ, బదరును వతఁ డోర్తు నేను•బలుమఱు ననఁగన్.

## వర్తమానార్థ ద్రుతప్రకృతులు.

### మూ. సూ. చో ర్వా స్యా ద్వర్తమానవిహితస్య.

తే. పదపదార్థ మపేక్షింపఁ•బడినయట్టి, వర్తమానార్థమున షష్ఠ•వర్ణశృంగ
కంబుతుదిఁ గల్గుపదము వి•కల్పమున ద్రు, తప్రకృతి యగుఁ గైటభ•దర్పదళన. 76

క. కేరుచు నొయ్యన డగ్గరఁ, జేరుచు నురుముష్టిహతికిఁ • జిక్కక వేగం
దారు చనాంకృతిఁ గ్రమ్మఱ, దూరు చథోక్షజుఁడు మల్లుఁ•ద్రుంచె ననంగన్. 77

## తదాదులు.

### మూ. సూ. తద్వ త్తదాదిజస్య.

క. తుదిగుడుల నదుకునది యిది, మొద లగుపదముల వికల్ప•మున స్వరసంధు
ల్పదతి య దెవ్వతె చూపుమ, యది యిది యని నన్నుఁ బలుక•నన లక్ష్యంబుల్. 78

## కిమాదులు.

### మూ. సూ. ప్రాయ స్తు స్యా త్కిమాదిక స్యేతః

క. కమలాక్షి యేమి యను వా, క్యము మొద లగు వానితుదలఁగ•లగుడులను బ్రా
ణము లదుకు వికల్పంబున, హిమగిరి యే మనియె నేమి•యిచ్చె మన కనన్. 79

## అపిశబ్దసంధి.

### మూ. సూ. అపిశబ్దే తో లుగ్వా స్యాత్.

క. ఏని యనుమాటకడపలఁ, గానంబడునిత్తుమీఁదఁ•గదిసినచోటన్
బ్రాణములు సంధి గాంచును, బూని వికల్పంబువలనఁ • బుణ్యచరిత్రా. 80

తే. పలుకుచెలి యను నాప్రాణ•భర్తయైన, వనజభవుఁ డేని యహికుల • స్వామియేని
నీమహత్త్వంబు వర్ణింప•నేర్చు నెట్లు, నా నుదాహరణంబులు • దానవారి. 81

## క్త్వాప్రత్యయాంతార్థసంధి.

ఆ. వారిజాతనేత్ర • క్త్వాప్రత్యయాంతార్థ, ములు వచింతుఁ దెలుఁగు•పలుకులకును
దైస్వరంబు లుండు•పట్టులఁ బ్రకృతిభా, వంబు గాని సంధి • వాటపడదు. 82

ఆ. కాంచి యాలకించి • యెంచి యాలోకించి
దొరసి యాడి యోడి • యొరగి యొఱఁగి

యంటి యొచ్చియిచ్చి యని♦యాడుకొని యొత్తి
యొనసి యేగి యాగి ♦ యనఁగ వచ్చు. 83

## ఇకారాదేశవిభక్తులు.

మూ.సూ. ఇచ్చ విభక్త్యన్తిమస్య.

క. లలి నాదేశము లగుని, త్తులు సమసనములను జేత ♦ తోడ వలన లో
పల ననునివి మొద లగుపలు, కులతుదిఁ దలకట్టులకు వి♦కుంఠతనూజా. 84

ఆ. కృష్ణువలనిబలిమి ♦ కేశవుతోడిస, ఖ్యంబు శకటదాన♦వారిచేతి
ప్రోపు భాగవతుల♦లోపలిగణనయు, ధవళవాహనునకుఁ♦దక్కఁ గలదె. 85

## అల్యాదేశము.

మూ.సూ. జే రలిచ.

ఆ. కడవిభక్తులైన నుడుగుల కలి యను, నాగమంబు వచ్చు నంత్యములను
సమసనమున శేష♦శాయియందలిభక్తి, వాడమునతఁడె లోక♦పూజ్యుఁ డనఁగ. 86

## ఆదిలోపము.

మూ.సూ. శబ్దాత్తచ్ఛబ్దాఽతో లుక్.

తే. శబ్దముతుదను నది యను ♦ శబ్ద మునకు, నప్పు డది యనుపదమున ♦ కాది నుండు
నత్వము వికల్పమున లోప ♦ మగును గాన, నిది ప్రకృతిభావమున నుండు ♦ నిందిరేశ.

తే. పొనఁగు లోపప్రకృతిభావ♦ములను వరుస, బాపనది కోమిటిది మంచి♦కాఁపుది యన
మహిని బాపనయదియుఁ గో♦మటియదియును, గాఁపయదియును నననంగ భ♦క్తజనవరద.

## ఉదాదేశరేఫాగమములు.

మూ.సూ. దారార్థే త ఉ దపి రః.

తే. కొనలఁ దలకట్లు గలసురో♦త్తులకు మీఁదఁ
గర్మధారయసమసన♦కల్పనమున
నా లనుస్త్రీలింగదేశవా♦క్యంబు గూర్ప
మహి నుదాదేశరేఫాగ♦మములు వచ్చు. 89

ఆ. బుద్ధిమంతురాలు ♦ పుణ్యాత్మురాలు ద, యాసమగ్రురాలు ♦ దాసురాలు
వినుతశీలురాలు ♦ ఘనురాలు గంభీరు, రాలు విష్ణుపెద్ద♦రాణి యనఁగ. 90

## టుగాగమము.

మూ.సూ. సామానాధికరణ్యే హ్రస్వాదన్తానాం టుగాగమోఽచిస్యాత్.

క. శమితాఘ కర్మధారయ, సమసనమునఁ దుదిని గొమ్ము ♦ సంధిల్లెడుశ
బ్దములు వికృతిఁ బొల్లటకా, రము వెట్టుక సంధిఁ జెందుఁ ♦ బ్రాణములోడక. 91

ఆ. అక్కజంపుటడవి ♦ నలశూర్పణఖముక్కు, మెఱుఁగుటంపమొనను ♦ దఱిగి పైఁ జెఁ
జిగురుటాకు గోటఁ ♦ జిదిమినచాడ్పునఁ, గఱకుటసుర లులుక ♦ గ్రహపకులుఁడు. 93

విశేషణాంతద్రుతాగమము.

మూ.సూ. ధాతుపదసమ్భవానాం విశేషణానా
ముత స్తథాన గచి.

తే. తెలిని వైపదములకువి ♦ శేషణంబు, లగుక్రియాపదములతుది ♦ నమరుశ్ఫంగ.
మునకు వచ్చు నాగమ మయి ♦ పొల్లుద్రుతము, ప్రాణపర మైనఁ గర్మ ధా ♦ రయమునందు.

క. అనుటయు నతండు కవ్వడి, కనుఁగొనియెడునతఁడు మాద్రి ♦ కడపటికొడు కా
మొనసందునతఁడు వడముడి, వెనుసనునతఁ డర్కసుతుఁడు ♦ విరోధుఁ డనంగన్. 94

షష్ఠీసమాసద్రుతాగమము.

మూ.సూ. షష్ఠ్యా ఉతో చి ను మ్నే చ.

తే. కొమ్ముమీఁద షష్ఠీసమా ♦ సమ్మునందు, న చ్చెదురఁ బొల్లుద్రుత మగు ♦ నాగమంబు.
కొడుకునాలు శేనుఁగునొడ ♦ ల్తొడవునొఱపు, రాజునానతి ధేనువు ♦ నోజ యనఁగ. 95

ఆమ్రేడితసంధి.

మూ. సూ. ఆద్య స్యామ్రేడితే స్స్యలోప శ్చ.

తే. ఒక్కమాటయె రెండుమా ♦ ఱులుచ్చరింప, దానిపే రార్యు లామ్రేడితం ♦ బటంద్రు.
పృథివిఁ దత్పదములలోనఁ ♦ బ్రథమపదము, తుదిని సంధి ఘటించు న ♦ చ్చెదిరినపుడు. 96

తే. అచ్చటచ్చట నాడాడ ♦ వచ్చు నొక్క
డొక్కఁ డయ్యారె యారె యో ♦ హోహో నందు
పట్టి యనఁగ నామ్రేడిత ♦ పదము లందు
మొదలిపదములతుద సంధి ♦ గదియుఁ గృష్ణ. 97

అనుకారసంధులు,

మూ.సూ, అహామాదీనాం ద్విత్వం లోపో నమ ఆదికే విసర్గస్య,

సీ. అనుకరించెడుచోట ♦ నవ్యయాదులకొనఁ గలబొట్టుగవకు దీ ♦ ర్ఘంబులకును
వచ్చు లోపము శేశ ♦ వాయ తుభ్యం నమ యనఁగ రామోఘనం ♦ హా ర్త యనఁగఁ
బూర్ణంబులకు నోష్ఠ ♦ భూతానునాసికశృగంబు జడ్డను ♦ జెంది నిలుచు
నంబుజాక్ష తవ దా ♦ సోహ మ్మనంగను బొల్లులకును ద్విత్వ ♦ ములు ఘటించు

ఆ. బండితో త్తరులు కృ ♦ పాసముద్రో గురు, జి త్తటంచుఁ జదివి ♦ చెప్ప వినుచు
నసురవైరి విడిచి ♦ యన్యదైవతములఁ, గొలుచుమూఢమతులు ♦ గలరె యనఁగ. 98

వ. ఇవ్వి స్వరసంధు లనంబడు నింక వ్యంజనసంధు లెట్టి వనిన. 99

## అద్భుతశబ్దసంధి.

మూ.సూ. భో రద్భుతశబ్దార్థే.

ఆ. అద్భుతార్థవాచ•కాంధ్రశబ్దంబున, నడిమి వ్రాఁతకొమ్ము• చెడును నిలుచు
హరి ధరించెఁ గేల • నబ్రంపుగిరి యనఁ, బ్రావె నబ్బురంపు•దమువ మనఁగ. 100

## పుకారసంధులు.

మూ.సూ. పో శ్చ తదాద్యర్థవాచకే షూతః.

తే. అప్పు డెప్పుడు కప్పురం • బిప్పు డనుచుఁ, బలుకుచో వీనినడిమి వ్రాఁ•తలకుఁ గలుగు
కొమ్ములుండును బోవును గొమ్మ.కప్ర, మప్డు గా కెప్డు మేనఁ బూ•యఁ గల దనఁగ.

## లుకారసంధులు.

మూ.సూ. వికృతిపదే లా టో రపి.

ఆ. అవని శృంగసహిత•మగుతృతీయాంతస్థ, మునకు డాపలించి• తెనుఁగులందుఁ
గలటకారశృంగ•ములు పోవు నుండు ని, ట్లనియు నిట్టు లనియు • ననఁగఁ గృష్ణ.102

## రేఫసంధి.

మూ.సూ. ఉపధా రే శ్చ వితశ్చ లు గ్వా స్యాత్.

క. కడవర్ణమునకు దాపలి, కడరేఫముగుడుసు లుక్కు• గాంచును దనకుఁ
గుడిని చికారము లుండెడు, నెడల వికల్పమునఁ బన్న•గేశ్వరతల్పా. 103

క. పేర్చిరి పేరిచి రరిఁ బరి, మార్చిరి పరిమారిచిరి క్ర•మంబున ధనముల్.
గూర్చిరి గూరిచి రప్పులు, దీర్చిరి తీరిచిరి నాఁగఁ • దెల్లం బయ్యెన్. 104

తే. మొదల రేఫాక్షరంబు నా•పిదప దాని
జడ్డయును గూర్చి యొకటిగాఁ • జదువుకొనుచు
ముందు జడ్డయు వెస రేఫ•మునకు బదులు
గిలుక విభజించియు లిఖింతు • రిలఁ గుమతులు. 105

క. అఱఁటులఁ బఱఁటులఁ బఱిపెల, గఱిఁపెల మొఱిఁపెలను గలఱ•కారము లెల్లన్.
ధర నెఱసున్నలు నగు న,య్యఱఁటులఁ బఱఁటులను ద్రుతము•లగు వలసినచోన్.106

## నరలడశృంగసంధులు.

మూ. సూ. పదమధ్యనరలడానా ముత శ్చ, పూర్వప్రయోగసిద్ధా
నాం లోపో వా స్యాత్.

క. ధరఁ బదమధ్యనరలడా, క్షరములకొమ్ములు వికల్ప • కంబున విద్యా
ధరసన్నుత లోపము లగుఁ, బురాతనకవిప్రయోగ • ములఁ గొన్నింటన్. 107

ఆ. కాన్పు తూర్పు తెల్పు • గాడ్పు కానుపు తూరు, పచ్చు తెలుపు గాడు•పనుచు నిట్లు
కొమ్ము లడఁగు నుండుఁ • గొన్నింటఁ దొల్లింటి, వారు కావ్యములను• వాడుకతన. 108

క. పద మూనుదుఁ బదరుదు: బొద, లుదుఁ బాడుదు ననుచు నిట్లు • లోకంబున నొ
ప్పిదము లగుకొన్ని పదములఁ, గదలవు నడికొమ్ము లాది • కవు లాడఁబడమిన్. 109

ఆ. వినుఁడు చొరుఁడు తెలుఁడు • విడుఁ డనుపలుకులు
చిఱుఁతబొట్లమీఁదఁ • జెందియునికి
నరసిజాతనేత్ర•నరలడాక్షరముల 110
కొమ్ము లడఁచి సంధిఁ • గూర్ప రాదు.

## త్రివిక్రమమతసంధులు.

మూ. సూ. తేషా మిత శ్చ తద్వ త్రివిక్రమమతేన.

ఆ. నడిమినరలడలకు • గుడు లేగు నుండును, ధరఁ ద్రివిక్రమునిమ•తమునఁ గొన్ని
పూన్కి గూర్మి కల్కి • బుడ్పి పూనికి గూరి, మనదు కలికి బుడిపి • యనుచు నిట్లు.

చ. కొలఁదిగ మున్ను చెప్పెఁ జలి • కొండనృసింహుఁడు వెల్గ యంచు నీ
పల నగసాలరుద్ర పను•వాఁడును మొల్క లటంచుఁ గూరిచెం
డెలియక కొంద ఱిట్లు విక్ర•తిం బదమధ్యమునన్ ల కారరే
ఫలఁ దలపైయుకారమును • బాపుదు రార్యులు నవ్వునట్లుగన్. 112

వ. ఇందులకు నినకొండలో గుంటిపల్లిభాస్కరయగారిసముఖమందుఁ గందుకూరి రుద్రయ
గారు చెప్పినపద్యము. 113

చ. వెలగకు వెల్గ యంచు సర•విం జలికొండనృసింహుఁ డాడఁగా
మొలకకు మొల్క యంచుఁ గవి•ముఖ్యుఁడు రుద్రప పల్కె దోసమే
భళిభళి మంచిమాటయె ప్ర•బంధము నా జలరాశి యందులో
పల నెరసు ల్గ్రహింతురె య•పారములౌ మణు లెల్ల నుండఁగన్. 114

## కవిభల్లటమతసంధులు.

మూ.సూ.కవిభల్లటైః క్రియాణాం నామ్నాం చోల్లోప ఇష్యతే హ్యాము.
ప్రథమైకవచనమాత్రే వికృతౌ నాన్తాదయోఽపి కథ్యన్తే.

తే. ధాతుపదములకడపటఁ • దనరురేఫ, శృంగములకు లోపంబులు • చెల్లుచుండు
హల్లు పైకొన్నచోఁ గవి • భల్లటార్య, మతమున వికల్పనంబునఁ•బతగగమన. 115

తే. సర్వగతుఁ డని హరి నెన్ను♦దు ర్విబుధులు
పరమపురుషుని గాఁ దలం♦తురు తపసులు
*శ్రుతిమయుం డని చెప్పుదు ర్భా♦సురులు నతని
బ్రహ్మ మనుచు నెఱుంగ లే♦ర్దనుజవరులు. 116

సీ. ఖల్లటవిరచిత♦ఫక్కిలో సూత్రంబువలనను బైహల్లు ♦ నిలుచునపుడు
ప్రథమైకవచనము♦ల్వలి కడుచోటను సమసనములు గూర్చు♦సమయమునను
దెనుఁగునామంబుల♦కొనను నుండెడునరలడలకొమ్ములు విక♦ల్పంబువలనఁ
గాంచును లోపము♦ల్గన్నాసెఁ గనుమూసె గోర్నెటెఁ జెక్కట♦గోరు నాటె.

తే. మరుఁడు విల్వూనె విలుపూనె♦మధుఁడు జాతి
ననల వీడ్కొనియెను వీడు♦కొనియె నసఁగ
సాయపాన్వయవేంకట♦క్ష్మాపదత్త
కామెపల్యగ్రహారన♦గర్యధీశ. 117

తే. కాంతచన్గవ చనుగవ♦ కాన్తెఱుపులు
కాఱుమెఱుపులు వాల్గంటి♦కలికి వాలు
*గంటి చేడ్వాటు చేడుపాటు♦ గాంచె ననుచుఁ
దెలుఁగుసమసనముల నిట్లు♦ పలుక వచ్చు. 105

తే. చట్టుత్రాతికిఁ జట్రాయి గట్టుతేవి, పట్టి యనుచోట గట్రేని♦పట్టి యనుచు
సమసనములటకారశృం♦గములు నడఁగు, నాదిశబ్దంబు సూత్రంబు♦నందుఁ గలిమి. 119

## ఔపవిభక్తికములు.

మూ. సూ. ఔపవిభక్తికసంజ్ఞా వర్ణా ష్టింప్టా ద్యదయో భవ స్తీహ,
రుల్వాదే ర్నామ్నాం స్యు స్తేహి విభక్తౌ సమాసే చ.

సీ. అవిభక్తికము లగు♦వాంధ్రనామములందుఁ బ్రథమావిభక్త్యేక♦భాషణముల
కొన నుండురుల్వాదు♦లను బాఱఁ దోలి విభక్తులందును సమా♦సోక్తులందు
నవని నాదేశంబు♦ లగుచుఁ డింట్యాద్యక్షరంబులు నిలుచుప♦దంబు లెల్ల
నౌపవిభక్తికా♦హ్వయము లై కృతులను బహువిభక్తులను జూ♦పట్టుచుండు
నిపుడు చెప్పినరుల్వాది♦లిపులు కొన్ని
యందు నాదేశములు లేక ♦ యప్పటట్లు
సమసనవిభక్తులను రెంట♦నమరి నేని
యవియు నౌపవిభక్తికా♦హ్వయము లయ్యె. 120

సీ. రలవర్ణములశృంగ♦ములకును గుడులకు దాలకొమ్ములకును♦డీలు వచ్చు
నీటికి దాఁకపం♦దిటికిఁ దోఁడేటి కంబటికిఁ గూటికి గుడి♦పాటి కనఁగ
జడ్డలు గలనలా♦కురశృంగములకును గొన్నిమాటలకు లా♦గుడుసులకును
గట్టిబొట్టులకుడి♦కడ డుకారములకుఁ బూర్ణయుక్తంబు లై♦ పొందుఁ డీలు
చంటి కింటికి గొంగగు♦ద్దంటి కఱఁటి
పంటికిఁ దుపాకిగుంటికి♦ రెంటి కనఁగ
నీటులకుఁ దిత్తు లగునూతి♦ కేటిమిత్రి
కనఁగ వష్టిని గొన్నింటి♦ కమరు నిట్లు. 121

సీ. పాలేటికాలువ♦ పందిటిగుంజ తాఁచేటినో రంబటి♦పిండికుండ
కాటిపాపఁడు బోటి♦కాల్వ యింటిమగండు గొడ్డంటినరుకుడు♦ గుంటికోవి
ముంజేతికంకణం♦బులు చేతిసారకాయ కొత్తిపిరుఁడు పెద్ద♦గొత్తి చెక్క
నాఁపజొన్నలు కతి♦వేఁపపూవులదండ లలపాఁపమేతరి♦ యంపములకు
లినుపపెనమునఁ బోసిన♦మినుపదోసె లనుపపప్పును జొక్కంపు♦టెనుపనేయి
యనుచు నిట్లుసమాసంబు♦లందుఁ గొన్ని
పలుకులను నిల్చు నౌపవి♦భక్తికములు. 122

## అనౌపవిభక్తికములు.

సీ. దూరు పెనుబిడారు♦ తోలకరి పుల్లరి చాలుపా లరవాలు♦జగిలి మొగిలి
యీడు జోడును గీడు♦నెన్ను పన్నును జెన్ను కల్లు జల్లును బొల్లు♦గాలి జాలి
చెందు డిందును దండు♦ చేదోయి ప్రాయి వేయి పాదు లేదూదేదు♦గేదముత్తి
గీము తొల్లిటిబాము♦ మోము పున్నమనోము కొమ్మిన్ను తలదిమ్ము♦బొమ్ము సొమ్ము
మనుము మొదలగువికృతినా♦మంబు లొక్క
కొన్నితుదల రుల్వాదులఁ♦ గూడుకొనియు
లలి విభక్తులను సమాస♦ములను రెంట
భువి నౌపవిభక్తికం♦బు లగుచుండు. 123

## నువిభక్తిలోపము.

మూ. సూ. ప్రథమావైభక్తికమో ర్బిందుశ్చ మహాన్పతిక్రియార్థే తు.

తే. పడిరొ నను క్రియతుది నిల్పఁ♦ బడియెడు నెడఁ
ప్రథమ యగుమూకు సమసన♦పదమునందుఁ

బెలుచ నాదేశ మగుఁ బూర్ణ♦బిందు వదియు
లోపమును జెందును వికల్ప♦రూపములను. 124

క. పడఁతి ప్రియంపడియె భయం, పడియె సుఖంపడియె సంభ్ర♦మంపడియెఁ బదం
పడియెఁ బ్రియుపడియెఁ గడుభయ, పడియె రమించి సుఖపడియె♦భ్రమపడియె ననన్.

తే. భ్రాంతిపడి చింతపడి యను♦పట్లఁ బెద్ద
సున్న గలుగదు కొనను మూ♦సున్న యగుట
బలము పడియె మదేభము ♦ పడియె ననిన
జెడి చనదు మూ సమాసంబు♦నుసుగు గామి. 126

## పువర్ణాదేశము,

### మూ. సూ. తస్య సమాసే పుంపూ.

క. ఆదివిభక్తిము కారము, యాదవవర కర్మధార♦యసమాసమునన్.
మేదినిపైఁ జెందుఁ బువ, ర్ణాదేశం బది సబిందు ♦ వగు వలసినచోన్. 127

తే. పడఁతి యబ్రపుటూరు ల♦బ్రంపుటూరు, లతివచోద్యపుటూరు చోద్యంపుటూరు
మగువసూత్మపుఁగౌను సూత్మంపుఁగౌను, కలికిచొక్కపుమేను చొ ♦ క్కంపుమేను.

## అథర్వణమతసంధులు.

### మూ. సూ. నమ్నోతో హల్యథర్వణాచార్యమతాత్.

తే. నమసనమున నామాంతశబ్దం♦గముల కెల్ల, హల్లు గదియ స్వార్థంబునఁ♦బొల్లద్రుతము
వికృతి నాగమ మై ద్రుత ♦ ప్రకృతిపగిదిఁ, గాంచు సంధి నథర్వణ♦కవిమతమున.

క. చనుగవకుఁ జనుంగవ యనఁ, దనరుఁదలిరుజొంపమునకుఁ ♦ దలిరుంజొంపం
బన వచ్చు ననుఁగువెలఁదికి, ననుఁగున్వెలది యన శిష్ట ♦ మగు స్థిరపరతన్. 130

## పదమధ్యద్రుతలోపబింద్వాదేశములు.

### మూ. సూ. శత్రర్థేతూత శ్చనో స్తస్యస్యాచ్ఛ పూర్ణబిన్దురపి.

ఆ. తెలుఁగువర్తమాన ♦ ములవత్తువర్ణంబు, కొమ్ముపిఱుఁద ద్రుతము♦ కొమ్ముమిరినఁ
గొమ్ము లోప మగు ద్రు ♦ తమ్ము పూర్ణం బగు, క్షమను గొన్నిటను వి ♦ కల్పమునను.

క. చనుచును బూనుచు నెన్నుచు, ననుకొన్నిటఁ దక్క నంచు ♦ ననుచును వించున్
వినుచును గనుగొంచును గను, గొనుచును దించుఁ దిను చనఁగఁ ♦ గూడును గృతులన్

తే. ధాతుపదములనడుమను ♦ దటలపిఱుఁద
వెలయుద్రుతములు స్వరసమ ♦ న్వితము లగుచుఁ

దొలఁగి తమచోటఁ బూర్ణబిం ♦ దువుల నిలుపఁ
గొన్నిటను గనుగొందుఁ జే ♦ కొంటి ననఁగ. 133

## ప్రథమైకవచనద్రుత ప్రకృతులు.

మూ. సూ. వాత్వాస్వదో ర్ద్రుతస్య స్యా ల్లుక్.

క. శ్యామాంగ నేను దా నను, నీమాటలకొనద్రుతంబు ♦ లేగు నిలుచు హ
ల్లామీఁద నుండునప్పుడు, నే మనుదును నేను మనుదు ♦ నీకృప ననఁగన్. 134

తే. తాను నే ననుపలుకుల ♦ లోని ద్రుతము, లడఁగుచో మీఁదఁ బరుషంబు ♦ లసురదమన
సరళలిపి లగుఁ దద్ద్విత్వ ♦ క్షరము లర్ధ, బిందు లగుఁ దాఁ జనంగ నేఁ ♦ బిలిచి తనఁగ.

## పదాంత ద్రుతలోపము.

మూ. సూ. వాక్యాన్తగతపదానాం చ.

క. పన గలనీసాదికముల, వసుమతి నొక్కొక్క పదము ♦ వాక్య మనంగా
నెసఁగుఁ దదంత్యపదముతుదఁ, బొసఁగునకారంబుపొల్లు ♦ పోవు న్నిలుచున్. 136

తే. దానవారాతి కేళికో ♦ ద్యానసీమ, నాకభూజంబు చెంతఁ గాం ♦ తాలలామ
ననఘగుణధామ సత్యభా ♦ మను బెరిమను, గలయు నిచ్చలు ననఁగల ♦ క్ష్యంబులయ్యె.

## పదాంతప్రాణలోపము.

క. వాంతపదాంతద్రుతమున, కెంతయుఁ బ్రథమావిభక్తి ♦ కే తెంచుతృతీ
యాంతస్థంబునకుం బ, ద్యాంతంబున స్వరము లోప ♦ మగుఁ గొన్నింటన్. 138

క. నలినాక్ష తెలుఁగుపద్యం, బులకడపల నుండునలల ♦ పొల్లులకు మహీ
స్థలి గుడుసులు శృంగములును, నిలుపరు చదువునెడ లాక్ష ♦ ణికు లెచ్చోటన్. 139

## ద్రుత ప్రకృతికాంతబిందుసరళాదేశము.

మూ. సూ. పరుషా ద్రుతప్రకృతికా త్సరళా స్స్యు స్తద్ద్రుతం
చ బిన్దు స్స్యాత్.

సీ. ధర ద్రుతప్రకృతిక ♦ బ్దంబుల పైఁ బరుషంబులు నిజసర ♦ ళంబు లగును
ద్రుతములు ఖండబిం ♦ దువు లగు నాపట్ల గాఢేయమునివెంటఁ ♦ గదలి నడచెఁ
జరణపంకజధూళిఁ ♦ జట్టు నాతిగఁ జేసె వెసఁ డొక్క మనకుండ ♦ విల్లు విఱిచె
ధాత్రీతనూభవఁ ♦ దగ వివాహం బయ్యె గురువైభవంబునఁ ♦ బురికి వచ్చె

ఆ. నినకులేంద్రుఁ డనఁగ ♦ నివి యుదాహరణంబు, లిట్టిచిన్ని సున్న ♦ లెల్లఁ గుఱుచ
లిపులమీఁద నుండు ♦ నపుడు గొప్పలు నగుఁ, గడమ వ్రాలమీఁదఁ ♦ గావుగాని. 140

ఆ. ముంగమురువు దాలి♦చెం గాంత యన నిట్లు, గొప్పసున్న లగును♦గుఱుచమీఁద
రాజె నగ్ని గాలి♦చేఁ జాల నన నిట్లు, నిడుదమీఁదఁ గావు ♦ నిండుబొట్లు. 141

## ద్రుతప్రకృత్యంతసరళాదేశము.

మూ.సూ. అవికారగతే తస్మిన్నపి సరళా ఏవ సన్తి తే పరతః.

సీ. అవని ద్రుతప్రకృ♦త్యంత ద్రుతంబులు చెడి బిందువులు గాని♦యెడల వాని
వలపలిపరుషము♦ల్సరుసతో సరళంబు లవుఁ గాని యచట బిం♦దువులు లేవు
తండ్రిపంపునను గాం♦తారంబునకు నేగి సమదవిరాధుని♦జావ మొత్తె
నతివతోడను డేకు♦టాకుటింట వసించెఁ గనకమృగంబును♦దునిమి వైచె
భామినిని బట్టుకొనిపోవు♦పఙ్క్తికంఠు
నంతకునిఁ జేర్చెఁ బుత్రమి♦త్రాన్వితముగ
నగరమునకు మహీజాత♦ను గొనివచ్చె
రాముఁ డర్కకులాంభోధి♦సోముఁ డనఁగ. 142

## ద్రుతప్రకృతికాంతద్రుతలోపము.

మూ. సూ. లుగ్వా ద్రుతప్రకృతికాత్పరత స్సరళే స్థిరే చ స
స్య స్యాత్.

సీసమాలిక. సరళంబులును స్థిరా♦క్షరచయంబును ద్రుతప్రకృతిశబ్దంబుల♦పైని గదియ
నపుడు తదంతద్రు♦తాక్షరంబులు వికల్పమున లోపంబులై ♦ పరఁగుచుండు
జనియించె గరుడకే♦తనుఁడు దేవకియందుఁ బెరిగెను గోపికి ♦ బిడ్డఁ డనఁగ
నభినుతిఁ గాంచె జం♦భారిముఖ్యుల చేతఁ బూతనను జయించెఁ♦బురిటిలోన
ననుపమస్థితి డెంద♦మున భీతి నొందక చంపెను డింభుఁడై♦శకటదైత్యు
నడఁచె దుష్టాత్ముఁ దృ♦ణావర్తు మెడఁ బట్టి తిగిచి వ్రేపల్లెను ♦ దిక్కుఁ జేర్చి
గర్గుచే బహునామ♦కములు గాంచెను నెఱపెను బాలలీలలఁ ♦ బెక్కుగతులఁ
బొడచూపె ఖేచర♦భూచరావలిఁ దల్లి కాననంబునను ఖ♦గాలి మెచ్చఁ
గదలె ఘోషాంగనా♦సదనంబులకు వెన్న మ్రుచ్చిలియును గంట ♦ మ్రోఁగ కుండఁ
జేసె ఛిద్రంబులు ♦ క్షీరభాండంబులఁ బలికెను ఛలవాక్య♦ముల వనితలఁ
బడవైచె ఝంపాప్ర♦భంజనుం డన మద్దు లరిగెను ఝిల్లీర♦వాటవికిని
వదలక కాచె లే♦వలు మీఱఁ గ్రేపుల గోపకులను రీవిఁ♦గూడి మాడె
తునిమె ధక్కకుఁ జర్మ ♦ మునకు నో యన వత్సదనుజుని ధాకతోఁ ♦ దలక కుండ
నిర్జించె ధీరుఁడై ♦ నిలిచి బకాసుర వఘుని ధాత్రిని గూల్చె ♦ నద్భుతముగఁ

గల్పించె నీరజ♦గర్భుండు డాచిన వలను మీఱఁగ నూత్న♦వత్సములను
గ్రీడించె ఫలితశా♦ఖిచ్ఛాయలను మాలిఁ జుట్టెను ఫుల్లప్ర♦సూనములను
నవలీల భంజించె♦ నావులఁ గాయుచు గర్దభాసురుని భీ♦కరశరీరుఁ
గాలియు మర్దించి ♦ కాళింది వెడలించెఁ ద్రావెను మండెడు♦దావవహ్ని
సరసి యాదఃకేళి ♦ సలుపుచుండంగఁ జేకొనియెను యువతుల♦కోక లెల్ల
భుజియించె రుచికరం♦బుగ విప్రవనితలచేతను రాజాన్న♦జాత మెలమి
రక్షించె లేఖభ♦ర్త నుతింప నెల్లర హస్తంబునను లీల ♦ నచల మెత్తి
శరమున వరుణకిం♦కరుఁ డెత్తికొనిపోవునందుని వెదకి పం♦తమునఁ దెచ్చెఁ
దాల్చె శయాంబుజా♦తంబున వేణువు పూరించెను శిరీష♦ములు చిగుర్పఁ
బాడె షడ్జస్వర♦ప్రభవగీతంబు విరాలిఁ బెట్టెను షట్ప♦దాలకలను
జలమున సుందరీ ♦ జనములఁ గికురించి చనియెను సూనవృ♦క్షములనడుమఁ
తే. గరుణ హేమాంబరంబుతోఁ ♦ గాన వచ్చి, మాన మెల్లను హరియించి ♦ మరునికేళి
వారి నెల్లను దేల్చెను ♦ వరుసకొలఁది, నన ద్రుతప్రకృతుల కుదా ♦ హరణము లగు.
తే. ధేనుపాల తవర్గద్వి♦తీయ మొకఁడు, మొదలియనునాసికంబులు ♦ మూఁడులిఫులు
నాంధ్రసంస్కృతశబ్దాదు ♦ లందు లేమిఁ, జేసి వానికి లక్ష్యము ♦ లెప్పనైతి. 144

## ద్రుతప్రకృతికాంతద్రుతశ్లేషము.

మూ.సూ. అలుకి చ సంశ్లేష స్స్యాత్.

క. లలి సరళస్థిరములడా, పలినాంతపదంబు లూఁది ♦ పలికెడుచో సం
ధులు గాంచును డతవర్గం, బులు నాఱిటిచెంతఁ దక్కఁ ♦ బొల్లు లయి హరీ. 145
క. టతవర్గంబులు రెంటను, సతతము సరళాక్షరములు ♦ సమలిఫులును ని
ర్జితమురనాంతపదాంత, ద్రుతములనుం గూడుకొనవు ♦ తుదిఁ గదిసినచోన్. 146

## మాలినీవృత్తము.

నలువఁ గనినవేల్పు ♦ న్గంధవాహోదతల్పు
న్నలకలిభయహర్త, ♦ న్జాంబవత్యాత్మభర్త
న్నలినదళసమాక్షు ♦ న్బాణదైత్యేంద్రశిక్షుం
దలఁతు ననఁగ జెందుం ♦ దన్నకారంబు లెందున్. 147

## మహాస్రగ్ధర.

నవఁతల్పాయం దలంతు ♦ న్ఖగపతిగమను ♦ న్ఛత్రచిత్రధ్వజాంకు
న్నవకందర్పావతారు ♦ న్ఫణిపతిశయను ♦ న్క్షుద్రనాశైందుసేతు

న్నవరత్నాంచితకిరీటు ♦ న్ఘనపదజనకు ♦ న్ఖర్వపర్వాభిధాను
న్నవనీతక్షీరచోరు ♦ న్నతజనసులభు ♦ న్మానిత్యాత్పద్మవాసున్- 148

నరకపుష్పిణీవృత్తము.

నరకభయసంహారు ♦ న్యాదవాగ్రేసరు న్నరకదనుజాంతకు ♦ న్రోహిణేయానుజా
న్నరముఖసురార్చితు ♦ న్లక్ష్మణావల్లభు, న్నరహరిఁ దలంచెద ♦ న్వాంఛితార్థాప్తికై. 149

స్రగ్విణీవృత్తము.

నీరజాతేక్షణు ♦ న్శేషసింహాసను, న్నారదాదిస్తుతు ♦ న్షట్పదశ్యామలు
న్నారకాపద్ధరు ♦ న్సామజేంద్రావను, న్నే రహస్యంబున ♦ న్హృద్గతుం జేసెదన్.

ద్రుతప్రకృతికాంతబింద్వాదేశము.

మూ.సూ. బిన్దుం ప్రవదన్తి తం క్వచి త్కేచిత్.

తే. కడుఁ దృతీయచతుర్థవర్గముల గలుగు, సరళములు సమలిపులును ♦ బరము లైన
తఱిని నాంతపదాంతద్రుతంబుపొల్లు, బెఱికి యై నిత్యముగఁ బూర్ణబిందు వగును. 151

క. నన్నయసూత్రమునఁ గ్వచి, త్తన్న దొకటిఁ దక్క బొల్లకక్కరనియమం
బెన్నట లే దాదికవుల్, గొన్ని తెలుఁగు లరసి తెలిసికొంటిని వీనిన్. 152

వ. అవి యెయ్యవి యనినఁ దృతీయవర్గసరళంబునకు రాచమల్లువారిపద్మస్కంధములోఁ బ్ర
యోగము చతుర్థవర్గసరళంబునకు రాఘవపాండవీయములో భారతార్థమునందుఁ బింగ
ళిసూరపరాజుప్రయోగము టవర్గద్వితీయమునకుఁ ద్రైశంకవోపాఖ్యానములోఁ గవిసిం
గరన్నప్రయోగము. 153

క. డుంఠీశు భైరవుని సితి, కంఠు విశాలాక్షి దండకరు జాహ్నవి పై
కుంఠపతి గుహుని లోలా,ర్కుం దేవలు మీఱ భూవరుఁడు పొడగనియెన్. 154

వ. టవర్గచతుర్థంబున కధర్వణాచార్యులవిరాటపర్వమునందు. 155

తే. ఢాంఢమితభేరికాధ్వానముంఢు వీని, నాదమును మిన్ను ముట్ట నసారతంబు
పెక్కుగంధర్వపతులు నల్దిక్కులందుఁ, గాచుసౌగంధికంబుఁ దేఁగలరె యొరులు.

వ. తవర్గంబునందు ద్వితీయవర్ణము సంస్కృతాంధ్రశబ్దాదులందు లేదు గానఁ బ్రయోగం
బు గలుగ నేరదు చతుర్థాక్షరంబునకు ననంతునిఛందమునందు. 157

తే. పేర్చి పొల్లనకారంబు ♦ బిందు వగుచు
మీఁద నున్నధకారంబు ♦ నూఁది ప్రాస
బంధ మగుఁ గృష్ణుఁ డుదయించి ♦ నం ధరిత్రి
యంతయును నిరుపద్రవం ♦ బయ్యె ననఁగ. 158

క. ముందర గజబమకారము, లొందిననాంతములతుదల ♦ నుండుద్రుతములం
గ్రందుకొని వికల్పంబున, బిందువులుగఁ జేసి కృతులఁ♦బెట్టుదు రొకచోఁ. 159

సీ. అంగజకేళిఁ దే ♦ ల్చెం గోపకాంతల నగము హస్తంబున ♦ న్గరిమఁ దాల్చెఁ
గెంజి భోజధరావ♦రుం జముకడఁ జేర్చె నరుఁ బ్రోచె రణమున♦న్జగ మెఱుంగ
జాంబవంతుని గెలి ♦ చెం బంటుతనమున నతికెఁ జక్రంబున ♦ న్బాణుబాహు
లమ్మకుండలము లి♦చ్చె మ్మహీసుతుఁ జంపి నాఁటె భూతలమున ♦ న్మఘువతరువు
తే. దైవమాత్రంబె దేవకీ♦దేవిపట్టి, దేవదేవుఁడు శ్రీవాసు♦దేవుఁ డనఁగ
గజబమంబులడాపలఁ ♦ గదియునట్టి, నాంతపదముల కెల్ల ల♦క్ష్యంబు లయ్యె. 160

## నమకారద్విత్వమైత్రులు.

తే. తమకుఁ దాము ద్విత్వంబు లై ♦ యమరునవియు
బిందువులు డాపలను వెలు ♦ గొందునవియు
నొక్కరూపయి పూర్వప్ర♦యోగసరణి
నములు ప్రాసంబులకు నిల్చుఁ♦దమకుఁ దాము. 161

క. మిన్నేఱు పాదమున ధాత న్నాభిని గుసుమశరు నె♦దం గాంచిననీ
సాన్నిధ్యము దొరకుటకై, సన్నుతి సేయుదురు నిన్ను ♦ సనకాదు లజా. 162

క. తమ్ములను మల్లికాకుసు, మమ్ముల మరువాదిపత్ర♦మాలికలను భ
క్తి మ్మురసంహారుపూజలు, సమ్మదమున సలుపఁ గలుగు ♦ సకలార్థంబుల్. 163

## పదాంతనులుకారద్విత్వలోపములు.

### మూ. సూ. ప్రథమలు గపి ద్వినుల్లోపః.

క. నమయును వికల్పకంబున, శమితదనుజ తమకుఁ దాము ♦ జడ్డ లయి పదాం
తముల వెలింగెడునులువ, ర్ణములను బ్రథమాక్షరములు ♦ రాజీవాక్షా. 164

తే. కన్ను మూసెను గను మూసెఁ ♦ జన్నుదోయి
గబ్బిచనుదోయి మిన్నువాఁ♦క మినువాఁక
ముల్లు నాటెను ములు నాటెఁ ♦ బల్లుగంటి
తరుణి పలుగంటి కల్లుము♦ంత కలుముంత. 165

## ద్రుతలోపసమాసములు.

### మూ. సూ. ద్రుతస్య సర్వత్ర లు క్సమాసేషు.

తే. వనధితనయేశ యమునటు♦వంటి యనుచుఁ
బరపదవిశేషణము లేట♦పఱుచుకొనుచుఁ

దొలుతటిపదంబుకొన నుండు♦ద్రుతము గుడియు
సమసనమునందుఁ జెందు లో♦పములు కృతుల. 166

క. కడపలిద్రుతమును గుడియును, బొడ పడఁగినఁ బయిని బరుష♦ములు సరళము లౌఁ
జెడవు పెలుపల్లు లెల్లను, సడలక ప్రాణంబు లెల్ల ♦ సంధులు గాంచున్. 167

తే. జగతిఁ జప్పనికూరకుఁ ♦ జప్పగూర, చనును జక్కనిచాయకుఁ ♦ జక్కజాయ
హెచ్చుపచ్చనితోఁటకుఁ ♦ బచ్చదోఁట, గరిమఁ గమ్మనితావికిఁ ♦ గమ్మదావి. 168

ఆ. చల్లగాలి తీయ♦విల్లు నా సరళస్థి, రాక్షరములు తొల్లి ♦ టట్ల నిలుచుఁ
బంచబాణజనక ♦ పచ్చావు నల్లావు, లనుచు నచ్చు లెల్ల ♦ నదుకు నిట్లు. 169

## హేమాచార్యమతసంధులు.

మూ. సూ. హేమోక్తేః పరుషాణాం గసడదవా స్స్యుః పదా
ద్వన్ద్వే.

క. సుమనఃస్తుత ద్వంద్వసమా, సమునను హేమోక్తిని బర♦శబ్దాదిమవ
ర్ణము లగుపరుషాక్షరములు, తమరూపులు విడిచి గసడ♦దవ లగు వరుసన్. 170

ఆ. కనవుగట్టులనఁగఁ ♦ గాలుసేతు లనంగ, నిక్కడెక్కు లితఁడు ♦ నేరఁ డనఁగ
నొప్పదప్పు లనఁగ ♦ నూరువల్లె లనంగ♦ జరుగు నిట్లు ద్వంద్వ♦సమసనమున. 171

## ప్రథమాంతగసడదవాదేశము.

మూ. సూ. గసడదవా స్స్యుః ప్రథమామాత్రా దాత్స్వదో
ర్ద్వినైవైతే.

సీ. శుకమునిస్తుత ద్రుత♦ప్రకృతు లౌ నేను దా నను రెండు దక్కంగ ♦ నవఁ గలుగు
ప్రథమావిభక్తుల ♦ పైని దత్తుల్యశబ్దములమీఁదను గను♦పట్టు నాంధ్ర
శబ్దాదిగతపరు ♦ షముల కేనింటికిఁ గ్రమము దప్పక వచ్చు ♦ గసడదవలు
సిరి గలిగిన వాఁడు ♦ పురుషుండు సెలరేఁగి నిక్కంబు డెక్కులు ♦ నెరపుఁ గాని
తే. ప్రియము దలు కొత్త నర్థికిఁ ♦ బెట్ట లేఁడు
కలిమి పోయిన నీగికిఁ ♦ గాంక్ష సేయు
వపుడు గలుగునె తనకుఁ గా ♦ నైన ననఁగ
నివి యుదాహరణము లయ్యె ♦ నెన్ని చూడ. 172

మూ. సూ. న వికృతిశబ్దా త్పరత స్సంస్కృతికానాం భవన్తి
గసడదవాః.

సీ. పరమాత్మ ప్రథమావి♦భక్తులమీఁదను దత్సమానాంధ్రశ♦బ్దములమీఁదఁ
గలసంస్కృతపదాది♦గతపరుషంబు లెల్లెడ నిజరూపము♦ల్చెడక నిలుచు
గాదిలిజవరాలు♦ కమలనివాసిని చిఱుతముద్దులపట్టి♦ చిత్తజాతుఁ
డనుఁగుఁజుట్టంబు టం♦కాయుధహస్తుండు మక్కువమెఱిది తా♦మరలవైరి
తే. నిక్కమర్మిలి మామ పా♦నీయరాశి, యరసి చూడంగ నెవ్వని కట్టివేల్పు
వాఁడు కరుణించి నాకు స్వ♦ప్నమున వచ్చి, తెనుఁగు గావింపు మనియెను♦దీనిననఁగ.

## కల్పితకల్పవల్లీసమాసలక్షణసీసమాలిక.

పంచాదశవిధాంధ్ర♦పద్యగర్భితము లై కరధృతకరుహ ము♦ఖ్యంబు లగుచుఁ
బరఁగు ద్వితీయవి♦భక్త్యేకవచనాంతసంస్కృతభాషాష్ట♦ సమసనములు
వాని కధ్యాహార్య♦ మై నౌమి యనుధాతుపదము పైకొనునభి♦ప్రాయములకు
సమసనాంతస్థితా♦క్షరములపైఁ గలతలకట్టులకు శృంగ♦ములు ఘటించి
బొట్టులవలపలఁ♦ బొదలువర్గాద్యక్షరము లెల్లఁ దత్సర♦ళములు చేసి
యాదివర్గద్వితీ♦యములదాపల నుండుపూర్ణంబులకుఁ బద్య♦ములకుఁ దుదిని
దనరుసున్నలును బొ♦ల్లనకారములఁ జేసి పఠియింప నగునాంధ్ర♦ పద్యవితతి
తరువాతఁ గందప♦ద్యముతోడఁ గులకమై తలచూపు దానికి♦ ధాతుపదము
మదనవిలసితయు♦గ్మం బయ్యెఁబదపదంబునకు సప్తాక్షరం♦బులుగఁ జదువ
నిపుడు చెప్పినవృత్త♦మే యంగవిధులచే మధుమతివృత్తనా♦మంబు గాంచుఁ
బాదపాదమునకుఁ♦ బదునాల్గువర్ణము ల్గావింపఁ బ్రహరణ♦కలిత మయ్యెఁ
దొలుతటినమసనం♦బుల ద్రుతప్రకృతు లై పై నొక్కసమసన♦పదముఁ గూడి
పంచాశదక్షరో♦దంచితపదము లై మణిగణనికరస♦మాఖ్యఁ బొందు
నష్టమాత్రావృత్త♦యమళ మయ్యె ద్రుతాంతసమసనం బొక్కొక్క♦ చరణ మైన
నాంతసమానద్వ♦యం బొక్కపాద మై రగడలలోమధు♦రగతియు నగుఁ
దలపోయ నిటుల వ్య♦త్యయలేఖనక్రమవిధులు షోడశలఘు♦ వృత్త మంద్రు
ద్విపదపాదం బయ్యె♦ దీనికిఁ గడపలఁ జూపట్టు ద్రుత మర♦ సున్న యైన
వెస ద్రుతాంతంబు లై♦ నసమాసములు నాల్గు హరిగతి కేకాంఘ్రి♦ యై తనర్చు
వేమఱు కడపల♦ వెలయు సమాసంబు మొదలుగాఁ దుదయును♦ మొదలు గలయఁ
జదువు వేళఁ దృతీయ♦ సప్తమసమసనచరమబిందులు ద్రుతా♦క్షరము లైనఁ
గనుపట్టు నెనిమిది♦ కందపద్యంబులు గణయతిప్రాసము♦ల్కడమ గాక
తే. నిట్టిగర్భకవిత్వంబు♦ లెఱిఁగి నీకుఁ, గవిత రచియించు వానిభా♦గ్యంబు పొగడ
నమరనేతకు ధాతకు♦ నైనఁ దరమె, సహ్యమీదత్త్వైకరా♦ జనని వేళ. 174

## అవతారిక.

అథేదానీం కాకునూర్యప్పకవివర్యః పంచాశదష్ట్రపద్యగర్భితాష్టసమాసాన్ ప్రహరణకలితవృత్తేన సంగృహ్ణాతి.

కరధృతకరుహం ♦ కరిహితకరణం, కరుహాసఖరుచిం ♦ గరుడఖగరథమ్
ఖరఘనకరవిం ♦ ఖరతరకరగం, గరళముఖరిపుం ♦ గరధరకరతమ్. 175

టీక. బాలానాం మందబుద్ధీనాం సుఖావబోధార్థ మేత దష్టసమాసాంతర్గత శబ్దానాం క్రమేణార్థం దర్శయతి ప్రపంచయతి-కరధృతకరుహం కం జలం కం శిరోంబునో రితి నానార్థాభిధానాత్-కే జలే రుహతి ప్రాదుర్భవతీతి- కరుహ మబ్జం శంఖ మితి యావత్- రుహ బీజచర్మణః ప్రాదుర్భావ ఇతి ధాతుః కరో హ స్తః బలిహస్తాంశవః కరా ఇత్యమరః- కరేణ ధృతం కరుహం శంఖం యేన తం కరధృతకరుహం శంఖధారిణ మిత్యర్థః యద్వా కరేణ హస్తేన ధృతం కరుహ మంబుజం యేనతం కరధృతకరుహం పద్మస్యాంభోరుహత్వేన కరుహత్వస్య వక్తుం శక్యత్వాత్ తథాచ హస్తధృతాంభోరుహ మిత్యర్థః శంఖచక్రగదాపద్మధారిణం వనమాలిన మితి ధ్యానాన్తరప్రసిద్ధేః. 1 కరిహితకరణం కరో హస్తో స్యాస్తీతి కరీ మతంగజః కుఞ్జరో వారణః కరీత్యమరః-కరిణో హితం మోక్షణం కరిహితం-కరిహితే కరణః సాధనభూతః-తంకరిహితకరణం-అత్ర కరణాధి కరణయో రితి కరణార్థే ల్యుట్ నచాస్య ల్యుడన్తస్య పుస్త్వం శంకనీయం నారాయణ ఇత్యాదా పుంస్త్వస్యాపి ప్రసిద్ధేః విశిష్యం లోకాశ్రయత్వా ల్లింగస్యేతి జనపదాదిషు పూర్వై రభిహితత్వాత్ పురా కిల పాండ్యరా డిన్ద్రద్యుమ్నాఖ్యో రాజర్షి రగస్త్యశాపవశా ద్గజేన్ద్రతా మాపన్న స్సన్ కదాచిత్తృష్ణావశా ద్దుగ్ధోదధిమధ్యత్రికూటాచలాగ్రవారుణోద్యానాంతరసరోవరం సమాగత్య దేవలశాపాగతగ్రాహరూపిణా హూహూగంధర్వేణ గ్రస్తః ప్రాక్తన జన్మతపోవిశేష విజ్ఞానసంపన్న స్సన్ పరమేశ్వర ముద్దిశ్య స్తోత్రం చకార వైకుంఠభవనస్థో వాసుదేవ స్తత్సమీపం ప్రాప్య మోక్షయామా సేతి సుప్రసిద్ధం భాగవతే. కరుహాసఖరుచిం కే జలే రుహన్తి కరుహా ణ్యమ్భోజాని కరుహాణ్యమ్భోజానికరుహాణాం నీరజానాం సఖా హితః కరుహాసఖ స్సూర్యః అత్ర రాజాహస్సఖిభ్య ష్టజితి టచ్ప్రత్యయః కరుహాసఖస్య సూర్యస్య రుచి రివ రుచి ర్యస్య తం కించ యథా భాస్వాన్ తమో నివర్తయన్ లోకం దీపయ త్యేవం విష్ణు రప్యజ్ఞానరూపతమో నివర్తయన్ లోకదీపకత్వా త్తస్య భాస్కరతేజోవత్త్వం యుక్తం యద్వా కరుహా ణ్యుత్పలాని తేషా మపి జలరుహత్వస్య వక్తుం శక్యత్వాత్ కరుహాణా ముత్పలానాం సఖా హితః కరుహాసఖశ్చంద్రః కరుహాసఖస్య భూషణమయచన్ద్రస్య రుచి ర్యస్య తం బాలభావే హరి ణార్ధచన్ద్రాకారభూషణధారణస్య కర్ణామృతే షూక్తత్వాత్ యద్వా సూర్యకోటిప్రతీకాశం చన్ద్రకోటిసమప్రభ మితి పద్మపురాణే భగవద్ధ్యానాంతరస్య సత్వాచ్చ అస్మిన్నర్థే కరుహాసఖేత్యత్ర బహువచనతయా సమాసో జ్ఞేయః బహుత్వస్య త్రిత్వాదిసాధారణత్వాత్ అథవా కరుహా ణీన్దీవరాణి తేషాం సఖా హృదయభూతా తుల్యరూపిణీ

త్యర్థః-తాదృశీ రుచి ర్యస్య తం శైత్యం హి యత్స్వప్రకృతే ర్జల స్యేత్యాదివ ద్భిన్నలింగానా మపి విశేషణవిశేష్య భావ స్సమ్పద్యతే. 3

గరుడ ఖగరథం-గరుడో గరుత్మాన్-గరుత్మా న్గరుడ స్తార్క్ష్య ఇత్యమరః గరుడ ఇతి ఖగః పక్షీ గరుడఖగః గరుడఖగ ఏవ రథో వాహనం యస్య తం యద్వా ఖే గచ్ఛన్తి చర న్తీతి ఖగా ఇతి వ్యుత్పత్త్యా ఖగశబ్దస్య దేవతావాచ కత్వస్యాపి వక్తుం శక్యత్వాత్ గరుడఖగో గరుడదేవః స ఏవ రథో యస్య తం అథవా గరుడ ఏవ ఖగరథో వ్యోమసంచారణపటూ రథో యస్య తం కించ-ఖగ స్సూర్యః శరార్కవిహంగాః ఖగా ఇత్యమరః సూర్యశబ్దస్య శ్రేష్ఠవాచకత్వస్యాపి వక్తుంశక్యత్వాత్ గరుడానాంపక్షిణాం శ్రేష్ఠః గరుడఖగఃస ఏవ రథో యస్య తం. 4

ఖరఘనకరవిం-ఖరః ఖరాసురః ధేనుకవనవాసీగర్దభాసురః- అథవా దండకారణ్యనివాసో రావణజ్ఞాతిః ఖరాసురః స ఏవ ఘనః మేఘః ఘనజీమూతముదిరా ఇత్యమరః కః వాయుః మారుతే వేధసి బ్రధ్నే పుంసి క ఇత్యమరః కానాం వాయూనాం రవిః శ్రేష్ఠ శ్చణ్డమారుత ఇతి యావత్ ఖరఘనస్య కరవిః తం ఖరసమానఖరాసురస్య ప్రళయవాయుస్వరూపః అస్మిన్ పక్షే భాగవతరామాయణప్రసిద్ధి ర్ద్రష్టవ్యా. 5

ఖరతరకరగం ఖరతరా స్తీక్ష్ణతరాః తిగ్మం తీక్ష్ణం ఖరం తద్వదిత్యమరః, కరా అంశవో యస్య సః ఖరతరకర స్సూర్యః తంగచ్ఛతీతి ఖరతరకరగః తం ధ్యేయ స్సదా సవితృమణ్డలమధ్యవర్తీతి ధ్యానశ్లోకప్రసిద్ధత్వాత్ యద్వా ఖరతరో దర్దురః కరో యస్య సః ఖరతరకరః కుంజరః స ఇవ గచ్ఛతీతి ఖరతరకరగః తం మత్తమాతంగవిక్రమ మితి రామాయణే బాలకాండే వాల్మీకివచనప్రసిద్ధేః- నచాత్ర విక్రమపదస్య పరాక్రమార్థపరతాశ్రయణీయా తద్వ్యాఖ్యానే తత్పదస్య క్రము పాదవిక్షేపణ ఇత్యస్మాద్ధాతో ర్గమనార్థకత్వ స్యోక్తత్వాత్. 6

గరళముఖరిపుం గరళం విషం ముఖే యస్య సః గరళముఖః కాళియః తస్య రిపుః శత్రుః తం కాళియమర్దన మిత్యర్థః అత్ర భగవాన్ యమునాహ్రదస్థం కాళియాఖ్యం మహోరగం శిక్షితవా నితి పూర్వభాగవతప్రసిద్ధిః. 7

గరధరకరతం ధరతీతి ధరః ధృఙ్ ధారణపోషయో రితిధాతుః గరస్య కాలకూటస్య ధరో గరధర స్సదాశివః స ఏవ గరధరకః స్వార్థే కప్రత్యయః తస్మిన్ రతం ప్రీతిమంతం నారాయణప్రియ మనంగమదాపహర మితి స్తోత్రాత్ యద్వా కశబ్దస్య బ్రహ్మవాచకత్వాత్ గరధర శ్చకశ్చ గరధరకౌ తయోః రతం ప్రీతిమంతం యద్యపి నారాయణస్య సర్వసమత్వ మేవ వక్తవ్యం తథాచ లౌకికసామ్యా త్పురాణప్రసిద్ధే శ్చ తద్వదుక్తి రితి జ్ఞేయమ్ అత్ర నౌమీత్యాధ్యాహారేణ తథావిధం గోపాలం నౌమీత్యర్థః యద్వా గరధరకరత మిత్యత్రగరేతి ధరేతి కరత మితి పదత్రయం ద్రష్టవ్యం తథాచ హేగర విష స్వరూపపాపిష్ఠేతి యావత్ కే బ్రహ్మణి రతం ప్రీతిమంతంపూర్వోక్తవిధం దేవం ధర హృది ధ్యాయస్వే త్యర్థః అత్ర కృష్ణస్య గరుడఖగరథమితి విశేషణద్వయసామర్థ్యా త్తద్భజనేనాస్య పాపరోధః భవిష్యతీతి తథోక్తిరితి జ్ఞేయమ్.

వ. సప్తాక్షరైకపాదం బైన గర్భమదనవిలసితవృత్తద్వయము.
కరధృతకరుహున్, గరిహితకరణున్, గరుహాసఖరుచిన్, గరుడఖగరథున్. 176

## గర్భద్వితీయమదనవిలసితవృత్తము.

ఖరఘనకరవిన్, ఖరతరకరగున్, గరళముఖరిపున్, గరధరకరతున్. 177

వ. కొంద ఱీరెండువృత్తములు మధుమతీవృత్త మందురు.

## చతుర్దశాక్షరైకపాదం బైనగర్భస్త్రవారణకలితవృత్తము.

కరధృతకరుహున్ ♦ గరిహితకరణున్, గరుహాసఖరుచిన్ ♦ గరుడఖగరథున్
కరఘనకరవిన్ ♦ ఖరతరకరగున్, గరళముఖరిపున్ ♦ గరధరకరతున్. 178

## పంచదశాక్షరైకపాదం బైనగర్భమణిగణనికరవృత్తము.

కరధృతకరుహుని,. గరిహితకరుణున్, గరుహాసఖరుచిని, గరుడఖగరథున్
ఖరఘనకరవిని ♦ ఖరతరకరగున్, గరళముఖరిపుని ♦ గరుడఖగరథున్. 179

## అష్టాక్షరైకపాదం బైనయష్టమాత్రావృత్తద్వయము.

కరధృతకరుహుని, గరిహితకరణుని, గరుహాసఖరుచిని, గరుడఖగరథుని. 180

## గర్భద్వితీయాష్టమాత్రావృత్తము.

ఖరఘనకరవిని, ఖరతరకరగుని, గరళముఖరిపుని, గరధరకరతుని. 181

## షోడశాక్షరైకపాదం బైనగర్భమధురగతిరగడ.

కరధృతకరుహుని, గరిహితకరుణుని, గరుహాసఖరుచిని, గరుడఖగరథుని
ఖరఘనకరవిని, ఖరతరకరగుని, గరళముఖరిపుని, గరధరకరతుని. 182

కొందఱు దీనినె షోడశలఘువృత్తము నందురు.

## పంచదశాక్షరైకపాదం బైనగర్భద్విపదము.

కరధృతకరుహుని, గరిహితకరుణున్, గరుహాసఖరుచిని, గరుడఖగరథున్
ఖరఘనకరవిని, ఖరతరకరగున్, గరళముఖరిపుని, గరధరకరతున్. 183

## ద్వాత్రింశదక్షరైకపాదం బైనగర్భహారిణగతిరగడ.

కరధృతఖరహుని ♦ గరిహితకరణుని ♦ గరుహాసఖరుచిని ♦ గరుడఖగరథున్
ఖరఘనకరవిన్ ♦ ఖరతరకరతున్ ♦ గరళముఖరిపుని ♦ గరధరకరతున్. 184

## గర్భప్రథమకందము.

కరధృతకరుహున్ గరిహిత, కరణున్ గరుహాసఖరుచిని ♦ గరుడఖగరథున్
ఖరఘనకరవిన్ ఖరతర, కరతున్ గరళముఖరిపుని ♦ గరధరకరతున్. 185

## గర్భద్వితీయకందము.

గరధరకరతున్ గరధృత, కరుహున్ గరిహితకరణుని ♦ గరుహాసఖరుచిన్
గరుడఖగరథుని ఖరఘన, కరవిన్ ఖరతరకర గుని ♦ గరళముఖరిపున్. 186

## గర్భతృతీయకందము.

గరళముఖరిపున్ గరధర, కరతుౝ గరధృతకరుహాని ♦ గరిహితకరణున్
గరుహాస్యఖరుచిౝ గరుడఖ, గరఘుౝ ఖరఘునకరవిని ♦ ఖరతరకరగుౝ. 187

## గర్భచతుర్థకందము.

ఖరతరకరగుౝ గరళము, ఖరిపున్ గరధరకరతునిఁ ♦ గరధృతకరుహాలున్
గరిహితకరణున్ గరుహాస,ఖరుచిన్ గరుడఖగరఘుని ♦ ఖరఘునకరవిౝ. 188

## గర్భపంచమకందము.

ఖరఘునకరిహితఖరతర, కరగున్ గరళముఖరిపునిఁ♦గరధరకరతున్
గరధృతకరుహాలున్ గరిహిత, కరణున్ గరుహాసఖరుచిని ♦ గరుడఖగరఘుౝ. 189

## గర్భషష్ఠకందము.

గరుడఖగరఘుౝ ఖరధర, కరవిౝ ఖరతరకరగుని ♦ గరళముఖరిపుౝ
గరధరకరతున్ గరధృత, కరుహాలున్ గరిహితకరణుని ♦ గరుహాసఖరుచిౝ. 190

## గర్భసప్తమకందము.

కరుహాసఖరుచిౝ గరుడఖ, గరఘుౝ ఖరఘునకరవిని ♦ ఖరతరకరగుౝ
గరళముఖరిపున్ గరధర,కరతున్ గరధృతకరహాలునిఁ ♦ గరితహికరణుౝ. 191

## గర్భాష్టమకందము.

కరిహితకరణున్ గరుహాస, ఖరుచిౝ గరుడఖగరఘుని ♦ ఖరఘునకరవిౝ
ఖరతరకరగుౝ గరళము, ఖరిపున్ గరధరకరతుని ♦ గరధృతకరుహాలుౝ. 192

## పదప్రకాశితకందము.

క. కామెపలినామపురిసు, త్రాము సరోజాప్తకోటి♦ధాము జలధర
శ్యాము యదుసోము దనుజవి, రాము స్వాత్రిజస్త్రీమనోభి♦రాముం దలఁతుౝ. 193

## ఆశ్వాసాంతగద్యము.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భరద్వాజగోత్ర కామెపల్లి పురమందిర నందనందనచరణారవిందవందనాభిలాషమనీషాప్రాభవవేంకటార్యతనూభవవిద్యావిశేషసురాచార్యకాకునూర్యప్పకవివర్యవిరచితం బైనయాంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణశాస్త్రింబునం దష్టాదశార్యావృత్తంబులు నష్టచత్వారింశత్సూత్రంబులుం గలసంధిపరిచ్ఛేద మను పంచమాశ్వాసము.

సంపూర్ణము.

సౌమ్యసంవత్సరపు
మహాశివరాత్రి
చెన్నపట్టణము,

పురాణం, సూర్యనారాయణతీర్థులు.
విజయనగరము,

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. 415 Acc. No. 29469
9479 DATE DUE

DURATION OF LOAN—Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

| | | |
|---|---|---|
| 30 SEP 2005 | 18 OCT 2005 | 4/10/06 |

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29469

Call No. H15 S479A

Author [illegible]

Title [illegible]

**UNIVERSITY OF HYDERABAD**
**LIBRARY**
**HYDERABAD (A. P.)**

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**